Social Studies
సాంఘిక శాస్త్రం

CLASS VIII
8వ తరగతి

Government of Telangana
Department of Women Development & Child Welfare - Childline Foundation
CHILD LINE 1098
1098 (Ten... Nine... Eight) dial to free service facility

DIAL 100
TELANGANA POLICE
www.tspolice.gov.in







State Council of Educational Research and Training,
Telangana, Hyderabad

Free Distribution by T.S. Government

సాంఘిక శాస్త్రం Social Studies CLASS VIII 8వ తరగతి

# Social Studies
# సాంఘిక శాస్త్రం

## CLASS VIII
## 8వ తరగతి

Part - 2 భాగం -2

**Free**





Published by
The Government of Telangana,
Hyderabad

Free Distribution by T.S. Government




One can feel secured about once land rights only when there is a patta in the hand; name in the record; and land in physical possession.



**Land is immortal**

# ఆశించిన అభ్యసన ఫలితాలు

**సాంఘికశాస్త్రం**
**8వ తరగతి**

## విద్యార్థులు ఇవన్నీ నేర్చుకుంటారు.....

- తెలంగాణ పటంలో బొగ్గుగనులు, ఇతర ఖనిజాలు, అడవుల విస్తరణను గుర్తిస్తారు.
- కులము, బాల్యవివాహాలు, సాంఘిక సంస్కరణలు మరియు మహిళల సమస్యలపై విశ్లేషిస్తారు.
- జాతీయోద్యమం జరిగిన ప్రాంతాలను భారతదేశ పటంలో గుర్తిస్తారు.
- భారతదేశంలో న్యాయవ్యవస్థ పనితీరును మరియు పోలీసు ఫిర్యాదును సంబంధించిన తొలి సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్)ను వివరిస్తారు.
- భారతదేశంలో లోకసభ సభ్యుల ఎన్నిక, మరియు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎన్నికల ప్రక్రియను గురించి వివరిస్తారు. పటాల ఉపయోగాలను వివరిస్తారు. భూగోళం వేడెక్కడానికి గల కారణాలను విశ్లేషిస్తారు.
- ఋతువులు ఏర్పడే విధానాన్ని వివరిస్తారు.
- ధృవ ప్రాంత ప్రజల జీవన విధానం, ఆహారం, బట్టలు, రవాణా, ఆవాసం గురించి తెలియజేస్తారు.
- బ్యాంకు సేవలు, కార్యకలాపాలు, వివిధ రకాల ఖాతాల గురించి విశ్లేషిస్తారు.
- పారిశ్రామిక రంగంలో వచ్చిన మార్పులు వ్యవసాయ రంగంలో ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో విశ్లేషిస్తారు.
- ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి కరపత్రం తయారుచేస్తారు.
- శాశ్వత శిస్తు విధాన పద్ధతికి, రైత్వారీ పద్ధతికి మధ్యగల తేడాలను వివరిస్తారు.
- భారత జాతీయోద్యమంలోని అతివాద - మితవాద దశలను పోల్చుతారు.
- జలియన్ వాలా బాగ్ మారణకాండ గురించి వివరిస్తారు.
- మహాత్మాగాంధీ జాతీయోద్యమం లోనికి రాకముందు చేపట్టిన ఉద్యమాల గురించి, సహాయనిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమం గురించి వివరిస్తారు.
- నిజాం కాలం నాటి భూస్వామ్య విధానం, రజాకార్ల అకృత్యాల గురించి వివరిస్తారు.
- భారతరాజ్యాంగ ప్రవేశికలోని పదాలను, అర్థాలను గురించి తెల్పుతారు.
- తమ ప్రాంతంలో గల కళలు, కళాకారులతో కూడిన పట్టికను తయారుచేస్తారు.
- 'సమాజంపై సినిమా ప్రభావం' అనే అంశంపై వ్యాఖ్యానిస్తారు.
- ప్రపంచ పటములో క్రికెట్ ఆడే దేశాలను గుర్తిస్తారు.

SCERT, TELANGANA

# SOCIAL STUDIES

## Class VIII - Part 2


### Editors

**Sri C.N. Subramanyam,** Eklavya, Bhopal, M.P.

**Prof. G. Omkarnath,** Dept.of Economics, University of Hyderabad, Hyderabad.

**Prof. I.Laxmi** Dept. of History, Osmania University, Hyderabad.

**Prof. M.Kodandaram,** Dept. of Political Science, P.G. College, Sec'bad, Hyd.

**Prof. K.Vijaya Babu,** Dept. of History, Kakatiya University, Warangal.

**Dr. M.V. Srinivasan,** Asst. Prof. DESS, NCERT, New Delhi.

**Sri K. Suresh,** Manchi Pustakam, Hyderabad.

**Prof. S. Padmaja,** Dept.of Geography, Osmania University, Hyderabad.

**Dr. I.Thirumali** Senior Fellow, ICSSR, New Delhi.

**Sri Arvind Sardana,** Eklavya, Bhopal, M.P.

**Prof. A. Satyanarayana (Retd.),** Dept. of History, Osmania University, Hyderabad.

**Dr. K. K. Kailash,** Dept. of Political Science, HCU, Hyderabad.

**Dr. K. Narayana Reddy,** Asst. Prof. Dept.of Geography, O.U, Hyderabad.

**Smt Sukanya Bose,** Consultant. NIPFP, New Delhi.

**Sri Alex. M.George,** Eklavya, Bhopal, M.P.

### Textbook Development Committee

**Sri A. Satyanarayana Reddy,** Director, SCERT, Telangana, Hyderabad.

**Sri B. Sudhakar,** Director, Telangana, Govt. Textbook Press, Hyderabad.

**Dr. N. Upendar Reddy,** Professor & Head C&T Dept., SCERT, Telangana, Hyderabad.


QR CODE TEAM

క్యూఆర్ కోడ్ బృందము

USN6W9

SSA3G3


**Published by the Government of Telangana, Hyderabad.**


Respect the Law　　Grow by Education

Get the Rights　　Behave Humbly

SCERT, TELANGANA



Free distribution by Telangana Government 2022-23

© Government of Telangana, Hyderabad.

*First Published 2013*
*New Impressions 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020, 2021, 2022*

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copyright holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.
We have used some photographs which are under creative common licence. They are acknowledged at later (page vi).

This Book has been printed on 70 G.S.M. Maplitho,
Title Page 200 G.S.M. White Art Card

Free Distribution by Government of Telangana 2022-23

*Printed in India*
at the Telangana Govt. Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.



Free distribution by Telangana Government 2022-23

# FOREWORD

This book is a part of your Social Science Curriculum and a part of various things you would be doing to study the society around you. However, remember that it is only one small part of the curriculum. The Social Science Curriculum requires you to analyse and share in the classroom whatever you know. It requires you above all to ask questions – think why things are the way they are. It also requires you and your friends to go out of the class room to the market, to the Panchyat or municipality office, to the village fields, to temples and mosques and museums and find out various things. You will have to meet and discuss with a number of people, farmers, shopkeepers, officials, priests and so on.

This book will introduce you to a range of problems and enable you to study them and arrive at your own understanding of them. So, the most important thing about this book is that it does not have answers. In fact this book is not really complete. It can only be completed when you and your friends and teachers bring their own questions and experiences and discuss everything threadbare in the class. You may disagree with many things in this book - do not be afraid to say so - only give your reasons. Your friends may disagree with you, but try to understand why they have a different view. Finally arrive at your own answers. You may not even be sure of your answer - you may want to find out more before you make up your mind. In that case list your questions carefully and request your friends, teachers or elders to help you to find out.

This book will help you to study different aspects of our social life - about diversity of land and people, about how people get their livelihoods, how people provide for their common needs and manage them, how all people in our society are not equal and how people try to bring about equality, how people worship different gods in different ways, and finally how they communicate with each other and build a culture which is shared by them.

To understand some of these matters you may have to study about the earth - the hills, plains and rivers and seas; to understand others you may have to know what happened hundreds or even thousands of years ago; but most of all you may have to go out and talk to different kinds of people around you.

As you study this book in the classroom, you will come across many questions - do stop and try to answer those questions or do the activity suggested before you proceed ahead. It is not so important to finish the lesson fast as it is to discuss the questions and do the activities.

Many lessons will suggest projects which may take a few days to do. These projects will enable you to develop skills of social science enquiry and analysis and presentation - these are more important than remembering what is written in the lessons.

Please remember that you don't have to memorise what is given in the lesson, but think about them and form your own opinion about them.

With an intention to help the students to improve their understanding skills in both the languages i.e. English and Telugu, the Government of Telangana has redesigned this book as bilingual textbook in two parts. Part-1 comprises 1 to 11B lessons and Part-2 comprises 12 to 24 lessons.

Energized Text Books facilitate the students in understanding the concepts clearly, accurately and effectively. This book has been "Energized" with QR (Quick Response) Codes. Content in the QR Codes can be read with the help of any smart phone or can as well be presented on the Screen with LCD projector/K-Yan projector. The content in the QR Codes is mostly in the form of videos, animations and slides, and is an additional information to what is already there in the text books.

We expect the students and the teachers to use the content available in the QR Codes optimally and make their class room interaction more enjoyable and educative.

**Director, SCERT,**
**Telangana, Hyderabad.**

SCERT, TELANGANA



Free distribution by Telangana Government 2022-23

# ముందుమాట

మీ చుట్టూ ఉన్న సమాజాన్ని అధ్యయనం చేసే ప్రక్రియలో భాగంగా, సాంఘిక శాస్త్ర విద్యా ప్రణాళికలో భాగంగా ఈ పుస్తకం రూపొందించింది. ఇది విద్యా ప్రణాళికలో ఒక చిన్న భాగం మాత్రమే. సాంఘిక శాస్త్ర విద్యా ప్రణాళిక మీకు తెలిసిన అంశాలను తరగతి గదిలో సహాయంతో పంచుకోవడానికి, విశ్లేషించుకోవడానికి తోడ్పడుతుంది. సమాజంలోని వివిధ అంశాలను అలా ఎందుకు ఉన్నాయని ప్రశ్నించడానికి, సమస్యలు ఇలా ఎందుకున్నాయి అని ఆలోచించడానికి సాంఘికశాస్త్రం ఉపయోగపడుతుంది. మీరు మీ స్నేహితులు తరగతి గది నుండి బాహ్య ప్రపంచంలోని బజారు, పంచాయితీ, మున్సిపాలిటీ, పల్లె సీమలోని పొలాలు, దేవాలయాలు, మసీదులు, వస్తు ప్రదర్శనశాలలు (మ్యూజియం), ఇంకా ఎన్నో అంశాలను తెలుసుకోవడానికి పురికొల్పుతుంది. రైతులు, దుకాణదారులు, ఉద్యోగులు, దైన కార్య నిర్వాహకులు మొదలైన వారందరితో కలిసి పనిచేసే అవకాశాన్ని ఈ పుస్తకం కల్పిస్తుంది.

ఈ పుస్తకం మీముందు ఎన్నో సమస్యలను ఉంచి వాటిని అధ్యయనం చేసి అర్థం చేసుకునే అవకాశాన్ని ఇస్తుంది. ఈ పుస్తకంలో అన్ని ప్రశ్నలకు జవాబులు ఉండవు. మీరు ఈ ప్రశ్నలకు సమాధానాలు వెదకాలి. నిజానికి ఇది సంపూర్ణమైన గ్రంథం కాదు. మీ స్నేహితుల, ఉపాధ్యాయుల అనుభవాలు, సందేహాలను సరిదిద్ది చర్చించి జోడించినప్పుడు పరిపూర్ణత్వం కలుగుతుంది. పుస్తకంలోని చాలా అంశాలతో మీరు విభేదించవచ్చు, సంకోచం లేకుండా కారణాలను తెలపవచ్చు. చివరగా స్వయంగా పరిష్కారాన్ని పొందవచ్చు. ఇలా పొందిన సమాధానాన్ని తరువాత రూపాలలోనే ప్రశ్నలవుతుందని జాగ్రత్తగా ఒక పట్టికగా తయారు చేసి స్నేహితుల, ఉపాధ్యాయుల, పెద్దవాళ్ళ సహాయాన్ని అర్థించి స్థిరమైన నిర్ణయాన్ని తీసుకోవాలి.

సామాజిక జీవనంలో విభిన్న పార్శ్వాలను అధ్యయనం చేయడానికి ఈ పుస్తకం తోడ్పడుతుంది. భూస్వరూపాలు, ప్రజల వైవిధ్యం, ప్రజల జీవనాధారాలు, ప్రజల సామాజిక అవసరాలను, వారి నిర్వహణను, అసమానతల్లో కూడిన సమాజంలో సమానత్వ సాధన ఎలాగో, వివిధ దేవుళ్లను, వివిధ రూపాలలో పూజించే విధానం చివరగా ఒకరితో ఒకరి సంబంధ బాంధవ్యాలను, ఫలితంగా పంచుకునే సంస్కృతిని అవగాహన చేసుకోవడానికి, సమాచారం పంచుకోవడానికి ఈ పుస్తకం అవకాశం కల్పిస్తుంది.

పై అంశాలలో కొన్నింటిని అవగాహన చేసుకోవడానికి గాను మనం భూమి, కొండలు, పీఠభూములు, మైదానాలు, నదులు, సముద్రాలు మొదలైన వాటి గురించి అధ్యయనం చేయవలసి ఉంటుంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం ఏమి జరిగిందో, తరచి చూస్తే గాని మరికొన్ని విషయాలను అవగాహన చేసుకోలేం. మొత్తం మీద విభిన్న రకాల ప్రజల వద్దకు వెళ్లి వారితో సంభాషిస్తే కాని సామాజిక జీవనం అర్థం కాదు.

ఈ పుస్తకంలోని పాఠాలను తొందరగా పూర్తి చేయడం కంటే ఇచ్చిన ప్రశ్నలు, కృత్యాలను సమర్థవంతంగా నిర్వహించడం అవసరం. ఈ పాఠ్య పుస్తకాన్ని చదువుతున్నప్పుడు మీకు ఎన్నో ప్రశ్నలు, కృత్యాలు ఎదురవుతుంటాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలకోసం ప్రయత్నించాలి. ఇచ్చిన కృత్యాలను, ప్రాజెక్టులను చేసిన తరువాతనే తదుపరి పాఠ్యాంశంలోకి వెళ్ళాలి.

చాలా పాఠాలలో ప్రాజెక్టు పనులు ఉన్నాయి. వాటిని నిర్వహించడానికి కొన్ని రోజులు పడుతుంది. అవి సాంఘిక శాస్త్రంలో విషయ సేకరణకు, విశ్లేషణకు, ప్రదర్శనకు కావలసిన నైపుణ్యాలను పెంపొందిస్తాయి. పాఠంలో ఉన్న దానిని బట్టీపట్టడం కాకుండా వాటిని గురించి ఆలోచించి స్వీయ అభిప్రాయాన్ని ఏర్పరుచుకోవాలి.

విద్యార్థులు రెండు భాషలలో అనగా తెలుగు మరియు ఆంగ్ల భాషలలో అవగాహన నైపుణ్యాలను పెంపొందించుకోగలుగుటకునే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం వారి ఆదేశానుసారంగా ద్విభాషా పుస్తకంగా రెండు భాగాలుగా పునఃరూపకల్పన చేయడం జరిగింది. భాగం-Iలో 1 నుండి 11B వరకు పాఠాలు మరియు భాగం-2లో 12 నుండి 24 పాఠాలు ఉన్నాయి.

ప్రాయోగిక పాఠ్యపుస్తకం - ఈ పాఠ్యపుస్తకంలోని భావనలను స్పష్టంగా, నిర్దిష్టంగా, ప్రభావవంతంగా అర్థం చేసుకోవడానికి తోడ్పడడానికి వీలుగా ఈ పుస్తకాన్ని **QR (Quick Response)** కోడ్‌లతో జోడించి అనుసంధానం చేయడం జరిగింది. **QR** కోడ్‌లో పొందుపరచిన అంశాలను స్మార్ట్ ఫోన్‌లో చూడవచ్చు లేదా **LCD** ప్రొజెక్టర్ / కె-యాన్ ప్రొజెక్టర్ ద్వారా తెరపై ప్రదర్శించవచ్చు. **QR** కోడ్‌లలో ఉన్న సమాచారం చాలా వరకు వీడియోలు, యానిమేషన్స్ మరియు స్లైడ్ల రూపంలో ఉంటుంది. అంతేకాకుండా ఈ సమాచారం, పుస్తకంలో ఉన్న సమాచారానికి అదనమైనది.

విద్యార్థులు, ఉపాధ్యాయులు **QR** కోడ్‌లలో పొందుపరచిన సమాచారాన్ని విరివిగా ఉపయోగించి తరగతిగదిలోని ప్రక్రియలను మరింత ఆనందదాయకంగా, విజ్ఞానవంతమైనవిగాను మలచుకుంటారని ఆశిస్తున్నాను.

ఇట్లు

సంచాలకులు,

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాద్



తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2022-23

## Let us know how to use QR Codes:

In this textbook, you will see many printed QR (Quick Response) codes, such as

Use your mobile phone or tablet or computer to see interesting lessons, videos, documents, etc. linked to the QR code.

| Step | Description |
|---|---|
| **A.** | **Use Android mobile phone or tablet to view content linked to QR Code:** |
| 1. | Click on **Play Store** on your mobile/ tablet. |
| 2. | In the search bar type **DIKSHA.** |
| **3.** |  will appear on your screen. |
| 4. | Click **Install** |
| 5. | After successful download and installation, Click **Open** |
| 6. | Choose your prefered Language - Click **English** |
| 7. | Click **Continue** |
| 8. | Select **Student/ Teacher** (as the case may be) and Click on **Continue** |
| 9. | On the top right, click on the QR code scanner icon and scan a QR code printed in your book<br>OR<br>Click on the search icon and type the code printed below the QR code, in the search bar( ) |
| 10. | A list of linked topics is displayed |
| 11. | Click on any link to view the desired content |
| **B.** | **Use Computer to view content linked to QR code:** |
| 1. | Go to **https://diksha.gov.in/telangana** |
| 2. | Click on **Explore DIKSHA-TELANGANA** |
| 3. | Enter the code printed below the QR code in the browser search bar( ) |
| 4. | A list of linked topics is displayed |
| 5. | Click on any link to view the desired content |

SCERT, TELANGANA

**క్యూఆర్ (QR) కోడ్‌లను ఎలా వాడాలో తెలుసుకుందాం!**

ప్రస్తుత పాఠ్య పుస్తకంలో ఈ విధంగా ఉండే క్యూఆర్ కోడ్‌లను పొందుపరచబడినవి.

ఈ క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించి ఆసక్తికరమైన పాఠాలను, వీడియోలను, డాక్యుమెంట్స్ మొదలగు వాటిని సపోర్ట్‌గల మొబైల్, ట్యాబ్లెట్ లేదా కంప్యూటర్ ద్వారా వీక్షించండి.

| దశ | వివరణ |
|---|---|
| ఎ) | **క్యూఆర్ కోడ్‌లో లింక్ చేయబడిన విషయాలను ఆండ్రాయిడ్ మొబైల్ లేదా ట్యాబ్లెట్‌లో వీక్షించుటకు :** |
| 1 | మీ యొక్క మొబైల్ / ట్యాబ్లెట్‌లోని **Play Store** పైన క్లిక్ చేయండి. |
| 2 | సర్చ్‌బార్‌లో **DIKSHA** ను టైప్ చేయండి. |
| 3 |  తెరపైన ఇలా కనిపిస్తుంది. |
| 4 | **INSTALL** పైన క్లిక్ చేయండి. |
| 5 | విజయవంతంగా INSTALL చేసిన తరువాత యాప్‌ను తెరవడానికి **OPEN** పైన క్లిక్ చేయండి. |
| 6 | 'తెలుగు'ను ఎంపిక చేసుకొని క్లిక్ చేయండి. |
| 7 | 'కొనసాగించడానికి' క్లిక్ చేయండి. |
| 8 | విద్యార్థి / ఉపాధ్యాయులు రెండింటిలో మీకు తగిన దానిని ఎంపిక చేసుకోండి. |
| 9 | కుడివైపున ఉన్న క్యూఆర్ కోడ్ చిహ్నం స్కానర్‌ను క్లిక్ చేయండి. తరువాత మీ పాఠ్యపుస్తకములో ముద్రించబడిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి. (లేదా) సర్చ్ బార్ నందు (Q) క్యూఆర్ కోడ్ క్రింద ముద్రించబడిన కోడ్‌ను టైపు చేయండి. |
| 10 | క్యూఆర్ కోడ్‌లో జతచేయబడిన విషయాలు కనిపిస్తాయి. |
| 11 | కావలసిన విషయాలను వీక్షించుటకు లింక్‌పై క్లిక్ చేయండి. |
| బి) | **క్యూఆర్ కోడ్‌లో లింక్ చేయబడిన విషయాలను కంప్యూటర్ నుండి వీక్షించుటకు -** |
| 1 | బ్రౌజర్ (Q) నందు **https://diksha.gov.in/telangana** అను లింక్‌ను ఓపెన్ చేయండి. |
| 2 | **Explore DIKSHA-TELANGANA** పైన క్లిక్ చేయండి. |
| 3 | పాఠ్యపుస్తకము నందు ముద్రించబడిన క్యూఆర్ కోడ్ క్రింద ఉన్న కోడ్‌ను టైపు చేయండి. (Q) |
| 4 | ఈ కోడ్‌కు జతచేయబడిన విషయాలు కనిపిస్తాయి. |
| 5 | కావలసిన విషయాలను వీక్షించుటకు లింక్‌పై క్లిక్ చేయండి. |

SCERT, TELANGANA



తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2022-23

# SOCIAL STUDIES
## Class VIII

### Writers

**Dr. N. Chandrayudu,** Asst.Prof.
Dept. of Geography, S.V.University, Tirupati.
**Sri Madithati Narasimha Reddy,** GHM
ZPHS Peddajangampally, Y.S.R.Kadapa.
**Sri K. Subramanyam,** Lecturer
Govt. DIET, Kurnool.
**Sri T. Ravinder,** Lecturer
Govt. DIET, Warangal.
**Sri K. Laxminarayana,** Lecturer
Govt. DIET, Angalur, Krishna.
**Sri M. Papaiah,** Lecturer, SCERT, Hyd.
**Dr. Racharla Ganapathi,** S.A.
ZPHS Ladella, Warangal.
**Sri S. Rahamathullah,** S.A
ZPHS Bhakarapet , Y.S.R.Kadapa.
**Dr. B.V.N.Swamy,** S.A
GHS Huzurabad, Karimnagar.
**Sri Korivi Srinivasa Rao,** S.A.
MPUPS P.R.Pally, Tekkali, Srikakulam.
**Sri P.V. Krishna Rao,** LFL HM,
P.S. Mohalla No.16, Yellandu, Khammam.
**Sri T.Venkataiah,** S.A
ZPHS Eguvaveedi, Chittoor.
**Sri Kasam Kumaraswamy,** S.A.
ZPHS Dowdepally, Adilabad.
**Sri Vanguri Gangi Reddy,** SA, ZPHS
Kondurg, Mahabubnagar.
**Sri Ayachithula Laxman Rao,** S.A.
GHS Dhangarwadi, Karimnagar.
**Sri Undeti Ananda Kumar,** S.A.
ZPHS Sujatha Nagar, Khammam.
**Sri P. Srinivasulu,** S.A
ZPHS Haveli Ghanpur, Medak.
**Sri P. Jagan Mohan Reddy,** S.A
ZPHS Pidchedu,Gajwel, Medak.
**Sri A. Ravinder,** S.A GHS Orus, Warangal.
**Sri A.M.Srinivasa Rao,** S.A
ZPHS Kolalapudi, Prakasham.
**Sri K. Mukha Lingam,** S.A
ZPHS Tilaru, Srikakulam.
**Sri N. Subramanyam,** S.A
ZPHS Tharunavoya, Nellore.
**Sri Gaddameedi Rathanga Pani Reddy,** S.A
ZPHS Janampet, Moosapet, Mahabubnagar.
**Smt. Bandi Maria Rani,** S.A.
M.P.U.P.S Chilukanagar, Rangareddy.
**Smt. Lamxi Singareddy,**
GPS Baghmoosarimo , Hyderabad.
**Dr. Chakinala Srinivas,** GHM, GHS
Durgammagadda, Karimnagar.
**Sri N.C. Jagannath,** GHS Kulsumpura, Hyderabad.
**Sri T. Prabhakar Reddy,** S.A
ZPHS Shabad, Rangareddy.
**Smt. Hemakhatri,** IGNIS, Hyd. **(Proof reading)**
**Sri. N. Rajagopal Reddy,** S.A
ZPHS (B) Station Ghanpur, Jangaon.

### Coordinators

**Sri M. Papaiah,** Lecturer,
SCERT, Telangana, Hyderabad.
**Sri S. Vinayak,** C & T Dept.,
C&T Dept. SCERT, Telangana, Hyderabad.
**Sri Madithati Narasimha Reddy,** GHM
ZPHS Peddajangampally, Y.S.R.Kadapa.
**Dr. Racharla Ganapathi,** S.A.
ZPHS Ladella, Warangal
**Sri Ayachithula Laxman Rao,** S.A.
GHS Dhangarwadi, Karimnagar.
**Sri. Kasam Kumaraswamy,** S.A.
ZPHS Dowdepally, Adilabad.
**Sri Undeti Ananda Kumar,** S.A.
ZPHS Sujatha Nagar, Khammam.

### Illustrators

**Sri Kurella Srinivas,** GHM.
ZPHS, Kurmedu, Nalgonda.
**Sri P. Anjaneyulu,** Geomapper, CESS-DCS, Hyderabad

### Layout & Design

**Sri Kurra Suresh Babu** B.Tech.,
MANA Media Graphics, Hyderabad.
**Sri Kannaiah Dara**
SCERT, Telangana, Hyderabad.
**Smt. K. Pavani**
Graphic Designer, Hyderabad.

SCERT, TELANGANA

## USING THIS BOOK AND NOTE TO THE TEACHER AND STUDENTS

- In this book we have tried to adopt an integrated approach for social studies concepts. This is in continuation with the National and State Curriculum Frameworks which suggested disciplinary approach to teaching needs to begin only at Secondary school level. You have traditionally taught various disciplines of History, Economics, Civics and Geography. However, there were various overlaps between the concepts that were discussed under them. This textbook brings together six themes under as you will have noted in the content page of the book, under which various concepts are discussed.
- Textbook is designed with the idea that social studies teachers and students need to bring it into the classroom and use it inside the classroom for learning. It is important to read the textbook in classroom and conduct discussion around it.
- The language of the text: Efforts have been taken to write the text of this book in child-friendly manner. However, there are certain terms and jargons that will need explanation and clarification. We have moved away from writing text that is information loaded. Text is often trying to give examples that may be suitable to the concept that is discussed. Each chapter has central ideas, these are often provided as subheadings. In a classroom, you may be able to cover 2 or 3 subheading in a period roughly.
- This textbook uses different style of writing. Sometimes they are fictionalised narratives like Kiran and Sarita in Chapter 9. These are often fictionalised but based on facts or explanation of a scenario. Or there are passages that are in the form of case studies like in section on Singareni coalfieds in Chapter 6. There are also texts in the tables where comparative elements are put together as in the case of Law-making Powers in Chapter 14. Concepts are thus explained using different language styles.
- Use of in between questions and end text questions: You will note that there are questions in between the text. Do not leave out these questions. These are integral to the teaching learning process. These questions are of different types – some of them help you in summarising, evaluating the passages that you may have read out. Or they are for collecting more information that is around the concepts discussed in the previous subheading. Do not try to dictate the answers to these questions, allow children to find the answers on their own. Allow them to have discussions amongst each other in trying to figure out the meaning of these questions and talk about possible answers.
- **There are different types of questions used in the book:**

1) asking children to write their experiences; 2) compare their experiences with that of the examples given in the text; 3) comparing two or three different situations given in the textbooks; 4) questions that ask children to give their opinion about the situation or case study (when these opinions are asked it need not be same for all children, allow them to express their opinion); 5) questions that are evaluating a particular situation given in the chapter.

- Teacher may adopt different strategies in using these questions in the classroom. Some questions may be written down in the note book; others may be discussed in small groups; a few may be written as individual tasks. In all situations it is important to encourage the child to write in his own words. Avoid instructing all children to write the answers in same style and structure.

SCERT, TELANGANA


Free distribution by Telangana Government 2022-23

# ఈ పుస్తకాన్ని ఉపయోగించటంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచనలు

- సామాజిక శాస్త్రాల భావనలకు ఒక సమగ్ర విధానాన్ని అనుసరించటానికి ఈ పుస్తకంలో ప్రయత్నించాం. ఇది జాతీయ, రాష్ట్ర పాఠ్య ప్రణాళికా చట్రానికి అనుగుణంగా ఉంది, పదో తరగతి తరవాతే విషయవారీ విభజన చేయాలని ఇవి తెలుపుతున్నాయి. చరిత్ర, అర్థశాస్త్రం, పౌరశాస్త్రం, భౌగోళికశాస్త్రం వంటి వివిధ విభాగాల కింద ఇంతవరకు బోధిస్తూ వచ్చారు. అయితే, వీటిల్లో చర్చించే అంశాలు ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయి. ఈ పాఠ్యపుస్తకంలోని విషయ సూచిక చూసి గమనించినట్లైతే ఆరు అంశాల కింద వివిధ భావనలను చర్చించామని అర్థమవుతుంది.
- ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠ్యపుస్తకాన్ని తరగతికి తెచ్చి దాని ఆధారంగా నేర్చుకునేలా దీనిని రూపొందించాం. పాఠ్యపుస్తకాన్ని తరగతి గదిలో చదివి, చర్చించటం చాలా ముఖ్యం.
- పాఠాలలో భాష పిల్లలకు తేలికగా అర్థమయ్యేలా పాఠాలు రాసే ప్రయత్నం చేశాం. అయితే వివరణ, స్పష్టత ఇవ్వాల్సిన కొన్ని పదాలు ఉన్నాయి. సమాచారం దట్టించి ఉండే పాఠాలను రాయలేదు. చర్చిస్తున్న భావనకు సంబంధించి ఉదాహరణలు ఇవ్వటానికి ప్రయత్నించాం. ప్రతి అధ్యాయంలో కొన్ని కేంద్ర భావనలు ఉన్నాయి. వీటిని సాధారణంగా ఉపశీర్షికలుగా ఇచ్చాం. ఒక కాలాంశంలో దాదాపు 2-3 ఉపశీర్షికలు బోధించటానికి వీలవుతుంది.
- ఈ పాఠ్యపుస్తకంలో భిన్న రచనాశైలులు ఉపయోగించాం. పాఠం 9లో మాదిరి కొన్నిచోట్ల కిరణ్, సరిత వంటి కల్పిత కథనాలు ఉంటాయి. ఇవి కల్పితమే అయినప్పటికీ ఆ భావనను వివరించటానికి వివిధ వాస్తవాల ఆధారంగానే రాశాం. పాఠం 6లో సింగరేణి కార్మికుల మాదిరి కొన్ని కేస్ స్టడీలు ఉన్నాయి. పాఠం 14లో చట్టం చేసే అధికారాలు వివరించటంలో సమాచార పట్టిక రూపంలో పొందుపరిచి ఉంది. ఈ విధంగా భిన్న శైలుల ద్వారా భావనలను వివరించాం.
- పాఠం మధ్య, పాఠం చివరి ప్రశ్నలను ఉపయోగించటం: పాఠం మధ్యలో ప్రశ్నలు ఉండటం మీరు గమనించి ఉంటారు. ఈ ప్రశ్నలను వదిలిపెట్టవద్దు. బోధన – అభ్యసన ప్రక్రియలో ఇవి సమగ్ర భాగం. ఇవి భిన్నమైన ప్రశ్నలు. మీరు చదివిన అంశాలను క్రోడీకరించటానికి, అంచనా వేయటానికి కొన్ని ప్రశ్నలు ఉపయోగపడతాయి లేదా అంతకు ముందు ఉపశీర్షికలో చదివిన దానికి సంబంధించి మరికొంత సమాచారం సేకరించటానికి మరికొన్ని ప్రశ్నలు ఉపయోగపడతాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలు మీరు చెప్పవద్దు. తమంతట తాము సమాధానాలు కనుక్కోవటానికి విద్యార్థులకు అవకాశం ఇవ్వండి. ఈ ప్రశ్నలను అర్థం చేసుకోవటానికి, సమాధానాల గురించి ఒకరితో ఒకరు చర్చించుకోవటానికి విద్యార్థులను అనుమతించండి.
- ఈ పుస్తకంలో వివిధ రకాల ప్రశ్నలు ఉన్నాయి:

  1) విద్యార్థులను తమ అనుభవాలను రాయమనటం.
  2) పాఠంలో ఇచ్చిన ఉదాహరణలతో తమ అనుభవాలను పోల్చమనటం.
  3) పాఠ్యపుస్తకంలో ఇచ్చిన రెండు–మూడు పరిస్థితులను పోల్చమనటం.
  4) ఒక కేస్ స్టడీ లేదా పరిస్థితిపై తమ అభిప్రాయం తెలియచేయమనే ప్రశ్నలు (విద్యార్థుల అభిప్రాయాలు అడిగినప్పుడు అవి అందరివీ ఒకే రకంగా ఉండాలని లేదు. అందరినీ తమతమ అభిప్రాయాలను వ్యక్తపరచనివ్వండి.
  5) పాఠంలో వివరించిన పరిస్థితిని మూల్యాంకనం చేసే ప్రశ్నలు.

- తరగతి గదిలో ఈ ప్రశ్నలను ఉపాధ్యాయులు భిన్న రీతులలో ఉపయోగించుకోవచ్చు. కొన్ని ప్రశ్నల సమాధానాలు నోటు పుస్తకంలో రాయించవచ్చు. కొన్నింటిని చిన్న బృందంలో చర్చింపచేయవచ్చు. కొన్నింటిని వ్యక్తిగత కృత్యాలుగా మలచవచ్చు. అన్ని సందర్భాలలోనూ విద్యార్థులను తమ సొంత మాటలలో రాసేలా ప్రోత్సహించండి. అందరు విద్యార్థులు మూసపోసినట్లుగా ఒకే సమాధానం రాసేలా సూచనలు ఇవ్వవద్దు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2022-23

- There are certain boxes in each chapter. These are often additional information on the concepts discussed in the chapter. It is important to discuss them in classroom, and conduct the activities around but do not include them for your summative evaluation.
- Images used in the textbooks: In traditional textbook, images in it, serve only a visual relief. However our purpose in using images is as significant as text itself. There may be few sketches like in law and justice where narrative is illustrated or we use the image of leaders in various social and political movements. In all other occasions images are as important as the text, they are useful in explaining the concepts or are illustrative of the ideas used in the textbooks. We have also tried to use different styles of images: like photographs; line drawings; cartoons, posters, etc., as well. These are also taken from different historical points of time. Hence just as different styles used in textbooks there is diversity in the images too.
- Maps, tables and graphs: Maps in these books tell us about geographic, economic, political and historical aspects. They are used to present the information in an interesting manner. You will also find the use of tables and graphs. Reading tables and graphs are essential in Social Studies. These often provide much more clarity in explaining the concepts.
- Projects: There are different projects suggested in the book. It may not be possible for all projects to be undertaken. It is important to remember we cannot teach all aspects of concepts merely by reading textbook. Projects thus enable children to interact with members of the society, collect new information, arrange and present them in their own manner. Making questions for an interview, planning for a visit to the bank, or creating a presentation that could include images tabulated data or graphs based on the information they collected are also important in Social Studies skills. These encourage children to work together in groups and conduct exchange and share ideas.
- We can use content related maps, tables & graphs other than text book for practice and evaluation.
- Discussions, conducting interviews, debates and projects are given in the middle of the running lesson and after the improve your learning. This is to develop social consiousness, sensitivity and positive attitude among the children. Hence these must be taken up.


## ACKNOWLEDGEMENT

*We would like to acknowledge the contributions of Sri K. Joshi, State Coordinator, AP Human Rights Education, Dr. Ramani Atkuri, Medical Practitioner, Bhopal, Smt K. Bhagya Lakshmi, Manchi Pustakam, Hyderabad, Late Prof. M.S.S Pandian, JNU, New Delhi, Prof. E. Shiva Nagi Reddy, Stapathi, Dept. of Archaeology and Museums, Govt. of A.P, Director State Central Library and reference section staff A.P and others who directly or indirectly participated in our workshops and contributed in improving the quality of specific chapters in the textbook. Some of the photographs used in the book are taken from flickr, wikipedia or other internet sources, under creative commons license.*

*We gratefully acknowledge the feedback received from a large number of school teachers, academics and others, which has helped us to update and revise the books. In particular we would like to acknowledge the detailed review of the textbooks by Indian History Awareness & Research (IHAR), Houston Taxas, USA which enabled us to improve the textbook.*


SCERT TELANGANA

- ప్రతి పాఠంలో మధ్యలో గీతలతో కొంత సమాచారం ఉంది. పాఠంలో చర్చించిన భావనలకు అదనపు సమాచారాన్ని ఇవి అందిస్తాయి. వీటిని తరగతిలో చర్చించటం చాలా ముఖ్యం. వీటిపై ప్రశ్నలను కూడా రూపొందించండి. అయితే వీటిని మూల్యాంకనంలో భాగం చేయకూడదు.
- పాఠ్యపుస్తకంలో ఉపయోగించిన చిత్రాలు: సంప్రదాయ పాఠ్యపుస్తకాలలో చిత్రాలు పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దటానికి ఉపయోగపడతాయి. అయితే పాఠానికి ఎంతో ప్రాముఖ్యత ఈ పుస్తకంలోని చిత్రాలకు కూడా ఉంది. కథనానికి చిత్ర రూపం ఇవ్వటానికి కష్టం. న్యాయం, పాఠంలో నూటికి కొన్ని చిత్రాలు ఉండవచ్చు. వివిధ సామాజిక, రాజకీయ ఉద్యమాలలోని నేతల చిత్రాలు ఇక్కడ ఉండవచ్చు. సంబంధిత అన్ని సందర్భాలలో పాఠం ఎంత ముఖ్యమో, చిత్రాలు కూడా అంతే ముఖ్యం. ఇవి భావనలను వివరించటానికి ఉపయోగపడతాయి, లేదా పాఠ్యాంశంలోని భావానికి చిత్రరూపం ఇస్తాయి. అనేక రకాల చిత్రాలను ఉపయోగించటానికి ప్రయత్నించాం: ఫోటోలు, రేఖా చిత్రాలు, వ్యంగ్య చిత్రాలు, గోడ పత్రికలు మొదలైనవి. ఇవి వివిధ చారిత్రక కాలాలకు సంబంధించినవి. రాతలోని శైలి, వైవిధ్యత మాదిరిగానే చిత్రాలలో కూడా వైవిధ్యత ఉంది.
- పటాలు, పట్టికలు, రేఖా చిత్ర పటాలు: ఈ పుస్తకంలోని పటాలు మనకు భౌగోళిక, ఆర్థిక, రాజకీయ, చారిత్రక అంశాలను తెలియజేస్తాయి. విషయాన్ని ఆసక్తికరమైన రీతిలో తెలియజేయటానికి వీటిని ఉపయోగించాం. పట్టికలు, రేఖా చిత్ర పటాలు కూడా మీకు కనపడతాయి. పట్టికలను, రేఖా చిత్ర పటాలను చదవటం సామాజిక శాస్త్రాలలో తప్పనిసరి. భావనలను వివరించటంలో ఇవి తరచు మంచి స్పష్టతను ఇస్తాయి.
- ప్రాజెక్టు పనులు: పుస్తకంలో వివిధ ప్రాజెక్టులను సూచించాం. అన్ని ప్రాజెక్టులను చేపట్టటం సాధ్యం కాకపోవచ్చు. పాఠ్యపుస్తకం చదవటం ద్వారా అంశాల అన్ని భావనలను బోధించలేం. ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు సమాజంలోని వ్యక్తులతో వ్యవహరించటం తెలుస్తుంది. కొత్త సమాచారం సేకరించి తగినటువంటి పద్ధతిలో అమర్చి ప్రదర్శిస్తారు. ముఖాముఖికి ప్రశ్నలు తయారుచేయటం, క్షేత్ర సందర్శనకు ఏర్పాట్లు చేయటం, తాము సేకరించిన సమాచారాన్ని, చిత్రాలు, పట్టికలు లేదా రేఖాచిత్ర పటాలతో గణాంకాలు ఉపయోగించి అందరికీ తెలియజేయటానికి సిద్ధం కావటం వంటివి సామాజిక శాస్త్రాల నైపుణ్యాలలో ముఖ్యమైనవి. ఇవి బృందాలలో పని చేయటానికి, ఒకరి వివరాలు, అభిప్రాయాలు మరొకరితో పంచుకోవటానికి ఇవి ప్రోత్సహిస్తాయి.
- సమాచార నైపుణ్యాలలో పట్టికలు, గ్రాఫులు. పటనైపుణ్యాలలో పటం చదవటం, పటం గుర్తించటం వంటివి కూడా పాఠ్యాంశాలకు అనుగుణంగా పుస్తకంలో లేనివి కూడా అభ్యాసం/మూల్యాంకనంలో ఇవ్వవచ్చు.
- చర్చించటం, ముఖాముఖీ నిర్వహించటం, ఉత్తరాలు, ప్రాజెక్టులు వంటివి పాఠాల మధ్యలో, మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి శీర్షిక క్రింద ఇవ్వబడినవి. ఇవి పిల్లల్లో సామాజిక స్పృహను, ప్రస్తుతకాలంలో వెలుగు చూసిన సమస్యల పట్ల సానుకూల వైఖరిని అలవర్చుటకు ఉద్దేశించబడినవి. కావున తప్పక నిర్వహించాలి.

## కృతజ్ఞతలు

ఆంధ్రప్రదేశ్ పురావస్తు సంగ్రహాలయ శాఖ రాష్ట్ర సంచాలకులు శ్రీ కె. కొన్ని గారికి, ప్రొఫెసర్ వైద్యనాథ్ ... డా. ఎ. ... గారికి, శ్రీమతి కె. భాగ్యలక్ష్మి సంయుక్తసంచాలకులు గారికి, సమగ్రశిక్ష ... గారికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ... గారికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ... ప్రత్యేకంగా ... కృతజ్ఞతలు. ఈ పుస్తకంలో ఉపయోగించిన కొన్ని చిత్రాలు ... సహకరించిన వారికి కృతజ్ఞతలు ...

అనేక సంస్థల నుంచి ... పాఠ్యపుస్తకాలను ... కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. పాఠ్యపుస్తకాలను ... సంబంధించిన Indian History Awareness & Research (IHAR) ... వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

# CONTENTS


| S.No | Content | Page No | Month |
|---|---|---|---|
| | **Theme - I: Diversity on the Earth** | | |
| 12. | Freedom Movement in Hyderabad State | 1-25 | September |
| 13. | The Indian Constitution | 27-47 | October |
| 14. | Parliament and Central Government | 49-71 | October |
| 15. | Law and Justice - A Case Study | 73-95 | November |
| | **Theme - IV: Social Organisation and Inequities** | | |
| 16. | Abolition of Zamindari System | 97-109 | November |
| 17. | Understanding Poverty | 111-133 | November |
| 18. | Rights Approach to Development | 135-147 | December |
| | **Theme - V: Religion and Society** | | |
| 19. | Social and Religious Reform Movements | 149-171 | December |
| 20. | Understanding Secularism | 173-179 | December |
| | **Theme -VI: Culture and Communication** | | |
| 21. | Performing Arts and Artistes in Modern Times | 181-199 | January |
| 22. | Film and Print Media | 201-213 | February |
| 23. | Sports: Nationalism and Commerce | 215-229 | February |
| 24. | Disaster Management | 231-245 | February |
| | **Revision and Annual Examinations** | | March |


SCERT, TELANGANA



Free distribution by Telangana Government 2022-23

# విషయ సూచిక


| క్ర.సం. | విషయం | పేజి నెం. | నెల |
|---|---|---|---|
| I | భూమి వైవిధ్యం | | |
| 12. | హైదరాబాదు రాష్ట్రంలో స్వాతంత్ర్యోద్యమము | 2-26 | సెప్టెంబర్ |
| 13. | భారత రాజ్యాంగం | 28-48 | అక్టోబర్ |
| 14. | పార్లమెంటు – కేంద్ర ప్రభుత్వం | 50-72 | అక్టోబర్ |
| 15. | చట్టం, న్యాయం – ఒక సన్నివేశ అధ్యయనం | 74-96 | నవంబర్ |
| II | సామాజిక వ్యవస్థీకరణ - అసమానతలు | | |
| 16. | జమీందారీ వ్యవస్థ రద్దు | 98-110 | నవంబర్ |
| 17. | పేదరికం – అవగాహన | 112-134 | నవంబర్ |
| 18. | హక్కులు – అభివృద్ధి | 136-148 | డిసెంబర్ |
| III | మతం - సమాజం | | |
| 19. | సాంఘిక, మత సంస్కరణోద్యమాలు | 150-172 | డిసెంబర్ |
| 20. | లౌకికత్వం – అవగాహన | 174-180 | డిసెంబర్ |
| IV | సంస్కృతి - సమాచారం | | |
| 21 | ఆధునిక కాలంలో కళలు – కళాకారులు | 182-200 | జనవరి |
| 22 | సినిమా – ముద్రణా మాధ్యమాలు | 202-214 | ఫిబ్రవరి |
| 23 | క్రీడలు : జాతీయత, వాణిజ్యం | 216-230 | ఫిబ్రవరి |
| 24 | విపత్తులు - నిర్వహణ | 232-246 | ఫిబ్రవరి |
| | పునశ్చరణ – వార్షిక పరీక్షలు | | మార్చి |
| | | | |
| | | | |





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2022-23

# NATIONAL ANTHEM

**- Rabindranath Tagore**

Jana-gana-mana-adhinayaka, jaya he
Bharata-bhagya-vidhata.
Punjab-Sindh-Gujarat-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
Uchchhala-jaladhi-taranga.
Tava shubha name jage,
Tava shubha asisa mage,
Gahe tava jaya gatha,
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he! jaya he! jaya he!
Jaya jaya jaya, jaya he!!

# PLEDGE

**- Pydimarri Venkata Subba Rao**

"India is my country; all Indians are my brothers and sisters.
I love my country, and I am proud of its rich and varied heritage.

I shall always strive to be worthy of it.

I shall give my parents, teachers and all elders respect,
and treat everyone with courtesy. I shall be kind to animals.

To my country and my people, I pledge my devotion.

In their well-being and prosperity alone lies my happiness."

SCERT, TELANGANA



Free distribution by Telangana Government 2022-23

# జాతీయ గీతం

- రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధ్, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగ!
వింధ్య, హిమాచల, యమునా, గంగ!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!

# ప్రతిజ్ఞ

- పైడిమర్రి వెంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్నీ గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT, TELANGANA



తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2022-23

CHAPTER 12

# Freedom Movement in Hyderabad State

Hyderabad was an important princely state under the British paramountcy in Deccan. It was ruled by the Nizams who were allied with the British Viceroys and had to adhere to the policies decided by them. The Viceroys appointed Residents in Hyderabad who supervised




Map 1: Hyderabad state map showing Nizam's Diwani and Non Diwani areas

SCERT TELANGANA

పాఠం 12

# హైదరాబాదు రాష్ట్రంలో స్వాతంత్ర్యోద్యమం

N6W1F4

దక్షిణ భారతదేశంలో బ్రిటిష్ ఆధీనంలోని అతి ముఖ్యమైన రాజ్యాలలో హైదరాబాదు ఒకటి. వారసత్వ నిజాంలు పరిపాలించే వాళ్ళు. బ్రిటిష్ ప్రతినిధికి లోబడి ఉంటూ బ్రిటిష్ విధానాలను పాటించేవాళ్ళు. ఇటువంటి రాజ్యాలలో ప్రజల్ని నిరంకుశంగా నియంత్రించేవారు. ఈ రాజ్యాలు అవలంబిస్తున్న విధానాల పై నిఘా ఉంచుతూ, పరిపాలనలో




పటం 12.1 (1951) హైదరాబాదు రాష్ట్రంలో నిజాం నవాబ్ అధికారం ఉన్న జిల్లా ప్రాంతాలు

the policies of the state and also interfered in the administration from time to time. In this chapter, we will read about the condition of the people of this state under the British-Nizam rule and how they fought for freedom. The Hyderabad state comprised of regions in which Marathi, Kannada, Telugu and Deccani Urdu were spoken. In this chapter we will look at mainly the Telugu and Urdu speaking districts which form Telangana state in the present day.

## Early years of Nationalism

In October 1888, in Hyderabad, a small committee of influential people circulated handbills and placards for holding a meeting to popularise Indian National Congress. Aghoranatha Chattopadhayay was the initiator of nationalism in Hyderabad. The Congress attracted a large section of the educated classes in Hyderabad. Mulla Abdul Qayyum of Hyderabad became a great champion of the Congress. He attended the Congress meetings and appealed to Muslims to actively participate in it. He attacked the nobility, and opposed the special favours granted to them in the Nizam state. He was also responsible for organising *Anjumen-e-maref* which aimed at developing social, intellectual and economic life of the people. Various newspapers were published from the state indicating the extent of nationalist influence. Papers like *Hyderabad Telegraph, Deccan Standard, Musllism-I-Safiq* etc. propagated the ideology of nationalism and reforms.



*Mulla Abdul Qayyum*

Many of them supported the nationalist cause.

The missionaries like Rev. Gilder of the Chaderghat Methodist Episcopal Church also supported Congress. Thus, Congress had gained roots in Hyderabad and served as an important channel in awakening the people on the questions of independence, economic development and forms Government with representative institutions.

In the year 1892, Arya Samaj was established in Hyderabad. Arya Samaj served as a training ground for workers in constructive activities and helped to rouse public opinion and build socio-religious awareness. It has been credited many leaders to the nationalist movement in Hyderabad. The National movement was a mixture of religious fervour and political aspirations during this period.

## Feudal system of the state

The Nizams were initially provincial governors of the Mughal emperors. They ruled with the help of hereditary *jagirdars* and subordinate 'kings' of Samsthanams. The important Samsthanams in Telangana were Wanaparti, Gadwal, Domakonda, Sirnapalli, Kollapur, Palwancha, Atmakur and AllaDurgam. *Jagirdars* were given control of dozens and even hundreds of villages which they ruled as they desired and collected taxes from the people. The rest of the kingdom was ruled directly by the Nizam with the help of '*deshmukhs*' about whom you read in an earlier chapter.

The Nizams wanted to retain the old system in which the king and his nobles controlled all the resources and ruled as they willed. They did not allow any

SCERT, TELANGANA

అప్పుడప్పుడూ ఈ రెసిడెంటు జోక్యం చేసుకునేవాడు. బ్రిటిష్-నిజాం పాలనలో ప్రజల పరిస్థితి ఎలా ఉండేదో, స్వాతంత్ర్యం కోసం ప్రజలు ఎలా పోరాడారో ఈ అధ్యాయంలో తెలుసుకుందాం. హైదరాబాదు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు మరాఠి, కన్నడం, తెలుగు, దక్కని ఉర్దూ మాట్లాడే వాళ్లు. ఈ పాఠంలో ప్రధానంగా తెలుగు, ఉర్దూ మాట్లాడేవి తెలంగాణ జిల్లాలను గురించి తెలుసుకుందాం.

## జాతీయవాద తొలి సంవత్సరాలు

1888 అక్టోబరులో హైదరాబాదులో ప్రముఖ వ్యక్తులతో కూడుకున్న ఒక చిన్న బృందం భారత జాతీయ కాంగ్రెసు గురించి తెలియ చేయడానికి ఒక సమావేశం నిర్వహిస్తూ దానికి సంబంధించి కరపత్రాలు పంచింది. ఉపన్యాసాలు ప్రచురించింది. అఘోరనాథ్ చటోపాధ్యాయ హైదరాబాద్‌లో జాతీయవాదాన్ని మేల్కొలపడంతో వారి వంటి విద్యావంతులు కాంగ్రెసు పట్ల ఆకర్షితులయ్యారు. హైదరాబాదుకు చెందిన ముల్లా అబ్దుల్ ఖయ్యూం కాంగ్రెసుకు ప్రధాన మద్దతుదారుడయ్యాడు. అతడు కాంగ్రెసు సమావేశాలకు హాజరవుతూ వాటిలో చురుకుగా పాల్గొనమని ముస్లింలను ప్రోత్సహిస్తూ ఉండేవాడు. రాచరికపు కుటుంబాలను విమర్శిస్తూ, నిజాం ప్రభుత్వంలో వాళ్లకు ఇచ్చిన ప్రత్యేక సదుపాయాలను వ్యతిరేకించాడు. ప్రజల సామాజిక, విద్య, ఆర్థిక జీవనాలను మెరుగుపరిచే ఉద్దేశంతో అతడు అంజుమన్-ఎ-మారిఫ్ అన్న సంస్థను స్థాపించాడు. జాతీయవాద ప్రభావాన్ని చూపిస్తూ రాష్ట్రం నుంచి అనేక దినపత్రికలు వెలువడేవి. హైదరాబాదు టెలిగ్రాఫ్, దక్కన్ స్టాండర్డ్, ముషీర్-ఇ-దక్కన్ వంటి దినపత్రికలు జాతీయవాదాన్ని ప్రచారం చేశాయి.


ముల్లా అబ్దుల్ ఖయ్యూం

వాటిలో అనేకం జాతీయవాదానికి మద్దతునిచ్చాయి.

చాదర్‌ఘాట్ మెథడిస్ట్ ఎపిస్కోపల్ చర్చికి చెందిన రెవరెండ్ గిల్డర్ వంటి క్రైస్తవ మత ప్రబోధకులు కాంగ్రెసుకు మద్దతు ఇచ్చారు. ఆ విధంగా హైదరాబాదులో కాంగ్రెసు ఆదరణ పొందింది. స్వాతంత్ర్యం, ఆర్థికాభివృద్ధి, ప్రాతినిధ్య సంస్థలతో ప్రభుత్వ రూపాలు వంటి విషయాలలో ప్రజలకు చైతన్యం కలిగించటంలో కాంగ్రెసు కూడా పాత్ర పోషించింది.

1892 సంవత్సరంలో హైదరాబాదులో ఆర్య సమాజం ఏర్పడింది. సిద్ధాంతాత్మక విషయాలలో కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికీ, ప్రజల అభిప్రాయ సమీకరణకు, సామాజిక-మత సంబంధ చైతన్యానికి ఆర్య సమాజం దోహదం చేసింది. హైదరాబాదులో జాతీయ ఉద్యమానికి అనేక మంది నాయకులను అందించింది. ఈ కాలంలో జాతీయవాదం మతపరమైన ఉత్సాహం మరియు ప్రాంతీయ కోరికలతో కలగలిసి ఉంటుంది.

## రాష్ట్రంలో ఫ్యూడల్ వ్యవస్థ

నిజాంలు మొదట్లో మొఘల్ చక్రవర్తుల కింద ప్రాంతీయ గవర్నర్లుగా ఉండేవాళ్లు. వంశ పారంపర్యంగా కొనసాగే జాగీర్దారులు, చిన్న చిన్న సంస్థానాల పాలక రాజుల సహాయంతో పాలనను సాగించారు. తెలంగాణలో వనపర్తి, గద్వాల్, దోమకొండ, సిర్నాపల్లి, కొల్లాపూర్, పాల్వంచ, ఆత్మకూర్, అమరచింత ముఖ్యమైన సంస్థానాలుగా ఉండేవి. పదుల, ఒక్కొక్కసారి వందల గ్రామాలు జాగీర్దారుల నియంత్రణలో ఉండేవి. వాటిని వాళ్లు తమ ఇష్టం వచ్చినట్లు పాలించేవాళ్లు, ప్రజలపై పన్నుల భారం మోపేవాళ్లు. రాజ్యంలో మిగిలిన ప్రాంతాన్ని దొరల సహాయంతో నిజాంలు నేరుగా పాలించేవాళ్లు. ఈ దేశ్‌ముఖ్‌ల గురించి ఇంతకు ముందు అధ్యాయంలో మీరు చదివారు.

రాజులు, వాళ్ల వంశస్థులు అన్ని వనరులను నియంత్రిస్తూ, వాళ్ల ఇష్టం వచ్చినట్లు పాలించే పాలక వ్యవస్థను కొనసాగింపు చేయాలని పట్టింపు ఉండేవి.

SCERT TELANGANA

democratic systems like local bodies or legislatures. The VII Nizam Mir Osman Ali Khan, opposed the Congress-led nationalist movement and passed several *'firmans'* or royal orders curtailing its political activity in the state. They had a network of police and spies who kept a close watch on people.

## Language and Religion

The Nizam rulers of Hyderabad state were Muslims who spoke *Deccani Urdu.* However, the majority of the people of the state were Hindus who spoke Telugu, Kannada and Marathi. Urdu was the official language and more than 90% of all high officials were Muslims. Urdu was the medium of instruction from primary school to university degree. Even technical textbooks were translated and made available in Urdu.

The Nizams were slow in setting up schools in their kingdom. Many *jagirdars* did not even allow setting up of schools in their areas. The Nizams were also suspicious of private schools that they thought would become centres for propagation of anti-Nizam ideas. They actually discouraged the setting up of private Telugu medium schools and did not allow those students to join Osmania University. As a result, even by 1941, only 9.3% people of the state were literate (only 4.3% women were literate). In contrast, other princely states like Travancore had 47.7% literacy rate, Baroda had 23% and Mysore had 12.2%. During militant nationalist period under Balagangadhara Tilak, national movement has taken a religious turn and that influenced Hyderabad also. Language and religion became major issues during this period. Urdu was the official language of the State. Telugu linguistic movement has become the Telangana people's concern.

- Do you think the problems faced by the people of Hyderabad state were in some ways different from those faced by people living in British ruled states?
- Was there any difference between the attitude of the British and the Nizams when it came to democracy?



*Fig 12.1: Arts College, Osmania University*

SCERT, TELANGANA

స్థానిక సంస్థలు, శాసనసభలు వంటి ప్రజాస్వామిక వ్యవస్థలను వాళ్ళ అనుమతించలేదు. కాంగ్రెసు నేతృత్వంలోని జాతీయ ఉద్యమాన్ని VII-నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ వ్యతిరేకించారు. రాష్ట్రంలో రాజకీయ కార్యకలాపాలను నిషేధిస్తూ అనేక ఫర్మానాలు (రాజాజ్ఞలు) జారీచేశారు. పోలీసు మరియు సైన్య వ్యవస్థలను ఏర్పరచి ప్రజలను నిరంకుశంగా పరిపాలించారు.

## భాష, మతం

హైదరాబాదు రాష్ట్రాన్ని నిజాం వంశస్థులు పాలించారు. వాళ్ళు ముస్లింలు, ఉర్దూ మాట్లాడేవాళ్ళు. అయితే రాజ్యంలోని అధిక శాతం ప్రజలు హిందువులు. వీళ్ళు తెలుగు, కన్నడ, మరాఠీ మాట్లాడేవాళ్ళు. అధికారిక భాషగా ఉర్దూ ఉండేది. ఉన్నతాధికారులలో 90 శాతానికి పైగా ముస్లింలు ఉండేవాళ్ళు. ప్రాథమిక స్థాయినుంచి విశ్వవిద్యాలయం వరకు బోధనా మాధ్యమంగా ఉర్దూ ఉండేది. సాంకేతిక పాఠ్యపుస్తకాలు సైతం ఉర్దూలోకి అనువదించబడి అందుబాటులో ఉండేవి.

తమ రాజ్యంలో పాఠశాలల నెలకొల్పడంలో నిజాం పాలకులు చాలా వెనకబడ్డారు. చాలామంది జాగీర్దారులు తమ ప్రాంతంలో పాఠశాలలు ఏర్పాటు చేయటాన్ని వ్యతిరేకించారు. ప్రజల వ్యక్తిగత ధనసహాయంతో ప్రైవేటు పాఠశాలలు కేంద్రాలు అవుతాయన్న అనుమానం నిజాంలకు ఉండేది. తెలుగు మాధ్యమంగా ప్రైవేటు పాఠశాలలు స్థాపించటాన్ని వాళ్ళు వ్యతిరేకించారు. ఆ విద్యార్థులకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రవేశం నిరాకరించారు. ఫలితంగా 1941 నాటికి కూడా రాష్ట్రంలో విద్యావంతులు 9.3% ఉన్నారు (మహిళలలో 4.3% మాత్రమే విద్యావంతులు). ఇందుకు విరుద్ధంగా ట్రావెన్కోర్ రాజ్యంలో 47.7% అక్షరాస్యత, బరోడాలో 23%, మైసూరు రాజ్యంలో 12.2 % అక్షరాస్యత ఉండేది. బాలగంగాధర్ తిలక్ నేతృత్వంలోని అతివాద జాతీయవాదం కాలంలో జాతీయవాదం మహారాష్ట్రను ఆనుకుని ఉన్న ఔరంగాబాద్‌ను కూడా ప్రభావితం చేసింది. ఈ కాలంలో భాష మరియు మతం ప్రధాన అంశాలు అయ్యాయి. ఉర్దూ అధికార భాషగా ఉండేది. తెలుగు భాషా ఉద్యమం తెలంగాణా ప్రజల ఆకాంక్షగా మారింది.

- హైదరాబాదు రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకూ, బ్రిటిషు పాలనలో ఉంటున్న ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకూ మధ్య ఏమైనా తేడాలు ఉన్నాయా?
- ప్రజాస్వామ్యం పట్ల బ్రిటిషు పాలకులు, నిజాంలకు మధ్య ఏమైనా భిన్న అభిప్రాయాలు ఉన్నాయా?



చిత్రం 12.1 : ఆర్ట్స్ కళాశాల – ఉస్మానియా విశ్వవిద్యాలయం

SCERT TELANGANA

## The Last Nizam (1911-1948)

Mir Osman Ali Khan, the last ruler of Hyderabad State, tried to modernise the administrative system under the influence of the British. The colonial masters exercised control to develop agriculture and industry for colonial needs. Reservoirs, big irrigation projects like Nizam Sagar, Ali Sagar etc. were designed by the famous engineer Sir M Vishveshwarayya.

Nizam introduced separate railways, roads, airways, and electricity departments. An Industrial Trust Fund was created with a capital of one crore rupees for the industrial development of the state. The important industries of Nizam period included; Singareni Colleries, Nizam Sugar factory, Azam Jahi Mills, Sirpur Paper Mills etc. All these industries played a vital role in the State's economy and provided employment opportunities for the people in Hyderabad State.

In 1941, the Nizam founded the *Hyderabad State Bank* (now State Bank of India) as the state's central bank, which managed the Osmania Sikka, the currency of the Hyderabad state. It was the only state which had its own currency, the Hyderabadi rupee, which was different from the rest of India.

Important public institutions like the Osmania General Hospital, Osmania University, High Court, Central State Library, Unani Hospital, Jubilee Hall, Town Hall now known as *Assembly Hall*, Hyderabad Museum, now known as *State Museum*, Hyderabad House in Delhi were built during his time. To protect the historical monuments, the Archaeological Department was established in 1914. This relative development had taken place in colonial political situation but it also helped the rise of middle class in Hyderabad and to initiate new political ideas.

Mir Osman Ali Khan was also ambitious and wanted to continue to rule Hyderabad as an independent king after the British left India in 1947. This ran counter to the wishes of the people of the state who wanted to become part of Independent India. Let us see how their wishes were fulfilled.

## Andhra Jana Sangham - Library Movement

In the early 20th century, a large number of books were printed in Telugu in the Andhra region and circulated through libraries that had been set up in Telangana towns and villages. In 1901, Sri Krishnadevaraya Andhra Bhasha Nilayam was established in Hyderabad by Komarraju Lakshmana Rao along with Nayani Venkatarangarao and Ravichettu Ranga Rao, which continues to this day. However, Telugu remained discriminated in the Hyderabad state. In 1921, in a meeting in Viveka Vardhini College in Hyderabad, a person was insulted for bringing up a resolution in Telugu rather than in English or Urdu. Telugu speaking people felt greatly offended by this incident and were motivated to fight for the rightful place of Telugu. During this period, the linguistic debate entered in to the Hyderabad nationalist discourse.

SCERT, TELANGANA

## చివరి నిజాం (1911-1948)

హైదరాబాదు రాజ్యంలో ఆఖరి పాలకుడైన మీర్ ఉస్మాన్ అలీఖాన్ బ్రిటిష్ వాళ్ళ ప్రభావంతో పరిపాలన వ్యవస్థను ఆధునీకరించటానికి ప్రయత్నించాడు. వలస పాలకులు కూడా వలస అవసరాలకు అనుగుణంగా స్పందిస్తూ, పరిశ్రమల అభివృద్ధి చేసి నియంత్రణ కలిగి ఉండేవాళ్ళు. ప్రఖ్యాత ఇంజనీరు అయిన సర్ ఎం.విశ్వేశ్వరయ్య నిజాం సాగర్, అలీసాగర్ వంటి పెద్ద సాగునీటి పథకాలకు, రిజర్వాయర్లకు రూపకల్పన చేశారు.

రైల్వేలు, రోడ్లు, విమానయానం, విద్యుత్తు వంటి వాటికి నిజాం ప్రత్యేక శాఖలను ప్రవేశపెట్టాడు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచటానికి కోటి రూపాయల మూల ధనంతో పారిశ్రామిక ట్రస్ట్ నిధిని ఏర్పాటు చేశాడు. నిజాం కాలంలోని ముఖ్యమైన పరిశ్రమలు : సింగరేణి గనులు, నిజాం చక్కెర కర్మాగారం, ఆజం జాహీ మిల్స్, సిర్పూర్‌లోని కాగితపు మిల్లులు వంటివి ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఈ పరిశ్రమలు కీలక పాత్ర పోషించాయి. హైదరాబాద్ రాష్ట్ర ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాయి.

1941లో నిజాం హైదరాబాదు స్టేట్ బ్యాంకును స్థాపించాడు. (ఇప్పుడది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో భాగమైంది). ఇది రాష్ట్రానికి కేంద్ర బ్యాంకుగా వ్యవహరిస్తూ హైదరాబాదు రాష్ట్ర రూపాయి అయిన ఉస్మానియా సిక్కాను చలామణిలోకి తీసుకువచ్చింది. మిగిలిన భారతదేశంలో మాదిరి కాకుండా తన సొంత నాణాలు, హైదరాబాదు రూపాయి ఉన్న ఏకైక రాజ్యం ఇదే.

ఉస్మానియా ఆసుపత్రి, ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైకోర్టు, రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం, యునాని ఆసుపత్రి, జూబ్లీహాలు, ఇప్పుడు అసెంబ్లీహాలుగా పిలువబడుతున్న టౌన్ హాలు, ఇప్పుడు రాష్ట్ర మ్యూజియంగా పిలువబడుతున్న హైదరాబాదు మ్యూజియం, ఢిల్లీలోని హైదరాబాదు భవనం వంటివి వీరి కాలంలో కట్టిన ప్రముఖ ప్రజా సంస్థలు. చారిత్రక కట్టడాలను కాపాడటానికి 1914లో పురావస్తు శాఖను ఏర్పాటు చేశాడు. ఈ సంబంధిత అభివృద్ధి కార్యక్రమాలు వలస రాజకీయ పరిస్థితుల ప్రభావంతో తీసుకోబడ్డాయి. కాని, ఇది హైదరాబాద్‌లో కొత్త రాజకీయ భావాలు కల్గిన మధ్యతరగతి వర్గ ఆవిర్భావానికి తోడ్పడింది.

1947లో బ్రిటిష్ వాళ్ళు వెళ్ళిపోయిన తరువాత హైదరాబాదును స్వతంత్ర రాజ్యంగా పరిపాలించాలన్న కోరిక మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కి ఉండేది. దీనికి విరుద్ధంగా రాష్ట్ర ప్రజలు స్వాతంత్ర్య భారతదేశంలో భాగం కావాలని కోరుకున్నారు. ప్రజల ఆకాంక్షలు ఎలా తీరాయో చూద్దాం.

## ఆంధ్ర జన సంఘం - గ్రంథాలయ ఉద్యమం

20వ శతాబ్దంలో ఆంధ్ర ప్రాంతంలో తెలుగులో పెద్ద సంఖ్యలో పుస్తకాలు ముద్రితమయ్యాయి. తెలంగాణలోని పట్టణాలు గ్రామాలలో స్థాపించబడిన గ్రంథాలయాల ద్వారా పుస్తకాలు వ్యాప్తి చేయబడ్డాయి. 1901లో హైదరాబాదులో కొమర్రాజు లక్ష్మణరావు, తో పాటు నాయని వెంకట రంగారావు, రావిచెట్టు రంగారావు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం స్థాపించారు. ఇది ఈనాటికీ పనిచేస్తోంది. అయితే, హైదరాబాదు రాష్ట్రంలో తెలుగు నిర్లక్ష్యానికి గురయ్యింది. 1921లో హైదరాబాదులోని వివేకవర్ధని కళాశాలలో ఇంగ్లీషు, లేదా ఉర్దూలో కాకుండా ఒక వ్యక్తి తెలుగులో తీర్మానాన్ని ప్రవేశ పెట్టినందుకు అవమానించబడ్డాడు. ఈ ఘటన వల్ల తెలుగు మాట్లాడే ప్రజలు చాలా బాధపడ్డారు. తెలుగుకి సరైన స్థానం, గౌరవం దక్కేలా పోరాడటానికి సిద్ధమయ్యారు. ఈ కాలంలో హైదరాబాద్ జాతీయవాద వికాసంలో భాషాపరమైన చర్చ ప్రవేశించింది.

SCERT TELANGANA

In 1924, Madapati Hanumantha Rao and others formed the Andhra Jana Sangham to establish libraries and reading rooms, encouraged students and scholars. They collected and circulated Telugu manuscripts to promote Telugu literature. They published small booklets and held meetings in the villages to set up libraries. Some of these booklets spoke of the problems faced by small traders, peasants, labourers and the poor people. They also set up over 4,000 schools, many of which had to be closed down due to the opposition of the government. Nevertheless, the movement grew in momentum as more and more people - women, students, singers etc. participated in it.



*Fig 12.2: A Colonial officer as well as an Indian official from Nizam's court meeting people at Keslapur in Adilabad.*

- What are the languages spoken in your area?
- What is the medium of teaching in schools and colleges today in our state?
- Do you think all teaching should be done in one's mother tongue?
- Why do you think it is important to publish books in mother tongue?

## Andhra Maha Sabha

The leaders of various sections decided to unite into one large organisation and thus Andhra Maha Sabha (AMS) was formed in 1930. Among its founders were Madapati Hanumanta Rao, Ravi Narayana Reddy, etc. Its initial objectives were creation of more educational facilities. They submitted prayers and requests to the government seeking the establishment of schools and redressing grievances of the people. In its annual conference in 1935, the following demands were identified:

1. Compulsory primary education should be implemented.
2. Mother tongue (Telugu) should be the medium of instruction.
3. The legitimate rights of the people in *Jagirs* should be protected.
4. Child marriages should be discouraged.
5. Local self Government should be introduced.
6. Untouchability should be eradicated and the untouchables should be given due place in the society.

You can see that they combined both educational and social reform objectives. The AMS activities spread rapidly all over Telangana and libraries and cultural centres were established even in remote villages. Peasants and labouring people came to

SCERT, TELANGANA

1924లో మాడపాటి హనుమంతరావు మరికొంత మందితో కలిసి ఆంధ్రజన సంఘాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయాలు, పఠనగదులూ ఏర్పాటు చేయటం, విద్యార్థులను, పండితులను ప్రోత్సహించటం, తెలుగు చారిత్రకాలను సేకరించటం, తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహించటం దీని ఉద్దేశాలు. వీళ్లు చిన్నచిన్న పుస్తకాలను ముద్రించి, గ్రంథాలయాలను నెలకొల్పటానికి గ్రామాలలో సమావేశాలను నిర్వహించేవారు. చిన్న చిన్న వ్యాపారస్తులు, రైతులు, కూలీలు, పేద ప్రజలు ఎదుర్కొనే సమస్యల గురించి ఈ పుస్తకాలు ఉండేవి. జన సంఘం ద్వారా 4000 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా వీటిలో చాలా వరకు మూసివేయాల్సి వచ్చింది. అయినప్పటికీ, మహిళలు, విద్యార్థులు, గాయకులు వంటి అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో ఉద్యమంలో చేరటంతో అది విస్తరించింది.



చిత్రం 12.2 : ఆదిలాబాద్ జిల్లా కేసలాపూర్‌లో జరిగిన నిజాం కోర్టు సమావేశంలో పాల్గొన్న ప్రజలతో బ్రిటిష్ అధికారులు

- మీ ప్రాంతంలో ఏవి భాషలు మాట్లాడతారు?
- మన రాష్ట్రంలో ఏవి భాషల ద్వారా పాఠశాలలు మరియు కళాశాలలు విద్యాబోధన జరుగుతోంది?
- బోధన అంతా ఒకటే మాతృ భాషలోనే ఉండాలన్నది మీ అభిప్రాయమా?
- మాతృభాషలో పుస్తకాలు ముద్రించటం ఎందుకు ముఖ్యం?

## ఆంధ్ర మహాసభ

వివిధ వర్గాల నాయకులు ఒక పెద్ద సంఘంగా ఏర్పడాలని అనుకోవటంతో 1930లో ఆంధ్ర మహాసభ (ఎ.ఎం.ఎస్.) ఏర్పడింది. దాని వ్యవస్థాపకులలో మాడపాటి హనుమంతరావు, రావి నారాయణ రెడ్డి వంటి వాళ్లు ఉన్నారు.

[illegible] పాఠశాలలు ఏర్పాటు చేయమని, ప్రజల సమస్యలు పరిష్కరించమని కోరుతూ వాళ్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు, విజ్ఞాపనలు అందించారు. 1935లో జరిగిన వార్షిక సమావేశంలో ప్రతినిధులు ఈ దిగువ కోర్కెలు కోరారు:

1. నిర్బంధ ప్రాథమిక విద్యను అమలుచేయాలి.
2. మాతృభాష (తెలుగు)లో విద్యాబోధన జరగాలి.
3. జాగీర్ ప్రాంతాలలో ప్రజల చట్టబద్ధ హక్కులకు రక్షణ కల్పించాలి.
4. బాల్య వివాహాలను నిరోధించాలి.
5. స్థానిక ప్రజా ప్రతినిధులను ఏర్పాటు చేయాలి.
6. అంటరానితనాన్ని నిషేధించాలి, అంటరాని వాళ్లకు సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించాలి.

ఆంధ్ర మహాసభ ఉద్దేశాలలో విద్యావంత, సామాజిక సంస్కరణలు రెండూ కలిసి ఉండటం మీరు గమనించి ఉంటారు. ఎ.ఎం.ఎస్. కార్యకలాపాలు వేగంగా తెలంగాణ అంతటా వ్యాపించాయి. మారుమూల గ్రామాల్లో సైతం గ్రంథాలయాలు, సాంస్కృతిక కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి. రైతులు, కార్మికులు

SCERT TELANGANA

them to learn to read, listen to the news from a newspaper and discuss current topics, as well as their own problems with regard to the Nizam government and *doras*. Night classes and discussions were held in these centres. People read books written by social reformers like Veeresalingam and nationalists like Gandhi, Nehru etc. They also wrote new books on local problems. As Editor of the Golconda Patrika, Suravaram Pratapareddy inspired nationalistic fervour amongst the people. Kaloji Narayana Rao, Dasarathi Krishnamacharya, Dasarathi Rangacharya are some of the literary luminaries who fought for the freedom of Hyderabad State.

As more and more poor people joined the movement, they began to expect that their issues would be taken up by the AMS along with education. The Nizam government subjected these centres to a lot of harassment as they were becoming centres of new radical thinking. By 1940, many communists had joined the AMS and they insisted on taking up other demands of the rural people like end to *vetti,* land reforms, oppression by *doras* etc. Some of the old leaders of the AMS disagreed and wanted it to continue as educational and literary forum.

- Is there a public library in your village or locality?
- If you have ever been to a public library, describe what happens there in your class.
- Why do you think did the libraries become the centres of anti-Nizam and anti-landlord movements?

- Why do you think were the Nizams and jagirdars not in favour of Telugu medium schools?

## Hyderabad State Congress

The Indian National Congress only functioned in British India and did not function directly in the princely states. However, the common people faced more oppression and injustice in these princely states and they wanted to join the larger freedom movement of India. In such states, the nationalists formed 'state congress' to fight for democratic rights, reforms, representative government etc. This happened in Hyderabad too.

The Hyderabad state congress was formed in 1938, seeing the rising tide of nationalism in Hyderabad, the Nizam banned the singing of *'Vandemataram',* the popular nationalist song. This caused a mass reaction and the students in schools and colleges took part in agitations by singing that song. The Nizam responded by closing down the colleges and forcing many students to go to other states to continue their studies.

Enthused by the response of the youth of the state, the Nationalists of Hyderabad, who were sympathetic to the Congress movement in the country, set up the Hyderabad State Congress in 1938.



*Swamy Ramananda Tirtha*



*Madapati Hanumantha Rao*

SCERT, TELANGANA

ఈ కేంద్రాలకు చదువు నేర్చుకోవటానికి, దినపత్రిక చదువుకుందామని వచ్చేవారు. దేశ పరిస్థితుల గురించి, నిజాం ప్రభుత్వంతో, దొరలతో తమ సమస్యల గురించి చర్చించటానికి వచ్చేవాళ్ళు. ఈ కేంద్రాలలో రాత్రి పాఠశాలలు, చర్చా కార్యక్రమాలు నిర్వహించే వాళ్ళు. వీరేశలింగం వంటి సామాజిక సంస్కర్తలు, గాంధీజీ, నెహ్రూ వంటి జాతీయ నాయకులు రాసిన పుస్తకాలను ప్రజలు చదివేవాళ్ళు. అంతేకాక స్థానిక సమస్యలపై కొత్త పుస్తకాలు కూడా రాసేవాళ్ళు. గోల్కొండ పత్రిక సంపాదకుడిగా సురవరం ప్రతాపరెడ్డి ప్రజలలో జాతీయతా భావాలను రగిల్చాడు. హైదరాబాదు రాష్ట్ర స్వాతంత్ర్యానికి పోరాడిన వాళ్ళల్లో కాళోజి నారాయణరావు, దాశరథి కృష్ణమాచార్య, దాశరథి రంగాచార్య వంటి సాహిత్య వేత్తలు ఉన్నారు.

ఉద్యమంలో ప్రజలు అధిక సంఖ్యలో చేరుతూ వచ్చేకొద్దీ ఆంధ్ర మహాసభ(ఎ.ఎం.ఎస్) తమ సమస్యలను పరిష్కరిస్తుందని ఆశించారు. నూతన, విప్లవాత్మక ఆలోచనలకు ఈ కేంద్రాలు వేదికగా మారటంతో నిజాం ప్రభుత్వం వీటిని నిర్బంధాలకు గురి చేయసాగింది. 1940 నాటికి చాలా మంది కమ్యూనిస్టులు ఎ.ఎం.ఎస్.లో చేరారు. వెట్టిని అంతం చేయటం, భూ సంస్కరణలు, దొరల దోపిడీ వంటి ప్రజల సమస్యలను చేపట్టాలని వాళ్ళు పట్టు పట్టారు. ఎ.ఎం.ఎస్. లోని పాత తరం నాయకులు దీనితో విభేదించారు, విడివడి, సాహిత్య వేదికగానే ఎ.ఎం.ఎస్. కొనసాగాలని భావించారు.

- మీ ఊరిలో లేదా మీ ప్రాంతంలో ప్రభుత్వ గ్రంథాలయం ఉందా?
- మీరు ప్రభుత్వ గ్రంథాలయానికి వెళ్ళి అక్కడ ఏం జరుగుతుందో మీ తరగతి లో వివరించండి.
- గ్రంథాలయాలు నిజాం వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక కేంద్రాలుగా ఎందుకు మారాయి?

- తెలుగు మాధ్యమంలో పాఠశాలలను నిజాం, జాగీర్దారులు ఎందుకు అనుమతించలేదు?

## హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు

బ్రిటిషు పాలనలో ఉన్న ప్రాంతాలలోని భారత జాతీయ కాంగ్రెసు పని చేసేది, స్వదేశీ సంస్థానాలలో అది నేరుగా పనిచేసేది కాదు. అయితే ఈ రాజ్యాలలోని ప్రజలు మరింత అణచివేతకు, అన్యాయాలకు గురయ్యేవాళ్ళు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగం కావాలని వాళ్ళు తహతహలాడేవాళ్ళు. అటువంటి రాజ్యాలలో జాతీయవాదులు 'రాష్ట్ర కాంగ్రెస్'లు ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రజాస్వామిక హక్కులు, సంస్కరణలు, ప్రాతినిధ్య ప్రభుత్వం వంటి వాటికోసం పోరాడసాగారు. హైదరాబాదులో కూడా ఇదే జరిగింది.

1938లో హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెసు ఆవిర్భవించినది, హైదరాబాదులో జాతీయతాభావానికి పెరుగుతున్న ఆదరణను చూసిన నిజాం ప్రతి ఒక్కరి నోళ్ళలో నానుతున్న జాతీయతా గీతమైన 'వందేమాతరం'ను నిషేధించాడు. దీంతో పెద్ద ఉద్యమం చెలరేగింది. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ గీతాన్ని ఆలపిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొన్నారు. నిజాం ప్రభుత్వం కళాశాలలను మూసివేయగా విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్ళి చదువులు కొనసాగించారు.

రాష్ట్రంలో ఘనమైన స్పందనను చూసి కాంగ్రెసు ఉద్యమం పట్ల సానుభూతి ఉన్న హైదరాబాదు జాతీయవాదులు స్ఫూర్తి పొంది 1938లో హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసును ఏర్పాటు చేశారు.



స్వామి రామానంద తీర్థ     మాడపాటి హనుమంతరావు

SCERT, TELANGANA

Its prominent leader was Swami Ramananda Theertha. Several young leaders like B. Ramakishan Rao, Jamalapuram Kesavarao, K. V. Ranga Reddy, J. V. Narasinga Rao were top leaders of the movement. Young Congress leaders like Dr. M. Chenna Reddy later became the Chief Minister of the then Andhra Pradesh and P.V. Narasimha Rao became the Prime Minister of India. The State Congress demanded that fundamental rights should be conferred upon the people. They wanted the scrapping of circulars restricting the freedom of speech, association, press and right to hold religious processions.They also demanded the rule of law for the state to be made by elected representatives and not the Nizam.

Konda Lakshman Bapuji began to became popular as a leader against caste ridden rural discrimination. The Vetti exploitation in Armoor taluq of Nizamabad had drawn his attention to a reality of profession/caste based labour/material extraction.



*Konda Lakshman Bapuji*

Bapuji wanted even armed action to overthrow the Nizam's regime and trained people in art of throwing bombs to even physically eliminate the Nizam. He was a practicing lawyer, defended the victims of different cases against Visunuru Ramachandra Reddy. He closely associated with the Communists to the extent that they fight for the people's rights in democratic manner. His life is a message of homogenization of diverse political strands for democratic co-existence.

In 1942, they started *satyagraha* in tune with the All India Quit India Movement. It was also banned and its leaders were arrested. In 1946, when the independence of India was imminent, the Hyderabad State Congress began a campaign for the merger of Hyderabad state with the Republic of India to put an end to the rule of the Nizam.

- Find out more about the song – *Vandemataram.*
- Find out about the life of Swami Ramananda theertha.

## The Telangana Armed Struggle (1946-51)

You read about the *deshmukhs* (*doras*) and *jagirdars* of the Hyderabad state in Chapter 10. Recall the problems faced by the peasants and service castes of the Telangana region.

From 1929, Ryot sangams were established at Nalgonda, Pillalamarri, Karimnagar, etc. to fight against the exploitation by the *Patels, Patwaris, Deshmukhs,* Revenue and Police officials. AMS was also active in this area, establishing libraries and night schools. The Communists working in AMS and Kisan Sabhas took leadership positions in the AMS in 1946. They gave a radical programme against *vetti* and put forward the demand of land to the tillers. The AMS then spread to the then Nalgonda, Karimnagar, and Warangal districts. The AMS set up village level branches, which were known as *Sanghams.* The Communist Party gave leadership to the *Sanghams.* Initially, the main demands of the peasants were limited to fight against illegal feudal exactions, levy system, excessive land rent, eviction of tenants, and for abolition of *vetti.*

SCERT, TELANGANA

ఆనాటి ముఖ్య నాయకులలో స్వామి రామానంద తీర్థ ఒకరు. ఆయనతో పాటు బి. రామకృష్ణ రావు, జమలాపురం కేశవరావు, ఇ.వి. రంగారెడ్డి, జి.ఎస్. నరసింగరావు వంటి యువ నాయకుల ఉద్యమంలో ముందు భాగాన ప్రముఖంగా నిలిచారు. యువ కాంగ్రెసు నాయకులైన డా॥ మర్రి చెన్నారెడ్డి ఆ తరువాత రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. శ్రీ పి.వి. నరసింహారావు దేశానికి ప్రధానమంత్రి అయ్యారు. ప్రజలకు ప్రాథమిక హక్కుల కల్పించాలని రాష్ట్ర కాంగ్రెసు కోరింది. వాక్, సభా, పత్రిక, సహవాస ఉద్యమాల స్వాతంత్ర్యాన్ని హరిస్తూ జారీ చేసిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరింది. నిజాం కాకుండా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రతినిధులు రాష్ట్రానికి సంబంధించిన చట్టాలు చేయాలని కూడా కాంగ్రెసు కోరింది.

దేశంలో క్విట్ ఇండియా ఉద్యమం చేపట్టినప్పుడు 1942లో రాష్ట్ర కాంగ్రెసు దానికి అనుగుణంగా సత్యాగ్రహం చేపట్టింది. రాష్ట్ర కాంగ్రెసును నిజాం ప్రభుత్వం నిషేధించి, నాయకులను జైలుపాలు చేసింది. 1946లో భారతదేశం స్వాతంత్ర్యం పొందబోతోందని స్పష్టం కావటంతో నిజాం పాలనకు అంతం పలికి హైదరాబాదు రాష్ట్రాన్ని భారత గణతంత్రంలో విలీనం చేయాలని హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు ఉద్యమం చేపట్టింది.

- వందేమాతరం గీతం గురించి మరింత తెలుసుకోండి.
- స్వామి రామానంద తీర్థ జీవితం గురించి మరిన్ని వివరాలు తెలుసుకోండి.

## తెలంగాణ సాయుధ పోరాటం (1946–51)

హైదరాబాదు రాష్ట్రంలోని జాగీర్దారులు, దేశ్‌ముఖ్‌లు (దొరలు) గురించి 10 అధ్యాయంలో చదివారు. తెలంగాణ ప్రాంతంలో రైతాంగం, వృత్తి కులాలవాళ్ళు ఎదుర్కొన్న సమస్యలను గుర్తుకు తెచ్చుకోండి.


కొండా లక్ష్మణ బాపూజీ

కుల వివక్షతతో కూడుకున్న గ్రామీణ నేపథ్యంలో కొండా లక్ష్మణ బాపూజీ నాయకుడుగా ఎదిగాడు. నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ తాలూకాలో పుట్టిన చూసిన అతడు శ్రమ/సంపద దోపిడీకి కులవ్యవస్థ ఎలా ఉపయోగపడుతుందో అతడు చూశాడు. నిజాం పాలనను అంతమొందించటానికి సాయుధ దళాలను సైతం బాపూజీ కోరుకున్నాడు. నిజాంను భౌతికంగా నిర్మూలించటానికి బాంబులు వెయ్యటంలో అతడు ప్రజలకు శిక్షణ ఇచ్చాడు. అతడు లాయరు. ననుగూరు రామచంద్రారెడ్డిపై ఆరోపిత కేసులలో అతడు ప్రజల తరఫున వాదించాడు. ప్రజల హక్కుల కోసం ప్రజాస్వామ్య తరహాలో పనిచేస్తున్నంత వరకు అతడు కమ్యూనిస్టులతో సన్నిహితంగా కలిసి పనిచేశాడు. ప్రజాస్వామిక సమాజంలో ప్రత్యేక జాతీయ ధోరణులను కలపటంలో అతని జీవితం ఒక సందేశం లాంటిది.

1929 నుంచి పటేల్, పట్వారీలు, దేశ్‌ముఖ్‌లు, దొరలు, పోలీసు అధికారుల దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడటానికి నల్గొండ, పిల్లలమర్రి, కరీంనగర్ వంటి ప్రాంతాలలో రైతు సంఘాలు ఏర్పడ్డాయి. ఈ ప్రాంతాలలో ఎ.ఎం.ఎస్. క్రియాశీలంగా ఉంటూ గ్రంథాలయాలు, రాత్రి పాఠశాలలు స్థాపించింది. ఎ.ఎం.ఎస్., కిసాన్ సభలలో పని చేస్తున్న కమ్యూనిస్టులు 1946లో అంతిమంగా ఉద్యమనాయకత్వ స్థానాన్ని చేజిక్కించుకున్నారు. వెట్టికి వ్యతిరేకంగా, '**దున్నేవానికే భూమి**' అంటూ విస్తృతస్థాయి కార్యక్రమాలను చేపట్టారు. తరువాత ఇవి నల్గొండ, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఎ.ఎం.ఎస్. ఉద్యమం విస్తరించింది. ఎ.ఎం.ఎస్. గ్రామస్థాయి శాఖలను ఏర్పాటు చేసింది. ఇవి 'సంఘం'గా పేరు పొందాయి. ఈ సంఘాలకు కమ్యూనిస్టు పార్టీ కూడా నాయకత్వం ఇచ్చింది. ముఖ్యంగా చట్టవిరుద్ధ వసూల్ దోపిడీ, లెవీ ధాన్యాలను, అధిక శిస్తులను, కౌలుదారులను తొలగించటాన్ని వ్యతిరేకిస్తూ, వెట్టిని నిర్మూలించాలని కోరుతూ రైతాంగం ఉద్యమించింది.

SCERT, TELANGANA

It was meant to draw all sections of the rural society (small landowners, landlords and service castes) into the struggle against the *doras* and the Nizam.

The AMS petitioned the government about the misdeeds of Visunuru Ramachandra Reddy opposing the collection of levy. When the officials came for inquiry, a sort of commotion developed. Ramachandra Reddy tried to become violent so that no inquiry would take place and the misuse of grain levy by him would not come to the notice of the officials. The Andhra Mahasabha activists led by Doddi Mallaiah, were passing through the Gadi and Miskeen Ali, the follower of Visunuru Ramachandra Reddy, shot from a hole in the wall assuming that they were attacking the gadi. That hit Doddi Komuraiah, who died instantly. It happened on 4 July, 1946 and this was supposed to be the beginning of the armed struggle. This incident sparked off the famous Telangana Armed Struggle. *Sanghams* were set up in village after village and processions were taken out singing songs of Doddi Komuraiah. The *deshmukhs* (*doras*) and Nizam tried to violently suppress the movement. This forced the *Sanghams* to build squads of armed fighters. They began to drive away the *deshmukhs* and set up their rule through village Panchayat.



*Doddi Komuraiah*

Guerrilla squads were formed to defend the villages and Gram Raj committees were set up to resolve villager's problems. Cultural groups were formed to sing *Burrakathas* with the message of the struggle and went from village to village to arouse people.

Nalla Narasimhulu set up squads to arm the people's movement recruiting people mostly from Vetti workers. Under the guidance of the squads, the *Sanghams* established parallel governments and "People's courts". In this manner to the then Nalgonda and Warangal districts were broke from Nizam's rule and established Sangham rule in its place.



*Nalla Narasimhulu*

Wherever they established their power, *vetti* was abolished, eviction of tenants was stopped, rents were reduced, wages of workers increased and excess lands of the landlords were redistributed to the landless. The people burnt the records of the village officials and moneylenders and seized the grains hoarded by the landlords and the merchants.

The movement was transformed into a broad anti-Nizam and anti-feudal struggle demanding the merger of Hyderabad with independent India. To broaden the scope of the movement and integrate various sections into it, the demand was raised to merge Telangana with the other Telugu speaking regions to create *Vishal Andhra*.

SCERT, TELANGANA

గ్రామీణ సమాజంలోని అన్ని వర్గాలను (ధనికరైతులు తప్ప రైతులు, భూస్వాములు, వృత్తికులాలు) సమీకరించి, దొరలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో భాగస్వాములుగా చేయడానికి ప్రయత్నించాడు.

లెవీ వసూళ్ళను వ్యతిరేకిస్తూ, విసునూరు రామచంద్రారెడ్డి అక్రమాలపై ఏ.ఎం.ఎస్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. అధికారులు విచారణకు వచ్చినప్పుడు కొంత గందరగోళం చెలరేగింది. లెవీ ధాన్యంలో తాను చేసిన అవకతవకలు అధికారుల దృష్టికి రాకుండా ఉండటానికి రామచంద్రారెడ్డి హింసను సృష్టించి విచారణ కొనసాగకుండా చెయ్యాలని ప్రయత్నించాడు. దొడ్డి మల్లయ్య నాయకత్వంలోని ఆంధ్ర మహాసభ కార్యకర్తలు గడి ముందుగా నడుస్తున్నారు. వాళ్ళు గడి పై దాడికి వస్తున్నారనుకున్న విసునూరు రామచంద్రారెడ్డి అనుచరుడైన మిస్కీన్ అలీ గోడ రంధ్రంలోంచి కాల్పులు జరిపాడు. తుపాకి గుండు తగిలి దొడ్డి కొమరయ్య అక్కడికక్కడే చనిపోయాడు. ఈ ఘటన 1946 జూలై 4న జరిగింది. దాంతో సాయుధ పోరాటం మొదలయ్యింది. ఈ ఘటనతో ప్రత్యక్ష తెలంగాణ సాయుధ పోరాటం రగులుకుంది. గ్రామం తరువాత గ్రామంలో సంఘాలు ఏర్పడ్డాయి. దొడ్డి కొమరయ్యను కీర్తిస్తూ పాటలు పాడుతూ ప్రజలు ఊరేగింపులలో వెళ్తున్నారు. ఈ ఉద్యమాన్ని హింసతో అణచివెయ్యడానికి నిజాం, దేశ్‌ముఖ్‌లు (దొరలు) ప్రయత్నించారు. దీంతో సాయుధ దళాలను సంఘం ఏర్పాటు చెయ్యవలసి వచ్చింది. వాళ్ళు దేశ్‌ముఖ్‌లను తరిమేసి గ్రామ పంచాయతీ ద్వారా పాలన చేశారు.



దొడ్డి కొమరయ్య

గ్రామాల రక్షణకు గెరిల్లా దళాలు, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి గ్రామరాజ్య సంఘాలు ఏర్పాటు చేశారు. పోరాట సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి సాంస్కృతిక బుర్ర కథ దళాలు ఏర్పడ్డాయి. ఈ బృందాలు ఊరూరు తిరిగి ప్రజల్లో చైతన్యాన్ని పెంచాయి.



నల్లా నరసింహులు

నల్లా నరసింహులు జైలు నుంచి విముక్తం అయిన వాళ్ళతో దళాలను ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమం బలోపేతం కావడానికి దోహదం చేశాడు. దళాలు వారి దర్శకత్వంలో సంవత్సరాలు సమాంతర ప్రభుత్వాన్ని "ప్రజా రాజ్యాలను" నిర్వహించాయి. ఈ విధంగా ఆనాటి నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో నిజాం పాలన అంతం అయ్యి ఆ స్థానంలో సంఘం పాలన వెలసింది.

సంఘం ఆధీనంలోకి వచ్చిన గ్రామాలలో వెట్టిని నిషేధించారు. కౌలుదారుల తొలగింపును నిలిపివేశారు, కౌళ్ళను తగ్గించివేశారు. కూలీల వేతనాలను పెంచారు, భూస్వాముల ఆధీనంలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకుని భూమిలేని వాళ్ళకు దానిని పంచి పెట్టారు. గ్రామ అధికారుల, వడ్డీ వ్యాపారస్తుల దస్తావేజులను ప్రజలు తగలబెట్టారు, భూస్వాములు, వ్యాపారస్తులు నిల్వచేసిన ధాన్యాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఉద్యమం నిజాం వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక విస్తృత రూపాన్ని సంతరించుకుని హైదరాబాదుని స్వతంత్ర భారతదేశంలో విలీనం చెయ్యాలని కోరసాగింది. ఉద్యమ పరిధిని పెంచి, అన్ని వర్గాలను అందులో కలుపుకోవడానికి తెలంగాణ ప్రాంతాన్ని తెలుగు మాట్లాడే ఇతర ప్రాంతాలతో కలిపి విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని కోరసాగారు.

SCERT, TELANGANA

The fanatic Muslim enthusiasts formed *Ittehadul Muslimeen,* an organisation to protect the 'Muslim domination' of Hyderabad state and Nizam rule. They set up a force of volunteers called *Razakars.* They first attacked the Muslim intelligentsia who were fighting for democratic political set up in the state. They acquired weapons to fight the democratic political parties and spread communal attacks. They also began to fight the peasant *sanghams* of Telangana and the communist militants. Seeing this, they were supported by the landed gentry and *doras.* There was a bitter struggle between the Communists led peasants and *Razakars* supported by the *doras*. After India attained independence, the razakars started attacking the political movement that was started for the integration of the Hyderabad into Indian Union. They ruthlessly attacked the villages to create panic so that Hyderabad remain independent of India. The razakars burnt villages, taking women hostages to create fear psychosis among the general public. In an incident, a person called Battini Mogilaiah was killed by razakar gang while hoisting the national flag in Warangal Fort. In an another incident of communal frenzy of the razakars, a large number of people were shot dead in Biranpally village of Siddipet District.

The Nizam did not intervene and silently watched the situation. In 1948, the independent Indian government merged Hyderabad with India through police action. The Telangana Armed Struggle continued even after the merger to enforce land reforms and protect the peasants from the *doras.* The Sanghams distributed about ten lakh acres of land to their rightful owners. In this battle, about four thousand villagers lost their lives and many more were arrested and imprisoned. However, it was suppressed by the Indian armed forces and it gradually declined by 1950.



*Ravi Narayana Reddy*

Ravi Narayan Reddy was a prominent leader who participated in a movement against the Nizam and the proposed constitutional reforms in 1936. He was instrumental in turning the Andhra Mahasabha towards left politics and played an important role in Telangana peasants struggle. He was a founding member of the Hyderabad branch of Communist Party of India and Telangana freedom struggle. He connected the peasants struggle with democratic movement to dislodge the Nizam's government.



*Mukhdum Mohinuddin*

Mukhdum Mohinuddin was one of the early radicals in Hyderabad city intellectual circles. He was a member of Comrades Association formed by the teachers and students of Osmania University. He also became the secretary of CPI in Hyderabad, coordinated the village struggles with trade unions in Hyderabad Municipality and Praga tools.

SCERT, TELANGANA

నిజాం పాలనను, హైదరాబాదు రాష్ట్రంలో ముస్లింల ఆధిపత్యాన్ని కాపాడటానికి మతతత్వ ముస్లింలు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అనే సంస్థను ఏర్పాటు చేశారు. రజాకార్ల పేరుతో స్వచ్ఛంద కార్యకర్తల దళాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక రాజకీయ వ్యవస్థ ఏర్పాటు చేయటానికి కృషి చేస్తున్న ముస్లిం మేధావులపై కూడా దాడులు చేయటం మొదలుపెట్టారు. వాళ్ళు ఆయుధాలను సమకూర్చుకొని ప్రజాస్వామిక రాజకీయ పార్టీలపై దాడులు చేయసాగారు, మత కల్లోలాలను సృష్టించసాగారు. రైతు సంఘాలపైనా, కమ్యూనిస్టు దళాలపైనా దాడులకు దిగారు. దీంతో వీళ్ళకి దొరల, భూస్వాముల మద్దతు లభించింది. కమ్యూనిస్టుల నేతృత్వంలోని రైతాంగానికీ, దొరల మద్దతు ఉన్న రజాకార్లకీ మధ్య తీవ్ర పోరాటాలు జరిగాయి. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరవాత హైదరాబాద్‌ను భారత యూనియన్‌లో విలీనం చేయడం కోసం ఉద్యమించిన రాజకీయ సంస్థలపై రజాకార్లు దాడులు చేయడం ప్రారంభించారు. వారు గ్రామాలపై పడి క్రూరమైన దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. దాని ద్వారా హైదరాబాద్ స్వతంత్రంగా ఉంటుందని భావించారు. వీరు అనేక గ్రామాలను తగులబెట్టి, స్త్రీలను చెరబట్టి సాధారణ ప్రజల్లో మానసిక ఆందోళనను, భయాన్ని కలిగించారు. వరంగల్ కోటలో జరిగిన ఒక సంఘటనలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న బత్తిని మొగిలయ్యను రజాకార్ల గుంపు చంపేసింది. సిద్దిపేట జిల్లాలోని బైరాన్‌పల్లి గ్రామంలో మతోన్మాదులైన రజాకార్లు విజృంభించి అనేక మందిని కాల్చిచంపారు.

ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ నిజాం జోక్యం చేసుకోకుండా ప్రేక్షక పాత్ర వహించసాగాడు. 1948లో స్వతంత్ర భారతదేశం పోలీసు చర్య తీసుకుని హైదరాబాదును తనలో విలీనం చేసుకుంది. విలీనం తరవాత కూడా భూసంస్కరణలు అమలు చేయటానికీ, దొరల నుంచి ప్రజల రక్షణకూ తెలంగాణా సాయుధ పోరాటం కొనసాగింది. రైతు సంఘాల ఆధ్వర్యంలో పది లక్షల ఎకరాల భూమిని పేదలైన సాగుదారులకు పంపిణీ చేశారు. ఈ పోరాటంలో నాలుగువేల మంది గ్రామీణ ప్రజలు తమ జీవితాలు కోల్పోవడమే కాకుండా వేలాది మంది అరెస్టు కాబడి జైలుకు పంపించబడ్డారు. అయితే భారత సైనిక దళాలు ఈ ఉద్యమాన్ని అణచి వేయటంతో 1950 నాటికి ఇది ఆగిపోయింది.



రావి నారాయణరెడ్డి

నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న ముఖ్యమైన నాయకులలో రావి నారాయణరెడ్డి ఒకరు. అతడు 1938లో రాజ్యాంగ సంస్కరణలను ప్రతిపాదించాడు. ఆంధ్ర మహాసభ ఎడమపక్ష రాజకీయాల వైపు మొగ్గటంలో అతడు కీలక పాత్ర పోషించాడు. తెలంగాణా రైతాంగ పోరాటంలో అతడు ప్రముఖ పాత్ర పోషించాడు. భారత కమ్యూనిస్టు పార్టీ హైదరాబాదు శాఖ, తెలంగాణా స్వతంత్ర పోరాటంలో అతడు వ్యవస్థాపక సభ్యుడు. రైతాంగ పోరాటాన్ని, నిజాం ప్రభుత్వాన్ని తొలగించటానికి జరుగుతున్న ప్రజాస్వామిక ఉద్యమాన్ని అతడు కలిపాడు.



ముఖ్దూం మొహియుద్దీన్

హైదరాబాదు నగర శ్రామిక వర్గాలలో తొలి విప్లవ నాయకుల్లో ముఖ్దూం మొహియుద్దీన్ ఒకరు. ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకుడు. విద్యార్థులతో ఏర్పడిన కామ్రేడ్స్ అసోసియేషన్‌లో అతడు సభ్యుడు. సి.పి.ఐ అతడు హైదరాబాద్‌లో కార్యదర్శి అయ్యాడు. గ్రామ పోరాటాలను, హైదరాబాద్ నగరపాలికలోనూ, ఫ్యాక్టరీల్లోనూ జరుగుతున్న కార్మిక సంఘాలతో సమన్వయం చేశాడు.

SCERT, TELANGANA



Devulapalli Venkateswara Rao

Devulapalli Venkateswara Rao, a prominant communist leader was born in 1917 in Chandupatla village, Present Nalgonda District. He came into contact with Indian nationalism and joined reformist movements. He was one of the earliest to go underground to build the people's movement in Telangana. He established Communist Party in rural areas recruiting the AMS workers. He published a number of booklets on Vetti and atrocities of Doras on people. He has taken militant stand within the Andhra Maha Sabha paving the way for armed struggle. He strongly advocated that Telangana people's movement against feudal oppression began much earlier than usually believed to have begun in 1946.

Shaik Bandagi struggle would point to the people's upsurge. Bandagi's share of his land was challenged by his brother (Abbas Ali) who was a supporter of Visunuru Ramachandra Reddy (Visunuru Deshmukh). When the matter went to the court Bandagi won the case. It was felt that this was the defeat of Visunuru Deshmukh as he encouraged his brother Abbas Ali, therefore, he became restless. Visunuru Deshmukh's goondas killed Bandagi. This incident angered the people of the surrounding villages. The villagers participated in building a memorial for him and Bandagi became a symbol of people's struggle and the people's movement grew stronger in the villages.



Chakali Ilamma

In those days, the landlords were actively evicting small peasants and taking over their lands to give them to new tenants at a higher rent. The sanghams became active to resist this. A notorious Deshmukh like Visunuru Ramachandra Reddy tried to forcibly take over the land of a washerwoman, Ilamma. This was resisted effectively by the Sangham.



Arutla Ramachandra Reddy

Arutla Ramachandra Reddy showed his revolutionary attitude during his student career itself. During his student days in Osmania University, he used to participate in the political activities of Andhra Maha Sabha, State Congress and Arya Samaj. When the Nizam government forcibly collected the taxes and the doras seized the crops, he resisted such attempts. He organised attacks on the rice mills, looted food grains at Bhuvanagiri, Mundrai, Jangao and distributed food grains to the needy. He was thus instrumental in organising the Sanghams around Kadivendi and Palakurti.

Baddam Yellareddy was one of the earliest nationalist leaders who participated in salt satyagraha in 1930. He had taken up Harijan upliftment programme in Hyderabad. Later, he became a prominent communist leader and worked in the Telangana Armed Struggle. Bheemireddy Narasimha reddy was influenced by the leftist ideology and became a communist. He organised anti-vetti struggles against the landlords and government officials. He worked as an underground activist and became a leader of dalam. Bommagani Dharmabiksham joined the political activity as a student. He established a hostel in Suryapet for the poorer children. He later became a prominent communist leader in Nalgonda district.

SCERT TELANGANA



దేవులపల్లి వెంకటేశ్వరరావు ఒక ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు. అతను ప్రస్తుత నల్గొండ జిల్లా, వంగపల్లి గ్రామంలో 1917లో జన్మించాడు. ఆయనకు భారత జాతీయోద్యమంతో పరిచయం కావటంతో అతను సంస్కరణ ఉద్యమాలలో చేరాడు. తెలంగాణలో ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం అజ్ఞాతంలోకి వెళ్ళిన తొలి వ్యక్తులలో ఆయన ఒకరు. ఆంధ్రమహాసభ సభ్యులను ఏర్పాటు చేయటం ద్వారా అతను గ్రామీణ ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించాడు. వెట్టి మీద, ప్రజలపైన దొరల అత్యాచారాల మీద అనేక పుస్తకాలు రాశాడు. ఆంధ్రమహాసభలో [illegible] [illegible] చేపట్టి సాయుధ పోరాటానికి పథకం వేశాడు. [illegible] దేవులపల్లి వెంకటేశ్వరరావు అభిప్రాయానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల ఉద్యమం అంతవరకూ కొనసాగుతున్నట్టు 1946లో కాక ఇంకా చాలా ముందు మొదలయ్యిందని అతను బలంగా వాదించాడు.

షేక్ బందగి పోరాటం ప్రజల పోరాటాన్ని సూచిస్తుంది. బందగీకి చెందవలసిన భూమిని జనగామ విసునూరు రామచంద్రారెడ్డి (విసునూరు దేశ్‌ముఖ్) అనుచరుడైన అతడి అన్న (అబ్బాస్ అలీ) సాగు చేశాడు. ఈ విషయం కోర్టుకి వెళ్ళి చివరలో బందగి గెలిచాడు. అతడి అన్న అబ్బాస్ అలీకి విసునూరు దేశ్‌ముఖ్ మద్దతు ఇచ్చాడు. కాబట్టి ఆ భూమి అతడి ఉమ్మడిగా భావించాడు. అతను మరో ఒకటి చెయ్యాలనుకున్నాడు. విసునూరు దేశ్‌ముఖ్ గూండాలు బందగీని చంపేశారు. దీంతో చుట్టుపక్కల గ్రామస్తులు ఆగ్రహానికి లోనయ్యారు. అతనికి స్మారకం కట్టడంలో ప్రజలు పాలుపంచుకున్నారు. ఆ విధంగా ప్రజల పోరాటానికి బందగి ఒక ప్రేరణగా నిలిచాడు. గ్రామాలలో ప్రజా ఉద్యమం బలపడ సాగింది.



చాకలి ఐలమ్మ

ఆ రోజుల్లో భూస్వాములు చిన్న రైతులను తొలగించి అధిక మొత్తాలకు భూమిని కొత్త కౌలు దారులకు అప్పగించటాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. దీనిని సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. చాకలి ఐలమ్మకు చెందిన భూమిని బలవంతంగా లాక్కోవటానికి విసునూరు దేశ్‌ముఖ్ ప్రయత్నించారు. దీనిని సంఘం సమర్థంగా ప్రతిఘటించింది.



ఆరుట్ల రామచంద్రారెడ్డి

విద్యార్థి దశలోనే ఆరుట్ల రామచంద్రారెడ్డి తన విప్లవ దృక్పథాన్ని కనబరిచాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న రోజుల్లో అతను ఆంధ్ర మహాసభ, రాష్ట్ర కాంగ్రెస్, ఆర్య సమాజ్‌ల రాజకీయ కార్యక్రమాలలో పాల్గొన్నాడు. నిజాం ప్రభుత్వం బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నప్పుడు, దొరలు పంటలను జప్తు చేస్తున్నప్పుడు అతను రాష్ట్ర ప్రముఖులను ప్రతిఘటించాడు. అతను రైస్ మిల్లుల మీద దాడులు నిర్వహించి, భువనగిరి, మండ్రాయి, జనగామలలో గోదాం ధాన్యాలు తీసి వాటిని అవసరమైన వాళ్ళకు పంచిపెట్టారు. కడివెండి, పాలకుర్తిలలో సంఘాలను ఏర్పాటు చేయటంలో అతను కీలక పాత్ర పోషించాడు.

1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న మొదటి తరం జాతీయ నాయకులలో బద్దం ఎల్లారెడ్డి ఒకరు. అతను హైదరాబాద్‌లో హరిజనోద్ధరణ కార్యక్రమాలని చేపట్టాడు. తరువాత ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడిగా మారి తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేశారు. భీంరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంతో ప్రభావితుడై కమ్యూనిస్టుగా మారాడు. భూస్వాములకు, ప్రభుత్వ అధికారులకు వ్యతిరేకంగా, వెట్టి వ్యతిరేక పోరాటాలు నిర్వహించాడు. ఆయన అజ్ఞాత కార్యకర్తగా పనిచేస్తూ, ఉన్నత 'దళం' నాయకుడిగా మారాడు. బొమ్మగాని ధర్మభిక్షం విద్యార్థి దశలోనే రాజకీయ కార్యకలాపాలలో చేరాడు. అతను పేద పిల్లల కోసం సూర్యాపేటలో హాస్టల్‌ను ప్రారంభించాడు. ఆ తరువాత అతను నల్గొండ జిల్లాలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగాడు.

- What role do you think was played by the AMS in making the Telangana Armed Struggle possible?
- Was Telangana Armed Struggle only for removal of the grievances of the peasants or did it have other aims?
- Why do you think the *doras*, who were Hindus, helped the *Razakars?*

## Merger with India

When India became Independent in 1947, Mir Osman Ali Khan, the last Nizam wanted Hyderabad to remain an independent State. The common people and the political groups of the state wanted the Nizam's rule to end, so that Hyderabad would become part of Independent India. A large number of campaigns were organised by the Hyderabad State Congress led by Ramananda Theertha in 1947. The Razakars attacked them too. Then, the Indian government decided to end this anarchy and the then Home Minister Sardar Vallabhai Patel sent armed forces to Hyderabad. Hyderabad was finally integrated into the Indian union on September 17, 1948. The Nizam, however, was asked by the government of India to continue as the ruler till the transition to democratic setup was complete.



*Fig 12.3: Osman Ali Khan and Sardar Vallabhbhai Patel*

The Nizam was forced to abolish the Jagirdars and Deshmukh *watans* and initiate democratic processes of elections. When the Constitution of India came into force on 26 January 1950, the Nizam rule came to an end but Mir Osman Ali Khan continued to be the *Rajpramukh* of Hyderabad (head of the state). But, he had to act on the advice of the Government of India. Elections were held in 1952 and an elected government was formed in Hyderabad state. Burgula Ramakrishna Rao was the first Chief Minister of the Hyderabad state. The Nizam continued as *Rajpramukh* till 1956.



*Burgula Ramakrishna Rao*

- Why do you think was the Nizam allowed to retain power even after the merger?
- Why do you think did the Nizam agree to pass the *firmanas* abolishing the feudal system?
- Why do you think did the Nizam's rule end on 26 January 1950?

With the formation of Andhra Pradesh, merging Andhra and Telangana regions, the *Rajpramukh* was replaced by a Governor appointed by the President of India. Thus the Nizams rule over Hyderabad state ended. The establishment of the state of Andhra Pradesh in 1956 was based on the Gentlemen Agreement with Andhra. Subsequent to the formation of the new state, the provisions of the Agreement were violated by the then government.

- తెలంగాణ సాయుధ పోరాటం రూపుదిద్దు కోవటంలో ఎ.ఎం.ఎస్. ఎటువంటి పాత్ర పోషించింది?
- రైతాంగ సమస్యలు పరిష్కరించటం ఒక్కటే తెలంగాణ సాయుధ పోరాట ఉద్దేశమా, ఇంకేమైనా ఉన్నాయా?
- హిందువులైన దొరలు రజాకార్లకు ఎందుకు సహాయం చేశారు?

## భారతదేశంలో విలీనం

1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు చివరి నిజాం అయిన మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాదును స్వతంత్ర రాజ్యంగా ఉంచాలను కున్నారు. రాష్ట్రంలోని సాధారణ ప్రజలు, రాజకీయ పక్షాలు నిజాం పాలన అంతమయ్యి స్వతంత్ర భారతదేశంలో హైదరాబాదు భాగం కావాలని కోరుకున్నారు. రామానంద తీర్థ నాయకత్వంలోని హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు 1947లో అనేక ఉద్యమాలను చేపట్టింది. రజాకార్లు వీరి మీద దాడులు చేశారు. ఈ అనిశ్చిత పరిస్థితికి తెరదించాలని భారత ప్రభుత్వం అనుకుంది. అప్పటి గృహమంత్రి (Home Minister) అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ హైదరాబాదుకు సాయుధ దళాలను పంపించాడు. చివరికి 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ భారతదేశంలో భాగమయ్యింది. ప్రజాస్వామిక పరిపాలన పూర్తి అయ్యేవరకు పాలకుడిగా కొనసాగమని నిజాంని భారత ప్రభుత్వం కోరింది.



చిత్రం 12.3 : 1948 సెప్టెంబరు 17న సర్దార్ వల్లభభాయి పటేల్‌తో ఉస్మాన్ అలీఖాన్

జాగీర్దార్, దేశ్‌ముఖ్‌ల పదవులను నిజాం రద్దు చేసి, ఎన్నికలతో ప్రజాస్వామిక ప్రక్రియలను ప్రారంభించవలసి వచ్చింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత నిజాం పాలన అంతం అయ్యింది. అయితే హైదరాబాదుకి రాజ్ ప్రముఖ్ (రాష్ట్ర అధిపతి)గా మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కొనసాగుతూ భారత ప్రభుత్వ సలహామేరకు నడుచుకోవాలి. 1952లో ఎన్నికలు జరిగి హైదరాబాదు రాష్ట్రంలో ఎన్నికైన ప్రభుత్వం ఏర్పడింది. హైదరాబాదు రాష్ట్రానికి బూర్గుల రామకృష్ణారావు మొదటి ముఖ్యమంత్రి అయ్యాడు. 1956 వరకు నిజాం రాజ ప్రముఖ్‌గా కొనసాగాడు.



బూర్గుల రామకృష్ణారావు

- భారతదేశంలో హైదరాబాదు విలీనం అయిన తరువాత కూడా నిజాంను అధికారంలో ఎందుకు కొనసాగనిచ్చారు?
- ఫ్యూడల్ వ్యవస్థను రద్దుచేస్తూ ఎన్నికలు జారీ చేయటానికి నిజాం ఎందుకు అంగీకరించాడు?
- 1950 జనవరి 26న నిజాం పాలన అంతం అయ్యిందని ఎందుకు చెప్పవచ్చు?

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను కలుపుతూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత రాజ్‌ప్రముఖ్ స్థానంలో రాష్ట్రపతి నియమించే గవర్నరు వచ్చారు. ఆ విధంగా హైదరాబాదు రాష్ట్రంపై నిజాం పాలన అంతమయ్యింది. పెద్దమనుషుల ఒప్పందం ఆధారంగా 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి ప్రభుత్వం ఈ ఒప్పందంలోని అంశాలను ఉల్లంఘించింది.

SCERT TELANGANA

It caused discontentment among the people of Telangana Region. Likewise, the discrimination shown by the ruling parties in the fields of irrigation, education and employment further accentuated the call for a separate state of Telangana. You will learn more about on how it led to the Telangana Movement in higher classes.

## Women in the Telangana Struggle

Women suffered the most under the rule of Nizams and *dora's* domination in villages. They were constantly harassed. They not only had to work for the landlords but also to serve the visiting officials. Many women were made *adabapas* (slaves) of the landlords. Such women attended the night schools of Andhra Maha Sabha and decided to join the *Sanghams* and the Communist Party. Some of them took arms and fought the *Razakars*, some of them sang songs and inspired people, some of them acted as doctors and nurses. But they had to make supreme sacrifices for the sake of the movement. Read the following interview given by one such woman:



*Fig 12.4: Women Guerrilla squad*

"My name is Kamalamma. I come from the village in Manukota Taluqa. Ours was a bonded labour family... My mother was a slave in the house of some landlords... My father died when I was fifteen. The Telangana struggle had started then. The dorasani wanted to send my sister as a slave to one of her daughters... The dorasani used to beat my husband. That was the life of a bonded labourer, [who] graze buffaloes, collect dung, one had to do everything. They even used him as a goonda. Unable to bear the trouble in these landlord's houses we came into the struggle...

First, my brother became a squad commander... My husband and I also joined the Communist Party... My work was in the cultural squad. My voice was good; I used to sing songs, and travel to several places... We worked in the forest and helped the Koya tribal women... I was also in a hospital centre and learned first aid and to give injections... then my son was born in the forest... Then the comrades told me, 'The boy will cry and all of us will get caught because of this child. You give him away to someone or leave him somewhere...' But no one would take him. I walked for two days and left him with a coal miner...After that neither my body, nor my mind stayed in my control. There was one torrent of tears from eyes to the earth..."

SCERT, TELANGANA

దాంతో తెలంగాణ ప్రాంత ప్రజలలో అసంతృప్తి రాజుకుంది. అది క్రమంగా సాగునీరు, విద్యా, ఉద్యోగ రంగాలలో పాలక వర్గాల చూపించిన వివక్షత కారణంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను మరింత తీవ్రతరం చేసింది.ఇది తెలంగాణ ఉద్యమానికి ఎలా దారి తీసిందో పై తరగతులలో తెలుసుకుందాము.

### తెలంగాణ పోరాటంలో మహిళలు

నిజాం, దొరల పాలనలో మహిళలు ఎక్కువగా బాధలకు గురయ్యారు. వాళ్ళు నిత్యం వేధింపబడ్డారు. భూస్వాములకు పని చేయటమే కాకుండా సంబంధిత అధికారులకు సేవలు చేయాల్సి వచ్చేది. చాలామంది మహిళలు భూస్వాములకు దాసీలుగా పనిచేయబడేవారు. ఇటువంటి మహిళలు ఆంధ్ర మహాసభ నిర్వహించిన రాత్రి పాఠశాలలకు హాజరై సంఘాలలో, కమ్యూనిస్టు పార్టీలో చేరాలని నిశ్చయించుకున్నారు. కొంతమంది మహిళలు ఆయుధాలు పట్టి రజాకార్లతో పోరాడారు, కొంతమంది పాటలు పాడి ప్రజలను ఉత్తేజపరిచారు. మరికొంతమంది డాక్టర్లు, నర్సులుగా పనిచేశారు. ఉద్యమం కోసం వారు ఎన్నో త్యాగాలను చేశారు. సాయుధ పోరాటంలో పాల్గొన్న ఒక మహిళ అనుభవాన్ని ఆమె మాటల్లోనే తెలుసుకుందాం:



చిత్రం 12.4 : మహిళా గెరిల్లా దళం

"నా పేరు కమలమ్మ, మాది మానుకోట తాలూకాలోని గ్రామం. మాది కష్టం చేసిన కుటుంబం... మా అమ్మ భూస్వామి ఇంటిలో దాసి... నాకు పదిహేను సంవత్సరాల వయసప్పుడు మా నాన్న చనిపోయాడు. ఆ సమయంలోనే తెలంగాణ పోరాటం మొదలయ్యింది. మా అమ్మను దొరసాని తన కూతురితోపాటు దాసీగా పంపించాలని అనుకుంది... నా భర్తను దొరసాని తొక్కేది. తట్టుకొనని నాకు చాలా కష్టంగా ఉండేది. పశువులను మేపాలి, పేడ ఎత్తాలి. అన్ని పనులూ చేయాలి. నా భర్తను గొంతుగా కూడా ఉపయోగించుకున్నారు. భూస్వాముల ఇళ్ళల్లోని దారుణాలు భరించలేక పోరాటంలోకి వచ్చాం...

మొదటగా మా అన్న దళనాయకుడయ్యాడు... నా భర్త, నేను కమ్యూనిస్టు పార్టీలో చేరాం... నా పని సాంస్కృతిక దళంలో. నేను పాటలు పాడుతూ ఒక ఊరునుంచి మరొక ఊరుకి ప్రయాణం చేసేదానిని... అడవిలో పని చేస్తూ తోటి మహిళలకు సహాయం చేశాం... వైద్య కేంద్రంలో ఉంటూ నేను ప్రథమ చికిత్స, ఇంజక్షన్లు చేయటం నేర్చుకున్నాను... ఆ సమయంలో అడవిలో ఉండగా నా మొదటి కొడుకు పుట్టాడు... అప్పుడు కామ్రేడ్లు 'పిల్లవాడు ఏడిస్తే మనమంతా పట్టుబడతాం. కాబట్టి పిల్లవాడిని ఎవరికైనా ఇచ్చేయి, లేదా ఎక్కడైనా వదిలివేయి...' అని చెప్పారు. అయితే పిల్లవాడిని తీసుకోవడానికి ఎవరూ సిద్ధపడలేదు. రెండురోజులపాటు నడిచి అడవిలో ఒక గిరి కార్మికుడి వద్ద విడిచి వచ్చాను... ఆ తరువాత నా జీవితం, నా మనసూ నా ఆధీనంలో లేవు. కండ్లనుంచి కన్నీళ్ళు వరదలై పారాయి..."

## Keywords

| | | |
|---|---|---|
| 1. Firmans | 2. *Vetti* | 3. Feudal System |
| 4. Subordinate kings | 5. Legitimate rights | 6. Guerilla Squad. |
| 7. Jagirdars | 8. Representative Government | |

## Improve your learning

1. Why do you think was the literacy rate in Hyderabad state was lower than other princely states?
2. Describe the activities of the Andhra Maha Sabha for the promotion of education.
3. What were the demands of the Hyderabad State Congress and how many of them were fulfilled after 1948?
4. Do you think that the Telangana Armed struggle helped to end the rule of the Nizam? Give your reasons.
5. Read the paragraphs under the heading 'Feudal System of the State' and answer the following: Do you support the Feudal system of the Nizams? Why?
6. Many movements were led against the rulers in the past. Do you find any movements taken up nowadays? If yes, what are they?
7. What questions would you ask the librarian to know about the library of your area?
8. Locate the following places of Nizam's rule in the India map.

   a) Aurangabad  b) Warangal  c) Raichur  d) Gulbarga

   e) Hyderabad  f) Khammam
9. Collect the pictures of leaders of the Telangana armed struggle.

D8K7S8

SCERT, TELANGANA

## కీలకపదాలు

1. ఫర్మానాలు
2. వెట్టి
3. ఫ్యూడల్ వ్యవస్థ
4. సామంతరాజులు
5. చట్టబద్ధమైన హక్కులు
6. గస్తీ దళం
7. జాగీర్దారులు
8. ప్రాతినిధ్య ప్రభుత్వం

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి

Z1X2U6

1. ఇతర రాజ్యాలతో పోలిస్తే హైదరాబాదు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తక్కువగా ఎందుకు ఉంది?
2. విద్యావ్యాప్తికి ఆంధ్ర మహాసభ చేపట్టిన కార్యక్రమాలను వివరించండి.
3. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు కోరికలు ఏమిటి? 1948 తరువాత వాటిలో ఎన్ని నెరవేరాయి?
4. నిజాం పాలన అంతం కావడానికి తెలంగాణ సాయుధ పోరాటం దోహదపడిందా? మీ కారణాలను పేర్కొనండి.
5. 'రాష్ట్రంలో ఫ్యూడల్ వ్యవస్థ' పేరా చదివి కింది ప్రశ్నకు సమాధానం రాయండి.

   నిజాం రాజ్యంలో ఉన్న ఫ్యూడల్ వ్యవస్థను మీరు సమర్థిస్తారా? అయితే ఎందుకు?
6. గతంలో పాలకులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయా? ఈ మధ్యకాలంలో అటువంటి ఉద్యమాలు తలెత్తాయా? జరిగి ఉంటే అవి ఏమిటి?
7. మీ ప్రాంత గ్రంథాలయం గురించి తెలుసుకోవడానికి గ్రంథాలయ అధికారిని ఏయే ప్రశ్నలు అడగాలో రాయండి.
8. భారతదేశ పటంలో పూర్వం నిజాం పాలనాపరిధిలో ఉన్న కింది ప్రదేశాలను గుర్తించండి.

   ఎ) ఔరంగాబాద్ బి) వరంగల్ సి) రాయచూర్

   డి) గుల్బర్గా ఇ) హైదరాబాద్ ఎఫ్) ఖమ్మం
9. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుల చిత్రాలను సేకరించండి.

SCERT, TELANGANA

CHAPTER 13

# The Indian Constitution

W6D7D6

For centuries different parts of our country were under the rule of kings and queens. However, when our leaders fought against the British colonial rule, they wanted the future government of India to be democratic and not monarchic. They wanted India to be ruled by the people themselves with the help of elected representatives.

- Why did not the leaders who fought for freedom want India to be ruled by kings and queens? Discuss.

When India gained freedom from colonial rule, it was decided to put together basic principles for which we stood and principles and procedures by which our country would be ruled. These were written down in a book called the 'Constitution of India'.




A Constitution is a set of rules about how the country should be governed – how the laws that run it would be made or changed, how the government should be formed, what would be the role of the citizens, what would be their rights, etc. Above all, the Constitution sets before the country the goals for which the country has to strive.

- If you and your classmates were asked to formulate five goals for the country – what would they be? How would you arrive at those five goals? Discuss in the class and work with the help of your teacher.

## Making of the Indian Constitution

The Indian Constitution was drafted under very difficult circumstances. The country had been controlled by Britain for about 200 years and its institutions had been designed to suit their needs. The country had just been partitioned due to communal conflicts. A large part of the country was ruled by Princely states (like the Nizam of Hyderabad). Apart from social and cultural diversity, there were huge differences between rich and poor, upper and lower castes, men and women. The leaders were concerned about keeping the country together and not allowing it to break up any further. This meant that all the diverse people should feel that they have an effective role in the running of the country. Our national movement was not merely a struggle against the foreign rule. It also sought to end inequalities, exploitation and discriminations in our society. Literacy levels and education were very low. There was acute poverty and lakhs of people had died of famine and epidemics.

SCERT, TELANGANA

B8V4T3

# భారత రాజ్యాంగం

మన దేశంలోని వివిధ ప్రాంతాలు శతాబ్దాల పాటు రాజులు, రాణుల పాలనలో ఉన్నాయి. అయితే మన నాయకులు బ్రిటిషు వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు దేశ భవిష్యత్తు, ప్రభుత్వం రాజరిక పాలనలో కాకుండా ప్రజాస్వామికంగా ఉండాలని కోరుకున్నారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజలు తమను తామే పరిపాలించుకోవాలని కోరుకున్నారు.

- స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులు భారతదేశం రాజులు, రాణులతో పాలించబడాలని ఎందుకు కోరుకోలేదో చర్చించండి.

వలస పాలన నుండి భారతదేశం విముక్తి పొంది మనం సమాన పౌరులము, సూత్రాలను, దేశాన్ని పరిపాలించే విధానాలను, ఒక చోట పొందు పరచాలనుకున్నారు. వీటిని భారత రాజ్యాంగం అనే పుస్తకంలో పొందుపరిచారు.



सत्यमेव जयते

రాజ్యాంగం అన్నది దేశాన్ని ఎలా పరిపాలించాలి - చట్టాలు ఎలా చేయాలి, వాటిని ఎలా మార్చాలి, ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుంది, పౌరుల పాత్ర ఏమిటి, వాళ్ళ హక్కులు ఏమిటి వంటి విషయాలను కలిగి ఉంటుంది. అన్నిటికీ మించి రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవటానికి దేశం కృషి చేయాలి.

- దేశానికి ఇటువంటి లక్ష్యాలు రూపొందించుకున్నామని విన్నప్పుడు, మీ సహచర విద్యార్థుల అభిప్రాయం తెలుసుకోండి.

అవి ఏమైనా ఉంటాయా? వీటిని నిర్ణయించే ప్రక్రియ ఏది? వాటిని చేరుకోవటానికి ఏం చేస్తారు? తరగతిలో మీ టీచరు సహాయంతో చర్చించండి.

## భారత రాజ్యాంగ రూపకల్పన

చాలా క్లిష్ట పరిస్థితులలో భారత రాజ్యాంగానికి రూపకల్పన జరిగింది. దాదాపు 200 ఏళ్ళపాటు బ్రిటిషువాళ్ళు పాలించారు. వాళ్ళకి అనుగుణంగా ఉండే సంస్థలను వాళ్ళు రూపొందించుకున్నారు. మతకల్లోలాల వల్ల దేశ విభజన జరిగింది. దేశంలో అధిక భాగం (ప్రాంతాలలో సగం మాదిరి) రాజరిక పాలనలో ఉండేది. సామాజిక, సాంస్కృతిక వ్యవస్థలలో కాకుండా ధనిక- పేద మధ్య, అగ్ర-నిమ్న కులాల మధ్య, స్త్రీ-పురుషుల మధ్య చాలా తేడాలు ఉన్నాయి. దేశం మరిన్ని ముక్కలు కాకుండా ఒకటిగా ఉంచటానికి నాయకులు కృషి చేశారు. దేశాన్ని నడపటంలో తమకు కూడా పాత్ర ఉండాలని అన్ని వర్గాల ప్రజలూ భావించాలి. మన జాతీయోద్యమం కేవలం విదేశీ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం కాదు. అసమానతలను, దోపిడీని, వివక్షతను ప్రతీ మన సమాజం నుండి నిర్మూలించాలని భావించింది. దేశంలో అప్పుడు అక్షరాస్యత స్థాయి, ఆయుర్దాయం చాలా తక్కువగా ఉన్నాయి. తీవ్ర పేదరికం ఉంది, కరువు కాటకాల్లో లక్షలాది ప్రజలు చనిపోయారు.

SCERT TELANGANA

The country was dependent upon foreign nations even for its basic needs like foodgrains. It was necessary, therefore, to set out the vision of the future society and design a strong framework for achieving it.

- Find out from your grandparents or old neighbours who were there at the time of independence about how things were at that time and what they felt about the future of the country.

There were sharp differences of opinion among the leaders of the national movement about how we could make a better society after Independence. Yet most leaders agreed that independent India would be governed according to the principles of democracy in which:

i. every one will be equal before law and will have certain fundamental rights guaranteed to them,

ii. the government would be formed by general elections based on the principles of 'universal adult franchise' or right of every adult citizen, irrespective of gender, caste, religion, education, or wealth to vote in elections.

## Early Drafts of Constitution

Even before independence, in 1928, Motilal Nehru and eight other Indian National Congress leaders drafted a Constitution for India. In 1931, the resolution at the Karachi session of the Indian National Congress dwelt on how independent India's Constitution should look like. Both these documents were committed to universal adult franchise, right to freedom and equality.

- Can you list out some of the inequalities and discriminations prevalent in our society at the time of Independence?
- Here is a set of statements that is put in pairs, but some of it has wrong information. Can you correct them?

a) A model constitution was drafted - Motilal Nehru

b) Leaders agreed that illiterate people should not vote - universal adult franchise

c) Provincial legislature - Constitution adopted some colonial laws

d) Partition - large number of people were killed and forced to migrate

e) Restriction on women voting - commitment to social reform in India



*Fig 13.1: India celebrates Republic Day on 26th January every year. This is a photograph of NCC cadets marching as part of the celebrations.*

SCERT, TELANGANA

మౌలిక అవసరాలైన ఆహారధాన్యాల కోసం కూడా ఇతర దేశాలపై మన దేశం ఆధారపడి ఉండేది. కాబట్టి భవిష్యత్తు సమాజానికి ఒక లక్ష్యాన్ని ఇవ్వడం, దానిని చేరుకోవడానికి ఒక పథకం కూడా అవసరమయ్యింది.

- స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఉన్న మీ తాత, అవ్వలను కానీ, మీ చుట్టుపక్కల ఉన్న వృద్ధులను కానీ అప్పుడు పరిస్థితులు ఎలా ఉండేవో, సమాజ భవిష్యత్తు గురించి వాళ్లు ఏమి భావించారో తెలుసుకోండి.

స్వాతంత్ర్యం తర్వాత మెరుగైన సమాజాన్ని రూపొందించే విధానంపై జాతీయోద్యమ నాయకుల్లో తీవ్రమైన అభిప్రాయ భేదాలు ఉండేవి. అయినప్పటికీ స్వతంత్ర భారతదేశం ప్రజాస్వామిక సూత్రాల ప్రకారం నడవాలని చాలా ముందే అంగీకరించారు, ఇందులో:

అ) చట్టం ముందు ప్రజలందరూ సమానులుగా ఉంటారు, అందరికీ కొన్ని ప్రాథమిక హక్కులు ఉంటాయి.

ఆ) 'సార్వజనీన వయోజన ఓటుహక్కు' అంటే లింగ, కుల, మత, జాతి, సంపద భేదం లేకుండా వయోజనులందరికీ ఎన్నికల్లో ఓటు వేసే హక్కు ద్వారా సాధారణ ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వం ఏర్పడుతుంది.

### రాజ్యాంగ తొలి ప్రతులు

స్వాతంత్ర్యం రాకముందే 1928లో మోతీలాల్ నెహ్రూ, భారత జాతీయ కాంగ్రెసుకి చెందిన మరో 8 మంది కలిసి భారతదేశ రాజ్యాంగాన్ని రాశారు. 1931లో కరాచి సమావేశంలో భారత రాజ్యాంగం ఎలా ఉండాలో భారత జాతీయ కాంగ్రెసు ఒక తీర్మానం చేసింది. ఈ రెండు పత్రాలు కూడా సార్వజనీన వయోజన ఓటుహక్కు, స్వేచ్ఛ, సమానత్వ హక్కు, అన్న వాటికి కట్టుబడి ఉన్నాయి.

- స్వాతంత్ర్యం వచ్చిన నాటికి మన దేశంలో ఉన్న అసమానతలు, వివక్షతలలో కొన్నింటిని పేర్కొనండి.
- ఇక్కడ ఇవ్వబడిన కొన్ని వాక్యాలు ఉన్నాయి. కొన్నింటిలో తప్పుడు సమాచారం ఉంది. వాటిని సరిచేయండి.

అ) సమగ్ర రాజ్యాంగ ప్రతిని రాశారు – మోతీలాల్ నెహ్రూ.

ఆ) నిరక్షరాస్యులు ఓటు వేయకూడదని నాయకులు అంగీకరించారు – సార్వజనీన వయోజన ఓటుహక్కు.

ఇ) రాష్ట్రాల శాసన సభలు – వలస పాలన చట్టాలను కొన్నింటిని రాజ్యాంగం తీసుకుంది.

ఈ) దేశ విభజన – చాలామంది చంపబడ్డారు, కాందిశీకులు చేయబడ్డారు.

ఉ) మహిళలకు ఓటు లేకుండా చేయటం – భారతదేశంలో సామాజిక సంస్కరణలకు కట్టుబడి ఉండటం.



చిత్రం 15.1 : భారతదేశం ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటుంది. ఈ వేడుకలలో పాల్గొన్న ఎన్.సి.సి. విద్యార్థుల కవాతును మీరు చిత్రంలో చూడవచ్చు

SCERT TELANGANA



The socialist revolution in Russia and China had inspired many Indians to think of shaping a system based on social and economic equality. All these factors influenced the making of our Constitution.

Moreover, the British too had introduced some basic institutions of democratic rule in India. However, only certain categories of people could vote in the elections. British had introduced very weak legislatures. Elections were held in 1937 to Provincial Legislatures and Ministries all over British India. These were not fully democratic governments. But the experience gained by Indians in the working of the legislative institutions proved to be very useful for the country in setting up its own institutions and working in them. That is why the Indian Constitution adopted many institutional details and procedures from colonial laws.

*Fig 13.2: The President of the Constituent Assembly, Dr. Rajendra Prasad and the Chairman of the Drafting Committee, Dr. B. R. Ambedkar greeting each other.*

- What were the sources of inspiration and ideas for framing our Constitution?

First of all, they were inspired by the struggle waged by the diverse kinds of Indian people and their aspiration for a better world to live in. They knew that it was their sacred duty to help build an India in which all these diverse kinds of people may realise their aspirations. They were also deeply influenced by the thoughts of Mahatma Gandhi and other national leaders.

Secondly, many of our leaders were inspired by the ideals of the French Revolution, the practice of parliamentary democracy in Britain and the Bill of Rights in the USA.

## The Constituent Assembly

The Constitution was drafted by an assembly of elected representatives called the Constituent Assembly. Elections to the Constituent Assembly were held in July 1946. Its first meeting was held in December 1946. With the partition of the country in August 1947, the Constituent Assembly was also divided into the Constituent Assembly of India and that of Pakistan.

SCERT TELANGANA



చిత్రం 13.2 : ఒకరికొకరు అభివాదం చేసుకుంటున్న రాజ్యాంగసభ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డా॥ బి.ఆర్. అంబేద్కర్

రష్యా దేశంలో సోషలిస్టు విప్లవం భారతదేశాన్ని సామాజిక, ఆర్థిక సమానత్వంతో రూపొందేలా స్ఫూర్తినిచ్చింది.

మన రాజ్యాంగాన్ని రూపొందించటంలో ఈ అంశాలన్నీ ప్రభావితం చేశాయి.

అంతేకాకుండా, బ్రిటిషు వాళ్లు కూడా భారతదేశంలో ప్రజాస్వామిక పాలనకు కొన్ని సంస్థలను ప్రవేశపెట్టారు. పరిమిత వ్యక్తులలో కొన్ని వర్గాల ప్రజలు మాత్రమే ఓటు వేయగలిగేవాళ్లు. బ్రిటిషు వాళ్లు చాలా బలహీన శాసన సభలను ప్రవేశపెట్టారు. రాష్ట్రాల శాసనసభలకు, మంత్రివర్గాలకు బ్రిటిషు ఇండియా అంతటా 1937లో ఎన్నికలు జరిగాయి. ఇవి పూర్తిగా ప్రజాస్వామిక ప్రభుత్వాలు కావు. అయితే ఈ శాసనసభలలో పొందిన అనుభవం దేశం తన సొంత శాసనసభలను ఏర్పాటు చేయటంలో సహాయపడింది. ఈ కారణం వల్లనే మన చట్టాలలోని అనేక విధానాలను, సంస్థాగత విధానాలను భారత రాజ్యాంగం తనకు అనువుగా మలుచుకుంది.

- మన రాజ్యాంగాన్ని రూపొందించటంలో ఏ ఏ ఆలోచనలు స్ఫూర్తిని ఇచ్చాయి?

ముందుగా భారతదేశంలో వివిధ రకాల ప్రజలు న్యాయమైన సమాజాన్ని కోరుతూ చేసిన పోరాటాలు రాజ్యాంగ నిర్మాణానికి స్ఫూర్తినిచ్చాయి. ఈ ప్రజలందరి కలలు నిజం చేసే భారత దేశాన్ని నిర్మించటం తమ పవిత్ర కర్తవ్యంగా భావించారు. మహాత్మా గాంధీ, ఇతర జాతీయ నాయకుల ఆలోచనలతో వాళ్లు ప్రభావితమయ్యారు.

రెండవది, ఫ్రెంచి విప్లవం ఆదర్శాలతో, బ్రిటన్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంతో, అమెరికాలో హక్కుల పత్రంతో మన నాయకులలో అనేకమంది ప్రేరణ పొందారు.

## రాజ్యాంగ సభ

ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ఏర్పడిన రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని రాసింది. రాజ్యాంగ సభకు 1946 జూలైలో ఎన్నికలు జరిగాయి. రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946 డిసెంబర్‌లో జరిగింది. 1947 ఆగస్టులో దేశ విభజనతో రాజ్యాంగ సభను కూడా భారతదేశ, పాకిస్తాన్ రాజ్యాంగ సభలుగా విభజించారు.

SCERT, TELANGANA



**Sarojini Naidu** **Durgabai Deshmukh** **N.G. Ranga** **T. Prakasam**

The Indian Constituent Assembly had 299 members. The Assembly adopted the Constitution on 26 November 1949 but it came into effect from 26 January 1950. To mark this day, we celebrate January 26 as Republic Day every year.

The members of the Constituent Assembly were elected mainly by the members of the existing provincial legislatures formed during the British rule. Some of the members were nominated by the kings ruling over some parts of the country. Its members came from all the regions of the country. The Assembly was dominated by the members of the Indian National Congress party and there were very few members of other parties like Dr. B. R. Ambedkar. Even though most members were from the same party, most of them held very different views on most issues. There were very few women, just about fifteen. Smt. Durgabai Deshmukh was one of them.

- Why do you think were the kings allowed to nominate members to the Constitutent Assembly?
- Why do you think were there very few women members? Do you think it would have been better if there had been more women members?

First, some basic principles were decided and agreed upon: that India will be a Sovereign Republic; that it will have within several states with autonomous powers; that it will be democratic; that it will secure justice, equality and freedom to all citizens; that the interests of minorities, tribals and depressed classes will be safeguarded; and that India will work for world peace and welfare of all mankind. This is called the 'Objectives Resolution' and it was moved by Jawaharlal Nehru, the first Prime Minister of India. These became the guiding principles for drafting the Constitution.

Then, a Drafting Committee chaired by Dr. B. R. Ambedkar prepared a draft Constitution for discussion. Several rounds of thorough discussion took place on the Draft Constitution, clause by clause. There were intense debates on all important provisions. They were examined from different points of view and finally, decisions were taken by majority vote. More than two thousand amendments to the Draft Constitution were considered. The members deliberated for 114 days spread over three years. Every word spoken in the

SCERT, TELANGANA

   

సరోజినీ నాయుడు | దుర్గాబాయి దేశ్‌ముఖ్ | ఎన్.జి. రంగా | టి. ప్రకాశం

భారత రాజ్యాంగ సభలో 299 సభ్యులున్నారు. ఈ సభ 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించింది, అయితే ఇది 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. దీనికి గుర్తుగానే మనం ప్రతి సంవత్సరం జనవరి 26ను గణతంత్ర దినంగా జరుపుకుంటాం.

రాజ్యాంగ సభ సభ్యులను ప్రధానంగా బ్రిటిషు పాలనలో ఏర్పాటైన రాష్ట్ర శాసనసభ నుంచి ఎన్నుకున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలను పాలిస్తున్న రాజులు కొంతమంది సభ్యులను నామినేట్ చేశారు. రాజ్యాంగ సభ సభ్యులు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చారు. వీరిల్లో భారత జాతీయ కాంగ్రెసుకి చెందిన సభ్యులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇతర పార్టీలకు చెందిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ వంటివారు చాలా శక్తివంతంగా ఉన్నారు. అధిక సంఖ్యాకులు ఒకే పార్టీకి చెందిన వాళ్లైనప్పటికీ పలు అంశాలపై వాళ్ల దృక్పథాలలో ఎంతో తేడా ఉంది. మహిళలు చాలా తక్కువగా – కేవలం పదిహేను మంది ఉన్నారు. వాళ్లలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఒకరు.

- రాజ్యాంగ సభకు సభ్యులను నామినేట్ చేయటానికి రాజులను ఎందుకు అనుమతించారు?
- మహిళా సభ్యులు చాలా తక్కువగా ఎందుకు ఉన్నారు? మహిళా సభ్యులు ఇంకా ఎక్కువ సంఖ్యలో ఉంటే బాగుండేదా?

ముందుగా కొన్ని మౌలిక సూత్రాలను రూపొందించి, వాటిని అంగీకరించారు. వాటిలో భారతదేశం సర్వసత్తాక, గణతంత్ర దేశంగా ఉంటుంది. స్వతంత్ర అధికారాలు కలిగిన అనేక రాష్ట్రాలు ఉంటాయి, ప్రజాస్వామికంగా ఉంటుంది. న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ పౌరులందరికీ ఇస్తుంది. అల్పసంఖ్యాక వర్గాలు, గిరిజనులు, అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడుతుంది. ప్రపంచశాంతి కోసం, మానవాళి అంతటి సంక్షేమం కోసం భారతదేశం పాటుపడుతుంది. దీనిని 'లక్ష్యాల తీర్మానం' అంటారు. భారతదేశ మొదటి ప్రధాని అయిన జవహర్‌లాల్ నెహ్రూ దీనిని ప్రతిపాదించారు. రాజ్యాంగాన్ని రూపొందించటంలో ఇవి మార్గదర్శక సూత్రాలుగా పనిచేశాయి.

తరువాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఛైర్మన్‌గా ఏర్పడిన డ్రాఫ్టింగ్ కమిటీ చర్చ నిమిత్తం రాజ్యాంగ ముసాయిదా ప్రతిని తయారుచేసింది. ఈ రాజ్యాంగ ముసాయిదా ప్రతిలోని ప్రతి అంశంపై అనేకసార్లు చర్చలు జరిగాయి. లిఖితపూర్వకంగా చర్చలు జరిగేవి. ముఖ్యమైన అన్ని అంశాలను అన్ని దృక్కోణాల నుంచి పరిశీలించారు. అధిక శాతం సభ్యుల ఓట్ల ఆధారంగా అంతిమ నిర్ణయాలు తీసుకున్నారు. ముసాయిదా ప్రతికి రెండు వేలకు పైగా సవరణలను పరిగణనలోకి తీసుకున్నారు. మూడు సంవత్సరాల కాలంలో 114 రోజులపాటు సభ్యులు చర్చలు జరిపారు. రాజ్యాంగ సభలో మాట్లాడిన ప్రతి మాటను నమోదుచేసి,

SCERT TELANGANA



*Fig 13.3 : All Constituent Assembly members signed an illustrated version of the constitution. Here, you can see Jawaharlal Nehru signing the Constitution.*

Constituent Assembly has been recorded and preserved. These are called **'Constituent Assembly Debates.'**

- Which of the guiding principles in the Objectives Resolution do you think is the most important? Give your reasons for it. Do other students have a different opinion about this?

## The Dream and the Promise

Let us begin by understanding the overall philosophy of what our Constitution is all about. We can understand it by reading the views of some of our major leaders about our Constitution. But it is equally important to read what the Constitution says about its own philosophy. The Preamble of the Constitution states it's philosophy.

Some of you may have noticed a name missing from the sketches of the makers of the Constitution: Mahatma Gandhi. He was not a member of the Constituent Assembly. Yet there were many members who followed his vision. Writing in the magazine Young India in 1931, he had spelt out what he wanted the Constitution to do:

> I shall strive for a Constitution which will release India from all thraldom and patronage... I shall work for an India in which the poorest shall feel that it is their country in whose making they have an effective voice; an India in which there shall be no high class and low class of people; an India in which all communities shall live in perfect harmony. There can be no room in such an India for the curse of untouchability or the curse of the intoxicating drinks and drugs. Women will enjoy the same rights as men... I shall be satisfied with nothing else.
>
> **- Mahatma Gandhi**

This dream of an India without inequality was shared by Dr. Ambedkar, who played a key role in the making of the Constitution. But he had a different understanding of how inequalities could be removed. In his concluding speech to the Constituent Assembly, he stated his anxiety very clearly:

> On the 26th of January 1950, we are going to enter life of contradictions. In politics, we will have equality and in social and economic life, we will have inequality. In politics, we will be recognising the

SCERT, TELANGANA



చిత్రం 15.3 : రాజ్యాంగ సచిత్ర ప్రతిపై రాజ్యాంగసభ సభ్యులందరూ సంతకాలు చేశారు. ఇక్కడ జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగం మీద సంతకం చేస్తున్నారు

సభ్యుడు కాదు. అయితే అతడి దృక్పథాన్ని అనుసరించిన సభ్యులు అనేక మంది ఉన్నారు. 1931లో 'యంగ్ ఇండియా' అన్న పత్రికలో తాను రాజ్యాంగం నుంచి ఏమి ఆశిస్తున్నానో గాంధీజీ పేర్కొన్నారు:

భద్రపరిచారు. వీటిని 'రాజ్యాంగ సభ చర్చలు' అంటారు.

- ఉద్దేశాల తీర్మానంలోని ఏ మార్గదర్శక సూత్రం అన్నిటికంటే ముఖ్యమైనది? దానికి మీ కారణాలను చెప్పండి. దీనిపై ఇతర విద్యార్థులకు వేరే అభిప్రాయాలు ఉన్నాయా?

భారతదేశాన్ని అన్ని రకాల దాస్యం నుంచి, పోషణ నుంచి విముక్తం చేసే రాజ్యాంగం కోసం నేను కృషి చేస్తాను... అత్యంత పేదలు ఇది తమ దేశమని, దాని నిర్మాణంలో తమకూ పాత్ర ఉందని భావించే భారత దేశం కోసం, ఉన్నతవర్గ, నిమ్నవర్గ ప్రజలు లేని భారతదేశం కోసం, అన్ని మతాల వాళ్లు, కులాల వాళ్లు సామరస్యంతో ఉండే భారతదేశం కోసం నేను కృషి చేస్తాను. ఇటువంటి భారతదేశంలో అంటరానితనం అనే శాపం, మత్తు పానీయాలు, మత్తుమందులు అనే శాపం ఉండదు. మహిళలకూ పురుషులతో సమానంగా హక్కులు ఉంటాయి... ఇంతకంటే తక్కువ దానితో నేను సంతృప్తి పడను. – మహాత్మా గాంధీ

## రాజ్యాంగ ఆశయాలు, హామీలు

మన రాజ్యాంగ తాత్వికతను అర్థం చేసుకోవటానికి ముందుగా ప్రయత్నిద్దాం. రాజ్యాంగంపై మన ప్రధాన నాయకుల దృక్పథాన్ని చదవటం ద్వారా దాని తాత్వికతను అర్థం చేసుకోవచ్చు. తన తాత్వికత గురించి రాజ్యాంగమే ఏం చెబుతోందో కూడా చదవాలి. రాజ్యాంగ పీఠిక ఇదే పని చేస్తుంది.

రాజ్యాంగ సంస్థల చిత్రాలలో ఒకరి చిత్రం లేకపోవటం మీలో కొందరు గమనించి ఉంటారు: మహాత్మా గాంధీ. అతడు రాజ్యాంగ సభలో

అసమానతలు లేని భారతదేశమన్న ఈ కల రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన డా॥ అంబేద్కర్‌కి కూడా ఉంది. అయితే ఈ అసమానతలను ఎలా నిర్మూలించాలన్న దానిపై అతడికి భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. రాజ్యాంగ సభ ముగింపు ఉపన్యాసంలో అతడు తన ఆందోళనను చాలా స్పష్టంగా పేర్కొన్నాడు:

1950 జనవరి 26న మనం వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయాల్లో మనకి సమానత ఉంటుంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితాల్లో అసమానత ఉంటుంది.

SCERT, TELANGANA

principle of one man one vote and one vote one value. In our social and economic life, we shall, by reason of our social and economic structure, continue to deny the principle of one man one value. How long shall we continue to live this life of contradictions? How long shall we continue to deny equality in our social and economic life? If we continue to deny it for long, we will do so only by putting our political democracy in peril.

**- Dr. B. R. Ambedkar**

Finally let us turn to Jawaharlal Nehru giving his famous speech to the Constituent Assembly at the stroke of midnight on August 15, 1947:

That future is not one of ease or resting but of incessant striving so that we may fulfil the pledges we have so often taken and the one we shall take today. The service of India means the service of the millions who suffer. It means the ending of poverty and ignorance and disease and inequality of opportunity. The ambition of the greatest man of our generation has been to wipe every tear from every eye. That may be beyond us, but as long as there are tears and suffering, so long our work will not be over.

**- Jawaharlal Nehru**

Read the above three quotations carefully.

- Can you identify one idea that is common to all these three?
- What are the differences in their ways of expressing that common idea?

## Preamble of the Constitution

The values that inspired and guided the freedom struggle formed the foundation for India's democracy.

These values are embedded in the 'Preamble' of the Indian Constitution, which is a short statement of its basic principles and objectives. They guide all the provisions of Indian Constitution.

Let us read the preamble of our Constitution very carefully and understand the meaning of each of its key words. Think of some examples in the context of each of the terms mentioned here.

If you read it carefully, there is one basic sentence here:

**"We the people of India, having resolved to constitute India into a Republic and to secure to all its citizens Justice, Liberty, Equality and Fraternity give ourselves this Constitution."**

- The people of India decided ('resolved') to achieve two objectives. What were these?
- What did they do in order to achieve these objectives?

**WE THE PEOPLE OF INDIA:** The Constitution has been drawn up and enacted by the people through their representatives, and not handed down to them by a king or any outside powers. This is an assertion of the democratic nature of our Republic.

**REPUBLIC:** The head of the state is an elected person and not a hereditary position as in a kingdom.

**SOVEREIGN:** India will have supreme right to take decisions on internal as well as external matters and make her own laws. No external power can make laws for India.

**SOCIALIST:** Wealth is generated socially by all through their work and it

SCERT, TELANGANA

రాజకీయాల్లో ఒక మనిషి ఒక ఓటు, ఒక ఓటు ఒకే విలువ అన్న సిద్ధాంతాన్ని అనుసరించబోతున్నాం. మన సామాజిక, ఆర్థిక జీవితాలలో మనకున్న సామాజిక, ఆర్థిక చట్రం కారణంగా ఒక మనిషి, ఒక విలువ అన్న సూత్రాన్ని అమలు చేయలేం. ఈ వైరుధ్య జీవనాన్ని ఎంత కాలం భరించాలి? సామాజిక, ఆర్థిక జీవితాలలో సమానత్వాన్ని ఎంతకాలం తిరస్కరించాలి? ఈ వైరుధ్యాలు ఎక్కువకాలం కొనసాగితే మన రాజకీయ ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది.

– డా॥ బి.ఆర్. అంబేద్కర్

చివరగా 1947 ఆగస్టు 15, అర్ధరాత్రి సమయంలో రాజ్యాంగ సభను ఉద్దేశించి జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసాన్ని చూద్దాం:

మన భవిష్యత్తు విశ్రాంతి, సుఖాలతో ఉండబోవటం లేదు. గతంలో పలుమార్లు చేసిన ప్రతిజ్ఞలు, ఈ రోజు చేయబోతున్న ప్రతిజ్ఞను నిలుపుకోటానికి మనం నిరంతరం శ్రమించాల్సి ఉంటుంది. భారతదేశానికి సేవ చేయటమంటే, బాధలో ఉంటున్న కోట్లాది వ్యధార్తులకు సేవ చేయటమే. దీని అర్థం పేదరికాన్ని, అజ్ఞానాన్ని, రోగాలను, అవకాశాలలో అసమానతలను అంతం చేయటం. ప్రతి వ్యక్తి కన్నీటి బిందువును తుడవాలని మన తరం మహా నాయకుడు కలగన్నాడు. అది మనకు సాధ్యం కాకపోవచ్చు. కానీ కన్నీళ్లు, కష్టాలు ఉన్నంతకాలం మన పని అంతా సగంలోనే ఉంటుంది.

– జవహర్‌లాల్ నెహ్రూ

పైన ఇచ్చిన పేరాలను జాగ్రత్తగా చదవండి.

- ఈ పేరాలలో ఉన్న ఒకే భావనను గుర్తించండి.
- ఈ ఒకే భావాన్ని మూడ్గురూ వేర్వేరుగా, ఏ విధంగా వ్యక్తపరిచారు?

## రాజ్యాంగ పీఠిక

స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చి, మార్గదర్శకంగా నిలిచిన విలువలే భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచాయి.

ఈ విలువలు భారత రాజ్యాంగ 'పీఠిక'లో పొందుపరిచి ఉన్నాయి. రాజ్యాంగ ఉద్దేశాలను, మౌలిక సూత్రాలను ఈ పీఠిక తెలియచేస్తుంది. భారత రాజ్యాంగంలోని అన్ని అంశాలకు ఇది మార్గదర్శకం చేస్తుంది.

రాజ్యాంగ పీఠికను జాగ్రత్తగా చదివి దాంట్లోని ప్రతి కీలక పదం అర్థాన్ని తెలుసుకుందాం. ఇక్కడ పేర్కొన్న ప్రతి దానికి దాని నిజజీవితంలో ఒక ఉదాహరణను ఆలోచించండి.

పీఠికను మళ్లీ జాగ్రత్తగా చదివితే ఇక్కడొక ముఖ్యమైన వాక్యం ఉంది:

"భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని గణతంత్రంగా ఏర్పాటు చేయటానికి తీర్మానించి దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత, సౌభ్రాతృత్వం ఇస్తూ మాకు మేము ఈ రాజ్యాంగాన్ని ఇచ్చుకుంటున్నాం."

- భారత ప్రజలు తమ ఉద్దేశాలు సాధిస్తామని నిర్ణయించారు (తీర్మానించారు). ఈ రెండూ ఏమిటి?
- ఈ ఉద్దేశాలు నెరవేర్చటానికి వాళ్లు ఏం చేశారు?

**భారతదేశ ప్రజలమైన మేము:** ఈ రాజ్యాంగాన్ని ప్రజలు తమ ప్రతినిధుల ద్వారా రాసి, చట్టంగా చేశారు. అంతేకాని దీనిని రాజులుగాని, బయటి శక్తులుగాని వాళ్లకి ఇవ్వలేదు. మన గణతంత్ర ప్రజాస్వామిక స్వభావాన్ని ఇది చాటి చెప్తుంది.

**గణతంత్రం:** ఎన్నికైన వ్యక్తి దేశాధినేత అవుతాడు. అంతేకాని రాజ్యంలో మాదిరి వారసత్వంగా అధికారం రాదు.

**సర్వసత్తాక:** అంతర్గత, విదేశీ వ్యవహారాలన్నింటిలో నిర్ణయాలు తీసుకోటానికి, చట్టాలు చేయటానికి భారతదేశానికి పూర్తి హక్కు ఉంటుంది. బయటి శక్తులు ఏవీ భారతదేశానికి చట్టాలు రూపొందించలేవు.

**సామ్యవాదం:** తమ పని ద్వారా ప్రజలందరూ సంపదను సృష్టిస్తారు. దానిని అందరూ సమానంగా

**WE, THE PEOPLE OF INDIA, having Solemnly resolved to constitute India into a SOVEREIGN, SOCIALIST, SECULAR, DEMOCRATIC REPUBLIC and to secure to all its citizens:**

**JUSTICE, Social, economic and political;**

**LIBERTY of thought, expression, belief, faith and worship;**

**EQUALITY of status and of opportunity;**

**And to promote among them all FRATERNITY assuring the dignity of the individual and the unity and integrity of the nation;**

**IN OUR CONSTITUENT ASSEMBLY This twenty-sixth day of November, 1949, do HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.**

Subs. by the constitution [Forty-second Amendment] Act, 1976, Sec.2, for "Sovereign Democratic Republic" (w.e.f. 3.1.1977)

Subs. by the constitution [Forty-second Amendment] Act, 1976, Sec.2, for "Unity of the Nation" (w.e.f. 3.1.1977)

should be shared equally by all. The country should strive to reduce and end all kinds of inequalities.

**SECULAR:** The government will not be run on the basis of any religion. Citizens will have complete freedom to follow any religion or no religion at all. Government will not favour any religion.

**DEMOCRATIC:** A form of government where people enjoy equal political rights, elect their representatives to make laws and run the government and hold the representatives accountable.

**JUSTICE:** All citizens should get what is their due; in determining what is due to them no discrimination will be made on account of their birth (into a particular caste, tribe, community or sex) or beliefs (religion, political opinions etc.) or wealth (rich or poor) or status. The government, however, may take special steps to protect those who have been historically wronged (due to caste or gender or communal discrimination).

**EQUALITY:** Our Constit-ution does not promise equality in all respects (like income or property) but it seeks to ensure that all people will enjoy the same status – that is, every one will be governed by the same laws. Secondly, it promises equality of 'opportunity'. This means that all public offices shall be open to all, irrespective of caste or religion. If an office requires special qualification, access to that qualification too will be made equal to all.

SCERT, TELANGANA

**భారతదేశ ప్రజలమైన మేము**
**భారతదేశాన్ని సర్వసత్తాక,**
**సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య**
**గణతంత్ర రాజ్యంగా**
**నిర్మించుకోవడానికి: ఈ**
**పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక,**
**రాజకీయ న్యాయాన్ని ఆలోచన,**
**భావప్రకటన, విశ్వాసం, ధర్మం**
**ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని**
**అంతస్తుల్లోను, అవకాశాల్లోను**
**సమానత్వాన్ని చేకూర్చుటకు:**
**వారందరిలో వ్యక్తి గౌరవాన్ని,**
**జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ**
**సౌభ్రాతృత్వాన్ని**
**పెంపొందించడానికి: 1949**
**నవంబర్, 26న మన రాజ్యాంగ**
**పరిషత్తులో ఎంపిక చేసికొని**
**శాసనంగా రూపొందించుకున్న ఈ**
**రాజ్యాంగాన్ని మాకు మేమే**
**ఇచ్చుకున్నాం.**

Subs. by the constitution [Forty-second Amendment] Act, 1976, Sec.2, for "Sovereign Democratic Republic" (w.e.f. 3.1.1977)

Subs. by the constitution [Forty-second Amendment] Act, 1976, Sec.2, for "Unity of the Nation" (w.e.f. 3.1.1977)

పెంచుతోంది. అన్ని రకాల అసమానతలను తగ్గించటానికి, అంతం చేయటానికి దేశం కృషి చేస్తుంది.

**లౌకికతత్వం:** ఏ మత ఆధారంగా ప్రభుత్వం నడవదు. ఏ మతాన్ని అనుసరించటానికైనా, ఏ మతాన్నీ అనుసరించక పోవటానికైనా ప్రతి ఒక్క పౌరునికి హక్కు ఉంటుంది. ప్రభుత్వం ఏ ఒక్క మతానికీ ప్రాముఖ్యతను ఇవ్వదు.

**ప్రజాస్వామ్యం:** ఇది ప్రజలందరికీ సమాన రాజకీయ హక్కులు ఉండే ప్రభుత్వ విధానం. చట్టాలు చేయటానికి, ప్రభుత్వాన్ని నడపటానికి ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకొంటారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉంటారు.

**న్యాయం:** ప్రతి పౌరునికి వారికి రావలసినది దక్కాలి. వారికి ఏం రావాలి అనేది నిర్ణయించటంలో వారి పుట్టుక (కులం, జాతి, మతం, లింగం), నమ్మకాలు (మత, రాజకీయ వంటి), సంపద (ధనిక, పేద), హోదాలను బట్టి వివక్షత చూపించరు. చారిత్రకంగా (కుల, లింగ, మత వివక్షత కారణంగా) అన్యాయానికి గురైన ప్రజల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టవచ్చు.

**సమానత్వం:** మన రాజ్యాంగం అన్ని అంశాలలో (ఉదాహరణకు ఆదాయం, ఆస్తుల విషయంలో) సమానతను ఇవ్వటం లేదు. కానీ అందరికీ ఒకే హోదా ఉండేలా చూస్తుంది. దీని అర్థం ప్రతి ఒక్కరికీ ఒకే చట్టాలు వర్తిస్తాయి. ఇందువల్ల అది అవకాశాలలో సమానత్వానికి హామీ ఇస్తోంది. దీని అర్థం ప్రభుత్వ అవకాశాలన్నీ కులం, మతంతో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉంటాయి. ఒక వర్గానికి ప్రత్యేక అర్హతలు ఉండాల్సి వస్తే, ఆ అర్హతలు కూడా అందరికీ సమానంగా అందుబాటులో ఉండేలా చేస్తారు.

SCERT, TELANGANA

**LIBERTY:** There will be no unreasonable restrictions on the citizens in what they think, the religion they wish to follow or not to follow, how they wish to express their thoughts and the way they wish to follow up their thoughts in action or come together to form associations or parties.

**FRATERNITY:** To build a sense of bonding and unity among all people. No one should treat a fellow citizen as inferior or as an alien stranger.

Besides the Preamble, our Constitution has a section called "Directive Principles of State Policy." This lays down some specific tasks before the government of India. These are : universalising literacy and education, protection of environment, reducing income inequality etc. These are principles which should guide the government, though we cannot file cases in courts if we feel that the governments are not following them.

To ensure that these ideals become real for all people, the Constitution has a Chapter guaranteeing Fundamental Rights to all citizens – you will study about them in Class IX. Unlike the Directive principles, citizens can take help from courts in case their fundamental rights are denied or violated.

## The System of Government

The Constitution also provides institutional arrangements for ruling the country in accordance with the above ideals and values.

It provides for a Parliamentary form of government. The Parliament, consisting of representatives of the people, makes laws. The laws are implemented by a government formed from among the members of the Parliament and answerable to the Parliament. The country is governed by the Cabinet headed by the Prime Minister and the entire government is headed by the President. (You will read in greater detail about this in the next chapter).

- Why is it necessary for an elected parliament to make laws? Why can't they be made by learned lawyers and judges?
- Why do you think should the Prime Minister and his Cabinet get their decisions and actions approved by the Parliament and answer the questions raised by the members of Parliament? Will it be better if they were answerable only to the President?

Secondly, our country has a federal system. The entire country is considered to be a union of smaller states. Government functions are divided between the Central Government, which is answerable to the Parliament and the State Governments, which are answerable to their own State Assemblies. For example, the central government makes laws regarding and controls the army, railways etc. while the state governments make laws regarding police, road transport, schools etc.

The Central Parliament has two houses, Lok Sabha and Rajya Sabha.

SCERT, TELANGANA

**స్వేచ్ఛ:** పౌరులు వాళ్ళ ఆలోచించే విధానం. వాళ్ళ ఆచరించే మతం, లేక మతాన్ని అనుసరించకపోవటం, తమ భావాలను వ్యక్తపరిచే విధానం, లేదా భావాలను చర్యలలో చేపట్టటం, ఇతరులతో కలిసి సంఘాలు, పార్టీలుగా ఏర్పడటం వంటి స్వేచ్ఛ అందరికీ ఉంటుంది. సరైన కారణాలు లేకుండా నియంత్రణ ఉండదు.

**సౌభ్రాతృత్వం:** ప్రజలందరి మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి. తోటి పౌరులను పరాయివారిగా భావించకుండా, వారిని తక్కువ చేయకుండా ఉండాలి.

పీఠిక కాకుండా మన రాజ్యాంగంలో 'ప్రభుత్వ విధానానికి ఆదేశిక సూత్రాలు' అన్న విభాగం ఉంది. ఇది భారత ప్రభుత్వం ముందు కొన్ని నిర్దిష్ట కర్తవ్యాలను పెడుతోంది. ఉదాహరణకు సార్వజనీన అక్షరాస్యత, విద్య, ఆరోగ్య పరిరక్షణ, ఆదాయ అసమానతలను తగ్గించటం మొదలైనవి. ఈ సూత్రాలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉంటాయి. అయితే ప్రభుత్వాలు వీటిని అనుసరించటం లేదనిపించినపుడు మనం న్యాయ స్థానంలో కేసులు వేయలేం.

ఈ ఆదర్శాలన్నీ ప్రజలందరికీ వర్తింపజేసేందుకు రాజ్యాంగంలో పౌరులందరికీ వర్తించే ప్రాథమిక హక్కులు అన్న అధ్యాయం ఉంది. వీటి గురించి మీరు 9వ తరగతిలో చదువుకున్నారు. ఆదేశిక సూత్రాల మాదిరి కాకుండా ఈ ప్రాథమిక హక్కులు ఉల్లంఘించినప్పుడు, లేదా వాటికి భంగం కలిగినపుడు న్యాయస్థానాల సహాయం తీసుకోవచ్చు.

## ప్రభుత్వ వ్యవస్థలు

ఏ విలువలు, ఆదర్శాలకు అనుగుణంగా దేశాన్ని పరిపాలించటానికి రాజ్యాంగం వ్యవస్థాగత విధానాన్ని కూడా ప్రతిపాదించింది.

ఇది పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని మనకు ఇస్తుంది. ప్రజాప్రతినిధులతో కూడిన పార్లమెంటు చట్టాలు చేస్తుంది. ఈ చట్టాలను పార్లమెంటు సభ్యులతో ఏర్పడిన ప్రభుత్వం అమలు చేస్తుంది. ఇది పార్లమెంటుకి జవాబుదారీగా ఉంటుంది. దేశ పరిపాలనను ప్రధానమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గం (క్యాబినెట్) చేపడుతుంది. ప్రభుత్వం మొత్తానికి రాష్ట్రపతి అధిపతిగా ఉంటారు. (దీని గురించి మరింత వివరంగా తరవాత అధ్యాయంలో చదువుతారు.)

- ఎన్నికైన పార్లమెంటు చట్టాలను ఎందుకు చేయాలి? విద్యావంతులైన న్యాయవాదులు, న్యాయమూర్తులు ఎందుకు చేయకూడదు?
- ప్రధానమంత్రి, మంత్రివర్గం తమ నిర్ణయాలకు పార్లమెంటు ఆమోదాన్ని ఎందుకు పొందాలి? పార్లమెంటు సభ్యులు అడిగే ప్రశ్నలకు వాళ్ళ సమాధానాలు ఎందుకు చెప్పాలి? కేవలం రాష్ట్రపతికి జవాబుదారీగా ఉంటే సరిపోయి ఉంటుందా?

రెండవది. మన దేశం సమాఖ్య వ్యవస్థను కలిగి ఉంది. చిన్న రాష్ట్రాల కలయికతో దేశం ఏర్పడింది. ప్రభుత్వ విధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకి, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర శాసనసభలకి జవాబుదారీగా ఉంటాయి. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం ద్రవ్యం, రైల్వేలకు సంబంధించి చట్టాలు చేసి, వాటిని నియంత్రిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసు, ఆరోగ్య రవాణా, పాఠశాలలు వంటి వాటికి సంబంధించి చట్టాలు చేస్తుంది.

కేంద్ర పార్లమెంటులో లోక్‌సభ, రాజ్యసభ అని రెండు సభలు ఉంటాయి.

SCERT, TELANGANA

While the Lok Sabha is elected by all the people of India, the members of Rajya Sabha are elected by the state assemblies. Thus, the states have a role to play even in making laws in the central government.

- Some countries have a different structure in which there is only a central government which makes laws for the entire country and governs all the provinces or states. Do you think such a system is suited for India? Discuss in the class.

Moreover, our country has a three level democracy. At the country level, we have the Parliament, at the state level, we have the state assemblies and at the district level, we have the local government known as Panchayat Raj system. This is to ensure that people have maximum opportunity to participate in managing public affairs of the country.

In addition, the Constitution also provides for some independent institutions to guard the Constitution. These include the Judiciary (or the law courts), the Comptroller and Auditor General who supervises the expenditure of the governments and the Election Commission which conducts free and fair elections. These are expected to function independent of the governments and report directly to the President.

- Discuss why the courts and judges should be independent of the state and central government authorities.
- Why should the Election Commission be autonomous?

Finally, the Constitution is a living and changing document. Those who made the Indian Constitution felt that it has to be in accordance with people's aspirations and changes in society. They did not see it as a sacred, static and unalterable law. So, they made provisions to incorporate changes from time to time. These changes are called Constitutional Amendments. The Constitution lays down procedures for changing or amending the Constitution itself. Till 2013, our Constitution has been amended 99 times.



*Fig 13.4: The photo shows the following persons (from right to left): Jairamdas Daulatram, Minister for Food and Agriculture; Rajkumari Amrit Kaur, Health Minister; Dr John Mathai, Finance Minister; Sardar Vallabhbhai Patel, Deputy Prime Minister and behind him Jagjivan Ram, Labour Minister.*



SCERT, TELANGANA

లోక్‌సభకు భారతదేశ ప్రజలందరూ ఎన్నుకుంటారు. రాజ్యసభ సభ్యులను రాష్ట్ర శాసనసభలు ఎన్నుకుంటాయి. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేయటంలో రాష్ట్రాల పాత్ర కూడా ఉంటుంది.

- కొన్ని దేశాలలో భిన్నమైన వ్యవస్థ ఉంది. మొత్తం దేశానికి, రాష్ట్రాలకూ కేంద్ర ప్రభుత్వం ఒక్కటే చట్టాలు చేస్తుంది. అటువంటి విధానం భారతదేశానికి అనువైనదని భావిస్తున్నారా? తరగతిలో చర్చించండి.

మూడవది, మన దేశంలో ప్రజాస్వామ్యం మూడు అంచెలలో ఉంది – దేశస్థాయిలో పార్లమెంటు, రాష్ట్రాల స్థాయిలో రాష్ట్ర శాసనసభలు, జిల్లాస్థాయిలో పంచాయితీ రాజ్ వ్యవస్థ అనే స్థానిక ప్రభుత్వం ఉన్నాయి. దేశ వ్యవహారాల్లో ప్రజలు పాల్గొనటానికి అత్యధిక అవకాశాలు కల్పించటానికి ఈ విధానాన్ని రూపొందించారు.

నాల్గవది, రాజ్యాంగాన్ని సంరక్షించటానికి కొన్ని స్వతంత్ర సంస్థలను కూడా రాజ్యాంగం పొందుపరిచింది – న్యాయవ్యవస్థ (న్యాయస్థానాలు), ప్రభుత్వాల ఖర్చును పర్యవేక్షించే కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించటానికి ఎన్నికల సంఘం ఉన్నాయి. ఇవి ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వతంత్రంగా పనిచేస్తూ రాష్ట్రపతికి నేరుగా నివేదించాలి.

- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు స్వతంత్రంగా న్యాయస్థానాలు, న్యాయమూర్తులు ఎందుకు ఉండాలో చర్చించండి.
- ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తితో ఎందుకు ఉండాలి?

అంతిమంగా, రాజ్యాంగం అన్నది మారుతూ, సజీవంగా ఉండే పత్రం. దీనిని రూపొందించిన వాళ్లు అది సమాజంలో మార్పులకు, ప్రజల కోరికలకు అనుగుణంగా ఉండాలని భావించారు. దీనిని పవిత్రమైనది, స్థిరమైనది, మార్చటానికి వీలులేనిదిగా చూడలేదు. కాబట్టి ఎప్పటికప్పుడు దాంట్లో మార్పులు చేయటానికి వీలు కల్పించారు. ఈ మార్పులను రాజ్యాంగ సవరణలు అంటారు. రాజ్యాంగాన్ని మార్చటానికి విధి విధానాలను రాజ్యాంగంలోనే పొందుపరిచారు. 2013 వరకు మన రాజ్యాంగానికి 99 సవరణలు చేశారు.



చిత్రం 13.4 : ఫోటోలో (కుడి నుంచి ఎడమకు) జైరాం దాస్ దౌలత్‌రాం, ఆహార, వ్యవసాయ మంత్రి: రాజకుమారి అమృత్ కౌర్, ఆరోగ్య మంత్రి; డా॥ జాన్ మథాయ్, రైల్వే మంత్రి: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, ఉప ప్రధానమంత్రి; ఆయన వెనక జగ్జీవన్ రాం, కార్మిక మంత్రి ఉన్నారు

SCERT TELANGANA

## Keywords

1. Monarchy
2. Representative
3. Discrimination
4. Autonomous
5. Constitution
6. Sovereign
7. Federal System
8. Province
9. Draft
10. Republic
11. Secular
12. Fraternity
13. Amendment

## Improve your learning

1. 'Damanpur' is ruled by its king based on a set of rules written down by the priest and ministers. He has also divided his kingdom into 16 provinces to which he appoints his officers as governors. Can we say that this is democratic country? Is it a constitutional country? Give reasons for your answer.

F4U7F5

2. Which of the following statement is correct?
   a. Constitution determines the relationship between people and government.
   b. Democratic countries generally contain a Constitution.
   c. To make a Constitution to a diverse country like India is an easy task.
   d. All are correct
3. Read again the extracts from Nehru's speech and answer the following:
   a. What pledge did he want the makers of the Indian Constitution to take?
   b. "The ambition of the greatest man of our generation has been to wipe every tear from every eye." Who was he referring to?
4. What values are embedded in the preamble of the Indian Constitution?
5. "All are equal before law"– Explain this with examples.
6. Identify correct statements from the following:
   a. The Constitution defines powers of the Legislative houses.
   b. The Constitution cannot be changed under any circumstances.
   c. Ideals that are in the preamble are reflected in the design of institutions.
   d. Laws for the entire country are designed centrally.
7. On what occasions equal justice is seen? Mention with examples.

SCERT, TELANGANA

## కీలకపదాలు

1. రాచరికం
2. ప్రతినిధి
3. వివక్ష
4. స్వయం ప్రతిపత్తి
5. రాజ్యాంగం
6. సర్వసత్తాక
7. సమాఖ్య వ్యవస్థ
8. రాష్ట్రం
9. ముసాయిదా
10. గణతంత్రం
11. లౌకిక
12. సౌభ్రాతృత్వం
13. సవరణ

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి

1. 'ధర్మ శాస్త్ర' పూజారులు, మంత్రులు రూపొందించిన నియమాల ఆధారంగా ఒక రాజు పరిపాలిస్తున్నాడు. అతడు తన రాజ్యాన్ని 16 ప్రాంతాలుగా చేసి ఒక్కొక్క ప్రాంతానికీ తన బంధువులను పాలకులుగా నియమించాడు. ఇది ప్రజాస్వామిక దేశం అని చెప్పవచ్చా? ఇది రాజ్యాంగబద్ధ దేశమా? మీ సమాధానాలకు కారణాలు ఇవ్వండి.

U6N4E1

2. కింద ఉన్న వాక్యాలలో సరైనది ఏది?
   అ. ప్రభుత్వం, ప్రజల మధ్య సంబంధాన్ని రాజ్యాంగం నిర్ణయిస్తుంది.
   ఆ. ప్రజాస్వామిక ప్రభుత్వాలకు సాధారణంగా ఒక రాజ్యాంగం ఉంటుంది.
   ఇ. భారతదేశం వంటి వైవిధ్యతతో కూడుకున్న దేశానికి రాజ్యాంగం తయారు చేయటం తేలిక .
   ఈ. పైవన్నీ.
3. నెహ్రూ ఉపన్యాసం నుంచి పొందుపరిచిన భాగాన్ని మరొకసారి చదివి ఈ కింది వాటికి సమాధానాలివ్వండి:
   అ. రాజ్యాంగ నిర్మాతలు ఏ ప్రతిజ్ఞ పూనాలని అతడు కోరాడు?
   ఆ. "ప్రతి వ్యక్తి కన్నీటి బిందువును తుడవాలని మనతరం మహా నాయకుడు కలగన్నాడు." అతడు ఎవరి గురించి చెబుతున్నాడు?
4. భారత రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరచిన ముఖ్యమైన భావనలు ఏవి?
5. 'చట్టం ముందు ప్రజలందరూ సమానులే' దీనిని ఉదాహరణలతో వివరించండి.
6. కింది వాటిల్లో సరైన వాక్యాలను గుర్తించండి:
   అ. శాసనసభల అధికారాలను రాజ్యాంగం నిర్వచిస్తుంది.
   ఆ. ఎట్టి పరిస్థితులలోనూ రాజ్యాంగాన్ని మార్చటానికి లేదు.
   ఇ. పీఠికలో ఉన్న ఆదర్శాలు వ్యవస్థల నిర్మాణంలో వ్యక్తమవుతున్నాయి.
   ఈ. దేశం మొత్తానికి సంబంధించిన చట్టాలను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చేస్తారు.
7. సమన్యాయం ఏయే సందర్భాలలో కనపడుతుంది? ఉదాహరణలతో తెలపండి.

SCERT, TELANGANA

**Project:**

Compare the preambles to the Constitutions of the United States of America, India and South Africa.

a. Make a list of ideals that are common to all these three.

b. Note down at least one major difference among these.

c. Which of the three makes a reference to the past?

d. Which of these does not invoke God?

## Preamble of Constitution of United States of America

We the people of the United States in order to form a more perfect union establish justice, insure domestic tranquility, provide for the common defense, promote the general welfare, and secure the blessings of liberty to ourselves and our posterity do or dain and establish this Constitution for the United States of America.

SCERT, TELANGANA

## Preamble of Constitution of South Africa

We the people of South Africa, Recognize the injustices of our past; Honour those who suffered for justice and freedom in our land; Respect those who have worked to build and develop our country; and Believe that South Africa belongs to all who live in it, united in our diversity. We therefore, through our freely elected representatives, adopt this Constitution as the Supreme law of the republic so as to- Heal the divisions of the past and establish a society based on democratic values, social justice and fundamental human rights; Lay the foundations for a democratic and open society in which government is based on the will of the people and every citizen is equally protected by law; Improve the quality of life of all citizens and free the potential of each person; and Build a united and democratic South Africa able to take its rightful place as a sovereign state in the family of nations.

May God protect our people.

God bless South Africa.

## ప్రాజెక్టు

అమెరికా, భారతదేశం, దక్షిణాఫ్రికా దేశాల రాజ్యాంగాల పీఠికలను పోల్చండి.

అ. ఈ మూడు దేశాల పీఠికలో ఉన్న ఆదర్శాల జాబితా తయారుచేయండి.

ఆ. వీటి మధ్య కనీసం ఒక ప్రధానమైన తేడాను గుర్తించండి.

ఇ. ఈ మూడింటిలో గతాన్ని ఏది ప్రస్తావిస్తుంది?

ఈ. వీటిల్లో ఏది దేవుడిని ప్రస్తావించదు?

### అమెరికా రాజ్యాంగ పీఠిక

అమెరికాదేశ ప్రజలమైన మేము మరింత మెరుగైన సంయుక్త దేశంగా ఏర్పాటు చేయటానికి, న్యాయస్థాపనకు, దేశంలో శాంతి నెలకొని నిలిచేలా చేయటానికి, ఉమ్మడి రక్షణకు, ప్రజల సంక్షేమాన్ని పెంపొందించటానికి, మేము, మా భావితరాలు స్వేచ్ఛను అనుభవించటానికి ఈ అమెరికా రాజ్యాంగాన్ని ఏర్పాటు చేస్తున్నాం.

### దక్షిణ ఆఫ్రికా రాజ్యాంగ పీఠిక

దక్షిణ ఆఫ్రికా ప్రజలమైన మేము గతంలోని అన్యాయాలను గుర్తిస్తున్నాం. దేశంలో స్వాతంత్ర్యం, న్యాయం కోసం పోరాడిన వాళ్ళను సన్మానిస్తున్నాం. దేశ నిర్మాణానికి, ప్రగతికి పాటుపడిన వాళ్ళను గౌరవిస్తున్నాం. భిన్నత్వంలో ఏకత్వంగా ఇక్కడ నివసిస్తున్న వాళ్ళందరికీ ఈ దేశం చెందుతుందని విశ్వసిస్తున్నాం. దీనికి అనుగుణంగా స్వేచ్ఛగా ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల ద్వారా ఈ రాజ్యాంగాన్ని అత్యున్నత చట్టంగా ఆమోదిస్తున్నాం. దీని ద్వారా గతకాలపు విభజనలను మాన్పుతాం. ప్రజాస్వామిక విలువలు, సామాజిక న్యాయం, ప్రాథమిక మానవ హక్కుల ఆధారంగా సమాజాన్ని ఏర్పరుస్తాం. దీని ద్వారా ప్రజాస్వామిక, బహిరంగ సమాజానికి పునాదులు వేస్తున్నాం – దీంట్లో ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం ఏర్పడుతుంది. చట్ట రక్షణ ప్రతి వ్యక్తికి సమానంగా లభిస్తుంది. పౌరులందరి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది, ప్రతి వ్యక్తి శక్తి సామర్థ్యాలు పూర్తిగా వికసించేలా చేస్తుంది. దేశాల కుటుంబంలో సర్వసత్తాక దేశంగా తగిన చోటు పొందేలా దక్షిణాఫ్రికాని సంఘటిత, ప్రజాస్వామిక దేశంగా నిలబెడుతుంది.

దేవుడు ప్రజలను రక్షించుగాక.

దేవుడు దక్షిణాఫ్రికాను ఆశీర్వదించుగాక.



SCERT, TELANGANA

# CHAPTER 14 Parliament and Central Government

D5T4X1

The Constitution provides for a Parliamentary form of government in the country in which the Parliament is the highest law making body. Last year, we learned about the law making bodies at the state level. We read that the Members of the Legislative Assembly (MLAs) in each state make the laws for their state. Each State makes its own laws on certain aspects. There are executives at the state level who implement the laws and policies made by legislative houses. This year, we shall study about Parliament at the national level and its working.

## Role of the Parliament

Among the many TV channels, you can also watch a channel called Lok Sabha TV. It telecasts the discussions taking place in the Parliament House in New Delhi. You can watch this channel to get an idea of the functioning of the Parliament.

Our Parliament has many important functions. Among them, making laws for the entire country is the most important. It also makes policies for the entire country – about forests, natural resources like mines, about education, about our relationships with other countries, about industries and agriculture etc. The governments are expected to implement programmes in accordance with those policies. For example, in 1986, the Parliament adopted a National Policy on Education, which guides the programmes relating to education till date. In the year 2009, the Parliament passed the 'Right of children to free and compulsory education Act' (or law) in order to ensure that all children get quality education.

- Find out about some important policies and laws made by the Parliament. Make a presentation about it in the class.





*Fig 14.1: Indian Parliament House in New Delhi*

SCERT, TELANGANA

# పాఠం 14 పార్లమెంటు - కేంద్ర ప్రభుత్వం

రాజ్యాంగం దేశ పరిపాలనకు పార్లమెంటుకే కీలక విధానాన్ని రూపొందించింది, ఇందులో చట్టాలు చేసే అత్యున్నత సంస్థ పార్లమెంటు. గత సంవత్సరం మనం రాష్ట్ర స్థాయిలో చట్టాలు చేసే సంస్థల గురించి తెలుసుకున్నాం. ప్రతి రాష్ట్రంలో శాసనసభ సభ్యులు ఆ రాష్ట్రాలకు చట్టాలు చేస్తారు. కొన్ని అంశాలపైన మాత్రమే రాష్ట్రాలు తమ సొంత చట్టాలు చేస్తాయి. శాసనసభలు చేసిన చట్టాలు, విధానాలు అమలు చేయటానికి రాష్ట్ర స్థాయిలో అధికారులు ఉంటారు. ఈ సంవత్సరం మనం పార్లమెంటు, జాతీయ స్థాయిలో పనిచేసే విధానం గురించి చదువుదాం.

## పార్లమెంటు పాత్ర

అనేక టీవీ చానళ్లలో లోకసభ టీవీ చానల్ అనేదానిని మీరు చూడవచ్చు. కొత్త ఢిల్లీలో పార్లమెంటు భవనంలో సమావేశాల సమయంలో జరిగే చర్చలను ఇది ప్రసారం చేస్తుంది. పార్లమెంటు పనితీరును అర్థం చేసుకోటానికి వీలైనప్పుడు ఈ చానల్‌ను చూడండి.

మన పార్లమెంటుకి అనేక ముఖ్యమైన కర్తవ్యాలు ఉన్నాయి : వాటిల్లో దేశమంతటికీ చట్టాలు చేయటం అన్నిటికంటే ముఖ్యమైనది. అది దేశం మొత్తానికి మన అడవులు, సహజ వనరులైన గనుల వంటి వాటి వినియోగం గురించి, విద్య, ఇతర దేశాలతో సంబంధాలు, పరిశ్రమలు, వ్యవసాయం వంటి విషయాలకు సంబంధించి విధి విధానాలను కూడా రూపొందిస్తుంది. ఈ విధానాలకు అనుగుణంగా ప్రభుత్వాలు కార్యక్రమాలను అమలు చేయాలి. ఉదాహరణకు 1986లో జాతీయ విద్యా విధానాన్ని పార్లమెంటు రూపొందించింది. విద్యకి సంబంధించిన కార్యక్రమాలకు అది ఈనాటికీ మార్గదర్శకంగా పనిచేస్తుంది. పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందేలా చూడటానికి 2009లో పార్లమెంటు 'ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యకు బాలల హక్కు' అనే చట్టాన్ని చేసింది.

- పార్లమెంటు చేసిన కొన్ని ముఖ్యమైన చట్టాలు, విధానాల గురించి తెలుసుకోండి. వాటి గురించి తరగతిలో వివరించండి.



చిత్రం 14.1 : కొత్త ఢిల్లీలోని పార్లమెంటు భవనం

SCERT, TELANGANA

The government which rules the country implements the laws made by the Parliament for the development and welfare. The government has to take approval of the Parliament for its actions. While discussions are going on in the Parliament, any of the members may ask questions for clarification on any of the issues and respective members from the government have to answer them. Thus, the government is answerable to the Parliament. The Parliament also approves the income and expenditure of the government. Every year, the government presents the annual budget for the approval of the Parliament.

- What do you think are the advantages of having a Parliamentary form of government? In which the government members are answerable to the Parliament?
- Should the Parliament only make laws and not control the government in its functioning? Discuss in the class.
- Find out if there are other kinds of governments where the government is not answerable to the Parliament or legislature.

## The Houses of Parliament

There are two Houses of the Parliament - Lok Sabha and Rajya Sabha. The members of the Lok Sabha(direct elections), while the Rajya Sabha members are elected by the members of the State Legislatures (indirect elections). The Rajya Sabha can have a maximum of 250 members. The state Legislative Assemblies elect their representatives to the Rajya Sabha. This is in one way, a link between the State governments and the legislative process at the Centre. The Rajya Sabha members are elected for a term of six years. Every two years about one third of its members retire and new members are elected in their place.

## Powers of the Houses

According to the Constitution, for most matters, the Lok Sabha exercises supreme power. Let us see how:

1. Any ordinary law needs to be passed by both the Houses. But if there are differences between the two Houses, the final decision is taken in a joint session in which members of both the Houses sit together. As Lok Sabha has more members, it is likely that its view will prevail in such a meeting.

2. Lok Sabha exercises more powers in money matters. Once the Lok Sabha passes the budget of the government or any other money related law, the Rajya Sabha cannot reject it.

3. Most importantly, the Lok Sabha controls the Council of Ministers. Only a person who enjoys the support of the majority of the members in the Lok Sabha is appointed as the Prime Minister. If the majority of the Lok Sabha members say that they have 'no confidence' in the Council of Ministers, all ministers including the Prime Minister, have to quit. The Rajya Sabha does not have this power.

SCERT, TELANGANA

ప్రజల అభీష్టానికి, సంక్షేమానికి పార్లమెంటు చేసిన చట్టాలను దేశాన్ని పరిపాలించే ప్రభుత్వం అమలు పరుస్తుంది. కనక చట్టాలకు పార్లమెంటు ఆమోదాన్ని ప్రభుత్వం పొందాలి. పార్లమెంటులో చర్చలు జరుగుతున్నప్పుడు ఏ అంశాలపైన అయినా స్పష్టత కోసం సభ్యులు ప్రశ్నలు అడగవచ్చు. ప్రభుత్వంలో దానికి సంబంధించిన సభ్యులు సమాధానాలు ఇవ్వాలి. ఈ విధంగా పార్లమెంటుకి ప్రభుత్వం జవాబుదారీగా ఉంటుంది. ప్రభుత్వ ఆదాయ, ఖర్చులను కూడా పార్లమెంటు ఆమోదిస్తుంది. ప్రతి సంవత్సరం పార్లమెంటు ఆమోదం పొందాకే ప్రభుత్వం వార్షిక బడ్జెటును సమర్పిస్తుంది.

- పార్లమెంటుకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వంతో కూడుకున్న పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం వల్ల ప్రయోజనాలు ఏమిటి?
- పార్లమెంటు చట్టాలు మాత్రం చేసి ప్రభుత్వాన్ని నియంత్రించకుండా ఉంటే సరిపోతుందా? తరగతిలో చర్చించండి.
- పార్లమెంటుకి కానీ, శాసనసభకు కానీ జవాబుదారీ కాని ఇతర ప్రభుత్వ రూపాలు ఉన్నాయేమో తెలుసుకోండి.

## పార్లమెంటు సభలు

పార్లమెంటులో రెండు సభలున్నాయి. అవి రాజ్యసభ, లోక్‌సభ. లోక్‌సభ సభ్యులు నేరుగా ప్రజల ద్వారా ఎన్నిక అవుతారు, వీటిని ప్రత్యక్ష ఎన్నికలు అంటారు. రాజ్యసభ సభ్యులను రాష్ట్ర శాసనసభ సభ్యులు ఎన్నుకుంటారు. వీటిని పరోక్ష ఎన్నికలు అంటారు. రాజ్యసభలో అత్యధికంగా 250 మంది సభ్యులు ఉండవచ్చు. రాష్ట్రాల శాసనసభలు, కేంద్రపాలిత ప్రాంతాలు రాజ్యసభకు తమ ప్రతినిధులను ఎన్నుకుంటాయి. కేంద్రంలో శాసన ప్రక్రియతో రాష్ట్ర ప్రభుత్వాల సంబంధం కల్పించే మార్గాలలో ఇది ఒకటి. రాజ్యసభ సభ్యులు ఆరు సంవత్సరాల కాలానికి ఎన్నికవుతారు. ప్రతి రెండు సంవత్సరాలకు మూడింట ఒక వంతు సభ్యుల పదవీకాలం ముగుస్తుంది, వారి స్థానంలో కొత్త వాళ్లను ఎన్నుకుంటారు.

## సభల అధికారాలు

రాజ్యాంగం ప్రకారం అనేక విషయాలలో లోకసభకు అత్యున్నత అధికారాలు ఉన్నాయి. అవి ఎలాగో చూద్దాం:

1. ఏ సాధారణ చట్టమైనా ఉభయ సభలు ఆమోదించాలి. కానీ, రెండు సభల మధ్య తేడాలు వచ్చినప్పుడు అంతిమ నిర్ణయాన్ని ఉభయసభల ఉమ్మడి సమావేశంలో తీసుకుంటారు. లోకసభలో ఎక్కువ సభ్యులు ఉండటం కారణంగా ఇటువంటి సమావేశంలో వాళ్ల మాటే చెల్లుబాటు కావచ్చు.

2. ఆర్థిక విషయాలలో లోకసభకు ఎక్కువ అధికారాలున్నాయి. ప్రభుత్వ బడ్జెటు కానీ, డబ్బుకు సంబంధించిన ఏ ఇతర చట్టాన్ని కానీ లోకసభ ఆమోదించిన తరువాత రాజ్యసభ దానిని తిరస్కరించటానికి వీలులేదు.

3. అన్నిటికంటే ముఖ్యమైనది మంత్రి మండలిని లోకసభ నియంత్రిస్తుంది. లోకసభలో అధికశాతం సభ్యుల ఆమోదం పొందిన వ్యక్తే ప్రధానమంత్రిగా నియమితులౌతారు. మంత్రివర్గం పట్ల లోకసభలో అధిక శాతం సభ్యులు 'అవిశ్వాసాన్ని' ప్రకటిస్తే ప్రధానమంత్రితో సహా మంత్రులందరూ రాజీనామా చేయాల్సిందే. రాజ్యసభకు ఈ అధికారం లేదు.

SCERT TELANGANA




SCERT, TELANGANA

| State | No. | State | No. | State | No. |
|---|---|---|---|---|---|
| Andhra Pradesh | 25 | Jammu & Kashmir | 6 | Odisa | 21 |
| Arunachal Pradesh | 2 | Jharkhand | 14 | Punjab | 13 |
| Asom | 14 | Karnataka | 28 | Rajasthan | 25 |
| Bihar | 40 | Kerala | 20 | Sikkim | 1 |
| Chhattisgarh | 11 | Madhya Pradesh | 29 | Tamilnadu | 39 |
| Goa | 2 | Maharashtra | 48 | Telangana | 17 |
| Gujarat | 26 | Manipur | 2 | Tripura | 2 |
| Haryana | 10 | Meghalaya | 2 | Uttarakhand | 5 |
| Himachal Pradesh | 4 | Mizoram | 1 | Uttar Pradesh | 80 |
| | | Nagaland | 1 | West Bengal | 42 |
| **Union Territories** | | | | | |
| Andaman and Nicobar Islands | 1 | Daman and Diu | 1 | Delhi(the NCT of Delhi) | 7 |
| Chandigarh | 1 | Lakshadweep | 1 | Nominated by the president of India Anglo Indians | 2 |
| Dadra and Nagar Haveli | 1 | Pondicherry | 1 | | |

*Table showing state wise Lok Sabha Constituencies*




| రాష్ట్రం | సంఖ్య | రాష్ట్రం | సంఖ్య | రాష్ట్రం | సంఖ్య |
|---|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 25 | జమ్ము కాశ్మీర్ | 6 | ఒడిశా | 21 |
| అరుణాచల్‌ప్రదేశ్ | 2 | జార్ఖండ్ | 14 | పంజాబ్ | 13 |
| అస్సాం | 14 | కర్నాటక | 28 | రాజస్థాన్ | 25 |
| బీహార్ | 40 | కేరళ | 20 | సిక్కిం | 1 |
| ఛత్తీస్‌గఢ్ | 11 | మధ్యప్రదేశ్ | 29 | తమిళనాడు | 39 |
| గోవా | 2 | మహారాష్ట్ర | 48 | తెలంగాణ | 17 |
| గుజరాత్ | 26 | మణిపూర్ | 2 | త్రిపుర | 2 |
| హర్యానా | 10 | మేఘాలయ | 2 | ఉత్తరాఖండ్ | 5 |
| హిమాచల్‌ప్రదేశ్ | 1 | మిజోరాం | 1 | ఉత్తరప్రదేశ్ | 80 |
| | | నాగాలాండ్ | 1 | పశ్చిమబెంగాల్ | 42 |
| కేంద్రపాలిత ప్రాంతాలు | | | | | |
| అండమాన్, నికోబార్‌దీవులు | 1 | డామన్, డయ్యు | 1 | ఢిల్లీ | 7 |
| చండీగఢ్ | 1 | లక్షద్వీప్ | 1 | రాష్ట్రపతిచే నామినేట్ చేయబడే | |
| దాద్రా నగర్ హవేలి | 1 | పాండిచ్చేరి | 1 | ఆంగ్లో ఇండియన్లు | 2 |

పట్టిక : రాష్ట్రాల వారీగా లోకసభ నియోజక వర్గాలు

SCERT, TELANGANA

- Can you identify the basic difference between Rajya Sabha and Lok Sabha?
- Azhar feels that it is better to give more powers to Rajya Sabha because they are mostly wiser people belonging to different political parties. Mumtaz feels Rajya Sabha should not be given any more powers because they are not directly elected by people. What do you think about their opinions?

## Elections to Lok Sabha

Lok Sabha has been given this special position because it is directly elected by the people. Let us see how this happens.

Normally, elections to the Lok Sabha are held every five years. All citizens who are of 18 years or above can vote in the elections. It is also necessary that they register their names in the Constituency they live in. A person above the age of 25 years can contest in an election to become a member of the Lok Sabha. There are 545 Lok Sabha seats. The states and Union Territories in India are divided into Constituencies (seats) from which members of the Lok Sabha are elected. States with a large population have more Constituencies than states with smaller population. Thus, Uttar Pradesh has 80 Constituencies while Meghalaya has only two Constituencies. Telangana has 17 Constituencies and the Union Territory of Chandigarh has one Constituency.

See the map and tables given on previous page and answer the following questions:

- What is the number of Lok Sabha Constituencies in your state and two neighbouring states?
- Which states have more than 30 Lok Sabha Constituencies?
- Why do so many states have such a large number of Constituencies?
- Why are some Constituencies small in area while others are very big?
- Are the Constituencies reserved for the SCs and STs evenly spread all over the entire country or are there more in some areas?

SCERT, TELANGANA



*Fig 14.2: Can you think why this illustration has Parliament on one side and people on the other?*

- రాజ్యసభ, లోకసభల మధ్య మౌలిక తేడాలను గుర్తించండి.
- వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సభ్యులు రాజ్యసభలో ఉంటారు కాబట్టి దానికి ఎక్కువ అధికారాలు ఉండాలని అజహర్ భావిస్తాడు. రాజ్యసభ సభ్యులను ప్రజలు నేరుగా ఎన్నుకోరు కాబట్టి వాళ్లకి అంతకంటే ఎక్కువ అధికారాలు ఇవ్వకూడదని సుమాంజ్ అంటుంది. మీరు ఎవరి పక్షాన వాదిస్తారు? వీరి భావనలపై మీ అభిప్రాయమేమిటి?

## లోకసభకు ఎన్నికలు

ప్రజలచే నేరుగా ఎన్నుకోబడింది కాబట్టి లోకసభకు ఈ ప్రత్యేక అధికారాలు ఉన్నాయి. లోకసభకు ఎన్నికలు ఎలా జరుగుతాయో చూద్దాం.

సాధారణంగా లోకసభకు ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. 18 సంవత్సరాలు, అంతకు పైన వయసున్న వారందరికీ ఓటు హక్కు ఉంటుంది. అయితే వాళ్లు నివసిస్తున్న నియోజక వర్గంలో తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలి. 25 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి ఎన్నికల్లో పోటీచేసి లోకసభ సభ్యుడు కావచ్చు. లోకసభలో 545 సీట్లు (2 నామినేటెడ్ సీట్లతో సహా) ఉన్నాయి. రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను నియోజకవర్గాలుగా విభజిస్తారు, వీటినుంచి లోకసభ సభ్యులు ఎన్నిక అవుతారు. ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ నియోజక వర్గాలు ఉంటాయి. అందుకే ఉత్తరప్రదేశ్‌లో 80 నియోజకవర్గాలు ఉంటే, మేఘాలయలో 2 నియోజకవర్గాలు ఉన్నాయి. తెలంగాణలో 17 నియోజకవర్గాలు ఉన్నాయి, కేంద్ర పాలిత ప్రాంతమైన చండీఘర్‌లో ఒకటి ఉంది.

పక్క పేజీలో పటం, పట్టిక చూసి కింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి:

- మీ రాష్ట్రంలో, పొరుగునున్న రెండు రాష్ట్రాలలో ఎన్ని నియోజకవర్గాలు ఉన్నాయి?
- 30 కంటే ఎక్కువ లోకసభ నియోజకవర్గాలు ఉన్న రాష్ట్రాలేవి?
- కొన్ని రాష్ట్రాలకు ఎక్కువ నియోజకవర్గాలు ఎందుకు ఉన్నాయి?
- కొన్ని నియోజకవర్గ ప్రాంతాలు చిన్నగా ఉండగా, కొన్ని పెద్దగా ఎందుకున్నాయి?
- షెడ్యూల్డు కులాలు/ తెగలకు రిజర్వు చేసిన నియోజకవర్గాలు దేశమంతా సమంగా విస్తరించి ఉన్నాయా, లేదా కొన్ని ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నాయా?



చిత్రం 14.2 : పై చిత్రంలో పార్లమెంట్ ఒకవైపు, ప్రజలు మరొకవైపు ఎందుకు ఉన్నారో ఊహించగలరా?

### The First Elections to Lok Sabha

Elections are an important aspect of our current political lives. It is the occasion where we choose our representatives. For a nation like ours with such a large population, conducting elections is a big task. Let us take a case study of the first elections held in 1951-52 to understand this. It took four months to conduct these elections.

It was based on universal adult franchise, every citizen who was twenty-one years of age or older had the right to vote. At that time, there were more than 17,30,00,000 people who could vote. For most of them, this was their first opportunity to vote. Most of them were illiterate and lived in rural areas. There was one big question: "How will the people respond to this opportunity?"

- If you had been living in that time, which side would you have agreed with? Would you have considered it a good idea for India to try to have universal adult franchise and conduct elections? Give reasons.

An Election Commission was set up to conduct the elections in a free and fair manner. Making arrangements for the first elections was a large and complex task. First, a house-to-house survey was carried out to register the eligible voters.

People who contested elections belonged to political parties or were Independents. Election Commission gave a symbol to each of these candidates. These symbols were pasted on the ballot boxes in which the votes had to be cast.

The voters had to put their ballot paper into the box of the candidate they wanted to vote for. Screens were set up so that the voting (ballot) was secret.

Over 2,24,000 polling booths were set up across the country. Over 25,00,000 steel ballot boxes were made. Nearly 62,00,00,000 ballot papers were printed. About 10 lakh officials supervised the polls. Nearly 17,500 candidates had contested the elections across the country. Finally, 489 people were elected to the first Lok Sabha. The elections were conducted in a fair, free, impartial and orderly manner, with very little violence.

The response of the people to the new opportunity was tremendous. They participated in the polls, fully aware that their vote was a prized possession. In many places, the people treated elections as a festival and a public celebration. They dressed up for the occasion in festive clothing. Women wore their silver jewellery. Poor and illiterate people demonstrated their ability to exercise their right to vote carefully, even though the voting procedures were complicated.

There was a large turnout of voters not only in the urban areas but also in the rural areas. There was a very high participation of dalits and adivasis. Another remarkable feature of the elections was the wide participation of women - nearly 40 percent of the women who were eligible, cast their votes. This was very high considering the fact that many communities practiced *purdah* system under which women did not appear in public.

SCERT, TELANGANA

## లోక్‌సభకు మొదటి ఎన్నికలు

మన ప్రస్తుత రాజకీయ జీవితాలలో ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. మన ప్రతినిధులను మనం ఎంచుకునే సమయమిది. చాలా ఎక్కువ జనాభా ఉన్న మనలాంటి దేశాల్లో ఎన్నికల నిర్వహణ చాలా పెద్ద పని. దీనిని అర్థం చేసుకోటానికి 1951-52లో జరిగిన మొదటి ఎన్నికలను పరిశీలిద్దాం. ఈ ఎన్నికల నిర్వహణకు నాలుగు నెలలు పట్టింది.

సార్వజనీన ఓటు హక్కు ద్వారా ఈ ఎన్నికలు జరిగాయి కాబట్టి 21 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వాళ్ళందరికీ ఓటు హక్కు ఉండేది. ఆ సమయంలో 17,30,00,000 మందికి ఓటు హక్కు ఉంది. అందులో చాలామంది మొదటిసారి ఓటు వేశారు. వారిలో చాలామంది నిరక్షరాస్యులు, పల్లెల్లో నివసించేవారు. "ఈ అవకాశానికి ప్రజలు ఎలా స్పందిస్తారు?" అన్న ప్రశ్న అందరి ముందు ఉంది.

- మీరు ఆ సమయంలో ఉండి ఉంటే పై వాదనలతో దేనితో ఏకీభవించి ఉండేవారు? అందరికీ ఓటు హక్కు ఉండి, ఎన్నికలు నిర్వహించటానికి భారతదేశం ప్రయత్నించటం సరైన ఆలోచన అని భావించేవారా? కారణాలు ఇవ్వండి.

స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించటానికి ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. మొదటి ఎన్నికలకు ఏర్పాట్లు చేయటం చాలా పెద్ద, సంక్లిష్టమైన పని. ముందుగా అర్హులైన ఓటర్లను నమోదు చేయటానికి ఇంటింటికి సర్వే చేశారు.

రాజకీయ పార్టీలకు చెందిన వాళ్ళు, స్వతంత్రులు ఈ ఎన్నికల్లో పోటీ చేశారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం కేటాయించింది. ఈ గుర్తులను ఓటు వేయాల్సిన బ్యాలెట్ పెట్టెలపై అతికించారు.

ఎవరికైతే ఓటు వేయాలనుకుంటున్నారో ఆ వ్యక్తి గుర్తు ఉన్న బ్యాలెట్ పెట్టెలో ఓటరు బ్యాలెట్ పేపర్‌ను వేయాలి. ఈ ఓటింగు ప్రక్రియ రహస్యంగా ఉండటానికి తగిన ఏర్పాట్లు చేశారు.

దేశ వ్యాప్తంగా 2,24,000 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 25,00,000కు పైగా ఉక్కు బ్యాలెట్ పెట్టెలు చేశారు. సుమారు 62,00,00,000 బ్యాలెట్ పత్రాలు ముద్రించారు. ఇంచుమించు 10 లక్షల అధికారులు ఎన్నికలను పర్యవేక్షించారు. దేశం మొత్తంమీద 17,500 అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ చేశారు. అంతిమంగా మొదటి లోక్‌సభకు 489 సభ్యులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను స్వేచ్ఛగా, స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా, చాలా క్రమశిక్షణతో నిర్వహించారు. హింసాత్మక ఘటనలు నామమాత్రంగా జరిగాయి.

కొత్త అవకాశానికి ప్రజలు పెద్ద ఎత్తున స్పందించారు. తమ ఓటు విలువైనదన్న అవగాహనతో ప్రజలు ఎన్నికల్లో పాల్గొన్నారు. చాలా చోట్ల ప్రజలు ఎన్నికలను ఒక పండుగగా, సంబరంగా జరుపుకున్నారు. పండుగ మాదిరి మంచి బట్టలు వేసుకొని సిద్ధం అయ్యారు. మహిళలు వెండి ఆభరణాలను ధరించారు. ఓటింగు విధానం సంక్లిష్టంగా ఉన్నప్పటికీ పేద, నిరక్షరాస్యులైన ప్రజలు తమ ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోగలరని చూపించారు.

పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా పల్లెల్లో కూడా ఓటర్లు అధిక సంఖ్యలో తమ హక్కును ఉపయోగించుకున్నారు. దళితులు, ఆదివాసీలు ప్రతిచోట అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల్లో మరో ముఖ్యమైన అంశం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనటం – ఓటు హక్కు ఉన్న మహిళల్లో 40 శాతం తమ హక్కును ఉపయోగించుకున్నారు. అనేక వర్గాలలో మహిళల పరదా/ ఘోషా పద్ధతి పాటించి బయటకు రాని సంప్రదాయం ఉన్న దేశంలో ఇంతమంది మహిళలు ఓటు వేయడం ఎక్కువనే భావించారు.



SCERT TELANGANA

What was significant about these elections was that no other nation had ever conducted such a large scale election in which all citizens, including women, illiterate and poor, were given the power to vote. More than 46 percent of the eligible voters exercised their power to vote.

- Who is the Lok Sabha member from your area? Name a few other MPs from your state or neighbouring states.
- Find out which political parties they belong to.
- Discuss the meaning of the following with your teacher:

1. Candidate 2. Constituency
3. Ballot 4. EVM
5. Election campaign 6. Election Commission
7. Voters' List 8. Procedure of voting
9. Free and fair elections

- Find out the symbols used by different political parties today.
- Why were the first elections a 'large and complex task'?
- Discuss with your teachers and parents to learn about how elections are conducted today.
- Write down some differences between the first elections and elections held today - ballot box and sheets, age of voting.
- Why should the voting be secret?

## Challenges in conducting free and fair elections

In an ideal situation, every voter is expected to know about the different



*Fig 14.3 : Electronic voting machine*

candidates and their policies and decide whose policies they would prefer and who according to them can represent their interests best in the Parliament and then choose whom to vote for. He or she should not be subjected to any pressure to vote for a particular candidate because her husband told her or her employer told her or her caste leader or religious teacher ordered her or someone paid money. Everyone should decide independently.

However, in actual practice, people vote based on other considerations like caste or religion or money or other gifts etc. Often, powerful local people terrorise people to vote for a certain candidate. Sometimes, the party in the government uses the government machinery to influence voters. The Election Commission has taken very strict measures in the recent times to control these illegal practices. Find out more about some of these measures.

SCERT, TELANGANA

ఈ ఎన్నికలకు సంబంధించి ముఖ్యమైన విషయమేమిటంటే అప్పటివరకు ఏ దేశం కూడా మహిళలు, నిరక్షరాస్యులు, పేదలైన పౌరులందరికీ ఓటు హక్కు ఇవ్వ, ఇంత పెద్ద ఎత్తున ఎన్నికలు నిర్వహించలేదు. ఓటు ఉన్న వాళ్లల్లో 46 శాతం మంది తమ హక్కును ఉపయోగించుకున్నారు.

- మీ ప్రాంతం నుంచి ఎన్నికైన లోకసభ సభ్యులు ఎవరు? మీ రాష్ట్రం నుంచి, లేదా పొరుగు రాష్ట్రాల నుంచి ఎన్నికైన కొంతమంది లోకసభ సభ్యుల పేర్లు చెప్పండి.
- వాళ్లు ఏ రాజకీయ పార్టీలకు చెందిన వాళ్లో తెలుసుకోండి.
- కింది వాటి అర్థాలను మీ టీచరుతో చర్చించండి:

| | |
|---|---|
| 1. అభ్యర్థి | 2. నియోజకవర్గం |
| 3. బ్యాలెట్ | 4. ఈవిఎం |
| 5. ఎన్నికల ప్రచారం | 6. ఎన్నికల సంఘం |
| 7. ఓటర్ల జాబితా | 8. ఓటింగ్ విధానం |
| 9. స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎన్నికలు | |

- ప్రస్తుత రాజకీయ పార్టీల ఎన్నికల గుర్తుల గురించి తెలుసుకోండి.
- మొదటి ఎన్నికలు జరగ, సంవత్సరం పైగా ఎందుకు అయ్యింది?
- ప్రస్తుతం ఎన్నికలను ఎలా నిర్వహిస్తున్నారో మీ తల్లిదండ్రులు, టీచర్లతో చర్చించండి.
- మొదటి ఎన్నికలు, ప్రస్తుత ఎన్నికల మధ్య తేడాలు రాయండి – బ్యాలెట్ పెట్టె, బ్యాలెట్ పత్రాలు, ఓటు హక్కు వయసు.
- ఓటింగ్ రహస్యంగా ఎందుకుండాలి?

## స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఎన్నికలు నిర్వహించటంలోని సవాళ్లు

ఒక ఆదర్శ స్థితిలో వివిధ అభ్యర్థుల గురించి, వాళ్లు అనుసరించదలచుకున్న విధానాల గురించి ప్రతి



చిత్రం 14.3 : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం

ఓటరుకి తెలిసి ఏ విధానాలను తాము ఇష్టపడుతున్నారు, పార్లమెంటులో తమ ప్రయోజనాలకు ఎవరు బాగా ప్రాతినిధ్యం వహించగలరు అన్నది ఆలోచించుకుని అప్పుడు ఓటెయ్యాలి. ఈ అభ్యర్థికి కాని, ఆ అభ్యర్థికి కాని ఓటు వెయ్యమని ఖచ్చితంగా చెప్పాడని, లేదా యజమాని చెప్పాడని కాని, లేదా కులనాయకుడు, లేదా మత గురువు ఆదేశించారని, లేదా ఎవరో డబ్బులు ఇచ్చారని ఒత్తిళ్లకు లోనుకాకుండా ఓటు వేయాలి. ప్రతి ఒక్కరూ ఎవరికి వాళ్లు నిర్ణయం తీసుకోవాలి.

అయితే, వాస్తవ ఆచరణలో ప్రజలు కులం, మతం, డబ్బు, ఇతర బంధుత్వాలు వంటి ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఓటు వేస్తారు. తరచు స్థానికంగా బలవంతులైన వాళ్ళు ఫలానా వ్యక్తికి ఓటు వెయ్యమని ఇతరులను భయభ్రాంతులను చేస్తారు. ఓటర్లను ప్రభావితం చేయటానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని కొన్నిసార్లు అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించుకుంటుంది. ఇటీవల కాలంలో ఎన్నికల సంఘం ఇటువంటి వక్ర పద్ధతులను అరికట్టడానికి కఠిన చర్యలు చేపడుతోంది. ఈ చర్యల గురించి తెలుసుకోండి.

SCERT, TELANGANA

There have been many Lok Sabha elections since the first one. The Table below gives the percentage (%) of people who voted in each election. Use this information to answer the following questions.

- How many Lok Sabha elections have been held till date?
- Why do you think is it important to look at the percentage of people who cast their votes? What does it tell us?
- Why do you think did not many eligible voters vote? Discuss the possible reasons.
- What were the opinions expressed by different people at the time of the first elections?
- As per the Survey conducted, during 1996 elections, 61% of illiterates and poor people voted whereas only 53% of graduates voted. Discuss the reasons for the difference in the voting percentage?

Table: Percentage of voters in various Lok Sabha elections

| ***Year of Lok Sabha election*** | ***Percentage of voters who voted*** |
|---|---|
| 1952 | 46 % |
| 1957 | 48 % |
| 1962 | 55 % |
| 1967 | 61 % |
| 1971 | 55 % |
| 1977 | 60 % |
| 1980 | 57 % |
| 1985 | 64 % |
| 1989 | 62 % |
| 1991 | 56 % |
| 1996 | 58 % |
| 1998 | 62 % |
| 1999 | 59 % |
| 2004 | 58 % |
| 2009 | 58 % |
| 2014 | 66.4% |

**Some interesting facts about Lok Sabha Elections in 2014**

| | |
|---|---|
| Number of Parliamentary Constituencies | 543 |
| Total electors | 83,41,01,479 |
| Number of Candidates contested | 8,251 |
| Male candidates contested | 89% |
| Women candidates contested | 11% |
| Number of Polling Stations setup | 9,30,000 (about) |
| Number of Candidates who lost deposit | 7,000 |
| Polling Staff deployed | 1,00,00,000 (about) |
| Total Number of Political parties contested | 464 |

- A survey showed that among the uneducated and poor, the percentage of people who voted in 1996 was 61%. However, it was only 53% among graduates. What could be the reasons for this difference? Discuss.

SCERT TELANGANA

లోక్‌సభకు ఇప్పటివరకు పదహారు ఎన్నికలు జరిగాయి. వివిధ ఎన్నికల్లో ఓటింగు శాతాన్ని పక్కన ఉన్న పట్టిక చూపుతోంది. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి:

- లోక్‌సభకు ఎన్నిసార్లు ఎన్నికలు జరిగాయి? ప్రస్తుతం ఎన్నో జరుగుతుంది?
- ఎంత శాతం ఓటర్లు ఓటు వేశారో తెలుసుకోవటం ఎందుకు ముఖ్యం? అది మనకు ఏం చెబుతుంది?
- ఓటు ఉన్న వాళ్లలో చాలామంది తమ హక్కును ఎందుకు ఉపయోగించుకోవటం లేదు? కారణాలు ఏవైనా ఉండవచ్చో చర్చించండి.
- చివరి ఎన్నికల సమయంలో వివిధ వ్యక్తులు వ్యక్తపరచిన అభిప్రాయాలు ఏమిటి?
- 1996 ఎన్నికల్లో నిరక్షరాస్యులు, పేదలు అయిన ప్రజల్లో 61 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారని ఒక సర్వే ద్వారా తెలిసింది. అయితే పట్టభద్రులలో ఇది 53 శాతం మాత్రమే. ఈ తేడాకు కారణాలు ఏమై ఉంటాయి? చర్చించండి.

**పట్టిక: 1952 నుండి 2014 వరకు ఓటు హక్కు ఉపయోగించుకున్న ఓటర్ల శాతం**

| లోక్‌సభకు ఎన్నికలు జరిగిన సంవత్సరం | ఓటుహక్కు ఉపయోగించుకున్న ఓటర్ల శాతం |
|---|---|
| 1952 | 46% |
| 1957 | 46% |
| 1962 | 55% |
| 1967 | 61% |
| 1971 | 55% |
| 1977 | 60% |
| 1980 | 57% |
| 1985 | 64% |
| 1989 | 62% |
| 1991 | 56% |
| 1996 | 58% |
| 1998 | 62% |
| 1999 | 59% |
| 2004 | 58% |
| 2009 | 58% |
| 2014 | 66.4% |

| 2014 లోక్‌సభ ఎన్నికకు సంబంధించి కొన్ని ఆసక్తికరమైన వివరాలు | |
|---|---|
| పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య | 543 |
| మొత్తం ఓటర్లు | 83,41,01,479 |
| పోటీ చేసిన అభ్యర్థుల సంఖ్య | 8,251 |
| పోటీ చేసిన పురుష అభ్యర్థులు | 89% |
| పోటీ చేసిన మహిళా అభ్యర్థులు | 11% |
| ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల సంఖ్య | 9,30,000 సుమారుగా |
| ధరావత్తు కోల్పోయిన అభ్యర్థుల సంఖ్య | 7,000 |
| పోలింగ్ సిబ్బంది | 1,00,00,000 |
| పోటీ చేసిన మొత్తం పార్టీల సంఖ్య | 464 |

- నిరక్షరాస్యులు మరియు పేదవారిలో కలిపి నిర్వహించిన సర్వే వివరాల ప్రకారం.1996 లో జరిగిన ఎన్నికలలో పేదవారు,నిరక్షరాస్యులు 61% ఓటు హక్కు వినియోగించు కున్నారు. అయితే పట్టభద్రుల్లో కేవలం 53% మాత్రమే ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ వ్యత్యాసానికి గల కారణాలు చర్చించండి.

SCERT, TELANGANA

**Not all laws are made in the Parliament, we will read more about this here.**

**The Central List:** Subjects on which laws can be made only by the Parliament.

There are many subjects on which only Parliament can make laws. These laws apply to the whole country. For example, our country has a common currency - the rupee. So any law relating to money and banking can only be made by Parliament. Similarly, we must have common rules and regulations for the telephone and postal system. Another subject which is under the control of the Parliament is the country's defence. All the laws relating to military forces and defence can only be made by the Parliament.

**The State List:** Subjects on which laws can be made only by State Legislative Assemblies

On certain subjects, only a State Legislative Assembly can make laws. Hence, different states can have different laws on any of these subjects. For example, how much, people can afford for transportation of goods and people. Bus fares for both private and government buses is fixed by the state government. Each state has its own laws for the fixation and revision of transport charges.

It is the responsibility of the state to ensure proper connectivity of roads within its boundaries. Therefore, the construction and maintenance of all roads, other than national highways, is done by the state. Other important subjects that are the responsibility of the State Government are agriculture, irrigation, police and health care. They all come in the State List and the State Legislative Assemblies make laws relating to these subjects.

**The Concurrent List:** Subjects on which laws can be made by both Parliament and State Legislative Assemblies

There are certain subjects on which both Parliament and State Legislative Assemblies can make laws. For example, making education policy is the duty of both the Central and State Governments. In every state, you find schools run by the Central Government, such as the Kendriya Vidyalayas or Central Schools, as well as schools run by the Education Department of the State Government. Other important subjects on which both the Central Government and State Governments make laws are those related to factories or industries, electricity, labour etc. However, if both Parliament and a State Legislative Assembly make a law on a subject and these laws clash or contradict each other, the law made by the Parliament takes precedence over the law made by the State Legislative Assembly.

- Recall the laws about which we studied last year. Find out the new laws that were discussed in state legislative houses and Parliament during their last meeting.

SCERT, TELANGANA

చట్టాలన్నింటినీ పార్లమెంటులో చేయరు. ఈ పట్టిక చూస్తే ఈ విషయం వెల్లడవుతుంది:

**కేంద్ర జాబితా:** ఈ విషయాలపై కేంద్రం మాత్రమే చట్టాలు చేయగలుగుతుంది. అనేక విషయాలపై పార్లమెంటు మాత్రమే చట్టాలు చేయగలదు. ఈ చట్టాలు దేశం అంతటికీ వర్తిస్తాయి. ఉదాహరణకు మన దేశమంతటికీ కరెన్సీ (రూపాయి) ఒకటి. అలాగే బ్యాంకులు, బ్యాంకులకు సంబంధించిన ఏ చట్టమైనా పార్లమెంటు మాత్రమే చేస్తుంది. అదేవిధంగా మనకు ఒకటే సైన్యం. తపాలా వ్యవస్థకు ఉమ్మడి నియమ, నిబంధనలు ఉండాలి. పార్లమెంటు పరిధిలో ఉన్న మరో విషయం దేశ రక్షణ. సైన్యం, రక్షణకి సంబంధించిన అన్ని చట్టాలను పార్లమెంటు మాత్రమే చేస్తుంది.

**రాష్ట్ర జాబితా:** రాష్ట్రాల శాసనసభలు మాత్రమే చట్టాలు చేయగల విషయాలు. రాష్ట్రాల శాసనసభలు మాత్రమే ఈ విషయాలకు సంబంధించి చట్టాలు చేయగలవు. అంటే, వివిధ రాష్ట్రాలకు వేరువేరు చట్టాలు ఉండొచ్చన్నమాట. ఉదాహరణకు వస్తువుల, ప్రజల రవాణాకు వారు ఎంత మొత్తం చెల్లించగలరు; ప్రైవేటు మరియు ప్రభుత్వ బస్సులకు రవాణా చార్జీలను రాష్ట్రప్రభుత్వమే నిర్ణయిస్తుంది. రవాణా చార్జీలను నిర్ణయించడానికి, సవరించడానికి ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి తనకంటూ సొంత చట్టాలుంటాయి.

తమ సరిహద్దులలోపు సరైన రోడ్డు రవాణా మార్గాలు ఉండేలా చూసే బాధ్యత రాష్ట్రాలదే. అలాగే జాతీయ రహదారులు మినహాయించి అన్ని రోడ్ల నిర్మాణం, నిర్వహణలను రాష్ట్రాలు చేపడతాయి. రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించే ముఖ్యమైన విషయాలు: వ్యవసాయం, సాగునీరు, పోలీసు, వైద్యసేవలు. ఇవన్నీ రాష్ట్రాల జాబితాలోకి వస్తాయి, ఈ విషయాలపై రాష్ట్ర శాసనసభలు చట్టాలు చేస్తాయి.

**ఉమ్మడి జాబితా:** పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు రెండూ చట్టాలు చేయగల విషయాలు. కొన్ని విషయాలపై పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు రెండూ చట్టాలు చేయవచ్చు. ఉదాహరణకు విద్యావిధానం అన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండింటి బాధ్యత. ప్రతి రాష్ట్రంలో కేంద్రీయ విద్యాలయాల వంటి కేంద్రం నడిపే బడులతోపాటు రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖ నడిపే బడులు కూడా ఉంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా ఒకే విషయంపై చట్టాలు చేస్తాయి. అవి: కర్మాగారాలు లేదా పరిశ్రమలు, విద్యుత్తు, కార్మికులు వంటివి. అయితే ఒక విషయంపై పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ రెండూ పరస్పర విరుద్ధ చట్టాలుచేస్తే రాష్ట్ర శాసనసభ చేసిన చట్టం కాకుండా పార్లమెంటు చేసిన చట్టమే వర్తిస్తుంది.

- గత సంవత్సరం చేసిన చట్టాలను గుర్తు చేసుకోండి. రాష్ట్ర శాసనసభలలో లేదా పార్లమెంటు గత సమావేశంలో చర్చించిన కొత్త చట్టాల గురించి తెలుసుకోండి.

SCERT, TELANGANA

## The President and The Vice-President

The MLAs of all the states and the members of both houses of the Parliament elect the President. Both the Houses of the Parliament elect the Vice President. The Vice President chairs the Rajya Sabha meetings and also performs the functions of the President if the President is absent. After the laws are passed by the Parliament, they can come into force only after the President gives his or her assent by signing them.

- **Correct the false statements:**

1 The President and the Vice President are both elected by the same set of people.
2 Every voter in India elects the President.
3 All the MLAs of the Telangana participate in the election of the President.
4 All the MLAs of all the Assemblies including Delhi and Puducherry and all the MPs of the Rajya Sabha and the Lok Sabha elect the President.



*Fig 14.4: A night view of Rashtrapathi Bhavan on Republic Day*

## The Council of Ministers and Prime Minister

The Prime Minister and the Council of Ministers are chosen from among the members of Parliament (the Lok Sabha and Rajya Sabha). The role of Parliament is not only to make laws but also to ensure the appointment of suitable person to run the government according to the laws. Hence, it is said that India has a Parliamentary form of government. The Government has three major organs. One is called Legislative i.e. to make laws. The other is Executive, which is to implement the laws and decisions of the Parliament. The head of the Executive is the President. The third organ is judiciary about which you will read in the next chapter.

The Prime Minister and the Council of Ministers are in charge of a large number of ministries and they have a staff who work for them. From the large set of people who are members of Parliament, a small sub-group of people become ministers and take up the work of running the government. Let us see how this is done.

## రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి

అన్ని రాష్ట్రాల శాసనసభ్యులు, పార్లమెంటు ఉభయసభల సభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. పార్లమెంటు ఉభయసభల సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రాజ్యసభకు ఛైర్మన్‌గా ఉప రాష్ట్రపతి వ్యవహరిస్తారు. రాష్ట్రపతి లేని సమయంలో ఆ బాధ్యతలు ఉపరాష్ట్రపతి నిర్వర్తిస్తారు. పార్లమెంటు చట్టం చేసిన తరవాత రాష్ట్రపతి దానిపై సంతకం చేసి ఆమోదం తెలిపిన తరవాత అది అమలులోకి వస్తుంది.

- **తప్పు వాక్యాలను సరిచేయండి**

1. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని ఒకే రకం సభ్యులు ఎన్నుకుంటారు.
2. దేశంలో ప్రతి ఓటరు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.
3. రాష్ట్రపతి ఎన్నికలో కేవలం శాసనసభ్యులు పాల్గొంటారు.
4. అన్ని శాసనసభల సభ్యులు (ఢిల్లీ, పుదుచ్చేరితో సహా), రాజ్యసభ, లోకసభ సభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.



చిత్రం 14.4 : గణతంత్ర దినోత్సవంనాటి రాత్రి రాష్ట్రపతి భవనం

## మంత్రివర్గం, ప్రధానమంత్రి

పార్లమెంటు (లోకసభ, రాజ్యసభల) నుంచి మంత్రివర్గ సభ్యులను, ప్రధానమంత్రిని ఎంపిక చేస్తారు. పార్లమెంటు చట్టాలను చేయటమే కాకుండా, చట్టాల ప్రకారం ప్రభుత్వాన్ని నడిపే సభ్యులను కూడా ఇస్తుంది. కాబట్టి భారతదేశానిది పార్లమెంటరీ ప్రభుత్వ విధానం ఉందని అంటారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన అంగాలు ఉంటాయి. మొదటిదానిని శాసన అధికారం అంటారు. అంటే చట్టాలు చేయటం. రెండవది కార్యనిర్వాహక అధికారం. దీంట్లో పార్లమెంటు చేసిన చట్టాలను, నిర్ణయాలను అమలు చేస్తారు. కార్యనిర్వాహక వ్యవస్థకి అధిపతిగా రాష్ట్రపతి ఉంటారు. మూడవ అంగమైన న్యాయ వ్యవస్థ గురించి తరవాత పాఠంలో చదువుతారు.

ప్రధానమంత్రి, మంత్రివర్గం అన్ని మంత్రిత్వ శాఖలకు బాధ్యత వహిస్తారు. వాళ్లకింద పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ఉంటారు. ఈ విధంగా పార్లమెంటు మొత్తం సభ్యుల నుంచి తక్కువ సంఖ్య ఉండే చిన్న బృందంలోని సభ్యులు మంత్రులయ్యి ప్రభుత్వాన్ని నడిపే బాధ్యతను చేపడతారు. దీనిని ఎలా చేస్తారో చూద్దాం.

**Collect the photos of the persons who are currently holding the following offices and paste them in the given boxes.**

***The President of India*** ***Vice President*** ***Prime Minister***

All decisions of the Government of India are taken in the name of the President, who is the formal head of the country. However, the President acts according to the advice of the Prime Minister and the Council of Ministers.

You may recall how members of the Vidhan Sabha choose the Chief Minister. A Prime Minister is chosen similarly by the members of the Lok Sabha. The leader of the party (or coalition) that wins in the large number of Parliamentary constituencies (more than half the seats) in the Lok Sabha is invited by the President and appointed as the Prime Minister. The Prime Minister thus has the support of a majority of the members and can then select the other ministers to form the Council of Ministers.

- Who is the current Prime Minister? Can you name a few earlier Prime Ministers?
- Find out if there are any ministers from your state in the current central government.
- Identify few important ministries and who is in charge of them at the central government.

The Cabinet functions as the executive wing of the government. It has to implement the laws and administer the country in accordance with the laws, plan programmes for development and implement them, prepare new laws and policies or make changes to old laws and policies and get them approved by the Parliament. The work of the government is divided into a number of areas like Finance, Foreign Affairs, Home (internal security), Defence, Railways, Industry, Agriculture, Education, Health, etc. Each of these areas is overseen by a ministry headed by a Minister. Apart from the Minister, the ministry has a large number of officials headed by a Secretary. The ministry handles the day to day work of the ministry, studies and prepares notes and proposals on various issues so that the Minister can take an informed decision on them. The implementation of these decisions is also the responsibility of the ministry officials.

**Which of the following is correct about formation of government**

- Party or coalition that has support of the President forms the government.
- Party/ coalition with most number of seats in Parliament forms the government.

SCERT, TELANGANA

కింద పేర్కొన్న వారికి సంబంధించిన ప్రస్తుత ఫోటోలను సేకరించి ఆయా డబ్బాలలో అతికించండి.

భారత రాష్ట్రపతి | ఉపరాష్ట్రపతి | ప్రధానమంత్రి

భారత ప్రభుత్వ నిర్ణయాలన్నీ దేశాధినేత అయిన రాష్ట్రపతి పేరుమీద తీసుకుంటారు. రాష్ట్రపతి పేరుకు నామమాత్రపు అధిపతి అయితే ప్రధానమంత్రి. మంత్రివర్గ సభ్యుల సలహా ప్రకారం రాష్ట్రపతి నిర్ణయాలు తీసుకుంటారు.

శాసనసభ సభ్యులు ముఖ్యమంత్రిని ఎన్నుకున్న విధానం మీకు గుర్తుండి ఉంటుంది. అదే విధంగా ప్రధానమంత్రిని లోకసభ సభ్యులు ఎన్నుకుంటారు. లోకసభ నియోజకవర్గాలలో మెజారిటీ సీట్లు (సగానికన్నా ఎక్కువ సీట్లు) గెలుచుకున్న ఒక పార్టీ లేదా పలుపార్టీల సంకీర్ణం। నేతను రాష్ట్రపతి ఆహ్వానించి ప్రధానమంత్రిగా నియమిస్తారు. అంటే ప్రధానమంత్రికి అధిక శాతం సభ్యుల మద్దతు ఉండాలన్నమాట, అతడు/ఆమె మంత్రివర్గంలోని ఇతర మంత్రులను ఎంపిక చేస్తారు.

- ప్రస్తుత ప్రధానమంత్రి ఎవరు? అంతకు ముందు ప్రధానమంత్రుల నుంచి కొంతమంది పేర్లు చెప్పండి.
- మీ రాష్ట్రం నుంచి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నవాళ్ళ పేర్లు చెప్పండి.
- కొన్ని ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను, కేంద్ర ప్రభుత్వంలో వాటి మంత్రులను పేర్కొనండి.

ప్రభుత్వంలోని కార్యనిర్వాహక వర్గంగా మంత్రివర్గం (క్యాబినెట్) పనిచేస్తుంది. అది చట్టాలను అమలు చేస్తుంది. చట్టాలకు అనుగుణంగా దేశాన్ని పరిపాలిస్తుంది, అభివృద్ధి పథకాలు తయారు చేసి వాటిని అమలు చేస్తుంది. కొత్త చట్టాలను, విధానాలను తయారుచేసి లేదా పాత చట్టాలు, విధానాలను సవరించి వాటికి పార్లమెంటు ఆమోదం పొందుతుంది. ప్రభుత్వ పని ఆర్థిక, విదేశాంగ వ్యవహారాలు, హోం (దేశ అంతర్గత భద్రత), రక్షణ, రైల్వేలు, పరిశ్రమలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి అనేక రకాలుగా విభజించి ఉంటుంది. ఒక్కొక్క రంగానికి ఒక మంత్రి నేతృత్వంలో మంత్రిత్వశాఖ ఉంటుంది. మంత్రితో పాటు ప్రతి మంత్రిత్వశాఖలో కార్యదర్శి కింద పనిచేసే అధికారులు పెద్ద సంఖ్యలో ఉంటారు. వీళ్ళు మంత్రిత్వ శాఖకు సంబంధించి రోజువారీ పని చేస్తారు, వివిధ అంశాల మీద మంత్రి పూర్తి సమాచారంతో నిర్ణయం తీసుకోటానికి సహకరించటానికి వివిధ అంశాలను అధ్యయనం చేసి నోట్సు, ప్రతిపాదనలు తయారు చేస్తారు. ఈ నిర్ణయాలు అమలు చేసే బాధ్యత కూడా ఈ మంత్రిత్వ శాఖ అధికారులదే.

**ప్రభుత్వ ఏర్పాటుకి సంబంధించి ఈ కిందివాటిల్లో సరైనది ఏది:**

- రాష్ట్రపతి మద్దతు ఉన్న పార్టీ లేదా సంకీర్ణం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.
- పార్లమెంటులో అధిక సీట్లు ఉన్న పార్టీ లేదా సంకీర్ణం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.

SCERT TELANGANA

- Party or coalition with more than half the seats in parliament forms the government.
- Election commission selects the party that will form the government.
- The person who has won with the largest number of votes in the Lok Sabha election will be the Prime Minister.

Look at the following table and write the name of the party that could have formed the government after the first Lok Sabha Election:

| The First Lok Sabha Elections, 1952 | |
|---|---|
| **Party** | **Seats** |
| **won** | |
| Congress | 364 |
| Communists and allies | 23 |
| Socialists | 12 |
| Kisan Mazdoor Praja Party | 9 |
| Jan Sangh | 3 |
| Hindu Mahasabha | 4 |
| Ram Rajya Parishad | 3 |
| Other parties | 30 |
| Independents | 41 |
| **Total** | **489** |

### Keywords

1. Legislature
2. Lok Sabha
3. Rajya Sabha
4. Election Commission
5. Council of Ministers
6. Central List
7. State List
8. Concurrent List

## Improve your learning

1. Why were the first elections difficult to conduct? List out as many reasons as you can.
2. Why do you think the elections need to be conducted free and fair?
3. For which of the following subjects can laws be made by the Members of Parliament, which by the members of state assembly, and which can be made by both : agriculture, railways, village hospitals, police, posts and telegraph, electricity, factories?
4. Name the two houses of the Parliament. Draw a table to show the similarities/ differences between them on the following aspects: term, number of members, more or less powerful, election process, voting for the President.
5. In the Parliamentary Elections of 2009, no single party won a majority. How was the government formed? Discuss with the help of your teacher and write a paragraph.
6. Who are responsible for making the laws that are applicable for the entire country?

S3J4I7

SCERT, TELANGANA

- పార్లమెంటులో సగానికి పైగా సీట్లు ఉన్న పార్టీ లేదా సంకీర్ణం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.
- ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పార్టీని ఎన్నికల కమిషన్ ఎంపిక చేస్తుంది.
- లోకసభ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిచిన వ్యక్తి ప్రధానమంత్రి అవుతారు.

కింది పట్టిక చూసి మొదటి లోకసభకు జరిగిన ఎన్నికల తరువాత ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఉంటుందో చెప్పండి.

**మొదటి లోకసభ ఎన్నికలు, 1952**

| పార్టీ | గెలిచిన సీట్లు |
|---|---|
| కాంగ్రెసు | 364 |
| కమ్యూనిస్టులు, మిత్రపార్టీలు | 23 |
| సోషలిస్టులు | 12 |
| కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ | 9 |
| జన సంఘ్ | 3 |
| హిందూ మహాసభ | 4 |
| రామరాజ్య పరిషత్ | 3 |
| ఇతర పార్టీలు | 30 |
| స్వతంత్రులు | 41 |
| మొత్తం | 489 |

## కీలకపదాలు

1. శాసనసభ
2. లోకసభ
3. రాజ్యసభ
4. ఎన్నికల సంఘం
5. మంత్రిమండలి
6. కేంద్ర జాబితా
7. రాష్ట్ర జాబితా
8. ఉమ్మడి జాబితా

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి

1. మొదటి ఎన్నికలు నిర్వహించటం ఎందుకు కష్టమయ్యింది? సాధ్యమైనన్ని కారణాలు పేర్కొనండి.
2. ఎన్నికలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఎందుకుండాలి?
3. కింది విషయాలలో వేటికి పార్లమెంటు చట్టాలు చేస్తుంది, వేటికి రాష్ట్ర శాసనసభలు చేస్తాయి. వేటికి రెండూ చేయవచ్చు: వ్యవసాయం, రైల్వేలు, గ్రామ ఆసుపత్రులు, పోలీసు, తంతి తపాలా, విద్యుత్తు, కర్మాగారాలు.
4. పార్లమెంటు రెండు సభలను పేర్కొనండి. కింది విషయాలలో రెండింటికీ మధ్య తేడాలు/ పోలికలు చూపిస్తూ పట్టిక తయారుచేయండి: సభ్యత్వకాలం, సభ్యుల సంఖ్య, అధికారాలలో ఎక్కువ, తక్కువ, ఎన్నికయ్యే విధానం, రాష్ట్రపతి ఎన్నికలో పాత్ర.
5. 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ రాలేదు. ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేశారు? మీ టీచరు సహాయంతో వర్తమాన వాటి గురించి కొన్ని వాక్యాలు రాయండి.
6. దేశం మొత్తానికి వర్తించే చట్టాలను చేసే బాధ్యత ఎవరిది?

7. There are some gaps in the information given in the Table below. Discuss with your teacher to find the missing information and fill in the blanks.

| **Position** | **Who elects** | **Length of term** | **Eligibility (min. age, res., etc)** |
|---|---|---|---|
| MLA | | 5 years | |
| MP Lok Sabha | | | Minimum age: 25 years |
| MP Rajya Sabha | | | |
| Chief Minister | Members of each state majority Party | | |
| Prime Minister | | | Must be an MP |
| President | | | Minimum age: 35 years |

8. Do you think the parties should be made to include more women candidates for elections? Why?
9. Following is a study of women's representation in Parliament houses including that of India and other nations:




Based on the above information, write an essay analysing the following aspects:

- Is there an adequate representation of women in our legislative houses?
- How is the idea of representation important to the idea of democracy?
- What solution can be achieved for the above? How will you address this issue if you are a member of the Parliament? How have certain countries achieved better representation of women in Parliament?

**Project :** When the Parliament is in session, listen to the news on the radio or television or look at the newspapers and make a list of the events that take place. Write a page on any issue discussed in the Parliament. A mock Parliament can be conducted in the school.

7. కింద ఇచ్చిన పట్టికలో కొన్ని ఖాళీలు ఉన్నాయి. మీ టీచరుతో చర్చించి ఖాళీలను పూరించండి.

| పదవి | ఎవరు ఎన్నుకుంటారు | పదవీకాలం | అర్హత (కనీస వయసు, విద్యా, మొ॥) |
|---|---|---|---|
| శాసనసభ్యులు | | 5 సంవత్సరాలు | |
| లోకసభ సభ్యులు | | | కనీస వయసు: 25 సంవత్సరాలు |
| రాజ్యసభ సభ్యులు | | | |
| ముఖ్యమంత్రి | రాష్ట్ర శాసనసభలో మెజారిటీ ఉన్నపార్టీ | | |
| ప్రధానమంత్రి | | | పార్లమెంటు సభ్యుల్లో ఒకరు |
| రాష్ట్రపతి | | | కనీస వయసు: 35 సంవత్సరాలు |

8. ఎన్నికలలో రాజకీయ పార్టీలు ఇంకా ఎక్కువ మహిళా అభ్యర్థులను పోటీకి నిలిపేలా చేయాలా? ఎందుకు?

9. భారతదేశంతోపాటు మరికొన్ని దేశాల పార్లమెంటు సభలలో మహిళల ప్రాతినిధ్యంపై జరిగిన అధ్యయనం ఇది.




**పై సమాచారం ఆధారంగా దిగువ అంశాలను విశ్లేషిస్తూ ఒక వ్యాసం రాయండి:**

- మన చట్ట సభలలో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం ఉందా?
- ప్రజాస్వామ్య భావనకు ప్రాతినిధ్య భావన ఎందుకు ముఖ్యమైనది?
- మీరు పార్లమెంటు సభ్యులైతే ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు? కొన్ని దేశాలు పార్లమెంటులో మహిళలకు అధిక ప్రాతినిధ్యాన్ని ఎలా సాధించగలిగాయి?

**ప్రాజెక్టు:**

పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు రేడియో లేదా టెలివిజన్‌లో వార్తలు విని, లేదా వార్తాపత్రికలు చదివి జరిగిన ఘటనల జాబితా తయారుచేయండి. పార్లమెంటులో చర్చ జరిగిన అంశంపై ఒక వ్యాసం రాయండి. పాఠశాలలో నమూనా పార్లమెంటును నిర్వహించండి.

SCERT, TELANGANA

# 15 Law and Justice - A Case Study

Last year, we studied that laws are made by governments. We also briefly read about the role of executive in implementing laws. But what happens when laws are violated? In this chapter, we shall read about this.

## A Dispute over Property



Ravi is a real estate businessman. He buys land and makes small plots of it and sells them. Ravi advertises in newspaper about the plots. The people who buy a plot have to pay Rs 5000/- per month for 5 years.

Samba is a support staff in a co-operative society. He saw the advertisement and decided to purchase a plot. He saved money from his income and paid all the instalments for a period of 5 years. After 5 years, Samba planned to build a house on the plot. But, then he learnt that Ravi sold the same plot to someone else.

Samba went to Ravi's house along with his son Kranthi. Samba demanded that his money for the plot to be returned. There was an altercation and Ravi beat up Samba and broke his hand.

As the news spread, a large crowd gathered. The village Sarpanch also arrived and tried to pacify Samba and Ravi. A little while later, Kranthi took Samba to the nearby town which was also the Mandal Headquarter. They showed Samba to the doctor and got his hand plastered. Then, along with the doctor's certificate, they proceeded to the police station to file a case.

## Filing the case

At the police station, Kranthi registered a complaint against Ravi.

The complaint contained the following particulars:

1. Addressed to SHO of Police Station
2. Details of complainant
3. Date, Time and Place of offence
4. Description of the incident
5. Name of the accused, gender, details address etc.



SCERT, TELANGANA

పాఠం 15

# చట్టం, న్యాయం - ఒక సన్నివేశ అధ్యయనం

M215A3

చట్టాలను ప్రభుత్వాలు చేస్తాయని గత సంవత్సరం మనం చదువుకున్నాం. చట్టాలు అమలు చేయటంలో కార్యనిర్వాహక వర్గం పాత్ర గురించి కూడా క్లుప్తంగా తెలుసుకున్నాం. కానీ చట్టాలను ఉల్లంఘించినప్పుడు ఏమవుతుంది? ఈ అధ్యాయంలో దీని గురించి తెలుసుకుందాం.

## ఆస్తి విషయంలో తగాదా

రవి ఇళ్ల స్థలాల వ్యాపారం చేస్తుంటాడు. భూమిని కొని చిన్న చిన్న ప్లాట్లుగా చేసి వాటిని తిరిగి అమ్ముతుంటాడు. దినపత్రికలో ప్లాట్ల గురించి రవి ప్రకటనలు ఇస్తుంటాడు. ప్లాట్లు కొనేవాళ్లు ఐదు సంవత్సరాల పాటు నెలకి 6,000 రూపాయలు చెల్లించాలి.



సోము సమీపాన పట్టణంలో నౌకరుగా పని చేస్తున్నాడు. అతడు ఈ ప్రకటనను చూసి ఒక ప్లాటు కొనాలని అనుకున్నాడు. తన జీతంనుంచి డబ్బు పొదుపు చేసి ఐదు సంవత్సరాలపాటు వాయిదాలు కట్టాడు. ఐదు సంవత్సరాల తరవాత సోము వాయిదాల ద్వారా తాను కొన్న ప్లాటులో ఇల్లు కట్టుకుందామనుకున్నాడు. అయితే ఆ ప్లాటుని కొంతకాలం కిందట మరొక వ్యక్తికి రవి అమ్మినట్లు అతనికి తెలిసింది.

సోము తన కొడుకు క్రాంతితో కలిసి రవి ఇంటికి వెళ్లాడు. ప్లాటుకి తాను చెల్లించిన డబ్బు తిరిగి ఇవ్వమని రవిని అడిగాడు. ఈ విషయంలో వాగ్వాదం జరిగి రవి సోముని కొట్టాడు. సోము చెయ్యి విరిగింది.

ఈ సంగతి తెలిసి అక్కడ ఒక గుంపు చేరింది. గ్రామ సర్పంచ్ కూడా వచ్చి సోము, రవిలను శాంతపరచటానికి ప్రయత్నించాడు. తన తండ్రి సోముని క్రాంతి దగ్గరలోని పట్టణానికి తీసుకెళ్లాడు. అది మండల ప్రధాన కార్యస్థలం కూడా. సోముని డాక్టరుకి చూపించి చేతికి కట్టు వేయించాడు. తరవాత డాక్టరు ఇచ్చిన ధ్రువీకరణ పత్రంతో ఫిర్యాదు చేయటానికి పోలీసు స్టేషనుకి వెళ్లారు.

## ఫిర్యాదు చేయటం

పోలీసు స్టేషనులో రవిపై క్రాంతి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో కింద పేర్కొన్న వివరాలు ఉన్నాయి:

1. పోలీసు స్టేషను అధికారి (ఎస్‌హెచ్‌ఓ)ని సంబోధిస్తూ ఫిర్యాదు రాయబడింది.
2. ఫిర్యాదు వివరాలు.
3. నేరం జరిగిన తేదీ, సమయం, స్థలం.
4. సంఘటన యొక్క వివరణ.
5. సాక్షుల పేరు, లింగం, చిరునామా, మొ॥

SCERT, TELANGANA



- Can you write the imaginary details of Ravi and Samba as given above?
- Why do you think it is important for the person who makes an FIR to take a copy of the report?

6. Name of witnesses (in whose presence the act was committed)
7. Prayer (to punish the accused according to law or section; if known the section number can also be mentioned)
8. Signature of the complainant, address and details.

The report based on the information given in the complaint. This is known as the First Information Report (F.I.R.). Kranthi signed the report and asked the writer, who is a Police Officer, "Please enter the report in your register and give us a copy as well". "I have to wait for the S.H.O. to come before I can enter the report in the register," the Writer replied. The head of a police station is formally known as Station House Officer (SHO). In this police station, Sub Inspector (S.I.) was the SHO. So, Kranthi waited until the report was entered in the register after the arrival of the SHO.

- Why did they wait for the SHO / S.I. to return? If you were to file such a report, what would you write in it?

- Every police station covers certain area. Find out under which particular police station's area (jurisdiction) does your house fall.

### First Information Report (F.I.R.)

If you have to make a complaint to the police, it is necessary to file a First Information Report (F.I.R.) at the police station. After the First Information Report is filed, it becomes the duty of the police to investigate and solve the problem.

The SHO will then readout this recorded statement of the person and after approval, the person will sign it. The account of the offence/crime should be entered in the Station House Register on the basis of the FIR and a copy of the FIR given free of charge to the person making the complaint.

In case, the SHO refuses to file the report, the person can go directly to the DSP or Magistrate and file the case. The case can also be sent by post to them.

SCERT, TELANGANA



- పైన ఇచ్చిన ఉదాహరణకు, సాంఘిక వివరాలు ఇవ్వండి.
- ఎఫ్.ఐ.ఆర్. ఇచ్చిన వ్యక్తి దాని ప్రతిని తీసుకోవడం ఎందుకు ముఖ్యం?
- ప్రతి పోలీసు స్టేషను కింద కొంత ప్రాంతం ఉంటుంది. మీ ఇల్లు ఏ పోలీసు స్టేషను పరిధిలోకి వస్తుందో తెలుసుకోండి.

6. సాక్షుల పేర్లు (నేరం ఎవరి సమక్షంలో జరిగింది).
7. విన్నపం (సంఘటనలను చట్టం ప్రకారం శిక్షించమని కోరటం. తెలిసి ఉంటే వర్తించే సెక్షన్ సంఖ్యను సూచించాలి).
8. ఫిర్యాదుదారు సంతకం, చిరునామా, ఇతర వివరాలు.

ఫిర్యాదులో ఇచ్చిన సమాచారం ప్రకారం పోలీసు స్టేషనులో పోలీసు అధికారి నివేదిక తయారు చేశాడు. దీనిని తొలి సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్.) అంటారు. నివేదిక మీద క్రాంతి సంతకం పెట్టి, "నివేదికను మీ రిజిస్టరులో నమోదు చేసుకుని నాకు కూడా ఒక ప్రతి ఇవ్వండి" అని అడిగాడు. "నివేదికను రిజిస్టరులో రాయటానికి ఎస్‌హెచ్‌ఓగారు వచ్చేవరకు ఆగాలి," అన్నాడు ఆ పోలీసు అధికారి. పోలీసు స్టేషను అధికారిని స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్‌హెచ్‌ఓ అంటారు. ఈ పోలీసు స్టేషనులో సబ్‌ఇన్‌స్పెక్టరు (ఎస్‌ఐ) ఎస్‌హెచ్‌ఓ. ఎస్‌హెచ్‌ఓ వచ్చి నివేదికను రిజిస్టరులో నమోదు చేసేవరకు క్రాంతి అక్కడే ఉన్నాడు.

- ఎస్‌హెచ్‌ఓ/ఎస్‌ఐ వచ్చే వరకు వాళ్ళు ఎందుకు వేచి ఉన్నారు? ఇటువంటి నివేదిక మీరు రాయాల్సి వస్తే అందులో మీరు ఏమి రాస్తారు?

## తొలి సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్.)

పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటే పోలీసు స్టేషనులో తొలి సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్.) ఇవ్వాల్సి ఉంటుంది. ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేసిన తరువాత కేసును పరిశోధించి, పరిష్కరించాల్సిన బాధ్యత పోలీసులది.

నివేదికలో రాసిన సమాచారాన్ని ఎస్‌హెచ్‌ఓ పైకి చదివి వినిపించాలి. అందులో ఉన్న విషయాలు సరిగ్గా ఉంటే ఫిర్యాదుదారు దానిమీద సంతకం చేయాలి. ఎఫ్.ఐ.ఆర్. ఆధారంగా పోలీసు స్టేషనులోని రిజిస్టరులో నేరం వివరాలను పొందుపరచాలి. ఫిర్యాదు చేసిన వ్యక్తి నుంచి ఎటువంటి రుసుము తీసుకోకుండా ఎఫ్ఐఆర్ ప్రతిని అతనికి ఇవ్వాలి.

ఒకవేళ కేసు తీసుకోటానికి ఎస్‌హెచ్‌ఓ తిరస్కరిస్తే నేరుగా డిఎస్‌పి లేదా మెజిస్ట్రేటు దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదును వాళ్లకు పోస్టు ద్వారా కూడా పంపించవచ్చు.

## Role of the Police in Investigation and Arrest



One important function of the police is to investigate any complaint about the crime. An investigation includes record statements of witnesses and collect different kinds of evidence. On the basis of the investigation, the police are required to form an opinion. If the police think that the evidence points to the guilt of the accused person, then they file a chargesheet in the court. It is not the job of the police to punish the accused. It is the judges and judiciary who decide if the accused person is guilty or not and what punishment is to be given.

In this case, the S.I. went to the village and began his investigation by examining the injuries suffered by Samba. The report of the hospital doctor established quite clearly that the injuries were serious. Then he questioned Ravi's neighbours. The neighbours gave him a full account of the incident that had taken place. This established beyond doubt that Samba was assaulted and injured by Ravi.

The S.I. then went to Ravi's house and informed him that he was being arrested on the charge of causing grievous injury to another person. He arrested Ravi and took him to the Mandal Police Station and questioned him. Ravi flatly denied ever assaulting Samba. They tried hard to make Ravi accept his offence, but he stuck to his denial. Ravi was detained in the police lockup, so that he could be produced before the magistrate the next day.

- Who investigated the offence and how?
- What is meant by 'an accused'? In this story, who is the accused?
- What were the charges levelled against the accused?
- Samba thought that the SHO arrested Ravi to punish him for the crime. Was he right?

## Civil and Criminal Offences

The next day, Ravi talked to the S.I, "*I just want to get this over and done with. I will return the amount Samba remitted for the plot. Then, we can all forget this ever happened.*"

The S.I. answered, "*You will have to pay that money anyway. But now you are arrested for beating him up. This is a criminal case now.*"

SCERT, TELANGANA

## విచారణ, అరెస్టులో పోలీసుల పాత్ర

నేరానికి సంబంధించి ఏ ఫిర్యాదునైనా విచారణ చేయటం పోలీసుల ముఖ్యమైన కర్తవ్యం. విచారణలో భాగంగా రకరకాల రుజువులు సేకరిస్తారు. సాక్షులు చెప్పింది నమోదు చేస్తారు. ఈ విచారణ ఆధారంగా పోలీసులు ఒక అభిప్రాయానికి రావాలి. నిందితుడు దోషి అని సాక్ష్యాలు తెలియ చేస్తున్నాయని పోలీసులు భావిస్తే వాళ్ళు న్యాయస్థానంలో చార్జిషీటు దాఖలు చేయాలి. నిందితుడిని శిక్షించే పని పోలీసులది కాదు. నిందితుడు దోషో, కాదో, ఒకవేళ దోషి అయితే ఏ శిక్ష విధించాలో న్యాయమూర్తులు లేదా న్యాయపీఠం నిర్ణయిస్తుంది.



ఈ కేసులో ఎస్.ఐ. ఆ ఊరికి వెళ్లి విచారణ మొదలు పెట్టాడు. ముందుగా సోంబాకి అయిన గాయాలు చూశాడు. దెబ్బలు బాగానే తగిలాయని ఆసుపత్రి నివేదిక తెలుపుతోంది. తరవాత అతడు రవి ఇంటి చుట్టుపక్కల ఉంటున్న వాళ్లను విచారించాడు. జరిగిన ఘటన గురించి పూర్తి వివరాలను చుట్టుపక్కలవాళ్ళు ఇచ్చారు. సోంబాపైన రవి దాడి చేసి, గాయపరిచాడని ఎటువంటి అనుమానానికి తావు లేకుండా స్పష్టమయ్యింది.

అప్పుడు ఎస్.ఐ. రవి వాళ్ళ ఇంటికి వెళ్లి సోంబా అనే వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన ఆరోపణపై అతడిని అరెస్టు చేస్తున్నానని ఎస్.ఐ. చెప్పాడు. అతడు రవిని అరెస్టు చేసి దగ్గరలోని పోలీసు స్టేషనుకి తీసుకెళ్లి అక్కడ అతన్ని ప్రశ్నించాడు. సోంబాను కొట్టానని రవి ఒప్పుకోలేదు. రవితో అతడి నేరాన్ని అంగీకరింప-చేయటానికి ఎస్.ఐ. ప్రయత్నించాడు కానీ అతడు ఒప్పుకోలేదు. మరునాడు మేజిస్ట్రేటు ముందు హాజరుపరచటానికి రవిని పోలీసు లాకప్‌లో నిర్బంధించారు.

- నేరాన్ని ఎవరు విచారిస్తారు, ఎలా విచారిస్తారు?
- 'నిందితుడు' అంటే ఏమిటి? ఈ కథలో నిందితుడు ఎవరు?
- నిందితుడిపై మోపిన ఆరోపణలు ఏమిటి?
- రవిని శిక్షించటానికి ఎస్.ఐ. అతడిని నిర్బంధించాడని సోంబా అనుకున్నాడు. అది నిజమేనా?

## సివిల్, క్రిమినల్ నేరాలు

మరుసటిరోజు ఎస్.ఐ.తో రవి ఇలా అన్నాడు. "ప్లాటుకోసం సోంబా ఇచ్చిన డబ్బులు నేను తిరిగి ఇచ్చేస్తాను. ఇక జరిగినదంతా మీరు మరచిపోండి."

"డబ్బు ఎలాగూ తిరిగి ఇవ్వాలి. కానీ ఇప్పుడు నువ్వు సోంబాని కొట్టినందుకు అరెస్టు చేశాం. ఇప్పుడు ఇది క్రిమినల్ నేరం అయ్యింది.

SCERT, TELANGANA

*If you had not assaulted Samba, the police would not have been involved and Samba would have filed a civil case against you for not giving the plot. Then you could have returned his plot and paid compensation for the loss incurred by him. In that case, you would not have been sent to jail."*

In the case of Ravi and Samba, there are two types of disputes. One is Ravi attacking Samba. This is a criminal offence. Theft, dacoit, adulteration, bribery, making spurious drugs etc are few other criminal offences. There is also a civil offence between them. Ravi did not give the plot or return the amount that Samba had paid.

Civil cases are related to people's rights over land, property, income and people's relationships with each other. In case of criminal disputes, people are often punished with a jail term whereas in civil cases, they may not be sent to jail. A criminal case is always handled by the police and not by the person who suffered from the crime. On the other hand, a civil case is always lodged by a person who feels that he has suffered due to the cheating or breach of contract.

The police takes charge of the criminal case because it is a violation of law made by the government. In a civil case, the violation is of an agreement between two people.

- When Ravi sold Samba's plot to another person it was ____________ offence. (criminal or civil)
- When Ravi beat up Samba it was a ______ offence. (criminal or civil).

Look at the following table to understand some of the significant differences between criminal and civil law:

| No. | Criminal law | Civil law |
|---|---|---|
| 1. | Deals with conduct or act that the law defines as offences. For example theft, taking dowry and murder. | Deals with any harm caused to a party due to breach of agreement by another individual. For example rent, purchase of goods and divorce. |
| 2. | It usually begins with lodging of an FIR and police investigation. And then the case is filed in the court. | A petition has to be filed before the court by the person who has been offended, for e.g. in a rent dispute either the owner or tenant. |
| 3. | If found guilty, accused can be sent to jail and also fined. | Court provides relief to the offended like a house may be vacated by the tenant or dues get paid. |

SCERT, TELANGANA

"నువ్వు సోనంని కొట్టి ఉండకపోతే పోలీసులు జోక్యం చేసుకుని ఉండేవాళ్లు కాదు. ఫ్లాటు ఇవ్వనందుకు నీ మీద సోనం సివిల్ కేసు వేసి ఉండేవాడు. అప్పుడు అతనికి ఫ్లాటు తిరిగి ఇచ్చి, అతనికి జరిగిన నష్టానికి పరిహారం చెల్లించి ఉండేవాడివి. అప్పుడు జైలుకి వెళ్లి ఉండేవాడివి కాదు" అంటూ వివరించాడు.

రవి, సోనంల విషయంలో రెండు రకాల వివాదాలు ఉన్నాయి. మొదటిది, సోనంపై రవి దాడి చేయటం. ఇది క్రిమినల్ నేరం. దొంగతనం, దోపిడీ, కల్తీ, లంచాలు ఇవ్వటం, కల్తీమందులు తయారు చేయటం వంటివి క్రిమినల్ నేరాలకు కొన్ని ఉదాహరణలు. వాళ్లిద్దరి మధ్య సివిల్ వివాదం కూడా ఉంది. సోనంకి రవి ఫ్లాటు కాని, డబ్బులు కాని ఇవ్వలేదు.

భూమి, ఆస్తి, ఆదాయాలపై ప్రజల హక్కులు, ప్రజల మధ్య ఉన్న సంబంధాలకు సంబంధించినవి సివిల్ వివాదాలు అవుతాయి. క్రిమినల్ వివాదాల్లో సాధారణంగా దోషులకు జైలుశిక్ష విధిస్తారు. సివిల్ వివాదాలలో జైలుశిక్ష విధించకపోవచ్చు. క్రిమినల్ కేసులన్నింటినీ పోలీసులు చేపడతారు, నేరానికి గురైన వ్యక్తి కాదు. ఇందుకు విరుద్ధంగా సివిల్ వివాదాలలో ఒప్పంద ఉల్లంఘన వల్ల లేదా హాని వల్ల నష్టపోయామనుకున్న వ్యక్తి స్వయంగా సివిల్ కేసు దాఖలు చేస్తాడు.

క్రిమినల్ కేసులో ప్రభుత్వం చేసిన చట్టం ఉల్లంఘించబడింది కాబట్టి పోలీసులు జోక్యం చేసుకుంటారు. సివిల్ కేసులో ఇద్దరి వ్యక్తుల మధ్య ఒప్పందం ఉల్లంఘన జరుగుతుంది.

- సోనం ఫ్లాటుని రవి మరొక వ్యక్తికి అమ్మినప్పుడు అది ……..నేరం (క్రిమినల్ లేదా సివిల్).
- సోనంని రవి కొట్టినప్పుడు అది ……..నేరం (క్రిమినల్ లేదా సివిల్).

**క్రిమినల్ (నేర), సివిల్ (పౌర) చట్టాలను అర్థం చేసుకోటానికి కింది పట్టికను చూడండి:**

| సంఖ్య | నేర చట్టం | పౌర చట్టం |
|---|---|---|
| 1 | ఇది నేరంగా పరిగణించే చర్యలకు సంబంధించినది. ఉదాహరణకు దొంగతనం, వరకట్నం తీసుకోవటం, హత్య. | ఇది మరొక వ్యక్తి ఒప్పందాన్ని ఉల్లంఘించటం వల్ల ఒక వ్యక్తికి జరిగే నష్టానికి సంబంధించినది. ఉదాహరణకు అద్దె, సరుకుల కొనుగోలు, విడాకులు. |
| 2 | సాధారణంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పోలీసు విచారణతో ఇది మొదలవుతుంది. ఆ తరువాత న్యాయస్థానంలో కేసు వేస్తారు. | నష్టానికి గురైన వ్యక్తి న్యాయస్థానంలో దావా వేయాలి. ఉదాహరణకు అద్దె విషయంలో యజమాని, లేదా కిరాయిదారు. |
| 3 | దోషి అని రుజువయితే జరిమానాతో పాటు జైలుకి కూడా పంపించవచ్చు. | నష్టానికి గురైన వ్యక్తికి కోర్టు ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఉదాహరణకు అద్దె ఇంటినుంచి కిరాయిదారుని ఖాళీ చేయించవచ్చు లేదా కిరాయిదారు నుంచి అద్దె బకాయిలు వసూలు చేయించవచ్చు. |

Fill in the table given below based on what you have understood about criminal and civil law:

| Description of Violation | Branch of Law | Procedure to be Followed |
|---|---|---|
| While walking to school, a group of girls are continuously harassed by a group of boys. | | |
| A tenant who is being forced to vacate files a case in court against the landlord. | | |

SCERT TELANGANA

## Bail

Since Ravi's case is a criminal case, after being chargesheeted, Ravi was put in lockup. In criminal cases, an accused is kept in jail. But this is not a punishment. This is only to help in the process of investigation as well as to prevent him or her from tampering with evidence or threatening the witness etc. After some days in judicial custody, his family appeared in the court to get a bail for him. A person who is accused of serious crimes like murder, bribery, dacoity etc. may not get a bail. To get bail, certain sureties are to be given in the court. These sureties can be property or a person who will stand as guarantee or bond. The bond is a promise that offender will appear before the Court whenever asked for. The judge in the court can decide whether to give bail or refuse it.

### Bail as right of the accused

Bail is a right of the accused. It will be granted basing on the gravity of the offence, possibility of threat to the witnesses. At the same time, the court will decide if the accused is released, whether there is any harm to the society, witnesses and complainant.

In bailable offences, only SHO can give bail. In case of non-bailable offences, the accused have to move bail petition before the appropriate court.

In a court, Ravi or Samba's case is argued by lawyers. Ravi will have to find his own lawyer. But Samba will get a Public Prosecutor, or Government Lawyer. Legal procedures are complicated and special knowledge is needed to discuss them.

### Role of the Public Prosecutor

A criminal offence is registered as a public wrong. This means that a crime is committed not only against the victims but against society as a whole.

In court, it is the Public Prosecutor who represents the interests of the government. The role of the Prosecutor begins after the police has conducted the investigation and filed the chargesheet in the court.

**నేర, పౌర చట్టాల గురించి మీరు అర్థం చేసుకున్నదాని ఆధారంగా కింది పట్టికను పూరించండి.**

| ఘటన వివరణ | ఏ చట్టం | అనుసరించే విధానం |
|---|---|---|
| బడికి వెళుతున్న దారిలో బాలికల బృందాన్ని ఒక బాలుర బృందం నిత్యం వేధిస్తూ ఉంది | | |
| ఖాళీ చేయమని బలవంతం చేయబడుతున్న కిరాయిదారు ఇంటి యజమానిపై కోర్టులో దావా వేయటం | | |

## బెయిలు

రవిని క్రిమినల్ కేసు కాబట్టి నేరారోపణ పత్రం (చార్జిషీట్) దాఖలు చేసిన తరువాత లాకప్‌లో నిర్బంధిస్తారు. క్రిమినల్ కేసులలో నిందితులను జైలులో ఉంచుతారు. అయితే ఇది శిక్షకాదు. ఇది నేర విచారణలో తోడ్పడటానికి, లేదా నిందితుడు సాక్ష్యాలను కనుమరుగు చేయకుండా ఉండటానికి, లేదా సాక్షులను బెదిరించకుండా ఉండటానికి ఉద్దేశించినది. పోలీసు లాకప్‌లో కొన్ని రోజులు ఉన్న తరువాత రవి కుటుంబం బెయిలు కోసం న్యాయస్థానంలో దరఖాస్తు చేసుకుంది. హత్య, లంచగొండితనం, దోపిడీ వంటి నేరాలు మోపబడిన వ్యక్తికి బెయిలు దొరకకపోవచ్చు. బెయిలు పొందటానికి న్యాయస్థానంలో కొన్ని హామీలు ఇవ్వాలి. ఈ హామీ డబ్బులు కావచ్చు లేదా పూచీకత్తుగా నిలబడే వ్యక్తి కావచ్చు, బాండు కావచ్చు. అడిగినప్పుడు న్యాయస్థానంలో నిందితుడు హాజరు అవ్వాలని బాండు హామీ ఇస్తుంది. బెయిలు మంజూరు చేయాలో, లేదా నిరాకరించాలో న్యాయస్థానంలో న్యాయమూర్తి నిర్ణయిస్తారు.

### నిందితుని హక్కుగా బెయిలు

బెయిలు నిందితుని హక్కు, నేర తీవ్రతను బట్టి, సాక్ష్యాలను బెదిరించటానికి ఉన్న అవకాశాన్ని బట్టి దాన్ని మంజూరు చేస్తారు. అదే సమయంలో నిందితుని విడుదల చేస్తే సమాజానికి, సాక్షులకు, ఫిర్యాదుదారునికి ప్రమాదం హాని జరుగకుండేలా న్యాయస్థానం పరిశీలిస్తుంది.

బెయిలు ఇవ్వదగిన నేరాలలో ఎస్‌హెచ్‌ఓ మాత్రమే బెయిలు మంజూరు చేస్తారు. బెయిలు లేని నేరాలలో నిందితుడు సంబంధిత న్యాయస్థానంలో బెయిలు కోసం దరఖాస్తు చేసుకోవాలి.

న్యాయస్థానంలో రవి లేదా సాంబల కేసును న్యాయవాదులు వాదిస్తారు. రవి సొంతంగా న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవాలి. కానీ సాంబ తరపున ప్రభుత్వ న్యాయవాది (పబ్లిక్ ప్రాసిక్యూటర్) వాదిస్తాడు. న్యాయ విధానాలు చాలా సంక్లిష్టమైనవి, వాటి గురించి చర్చించటానికి ప్రత్యేక అవగాహన ఉండాలి.

### ప్రభుత్వ న్యాయవాది పాత్ర

క్రిమినల్ నేరాన్ని ప్రజలపట్ల జరిగిన అపరాధంగా నమోదు చేస్తారు. అంటే ఈ నేరం కేవలం బాధితుల పట్లే కాకుండా సమాజంపట్ల జరిగినదిగా భావిస్తారు.

న్యాయస్థానంలో ప్రభుత్వ న్యాయవాది ప్రభుత్వ ప్రయోజనాలకు ప్రతినిధిగా ఉంటాడు. పోలీసులు విచారణ చేసి న్యాయస్థానంలో నేరారోపణ పత్రం దాఖలు చేసిన తరువాత ప్రభుత్వ న్యాయవాది పాత్ర మొదలవుతుంది.

SCERT, TELANGANA

The Prosecutor has no role to play in the investigation. He/ she must conduct the prosecution on behalf of the government. As an officer of the court, it is his/ her duty to act impartially and present the full and material facts, witnesses and evidence before the court to enable the court to decide the case.

## Fair Trial

Samba's and Ravi's case was to be heard in the court of the judicial magistrate. Lawyers in black robes, people facing trial, and many other people who had come to attend the hearing of other cases were present in and around the court.

The rule of law says that everyone is equal before the law. Before deciding if someone is guilty, she/he will be allowed to a fair and impartial public hearing. Criminal prosecution starts with 'presumption of innocence' and the guilt must be proved beyond reasonable doubt.

The judge did not jump to the conclusion that Ravi was the criminal just because Samba was injured. It is to be proved that the injuries were made by Ravi.

- What is a fair trial? Is it necessary? Why? Discuss.

## The first Hearing and the Lawyer

Samba and his son Kranthi, Ravi and the S.I. were all present at the Judicial Magistrate court. Ravi had engaged a lawyer. Public Prosecutor presented the case on behalf of the government.

After a long wait, Ravi and Samba were called for the hearing. This was the first hearing of this case before the Judicial Magistrate.

The S.I. had given a copy of the FIR and the police report to Ravi's lawyer so that he could know the exact charges levelled against his client. From these reports, Ravi's lawyer could also know the kind of evidence that the police had collected against Ravi. All this information would enable him to prepare a defence for Ravi, who was the accused in this case.

In the first hearing, the judicial magistrate accused Ravi of inflicting grievous injuries to Samba. This offence, if proved, would entail imprisonment for 4 years. Ravi did not accept the charges. So, the magistrate ordered a second hearing of the case after 15 days.

- Which court was hearing the case of Ravi?
- What happened in the first hearing?
- What is the name of the officer who deals with the case on behalf of the government?



SCERT, TELANGANA

విచారణలో ప్రభుత్వ న్యాయవాది పాత్ర ఏమీ ఉండదు. అతడు/ ఆమె ప్రభుత్వం తరఫున వాదనలు చేయాలి. న్యాయస్థానం అధికారిగా అతడు/ ఆమె నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, సాక్ష్యాలను, రుజువులు/ ఆధారాలను న్యాయస్థానం ముందు ఉంచి కేసుపై నిర్ణయం తీసుకోవటానికి సహకరించాలి.

## న్యాయమైన విచారణ

సాంబ, రవిల కేసు జ్యుడీషియల్ మెజిస్ట్రేటు న్యాయస్థానంలో విచారించబడుతోంది. న్యాయస్థానం లోపల, బయట నల్లని దుస్తులు ధరించిన న్యాయవాదులు, విచారణకు సంబంధించిన ప్రజలు, ఇంకా ఇతరులు చాలామంది ఉన్నారు.

చట్టం ముందు అందరూ సమానులే అని చట్టం చెబుతోంది. ఒకరు దోషులో కాదో నిర్ణయించేటప్పుడు అతడు/ ఆమె పై న్యాయమైన, నిష్పక్షపాతమైన విధానంగా విచారణ జరుపుతారు. నేర విచారణ 'అమాయకుడు' అన్న భావనతో మొదలవుతుంది, ఎటువంటి అనుమానానికి తావులేకుండా నేరం నిరూపించబడాలి.

సాంబ గాయపడ్డాడు కాబట్టి రవి నేరస్థుడన్న నిర్ధారణకి న్యాయమూర్తి రాలేరు. రవి వల్లనే అతడికి గాయాలయ్యాయని నిరూపించబడాలి.

- న్యాయమైన విచారణ అంటే ఏమిటి? అది అవసరమా? ఎందుకు? చర్చించండి.

## మొదటి వాయిదా, న్యాయవాది

జ్యుడీషియల్ మెజిస్ట్రేటు కోర్టులో సాంబ, అతడి కొడుకు క్రాంతి, రవి, ఎస్.ఐ. ఉన్నారు. రవి ఒక న్యాయవాదిని పెట్టుకున్నాడు. ప్రభుత్వం తరఫున ప్రభుత్వ న్యాయవాది (పబ్లిక్ ప్రాసిక్యూటర్) కేసును ప్రవేశపెట్టాడు.

చాలా సేపు వేచి ఉన్న తరువాత రవి, సాంబలను విచారణకు పిలిచారు. జ్యుడీషియల్ మెజిస్ట్రేటు ముందు ఇది మొదటి వాయిదా.

ఎఫ్.ఐ.ఆర్. ప్రతిని, పోలీసుల నివేదికను రవి న్యాయవాదికి ఎస్.ఐ. ఇచ్చాడు. దీనివల్ల తన క్లయింటుపై మోపబడిన ఆరోపణలు ఏమిటో అతడికి తెలుస్తాయి. ఈ నివేదికల ద్వారా రవికి వ్యతిరేకంగా పోలీసులు సేకరించిన సాక్ష్యాలు ఏమిటో కూడా అతడికి తెలుస్తాయి. ఈ కేసులో నిందితుడైన రవి తరఫున అతడి న్యాయవాది వాదించటానికి ఇదంతా తోడ్పడుతుంది.

తీవ్రంగా గాయపరచాడంటూ రవిపై జ్యుడీషియల్ మెజిస్ట్రేటు మొదటి వాయిదాలో నేరారోపణ చేశాడు. ఈ నేరం రుజువైతే 4 సంవత్సరాల దాకా జైలుశిక్ష పడవచ్చు. రవి నేరాన్ని అంగీకరించలేదు. దాంతో మెజిస్ట్రేటు తరవాత విచారణను 15 రోజులకు వాయిదా వేశాడు.

- రవి కేసును ఏ న్యాయస్థానం విచారిస్తోంది?
- మొదటి వాయిదాలో ఏమయ్యింది?
- ప్రభుత్వం తరఫున వాదించే న్యాయవాదిని ఏమంటారు?



SCERT, TELANGANA

## What is the Role of the Judge?

The judge is like an umpire in a game and conducts the trial impartially and in an open Court. The judge hears the arguments of all the witnesses and any other evidence presented by the prosecution and the defence. The judge decides whether the accused person is guilty or innocent on the basis of the evidence presented and in accordance with the law. If the accused is convicted, then the judge pronounces the sentence. Depending on what the law prescribes, the judge may send the person to jail or impose a fine or both.

## Separation of powers and independence

In an earlier chapter, we had read about the Indian Constitution. One of the central features of the constitution is the separation of the powers of Executive, Judiciary and Legislative. This means that the other branches - the Legislature and the Executive - cannot interfere in the work of the judiciary. The courts do not come under the government and do not act on behalf of the government.

The police is also not a part of Judiciary, they are part of the Executive. Last year, you had read about the district administration. At district level, just like the Collector, there is also a government police officer who is responsible for maintaining law and order in the district. Police department comes under the ministry of Home of the state government.

For the above separation to work well, it is also crucial that all judges in the High Court and the Supreme Court are appointed with little interference from the other organs of government. Once appointed to court, it is also very difficult to remove a judge.

- Is there any scope for political power to influence the judgment? Why?
- What is an independent judiciary?
- Imagine that there is a big company cutting down forest and tribals cutting wood for fuel in your area. Debate.

## The Evidence of Witnesses

Ravi had given names of some friends as his witnesses. Kranthi, who had filed the FIR for Samba also named some people as witnesses. While making his investigations, the S.I. had taken down the names of two neighbours of Ravi as witnesses. All these witnesses received summons from the magistrate to be present for second hearing of the case on the given date.

Fifteen days later, all the concerned people reached the court. After a long wait, this case began. To begin with, a woman who was a witness on behalf of the government was summoned. She narrated the events of the day of the crime. The Public Prosecutor and Ravi's lawyer asked her many questions. The magistrate heard the evidences from 3 more witnesses and recorded their evidence. The rest of the hearing was postponed to another day. In this way, at every hearing the evidence of one or two witnesses was heard and questioned, and the date was announced for the next hearing.

The hearings continued for many months.Ravi had to pay the fees of his lawyer. He also had to spend on travelling to the court and back. His business also suffered.

SCERT, TELANGANA

## న్యాయమూర్తి పాత్ర ఏమిటి?

న్యాయమూర్తి ఆటలో అంపైర్ వంటివాడు. అతడు విచారణను నిష్పక్షపాతంగా, బహిరంగంగా నిర్వహిస్తాడు. సాక్షులు అందరూ చెప్పేది, వాది, ప్రతివాది అందించే రుజువులను న్యాయమూర్తి పరిశీలిస్తాడు. తన ముందు ఉంచిన సాక్ష్యాల ఆధారంగా, నేరం ఆరోపించబడిన వ్యక్తి చట్టం ప్రకారం దోషో, కాదో న్యాయమూర్తి నిర్ణయిస్తాడు. నిందితుడు దోషి అని నిరూపించబడితే శిక్ష విధిస్తూ తీర్పు వెలువరిస్తాడు. చట్టం ఏం చెబుతోంది అన్నదానిబట్టి అతడికి జైలుశిక్ష వేయవచ్చు లేదా జరిమానా విధించవచ్చు లేదా రెండూ విధించవచ్చు.

## అధికారాల మధ్య విభజన, స్వతంత్రత

ఇంతకు ముందు అధ్యాయాలలో మనం భారతదేశ రాజ్యాంగం గురించి చదువుకున్నాం. రాజ్యాంగంలో ముఖ్యమైన అంశం కార్యనిర్వాహక, న్యాయ, శాసన అధికారాలను వేరుచేయటం. దీని అర్థం ఒక శాఖలో మిగిలిన శాఖలు – అంటే ఉదాహరణకు న్యాయ శాఖలో శాసన, కార్యనిర్వాహక శాఖలు జోక్యం చేసుకోలేవు. న్యాయస్థానాలు ప్రభుత్వ అధీనంలో లేవు. ప్రభుత్వం తరఫున పని చేయవు.

పోలీసులు కూడా న్యాయశాఖలో భాగం కాదు. వాళ్ళు కార్యనిర్వాహక శాఖకు చెందినవాళ్ళు. గత సంవత్సరం మీరు జిల్లాస్థాయి పరిపాలన గురించి చదివారు. జిల్లాస్థాయిలో కలెక్టరు మాదిరిగా శాంతి భద్రతల నిర్వహణకు జిల్లాస్థాయి ప్రభుత్వ పోలీసు అధికారి ఉంటాడు. రాష్ట్ర ప్రభుత్వంలోని హోం మంత్రిత్వశాఖ కింద పోలీసు శాఖ పనిచేస్తుంది.

పై విభజన బాగా పనిచేయటానికి హైకోర్టు, సుప్రీంకోర్టులకు చెందిన న్యాయమూర్తులను ప్రభుత్వంలోని ఇతర అంగాల జోక్యం లేకుండా నియమించాలి. ఒకసారి నియమించిన తరువాత న్యాయమూర్తిని తొలగించటం చాలా కష్టం.

- తీర్పును ప్రభావితం చేయడంలో రాజకీయ నాయకులకు ఏమైనా అవకాశం ఉందా? ఎందుకని?
- స్వతంత్ర న్యాయ వ్యవస్థ అంటే ఏమిటి?
- మీ ప్రాంతంలో ఒక పెద్ద కంపెనీ అడవిని నరికివేస్తోందనీ, ఒక గిరిజనుడు కట్టెపుల్లల కోసం కొమ్మలు నరుకుతున్నాడని ఊహించుకోండి. దీనిపై చర్చించండి.

## సాక్షుల రుజువులు

తన తరఫున సాక్షులుగా రవి కొంతమంది మిత్రుల పేర్లు ఇచ్చాడు. పోలీసు తరఫున ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేసిన అతడి కొడుకు క్రాంతి కూడా కొంతమందిని సాక్షులుగా పేర్కొన్నాడు. ఎస్.ఐ. తన విచారణ సమయంలో కేసు పక్క ఇళ్లల్లో ఉంటున్న ఇద్దరి పేర్లను సాక్షులుగా రాసుకున్నాడు. కేసు రెండవ వాయిదా నాటికి న్యాయస్థానంలో హాజరు కావలసిందిగా ఈ సాక్షులందరికీ మెజిస్ట్రేటు నుంచి సమన్లు అందాయి.

15 రోజుల తరువాత సంబంధిత వ్యక్తులందరూ న్యాయస్థానానికి వచ్చారు. చాలా నెలలు గడిచిన తరువాత ఈ కేసు విచారణ మొదలయ్యింది. మొదటగా ప్రభుత్వం తరఫున సాక్షిగా ఉన్న రమణను పిలిచారు. నేరం జరిగిన రోజున ఘటనల క్రమాన్ని అతడు వివరించాడు. ప్రభుత్వ న్యాయవాది, రవి తరఫున న్యాయవాది అతడిని అనేక ప్రశ్నలు అడిగారు. మరో ముగ్గురు సాక్షులు వచ్చినప్పటికీ మెజిస్ట్రేటు కేవలం ఇద్దరి సాక్ష్యాలను నమోదు చేశాడు. తరువాత విచారణను మరో రోజుకి వాయిదా వేశాడు. ఈ విధంగా ప్రతిసారీ విచారణలో ఒకరిద్దరు సాక్షులను విచారించి కేసును మరో రోజుకు వాయిదా వేసేవారు.

విచారణ అనేక నెలలపాటు కొనసాగింది. తన న్యాయవాదికి రవి డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. న్యాయస్థానానికి వెళ్లి, రావటానికి కూడా ఖర్చు అయ్యేది. అతడి వ్యాపారం కూడా దెబ్బతిన్నది.

SCERT, TELANGANA

A year dragged by. Finally, the magistrate announced the judgement that Ravi was guilty and sentenced him to 4 years of imprisonment.

- Discuss why is it necessary to hear the evidences given by the witnesses in any case.

## Appellate System

Ravi was unhappy with the judgment. He was very anxious about what would happen to his family when he was in jail. If one is dissatisfied with the lower level court judgment they can appeal in the higher level courts.

There are three different levels of courts in our country. There are several courts at the **lower level.** The courts that most people interact with are called subordinate or District courts. These are usually at the District or Divisional level or in towns and they hear many kinds of cases. Each state has a **High Court** which is the highest court of that state. At the top is the **Supreme Court** that is located in New Delhi and is presided over by the Chief Justice of India. The decisions made by the Supreme Court are binding on all other courts in India.

- Identify the location of these courts for your area with the help of your teacher.
- The structure of the court from lower to highest level resembles a pyramid. Can you fill the information about them it in a diagram?




SCERT, TELANGANA

ఒక సంవత్సరం గడిచింది. చివరికి రవి దోషి అని న్యాయమూర్తి తీర్పు ఇచ్చి 4 సంవత్సరాల జైలుశిక్ష విధించాడు.

- ఏ కేసులోనైనా సాక్ష్యులు చెప్పేవాటిని వినాల్సిన అవసరం ఏమిటో చర్చించండి.

## అప్పీలు విధానం

తీర్పు పట్ల రవి బాగా అసంతృప్తి చెందాడు. తాను జైలులో ఉంటే తన కుటుంబం ఏమైపోతుందోనని ఎంతో ఆందోళన చెందాడు. కిందిస్థాయి న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఎవరైనా అసంతృప్తి చెందితే పై న్యాయస్థానంలో అప్పీలు చేసుకోవచ్చు.

మన దేశంలో మూడు స్థాయిలలో న్యాయస్థానాలు ఉన్నాయి. కింది స్థాయిలో అనేక న్యాయస్థానాలు ఉన్నాయి. చాలా మంది ప్రజలు ఆశ్రయించే న్యాయస్థానాలను సబార్డినేట్ లేదా జిల్లా న్యాయస్థానాలు అంటారు. ఇవి సాధారణంగా జిల్లా లేదా డివిజనల్ స్థాయిలోనో లేదా పట్టణాల్లోనో ఉంటాయి. ఇవి అనేక రకాలైన కేసులను విచారిస్తాయి. ప్రతి రాష్ట్రంలో ఆ రాష్ట్రానికి అత్యున్నతమైన హైకోర్టు ఉంటుంది. దేశంలో అత్యున్నతమైన సుప్రీంకోర్టు కొత్త ఢిల్లీలో ఉంది. దీనికి అధిపతిగా భారత ప్రధాన న్యాయమూర్తి ఉంటారు. సుప్రీంకోర్టు తీసుకునే నిర్ణయాలను భారతదేశంలోని మిగిలిన అన్ని కోర్టులు కట్టుబడి ఉండాలి.

- మీ టీచరు సహాయంతో మీ ప్రాంతానికి సంబంధించి ఈ న్యాయస్థానాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోండి.
- కిందనుంచి పైవరకు న్యాయస్థానాల వ్యవస్థ పిరమిడ్ ఆకారాన్ని పోలి ఉంది. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఒక బొమ్మలో చూపండి.



## Appeal at the Session's Court

Ravi's lawyer advised him to file an appeal in the session's court in the district headquarter: "*You can leave the task of the making the appeal to me. Of course you have to pay additional fees for this.*" *This court has the power to change the decision of the lower court. Your punishment can be changed by that court*.

Ravi was still worried. He was thinking of the frequent hearings in the case. He said "*The District headquarter is quite far away. Travelling there with all witnesses etc. and back will need lot of work. How can I manage this*?" The lawyer assured him that the case in the session's court would require not more than one or two hearings in which Ravi would have to be present. The rest of the case would proceed on the basis of the file of the case.

Ravi's lawyer appealed to the session's court on his behalf. The session's court ordered a stay on the decision of the judicial magistrate. This meant that Ravi did not have to go to jail immediately. In this court Ravi had to appear only once. Samba and their witnesses need not appear. The lawyer handled the rest of the hearings. The session's court took two years to announce its judgement. Ravi was held guilty but his punishment was reduced by a year.

- Can you think of the reasons why the session's court may have reduced Ravi's punishment?

## The High Court

Ravi was not happy with the judgement of the session's court also. The lawyer told him that the decisions of the smaller courts can be challenged in the High Court, which is the highest court in the state. The High Court does not summon the accused or the witnesses to appear before it . It takes decisions on the basis of the case–file alone. "*If you want to try and appeal to the High Court to reduce your penalty further, we can certainly do that*," the lawyer added.



*Fig 15.1 : Telangana and A.P. High Court*

SCERT, TELANGANA

## సెషన్స్ కోర్టులో అప్పీలు

జిల్లా ముఖ్యస్థానంలోని సెషన్స్ కోర్టులో అప్పీలు చేయమని రవికి అతడి తరఫున న్యాయవాది సలహా ఇచ్చాడు: "అప్పీలు చేసే పని నాకు వదిలిపెట్టండి. అయితే దీనికి అదనంగా నాకు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కింది న్యాయస్థానం నిర్ణయాన్ని మార్చే అధికారం ఈ న్యాయస్థానానికి ఉంటుంది. నీ శిక్షను ఈ న్యాయస్థానం తగ్గించవచ్చు."

అయితే రవి ఆందోళన తగ్గలేదు. కేసులో తరచు హాజరు కావలసిన వాయిదాల గురించి అతడు ఆలోచిస్తున్నాడు. "జిల్లా ప్రధాన కేంద్రం చాలా దూరంగా ఉంది. సాక్షులందరితో అంతదూరం వెళ్లి రావటం చాలా ఖర్చుతో కూడుకున్నది. అంత ఖర్చు భరించటం ఎలా?" అని అతడు అన్నాడు. సెషన్స్ కోర్టులో రవి ఒకడే, రెండు వాయిదాలకు హాజరైతే సరిపోతుందని, మిగిలిన విచారణ అంతా పత్రం ఆధారంగా నడుస్తుందని అతని న్యాయవాది చెప్పాడు.

అతడి తరఫున రవి న్యాయవాది సెషన్స్ కోర్టులో అప్పీలు చేశాడు. జ్యుడిషియల్ మెజిస్ట్రేటు ఇచ్చిన తీర్పును సెషన్స్ కోర్టు నిలుపుదల చేసింది. దీని అర్థం రవి వెంటనే జైలుకి వెళ్లాల్సిన అవసరం లేదు. సెషన్స్ కోర్టుకి రవి ఒక్కసారి హాజరైతే సరిపోతుంది. ఇంకా, అతడి తరఫున సాక్షులు హాజరు కావలసిన పనిలేదు. మిగిలిన వాయిదాలను న్యాయవాది చూసుకున్నాడు. తీర్పు చెప్పటానికి సెషన్స్ కోర్టు రెండు సంవత్సరాలు తీసుకుంది. రవిని దోషిగా నిర్ధారించింది. అయితే శిక్షను సంవత్సరానికి తగ్గించింది.

- రవి శిక్షను సెషన్స్ కోర్టు తగ్గించటానికి కారణాలను ఊహించండి.

## హైకోర్టు

సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పుతో కూడా రవి సంతోషించలేదు. ఈ కోర్టులో నిర్ణయాలపై రాష్ట్రంలోని అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టులో అప్పీలు చేయవచ్చని న్యాయవాది సలహా ఇచ్చాడు. నిందితులను కానీ, సాక్షులను కానీ హైకోర్టు పిలవదు. కేసుకి సంబంధించిన పత్రం ఆధారంగా అది నిర్ణయాలు తీసుకుంటుంది. "నీకు పడిన శిక్షను ఇంకా తగ్గించుకోవటానికి హైకోర్టులో అప్పీలు చేసుకోవాలని కోరుకుంటే నేను ఈ కేసును హైకోర్టులో వేయగలను" అని న్యాయవాది చెప్పాడు.



చిత్రం 15.1. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

SCERT TELANGANA

Ravi paid some more fees to his lawyer and asked him to appeal to the High Court. The appeal was made and after some months the High Court announced its verdict in which the decision of the Session's court was upheld i.e. it agreed with the decision of the Session's court. Ravi, therefore, lost the case in the High Court too and had to suffer the penalty given to him by the session's court.

Now Ravi has only two ways; one is to go to jail and the other is to appeal to the Supreme Court. Ravi was quite tired and weary of the whole affair by now. So, Ravi's case ended with the High Court.

- High Court does not summon the accused or witnesses before it. Why?
- Kranthi says "My father got justice but too late." Do you agree with him?

In the dispute between Ravi and Samba, we have seen mechanisms of reporting, recording of evidence, investigation and trial of offences at different stages of justice for adults. Now we shall read about the judicial processes that deals with the issues of children which is entirely different from adult Criminal justice System.

The Government has brought in a Special law, namely, The Protection of Children from Sexual Offence (POCSO) Act 2012. The POCSO Act 2012 is a comprehensive law to protect children from the sexual offences through child-friendly mechanisms. The child who faces abuse or the crime should bring it to the notice of their parents or a caring adult immediately. The parents or caretakers are required to report to the police (Special Juvenile police unit) which is a police for children available in each District or call 1098 for help. The special courts and judges appointed for this issue give great importance to the statement of the child Victims.

SCERT, TELANGANA

## Keywords

| | | | |
|---|---|---|---|
| 1. Accused | 2. FIR | 3. Offence | 4. Investigation |
| 5. Arrest | 6. Summons | 7. Witness | 8. Fair Trial |
| 9. Judgement | 10. Appeal | 11. Breach of contract | 12. Client |
| 13. Public Prosecutor | | 14. Bail | 15. Magistrate |
| 16. Victims | | | |

## Improve your learning

1. Correct the false statements
   - An F.I.R. is filed in the court.
   - Being arrested by the police is equal to being punished.
   - A bail is given on the basis of sureties.
   - Supreme Court is the apex court in the country.

M7L5L1

రవి తన న్యాయంకోసం మరికొంత ఫీజు ఇచ్చి హైకోర్టులో అప్పీలు దాఖలు చేయవచ్చును. అప్పీలు చేసి, కొన్ని నెలలపాటు విచారణ జరిగిన తరువాత సెషన్స్ కోర్టు నిర్ణయాన్ని సమర్థిస్తూ హైకోర్టు తన తీర్పును ఇచ్చింది. అంటే రవి హైకోర్టులో ఓడిపోయాడు, సెషన్స్ కోర్టు విధించిన శిక్షను అనుభవించాలి.

ఇప్పుడు రవి ముందు రెండు మార్గాలు ఉన్నాయి: మిగిలిన జైలుశిక్ష అనుభవించటం, లేదంటే సుప్రీం కోర్టులో అప్పీలు చేయటం. ఈ మొత్తం వ్యవహారంతో రవి బాగా అలసిపోయాడు. విసిగిపోయాడు. దాంతో రవి వ్యవహారం హైకోర్టుతో ముగిసింది.

- నిందితులను కానీ, సాక్షులను కానీ హైకోర్టు తన ముందుకు రమ్మని అడగదు. ఎందుకని?
- "మా నాన్నకి న్యాయం జరిగింది, కానీ చాలా ఆలస్యం అయ్యింది," అని క్రాంతి అన్నాడు. మీరు అతడితో ఏకీభవిస్తారా?

ఇంతవరకు మనం రవి, సాంబల మధ్య జరిగిన తగాదాలు, వారు ఎవరెవరిని ఆశ్రయించి ఎలాంటి న్యాయం పొందారో ఫిర్యాదు చేయటం, నమోదు చేయటం, విచారణ చేయటం వంటి న్యాయ ప్రక్రియలను గూర్చి తెలుసుకున్నాం కదా! పిల్లల భద్రత విషయంలో వారు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించుటకు కూడా ప్రత్యేక కోర్టులు ఉన్నాయి. అవి పెద్దల కోర్టులకు పూర్తి భిన్నంగా పనిచేయుచున్నవి.

భారత ప్రభుత్వం పిల్లల హక్కులను, భద్రతను పరిరక్షించుటకు ఒక ప్రత్యేక చట్టం తయారు చేసింది. అదే బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2012. (POCSO Act.-2012) ఈ చట్టం పిల్లల పట్ల లైంగిక వేధింపులను నిరోధిస్తుంది. కావున పిల్లలకు ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు తక్షణమే తల్లిదండ్రులకు తెలియజేయాలి. తల్లిదండ్రులు, బాలల పోలీసులకు (Special Juvenile Police Unit) లేదా 1098 కు కాల్ చేయాలి. ప్రత్యేక బాలనేరస్థుల పోలీసు విభాగం ప్రతిజిల్లాలో ఉంటుంది. ప్రత్యేక కోర్టులు ఈ సమస్య పరిష్కారానికై సహాయకమైన న్యాయమూర్తులు బాధిత బాలల వాంగ్మూలానికి అధిక ప్రాధాన్యతనిస్తారు.

## కీలకపదాలు

| | | | |
|---|---|---|---|
| 1. నిందితుడు | 2. ఎఫ్ఐఆర్ | 3. నేరం | 4. విచారణ |
| 5. అరెస్టు | 6. సమన్లు | 7. సాక్షి | 8. న్యాయవిచారణ |
| 9. తీర్పు | 10. అప్పీలు/ అభ్యర్థన | 11. ఒప్పంద ఉల్లంఘన | 12. క్లయింటు |
| 13. ప్రభుత్వ న్యాయవాది | | 14. బెయిలు | 15. మేజిస్ట్రేటు |
| 16. బాధితులు | | | |

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి

M4M7N9

1. తప్పు వాక్యాలను సరిచేయండి:
   - ఎఫ్ఐఆర్‌ను కోర్టులో దాఖలు చేస్తారు.
   - పోలీసులు అరెస్టు చేయటమంటే శిక్షింపబడటంతో సమానం.
   - పోలీసులు అధికారంగా బెయిలు మంజూరు చేస్తారు.
   - దేశంలో అత్యున్నత కోర్టు సుప్రీం కోర్టు.

2. Describe in the following table what happened in Ravi's case from its first hearing till the appeal in court.

| Role of witness | Punishment given | Requirement of Ravi's presence |
|---|---|---|
| | | |
| | | |

3. In the context of the differences between a criminal and a civil case, write a sentence each about (a) punishment and jail; b) government lawyers; c) filing FIR.
4. Can the Sessions or District court change the decision of a High Court?Why?
5. If someone is not satisfied with the decision of a Session's Court or a High Court, what can be done?
6. What are the differences between the role of the S.H.O. and the magistrate?
7. In your view, what should have been the verdict in Ravi's case?
8. A person confessed his crime at the police station and the police locked him in jail for 6 months. Is this the correct procedure? Explain your answer.
9. How should be the behaviour of elders towards children? Give you suggestions for good behaviour to ensure child safety?
10. Imagine a person is teasing you.Write a letter of complaint to the police stating all the particulars.

**Discussion:**

1. Why are there disputes in villages/families. What are the reasons for that? What sort of change in behaviour is necessary to avoid them ?
2. Discuss on the conditions of the families related to the criminals who experienced Jail life. Invite such persons and talk to them on Jail life and freedom.
3. Invite either a Police officer or an Advocate to your class room and conduct a discussion on different crimes and their punishments and how to get on without committing crimes.

SCERT, TELANGANA

2. రవి విషయంలో మొదటి విచారణ నుంచి హైకోర్టులో తుది తీర్పు వరకు ఏం జరిగిందో ఈ పట్టికలో పొందుపరచండి.

| పోలీసుల పాత్ర | విధించిన శిక్ష | రవి పొందవలసిన అవసరం |
|---|---|---|
| | | |
| | | |

3. క్రిమినల్, సివిల్ కేసుల మధ్య తేడాల దృష్ట్యా వీటి గురించి ఒక్కొక్క వాక్యం రాయండి:

(అ) శిక్ష, జైలు

(ఆ) ప్రభుత్వ న్యాయవాదులు

(ఇ) ఎఫ్.ఐ.ఆర్. నమోదు

4. హైకోర్టు నిర్ణయాన్ని సెషన్స్ లేదా జిల్లా కోర్టు మార్చగలదా? ఎందుకు?

5. సెషన్స్ కోర్టు, హైకోర్టు తీర్పులతో ఎవరైనా సంతృప్తి చెందకపోతే వాళ్ళు ఏం చేయవచ్చు?

6. ఎస్.హెచ్.ఓ., మెజిస్ట్రేట్ల పాత్రలలో తేడాలు ఏమిటి?

7. మీ అభిప్రాయంలో రవి విషయంలో తీర్పు ఎలా ఉండాలి?

8. ఒక వ్యక్తి పోలీసు స్టేషనులో తన నేరాన్ని ఒప్పుకున్నాడు. పోలీసులు అతడిని ఆరు గంటలపాటు నిర్బంధంలో ఉంచారు. ఇది సరైన విధానమేనా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి.

9. పిల్లల పట్ల పెద్దల ప్రవర్తన ఎలా ఉండాలి? భద్రత దృష్ట్యా కొన్ని సూచనలు చేయండి?

10. మిమ్మల్ని ఒకరు వేధిస్తున్నారని ఊహించుకోండి. దానికి సంబంధించిన అన్ని వివరాలను పొందుపరుస్తూ పోలీస్ అధికారికి ఫిర్యాదు రాయండి.

**చర్చ :**

1. గ్రామాలలో/కుటుంబాలలో తరచు తగాదాలు ఎందుకు వస్తాయి? దానికి కారణాలు ఏవి? అవి రాకుండా ఉండాలంటే మన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావాలి?

2. నేరాలు చేసి జైలుకు వెళ్ళిన వారి కుటుంబాల పరిస్థితులపై చర్చించండి. అలాంటి వ్యక్తులను పిలిచి, తరగతి గదిలో జైలు జీవితం, స్వేచ్ఛపై మాట్లాడండి.

3. పోలీసు అధికారిని గాని, న్యాయవాదిని గాని తరగతి గదికి ఆహ్వానించి వివిధ రకాల నేరాలు, వాటి శిక్షల గురించి మరియు నేరస్తులుగా మారకుండా ఎలా నడుచుకోవాలో చర్చించండి.

## Project:

In a town called Peace Land, the supporters of the Fiesta football team learnt that the supporters of the Jubilee football team in a city about 40 km away have damaged the ground on which the final match between both teams was to be held the following day. A crowd of Fiesta fans armed with deadly weapons attacked the homes of the supporters of the Jubilee football team in the town. In the attack, 10 men were killed, 5 women were gravely hurt, many homes were destroyed and over 50 people injured.

Imagine that you and your classmates are now part of the criminal justice system. First divide the class into the following four groups of persons:

1. Police
2. Public Prosecutor
3. Defence lawyer
4. Judge

Let each group pick the functions from the lesson that it needs to perform to bring justice to those who were affected by the violence of the Fiesta fans. In what order, will these functions be performed?

- Now, take the same situation and ask one student who is a supporter of the Fiesta football team to perform all the functions listed above. Do you think the victims would get justice if only one person performed all of the functions of the criminal justice system? Why not?
- State two reasons why you believe that different persons need to play different roles as part of the criminal justice system.

SCERT, TELANGANA

**ప్రాజెక్టు:**

శాంతి నగరం అనే పట్టణం ఉంది. దానికి 40 కిలోమీటర్ల దూరంలోని పట్టణంలో ఫియస్టా, జూపిటర్ అనే ఫుట్‌బాల్ టీముల మధ్య తుది పోటీ జరగాల్సి ఉంది. అయితే మరునాడు మైదానాన్ని జూపిటర్ బృందం మద్దతుదారులు పాడుచేశారని తెలిసింది. శాంతి నగరంలో ఫియస్టా మద్దతుదారులు జూపిటర్ మద్దతుదారుల ఇళ్లపై మారణాయుధాలతో దాడి చేశారు. ఈ దాడిలో 10 మంది పురుషులు చనిపోయారు, ఐదుగురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. చాలా ఇళ్లు ధ్వంసమయ్యాయి. 50 మందికి పైగా ప్రజలు గాయాల పాలయ్యారు.

మీరు, మీ మిత్రులు నేర న్యాయవ్యవస్థలో భాగమని ఊహించుకోండి. ముందుగా తరగతిలోని విద్యార్థులను ఈ కింది రకంగా విభజించండి.

1. పోలీసు
2. ప్రభుత్వ న్యాయవాది
3. నిందితుల తరఫు న్యాయవాది
4. న్యాయమూర్తి

పాఠం నుండి ప్రతి జట్టు చేయవలసిన విధులను, ఫియస్టా అభిమానులచే హింసకుగురైన బాధితులకు న్యాయం జరిగేలా కేటాయించండి. ఈ విధులు ఏ క్రమంలో పూరించాలో సూచించండి.

- ఇదే పరిస్థితిని తీసుకుని ఫియస్టా ఫుట్‌బాల్ జట్టు అభిమానియైన ఒక విద్యార్థిని పై విధులన్నీ నిర్వర్తించమనండి. నేర న్యాయవ్యవస్థలోని అన్ని విధులూ ఒక్కరే నిర్వర్తించినప్పుడు బాధితులకు న్యాయం జరుగుతుందా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి.
- నేర న్యాయవ్యవస్థలో వివిధ పాత్రలను వివిధ వ్యక్తులు పోషించాలనటానికి రెండు కారణాలను పేర్కొనండి.



SCERT, TELANGANA

CHAPTER 16

# Abolition of Zamindari System

M9P7Z7

## Rural Poverty at the time of Independence

When India became independent, the biggest challenge faced by the country was acute poverty, especially in the rural areas. It is estimated that more than half the rural population (55%) was very poor; that is, around18.6 crore people. They did not have access to any resources like land, nor did they have education which could help them get some gainful employment. In fact, opportunities for employment were very few. The only employment open to them was the extremely low paid agricultural labourers. A very large proportion of peasants were landless. Some of them leased in lands belonging to landlords to whom they had to pay rent and do forced labour. Hunger constantly haunted them and famines and epidemics were frequent and devastating.

At the time of independence it was widely agreed that in order to end rural poverty, it was most important to give the poor access to land for cultivation. This could only be done by ending the zamindari system or landlordism. The agitations during British rule focused the attention on the problems, demands and hopes of the peasants. It was clear that the peasants wanted the government to reduce taxes and free them from the stranglehold of moneylenders and the terror of the zamindars. They also demanded that the land should belong to the peasant who actually ploughed it. 'Land to the Tiller!' was the slogan.

- Do you think there was any other way to give gainful employment to the rural poor?
- How many acres of land does a family of four persons need to get a decent living in your area? (Give the figures separately for both irrigated and unirrigated land.)
- While the slogan 'Land to the Tiller' meant that the tenant will get the land, what will happen to the landless agricultural worker, who works for wages?

## Abolition of Zamindari and other Intermediary Tenures

The law to abolish the zamindari system was passed in 1950s by all state governments. They also abolished all forms of forced labour like *begar* and *vetti.* This effectively ended one of the most important grievances of the rural masses.

Three types of control of the landlords were identified: firstly, collection of land revenue; secondly, control over cultivated land. This was further subdivided into those cultivated by recognised tenants and those lands which were under direct cultivation of the landlords. Thirdly, control over forests and waste lands. Let us see how the Land Reform Acts addressed these issues.

SCERT, TELANGANA

పాఠం 16

# జమీందారీ వ్యవస్థ రద్దు

D6J6D5

## స్వాతంత్ర్యం వచ్చేనాటికి గ్రామీణ పేదరికం

స్వాతంత్ర్యం వచ్చేనాటికి భారతదేశం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో కటిక పేదరికం ఒకటి. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో ఇది మరీ ఎక్కువ. గ్రామీణ జనాభాలో సగానికంటే ఎక్కువ మంది (55 %), అంటే 18.6 కోట్ల జనాభా తీవ్ర పేదరికంలో ఉండేదని అంచనా. వాళ్ళకు భూమి వంటి వనరులు ఏవీ అందుబాటులో లేవు. కనీస ఉపాధి పొందటానికి ఉపయోగపడే చదువు లేదు. వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉండేవి. చాలా తక్కువ కూలీ దొరికే వ్యవసాయ పని మాత్రమే వాళ్ళకు దొరికేది. వ్యవసాయదారులల్లో అధిక శాతానికి ఎటువంటి సొంత భూమి లేదు. వాళ్ళలో కొంతమంది భూస్వాముల నుంచి భూమిని కౌలుకు తీసుకుని సాగు చేసేవారు. భూస్వాముల పొలాల్లో వీళ్ళు కూలీ లేకుండా పని చేయాల్సి వచ్చేది. కరువు కాటకాలు, రోగాలు తరచు సంభవిస్తూ వినాశనాన్ని సృష్టించేవి. ఆకలి ఎప్పుడూ వాళ్ళని వెంటాడుతూనే ఉండేది.

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు గ్రామీణ పేదరికాన్ని అంతం చేయాలంటే పేదలకు సాగు భూమి అందచేయటం ముఖ్యమన్న విషయాన్ని చాలామంది గుర్తించారు. జమీందారీ వ్యవస్థ లేదా భూస్వామ్య విధానాన్ని రద్దు చేయటం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుంది. రైతాంగ సమస్యలు వారి కోరికలు, ఆశలపై బ్రిటిష్ కాలంలోని జాతీయోద్యమం దృష్టి కేంద్రీకరించింది. ప్రభుత్వం పన్నులు తగ్గించాలని, వడ్డీ వ్యాపారస్తుల బంధాల నుంచి, జమీందారుల దోపిడీ నుంచి తమను విముక్తం చేయాలని వీళ్ళు కోరుకున్నారు. భూమిని సాగుచేసే వాళ్ళకే భూమి ఉండాలని కోరారు. 'దున్నేవానికే భూమి' అని నినదించారు!

- గ్రామీణ పేదలకు ఆదాయం వచ్చే ఉపాధి కల్పించటానికి ఇంకా వేరే మార్గాలు ఉన్నాయని మీరు భావిస్తున్నారా?
- మీ ప్రాంతంలో నలుగురు వ్యక్తులున్న ఒక కుటుంబం గౌరవ ప్రదమైన జీవితం గడపటానికి ఎన్ని ఎకరాల భూమి ఉంటే సరిపోతుంది? (సాగునీటి వసతి ఉన్న, లేని భూములకు వేరు వేరుగా ఇవ్వండి.)
- 'దున్నేవానికే భూమి' అన్న నినాదంతో కౌలుదారులకు భూమి లభిస్తుంది. మరి కూలికి పనిచేసే వ్యవసాయ కూలీల పరిస్థితి ఏమిటి?

## జమీందారీ, ఇతర మధ్యవర్తి వ్యవస్థల రద్దు

జమీందారీ వ్యవస్థను రద్దుచేసే చట్టాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 1950లలో చేశాయి. బలవంతంగా చాకిరి చేయించే వెట్టి, బేగార్ వంటివన్నీ కూడా రద్దు చేశారు. దీనివల్ల గ్రామీణ ప్రజల ముఖ్యమైన సమస్య ఒకటి పరిష్కారమయ్యింది.

భూస్వాముల ఆధిపత్యం మూడు రకాలుగా ఉన్నదని గుర్తించారు: ఒకటి భూమి ఇతర వనరుల రెండవది సాగు భూమిపై నియంత్రణ: ఇది గుర్తింపు పొందిన కౌలుదారులు సాగుచేస్తున్న భూమి, భూస్వాముల కింద నేరుగా సాగవుతున్న భూమి అని రెండు రకాలుగా ఉంది. మూడవది అటవీ భూములు, బంజరు భూములపై నియంత్రణ. భూ సంస్కరణ చట్టాలు వీటిని ఎలా పరిష్కరించాయో చూద్దాం.

SCERT, TELANGANA

i. First of all, laws were passed to end the system of revenue collection by zamindars. All land owners were to pay taxes directly to the government. Since the zamindars would loose this source of income, the government decided to compensate them by lumpsum payments. This compensation was about twenty to thirty times more than their annual income.

ii. The lands of zamindars which were cultivated by recognised tenants was taken over by the government and the tenants were declared the owners of the land. They had to pay tax directly to the government and not through any intermediaries. When the government found that it had spent a lot of money in paying compensation to zamindars, it made a rule that the tenants would be given land only if they paid some price for it. Those peasants who could pay, became the owners of the land and were freed from the burden of the landlord system. In all, about 2 to 2.5 crore tenants benefitted and became owners of the land they tilled. However, hundreds of thousands of poor peasants could not pay the price or did not have legal recognition as tenants. So, they remained landless sharecroppers or labourers and had to keep working in the fields of big peasants and former zamindars.

iii. The law also said that the zamindars would be the owners of their own *khudkasht* land which they cultivated directly either through sharecroppers or labourers. This provision actually enabled most zamindars to retain control over most of the lands as they declared their tenants to be sharecroppers or labourers. They also evicted a large number of tenants to take over their lands for self cultivation.

They used various loopholes in the law to retain control over large portion of land. This was because the Land Reform Acts did not set a limit to the amount of land a person could own.

iv. As per the new laws, the government took over the waste and forest lands held by zamindars. At that time, the zamindars tried to make the most of it by cutting down all the trees and selling them. In this way, large forest tracts were destroyed. However, the government gained control of large tracts of wastelands which it could use for development and redistribution to poor people.

- Some people feel that the land reform laws only tried to help the landlords. Do you agree with them?
- Some people feel that the land reform laws tried to transfer land and power to prosperous tenant farmers only. Do you agree with them?
- Some others feel that the laws tried to strike a balance between the interests of different rural groups in order to minimise internal conflicts. Do you agree with them?
- Who gained most and who did not gain at all? Do you think the landlords lost much?

SCERT, TELANGANA

i. మొదటగా జమీందారులు భూమిశిస్తు వసూలు చేసే విధానాన్ని రద్దు చేస్తూ చట్టాలు చేశారు. అప్పటి నుంచి భూమి ఉన్న వాళ్లందరూ ప్రభుత్వానికి నేరుగా పన్నులు కట్టాలి. దీనివల్ల జమీందారులు అధికారం కోల్పోయారు కానీ ప్రభుత్వం వాళ్లకు నష్టపరిహారాన్ని అధిక మొత్తంలో చెల్లించాలని నిర్ణయించింది. పన్నుల వసూలు వల్ల సంవత్సరంలో వారికి వచ్చే ఆదాయానికి ఇరవై నుంచి ముప్పై రెట్ల అధిక మొత్తాన్ని జమీందారులకు చెల్లించింది.

ii. గుర్తింపు పొందిన కౌలుదారులు సాగుచేస్తున్న జమీందారుల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కౌలుదారులను భూయజమానులుగా ప్రకటించింది. వీళ్లు కూడా మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా ప్రభుత్వానికి పన్నులు చెల్లించాలి. జమీందారులకు నష్టపరిహారంగా చాలా మొత్తం ఖర్చు పెట్టవలసి వచ్చింది. దీనిని ప్రభుత్వం గుర్తించటంతో భూమికి కొంత ధర చెల్లిస్తేనే కౌలుదారులకు భూమి యాజమాన్య హక్కును రూపొందించింది. ఈ మొత్తం చెల్లించగలిగిన వాళ్లు తాము సాగు చేస్తున్న భూములకు యజమానులై భూస్వామ్య వ్యవస్థ బారినుంచి బయట పడ్డారు. మొత్తంగా 2 నుంచి 2.5 కోట్ల కౌలుదారులు దీనివల్ల ప్రయోజనం పొంది తాము సాగు చేస్తున్న భూమికి హక్కుదారులయ్యారు. అయితే ఈ ధర చెల్లించలేని, లేదా కౌలుదారులుగా చట్టబద్ధంగా గుర్తింపులేని లక్షలాది పేదరైతులు ఎటువంటి ప్రయోజనం పొందలేదు. దాంతో వాళ్లు పేద రైతులు, మాజీ జమీందారుల భూములలో పనిచేసే వ్యవసాయ కూలీలుగానే మిగిలిపోయారు.

iii. కూలీల ద్వారా, లేదా కౌలుదారుల ద్వారా సాగుచేస్తున్న జమీందారుల భూములకు (వీటిని ఖుద్ కాస్త్ అంటారు) వారే యజమానులుగా ఉంటారని చట్టం పేర్కొంటోంది. దీనివల్ల జమీందారులు చాలావరకు భూమి తమ సొంత సాగులోనే ఉందని చూపించి దానిపై యాజమాన్యం పొందగలిగారు. అంతేకాకుండా కౌలుదారులను పెద్ద ఎత్తున తొలగించి భూమి తమ సొంత సాగులోకి తెచ్చుకున్నారు.

చట్టంలోని వివిధ లొసుగులను ఉపయోగించుకుని అధికశాతం భూమిపై నియంత్రణ సాధించారు. ఒక వ్యక్తి అత్యధికంగా ఎంత భూమి కలిగి ఉండాలనే భూ సంస్కరణ చట్టాలు పెట్టకపోవటం వల్ల కూడా ఇలా జరిగింది.

iv. కొత్త చట్టాల ప్రకారం జమీందారుల ఆధీనంలో ఉన్న అటవీ, బంజరు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఆ సమయంలో జమీందారులు చెట్లు కొట్టి అమ్ముకోవటం ద్వారా సాధ్యమైనంత సొమ్ము చేసుకోటానికి ప్రయత్నించారు. ఈ విధంగా విశాల పరిధిలో అడవులు నాశనం అయ్యాయి. పెద్ద ఎత్తున బంజరు భూములు ప్రభుత్వం చేతిలోకి వచ్చాయి. వీటిని అభివృద్ధిపరచి, పేద ప్రజలకు పంచిపెట్టే అవకాశం ప్రభుత్వానికి లభించింది.

- భూ సంస్కరణ చట్టాలు భూస్వాములకు సహాయం చేయటానికి ప్రయత్నించాయని కొంతమంది అంటారు. మీరు వాళ్లతో ఏకీభవిస్తారా?
- భూ సంస్కరణ చట్టాలు భూమిని, అధికారాన్ని సంపన్న కౌలుదారులకు మాత్రమే బదిలీ చేయటానికి ప్రయత్నించాయని కొంతమంది అంటారు. మీరు వాళ్లతో ఏకీభవిస్తారా?
- వివిధ గ్రామీణ వర్గాల ప్రయోజనాల మధ్య సమతౌల్యం సాధించటానికి అంతర్గత ఘర్షణలు తగ్గించే ఉద్దేశంతో ఈ చట్టాలు ప్రయత్నించాయని మరికొందరి అభిప్రాయం. మీరు వాళ్లతో ఏకీభవిస్తారా?
- ఈ చట్టాల వల్ల ఎవరు ఎక్కువ లాభపడ్డారు. ఎవరు అస్సలు లాభపడలేదు? భూస్వాములు చాలా నష్టపోయారని మీరు అనుకుంటున్నారా?

SCERT TELANGANA

## Abolition of Jagirdari system in Telangana

In Telangana, the powerful movement of the peasants was under way when the Nizam state was merged with India. Even before Independence, in 1927, forced labour or *vetti* had been abolished but this law was not implemented. However, in areas where the Telangana armed struggle was strong, the practice was put to an end in 1948. In 1945, when the Telangana movement was beginning, the Nizam had made many laws to protect the tenants-at-will. This happened by registering them and giving them permanent rights to cultivate.

Immediately after the merger of Hyderabad state, the Nizam, who was still the head of Hyderabad government, issued a *Firman*, abolishing the *Sarf-e-Khas*, the personal freedom of the Nizam and all forms of forced labour like *vetti*. Through another *Firman* dated 15 August 1949, Jagirs (including *Samsthanams* and *Maktas*) which were like small kingdoms were abolished. The dominant sections of the cultivating communities of these jagirs got *patta* right on lands. As per the Hyderabad Jagirdar Abolition Act, large jagirs were taken over by the government within a few days. Rs.18 crores was decided as the compensation which was to be paid. Due to this Act, about 995 Jagirdars were removed and the land was given to the farmers cultivating it. Further, there was a reduction in land tax.

The new government appointed the Hyderabad Agrarian Reforms Committee primarily to look into the question of land concentration and aspects of increasing production and also to study the aspirations of the farmers and tenants under the existing systems. The Committee made far reaching recommendations like removal of middlemen, ceiling on land ownership, taking away surplus lands from the landlords, protection to tenants etc. However, only some of its recommendations were implemented.

The famous Hyderabad Tenancy Act was passed in 1950 protecting all types of tenants. Tenants-at-will (who could be evicted at the will of the landlords) were made protected tenants. All the tenants who were in continuous possession of land for a period of six years were made protected tenants or *pattadars* after a little payment. Now they could not be evicted easily and could continue to cultivate the land for generations. Similarly, the Hyderabad Inam Lands Abolition Act was promulgated in 1955.

An amendment to the earlier Land Reform Act of 1950 was passed in 1954 which defeated the purpose of land reform by not bestowing the protected tenancy right over certain categories of cultivators. The Acts further recommended payment of crores of rupees as compensation in favour of the landlords.Thus, the independent country had to bear the cost of the dispossession of feudal system. Big buildings, cattle sheds and agricultural implements were left in possession of the erstwhile landlords. As there was no limit on land holding, thousands of acres of fertile land also remained with them as *khudkhast* lands.

SCERT TELANGANA

## తెలంగాణలో జాగీరుదారీ వ్యవస్థ రద్దు

ప్రజాస్వామ్య రాజ్యం భారతదేశంలో ఏర్పడుతున్న సమయంలో తెలంగాణ ప్రాంతంలో ప్రజా పోరాటం ఉధృతంగా సాగుతోంది. స్వాతంత్ర్యానికి ముందే, 1927లోనే వెట్టిచాకిరిని నిర్మూలిస్తూ చట్టం చేశారు కానీ ఈ చట్టాన్ని అమలు చేయలేదు. అయితే తెలంగాణ సాయుధ పోరాటం బలంగా ఉన్న ప్రాంతాలలో 1948 నాటికి వెట్టి అంతమయ్యింది. 1945 సంవత్సరం నాటికి తెలంగాణ పోరాటం మొదలవుతున్న సందర్భంలో కౌలుదారులకు రక్షణనిచ్చే చట్టాలను నిజాం చేశాడు. దీనికింద కౌలుదారులను నమోదు చేసి వాళ్ళకు శాశ్వత సాగు హక్కులు కల్పించారు.

హైదరాబాదు స్టేటు భారతదేశంలో విలీనం అయిన వెంటనే రాష్ట్ర అధిపతిగా ఉన్న నిజాం తన సొంత ఆస్తిగా ఉన్న సర్ఫ్-ఎ-ఖాస్‌ని, వెట్టి వంటి బలవంతపు చాకిరీలను రద్దు చేస్తూ ఫర్మానాలు జారీ చేశాడు. 1949 ఆగస్టు 15న జారీ చేసిన మరొక ఫర్మానా ద్వారా (సంస్థానాలు, మక్తాలతో సహా) చిన్న చిన్న రాజ్యాలుగా ఉన్న జాగీర్లను రద్దు చేశాడు. ఈ జాగీర్లలో భూమిని సాగుచేస్తున్న ఆధిపత్య కులాలకు ఆ భూముల మీద పట్టాలు లభించాయి. హైదరాబాదు జాగీరుదారు రద్దు చట్టం ప్రకారం కొన్ని రోజులలోనే పెద్ద పెద్ద జాగీర్లపై ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అందుకు నష్ట పరిహారంగా 18 కోట్ల రూపాయలు చెల్లించాలని నిర్ణయించారు. ఈ చట్టం ద్వారా 995 జాగీరుదారులను తొలగించి ఆ భూములను వాటిని సాగుచేస్తున్న రైతులకు ఇచ్చారు. అంతేకాకుండా భూమి శిస్తు తగ్గించారు.

కొత్త ప్రభుత్వం హైదరాబాదు వ్యవసాయ సంస్కరణల సంఘాన్ని ఏర్పాటు చేసింది. భూ కేంద్రీకరణ, ఉత్పత్తి తగ్గటం, అప్పుడున్న వ్యవస్థలో రైతులు, కౌలుదారుల కోర్కెలను అధ్యయనం చేయవలసిందిగా ఈ సంఘాన్ని కోరారు. ఈ సంఘం మధ్య దళారీలను తొలగించటం, భూ యాజమాన్యంపై పరిమితి, భూస్వాముల నుంచి అదనపు భూమిని తీసుకోవటం, కౌలుదారులకు రక్షణ వంటి ముఖ్యమైన సిఫారసులను చేసింది. అయితే ఈ సిఫారసులలో కొన్నింటిని మాత్రమే అమలు చేశారు.

అన్ని రకాల కౌలుదారులకు రక్షణ కల్పిస్తూ ప్రఖ్యాత హైదరాబాదు కౌలుదారీ చట్టాన్ని 1950లో చేశారు. భూస్వాములకు ఇష్టం వచ్చినప్పుడు మార్చివేసే కౌలుదారులను రక్షిత కౌలుదారులుగా చేశారు. ఆరు సంవత్సరాలకు పైగా కౌలు చేస్తున్న వాళ్ళందరినీ రక్షిత కౌలుదారులుగా, లేదా నామమాత్రపు చెల్లింపుల ఆధారంగా పట్టాదారులుగా చేశారు. దీంతో కౌలుదారులను భూమినుంచి తొలగించటం అంత తేలిక కాదు, తరతరాలుగా కౌలుదారులు ఆ భూమిని సాగు చేయవచ్చు, చివరిగా 1958లో హైదరాబాదు ఇనాం భూముల రద్దు చట్టాన్ని చేశారు.

1950లో చేసిన భూసంస్కరణల చట్టానికి 1954లో ఒక సవరణ చేశారు. దీని ద్వారా కొన్ని రకాల సాగుదారులకు రక్షిత కౌలుదారు హక్కు కల్పించకుండా భూ సంస్కరణల ప్రక్రియను నీరుగార్చారు. అంతేకాకుండా ఈ చట్టాలు భూస్వాములకు కోట్లాది రూపాయల నష్ట పరిహారంగా చెల్లించాలని సిఫారసు చేశాయి. దీనివల్ల ఫ్యూడల్ వ్యవస్థను రద్దుపరిచే భారాన్ని స్వతంత్ర భారతదేశం భరించాల్సి వచ్చింది. పెద్ద పెద్ద భవనాలు, పశువుల కొట్టాలు, వ్యవసాయ పరికరాలను గత కాలపు భూస్వాముల ఆధీనంలోనే ఉంచారు. భూకమతంపై పరిమితి లేకపోవటం వల్ల వేలాది ఎకరాల సారవంతమైన భూములు 'ఖుద్‌కాస్త్' కింద భూస్వాముల ఆధీనంలోనే ఉండి పోయాయి.

SCERT, TELANGANA

## *Bhoodan* Movement

Telangana landlordism and the armed peasant rebellion caused much concern among people in the country. Sarvodaya leader Acharya Vinoba Bhave wanted to solve the problem of land concentration through peaceful means i.e. through *Bhoodan* Movement. *Bhoodan* means donating land to the landless. He wanted to take voluntary gifts of land from the landlords and donate it to the landless. On April 18, 1951 Vinoba started the *Bhoodan* Movement. It was hailed as a milestone in the history of land reforms. As part of the Sarvodaya movement Vinobaji came to Sivarampally near Hyderabad. He walked upto Pochampally in Yadadri district.



*Fig 16.1 : Photos of Vinobaji, Vedire Ramachandra Reddy and Maisaiah*

A prayer meeting was held under the *juvvi* tree near the tank. In that meeting 40 families belonging to the Scheduled Castes requested for land. During the meeting Vedire Ramachandra Reddy donated 250 acres of land in the memory of his father. The first person to receive the land was Maisaiah. Inspired by this Vinobaji took up *Bhoodan* movement and later converted into *Gramdan* movement. Vinobaji received 44 lakh acres of land as donation all over the country. However, this movement did not make any serious difference to the land problem in the country as landlords continued to hold large tracts of fertile land.

Many of the laws were implemented tardily. Due to the delay in implementation, the large landlords used the situation to their best advantage. Using the loopholes in the Tenancy Act, the Zamindars regained control over the lands from the tenants. The Zamindars after abolition continued as big landlords claiming the land as their own. These lands were diverted to set up industries. For example, the Challapalli Zamindar showed 2650 acres under his sugar factory. But, eventually, they transformed as entrepreneurs in Andhra. But in Telangana, they continued their domination even into the twenty first century.

- Which sections of the peasants of Telangana gained from the various reforms? In what ways did they benefit?
- To what extent did the landless service castes benefit from these reforms?
- To what extent did the landlords loose and to what extent did they manage to protect their interests?

## Land Ceiling Act, 1972-75

The Zamindari abolition did not solve the problem of land concentration. As you can see from Table 1, after the land reforms were completed in 1955-56 more than half the peasant families had less than 2 hectares of land. Big landlords still controlled about 38% of all cultivable land in the state. A vast number of landless dalit labourers were agitating for land. Kisan Sabhas became active agitating for further land reforms.

SCERT, TELANGANA

## భూదాన్ ఉద్యమం

తెలంగాణ భూస్వామ్య విధానం, సాయుధ రైతాంగ పోరాటం వల్ల దేశంలోని చాలామంది ఆలోచనలో పడ్డారు. భూ కేంద్రీకరణ సమస్యను శాంతియుత పద్ధతుల ద్వారా, అంటే భూదాన ఉద్యమం ద్వారా పరిష్కరించాలని సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావే భావించాడు. భూదానం అంటే భూమిలేని వాళ్ళకి భూమిని దానం ఇవ్వడం. అతడు భూస్వాముల నుంచి స్వచ్ఛందంగా భూమిని పొంది దానిని భూమిలేనివాళ్ళకు దానం చేయాలని అనుకున్నాడు. 1951, ఏప్రిల్ 18న వినోబా భూదాన ఉద్యమాన్ని ప్రారంభించాడు. భూసంస్కరణల చరిత్రలో దీనిని ఒక మైలురాయిగా భావిస్తారు. సర్వోదయ ఉద్యమంలో భాగంగా వినోబా హైదరాబాదు దగ్గర ఉన్న శివరాంపల్లికి వచ్చాడు. అక్కడినుంచి యాదాద్రి జిల్లాలోని పోచంపల్లికి పాదయాత్ర చేశాడు.


వినోబా


వెదిరె రామచంద్రారెడ్డి


మైసయ్య

గ్రామంలో చెరువు దగ్గర ఊడుగుచెట్టు కింద ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించాడు. ఆ సమావేశంలో పేదవర్గాల కులాలకు చెందిన 40 కుటుంబాలు తమకు భూమిని ఇప్పించమని కోరారు. ఆ సమావేశంలో తన తండ్రి జ్ఞాపకార్థం వెదిరె రామచంద్రారెడ్డి 250 ఎకరాలు దానంగా ఇచ్చాడు. భూమిని దానంగా పొందిన మొదటి వ్యక్తి మైసయ్య. ఈ ఘటనతో స్ఫూర్తి పొందిన వినోబా భూదాన ఉద్యమాన్ని చేపట్టాడు. ఆ తరువాత దీనిని గ్రామదాన ఉద్యమంగా మార్చాడు. దేశ వ్యాప్తంగా 44 లక్షల ఎకరాల భూమిని దానంగా పొందాడు. అయినప్పటికీ, సారవంతమైన భూములు ఎక్కువ మొత్తంలో భూస్వాముల అధీనంలోనే కొనసాగుతుండటం వల్ల ఈ ఉద్యమం దేశంలోని భూసమస్యను పెద్దగా ప్రభావితం చేయలేక పోయింది.

అనేక చట్టాలను సరిగా అమలు చేయలేదు. వీటి అమలులో జాప్యం వల్ల ఎక్కువ మంది భూస్వాములు వీటిని తమ ప్రయోజనానికి వాడుకున్నారు. కౌలుదారీ చట్టాలలోని లొసుగులను ఆధారంగా చేసుకుని జమీందారులు కౌలుదారుల నుంచి భూములను తిరిగి తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. జమీందారీ వ్యవస్థ రద్దు తరువాత వాళ్ళు ఆ భూములన్నీ తమవేనంటూ పెద్ద పెద్ద భూస్వాములుగా మిగిలారు. ఈ భూములను పరిశ్రమలు నెలకొల్పటానికి మళ్ళించారు. ఉదాహరణకు చల్లపల్లి జమీందారు పంచదార కర్మాగారం కింద 2650 ఎకరాలు చూపించాడు. ఈ క్రమంలో ఈ భూస్వాములు ఆంధ్రలో పారిశ్రామికవేత్తలుగా మారారు. తెలంగాణలో భూస్వాములు 21వ శతాబ్దంలో సైతం తమ పెత్తనాన్ని కొనసాగించారు.

- వివిధ సంస్కరణల వల్ల తెలంగాణలో ఏ వర్గాల రైతాంగం లబ్ధి పొందింది? ఏ రకంగా లబ్ధి పొందింది?
- భూమిలేని వ్యక్తులందరికి ఈ సంస్కరణల వల్ల ఏ మేరకు ప్రయోజనం కలిగింది?
- భూస్వాములు ఎంత నష్టపోయారు, తమ ప్రయోజనాలను ఎంత వరకు కాపాడుకోగలిగారు?

## భూ పరిమితి చట్టం 1972-75

జమీందారీ వ్యవస్థ రద్దు వల్ల భూ కేంద్రీకరణ సమస్య పరిష్కారం కాలేదు. పట్టిక 1 చూస్తే 1955-56 భూ సంస్కరణలు పూర్తి అయిన తరువాత సగానికి పైగా గ్రామీణ కుటుంబాలకు 2 హెక్టార్ల కంటే తక్కువ భూమి ఉందని తెలుస్తుంది. అగ్రభాగంలో ఉన్న భూమిలో 38 % ఇంకా భూస్వాముల అధీనంలోనే ఉంది. పెద్ద సంఖ్యలో ఉన్న భూమిలేని పేదలు భూమికోసం ఉద్యమిస్తున్నారు. మరిన్ని భూ సంస్కరణలు చేయాలంటూ కిసాన్ సభలు ఆందోళనలు చేపట్టాయి.

**Table 1 : The Structure and Distribution of Landholdings in Telangana and Andhra Pradesh, 1956-2006**

| | 1955-56 | | 1980-81 | | 2005-06 | |
|---|---|---|---|---|---|---|
| | Share in no. of landholdings | Share in cultivated area | Share in no. of landholdings | Share in cultivated area | Share in no. of landholdings | Share in cultivated area |
| Small 0-5 Acres. | 58% | 18% | 73% | 29% | 83% | 48% |
| Medium 5-25 Acres. | 32% | 44% | 25% | 52% | 16% | 46% |
| Large above 25 Acres | 10% | 38% | 2% | 19% | 1% | 6% |
| Total | 100% | 100% | 100% | 100% | 100% | 100% |

***Source:*** *Directorate of Economics and Statistics (DES), Hyderabad.*

**Reading the table:** Read the figures for the year 1955-56 carefully. It tells us that after the land reforms had been implemented, 58% of farmers were small farmers with less than 5 acres of land each. Even though they formed more than half of all the farmers, they had less than 20% cultivated land. On the other hand, you can see that large farmers or landlords, who made for only about 10% of the farmers, had about 38% of all cultivated land.

After the land ceiling was implemented in 1970s, notice the changes that took place. The number of small farmers who were …..% increased / decreased to ….. %. Medium farmers now were less in number and controlled …..% more/ less land than before. Large landowners declined to less than ….. % but still owned about ….. % of land.

This meant that the government should set a limit to large landholdings and take over the surplus land and redistribute it to the landless labourers and small farmers.

The situation was similar all over the country. Keeping this in mind, the central government initiated a second phase of land reforms to set a limit to the size of landholdings and redistributing land to the poor. Land Ceiling Acts were passed in most states for this purpose after 1972. The Land Ceiling Act was passed by the then Andhra Pradesh Legislative Assembly and Legislative Council in September, 1972 which came into implementation since January, 1975.

The Act defined a family with 5 members as a unit. A family of 5 members can have a maximum of 10 to 27 acres of irrigated land and 35 to 54 acres of dryland. If a farmer had more land, it was declared surplus land to be taken over by the government. In Telangana and Andhra Pradesh together, about 8,00,000 acres were declared surplus. Of this, 6,41,000 acres were taken over by the government

SCERT, TELANGANA

## పట్టిక 1 : తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో భూకమతాలు, 1956–2006

| | 1955-56 | | 1980-81 | | 2005-06 | |
|---|---|---|---|---|---|---|
| | భూకమతాలలో వాటా | సాగు భూమిలో వాటా | భూకమతాలలో వాటా | సాగు భూమిలో వాటా | భూకమతాలలో వాటా | సాగు భూమిలో వాటా |
| సన్నకారు రైతులు: 5 ఎకరాలలోపు | 58% | 18% | 73% | 29% | 83% | 48% |
| చిన్న రైతులు: 5–25 ఎకరాలు | 32% | 44% | 25% | 52% | 16% | 46% |
| పెద్ద రైతులు: 25 ఎకరాలకు పైబడి | 10% | 38% | 2% | 19% | 1% | 6% |
| మొత్తం | 100% | 100% | 100% | 100% | 100% | 100% |

మూలం: ఆర్థిక గణాంకాలు, గణాంకాల సంచాలకులు (డిఇఎస్), హైదరాబాదు

**పట్టికను చదవటం:**

1955–56కు సంబంధించిన గణాంకాలను జాగ్రత్తగా చదవండి. భూ సంస్కరణల తరువాత 5 ఎకరాలకంటే తక్కువ ఉన్న సన్నకారు రైతులు 58 శాతంగా ఉన్నారు. రైతుల సంఖ్యలో సగం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ వాళ్ల కింద 20 శాతం కంటే తక్కువ సాగుభూమి ఉంది. అంతేకాకుండా 10 శాతంగా ఉన్న పెద్ద రైతులు, భూస్వాముల కింద మొత్తం సాగుభూమిలో 38 శాతం ఉంది.

భూ సంస్కరణలు అమలు జరిపిన తరువాత 1970 దశకంలో చాలా మార్పులు వచ్చాయి. సన్నకారు రైతులు .....% నుంచి .....% వరకు పెరిగారు. చిన్న రైతులు .....% నుంచి .....% కు తగ్గారు. కాని వారు గతం కంటే కొంచెం ఎక్కువ భూమిని కలిగిఉన్నారు. పెద్ద రైతులు .....% నుండి .....% కు తగ్గారు. వారి అధీనంలోని భూమి కూడ .....% నుండి .....% కి తగ్గింది.

ప్రభుత్వం భూకమతాలకు పరిమితి విధించి, అదనంగా ఉన్న భూమిని స్వాధీనం చేసుకుని భూమిలేని కూలీలకు, సన్నకారు రైతులకు తిరిగి పంచాలని వారు కోరుకున్నారు.

దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం భూకమతాలకు పరిమితి విధిస్తూ, పేదలకు భూ పంపిణీ చేయుటకై రెండవ దశ భూ సంస్కరణలు చేపట్టింది. 1972 తరువాత దీనికోసం చాలా రాష్ట్రాలలో భూ పరిమితి చట్టాలను చేశారు. భూ పరిమితి చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి 1972 సెప్టెంబరులో ఆమోదించాయి. ఈ చట్టం 1975 జనవరి నుంచి అమలులోకి వచ్చింది.

ఐదుమంది సభ్యులు ఉన్న కుటుంబాన్ని ఒక యూనిట్‌గా చట్టం ప్రకటించింది. 5మంది సభ్యులున్న కుటుంబానికి గరిష్ఠంగా 10–27 ఎకరాల నీటి వసతి ఉన్న భూమి, 35–54 ఎకరాల పొడి భూమి ఉండవచ్చు. దానికి అదనంగా ఉన్న భూమిని మిగులు భూమిగా ప్రకటించి ప్రభుత్వం తీసుకుంటుంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో 8,00,000 ఎకరాలను మిగులు భూమిగా ప్రకటించారు. వీటిల్లో 6,41,000 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అందులో

SCERT, TELANGANA

and it distributed about 5,82,000 acres to about 5,40,000 families of landless and poor peasants. Actually, this was much less than what was required and what was possible. The Act could not be implemented properly due to machinations of the landlords and also lack of sufficient political determination on the part of the government.

Several landlords gave false declarations to the officers and did not reveal the real size of their excess land. Anticipating the Act, several landlords transferred their lands in the names of their close relatives, friends, and even farm servants. There were also instances where fictitious divorces were taken in law courts to show husband and wife as separate families. In this way, even those farmers who had surplus land as per the Act, protected their lands and did not show any surplus. Some of the surplus land that was taken over by the government was not fit for cultivation. If you look at Table 1, and figures for 2005-06, you can see that most of the farmers (83%) are small and they have nearly half of all cultivated land. On the other hand you will see that the number of large landlords is 1% , and the land with them is 6%. This is partly due to the fact that most of the big landlords actually divided their holdings into small sizes and fraudulently distributed them among relatives and servants. This was more or less the situation in most of the states in India.

One of the states in which the Land Ceiling Act was more efficiently implemented was West Bengal. The West Bengal government acted with great determination and mobilized the landless and small peasants to participate in the implementation of the ceiling laws. As a result, about 12,94,000 acres of land were taken over by the government and 10,64,000 acres were distributed to about 26,51,000 families. This shows that political will can make these measures very effective and really enable the poor to get access to land resources.

- Why did the Land Ceiling Act become necessary?
- Some people think that it should have been implemented in 1950 while others feel that such a measure would have caused a lot of opposition. Discuss the two views in the class and decide which view you agree with.
- Compare the implementation of Land Ceiling Act in West Bengal and in Telangana and Andhra Pradesh and discuss how the Act could be effectively implemented.

## Keywords

1. Land Ceiling
2. Jagirdari System
3. *Firman*
4. Tenancy Act
5. *Bhoodan* movement
6. *Sarf - e-khas*
7. Land holding
8. *Begar/ Vetti*
9. Compensation

SCERT TELANGANA

5,82,000 ఎకరాలను 5,40,000 మంది భూమిలేని, పేద సన్నకారు రైతులకు పంచి పెట్టింది. అవసరమైనవారికీ, చట్టపరమైనదానికీ పోలిస్తే ఇది చాలా తక్కువ. భూస్వాముల ప్రభావం వల్ల, ప్రభుత్వానికి అంతగా రాజకీయ నిబద్ధత లేనందువల్ల ఈ చట్టం సరిగా అమలు కాలేదు.

అనేకమంది భూస్వాములు అధికారుల ముందు తప్పుడు ధ్రువీకరణలు చేసి, అదనపు భూమిని వెల్లడి చేయలేదు. చట్టం వస్తుందని ముందుగానే తెలిసిన అనేకమంది భూస్వాములు తమ భూములను దగ్గర బంధువులు, స్నేహితులు, జీతగాళ్ళ పేరుమీద కూడా బదిలీ చేశారు. ఉద్యోగస్తులను వేరు వేరు కుటుంబాలుగా చూపించటానికి కోర్టుల ద్వారా ఉత్తర్వులు పొందిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా చట్టం ప్రకారం అదనపు భూమి ఉన్న రైతులు కూడా తమ భూములను కాపాడుకుని మిగులు భూమిని చూపించలేదు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న మిగులు భూమిలో చాలావరకు సాగుకు పనికిరానిదిగా ఉంది. పట్టిక 1లో 2005-06కి సంబంధించిన గణాంకాలు చూస్తే అధికశాతం (83 శాతం) ప్రజలు సన్నకారు రైతులని, వాళ్ళకింద సాగుభూమిలో సగం ఉందని స్పష్టం అవుతుంది. ఇందుకు విరుద్ధంగా ఒక శాతం మాత్రమే ఉన్న భూస్వాముల ఆధీనంలో 6 శాతం భూమి ఉంది. పెద్ద భూస్వాములు తమ భూములను ఎన్నో కుటుంబాలుగా విభజించి వాటిని అక్రమంగా స్నేహితులు, జీతగాళ్ళ పేరుమీద మార్చినందువల్ల కూడా గణాంకాలు ఇలా ఉన్నాయి. భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఇదే పరిస్థితి కొనసాగింది.

భూ పరిమితి చట్టాలను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలలో పశ్చిమ బెంగాల్ ఒకటి. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కృతనిశ్చయంతో వ్యవహరించి సన్నకారు రైతులు, భూమిలేని పేదలను సమీకరించి భూ పరిమితి చట్టాలు అమలు అయ్యేలా చూసింది. ఫలితంగా ప్రభుత్వం 12,94,000 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని అందులోనుంచి 10,64,000 ఎకరాల భూమిని 26,51,000 కుటుంబాలకు పంచిపెట్టింది. రాజకీయ నిబద్ధత ఉంటే ఈ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయవచ్చని, పేదలకు ఆస్తులు, భూ పంపకాలు చేయవచ్చని ఇది నిరూపిస్తుంది.

- భూ పరిమితి చట్ట అవసరం ఎందుకు ఏర్పడింది?
- ఈ చట్టాన్ని 1950లలోనే అమలు చేసి ఉండాల్సిందని కొంతమంది భావిస్తారు. అయితే దీనివల్ల చాలా వ్యతిరేకత వచ్చి ఉండేదని కొంతమంది అభిప్రాయం. ఈ రెండు అభిప్రాయాల గురించి తరగతిలో చర్చించండి. మీరు దేనితో ఏకీభవిస్తారు?
- భూ పరిమితి చట్టం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోనూ, పశ్చిమ బంగాల్‌లోనూ అమలు అయిన విధానాన్ని పోల్చండి. చట్టాన్ని సమర్థవంతంగా ఎలా అమలు చేయాలో చర్చించండి.

## కీలకపదాలు

1. భూ పరిమితి
2. జమీందారీ వ్యవస్థ
3. బంజర్లు
4. కౌలుదారీ చట్టం
5. భూదాన ఉద్యమం
6. సర్ఫ్-ఎ-ఖాస్
7. భూకమతం
8. బేగార్/ వెట్టి
9. నష్టపరిహారం

## Improve your learning

1. When laws are passed in the Assembly, there is much discussion on it from different points of view. What would have been the different points of view regarding the Land Reform Act in 1950s? Which point of view would have been stronger?

I4S2R2

2. What would have been the points of view in 1970s when the Land Ceiling Acts were passed?
3. Do you think the peasant women gained from these reforms in any way? Give your reasons.
4. Is vetti prevalent still in your region? If it is there, prepare a report?
5. Imagine that you are a tenant who got ownership over land when the Land Reform Act was implemented. Write down your feelings.
6. Imagine that you are a landlord at the time of the Land Reform Act. Describe your feelings and actions at that time.
7. Many people feel that the land reform actually harmed a large number of tenants-at-will. Do you agree with this view? Give reasons.
8. Though the governments made effective laws, why has the land Ceiling Act not been implemented effectively?
9. Locate Pochampally village in Nalgonda district in Telangana map.
10. Read the first paragraph under the heading 'Rural Poverty at the time of Independence' and answer the following: Have the conditions improved now? In what way?

**Project:**

Form groups of five students each. Discuss the experiences of elders of your area about the land ceiling. Find out whether the issue happened in that village as mentioned in the chapter. Prepare a report and submit in the class.

SCERT, TELANGANA

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి

1. శాసనసభలో చట్టాలు చేసేటప్పుడు దాని వివిధ దృక్కోణాలనుంచి ఎంతో చర్చ జరుగుతుంది. 1950లలో భూ సంస్కరణల చట్టంపై వివిధ అభిప్రాయాలు ఏమై ఉంటాయి? ఏ దృక్కోణం బలంగా ఉండి ఉంటుంది?

P1K7S7

2. 1970లలో భూ పరిమితి చట్టాలు చేసినప్పుడు ఎటువంటి అభిప్రాయాలు ఉండి ఉంటాయి?
3. ఈ సంస్కరణల వల్ల గ్రామీణ మహిళలు ఏమైనా లబ్ధి పొందారా? కారణాలు పేర్కొనండి.
4. 'పట్టా' అనేది మీ ప్రాంతంలో ఇంకా అమలులో ఉందా? దానిపై ఒక నివేదిక తయారుచేయండి.
5. మీరు ఒక కౌలుదారు. అని ఊహించుకోండి భూ సంస్కరణ చట్టాల వల్ల మీకు భూమి లభించింది. అప్పుడు మీ భావాలను గురించి రాయండి.
6. భూ సంస్కరణల చట్టం సమయంలో మీరు ఒక భూస్వామి అని ఊహించుకోండి. అప్పుడు మీ భావాలు, చర్యలు ఎలా ఉంటాయో రాయండి.
7. రైతుల చట్టం వచ్చినప్పుడు తొలగించబడిన కౌలుదార్లకు భూ సంస్కరణల వల్ల వాస్తవానికి నష్టం జరిగిందని చాలామంది అభిప్రాయపడతారు. దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలు ఇవ్వండి.
8. ప్రభుత్వం సమర్థవంతమైన చట్టాలు చేసినా భూ పరిమితి చట్టాన్ని సమర్థంగా ఎందుకు అమలు చేయలేకపోతుంది?
9. తెలంగాణ పటంలో నల్గొండ జిల్లాలోని పోచంపల్లి గ్రామాన్ని గుర్తించండి.
10. "స్వాతంత్ర్యం వచ్చి నేటికి గ్రామీణ పేదరికం" అనే శీర్షిక కింద ముందటి పేరా చదివి ఈ క్రింది ప్రశ్నకు సమాధానం రాయండి.

    ప్రస్తుత పరిస్థితులు మెరుగుపడ్డాయా? ఎలా?

### ప్రాజెక్టు:

అయిదుగురు విద్యార్థుల చొప్పున బృందాలుగా ఏర్పడండి. మీ ప్రాంతంలోని కొంతమంది పెద్దలతో భూ సంస్కరణల అమలులో వాళ్ల అనుభవాలు గురించి అడగండి. ఈ పాఠంలో పేర్కొన్న అంశాలు మీ ఊళ్లో కూడా జరిగాయేమో తెలుసుకోండి. దీనిపై ఒక నివేదిక తయారుచేసి తరగతిలో చర్చించండి.

CHAPTER 17

Y4Q9E9

# Understanding Poverty

## Distress in rural areas

Ramachari worked as a carpenter in a village in Nalgonda district. He used to make tools and implements for the farmers in the village. He had no land or cattle. Though Ramachari was not a farmer, his well-being depended on the farming activities of his village.

Till a few years back, Ramachari would get around 40 clients, most of them farmers. They paid for his services with paddy. Each gave him 70 kilograms a year. Of the 2800 kg he got this way, he kept what his family needed and sold the rest in the market. He could get around Rs.375 for 70 kg of paddy. This was some years ago. After retaining what his family required, he could make Rs. 8000 in a year. With that, he looked for the family.



Trouble started when agricultural operations began to change. The entry of 12 tractors in the village reduced his work opportunity. Large and medium farmers were hiring tractors and there was less use of bullocks, as you would have read in an earlier chapter. However, that was not all. For many small farmers in the village, farming was getting more and more difficult. The canal had dried up, and there was no water for irrigation. To dig bore-wells and buy seeds, fertilisers and pesticides, farmers had to take loans at high costs. Repayment was difficult, more so, when the crops failed. In Ramachari's village, the villagers lost over 30 bullocks in distress sales. That meant less work for Ramachari who made various items linked with their use. There was no demand for Ramachari's implements as the farmers were not replacing their tools. The number of clients came down from 40 to 3 or 4 per year.

As the work in the village dwindled, Aruna, Ramachari's wife, started working in a chappal company in Hyderabad. "There was no choice," she says. "I had never been a migrant worker before. But there were no chances of finding work here." So, she migrates for one month at a time, leaving their three children with her husband. More than 250 workers migrated out of the village looking for work leaving the elderly and the young children behind.

SCERT, TELANGANA

పాఠం 17

# పేదరికం - అవగాహన

D5V5W4

## గ్రామీణ ప్రాంతాల్లో దుస్థితి

తెలంగాణాలోని నల్గొండ జిల్లాలోని ఒక గ్రామంలో రాములు వడ్రంగిగా పని చేసేవాడు. గ్రామంలోని రైతుల కోసం పరికరాలు, నాగళ్ళు తయారుచేసేవాడు. అతడికి భూమికానీ, పశువులు కానీ లేవు. రాములు రైతు కాకపోయినప్పటికీ అతని జీవనోపాధి గ్రామంలోని వ్యవసాయ పనుల మీద ఆధారపడి ఉంది.

కొన్ని సంవత్సరాల క్రితంవరకు రాములు వద్ద పని చేయించుకోటానికి 40 మంది రైతులు వచ్చేవాళ్ళు, వాళ్ళల్లో ఎక్కువ మంది చిన్న రైతులు. అతడు చేసిన పనులకు ప్రతిఫలం రైతులు ధాన్యం రూపంలో చెల్లించేవాళ్ళు. ఒక్కొక్క రైతు సంవత్సరానికి 70 కిలోల ధాన్యం ఇచ్చేవాళ్ళు. అలా వచ్చిన 2,800 కిలోల ధాన్యంలో కుటుంబానికి కావలసినంత ఉంచుకుని, మిగిలినది మార్కెట్లో అమ్మేవాడు. 70 కిలోల ధాన్యం 375 రూపాయలకు అమ్మేవాడు. కొన్ని సంవత్సరాల క్రితంవరకు ఈ విధంగా కుటుంబానికి సరిపడా తిండిపోను సంవత్సరానికి 5,000 రూపాయలు పొందేవాడు. దీనితోనే కుటుంబాన్ని గుట్టుగా నడుపుకొచ్చేవాడు.



వ్యవసాయ పనులలో మార్పులు రావటంతో సమస్య మొదలయ్యింది. ఊళ్ళోకి 12 ట్రాక్టర్లు రావటంతో అతనికి పని తగ్గింది. మరియు అధ్యాయాల్లో చదివినట్లు పెద్ద రైతులు ట్రాక్టర్లు సొంతంగా కానీ, బాడుగకి కానీ ఉపయోగించటంతో ఎద్దు వినియోగం తగ్గింది. అంతేకాదు, ఊళ్ళోని చిన్నకారు రైతులకు రానురాను వ్యవసాయం చేయటం కష్టమైపోసాగింది. కాలువ ఎండిపోవటంతో సాగునీరు లేకుండాపోయింది. బోరుబావులు తవ్వటానికి, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనటానికి రైతులు అధిక వడ్డీలకు అప్పు చేయాల్సి వచ్చేది. ఈ అప్పులు తిరిగి చెల్లించటం, ప్రత్యేకించి పంటలు నష్టపోయినప్పుడు కష్టమైపోయేది. రాములు ఊళ్లో ఊరిలో అప్పులపాలైన రైతులు 30కి పైగా ఎక్కువ ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇంటి పనికి అనుబంధంగా రకరకాల పనులు చేసే రాములుకి పని తగ్గిందనుకుంటూనే. రాములు తయారుచేసే పరికరాలకు గిరాకీ లేకుండాపోయింది. ఒకప్పుడు వచ్చే 40 మందికి బదులు ఇప్పుడు ముగ్గురో, నలుగురో వచ్చి పని చేయించుకుంటున్నారు.

ఊళ్లో పని తగ్గటం వల్ల రాములు భార్య అరుణ హైదరాబాద్‌లోని ఇళ్ళల్ల కూలి పనిలో పని చేయసాగింది. "నాకు మరో దారి లేకుండా పోయింది," అని ఆమె చెప్పింది. "అంతకు ముందు ఎప్పుడూ పనికి వలస పోలేదు. కానీ ఊళ్లో పని దొరికే అవకాశాలు పూర్తిగా అడుగంటిపోయాయి." తన ముగ్గురు పిల్లల్ని భర్త దగ్గర వదిలిపెట్టి ఆమె నెల రోజులపాటు పనికి వెళ్లింది. ఇంటి దగ్గర ముసలి వాళ్ళు, పిల్లల్ని వదిలిపెట్టి ఆ ఊరినుంచి 250 మందిదాకా పని వెతుక్కుంటూ వలస వెళ్లారు.

SCERT TELANGANA

While Aruna went to work in the city, the family would remain hungry many times. At times, Ramachary had to borrow from the neighbours even to buy some broken rice. Ramachari would often fall ill and keep poor health. He was not able to work in the same capacity as before.

- In what way was Ramachari's livelihood related to agriculture in the village?
- Do you think the hardships that the family faces were because of:
  (a) Ramachari's lack of awareness and effort?
  OR
  b) the livelihood situation in the village?
- What do you think can be done so that Ramachari and his family get two square meals a day?
- How would you describe the exchange between Ramachari and the farmers in the village?
- How many kilograms of paddy would Ramachari retain for the family in normal years?
- Can we consider Rs. 8000 a year sufficient to cover the family's expenses (other than foodgrains)?

Chandraiah is a cart-puller. His family lives in the village while he works in the city market and lives in the city slums. At times, he earns Rs.100 and on some days, he doesn't earn more than Rs.40, depending on the number of trips he makes with his cart. During the day, Chandraiah eats from one of the carts in the market selling *roti and dal.*

Since he wants to save money to send to his family, he usually eats less than what would be adequate for the heavy manual work that he does. Towards the evening, he is very tired. All the cart-pullers who stay in the slums pool in money and take turns to cook the evening meal. Living and working for twenty years in this manner, without adequate nutrition, has sapped Chandraiah's energy and he looks much older than his age.

- Discuss what is common about Chandraiah's and Ramachari's lives.

## Poverty as Chronic Hunger

Situation of chronic hunger is widespread. Numerous people like Ramachari and Chandraiah across Indian villages and cities cannot afford enough food every day to be healthy and lead an active life.



*Fig 17.1: Discuss the different living standards in the above urban picture*

SCERT TELANGANA

అయినా పనికి వెళ్ళనప్పుడు అతని కుటుంబం చాలాసార్లు ఆకలితో గడపాల్సి వచ్చేది. నూకలు కొనడానికి కూడా రాములు పొరుగిళ్ళలో అప్పు చేయాల్సి వచ్చేది. రాములు ఆరోగ్యం సరిగా ఉండేది కాదు, అతను తరచూ రోగాల బారిన పడేవాడు. అంతకు ముందు మాదిరిగా పని చేయలేక పోయేవాడు.

- రాములు జీవనోపాధి గ్రామంలోని వ్యవసాయంతో ఏవిధంగా ముడిపడి ఉంది?
- రాములు కుటుంబం కష్టాలు పడటానికి కారణం:
  (అ) రాములు సరైన ప్రయత్నాలు చేయకపోవటం, తగిన అవగాహన లేకపోవటం, లేక
  (ఆ) గ్రామంలో జీవనోపాధుల పరిస్థితి.
- రాములు కుటుంబానికి రోజూ రెండు పూటలా భోజనం లభించాలంటే ఏం చేయాలి? ఆలోచించండి.
- రాములు, గ్రామంలోని రైతులకు మధ్య పోలికలు/ తేడాలను ఎలా వర్ణిస్తారు?
- సాధారణంగా సంవత్సరానికి రాములు తన కుటుంబ అవసరాలకు ఎన్ని కిలోల ధాన్యం ఉంచుకుంటాడు?
- (ఆహార ధాన్యాలు కాకుండా) కుటుంబ ఖర్చులకు సంవత్సరానికి 3000 రూపాయలు సరిపోతాయా?

చంద్రయ్య పట్టణ మార్కెట్లో బండి లాగుతూ పట్టణ మురికి వాడల్లో ఉంటాడు. అతని కుటుంబం పల్లెలో ఉంటుంది. ఒక్కొక్క రోజు అతను వంద రూపాయల వరకు సంపాదిస్తాడు, ఒక్కొక్కసారి 40 రూపాయలకు మించి రాదు. పగటిపూట మార్కెట్లో బండిమీద అమ్మే రొట్టె, పప్పు కొనుక్కొని తింటాడు. కొంత డబ్బు ఇంటికి కూడా పంపించాలి కాబట్టి అతను చేసే శారీరక పనికి తగ్గట్లుగా కాకుండా చాలా తక్కువ తింటాడు. సాయంత్రం అయ్యేసరికి అతనికి నీరసం కమ్ముకుంటుంది. రాత్రి మురికివాడలో ఉంటున్న ఇంటి వాళ్ళంతా వంతుల ప్రకారం అన్నం వండి అందరూ తింటారు. ఈ విధంగా సరైన ఆహారం లేకుండా సంవత్సరాలు గడిపిన చంద్రయ్య ఒంట్లో శక్తి అంతా ఉడిగిపోయింది. అతను తన వయసు కంటే చాలా ముసలివాడుగా కనిపిస్తాడు.

- చంద్రయ్య, రాములు జీవితాలలో పోలికలను చెప్పండి.

## తీవ్ర ఆకలి కూడా పేదరికమే

పస్తులతో గడపటం చాలా విస్తృతంగా వ్యాపించి ఉంది. రాములు, చంద్రయ్య లాగా భారతీయ గ్రామాలు, పట్టణాలలో అనేకమంది ఆరోగ్యంగా ఉండటానికి, రోజువారీ చురుకుగా పని చేయటానికి తగినంత ఆహారం తినే పరిస్థితుల్లో లేరు.



చిత్రం 17.1: పై పట్టణ దృశ్యంలోని జీవన విధానాలలో తేడా గురించి చర్చించండి

SCERT, TELANGANA

They may not always appear to be in the desperate situation that we find with homeless or old people living on the streets. These people may look normal to us but they do experience hunger and fatigue. They do not get sufficient food to eat. They are eating less than what they should. If this situation continues for a long time, it is called chronic or persistent hunger. They are usually tired, feel weak and often fall ill.

We need energy to move muscles, to walk, talk and do our routine work. We get this energy from the food we eat. This energy is measured in kilocalories (kcal). For example, one tea spoon of sugar gives us 40 kcal, one tea spoon of oil gives us 90 kcal. If you look at any packaged food, it usually indicates the total calories that one would get from it.

The national calorie standard was established as 2,400 and 2,100 kcal per day for rural and urban areas respectively. On an average, a person requires food that would provide 2100 kcal per day as a minimum energy intake to stay healthy. In rural areas, where manual work is more intense, the calorie intake requirement is higher at 2400 kcal per day.

Can you imagine that 80 percent of people in rural areas in India consume food that is way below the calorie standard? That is 4 out of 5 persons have food that is deficient in calories. Deficiency in calories is not limited to people in the villages alone. In the urban areas too, 3 out of every 5 persons have food that is deficient in calories.

What is even more disturbing is that over the years, the calorie consumption of the poorest has been declining. When compared to the 1980s, while our country as a whole seems to have become more prosperous and we have many more goods and services than were available earlier. But among the poorest, hunger has increased. They actually consume less calories today than say 25 years back!

- What is the average calorie intake of persons in the top quarter in the country?
- By what percentage does the calorie intake of persons in the bottom quarter fall short of the daily calorie standard?
- Why do you think is the calorie intake of the people so low?

Hunger is not just painful to bear, it is also destructive. Chronic hunger and calorie deficiency is related to under-nourishment. People who are chronically hungry do not have access to sufficient amounts of safe and nutritious food and therefore are undernourished. Their undernourishment makes it hard to study, work or otherwise perform physical activities. Undernourished children do not grow as quickly as healthy children. Mentally, they may develop more slowly. Constant hunger weakens the immune system and makes them more vulnerable to diseases and infections. Mothers living in constant hunger often give birth to underweight and weak babies.

SCERT, TELANGANA

వీధుల్లో మనం చూసే అనాథలు, వృద్ధుల మాదిరి వాళ్ల పరిస్థితి అంత దారుణంగా అనిపించక పోవచ్చు. పిల్లలు మనకి బాగానే ఉన్నట్లు కనపడతారు, కానీ వాళ్లు ఆకలికి, ఆకలికి గురవుతారు. వాళ్లకి తినటానికి సరిపోయేటంత ఆహారం దొరకదు. వాళ్లు తినవలసిన దానికంటే తక్కువ తింటారు. ఈ పరిస్థితి చాలాకాలం కొనసాగడంతో దీర్ఘకాల లేదా తీవ్ర ఆకలి అంటారు. అందువలన వాళ్లు బలహీనంగా ఉండి తరచు రోగాల బారిన పడుతుంటారు.

కండరాలను కదిలించటానికి, నడవటానికి, మాట్లాడటానికి, రోజువారీ పనులు చేయటానికి మనకు శక్తి కావాలి. ఈ శక్తి మనం తినే ఆహారం నుంచి వస్తుంది. ఈ శక్తిని కిలోకాలరీలలో కొలుస్తారు. ఉదాహరణకు ఒక చెంచా చక్కెర నుండి 40 కిలోకాలరీల శక్తి వస్తుంది. ఒక చెంచా నూనెనుంచి 90 కిలోకాలరీల శక్తి లభిస్తుంది. అన్ని పళ్ళెంలలో ఉన్న ఆహారం కొన్నప్పుడు అది తింటే వచ్చే శక్తి వేరువేరుగా ఉంటాయి.

పల్లె ప్రాంతాలలో వాళ్లకి 2,400, పట్టణంలో వాళ్లకి 2,100 కిలోకాలరీల శక్తిని ఇచ్చే ఆహారం ప్రతిరోజూ అవసరమని జాతీయస్థాయిలో ప్రామాణికంగా నిర్ధారించారు. ఒక మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే సగటున రోజుకి కనీసం 2,100 కిలో కాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకోవాలి. శారీరకశ్రమ ఎక్కువగా చేసేవాళ్లకి రోజుకి కనీసం 2,400 కిలో కాలరీల శక్తి కావాలి.

భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని 80 శాతం మంది ప్రజలు కనీస కాలరీలు ఇచ్చే ఆహారాన్ని తినటంలేదంటే ఆశ్చర్యం కలుగుతోందా? అంటే ప్రతి ఐదుగురిలో నలుగురు సరిపడా కాలరీలు లేని ఆహారాన్ని తింటున్నారు. ఈ కాలరీల లోపం గ్రామీణ ప్రాంతాలకే పరిమితమై లేదు. పట్టణ ప్రాంతాలలో కూడా ప్రతి ఐదుగురిలో మూడురు తక్కువ కాలరీలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటున్నారు.

సంవత్సరాలు గడుస్తున్నకొద్దీ అత్యంత పేదల ఆహారంలో కాలరీల పరిమాణం తగ్గుతూ ఉండటం చాలా ఆందోళనను కలిగిస్తోంది. 1980లతో పోలిస్తే ప్రస్తుతం మన దేశం మొత్తంగా సంపద పెరిగినట్లు అనిపిస్తుంది, మునుపటికంటే ఎక్కువ వస్తువులు, సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ, అత్యంత పేదలలో మాత్రం ఆకలికి గురికావటం పెరిగింది. వాస్తవానికి వాళ్లకి 25 సంవత్సరాల క్రితం కంటే ఇప్పుడు తక్కువ కాలరీలు అందుతున్నాయి!

- దేశంలో అత్యంత సంపన్నులైన 25 శాతం ప్రజలు సగటున రోజుకి ఎన్ని కాలరీలను తీసుకుంటున్నారు?
- దేశంలో అత్యంత పేదలైన 25 శాతం ప్రజలు రోజూ తీసుకోవాల్సిన కాలరీల కంటే సగటున వాళ్లు తీసుకుంటున్న కాలరీలు ఎంత శాతం తక్కువ?
- పేద ప్రజలు చాలా తక్కువ కాలరీలు తీసుకోటానికి కారణాలు ఏమిటి?

ఆకలిని భరించటం చాలా బాధాకరంగా ఉండటమే కాదు, దానివల్ల ఎంతో హాని కూడా జరుగుతుంది. తీవ్ర ఆకలికి గురయ్యే ప్రజలకు తగినంత పోషకాలు ఉన్న ఆహారం దొరకదు. సరైన మోతాదులో ఆహారం తీసుకోకపోతే కాలరీల లోపానికి గురవుతారు. పోషకాహారలోపం ఉంటే చదవటం, పనిచేయటం, శారీరక పనులు చేయటం కష్టమవుతుంది. పోషకాహారలోపం ఉండే పిల్లలు ఆరోగ్యంగా ఉండే పిల్లలంత వేగంగా ఎదగరు. మానసికంగా కూడా అంత బాగా వృద్ధి చెందరు. నిత్యం ఆకలితో ఉండటం వల్ల రోగనిరోధక శక్తి తగ్గి వాళ్లు తేలికగా జబ్బుల పాలవుతారు. తీవ్ర ఆకలికి గురైన తల్లులు సాధారణంగా బరువు తక్కువ, బలహీనంగా ఉండే పిల్లలకు జన్మనిస్తారు.





SCERT TELANGANA

## Food Inequality

Like scientists do experiments in the laboratories and generate data, for social sciences, surveys are a valuable source of data and constitute evidence for analysis. National Sample Survey is one such survey conducted by the government of India to know about the economic and social conditions of the people. Surveyors interview a large number of households across the country and compile this information on various items. This data is then used by researchers to understand what is happening to employment, spending capacity of people, schooling, health, access to drinking water etc. This data is particularly useful to know whether the government policies are moving in the right direction or not.

**Graph 1** on calorie intake was drawn using information collected during National Sample Survey done in 2004. Researchers tried to look at the calorie intake per person and found that the calorie intake differs widely across the poor and the rich. People with very low income can spend very little (the poorest), and consume 1624 kcal on an average. As the incomes and spending capacity increases, the calorie intake rises. The calorie intake of the poorest continues to be much less than the calorie intake of the top quarter of the population, despite the poor needing more calories because of harder manual work.

For a very large percentage of people, their daily food intake doesn't meet the calorie requirement. All the people whose food/calarie intake falls below the calorie standard can be considered as poor.

Graph 1: Calorie intake per person, per day in Rural India




**Note:** Expenditure here means spending on household items like food, clothing, footwear, education, medical care, fuel and lighting, house rent etc. In 2004, every person in the bottom quarter could spend less than Rs. 340 per month per person, i.e. even less than Rs. 12 a day on these essential items of living! Those in the second quarter were spending a little more and so on. As one goes further on the x-axis, the spending rises.

SCERT, TELANGANA

**ఆహార అసమానత**

శాస్త్రజ్ఞులు పరిశోధనా కేంద్రాలలో ప్రయోగాలు చేసి గణాంకాలు సేకరించినట్లు సామాజిక శాస్త్రవేత్తలకు సర్వేలు కీలమైన గణాంకాలను, విశ్లేషణకు రుజువులను అందిస్తాయి. ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుసుకోటానికి భారత ప్రభుత్వం ప్రతి నాలుగు లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి జాతీయ నమూనా సర్వే (National Sample Survey)ని నిర్వహిస్తుంది. దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కుటుంబాల నుంచి ఇంటర్వ్యూల ద్వారా సర్వే చేసి ఆవశ్యకమైన సమాచారాన్ని సేకరిస్తారు. ప్రజల ఉపాధి, వాళ్ళ చేసే ఖర్చు, పారిశుధ్య, విద్య, ఆరోగ్యం, తాగునీటి అందుబాటు వంటి విషయాల్లో ఏమవుతోందో తెలుసుకోటానికి పరిశోధకులు ఈ గణాంకాలను ఉపయోగిస్తారు. ప్రభుత్వ విధానాలు సరైన దిశలోనే ఉన్నాయా లేదా తెలుసుకోటానికి ఈ గణాంకాలు ప్రత్యేకంగా ఉపయోగపడతాయి.

2004లో జరిపిన జాతీయ నమూనా సర్వేలోని సమాచారం ఆధారంగా కాలరీల వినియోగం తెలియచేసే రేఖాపటం 1 తయారు చేశారు. సగటున ప్రతి వ్యక్తి ఎన్ని కాలరీలు తీసుకుంటున్నారో తెలుసుకోటానికి పరిశోధకులు ప్రయత్నించారు. ఈ విషయంలో ధనికులకూ పేదలకూ మధ్య చాలా అంతరం ఉందని తెలుసుకున్నారు. చాలా తక్కువ ఆదాయం ఉండి, చాలా తక్కువ ఖర్చు చేయగలిగిన వాళ్ళు (అత్యంత పేదలు) సగటున ప్రతి రోజూ 1624 కిలో కాలరీల ఆహారం తీసుకుంటున్నారు. ఆదాయం, ఖర్చుతోపాటు తీసుకునే కాలరీలు కూడా పెరుగుతుంటాయి. పేదవాళ్ళు ఎక్కువ శారీరక శ్రమ చేస్తుంటారు కాబట్టి వాళ్ళు ఇంకా ఎక్కువ కాలరీలు తీసుకోవాలి కానీ జనాభాలో అత్యంత పేదవాళ్ళు అత్యంత ధనికుల కంటే చాలా తక్కువ కాలరీలు తీసుకుంటున్నారు.

అధిక శాతం ప్రజలలో వాళ్ళు రోజూ తింటున్న ఆహారం నుంచి వాళ్ళకి అవసరమైనన్ని కాలరీలు అందటం లేదు. ప్రామాణిక స్థాయిలో కాలరీలు తీసుకోని వాళ్ళందరినీ పేదలుగా పరిగణించవచ్చు.




గమనిక : ఇక్కడ చేస్తున్న ఖర్చు అంటే ఆహారం, బట్టలు, పాదరక్షలు, వసతి, వైద్యం, ఇంధనం, విద్యుత్తు, ఇంటి అద్దె వంటివి వస్తాయి. 2004లో అత్యంత పేదలైన పాతిక శాతం ప్రజలలో ప్రతి వ్యక్తీ ఈ అంశాలపై నెలకి 340 రూపాయలు ఖర్చు చేస్తున్నారు, అంటే ఈ నిత్యావసర వస్తువులకు రోజుకు 12 రూపాయల కంటే తక్కువన్నమాట! రెండవ పాతిక శాతంలోని వాళ్ళు కొంచెం ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ఎక్స్ అక్షం పై ముందుకు వెళుతున్నకొద్దీ వాళ్ళు చేస్తున్న ఖర్చు పెరుగుతుంది.

SCERT, TELANGANA

## Activity

- One way to find out if we are properly nourished is to calculate what Nutrition Scientists call Body Mass Index (BMI). This is easy to calculate. Let each student in the class find out his/her weight and height. Take the weight of the student in kgs. Then take the height by drawing up a scale on the wall and measuring accurately with the head straight. Convert the height recorded in centimeters into meters. Divide the weight in kgs by the square of the height. The number you get is called BMI. Then look at the BMI for age table given in the last pages of the book. For example,if the girl student is 14 years and 8 months age, and the BMI is 15.2, then she is undernourished. Similarly, if the BMI of a boy aged 15 years and 6 months is 28, then he is overweight. Discuss the life situation, food and exercise habits of students in general without making any one feel ashamed in the class.



*Fig 17.2: Measuring the height*

BMI = Body weight (in kgs) ÷ height × height (in metres)

### Why Poverty? How can it be eliminated?

The most important contributor to poverty, as you would have guessed by now, is the lack of regular employment.

In the absence of employment opportunities, people lack the purchasing power (income) to fulfil their basic needs. Chronic hunger is one of the fallouts of this lack of minimum purchasing power.

### Agriculture - Source of Livelihood

More than 50 percent of the people in India still depend upon agricultural activities for their livelihood. However, agriculture contributes only 1/6th of the total income of the country. Limited employment opportunities in manufacturing and services have forced people to continue to depend upon agriculture. Most of them are small farmers and agricultural labourers. Besides, there are persons whose occupations are allied to agriculture like the carpenter Ramachari. Success of such non-farm workers like potters, leather workers, small-processing units workers in the village also depends on the state of agriculture. We saw how Ramachari and his family suffered when agriculture stagnated in the village. There was no demand for tools and implements that Ramachari could make. Ramachari had little work and hardly any income. Like other poor households, the family possessed no land or cattle. The village could provide no opportunities for work as agricultural labourer in the fields in that year. Neither was there any non-farm work.

SCERT, TELANGANA

### కృత్యం

- మనం సరిగా పోషింపబడుతున్నామా లేదా అనేది తెలుసుకోవటానికి పోషకాహార శాస్త్రవేత్తలు తెలిపిన బాడీ మాస్ ఇండెక్స్ (BMI) అనేది ఒక మార్గం. దీనిని గణించడం సులభం. తరగతిలోని ప్రతి విద్యార్థి బాలిక/బాలుడు బరువు మరియు ఎత్తును కనుగొనండి. విద్యార్థి బరువును కిలో గ్రాములలో తీసుకోండి. గోడపై ఎత్తును సూచించే కొలతలను గీయడం ద్వారా ఎత్తు కొలత తీసుకోండి. కొలత తీసుకునేటప్పుడు తలను నిటారుగా ఉంచేలా చూడండి. సెంటీ మీటర్లలో తీసుకున్న కొలతను మీటర్లలోకి మార్చండి. కిలోలలో తీసుకున్న విద్యార్థుల బరువును వారి ఎత్తు యొక్క వర్గంతో భాగించండి. మీరు పొందిన సంఖ్యను BMI అంటారు. పాఠ్య పుస్తకం చివరి పేజీలో ఉన్న BMI పట్టికను చూడండి. ఉదాహరణకు ఒక బాలిక 14 ఏళ్ళ 8 నెలల వయస్సు ఉంది. BMI 15.2 ఉంటే ఆమె పోషకాహార లోపాన్ని కలిగి ఉంది అని అర్థం. అదే విధంగా 15 సంవత్సరాల 6 నెలల వయస్సు ఉన్న బాలుడికి BMI 28 ఉంటే అతను అధిక బరువు కలిగి ఉన్నాడు అని అర్థం. విద్యార్థుల జీవన పరిస్థితి, ఆహారం మరియు వ్యాయామ అలవాట్లను గురించి తరగతి గదిలో ఎవరిని నొప్పించకుండా చర్చించండి.



చిత్రం 17.2 : ఎత్తు కొలవడం

BMI = శారీరక బరువు (కిలోలలో) ÷ ఎత్తు × ఎత్తు (మీటర్లలో)

### పేదరికం ఎందుకు ఉంది? దానిని ఎలా నిర్మూలించవచ్చు?

పేదరికానికి ప్రధాన కారణం క్రమం తప్పకుండా పని దొరకకపోవటం అని మీరు ఇప్పటికే గ్రహించి ఉంటారు.

ఉపాధి అవకాశాలు లేకపోతే మౌలిక అవసరాలు తీర్చుకునే ప్రజల కొనుగోలు శక్తి (ఆదాయం) తగ్గుతుంది. కనీస కొనుగోలు శక్తి లేనప్పుడు వాళ్ళు తీవ్ర ఆకలికి గురవుతారు.

### జీవనోపాధిగా వ్యవసాయం

భారతదేశంలో ఇప్పటికీ 50 శాతం కంటే ఎక్కువ ప్రజలు తమ జీవనోపాధికి వ్యవసాయ పనులపై ఆధారపడుతున్నారు. అయినప్పటికీ, దేశం మొత్తం ఆదాయంలో 1/6 వంతు మాత్రమే వ్యవసాయం నుండి వస్తుంది. ఉత్పత్తి మరియు సేవలలో పరిమిత ఉపాధి అవకాశాలు ప్రజలు వ్యవసాయంపై ఆధారపడటాన్ని కొనసాగించాయి. వీళ్ళల్లో సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు ఎక్కువ. అంతేకాక వడ్రంగి రామాచారిలాగా వ్యవసాయంతో ముడిపడి ఉన్నవాళ్ళు కూడా ఉన్నారు. గ్రామాల్లో కుండలు చేసేవారు, తోలుపని చేసేవారు, చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకున్నవారి బాగు కూడా వ్యవసాయ స్థితిపై ఆధారపడి ఉంటుంది. గ్రామంలో వ్యవసాయం కుంటుపడినప్పుడు రామాచారి కుటుంబం కష్టాలపాలైన విధం చూశాం. రామాచారి కుమారుడు చేయగలిగిన పనికి గిరాకీ లేకుండా పోయింది. ఫలితంగా రామాచారికి పనీ, ఆదాయమూ లేకుండా పోయాయి. ఇతర పేద కుటుంబాల మాదిరిగానే వీరికి కూడా పొలాలు కాని పశువులు కాని లేవు. ఆ సంవత్సరం పొలాల్లో వ్యవసాయ కూలీలకు కూడా అంతగా పనిలేదు. వ్యవసాయేతర పనులు కూడా లేవు.

SCERT, TELANGANA

Since the well-being and livelihood of so many people is dependent on agriculture, it is very important that agriculture grows well. When agriculture prospers, it would normally generate employment and income for people in the rural areas. Also, when agricultural production is abundant, prices of food items are likely to be more affordable for people than they would otherwise be.

At present, there are a variety of problems plaguing agriculture. You have read in the Chapter Agriculture in Our Times in Class VI about how the small farmers suffer as a result of lack of water for irrigation, lack of loans at reasonable interest rates and lack of reliable seeds and fertilisers for cropping. (You might want to re-read and recall the case-studies of small farmers Ravi and Ramu in Venkatapuram.) The high costs of inputs, low yields and frequent crop failure have led to acute farmer distress. Most small farmers are also forced to work as agricultural labourers in order to make the ends meet. In fact, four out of five farmers in Telangana and Andhra Pradesh are like Ravi and Ramu.

- Here are a few steps that the government must undertake to support agricultural growth and those dependent on agriculture. Can you write a few lines on each? Why is it important? You could give examples from your own context.

1. Timely provision of seeds, fertilisers, pesticides by the government so that the farmer does not have to depend on middlemen/ traders. The government must ensure that these products are of standard quality and reasonably priced.
2. Small irrigation projects
3. Timely availability of bank loans at reasonable interest rate
4. Outlets or marketing the crops at a fair price for producers
5. Development of roads and transport system in the countryside
6. Assistance to farmers in case of crop failure

## Other Livelihood Options

In Telangana and Andhra Pradesh, nearly 40 Percentage of all rural families are mainly agricultural labourers. These families are mostly landless and others cultivate very little land. The opportunities for work are very limited. The number of days of agricultural work that labourers can manage to get in a normal year varies from 120 to 180 days. There are long stretches of lean season when practically no work is available on the fields.

In years when the crops fail due to droughts, floods, pest attack or any other calamity, the number of days of agricultural work are further reduced. These are the times when large-scale migrations happen and acute distress and hunger strikes the countryside. What can be done to ensure that their livelihoods are protected in such circumstances?

The Right to Work states that everyone should be given the opportunity to work for a basic living. The Indian Constitution refers to the right to work under the "directive principles of state policy". Article 41 stresses that "the state, shall within the limits of its economic capacity and development, make effective provision for securing right to work..." However, people have never being able to excercise these rights. The government could start public works and workers would be employed. But people generally could not demand work when they required or somewhere close to their homes.

SCERT, TELANGANA

చాలామంది ప్రజల జీవనోపాధి. సంక్షేమం వ్యవసాయంపై ఆధారపడిన వారి కారణంగా వ్యవసాయం చక్కటి ప్రగతి సాధించటం ముఖ్యం. వ్యవసాయం వృద్ధి చెందితే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి, ఆదాయాలను సమకూరుస్తుంది. అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తి బాగుంటే ఆహార ధరలు ఎక్కువ మందికి అందుబాటులో ఉండే అవకాశం ఉంది.

ప్రస్తుతం వ్యవసాయం అనేక సమస్యలను ఎదుర్కొంటూ ఉంది. ఆరవ తరగతిలో 'నేల వ్యవసాయం' అన్న అధ్యాయంలో సాగునీటి వసతి లేక, తక్కువ వడ్డీకి అప్పులు అందక, పంటలకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందక చిన్న రైతులు ఎలా ఇబ్బంది పడుతున్నారో తెలుసుకున్నారు. (ఈ పాఠం ఒకసారి చదివి వెంకటాపురంలో రవి, రాముల పరిస్థితి పునశ్చరణ చేయండి.) ఉత్పాదకాల ఖర్చులు పెరగటం, తక్కువ దిగుబడులు రావటం, తరచు పంటలు విఫలమవ్వటం వంటి వాటి వల్ల రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. కుటుంబం గడవటానికి చాలా మంది చిన్న రైతులు వ్యవసాయ కూలీలుగా కూడా పనిచేయాల్సి వస్తోంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఎందరో సన్నకారు రైతుల పరిస్థితి కూడా రాముల మాదిరే ఉంది.

- వ్యవసాయ అభివృద్ధికి, వ్యవసాయంపై ఆధారపడిన వారికి మద్దతుగా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు ఈ కింద ఉన్నాయి. ప్రతి దాని గురించి కొన్ని వాక్యాలు రాయండి. అది ఎందుకు ముఖ్యమో తెలియచేయండి. మీ నేపథ్యం నుంచి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.

1. రైతులు వ్యాపారస్తులు/ దళారులపై ఆధారపడకుండా ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించాలి. అవి నాణ్యతగా ఉండేటట్లు, సరసమైన ధరలకు దొరికేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
2. చిన్నతరహా సాగునీటి పథకాలు.
3. తక్కువ వడ్డీకి సకాలంలో బ్యాంకు రుణాలు.
4. ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర దొరికేలా మార్కెటింగ్ సౌకర్యాలు.
5. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, రవాణా సౌకర్యాలు మెరుగుపరచటం.
6. పంటలు నష్టపోయినప్పుడు రైతులకు సహాయం అందించటం.

## ఇతర జీవనోపాధి అవకాశాలు

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ కుటుంబాలలో 40 శాతం ప్రధానంగా వ్యవసాయ కూలీలు. ఈ కుటుంబాలకు భూమి లేదు, లేదా వాళ్లకి కొద్దిభూమి మాత్రమే ఉంది. వీళ్లకి పని అవకాశాలు చాలా తక్కువ. సాధారణంగా సంవత్సరంలో వ్యవసాయ కూలీకి 120-180 రోజుల పని దొరుకుతుంది. పొలాల్లో చాలా రోజులపాటు వరసగా పని దొరకని సందర్భాలు ఉంటాయి.

కరువు, వరదలు, చీడలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయినప్పుడు వ్యవసాయ పని దినాలు మరింతగా తగ్గిపోతాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో గ్రామీణ ప్రాంతాల నుంచి వలస వెళతారు. ఈ సంక్షోభ కాలంలో ప్రజలు ఆకలి, అనారోగ్యాలపాలవుతారు. ఇటువంటి పరిస్థితుల్లో జీవనోపాధులు కల్పించటానికి ఏమి చేయవచ్చు?

ప్రాథమిక అవసరాలు సమకూర్చుకోటానికి ప్రతి వ్యక్తికి పని కల్పించాలని 'పని హక్కు' చెపుతోంది. భారత రాజ్యాంగంలో 'ఆదేశిక సూత్రాలలో' పని హక్కు పొందుపరిచి ఉంది. అధికరణం 41 ఇలా పేర్కొంటోంది: "తన ఆర్థిక సామర్థ్యం, అభివృద్ధి పరిమితులకు లోబడి పని హక్కు కల్పించటానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలి..." అయితే ప్రజలు ఈ హక్కులను ఉపయోగించుకోలేకపోయారు. ప్రభుత్వం తనకి ఇష్టం వచ్చినప్పుడు పనులు చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించేది. కానీ ప్రజలు తమకు అవసరమైనప్పుడు, తమ నివాస ప్రాంతానికి దగ్గర పని చూపించమని అడగలేక పోయేవాళ్లు.

SCERT TELANGANA

After years of struggle by people's groups, the Mahatma Gandhi National Rural Employment Guarantee Act, 2005 (MNREGA) was passed. It was a major breakthrough towards the protection of livelihoods in rural areas.

## Mahatma Gandhi National Rural Employment Gurantee Act (MNREGA)

Baleshwar Mahto, a resident of Bihar's Araria district goes to Punjab every year in search of work to sustain his family. He had planned to go there this June as well. However, he got MNREGA employment in his own village, so he decided to stay back.

A large number of people from Araria are forced to look for work in Punjab, Delhi and Gujarat as employment is hard to find locally. What is available is very poorly paid, with wages varying from Rs.40 to Rs.60 a day during the harvest season. Otherwise, even less (Rs.25 to Rs.50 a day). Baleshwar takes up such employment only when he is forced to stay back in his village, for instance, owing to illness in the family.

However, in the cities, the migrant workers live in deplorable conditions, with no access to basic facilities such as shelter, sanitation or even safe drinking water. Women and children who are left behind face insecurity, and family relations often suffer.

MNREGA is a triple bonus for Baleshwar: apart from providing local employment, it enables him to combine this work with tending his own fields and spending more time with his family.

MNREGA lays down that any adult member willing to do unskilled manual work and who is looking for work must be given work by the government. A rural household can demand at least one hundred days of employment in a year for which they would be paid not below the minimum wages. The following are some sample activities taken up under MNREGA.

- *water conservation and water harvesting*
- *drought proofing (including afforestation and tree plantation)*
- *provisions of irrigation facility to land owned by households belonging to the SCs and STs*
- *renovation of traditional water bodies including desilting of tanks*

- With the help of your teacher, find out what the above works (given in italics) mean.
- Plan a visit to one of the sites in your village/ town where you can see public works in progress. Record your conversations.
- Why do you think the MNREGA places priority on provision of irrigation facility to land owned by households belonging to the SCs and STs?
- Why MNREGA is treated as a major breakthrough towards protection of rural livelihoods?

SCERT, TELANGANA

ప్రజా సంఘాల సంవత్సరాల తరబడి జరిపిన పోరాట ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MNREGA), 2005 తయారయ్యింది. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవనోపాధుల రక్షణలో ఇది పెద్ద ముందడుగని చెప్పవచ్చు.

### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం [Mahatma Gandhi National Rural Employment Guarantee Act (MNREGA)]

బీహార్‌లోని అరేరియా జిల్లాకి చెందిన జాలేశ్వర్ మాంఝీ తన కుటుంబ పోషణకు ప్రతి సంవత్సరం పని వెతుక్కుంటూ పంజాబ్‌కి వెళ్తాడు. ఈ జూన్‌లోనూ అతడు అక్కడికి వెళ్లాలనుకున్నాడు. అయితే అతనికి ఉపాధి హామీ చట్టం కింద తన గ్రామంలోనే పని దొరకటంతో ఊళ్ళోనే ఉండిపోవాలని నిర్ణయించుకున్నాడు.

స్థానికంగా పని దొరకటం కష్టం కావటంతో అరేరియా ప్రాంత ప్రజలు దూరంగా ఉన్న పంజాబ్, ఢిల్లీ, గుజరాత్‌లలో పని వెతుక్కుంటూ వెళ్ళాల్సి వస్తోంది. స్థానికంగా దొరికే కొద్ది పని దినాలకు కూలిరేట్లు చాలా తక్కువ. పంట కోతల సమయంలో రోజుకి 40–60 రూపాయలు ఇస్తారు. మిగిలిన సమయాల్లో ఇది మరీ తక్కువ (రోజుకి 25–50 రూపాయలు). కుటుంబంలో ఎవరైనా జబ్బుపడి లేదా ఊళ్ళోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు జాలేశ్వర్ ఇటువంటి పనికే వెళతాడు.

పట్టణాలలో వలస కార్మికులు చాలా దారుణ పరిస్థితుల్లో జీవిస్తూ ఉంటారు. ఆహారం, తాగటానికి శుభ్రమైన నీళ్ళు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు ఏవీ వాళ్ళకి ఉండవు. ఊళ్ళలోనే ఉండిపోయే మహిళలు, పిల్లలు, వివిధ రకాల ఇబ్బందులకి గురవుతారు, తరచు కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయి.

ఉపాధి హామీ చట్టం వల్ల జాలేశ్వర్‌కి మూడు విధాలుగా లాభం: స్థానికంగా ఉపాధి దొరకటమే కాకుండా అతడు తన కుటుంబంతో ఉంటూ ఉన్న కొద్దిపాటి భూమిని సాగు చేసుకోవచ్చు.

ఈ ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రభుత్వం అవసరంలోని శారీరక శ్రమ చేయటానికి సిద్ధంగా ఉండి, పని అడిగిన పెద్దవాళ్ళ (18సం॥లు నిండిన)కు ప్రభుత్వం పని కల్పించాలి. ఈ విధంగా ప్రతి గ్రామీణ కుటుంబం ఒక సంవత్సరకాలంలో కనీసం వంద రోజులపాటు ఉపాధి పొందవచ్చు. ఈ పనికి కనీస కూలీకి తక్కువ కాకుండా కూలి చెల్లించాలి.

- ❖ నీటి వనరుల సంరక్షణ
- ❖ కరువుకు తట్టుకునే పనులు (అడవుల వృద్ధి, చెట్ల పెంపకం)
- ❖ షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన భూములకు సాగునీటి సౌకర్యాలు కల్పించటం
- ❖ చెరువుల పూడికతీతతో సహా సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ

- మీ ఉపాధ్యాయుల సహాయంతో పైన ఇచ్చిన పనులు ఏమి సూచిస్తున్నాయో తెలుసుకోండి.
- మీ ఊరు/ పట్టణానికి దగ్గరలో ఉపాధి హామీ చట్టం కింద జరుగుతున్న పని స్థలాన్ని సందర్శించండి. అక్కడ వాళ్ళతో మాట్లాడి దాని గురించి రాయండి.
- షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన భూములకు సాగునీటి సౌకర్యం కల్పించటానికి ఉపాధి హామీ చట్టం ఎందుకు ప్రాధాన్యత ఇస్తోంది?
- గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధుల రక్షణలో ఉపాధి హామీ చట్టాన్ని ఒక పెద్ద ముందడుగుగా ఎందుకు పేర్కొంటున్నారు?

SCERT TELANGANA

## A Social Audit Report

The findings of the social audit team in Ishapalle, Nizamabad district in Telangana in Feb. 2009 show:

- payments were made correctly,
- the field assistant performed his function well,
- there were no contractors at the worksite,
- but the work quality is poor.

Besides, it found that :

Plantation and ploughing work has been done only in 5.6 acres, whereas the measurement sheet of this work shows that ploughing and plantation work has been done in 15 acres. So, money has been paid for the excess of 9.4 acres. Old Technical Assistant Rammohan is responsible for this issue.

As per the records, Ramadevi of Sindiket Nagar had to be paid Rs.400 for 6 days regarding Pebble Bunding work . But she has not been paid the amount.

You can access the information of social audit for your village at the website for The Society for Social Audit, Accountability and Transparency, Department of Rural Development, Government of Telangana www.socialaudit.telangana.gov.in

## Access to Affordable Food

*"From his granary, the king should set apart one half for the people in the countryside in times of distress, and use the other half and he should replace old stock for new."*

*-Arthashastra (2.15.22-23)*
*by Kautilya, 4th Century B.C.*

Alongside employment, the government has to ensure that everyone has access to affordable food. Employment and income cannot do much if the prices of essential items are very high. The major way in which the government tries to ensure that the essential items are affordable is to sell foodgrains through the ration shops at a "fair price". The government buys foodgrains from farmers and supplies these to the ration shops. Ration shops keep stocks of foodgrains (and other essential items like sugar, pulses, kerosene oil for cooking) and these items are then sold to the people. Prices at the ration shops are meant to be lower than the prices in the market.

The system of ration shops distributing foodgrains and other essential items is known as the **Public Distribution System** (or **PDS** in short). **PDS** has existed in India right from the time of independence and has played a crucial role in making food to available to everyone, both in the rural and urban areas. There were, of course, problems of functioning. In some places, the ration shops would not open regularly or on time. The foodgrain stocks would be adulterated with the intention that no one buys it. Ration shop owners would be found selling foodgrains to other shops rather than to the public. Many people including the poor would not receive ration. Performance of ration shops was not so good as expected in the poorest states and the poorest regions of India.

- Do you think that cash transfer scheme is an alternative to the PDS?

SCERT, TELANGANA

## సామాజిక తనిఖీలో ఒక నివేదిక

2009 ఫిబ్రవరిలో నిజామాబాద్ జిల్లా, ఈశన్నపల్లిలో సామాజిక తనిఖీ బృందం ఇచ్చిన నివేదికలోని అంశాలు:

- చెల్లింపులు సరిగానే జరిగాయి,
- ఫీల్డ్ అసిస్టెంట్ తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాడు.
- పని ప్రదేశం వద్ద కాంట్రాక్టర్లు లేరు,
- కానీ, పనిలో నాణ్యత లోపించింది.

ఇది కాకుండా తనిఖీ ద్వారా వెల్లడైన మరికొన్ని విషయాలు:

దున్నటం, చెట్లు పెంచటం పని 8.6 ఎకరాలలోనే జరిగింది, కానీ ఈ పనికి సంబంధించిన కొలతల పుస్తకంలో దున్నటం, చెట్లు పెంపకం పని 18 ఎకరాలలో జరిగినట్లు పేర్కొని ఉంది. అంటే 9.4 ఎకరాలకు అదనంగా చెల్లింపులు జరిగాయి. దీనికి పాత టెక్నికల్ అసిస్టెంట్ రాంచందర్ బాధ్యుడు.

రికార్డుల ప్రకారం సిండికేట్ నగర్‌కి చెందిన రమావత్ గులకండ్ల కట్టలు నిర్మించినందుకుగాను 6 రోజులకు 400 రూపాయలు చెల్లించాలి. కానీ అతనికి ఈ మొత్తం ఇంకా చెల్లించలేదు.

తెలంగాణ ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి శాఖలో సామాజిక తనిఖీ, జవాబుదారీతనం, పారదర్శకత సంఘం సామాజిక తనిఖీకి బాధ్యత వహిస్తోంది. ఈ సంఘం వెబ్‌సైట్‌లో మీ గ్రామానికి సంబంధించిన సామాజిక తనిఖీ సమాచారాన్ని పొందవచ్చు:

www.socialaudit.telangana.gov.in

## సరసమైన ధరలకు అందుబాటులో ఆహారం

"తన ధాన్యాగారంలో సగం ఎల్లప్పుడూ రాజుగారు కష్టకాలంలో ఉన్న గ్రామీణ ప్రజల కోసం ఉంచి మిగిలిన సగం వాడుకోవాలి. ప్రతి సంవత్సరం పాత సరుకు వాడుకుని కొత్త సరుకు నిల్వచేయాలి."

– అర్థశాస్త్రం (2-15, 22-23)
కౌటిల్యుడు, క్రీ.పూ 4వ శతాబ్దం

ఉపాధి కల్పించటంతోపాటు ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సరసమైన ధరలలో ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలి. నిత్యావసర సరుకుల ధరలు ఎక్కువగా ఉంటే ఉపాధి, ఆదాయాల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. మౌలిక అవసరాలు సరసమైన ధరలకు అందించటానికి ప్రభుత్వం చేసే ప్రయత్నాలలో చౌకధరల దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలను తక్కువ ధరకు అందించటం ఒకటి. ప్రభుత్వం రైతులనుండి ఆహారధాన్యాలను కొని వాటిని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేస్తుంది. ఈ దుకాణాలు ఆహారధాన్యాలను (వీటితోపాటు పంచదార, వస్త్రాలు, వంటకి కిరసనాయిలు వంటి ఆవశ్యకమైన వస్తువులను) ప్రజలకు అమ్ముతాయి. బజారులో ఉండే ధరల కంటే చౌక ధరల దుకాణంలో ధరలు తక్కువగా ఉంటాయి.

చౌక ధరల దుకాణాల ద్వారా ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరా చేయటాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ [Public Distribution System (PDS)] అంటారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పట్టణ, పల్లె ప్రజలందరికీ ఆహార ధాన్యాలను చేర్చటంలో ఇది కీలక పాత్ర పోషించింది. ఈ పద్ధతిలో కొన్ని సమస్యలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో ఈ దుకాణాలను సమయానికి, ఒక క్రమం తప్పకుండా తెరవరు. ఎవరూ కొనగూడదన్న ఉద్దేశంతో ఆహారధాన్యాలను కల్తీ చేసే సందర్భాలు ఉన్నాయి. ప్రజలకి కాకుండా ఇతర దుకాణాలకు సరుకులు అమ్మే చౌక ధరల దుకాణదారులు ఉన్నారు. దీంతో పేద ప్రజలతో సహా చాలా మందికి ఆహారధాన్యాలు అందవు. భారతదేశంలోని పేద రాష్ట్రాలు, పేద ప్రాంతాలలో సాధారణంగా వీటి పని తీరు ఆశించిన మేరకు లేదు.

- 'పనికి ఆహార పథకం' ప్రజాపంపిణీ పథకానికి సరైన ప్రత్యామ్నాయమని మీరు భావిస్తున్నారా?

## Social Audit in Telangana and Andhra Pradesh

An offten repeated complaint of government employment programmes has been about corruption. The benefits of the schemes, it is said, go to those who wield power and the contractors, whereas the poor receive much less than what is officially claimed. To reduce corruption, MNREGA introduced compulsory social audits.

Social audit is a process by which the community verifies (audits) the program and its implementation. It tries to find out whether the benefits of the project/activities reach the people for whom it is meant. The erstwhile Andhra Pradesh experience in this regard has been particularly noteworthy. The government has taken an active role in supporting this initiative from civil society.



1.A few energetic literate youth who usually belong to the families of MNREGA workers are trained in social audit processes.



2.These youth form teams go from door-to-door to verify muster rolls, check out worksites, record written statements of workers and conduct a series of meetings in each village.




3.Next, a massive public meeting is organized at the mandal headquarters attended by people from every village, their elected representatives, the media, the MNREGA functionaries concerned, and senior government officers.



4.At this meeting, village-wise social audit findings are read out, workers testify and the officials concerned respond to the issues raised by giving an explanation about their actions under complaint.



5. Officials are also required to specify the nature of remedial action they will take and the time limit.
6. In the follow-up, social audit teams go back to their villages every 15 days after the mandal public meeting to ensure that the decisions taken are actually enforced.

Large amounts of misappropriated funds have been recovered through social audits. On many occasions, errant officials have "voluntarily" returned money to workers at the mandal public meeting itself. Action has been initiated against corrupt officials. In the process the awareness about the detailed provisions of MNREGA rose dramatically among labour.

SCERT, TELANGANA

## తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక తనిఖీ

ప్రభుత్వ ఉపాధి పథకాలలో సంబంధిత అవినీతి ఆరోపణలు తరచు వినిపిస్తుంటాయి. ఈ పథకాల ప్రయోజనాలు పొందవలసినవాళ్ళకి చాలా తక్కువ మొత్తంలో చేరి ప్రజలకు అందని సందర్భాలున్నాయి. అధికారులు ఉన్నత వాళ్ళే పెద్దమొత్తం లబ్ధి పొందుతున్నారని చెబుతారు. అవినీతిని అరికట్టటానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం (MNREGA)లో సామాజిక తనిఖీ తప్పనిసరి చేశారు.

సామాజిక తనిఖీ ద్వారా గ్రామ ప్రజలు పాల్గొంటున్నట్లు, వారి అవసరాలు తీరుతున్నాయో పరిశీలిస్తారు, పథకం/ కార్యక్రమం ప్రయోజనాలు ఎవరికైతే ఉద్దేశించబడ్డాయో వారికి అందాయో, లేదో అని తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. ఈ పథకంలో అంతర్భాగంగా జవాబుదారీతనం పెంపొందించడానికి, పేద ప్రజల సాధికారత సాధించటంలో ప్రభుత్వం క్రియాశీలక పాత్ర పోషిస్తుంది.



1. సామాజికంగా ఉపాధి హామీ చట్టం వల్ల లబ్ధిపొందే కుటుంబాలను ఎంచి, చదువుకొని ఉండే యువతను సమూహంగా సామాజిక తనిఖీ ప్రక్రియలో శిక్షణ ఇస్తారు.



2. ఈ యువత బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ వెళతారు. మస్టరు/ రోజు కూలీ రాయితీలను పరిశీలిస్తారు. పని జరిగిన ప్రదేశాలను తనిఖీ చేస్తారు, కార్మికుల నుండి వాఙ్మూలం సేకరిస్తారు, ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహిస్తారు.




3. తరువాత మండల కేంద్రంలో పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తారు. ఈ సభకు అన్ని గ్రామాల నుంచి ప్రజలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పత్రికా/ మీడియా ప్రతినిధులు, ఉపాధి హామీ చట్టం అధికారులతో సంబంధించినవాళ్ళు, సీనియర్ ప్రభుత్వ అధికారులు హాజరవుతారు.



4. ఈ సమావేశంలో గ్రామాల వారీగా సామాజిక తనిఖీలో కనుగొన్న విషయాలను చదువుతారు, కార్మికులు తమ వాంగ్మూలం ఇస్తారు, సంబంధిత అధికారులు సమాధానం ఇస్తారు. తగిన దిద్దుబాటు చర్యలు సూచిస్తారు.



5. ఫిర్యాదులకు సంబంధించి తీసుకునే చర్యలు, తప్పు చేసిన వాళ్ళపై తీసుకునే చర్యలు కూడా అధికారులు ప్రకటించాలి.

6. మండలంలో బహిరంగ సభ జరిగిన తరువాత సామాజిక తనిఖీ బృందాలు ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయా గ్రామాలకు వెళ్లి ఆ సభలో తీసుకున్న నిర్ణయాలు అమలు అయ్యేలా చూస్తారు.

సామాజిక తనిఖీ ద్వారా అక్రమంగా చెల్లించిన డబ్బులో చాలావరకు తిరిగి రాబట్టగలిగారు. అనేక సందర్భాలలో తప్పుచేసిన అధికారులు బహిరంగ సభలోనే కార్మికులకు చెల్లించాల్సిన డబ్బులను స్వచ్ఛందంగా తిరిగి ఇచ్చేసిన సందర్భాలు ఉన్నాయి. తప్పు చేసిన అధికారులపై చర్యలు ఆ సభలోనే మొదలయ్యాయి. ఈ క్రమంలో ఉపాధి హామీ చట్టంలోని అంశాల గురించి కూలీలలో అవగాహన గణనీయంగా పెరిగింది.

SCERT, TELANGANA

The problems of PDS require better implementation. Since PDS was working well in the Southern states of Kerala, Telangana, Andhra Pradesh and Tamil Nadu, it would certainly be possible to improve, if only everyone would try.

However, the Indian government had other plans. Around the year 1997, it decided that ration shops should cater mainly to the poor. From here on, the poor would be served by the ration shops, while the rest would buy foodgrains mainly from the market at a higher price.

To implement this new policy on the PDS, the government needed to know who the poor are. Thus, the panchayats in the villages were asked to conduct surveys called BPL (Below Poverty Line) surveys. These surveys take into account the family's income, means of livelihood, number of meals per day, clothing, housing, migration, debt etc. to decide whether the household is a poor household (BPL household). Based on the survey results, three types of cards were issued.

The poorest families are issued Antyodaya cards. Next, whose situation is slightly better but still can be considered poor are issued BPL (White) cards. The remaining families are issued APL (Pink) cards.

Quantities and prices of ration given to each cardholder are different. For example, the Antyodaya cardholders are entitled to get 35 kgs of food grains (rice and wheat) per month per family. The BPL cardholders in Telangana can receive per month 6 kgs of foodg rains per head. The Annapurna Scheme card holders who are the poorest of the poor (Indigent senior citizens) get 10 kgs of rice free of cost.

- Do you think the poor will be served better now with new policy? Provide reasons in favour of your answer.
- Could you suggest some more ways of improving the PDS?



*Fig 17.3: Children eating mid day meal in school*

ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)లో చేయవలసినదల్లా దానిని మరింత బాగా అమలు చేయటం. కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలలో ఇది బాగా పని చేస్తోంది కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తే దీనిని మెరుగుపరచటం సాధ్యమే.

అయితే భారత ప్రభుత్వానికి వేరే ఆలోచనలు ఉన్నాయి. చౌక ధరల దుకాణాల ద్వారా ప్రధానంగా పేదవాళ్లకే సరుకులు సరఫరా చేయాలని 1997లో నిర్ణయించాయి. మిగిలిన వాళ్లు అధిక ధరలకు మార్కెట్టునుంచి ఆహారధాన్యాలను కొనుక్కోవాలి.

ప్రజా పంపిణీ వ్యవస్థలో ఈ కొత్త విధానాన్ని అమలు చేయటానికి ప్రభుత్వానికి పేదవాళ్లు ఎవరో తెలియాలి. కాబట్టి దారిద్ర్య రేఖకు దిగువన [Below Poverty Line (BPL)] ఉన్న వాళ్లను గుర్తించటానికి సర్వే చేయమని పంచాయితీలను కోరింది. కుటుంబ ఆదాయం, జీవనోపాధి మార్గాలు, రోజూ తింటున్న ఆహారం, బట్టలు, గృహవసతి, విద్య, ఆస్తి వంటి అంశాలను ఈ సర్వే సేకరించి ఒక కుటుంబం పేదరికంలో (BPL) ఉందో లేదో నిర్ణయిస్తుంది. సర్వే ఫలితాల ఆధారంగా మూడు రకాల కార్డులు జారీ చేశారు.

అత్యంత పేద కుటుంబాలకు అంత్యోదయ కార్డులు జారీ చేశారు. వాళ్లకంటే పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ పేదవాళ్లుగా పరిగణించబడే వాళ్లకు BPL (తెల్ల) కార్డులు ఇచ్చారు. మిగిలిన వాళ్లకి ఏపిఎల్ (గులాబీ) కార్డులు ఇచ్చారు.

ఒక్కొక్కరికి చౌకధరల దుకాణం నుంచి లభించే సరుకుల మొత్తం, వాటి ధరలు వేర్వేరుగా ఉంటాయి. ఉదాహరణకు అంత్యోదయ కార్డు ఉన్న వాళ్లకి నెలకి కుటుంబానికి 35 కిలోల ఆహారధాన్యాలు (బియ్యం, గోధుమ) ఇస్తారు. BPL కార్డు ఉన్నవాళ్లకి తెలంగాణలో ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున కుటుంబం మొత్తానికి ఆహార ధాన్యాలు ఇస్తారు. అన్నపూర్ణ పథకం కార్డు కలిగి ఉండి, వయసుమళ్లిన అతి పేదవారికి 10 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తారు.

- కొత్త విధానం వల్ల పేదవాళ్లకు మేలు జరుగుతుందా? మీ సమాధానానికి కారణాలు ఇవ్వండి.
- ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరచటానికి మరికొన్ని సూచనలు చేయండి.



చిత్రం 17.3 : పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న బాలికలు

SCERT, TELANGANA

### The Struggle towards "The Right to Life"

The new policy on PDS has been in the center of much debate. We know that about 4 out of 5 people in the rural areas consume less than the minimum required calories. And yet, not even 3 out of 10 families in the rural areas in India possessed BPL and Antyodaya cards, as per a recent National Sample Survey report. Thus, a large number of people who earlier benefited from the PDS were no longer covered by it. Many families of landless labourers did not have BPL cards. Whereas, there were some reports of well-off families with BPL cards.

There are other contradictions too in the new PDS (Public Distribution System) Policy. The government of India often has huge piles of food stocks (i.e. foodgrains that it bought from farmers). There have been times when foodgrains rot in godowns and are eaten by rats. Since the ration shops sell foodgrains at a fair price only to BPL, Antyodaya and Annapurna card holders, there are unsold stocks at the ration shop too. And yet, there is a feeling that we are not able to provide food to all.

This is a clear violation of the fundamental right - the Right to Life enshrined in Article 21 of the Indian Constitution. People have asked: how can life be possible without food? Why can't the government take responsibility? Why can't the government supply foodgrains for free rather than have it rot? Is this is a just situation? Over a period of time, a public campaign for Right to Food has built up. People have taken legal action. Civil rights groups have filed petitions in the Supreme Court against the government for violation of the Right to Life, of which the Right to Food is a part. They have sought that foodgrains at a fair price should be available for all families. Each family should be entitled to more foodgrains than they are getting presently.

Supreme Court rulings and continuous pressures from ordinary people have begun to make small but crucial changes in the workings of a number of programmes, including the PDS. But still much more needs to change.

- Ration shops are also called fair price shops. Can you guess why?

In this chapter, we have read about the Right to Work and Right to Food in the context of widespread persistence of hunger in India. Both the Right to Work and Right to Food are absolutely essential to escape from hunger and poverty. Escape from poverty and a life of dignity, however, means much more. It includes health and education, shelter and clothing, water and sanitation, pollution free air, energy and infrastructure, security, non-discrimination, democratic participation etc. These economic and social rights are again part of the Right to Life. It is this expanded understanding that the society has to work towards.

SCERT, TELANGANA

## జీవించే హక్కు కోసం పోరాటం

ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) కొత్త విధానంపై ఎంతో చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రోజూ మందిలో సగంమంది అవసరమైన కనీస కాలరీల కంటే తక్కువ ఇచ్చే ఆహారం తీసుకుంటున్నారని మనకు తెలుసు. జాతీయ నమూనా సర్వే యొక్క ఒక నివేదిక ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి పది కుటుంబాలలో నాలుగు కుటుంబాలకు కూడా అంత్యోదయ, BPL కార్డులు లేవు. అంటే అంతకుముందు ప్రజా పంపిణీ వ్యవస్థ వల్ల ప్రయోజనం పొందినవాళ్లు ఇప్పుడు పొందటం లేదు. భూమిలేని కూలీల కుటుంబాలలో చాలా వాటికి BPL కార్డులు లేవు. ఇందుకు విరుద్ధంగా కొన్ని సంపన్న కుటుంబాలకు BPL కార్డులు ఉన్నాయన్న వార్తలొచ్చాయి.

ఈ కొత్త ప్రజా పంపిణీ వ్యవస్థ విధానంలో ఇతర వైరుధ్యాలు కూడా ఉన్నాయి. భారత ప్రభుత్వం వద్ద (రైతుల దగ్గర నుంచి కొన్న) ఆహారధాన్యాలు గుట్టలుగా పడి ఉన్నాయి. ఈ ఆహారధాన్యాలను ఎలుకలు తినేసిన, కుళ్ళిపోయిన సందర్భాలు ఉన్నాయి. చౌకధరల దుకాణాలు సబ్సిడీ ధరలకు ఆహార ధాన్యాలను BPL, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు ఉన్న వాళ్ళకే అమ్ముతాయి కాబట్టి ఎక్కువ కూడా ఆహారధాన్యాలు నిల్వ ఉండిపోతాయి. అంతేకాకుండా అందరి ఆకలి తీర్చలేకపోతున్నామనే భావన కూడా ఉంది.

భారత రాజ్యాంగం 21వ అధికరణంలో పొందుపరచిన ప్రాథమిక హక్కైన జీవించే హక్కు స్పష్టంగా భంగమవుతోంది. ఆహారం లేకుండా జీవించడం ఎలా సాధ్యమవుతుంది? ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోకూడదు? ఆహారధాన్యాలను కుళ్ళబెట్టే బదులు ఉచితంగా ఎందుకు పంపిణీ చేయకూడదు? ఇది న్యాయమైన పరిస్థితేనా? ఇటువంటి ప్రశ్నలు ప్రజలు వేయసాగారు. కొంత కాలానికి ఆహారానికి హక్కు కోసం ప్రజా ఉద్యమం రూపుదిద్దుకుంది. ప్రజలు కోర్టును ఆశ్రయించారు. జీవించే హక్కులో భాగమైన ఆహార హక్కును ఉల్లంఘించినందుకు భారత ప్రభుత్వంపై సుప్రీం కోర్టులో పౌరహక్కుల బృందాలు దావాలు వేశాయి. చౌకధరల దుకాణాల వద్ద అన్ని కుటుంబాలకు ఆహార ధాన్యాలు అందించాలని ఈ బృందాలు కోరుతున్నాయి. ప్రస్తుతం లభిస్తున్న దానికంటే ఎక్కువ మోతాదులో ఆహారధాన్యాలు ప్రతి కుటుంబానికి అందాలని కోరుతున్నారు.

సుప్రీంకోర్టు తీర్పులు, సాధారణ ప్రజలనుంచి నిరంతర ఒత్తిడి వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థతో సహా అనేక కార్యక్రమాలలో చిన్నవి అయినప్పటికీ కీలకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మారవలసింది ఇంకా ఎంతో ఉంది.

- రేషను దుకాణాలను చౌక ధరల దుకాణాలని కూడా అంటారు. ఎందుకో తెలుసా?

భారతదేశంలో ఆకలి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పనికి హక్కు, ఆహారానికి హక్కు గురించి ఈ అధ్యాయంలో చదివాం. పేదరికం, ఆకలి నుంచి తప్పించుకోవాలంటే పనికి హక్కు, ఆహారానికి హక్కు చాలా తప్పనిసరిగా ఉండాలి. అయితే పేదరికంనుంచి బయటపడటం, గౌరవప్రదమైన జీవనం గడపటం అంటే ఇంకా ఎన్నో ఉన్నాయి: ఆరోగ్యం, విద్య, గూడు, ఆవాసం, నీరు, పారిశుద్ధ్యం, కాలుష్యంలేని గాలి, ఇంధనవనరులు, మౌలిక సదుపాయాలు, వివక్షకు గురి కాకుండా ఉండటం, ప్రజాస్వామ్యంలో పాల్గొనటం. ఈ ఆర్థిక, సామాజిక హక్కులు కూడా జీవించే హక్కులో భాగమే. ఈ విస్తృతమైన అవగాహన దిశగా సమాజం ముందుకు వెళ్ళాలి.



SCERT, TELANGANA

## Keywords

1. Undernourishment
2. Agricultural growth
3. Directive Principles
4. Public works
5. Social audit
6. Below Poverty Line
7. Public Distribution System

## Improve your learning

1. Which of the following statement/ statements in the context of poverty as chronic hunger is true
   a. having food only once a day
   b. having food below the required calorie
   c. person driving the harvester and person ploughing the field require same calorie of food
   d. person ploughing the field requires more calorie than shop owner
   e. hunger also affects the person's immune system

Z6B2P3

2. Identify the major reasons for poverty as described in the chapter.
3. What have been the major features of programmes like MNREGA and PDS? Which aspects of poverty do they try to address? Why are ration shops necessary?
4. Read the first two paragraphs under the title "The Struggle towards 'the Right to Life'" on page 131 and comment on them.
5. Write a letter to your District Collector on the functioning of P.D.S. programme in your village.

### Project:

**Visit the ration shop in your neighbourhood and look for the following:**

- How is the timing of the ration shop convinient for agricultural and casual wage labourers?
- What are the items sold at the ration shop?
- Do you find the system of different card-holders?
- Can you compare the prices of rice and sugar from the ration shop (for families below poverty line) with the prices at any other grocery store? [Important: Ask for the ordinary variety rates at the grocery shop.]
- What do people think about the need for PDS?

SCERT, TELANGANA

## కీలకపదాలు

1. పోషకాహార లోపం
2. వ్యవసాయోత్పత్తి
3. ఆదేశిక సూత్రాలు
4. ప్రజాపనులు
5. సామాజిక తనిఖీ
6. మార్కెట్టుకు మిగులు
7. ప్రజాపంపిణీ వ్యవస్థ

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి

J5M8V1

1. తీవ్రమైన ఆకలిగా పేదరికం ఉన్న పరిస్థితిలో క్రింది వాక్యాలలో సరైనవి ఏవి?
   అ. రోజుకి ఒకసారే ఆహారం తీసుకోవటం
   ఆ. అవసరమైనన్ని కాలరీల కంటే తక్కువ ఉన్న ఆహారం తీసుకోవటం
   ఇ. నగరంలో రిక్షా వ్యక్తికి, పరిశోధన యంత్రం నడిపే వ్యక్తికి ఒకే మోతాదులో కాలరీలు ఉన్న ఆహారం అవసరం.
   ఈ. దుకాణదారుడు కంటే పొలం దున్నే వ్యక్తికి ఎక్కువ కాలరీలు కావాలి.
   ఉ. ఆకలితో ఉన్న కారణంగా వ్యక్తి రోగనిరోధక శక్తి తగ్గుతుంది.
2. ఈ అధ్యాయంలో పేదరికానికి పేర్కొన్న ప్రధాన కారణాలను గుర్తించండి.
3. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ప్రజా పంపిణీ వ్యవస్థ వంటి పథకాలలోని ప్రధానమైన అంశాలు ఏమిటి? పేదరికంలోని ఏ అంశాలను అవి పరిష్కరించటానికి ప్రయత్నిస్తున్నాయి? చౌకధరల దుకాణాలు ఎందుకు అవసరం?
4. పేజీ నం. 132లో "జీవించే హక్కు కోసం పోరాటం" శీర్షికలోని మొదటి రెండు పేరాలు చదివి వ్యాఖ్యానించండి.
5. మీ గ్రామంలో PDS పథకం పర్యవేక్షణపై జిల్లా కలెక్టరుకు ఒక లేఖ రాయండి.

### ప్రాజెక్టు:

**మీ ప్రాంతంలోని చౌకధరల దుకాణాన్ని సందర్శించి ఈ దిగువ వివరాలు తెలుసుకోండి:**

- చౌక ధరల దుకాణం తెరచి ఉంచే సమయం వ్యవసాయ కూలీలకు, దినసరి కూలీలకు ఎలా అనుకూలంగా ఉంది?
- చౌక ధరల దుకాణంలో ఏ సరుకులు అమ్ముతున్నారు?
- రకరకాల కార్డులు ఉన్న విధానం మీకు తెలుసా?
- చౌక ధరల దుకాణాలలో బియ్యం, పప్పుధాన్యాల ధరలను కిరాణా దుకాణాలలో ధరలతో పోల్చండి (కిరాణా దుకాణంలో సాధారణ రకం బియ్యం ధర అడగండి).
- ప్రజాపంపిణీ వ్యవస్థ యొక్క అవసరం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు?

SCERT, TELANGANA

CHAPTER 18

E3D1T8

# Rights Approach to Development

## The idea of Human Rights

Like the idea of democracy, the idea of 'Human Rights' has gained ground all over the world during the last 300 years. It is held that all human beings, irrespective of who they are – their caste, gender, religion, country etc. whether they are law abiding or criminals, have certain basic rights which cannot be denied to them. Two of these rights are very important in the context of poverty – the right to dignified life and the right to liberty and freedom. The right to life means that all human beings have a right to live in such a way that their human dignity is not compromised. The right to liberty and freedom means that they can do, believe and speak out what they want without fear (without causing loss of freedom for others) and live the life of their choice.



*Fig 18.1: "The Monsoon Failed this Year"*

Pavan is a boy of 13 years and lives with his mother. He lives in a temple town visited by a large number of pilgrims. Pavan stands outside the temple gate and begs in front of pilgrims for food by falling at their feet. Sometime, some of them give him stale left over food from their tiffin boxes. Sometimes, he carries heavy bags for them and is paid a small amount.

His mother works in a house as domestic help. She works for almost twelve hours everyday all through the month. She is constantly ordered about by her employers including young children. She is given left over food after everyone else has eaten. She is not allowed to sit before the employers, and has to always talk to them meekly. She is often insulted for some minor errors or delays and has to fight back her tears and anger lest she be thrown out of job.

- In the above example, do you think Pavan and his mother are able to live with dignity?
- What would give them a life with dignity?
- Are Pavan and his mother free to do what they want?
- Who is to blame for this kind of a life for Pavan and his mother? Are they responsible for their own condition?
- Whose duty is it to ensure that Pavan and his mother are able to live a life of dignity and freedom?

# పాఠం 18 హక్కులు - అభివృద్ధి

F4W8E8

## మానవ హక్కుల భావన

గత 300 సంవత్సరాలలో ప్రజాస్వామ్యం మాదిరిగా 'మానవ హక్కులు' అనే భావన ప్రపంచమంతటా చోటు చేసుకుంది. మానవులందరికీ – వాళ్ల కులం, మతం, దేశం వంటి వాటితో సంబంధం లేకుండా, ఆడ, మగ అన్న భేదం లేకుండా, వాళ్లు చట్టాన్ని గౌరవిస్తున్నారా, నేరస్తులా అన్నదానితో సంబంధం లేకుండా ఏ ఒక్కరూ ఉల్లంఘించకూడని కొన్ని ప్రాథమిక హక్కులు ఉన్నాయి. పేదరికం నేపథ్యంలో ఈ హక్కులలో రెండు చాలా ముఖ్యమైనవి – గౌరవప్రద జీవనం గడిపే హక్కు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కు. జీవించే హక్కు అంటే మానవ గౌరవానికి భంగం కలగకుండా జీవించే హక్కు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కు అంటే కనుక వచ్చినది (ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించకుండా) ఎటువంటి భయంగానీ లేకుండా మాట్లాడటం, నమ్మటం, తిరగటం తాను ఎంచుకున్న విధంగా జీవించటం.



చిత్రం 18.1 : 'ఇక వర్షాలు కురవని సంవత్సరం'.

13 సంవత్సరాల పవన్ అనే బాలుడు వాళ్ల అమ్మతో కలిసి ఎంతోమంది యాత్రికులు సందర్శించే ఒక పుణ్యక్షేత్రంలో ఉంటాడు. పవన్ గుడిబయట నిలబడి భక్తుల కాళ్లమీద పడి అడుక్కుంటాడు. వారిలో కొంతమంది మిగిలిపోయిన పాత పదార్థాలు తినటానికి ఇస్తారు. కొన్నిసార్లు అతడు బరువైన సామాను మోస్తాడు, అందుకు వాటి యజమానులు కొంత డబ్బు ఇస్తారు.

అతడి తల్లి ఒక ధనికుల ఇంటిలో పని చేస్తుంది. ఆమె రోజుకి 12 గంటలపాటు, నెలలో 30 రోజులూ పని చేస్తుంది. యజమానురాలే కాకుండా, చిన్న పిల్లలు సైతం ఆమెను ఇది తెమ్మని, అది తెమ్మని చెబుతుంటారు. అందరూ తిన్న తరువాత మిగిలిన ఆహారం ఆమెకు పెడతారు. యజమానుల ముందు ఆమె కూర్చోటానికి వీలు లేదు. వాళ్లతో సౌమ్యంగా మాట్లాడాలి. చిన్న చిన్న తప్పులకు, ఇబ్బందులకీ ఆమెను తరచు అవమానిస్తుంటారు. ఆమె కష్టాలతోపాటు తిట్లను కూడా భరించాల్సి ఉంటుంది. లేకుంటే పని నుంచి తీసేస్తారు.

- పై ఉదాహరణలోని పవన్, అతడి తల్లి గౌరవప్రదమైన జీవనం గడుపుతున్నారా?
- పని ద్వారా వాళ్లకి గౌరవప్రదమైన జీవనం దొరుకుతుందా?
- తనకు కావలసింది చేసే స్వేచ్ఛ పవన్‌కు ఉంది. అతడి తల్లికి కూడా ఉందా?
- పవన్, అతడి తల్లి ఈ విధమైన జీవితం గడుపుతున్నందుకు ఎవరిని నిందించాలి? వాళ్ల పరిస్థితికి ఎవరు బాధ్యులు?
- గౌరవప్రదమైన, స్వేచ్ఛతో కూడిన జీవితం పవన్, అతడి తల్లి జీవించగలిగేలా చూడాల్సిన బాధ్యత ఎవరిది?

SCERT, TELANGANA

In the last chapter, we saw some aspects of poverty. It is not merely going hungry; it means lack of resources like land or education to make a living; it means lack of gainful employment; it means lack of access to some basic needs of life like health services, education, food, etc; it means lack of voice to be heard and ability to influence the formulation of policies or implementation of programmes by the government.

How can people rise above the poverty? How can they get the resources and the facilities needed to rise above poverty?

This can happen only when the government acts on their behalf. It is often believed that spending on the welfare of the poor is a charity and the resources for this is a burden for the government. However, when we recognise that it is the fundamental right of all people, it becomes the primary duty of the government to ensure these rights. Further, the resources spent on this will be seen not as a waste or as charity, but as necessary investment for the future of the country. So, it is important to pass laws which sanction the economic and welfare rights of all people.

When the United Nations was formed in 1945, all countries agreed that human rights relating to freedom and economic development are fundamental rights of all human beings. Many countries guarantee rights relating to freedom but not to economic wellbeing like employment, fair wages and right to access to education, health services, housing and food. In 1993 once again all countries agreed that both kinds of rights are essential.

What do we mean? When we say that people have a right to food, education, health, housing, employment, we mean that it is the duty of the government to provide these for all its people. The governments should be legally bound to ensure these to all its citizens and if they are not ensured then the people can go to court to enforce their rights. It also means that people like Pavan don't have to look at getting their food and other requirements as charity given by the well to do people, but as their fundamental right. They can demand food, education, housing, medical treatment, etc. as their rights.

This will only be possible if the government makes laws in accordance with these ideas. In the last few years, the government of India has also made many such laws. These laws relate to right to information, employment and school education. A law to ensure food security for all is also under preparation. Let us read about some of these laws in greater detail.

## Need for Right to Information to fight corruption

The government system is a very large and complex system. It is difficult to ensure that the policies and programmes are implemented properly. Programmes which are undertaken to benefit the poor and remove poverty often do not reach the needy and the funds get diverted. A major reason for this is corruption. One major reason why corruption thrives is that the common people do not have proper information about the programmes and how they are being implemented.

SCERT, TELANGANA

గత అధ్యాయాల్లో మనం పేదరికానికి సంబంధించిన కొన్ని అంశాలను చూశాం. పేదరికం అంటే ఆకలిగొనటం ఒక్కటే కాదు. జీవనోపాధికి భూమి వంటి వనరులు లేదా చదువు లేకపోవటం, లాభసాటియైన ఉపాధి లేకపోవటం, జీవితానికి మౌలిక అవసరాలైన ఆరోగ్య సేవలు, విద్య, ఆహారం వంటివి లేకపోవటం. తమ సమస్యలు వినిపించే అవకాశం లేకపోవటం. ప్రభుత్వ కార్యక్రమాలను, విధానాలను ప్రభావితం చేయలేకపోవటం.

ప్రజలు పేదరికం నుంచి ఎలా బయటపడగలరు? పేదరికం నుంచి బయట పడటానికి కావలసిన వనరులు, సౌకర్యాలను ఎలా సమకూర్చుకోగలరు?

వాళ్ల తరపున ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. పేదల సంక్షేమంపై ప్రభుత్వం పెట్టే ఖర్చు తరచుగా దాతృత్వంగా, దీని కోసం ఉపయోగించే వనరుల ప్రభుత్వానికి ఒక భారం వలె భావించడం జరుగుతోంది. అయితే ఇది ప్రజలందరి ప్రాథమిక హక్కు అన్న విషయం మనం గుర్తించినప్పుడే, ఈ హక్కులు అందేలా చూడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యం అవుతుంది. అలాకాకుండా పేదలపై ఖర్చు చేసే వనరులను దాతృత్వంగానో, వృథాగానో పరిగణించటంగా కాకుండా భారతదేశ భవిష్యత్తుకు అవసరమైన పెట్టుబడిగా భావిస్తారు. అందుకే ప్రజలందరికీ ఆర్థిక, సంక్షేమ హక్కులను ఇచ్చే చట్టాలు చేయటం ముఖ్యమవుతుంది.

1945లో ఐక్యరాజ్యసమితి ఏర్పడినప్పుడు స్వేచ్ఛ, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన హక్కులు మానవులందరి ప్రాథమిక హక్కులుగా పరిగణించారు. చాలా దేశాలు స్వేచ్ఛకు సంబంధించిన హక్కులకు హామీ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాయి కానీ ఆర్థిక సంక్షేమానికి సంబంధించిన ఉపాధి, న్యాయబద్ధమైన కూలి, అందుబాటులో విద్య, ఆరోగ్య సేవలు, వసతి, ఆహారం వంటివి హక్కులుగా ఇవ్వటానికి సిద్ధంగా లేవు. 1993లో రెండు రకాల హక్కులు ముఖ్యమని అన్ని దేశాలు అంగీకరించాయి.

ప్రజలకు ఆహారం, విద్య, వైద్య సేవలు, వసతి, ఉపాధి వంటి వాటికి హక్కు ఉందని అన్నప్పుడంటే ఏమిటి? దేశంలో ఉంటున్న ప్రజలందరికీ వాటిని అందించే బాధ్యత ప్రభుత్వానిది అని దాని అర్థం. పౌరులందరికీ వీటిని ప్రభుత్వం అందించాలి. ఒకవేళ అవి అందకపోతే ప్రజలు కోర్టుకు వెళ్లి తమ హక్కులు పొందేలా చేయవచ్చు. పవన్ వంటి వాళ్లు తమకు ఆహారం, ఇతర అవసరాలు తీరటం వంటివి ఉన్నవాళ్ల దాతృత్వం కాక తమ ప్రాథమిక హక్కుగా చూడగలుగుతారు. ఆహారం, విద్య, వసతి, వైద్యం వంటివి తమ హక్కుగా వాళ్లు కోరగలుగుతారు.

ఈ భావనలకు అనుగుణంగా ప్రభుత్వం చట్టాలు చేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది. గత కొద్ది సంవత్సరాలుగా భారత ప్రభుత్వం వీటికి సంబంధించి అనేక చట్టాలు చేసింది. ఈ చట్టాలు సమాచార హక్కు, ఉపాధి, పిల్లల విద్యకు సంబంధించినవి. అందరికీ ఆహార హక్కును ఇచ్చే చట్టం రూపొందించుకునే క్రమంలో ఉంది. వీటిల్లో కొన్ని చట్టాల గురించి మరింత వివరంగా తెలుసుకుందాం.

### అవినీతిని ఎదుర్కోటానికి సమాచార హక్కు అవసరం

ప్రభుత్వ వ్యవస్థ చాలా పెద్దది, సంక్లిష్టమైనది. విధానాలు, పథకాల సక్రమంగా అమలు అయ్యేలా చూడటం చాలా కష్టం. పేదల ప్రయోజనాల కోసం, పేదరిక నిర్మూలన కోసం రూపొందించిన కార్యక్రమాలు సాధారణంగా వాళ్లకు చేరవు. నిధులు మళ్లించబడతాయి. దీనికి ప్రధాన కారణం అవినీతి. ప్రభుత్వ కార్యక్రమాల గురించి, అవి అమలు అయ్యే తీరు గురించి ప్రజలకు సరైన సమాచారం లేకపోవటం అవినీతి ప్రబలటానికి ఒక ప్రధాన కారణమవుతోంది.

The people had no way to verify how the money was spent by government or local body institutions. It was not possible to know how a building contract was allotted to a contractor by a municipality or panchayat, or what quality of bricks and cement were used, or how many days of labour was spent in the work. This information was not shared with the people. Yet in a democracy, it is the people's money that is used for their welfare and therefore, people have the right to know how it is being used. Earlier, it was assumed that the elected representatives alone could ask about this information in the legislative houses and check the corruption.

- Discuss how the information regarding a road construction or building of houses is maintained by contractors.
- Why do you think checking this information can help in improving accountability?

### How the movement began

A group of people in Rajasthan organised themselves under the banner of *Mazdoor Kisan Shakti Sangathan* (MKSS) and demanded information. There was no legal provision to get the details of information as mentioned in the above paragraph from government to the people. Initially, these documents were collected with the help of officials. People evaluated these documents through public meetings. Soon officials began to resist the idea of disclosing the information. This led to a people's movement, with rallies and marches for the next three years. People demanded that the information was crucial to their own welfare. They argued that:

- Information is crucial to the human development, and democratic rights. People can participate in government and ensure just development only if they have sufficient information in the form of official documents.
- Information will make governments more accountable in their functioning. It is possible to monitor the functioning and check possibility of corrupt practices. Information is crucial to the survival of the poor.
- In a situation where information has to be made public, arbitrary decisions by the elected representatives or the officials can be controlled.

After many years of struggle, a law, making it compulsory to give official information, was made in the state of Rajasthan in 1995. During the following years, many other states also adopted similar laws. And at the national level, The Right to Information Act (RTI) was passed by the Parliament in 2005. Today, the Right to Information is recognised within the Constitution under two Fundamental Rights as Freedom of Expression and Right to Life.

### PROVISIONS UNDER RTI

Let us read about certain provisions given under RTI and see how it empowers the people.

SCERT, TELANGANA

ప్రభుత్వ, స్థానిక సంస్థల డబ్బులు ఎలా ఖర్చు చేశాయో తనిఖీ చేసే అవకాశం ప్రజలకు లేదు. ఉదాహరణకు పురపాలక సంస్థ లేదా పంచాయతీ ఏదైనా కట్టడం నిర్మిస్తే గుత్తేదారును ఎంపిక చేసిన విధానం, ఉపయోగించిన సిమెంటు, ఇటుకల నాణ్యత, ఎన్ని రోజులపాటు కూలిపని జరిగింది వంటి విషయాలు తెలుసుకోవటం సాధ్యమయ్యేది కాదు. ఈ సమాచారాన్ని ప్రజలతో పంచుకునేవాళ్లు కాదు. కానీ ప్రజాస్వామ్యంలో ప్రజల సంక్షేమానికి ప్రజల సొమ్ము ఉపయోగిస్తున్నారు, కాబట్టి ఈ డబ్బు ఎలా వినియోగం అవుతోందో తెలుసుకునే హక్కు వాళ్లకు ఉంది. అంతకు ముందు శాసనసభలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మాత్రమే ఈ సమాచారాన్ని అడిగి అవినీతిని అరికట్టాలని భావించేవాళ్లు.

- ఒక రోడ్డు లేదా బడి నిర్మాణానికి సంబంధించిన సమాచారాన్ని గుత్తేదారులు ఎలా నిర్వహిస్తున్నారో చర్చించండి.
- ఈ సమాచారాన్ని సరిచూడటం ద్వారా జవాబుదారీతనాన్ని ఎలా పెంచవచ్చు?

## ఉద్యమం ఎలా మొదలైంది

రాజస్థాన్‌లో కొంతమంది మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ (MKSS) పేరుతో సంఘటితమై ఆ ప్రాంతంలో పెన్షన్లువంటి లేదా పనికి ఆహార పథకానికి సంబంధించి సమాచారం అడిగినారు. ప్రభుత్వం నుంచి ప్రజలు సమాచారం పొందటానికి ఎటువంటి చట్టబద్ధ హక్కు లేదు. మొదట్లో కొంతమంది అధికారుల సహాయంతో సంబంధిత పత్రాలను సేకరించి బహిరంగ సమావేశాల్లో ప్రజల ముందు తనిఖీ చేయటం మొదలు పెట్టారు.

కొంతకాలం తరువాత ఈ పత్రాలు ఇవ్వటానికి అధికారులు నిరాకరించారు. ఫలితంగా ఈ విషయమై మూడు సంవత్సరాల పాటు ప్రదర్శనలు, ఊరేగింపులతో ఉద్యమించారు. ఈ సమాచారం తమ సంక్షేమానికి కీలకమైనది కాబట్టి దానిని వెల్లడి చేయాలని ప్రజలు అడిగారు. వాళ్ల వాదనలు ఇలా ఉన్నాయి:

- ➢ మానవ అభివృద్ధి, ప్రజాస్వామిక హక్కులకు సమాచారం కీలకమైనది. అధికారిక పత్రాల రూపంలో తగినంత సమాచారం ఉన్నప్పుడే ప్రజలు పాలనలో భాగస్వాములై, న్యాయమైన అభివృద్ధి జరిగేలా చూడగలుగుతారు.
- ➢ సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండటం వల్ల ప్రభుత్వాలు తమ పనితీరులో మరింత జవాబుదారీగా ఉంటాయి. దీనివల్ల వాటి పనితీరును పర్యవేక్షించటం, అవినీతి జరగకుండా చూడటం సాధ్యమవుతుంది – పేదల మనుగడకు సమాచారం కీలకమైనది.
- ➢ సమాచారాన్ని వెల్లడి చేయాల్సి ఉన్నప్పుడు ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకోవటాన్ని అరికట్టవచ్చు.

ఎనిమిది సంవత్సరాల పోరాటం తరువాత అధికారిక సమాచారాన్ని వెల్లడి చేయటాన్ని తప్పనిసరిచేస్తూ 1995లో రాజస్థాన్‌లో ఒక చట్టం చేశారు. ఆ తరువాత కాలంలో అనేక రాష్ట్రాలు ఇటువంటి చట్టాలు చేశాయి. జాతీయ స్థాయిలో పార్లమెంటు 2005లో సమాచార హక్కు చట్టం (స.హ.చ) చేసింది. ప్రస్తుతం సమాచార హక్కును రాజ్యాంగం రెండు ప్రాథమిక హక్కుల కింద – భావప్రకటన స్వేచ్ఛ, జీవించే హక్కుగా గుర్తిస్తున్నారు.

## సమాచార హక్కు చట్టంలోని అంశాలు

సమాచార హక్కు చట్టంలోని కొన్ని అంశాలను తెలుసుకుని అవి ప్రజల సాధికారీకరణకు ఎలా దోహదం చేస్తున్నాయో తెలుసుకుందాం.

SCERT, TELANGANA

**JAN SUNVAYI :** MKSS used to conduct meetings, called '*jan sunvayi*' (or people's hearings). It is true that many people cannot read the government documents themselves. But every person in a village would like to know what the documents say. Thus, these were read out and explained. A muster roll would give names of people for whom wages were paid for making a hand-pump. The villagers can identify if the people mentioned in the muster roll were present during those days or were migrants, or if they were paid the amount stated in the document. This would bring out the corrupt in practices. Through these events people brought in necessary action. Officials were also given opportunity to defend and talk about the details given in the documents. The district administration and panchayat officials also participated in these meetings. When corruption was identified, criminal cases were registered against the concerned persons.



*Fig 18.2: Women participants at MKSS meeting*

Law prescribes that any individual can get documents like government orders, reports, advices, log books, rules and regulation, attendance list, letters, etc. The person who wishes to get this information may have to pay a small amount that will meet the expenses like making a copy of the document.

But if the person who is asking for the information is below poverty line then he or she need not pay this amount.

Law also prescribes that in every government office there should be an officer incharge to respond to these questions.

SCERT TELANGANA

**ప్రజా విచారణ:** 'జన్ సున్‌వాయి' (అంటే ప్రజా విచారణ) పేరుతో MKSS (మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్) సమావేశాలు నిర్వహించింది. వీటిలో ముఖ్యమైనది ప్రభుత్వ పత్రాలను బహిరంగంగా అందరి సమక్షంలో చదవడం వాస్తవం. ఊరిలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆ పత్రంలో ఏమి ఉందో తెలుసుకోవాలని ఉంటుంది. కాబట్టి వీటిని ప్రతి పదం చదివి వినిపించేవాళ్లు, వివరించేవాళ్లు. ఉదాహరణకు పనులు చేయటానికి ఎవరెవరికి కూలి చెల్లించారో మస్టర్/హాజరు జాబితా తెలియచేస్తుంది. మస్టర్ జాబితాలో పేర్లు ఉన్నవాళ్లు ఆ సమయంలో ఊర్లో ఉన్నారో, లేక పనుల వద్ద ప్రజలు చెప్పగలుగుతారు, లేదా మస్టర్‌లో పేర్కొన్న మొత్తం వాళ్లకు చెల్లించారో లేదో చెప్పగలుగుతారు. దీని ద్వారా ఏదైనా అవినీతి జరిగి ఉంటే అది వెల్లడవుతుంది. ఇటువంటి సమావేశాల ద్వారా ప్రజలు కార్యాచరణకు పూనుకునేవాళ్లు. పత్రాలలో ఉన్న సమాచారం గురించి వివరించటానికి, సమర్థించుకోటానికి అధికారులకు కూడా అవకాశం ఇచ్చేవాళ్లు. ఈ సమావేశాల్లో జిల్లా పాలనా యంత్రాంగం, పంచాయతీ అధికారులు కూడా పాల్గొనేవాళ్లు. అవినీతిని గుర్తించినప్పుడు సంబంధిత వ్యక్తులమీద కేసులు నమోదు చేసేవాళ్లు.



చిత్రం 18.2 : *MKSS సమావేశంలో పాల్గొంటున్న మహిళలు*

చట్టం ప్రకారం ఏ వ్యక్తి అయినా ప్రభుత్వ ఆదేశాలు, సర్క్యులర్లు, సలహాలు, లాగ్‌పుస్తకాలు, నివేదికలు, ఒప్పందాలు, హాజరు పట్టీలు, నమూనాలు వంటివి పొందవచ్చు. ఈ సమాచారం కావాలనుకుంటున్న వ్యక్తి ఆ పత్రాల నకలు తయారుచేయటానికయ్యే ఖర్చు కోసం కొద్ది మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ సమాచారం కోరుకుంటున్న వ్యక్తి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లయితే ఈ మొత్తాన్ని చెల్లించనవసరం లేదు.

చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలు అడిగే సమాచారాన్ని అందించే ఒక అధికారి ఉండాలి.

SCERT TELANGANA

He or she is known as Information Officer. Above the Information Officer, there is another individual appellate authority who is expected to make sure that due action is taken. Further, at the State and Central govern-ment level, there should be independent Information Commissions.

Law also prescribes how much time each department may take to provide the information requested. This ensures that departments don't withhold the information for a very long period. In case the information is not provided in the prescribed time, the person can complain to the concerned higher officer and then register cases at the State or Central Information Commissions.

- With the help of your teacher, make a table of the orders, reports, advices, log books etc. that he or she received from the education department during the last one year. What documents does the school maintain to report to the education department? How is the record for mid-day meal kept?
- Why do you think is the word 'independent' important in the context of State Information Commission?
- Can you think of the questions you would want to ask the information officer in the Health department? (If necessary, read Chapter 9 again and formulate your questions.)

(Fill with the concerned names and phone numbers related to your school)




*Fig 18.3: Information as per the Right To Information Act, 2005*

Under the RTI Act, it is also compulsory for every government office to declare certain information in public even without being asked by the people. You can identify them on the walls of these office buildings. Or if you have access to internet you will find that most government department websites also provide the information about basic aspects of their institutions under RTI column. Visit any of these government offices directly or their websites and note them down.

## Rights Approach to improve the living conditions

In the previous chapter, we studied about Right to Food and Right to Employment. There has been a people's struggle to achieve them. Those who argue for the rights perspective point out that these rights help people to live with dignity. It is not just a question of governments being kind to the poor by providing them with opportunities of labour and providing access to food at reasonable rates so that their living conditions can be

SCERT, TELANGANA

అప్పీలు/ అప్పీలేట్ సమాచార అధికారి అంటారు. ఈ సమాచార అధికారి పైన అప్పిలేట్ అధికారి ఉంటాడు, సమాచార అధికారి చర్య తీసుకునేలా ఈ పై అధికారి చూడాలి. అదేవిధంగా రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో స్వతంత్ర సమాచార కమిషన్లు ఉండాలి.

అడిగిన సమాచారం ఎంత సమయంలోపు అందచేయాలో చట్టం సూచించింది. దీనివల్ల సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేసే వీలు ప్రభుత్వ శాఖలకు ఉండదు. ఒకవేళ సమయంలోపు సమాచారం ఇవ్వకపోతే అడిగిన వ్యక్తి అతని పై అధికారికి ఫిర్యాదు చేసి తరవాత రాష్ట్ర లేదా కేంద్ర సమాచార కమిషన్ వద్ద కేసు నమోదు చేయవచ్చు.

(మీ పాఠశాల సంబంధిత పేర్లు మరియు ఫోన్ నంబర్లు నింపుము)


RIGHT TO INFORMATION ACT - 2005.

| S.No. | INFORMATION OFFICER | NAME | DESIGNATION | PHONE NO |
|---|---|---|---|---|
| 1 | Public INFORMATION OFFICER | | Head Master | |
| 2 | Asst. Public INFORMATION OFFICER | | School First Asst. | |
| 3 | First Appellate Authority | | D.E.O. | |

చిత్రం 14.3 : స.హ.చ-2005 ప్రకారం అధికారుల సమాచారం

- గత సంవత్సర కాలంలో మీ ఉపాధ్యాయులకు విద్యాశాఖనుంచి వచ్చిన ఆదేశాలు, నివేదికలు, సలహాలు, లాగ్ పుస్తకాల వంటివాటి జాబితా తయారు చేయండి. విద్యాశాఖకు అందచేయటానికి పాఠశాల ఎటువంటి రికార్డులు నిర్వహిస్తుంది? మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి రికార్డులు ఎలా నిర్వహిస్తారు?
- రాష్ట్ర సమాచార కమిషన్ సందర్భంలో 'స్వతంత్ర' అన్న పదం ఎందుకు కీలకమైనది?
- ఆరోగ్య శాఖలో సమాచార అధికారిని అడగటానికి ప్రశ్నల జాబితా తయారు చేయండి. (అవసరమైతే 9వ పాఠం చదవండి.)

సమాచార హక్కు చట్టం కింద ప్రజలు ఎవ్వరూ అడగకపోయినా ప్రతి ప్రభుత్వ కార్యాలయం తనంతట తాను కొంత సమాచారాన్ని వెల్లడి చేయాలి. ఈ సమాచారాన్ని ఆయా కార్యాలయ గోడల మీద చూడవచ్చు. మీకు ఇంటర్నెట్ అందుబాటులో ఉంటే ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్‌లో కూడా సమాచార హక్కు కింద ఆ సంస్థకు సంబంధించిన సమాచారం ఉంటుంది. ఈ ప్రభుత్వ శాఖలకు వెళ్ళిగాని, వెబ్‌సైట్‌కుగాని వెళ్లి ఆ సమాచారాన్ని చూడండి.

### జీవన ప్రమాణాలు మెరుగుపరచటానికి హక్కుల విధానం

గత అధ్యాయంలో ఉపాధి హక్కు, ఆహార హక్కు గురించి చదివాం. వీటిని సాధించటానికి ప్రజా ఉద్యమాలు జరిగాయి. హక్కుల దృక్పథం నుంచి చూడటంవల్ల ప్రజలు గౌరవప్రదమైన జీవితాలు గడపటానికి ఈ హక్కులు తోడ్పడుతుంటాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెరగటానికి ఉపాధి అవకాశాలు కల్పించటం, సరసమైన ధరలకు ఆహారం అందించటం వంటివి ప్రభుత్వం చేపట్టటం, పేదలపట్ల జాలి చూపటం కాదు. అవి ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడటానికి, సమాజసంక్షేమాన్ని పెంపొందించటానికి

SCERT TELANGANA

improved. It also enhances the health and welfare of the entire society. Yet, it is true, as in the case of social audit of MNREGA you read about in the previous chapter, that citizens need to be active in monitoring the performance of the government system regularly, just as the elected representatives do.

> **Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009**
>
> The RTE Act is meant for providing free and Compulsory Education to all Children in the age group of 6 – 14 years and came into force from 1st April 2010.
>
> **Important provisions of RTE Act**
>
> - Ensure availability of schools within the reach of the children.
> - Improve School infrastructure facilities.
> - Enroll children in the class appropriate to his / her age.
> - Children have a right to receive special training in order to be at par with other children.
> - Providing appropriate facilities for the education of children with special needs on par with other children.
> - No child shall be liable to pay any kind of fee or charges or expenses which may prevent him or her from pursuing and completing the elementary education. No test for admitting the children in schools.
> - No removal of name and repetition of the child in the same class.
> - No child admitted in a school shall be held back in any class or expel from school till the completion of elementary education.
> - No child shall be subjected to physical punishment or mental harassment.
> - Admission shall not be denied or delayed on the ground that the transfer and other certificates have not been provided on time.
> - Eligible candidates alone shall be appointed as teachers.
> - The teaching learning process and evaluation procedures shall promote achievement of appropriate competencies.
> - No board examinations shall be conducted to the children till the completion of elementary education.
> - Children can continue in the schools even after 14 years for the completion of elementary education.
> - No discrimination and related practices towards children belonging to backward and marginalized communities.
> - The curriculum and evaluation procedures must be in conformity with the values enshrined in the constitution and make the child free of fear and anxiety and help the child to express views freely.

## Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009

You have read about the freedom movement and about the moderates like Gopala Krishna Gokhale. Gokhale in 1911 demanded from the British colonial government that they make a law for free and compulsory education for all children of the country. Of course, the British government did not agree. Unfortunately, such a law was not passed even after the attainment of freedom. Finally, in 2002, the Parliament recognised education as a fundamental right. The 86th Amendment of the Constitution that made education a fundamental right was passed in the year 2002.

The 86th Amendment says that "the state shall provide free and compulsory education to all children between the ages 6 and 14 through a law that it may determine." This law was finally passed in 2009 and is called the 'Right of Children to Free and Compulsory Education Act, 2009.'

RTE law declares that all children of the age of 6 to 14 years have the right to free education and the state has to ensure the building of sufficient schools in all the neighbourhoods, appoint properly qualified teachers and make all necessary provisions

SCERT, TELANGANA

తోడ్పడుతుంది. అయితే ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాత్రయే కాకుండా ప్రభుత్వ వ్యవస్థ పర్యవేక్షించటంలో సామాజిక తనిఖీ (గత అధ్యాయంలోని ఉపాధి హామీ పథకంలో చూడండి) లాంటి వాటిలో ప్రజలు అంతా చురుకైన పాత్ర పోషించాలి.

## విద్యాహక్కు చట్టం-2009

6 నుండి 14 సంవత్సరాల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించడానికి ఉద్దేశించబడిన ఈ చట్టం ఏప్రిల్ 1, 2010 నుండి అమల్లోకి వచ్చింది.

**చట్టంలోని ముఖ్యాంశాలు:**

- పిల్లలందరినీ ఇరుగుపొరుగు పాఠశాలలో ప్రవేశం చేయాలి.
- పాఠశాలలకు కనీస సదుపాయాలు కల్పించాలి.
- పిల్లలందరినీ వయస్సుకు తగిన తరగతిలో చేర్చుకోవాలి.
- వయస్సుకు తగ్గ తరగతిలో చేర్చిన తరువాత తోటి వారితో సమానంగా ఉండటానికి ప్రత్యేక శిక్షణ పొందుతారు.
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సాధారణ పిల్లలతోపాటు విద్య కొనసాగించడానికి తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.
- బడిలో చేర్చుకోవడానికి ఎలాంటి పరీక్షలు నిర్వహించరాదు, ఎటువంటి రుసుము, చార్జీలు వసూలు చేయరాదు.
- బడిలో చేరిన పిల్లల పేరు తీసివేయడం, ఒకే తరగతిలో కొనసాగించడం చేయరాదు.
- పిల్లల్ని శారీరకంగా, మానసికంగా హింసించరాదు.
- వయస్సు ధ్రువీకరణ పత్రం, బదిలీ ధ్రువీకరణ పత్రాలు లేవనే కారణం చేత పిల్లలకు బడిలో ప్రవేశాన్ని నిరాకరించరాదు.
- తగిన అర్హతలున్న వారినే ఉపాధ్యాయులుగా నియమించాలి.
- పిల్లలు నిర్దేశించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యసనం, మూల్యాంకనం ఉండాలి.
- ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు పిల్లలకు ఎలాంటి బోర్డు పరీక్షలు నిర్వహించరాదు.
- పద్నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ, ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు పాఠశాలలో పిల్లలు కొనసాగవచ్చు.
- బలహీనవర్గాలకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న వర్గాలకు చెందిన పిల్లల పట్ల వివక్షత లేకుండా చూడాలి.
- రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా, విద్యార్థులను భయం, ఆందోళనలకు గురిచేయని రీతిలో వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా పాఠ్యప్రణాళిక, మూల్యాంకన విధానాలు రూపొందించాలి.

## ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం (విహచ)

స్వాతంత్ర్య ఉద్యమం గురించి, మితవాదులైన గోపాలకృష్ణ గోఖలే వంటి వాళ్ల గురించి మీరు చదివారు. దేశంలోని పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్య పొందేవిధంగా చట్టం చేయాలని బ్రిటిష్ వలస ప్రభుత్వాన్ని 1911లో గోఖలే కోరాడు. కానీ బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా అటువంటి చట్టాన్ని చేయలేదు. చివరికి 2002లో విద్యను ప్రాథమిక హక్కుగా పేర్కొంటూ గుర్తించింది. విద్యను ప్రాథమిక హక్కుగా చేసిన 86వ రాజ్యాంగ సవరణ 2002లో జరిగింది. 86వ సవరణ ఇలా చెబుతోంది: "ప్రభుత్వం చేసే చట్టం ద్వారా 6 నుంచి 14 సంవత్సరాల మధ్య పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను ప్రభుత్వం అందించాలి." 'ఉచిత, నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం, 2009' అనే ఈ చట్టాన్ని అంతిమంగా 2009లో చేశారు.

6 నుంచి 14 సంవత్సరాల మధ్య పిల్లలందరికీ ఉచిత విద్యను పొందే హక్కు ఉందని విద్యాహక్కు చట్టం తెలియచేస్తుంది. పిల్లల పరిసరప్రాంతాలలో తగినన్ని పాఠశాలలు నిర్మించటం, సరైన అర్హతలున్న టీచర్లను నియమించటం, అవసరమైన

SCERT, TELANGANA

for quality education. It also declares that the education should ensure all round development of the children, learning through activities, discovery and exploration in a child friendly manner. It also states that children should be taught in their mother tongue and they should be free of fear, trauma and anxiety and be able to express their views freely.

In case free neighbourhood schools are not available, in case sufficient number of teachers are not available in the schools, or sufficient teaching learning materials are not available, or if a child is beaten or terrorised, or forced to study in unfriendly manner, such children can complain to the courts against the authorities.

- Do you think your school confirms to these norms?
- Find out the person you can complain to about the functioning of your school when necessary.

## Keywords

1. Human Rights  2. RTI  3. RTE  4. Liberty

## Improve your learning

1. Correct the false statement:
   a) Welfare functions of the government need to be monitored.
   b) People need to allow the elected representatives alone to monitor the implementation of programmes.
   c) Information officers can withhold the information for indefinite period.
   d) By looking at various documents one can identify if the programmes are implemented without malpractices.

   V4W1R9
2. Read the paragraph under the heading 'Need for Information to Fight Corruption' and answer the following:
   Observe any of the government programmes and make a report of its implementation in your area.
3. Collect a few success stories with regard to Right To Information Act (RTI) from them newspapers and read them out in your class.
4. RTE is a boon to children. Explain.
5. Do you need any more rights? Why?
6. What information would you ask your Headmaster according to Right to Information Act?
7. How can you say that the Right to Information Act helps to face the corruption?

**Discussion :**

Collect the newspaper clippings of the recent raids by Anti Corruption Bureau (ACB) on corrupted officers and discuss them in the class room.

SCERT, TELANGANA

సౌకర్యాలున్నాయని కల్పించటం వంటి పనులను ప్రభుత్వం చేయాలి. పేద పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడవలెను. చదువు పిల్లలను కేంద్రంగా చేసుకుని కృత్యాల ద్వారా, అన్వేషణ, పరిశోధన, ఆవిష్కరణ పద్ధతుల ద్వారా సాగాలని చట్టం చెబుతోంది. పిల్లలు మాతృభాషలో చదువు నేర్చుకోవాలని, వాళ్ళు భయం, విచారం, ఆందోళనలు లేకుండా తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని కూడా చట్టం చెబుతోంది.

పరిసర ప్రాంతాలలో పాఠశాలలు అందుబాటులో లేకపోయినా, పాఠశాలల్లో బోధనకు తగినంతమంది టీచర్లు లేకపోయినా, బోధన-అభ్యసన పరికరాలు తగినన్ని అందుబాటులో లేకపోయినా, పిల్లలను కొట్టినా, భయభ్రాంతుల్ని చేసినా ఇటువంటి సందర్భాలలో అధికారుల పై పిల్లలు లేదా పెద్దవాళ్ళు ఫిర్యాదు చేయవచ్చు.

- మీ బడి ఈ ప్రమాణాలకనుగుణంగా ఉందా?
- అవసరమైతే మీ బడి పనితీరుపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలుసుకోండి.

## కీలకపదాలు

1. మానవ హక్కులు    2. సమాచార హక్కు చట్టం    3. విద్యాహక్కు చట్టం    4. స్పృహ

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి

K9B4J1

1. తప్పు వాక్యాలను సరిదిద్దండి.
   అ) ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలి.
   ఆ) పథకాల అమలును కేవలం ఎన్నికైన ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించేలా ప్రజలు చూడాలి.
   ఇ) సమాచార అధికారులు చట్టం పట్టనంత కాలం సమాచారాన్ని వెల్లడి చేయకుండా ఉండవచ్చు.
   ఈ) వివిధ పత్రాలు చూడటం ద్వారా కార్యక్రమాలు అవినీతి లేకుండా జరుగుతున్నాయని గుర్తించవచ్చు.
2. "అవినీతిని ఎదుర్కోవటానికి సమాచారం అవసరం" శీర్షిక కింద గల పేరా చదివి దిగువ ప్రశ్నకు జవాబివ్వండి.
   అ) మీ ప్రాంతంలోని ఒక ప్రభుత్వ కార్యక్రమం అమలుతీరును పరిశీలించి నివేదికను తయారు చేయండి.
3. సమాచార హక్కు చట్టం (స.హ.చ.) ద్వారా సాధించిన విజయాలను వార్తాపత్రికల నుండి సేకరించి మీ తరగతిలో చర్చించండి.
4. విద్యాహక్కు చట్టం బాలలకు వరం వంటిది. వివరించండి.
5. మీకు ఇంకా ఏవైనా హక్కులు అవసరమని భావిస్తున్నారా? ఎందుకు?
6. సమాచార హక్కు చట్టం ప్రకారం మీ పాఠశాల గురించి ప్రధానోపాధ్యాయుడిని ఏ సమాచారం అడుగుతావు?
7. అవినీతిని ఎదుర్కోవడానికి సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందని ఎలా చెప్పగలవు?

**చర్చ :**

ఇటీవల కాలంలో అవినీతి నిరోధక శాఖ (Anti Corruption Bureau) వారి దాడిలో అవినీతి అధికారులను గురించి వచ్చిన వార్తా పత్రికల కటింగ్స్ సేకరించి తరగతి గదిలో వాటిపై చర్చించండి.

SCERT, TELANGANA

CHAPTER 19

# Social and Religious Reform Movements

Y1Y6J2

The Indians through means of social reform have been correcting the orthodoxy and updating their perceptive world throughout history. They continue to imbibe new forms of knowledge from various ideas and practices which came to India and made them part of their cultural make up and social setting.

You may recall the main aspects of the Bhakti movement you read about in Class VII? You may remember that *Bhakti* saints criticised orthodoxy among both Hindus and Muslims and pointed out the oneness of God and equality of all human beings. These ideas were further strengthened in the 18$^{th}$ and 19$^{th}$ centuries.

## Christian Missionaries and Oriental Scholars

Many Christian missionaries came to India along with the European companies to preach Christianity in India. They severely criticised the existing religious practices and beliefs and tried to persuade people to adopt Christianity. At the same time, they also established many educational institutions, hospitals and charity services to serve the poor and needy. This helped in spreading many new ideas among the people.

Soon, a lively debate ensued between the missionaries and the leaders of Hinduism and Islam as each tried to defend their own religious ideas. Such debates helped people not only to understand each others ideas but also encouraged them to enquire into the original and basic tenets of their own religions.

Several European scholars studied the ancient literature of India, translated them and published them as books. Since they not only studied books of the eastern countries but, were also influenced by them therefore they were called 'Orientalists'. Now, these books are available for all to study.




*William Jones* *Max Mueller*
*Orientalists, who translated the Sanskrit works into English*

As the ancient Sanskrit, Tamil, Telugu, Persian and Arabic books got translated into European languages; the rich and diverse cultural heritage of the country was recognized by all. This enabled the people to reinterpret their own religions better with the help of these new ideas.

The Europeans introduced printing press in India. It made the appearance of many newspapers and magazines possible. Books were also published in different Indian languages. This made books accessible to a large number of people at a very low cost. People could now carry on debates and discussions through these newspapers, magazines and books and easily reach out to a large number of people.

SCERT, TELANGANA

పాఠం 19

# సాంఘిక, మత సంస్కరణోద్యమాలు

G6H1P2

భారతీయులు సంస్కరణల ద్వారా అన్ని యుగాల్లోనూ తమ మూఢాచారాలను మార్చుకుంటూ వచ్చారు. ప్రపంచం వల్ల తమ అభిప్రాయాలను మెరుగుపరుచుకుంటూ వచ్చారు. వివిధ దేశాలనుంచి భారతదేశంలోకి వచ్చిన రకరకాల ఆలోచనలు, భావనల నుంచి వాళ్ళు కొత్త జ్ఞానాన్ని అలవర్చుకొన్నారు. వాటిని తమ సొంత ధార్మిక, సామాజిక జీవితాలలో భాగంగా మలుచుకున్నారు.

ఏడవ తరగతిలో మీరు చదివిన భక్తి ఉద్యమంలోని ముఖ్య అంశాలను గుర్తుకు తెచ్చుకోండి. హిందువులు, ముస్లింలలోని సాంప్రదాయాల్ని విమర్శిస్తూ భక్తి సాధువులు దేవుడు ఒక్కడేనని, మనుష్యులంతా సమానమని చాటారు. ఈ భావనలు 18, 19వ శతాబ్దాలలో మరింత బలపడ్డాయి.

## క్రైస్తవ ప్రచారకులు, ప్రాచ్య పండితులు

యూరోపియన్ కంపెనీలతో పాటు అనేకమంది క్రైస్తవ మతప్రచారకులు భారతదేశంలో క్రైస్తవ మతాన్ని బోధించటానికి వచ్చారు. అప్పటి స్థానిక మత ఆచారాలను, నమ్మకాలను వాళ్ళు తీవ్రంగా విమర్శించి క్రైస్తవ మతం గొప్పదని ప్రజలకు బోధించసాగారు. అదే సమయంలో వాళ్ళు అనేక విద్యాసంస్థలు, ఆసుపత్రులు నెలకొల్పారు. పేదలు, అవసరమున్న ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతో దాతృత్వ పనులు చేపట్టారు. ఇది ప్రజలలో కొత్త ఆలోచనలు రేకెత్తడానికి దోహదపడింది.

అనతికాలంలోనే ఈ మత ప్రచారకులకూ, హిందూ, ఇస్లాం మతనాయకులకూ మధ్య తమతమ మత భావనలను సమర్థించుకునే చర్చలు మొదలయ్యాయి. ఈ చర్చల వల్ల ప్రజలకు ఎదుటివాళ్ల ఆలోచనలు తెలియటమే కాకుండా తమతమ మతాలలోని మౌలిక సూత్రాలను తరచి చూసేలా చేసింది.

అనేక యూరోపియన్ పండితులు భారతదేశ ప్రాచీన సాహిత్యాన్ని చదివి, అనువదించి, పుస్తకాలుగా ప్రచురించారు. ప్రాచ్య దేశాల పుస్తకాలు చదవడమే కాకుండా వాటిచే ప్రభావితులైనందున వాళ్ళను 'ప్రాచ్యపండితులు' అన్నారు. ప్రస్తుతం ఈ పుస్తకాలు అందరూ చదువుకోటానికి అందుబాటులోకి వచ్చాయి.



విలియం జోన్స్



మాక్స్ ముల్లర్

సంస్కృత గ్రంథాలను ఆంగ్లంలోకి అనువదించిన ప్రాచ్య పండితులు

సంస్కృత, తమిళ, తెలుగు, పర్షియన్, అరబిక్ పురాతన పుస్తకాలు ఇతర భాషలలోకి అనువదించడంతో దేశ సంపదను, వైవిధ్యభరిత సాంస్కృతిక వారసత్వాన్ని అందరూ గుర్తించారు. వారి మతాలలోని తమ భావనలను కొత్తగా వ్యాఖ్యానించటానికి వీలు కలిగింది.

యూరోపియన్లు భారతదేశంలో అచ్చు యంత్రాన్ని ప్రవేశపెట్టారు. దీనివల్ల అనేక వార్తాపత్రికలు, ఇతర పత్రికలు ప్రచురించబడ్డాయి. అనేక భారతీయ భాషలలో సొంతం పుస్తకాలు ప్రచురితమయ్యాయి. దీని ఫలితంగా అనేకమందికి చాలా తక్కువ ధరకు పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ వార్తాపత్రికలు, పుస్తకాలు ప్రజలలో చర్చలకు, వాదోపవాదాలకు దోహదపడ్డాయి. పత్రికలు, పుస్తకాలు ఆధునిక సంస్కృతి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

SCERT, TELANGANA

## *Brahma Samaj* and the Religious Movements of Bengal


*Raja Rammohan Roy*

Raja Rammohan Roy was born in Bengal in 1772. He was a great scholar of Sanskrit, Persian and English language and also knew Arabic, Latin and Greek.

He also studied several religious philosophies like Hinduism, Islam, Christianity and Sufism. Having studied various religious books, he was convinced that there is only one God and that worshipping of idols and making sacrifices were incorrect. He was convinced that all great religions had the same common beliefs and it was incorrect to criticise the religions practiced by others. He also believed that we should accept a religious belief only if it is rational and if it is beneficial to people. He rejected the authority of priests and called upon the people to study the original books of their religions. He published his ideas in magazines and books using the new technology of printing to reach out to the maximum number of people.

In 1828, Rammohan Roy founded the *Brahma Samaj* - an assembly of all those who believed in a universal religion based on the principle of One Supreme God. After the death of Rammohan Roy in 1833, the Brahmo movement was led by Devendranath Tagore and Keshav Chandra Sen. They popularised their ideas by giving lectures all over India.

Keshav Sen's tour of Maharashtra led to the foundation of *Prarthana Samaj* in Bombay in 1867. It was started by R. G. Bhandarkar, a famous scholar and M. G. Ranade with ideas similar, to *Brahma Samaj*. Sen also had a major influence upon Kandukuri Veere-salingam in Andhra who started a reform movement in South India. Veeresalingam founded *Brahma Samaj*. He concentrated all his efforts and energies on issues like widow remarriage and abolition of child marriage. He was a strong advocate of women's education which was forbidden in those days.


*Kandukuri Veeresalingam*

However, differences arose among the members of the Brahma Samaj and they broke into smaller organizations often quarrelling with each other.

Keshav Sen eventually became a disciple of Ramakrishna Paramahamsa who preached ardent devotion to goddess Kali.


*Ramakrishna Paramahamsa*

Swami Vivekananda was also a disciple of Ramakrishna and he set up the Ramakrishna Mission with two objectives - to revive a reformed Hindu religion and to engage in social work and social service for national reconstruction.

He believed that Hindu religion was superior to all others. He emphasized on the teachings of Upanishadas which were being translated and printed in large numbers.


*Swami Vivekananda*

SCERT, TELANGANA

## బ్రహ్మసమాజం, బెంగాల్‌లో మతపర ఉద్యమాలు



రాజా రామమోహన్ రాయ్

రాజా రామమోహన్ రాయ్ బెంగాల్‌లో 1772లో పుట్టాడు. అతడు సంస్కృతం, పర్షియన్, ఇంగ్లీషు భాషలలో పండితుడు. అతడికి అరబిక్, లాటిన్, గ్రీకు భాషలు కూడ తెలుసు.

అతడు హిందూ, ఇస్లాం, క్రైస్తవ, సూఫీ వంటి అనేక మత సిద్ధాంతాలను చదివాడు. అనేక పుస్తకాలు చదవటం వల్ల అతడికి దేవుడు ఒక్కడే అన్న నమ్మకం కలిగింది. విగ్రహారాధన, బలులు ఇవ్వటం సరికాదని అతడికి అనిపించింది. అన్ని ప్రముఖ మతాలు ఒకే నమ్మకాలు కలిగి ఉన్నాయని, ఇతరుల మతాలను విమర్శించటం సరికాదని అతడు భావించాడు. హేతుబద్ధంగా ఉన్నప్పుడు, ప్రజలకు ప్రయోజనకరంగా ఉన్నప్పుడు మాత్రమే మత భావనలను అంగీకరించాలని కూడా అతడు భావించాడు. పూజారుల ఆధిపత్యాన్ని తిరస్కరించి తమ మతంలోని మూల గ్రంథాలను చదవమని ప్రజలను అతడు కోరాడు. ముద్రణలోని కొత్త సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకుని అధిక సంఖ్యలో ప్రజలకు చేరటానికి అతడు తన భావాలను పత్రికల్లో, పుస్తకాలుగా ప్రచురించాడు.

1828లో రామమోహన్ రాయ్ బ్రహ్మ సమాజాన్ని ఏర్పాటు చేశాడు. దేవుడు ఒక్కడే అన్న సిద్ధాంతంపై ఆధారపడిన విశ్వజనీన మతంలో నమ్మకమున్న వాళ్లందరితో కలిసి దీనిని స్థాపించాడు. 1833లో రామమోహన్ రాయ్ చనిపోయిన తరువాత ఈ ఉద్యమానికి దేవేంద్రనాథ్ టాగూర్, కేశవ చంద్రసేన్ వంటి వాళ్లు నాయకత్వం వహించారు. వీళ్లు దేశమంతటా తిరుగుతూ, ఉపన్యాసాలు ఇస్తూ తమ భావాలను ప్రచారం చేశారు.



కందుకూరి వీరేశలింగం

కేశవ సేన్ మహారాష్ట్రలో తిరుగుతూ ఉపన్యసించిన ఫలితంగా 1867లో బొంబాయిలో ప్రార్థనా సమాజం ఏర్పడింది. బ్రహ్మ సమాజం లాంటి భావనలు ఉన్న దీనిని ఆర్.జి. భండార్కర్, ఎం.జి. రనడేలు స్థాపించారు. దక్షిణ భారతదేశంలో సంస్కరణ ఉద్యమాన్ని ప్రారంభించిన కందుకూరి వీరేశలింగంపైన కూడా సేన్ ప్రభావం చాలా ఉంది. వీరేశలింగం ఆంధ్ర ప్రదేశ్‌లో బ్రహ్మ సమాజాన్ని స్థాపించాడు. అతడు తన పూర్తి శక్తి సామర్థ్యాలను వితంతువుల పునర్వివాహానికీ, బాల్య వివాహాల నిషేధానికి ధారపోశాడు. ఆ రోజుల్లో నిషిద్ధమైన మహిళల చదువు కోసం అతడు పోరాడాడు.



రామకృష్ణ పరమహంస

అయితే బ్రహ్మ సమాజంలో భిన్నాభిప్రాయాలు ఏర్పడి చిన్న చిన్న సంస్థలుగా విడిపోయింది. ఇవి తరచు ఒకదానితో ఒకటి ఘర్షణ పడుతుండేవి.

కేశవ సేన్ చివరికి కాళీమాత భక్తిని ప్రచారం చేసిన రామకృష్ణ పరమహంసకి శిష్యుడయ్యాడు.

స్వామి వివేకానంద కూడా రామకృష్ణ శిష్యుడే. అతడు రెండు లక్ష్యాలతో రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు – సంస్కరణలతో కూడిన హిందూమత పునరుద్ధరణ, జాతి పునఃనిర్మాణానికి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం.



స్వామి వివేకానంద

హిందూమతం ఇతర మతాలకంటే గొప్పదని వివేకానంద భావించాడు. అతడు ఉపనిషత్తుల బోధనలకు ప్రాధాన్యతను ఇచ్చాడు. ఇవి అనువాదం అయ్యి, పెద్ద సంఖ్యలో ముద్రింపబడ్డాయి.

At the same time, he wanted Hindu religion to get rid of ritualism, superstitions etc. and adopt some of the positive qualities of European culture like freedom and respect for women, work ethic, technology etc. He wanted the Mission to set up hospitals, schools, orphanages and also work to bring relief in times of floods and famines. He injected modernisation into our minds through religion.

- How do you think were the early reformers influenced by European culture and Christianity?
- In what way do you think did printing help in the spread of these new ideas?

## *Arya Samaj* in Punjab

Swami Dayananda Saraswati (1824-1883) was a social reformer who rejected the orthodox ritualistic Hinduism and became a wandering sanyasi.



*Swami Dayananda Saraswati*

He studied the Vedas and was convinced that they contained the true religion and he rejected all later additions to Hindu religion like many gods and goddesses, idol and temple worship and Brahmanic priesthood and caste system.

He advocated worship of one Supreme God through simple rituals and recitation of Vedic mantras. He rejected all the other religions as false religions and wanted Hindus who had converted to other religions to return to Hinduism based on the Vedas.

He set up *Arya Samaj* in 1875, to preach his ideas and also wrote a book, *Satyartha Prakash,* which was printed in large numbers and read widely by the educated class.

After his death in 1883, his followers in Punjab set up the Dayanand Anglo Vedic (DAV) School to educate children in modern subjects and at the same time, keep them in touch with their religion and culture. Some years later, there were differences within the *Arya Samaj* movement. Some people felt that they should only focus on teaching Vedic religion and not modern subjects and counter the influence of other religions. They set up Gurukul Kangri University in Haridwar.

- Compare the religious views of Rammohan Roy, Vivekananda and Dayananda and point out the similarities and differences among them.
- If you had to choose between a DAV school, Gurukul School and a government run school, which one would you prefer to go to and why?

## Reform and Education among Muslims

Just as the reformist Hindus had to struggle against the orthodox practices, so too reformist Muslims had to struggle against their orthodox religious practices. The suppression of the revolt of 1857 had created a lot of bitterness between Muslims and the British. Most Maulvis were opposed to English education as they felt that the teachings of modern science and philosophy were contrary to Islamic tenets.

SCERT TELANGANA

అదే సమయంలో హిందూమతం వైభవం, మహాభారతాలను చదివి పట్టి యూరోపియన్ సంస్కృతిలో మంచి అంశాలైన స్వేచ్ఛ, మహిళలపట్ల గౌరవం, సమానత్వం, సాంకేతిక విజ్ఞానం వంటి వాటిని అవలంబించాలని అతను కోరుకున్నాడు. ఆసుపత్రులు, పాఠశాలలు, అనాథ శరణాలయాలు వంటి వాటిని ఈ మిషన్ స్థాపించాలని, వరదలు, కరువులు వంటి కష్టకాలంలో సహాయ కార్యక్రమాలను అందించాలని అతను కోరుకున్నాడు. అతను ఆధునికీకరణను 'మతం' ద్వారా మన మనస్సులోకి చొప్పించాడు.

- రాంమోహన్ రాయ్, స్వామి వివేకానందల దృక్పథాలలో పోలికలు, భేదాలు ఏమిటి?
- యూరోపియన్ సంస్కృతి, క్రైస్తవ మతం పట్ల తొలితరం సంస్కర్తలు ఏ విధంగా ప్రభావితమయ్యారు?
- ఈ కొత్త భావాల వ్యాప్తిలో ముద్రణ ఏ విధంగా సహాయపడింది?

### పంజాబ్‌లో ఆర్యసమాజ్

స్వామి దయానంద సరస్వతి (1824-1883) ఒక సాంఘిక సంస్కర్త. అతను సనాతన సంప్రదాయాలతో కూడిన హిందూమతాన్ని తిరస్కరించి సన్యాసిగా మారి దేశమంతటా తిరిగాడు.


స్వామి దయానంద సరస్వతి

అతను వేదాలను చదివి నిజమైన మతం వాటిలోనే ఉందని నమ్మాడు. ఆ తరవాత హిందూ మతంలోకి వచ్చి చేరిన అనేక దేవుళ్ళు, దేవతలను, గుడులలో విగ్రహాల ఆరాధనను, బ్రాహ్మణ పూజారులను, కుల వ్యవస్థను అతడు తిరస్కరించాడు.

సాధారణ పూజా విధానాలతో, వేద మంత్రాలతో ఒక్కడే దేవుడిని పూజించాలని అతడు ప్రచారం చేశాడు. మిగిలిన అన్ని మతాలను అతడు తప్పు మతాలుగా తిరస్కరించి ఇతర మతాలకు మారిన హిందువులు వేదాల ఆధారంగా ఉన్న హిందూమతంలోకి తిరిగి రావాలని భావించాడు.

ఈ భావాల ప్రచారానికి అతడు 1875లో ఆర్యసమాజాన్ని స్థాపించాడు, 'సత్యార్థ ప్రకాశ్' అన్న పుస్తకాన్ని రాశాడు. ఈ పుస్తకం అధిక సంఖ్యలో ముద్రితమయ్యింది. విద్యావంతులలో చాలామంది దీనిని చదివారు.

1883లో అతను చనిపోయిన తరువాత అతడి అనుచరులు పంజాబ్‌లో దయానంద్ ఆంగ్లో వేదిక్ (DAV) పాఠశాలను స్థాపించారు. పిల్లలకు ఆధునిక విషయాలు నేర్పుతూనే వారి మతం, సంస్కృతి గురించి తెలియచేయటం ఈ పాఠశాల ఉద్దేశం. కొన్ని సంవత్సరాల తరవాత ఆర్యసమాజ్ ఉద్యమంలోనూ అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి. ఆధునిక విషయాలు కాకుండా వేద మతాన్ని మాత్రమే బోధిస్తూ ఇతర మతాల ప్రభావాలను తిప్పికొట్టాలని కొంతమంది భావించారు. వీళ్ళు హరిద్వార్‌లో గురుకుల కాంగ్రి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు.

- రాంమోహన్ రాయ్, వివేకానంద, దయానందల మత దృక్పథాలను పోల్చి వాటి మధ్య తేడాలు, పోలికలను ఎత్తి చూపండి.
- మీరు DAV పాఠశాల, గురుకుల పాఠశాల, ప్రభుత్వం నడిపే పాఠశాలల్లో ఒక దానిని ఎంచుకోవాల్సి వస్తే దేనిని ఎంచుకుంటారు? కారణాలు తెల్పండి.

### ముస్లింలలో సంస్కరణలు, విద్య

సంస్కరణవాద హిందువులు సనాతనవాదులతో ఘర్షణ పడాల్సివచ్చినట్లే సంస్కరణవాద ముస్లింలు కూడా వారి సనాతన మతాచారాలతో తలపడాల్సి వచ్చింది. 1857 తిరుగుబాటు అణచివేత ముస్లింలు ఆంగ్లేయుల మధ్య తీవ్ర విభేదాలు సృష్టించింది. ఇస్లామిక్ సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయి కాబట్టి ఆధునిక విజ్ఞాన శాస్త్రం, తత్వశాస్త్రాలను బోధించే ఇంగ్లీషు విద్యను చాలా మంది మౌల్వీలు తిరస్కరించారు.

SCERT TELANGANA

However, many Muslims like Sir Syed Ahmed Khan (1817-1898) were convinced that the bitterness between Muslims and the British must end. They believed that, in order to progress, Muslims should participate in government and get larger share in Government jobs.

This was possible only through modern education. Sir Syed tried to modernize Muslim community and propagated his ideas through his writings in a journal.


*Sir Syed Ahmed Khan*

Sir Syed started the Aligarh Movement for the spread of modern education and social reforms among the Muslims. He was in favour of women's education and the abolition of *purdah*. He wanted to interpret Islam and bridge the gap between religion, modern science and philosophy. In 1864, Sir Syed promoted a scientific society which translated many scientific works into Urdu and published them. His greatest achievement was the establishment of the Mohammedan Anglo Oriental (MAO) College at Aligarh in 1875. It sought to teach English and science but in an Islamic atmosphere. In course of time, this became the most important educational institution for Indian Muslims. It later developed into the Aligarh Muslim University. You may notice both the DAV and MAO institutions through teaching their respective religions updated their respective communities in knowledge suitable to the changed needs.

- You may have noticed that all the reformers tried to reinterpret the ancient religious books in order to defend their reformist ideas. Look at the examples of all the major reformers and see how they did this.
- Why do you think was there bitterness between Muslims and the British after 1857?
- Do you see any similarity between the DAV schools and the MAO college?
- Do you find any religious idea advocated by the above reformers which was not part of the *Bhakti* Movement?

## Social Reforms and Women

Nowadays, most girls from middle class families go to school, and often study along with boys. On growing up, many of them go to colleges and universities and take up jobs. Women are free to pursue different kinds of careers just like men. They can travel to distant places and take up work.

According to law, if they are adults, they can marry anyone they like, from any caste and community, or not marry at all and widows can remarry too. All women, like all men, can vote and stand for elections and take part in public life. Even though women still face discrimination, they can fight against it and assert their rights.

Two hundred years ago things were very different. Most children were married off at an early age of five or six years. Both Hindu and Muslim men could marry more than one woman.

SCERT, TELANGANA

అయితే సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ (1817–1898) వంటి అనేక ముస్లింలు, ముస్లింలకూ బ్రిటిషువాళ్ళకూ మధ్య శత్రుత్వం అంతం కావాలని భావించారు. ప్రగతి సాధించటానికి ముస్లింలు ప్రభుత్వంలో పాల్గొంటూ ప్రభుత్వ ఉద్యోగాలలో పెద్ద వాటా పొందాలని భావించారు.

ఆధునిక విద్య ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుంది. ముస్లిం ప్రజలు ఆధునికీకరణ చెందటానికి సర్ సయ్యద్ కృషి చేశాడు. ఒక పత్రికలో రచనల ద్వారా అతడు తన భావాలను ప్రచారం చేశాడు.


సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్

ముస్లింలలో సాంఘిక సంస్కరణలకు, ఆధునిక విద్యా వ్యాప్తికి సర్ సయ్యద్ అలీగఢ్ ఉద్యమాన్ని ప్రారంభించాడు. మహిళలు చదువుకోవాలని, పరదాను రద్దు చేయాలని అతడు భావించాడు. ఇస్లాంని పునఃవ్యాఖ్యానించి మానవీయ, ఆధునిక విజ్ఞానశాస్త్రం, తత్వశాస్త్రాలకూ మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చాలని అనుకున్నాడు. 1864లో సర్ సయ్యద్ ఒక విజ్ఞానశాస్త్ర సంఘాన్ని ఏర్పాటు చేశాడు. అనేక విజ్ఞానశాస్త్ర ప్రచురణలను ఈ సంఘం ఉర్దూలోకి అనువదించి, ప్రచురించింది. 1875లో అలీగఢ్‌లో మహమ్మడన్ ఆంగ్లో ఓరియంటల్ (MAO) కళాశాలను స్థాపించటం అతడు చేసిన వాటిల్లో ప్రముఖమైనది. ఇది ఇస్లామిక్ వాతావరణంలో ఆంగ్లము, విజ్ఞానశాస్త్రాలను బోధించటానికి ప్రయత్నించింది. కాలక్రమంలో ఇది భారతీయ ముస్లింలకు అత్యంత ప్రధానమైన విద్యాసంస్థగా ఎదిగింది. ఆ తరువాత ఇది అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం అయ్యింది. DAV, MAO సంస్థలు వారి, వారి మత బోధలతో మారిన అవసరాలకు అనుగుణమైన జ్ఞానాన్ని అందించి వారి సమాజాన్ని ఆధునికీకరించాయి.

- తమ సంస్కరణ భావాలను సమర్థించుకోటానికి సంస్కర్తలందరూ తమ తమ ప్రాచీన మత గ్రంథాలను కొత్త కోణంలో చూడటానికి ప్రయత్నించారన్న విషయాన్ని మీరు గమనించి ఉంటారు. ప్రముఖ సంస్కర్తల ఉదాహరణలను చూసి వీరిని వాళ్ళు ఎలా చేశారో తెలుసుకోండి.
- 1857 తరువాత ముస్లింలు – బ్రిటిషు మధ్య శత్రుత్వం ఎందుకు ఏర్పడింది?
- DAV పాఠశాలలు, MAO కళాశాల మధ్య ఏమైనా పోలికలు ఉన్నాయా?
- భక్తి ఉద్యమంలో భాగంగా మత భావనలను మన పెద్ద సంస్కర్తలు ప్రచారం చేశారా?

## సాంఘిక సంస్కరణలు, మహిళలు

ప్రస్తుతం మధ్యతరగతికి చెందిన అనేకమంది ఆడపిల్లలు బడికి వెళుతూ మగ పిల్లలతో పాటు చదువుకుంటున్నారు. ఆ తరువాత వాళ్ళల్లో చాలామంది కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదివి, ఉద్యోగాలు చేస్తున్నారు. మగవాళ్ళలాగానే ఆడవాళ్ళకు కూడా రకరకాల ఉద్యోగాలను చేపట్టే స్వేచ్ఛ ఉందని భావిస్తాము. వాళ్ళు దూరప్రాంతాలకు కూడా వెళ్ళి ఉద్యోగాలు చేస్తున్నారు.

చట్టం ప్రకారం మహిళలు వయోజనులు (మేజరు) అయితే వాళ్ళకి ఇష్టమైన వాళ్ళను ఏ కులం నుంచి అయినా, ఏ మతం నుంచి అయినా పెళ్లి చేసుకోవచ్చు లేదా అసలు పెళ్లి చేసుకోకుండా ఉండవచ్చు. వితంతువులు మళ్లీ పెళ్లి చేసుకోవచ్చు. పురుషులందరిలాగానే మహిళలందరూ ఓటు వేయవచ్చు, ఎన్నికలలో పోటీ చేయవచ్చు, ప్రజా జీవనంలో పాల్గొనవచ్చు. మహిళలు ఇప్పటికీ వివక్షతను ఎదుర్కొంటున్నప్పటికీ దానికి వ్యతిరేకంగా వాళ్ళు పోరాడవచ్చు, తమ హక్కులను సాధించుకోవచ్చు.

రెండు వందల సంవత్సరాల క్రితం పరిస్థితులు చాలా భిన్నంగా ఉండేవి. చాలామంది పిల్లలకు అయిదు, ఆరు సంవత్సరాలకు పెళ్ళిళ్ళు జరిగిపోయేవి. హిందూ, ముస్లిం పురుషులు ఒకరికంటే ఎక్కువ భార్యలను కలిగి ఉండవచ్చు.

SCERT, TELANGANA

In some parts of the country, upper caste women were burnt along with the bodies of their dead husbands. This was called '*sati*'. The life of a widow who did not commit *sati* was one of hardship and ill treatment because people felt that such women were inauspicious and unprotected. They had to wear white saris and shave off their heads and not take part in auspicious activities. Women's right to property was also restricted. Besides, most women had virtually no access to education. In many parts of the country, people believed that if a woman was educated, she would not be stayed under the control of her husband or in-laws.

However, this was not the same for all the communities. Such treatment was more common in upper castes and powerful communities as compared to tribal societies and labouring communities.

### Minimum Age of Marriage

In 1846, a law was passed to disallow marriage of girls below ten years. In 1891, this was raised to 12 years. In 1929, through the Sharada Act, the minimum age was raised to 14 years. Finally, the limit was raised to 18 years for girls and 21 years for boys in 1978.

Reformers like Rammohan Roy wrote about the way women were forced to bear the burden of domestic work, confined to the home and the kitchen, and not allowed to move out and get educated. He began a campaign against the practice of *sati* and tried to show that the practice of widow burning had no sanction in ancient texts. By the early nineteenth century, many British officials had also begun to criticise Indian traditions and customs. They were willing to listen to Rammohan and *sati* was officially banned in 1829.

Another Bengali reformer, Ishwar Chandra Vidyasagar fought for remarriage of widows, especially child widows. Finally, a law was passed allowing widow remarriage in 1855. Vidyasagar also fought against child marriage and the practice of men marrying many girls (polygamy). He was deeply involved in the movement for education of girls and despite severe opposition helped setting up schools for girls.

An observer described the first widow remarriage celebrated in Calcutta in 1856.

*"I shall never forget the day. When Vidyasagar came with his friend, the bridegroom… the crowd of spectators was so great that there was not an inch of space… After the ceremony, it became the subject of discussion everywhere; in the bazaars and in the shops, in the streets, in the public squares, in students' hostels, in drawing rooms, and in distant village homes where even women earnestly discussed it among themselves."*

**Write a dialogue between supporters and opposers of widow remarriage.**

- Why do you think was it important to get the government to pass laws for social reform?

## Reform Movements in Nizam's Dominions

Nizam Dominions despite being a princely state under the British para-mountcy was influenced by the ongoing reform movements in the country. Social reformers like Mohib Hussain started a journal Mullim-e-Niswan for writing on women's issues.

SCERT, TELANGANA

దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఉన్నత కుల మహిళలను చనిపోయిన భర్త శవంతోపాటు సజీవంగా దహనం చేసేవారు. దీనిని 'సతి' అంటారు. సతీ సహగమనం చేయని వితంతువుల పరిస్థితి చాలా దారుణంగా ఉండేది. వాళ్లను చూడటం మంచి సూచకం కాదంటూ, రక్షణలేని కారణంగా వాళ్లను ఎన్నో రకాలుగా హింసించే వాళ్లు. వాళ్ల గుండు చేయించుకుని, తెల్లచీర కట్టుకోవాలని పట్టుబట్టే వాళ్లు. శుభకార్యాలలో పాల్గొననిచ్చే వాళ్లు కాదు. మహిళలకు ఆస్తి హక్కు కూడా ఉండేది కాదు. చాలామంది మహిళలకు చదువుకునే అవకాశం ఉండేది కాదు. దేశంలోని చాలా ప్రాంతాలలో ఆడపిల్ల చదువుకుంటే ఆమె భర్త, అత్తమామల ఆయుష్షులలో ఉండదని భావించేవాళ్లు.

అయితే అన్ని వర్గాల ప్రజలలో ఈ పరిస్థితి లేదు. ఇటువంటి పరిస్థితి ఎక్కువగా ఉన్నత కులాలలోనూ, బలమైన వర్గాలలోనూ ఉండేది. గిరిజన సమాజాలలో, శ్రామిక ప్రజలలో ఇది తక్కువ.

**వివాహానికి కనీస వయస్సు**

1846లో పది సంవత్సరాలలోపు ఆడపిల్లలకు పెళ్లి చేయటాన్ని నిషేధిస్తూ చట్టం చేశారు. 1891లో దీనిని 12 సంవత్సరాలకు పెంచారు. 1929లో శారదా చట్టం ద్వారా వివాహానికి కనీస వయస్సును 14 సంవత్సరాలకు పెంచారు. ఈ పరిమితిని 1978లో ఆడపిల్లలకు 18 సంవత్సరాలకు, మగపిల్లలకు 21 సంవత్సరాలకు పెంచారు.

ఇంటి పనిభారం, ఇంటికి, వంటింటికి పరిమితం కావటం, బయటకు వెళ్లనివ్వక పోవటం, చదువుకోనివ్వక పోవటం వంటి మహిళా సమస్యల గురించి రాజా రామ్మోహన్ రాయ్ వంటి సంఘ సంస్కర్తలు రాశారు. ఆయన 'సతి'కి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. మత గ్రంథాలలో వితంతువులను కాల్చి చంపటానికి ఎటువంటి ఆధారం లేదని చూపటానికి ప్రయత్నించారు. 19వ శతాబ్దం ఆరంభం నాటికి బ్రిటిషు అధికారులలో చాలామంది కూడా భారతీయ సంప్రదాయాలు, ఆచారాలను విమర్శించసాగారు. రామ్మోహన్ రాయ్ వాదాన్ని వాళ్లు ఆలకించారు. ఈ విధంగా 1829లో సతి అధికారికంగా నిషేధించబడింది.

మరొక బెంగాలీ సంస్కర్త అయిన ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వితంతువుల, ప్రత్యేకించి బాలికా వితంతువుల పునర్వివాహానికి పోరాడాడు. చివరకు వితంతువుల పునర్వివాహాన్ని అనుమతిస్తూ 1856లో చట్టం చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, ఒక పురుషుడు అనేకమంది స్త్రీలను పెళ్లి చేసుకోవటానికి (బహుభార్యత్వానికి) వ్యతిరేకంగా కూడా విద్యాసాగర్ పోరాడాడు. బాలికల విద్య కోసం అతడు ఉద్యమించాడు, తీవ్ర వ్యతిరేకత ఎదురైనప్పటికీ అతడు బాలికల కోసం పాఠశాలలు నెలకొల్పాడు.

1856లో కలకత్తాలో జరిగిన మొదటి వితంతు పునర్వివాహాన్ని ఒక ప్రత్యక్షకుడు ఇలా వివరించాడు:

"ఆ రోజును నేను ఎన్నటికీ మరచిపోలేను. విద్యాసాగర్ తన మిత్రుడైన పెళ్లికొడుకుతోపాటు వచ్చుచున్నారు... ఇసుక వేస్తే రాలనంతగా సందర్శకులు గుమిగూడి ఉన్నారు... ఆ పెళ్లి జరిగిన తరువాత బజార్లలో, దుకాణాల్లో, వీధుల్లో, బహిరంగ ప్రదేశాల్లో, విద్యార్థుల వసతిగృహాల్లో, ఇళ్లల్లో, మారుమూల గ్రామాల్లో – అంతటా, అందరి నోటా ఇదే చర్చ. మహిళలు కూడా ఈ విషయం గురించి తీవ్రంగా చర్చించారు."

**వితంతు పునర్వివాహాన్ని సమర్థించేవాళ్లు, వ్యతిరేకించే వాళ్ల మధ్య సంభాషణను ఊహించి రాయండి.**

- సంఘ సంస్కరణ కోసం ప్రభుత్వం చట్టాలు చేయటం ఎందుకు ముఖ్యమయ్యింది?

**నిజాం ప్రాంతంలో సంస్కరణ ఉద్యమాలు :**

బ్రిటిష్ పర్యవేక్షణలో నిజాం ప్రాంతం చాలవరకు పాలనలో ఉన్నప్పటికీ దేశంలోని సంస్కరణ ఉద్యమాలతో ఇది ప్రభావితం అయ్యింది. మహిళల అంశాల గురించి రాయటానికి ముహిబ్ హుస్సేన్ వంటి సంఘసంస్కర్తలు ముఅల్లిం-ఎ-నిస్వాన్ అనే పత్రికను ప్రారంభించారు.

SCERT, TELANGANA

He advocated education for women and took stand against the pardah system. He was concerned about pardah that was confined to royal household earlier was spreading to Muslims of lower orders. His couplets were full of reformist fervor and criticism of traditions.

*" Our nation is most conservative and adament in nature. It adheres to the oldest customs and habits".*

Further advocated Sufi tradition of unity.

*" O Mohib, Those people, who work for disunity between Hindus and Muslims.*

*Are more dangerous than the deadly snakes".*

You would have noticed in the above description that most of the people who fought for the rights of women were men. At that time, very few women were educated and were not in a position to participate in public activities. We shall now read about some outstanding courageous women who fought for the rights of women in such conditions.

## Women Reformers

### Savitribai Jyotirao Phule (1831–1897)

Savitribai Phule, along with her husband Jyotiba Phule, played an important role in improving women's conditions in Maharashtra.

Jyotiba set up a school for girls of 'untouchable' castes in 1848 in Pune. He trained Savitribai to become the first woman teacher.



*Savitribai Phule*

Despite facing severe opposition for educating lower caste girls, Savitribai continued to teach. After the death of Jyotirao Phule, Savitribai took over the responsibility of *Satya Shodhak Samaj*. She presided over meetings and guided workers. Savitribai worked relentlessly for the victims of plague, and organized camps for poor children. It is said that she used to feed two thousand children everyday during the epidemic.

Isn't a woman's life as dear to her as yours is to you? … once a woman's husband has died, … what's in store for her? The barber comes to shave all the curls and hair off her head, just to cool your eyes. … She is shut out from going to weddings, receptions and other auspicious occasions that married women go to. And why all these restrictions? Because her husband has died. She is unlucky: ill fate is written on her forehead. Her face is not to be seen, it's a bad omen.

**- Tarabai Shinde, *Stripurush Tulna*, 1882 (Tarabai was an associate of Savitribai Phule)**

### Pandita Ramabai Saraswati (1858–1922)

Ramabai was born in Maharashtra and her father educated her in Sanskrit scriptures despite orthodox opposition. After the death of her father, Ramabai and her brother wandered all over India including Kolkata in Bengal.



*Pandita Ramabai Saraswati*

SCERT, TELANGANA

మహిళలు చదువుకోవాలని అతడు ప్రచారం చేస్తున్నాడు. పరదా వ్యవస్థను వ్యతిరేకించాడు. ఒకప్పుడు రాచరిక కుటుంబాలకు పరిమితమైన పరదా వ్యవస్థ ఇతర వర్గాలకు కూడా విస్తరించటం ఆతనికి ఆందోళన కలిగించింది. అతడు రాసిన ద్విపద కవితలు మూడు సాంప్రదాయాలను విమర్శిస్తూ, సంస్కరణ స్ఫూర్తితో ఉంటవి.

"మన దేశం ఎంతో సాంప్రదాయ బద్ధమైనది, ఎటువంటి స్వభావం కలది, అత్యంత పురాతన సంప్రదాయాలు, ఆచారాలకు ఇంకా అంటి పెట్టుకుని ఉంది".

అంతేకాకుండా అతడు సూఫీ సాంప్రదాయమైన ఐక్యతను ప్రోత్సహించాడు.

"ఓ యాహూ, హిందు-ముస్లిముల ప్రాపంచిక కృషి చేసినట్లు. అత్యంత విషపూరితమైన పాములకంటే ప్రమాదకరమైనవాళ్ళు".

పైన పేర్కొన్న వాటిల్లో మహిళల హక్కుల కోసం పోరాడిన వాళ్ళల్లో ఎక్కువగా పురుషులే ఉన్నారని గమనించి ఉంటారు. ఆ సమయంలో చాలా తక్కువమంది మహిళలు చదువుకుని ఉండటం, ప్రజా కార్యక్రమాలలో మహిళలు భాగస్వాములయ్యే అవకాశం లేకపోవటం వల్ల ఈ పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితిలో స్వతం మహిళల హక్కుల కోసం పోరాడిన కొంతమంది సాహస మహిళామణుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### మహిళా సంస్కర్తలు

### సావిత్రిబాయి జ్యోతిరావు ఫూలే (1831-1897)

మహారాష్ట్రలో మహిళల హక్కులను సాధించటంలో భర్త జ్యోతిబా ఫూలేతోపాటు సావిత్రిబాయి ఫూలే ముఖ్యమైన పాత్ర పోషించింది.


సావిత్రిబాయి ఫూలే

1848లో పూణేలో 'అంటరాని' కులాల బాలికల కోసం జ్యోతిబా ఒక పాఠశాల స్థాపించాడు. సావిత్రిబాయికి శిక్షణనిచ్చి మొదటి మహిళా ఉపాధ్యాయినిగా చేశాడు.

కింది కులాల బాలికలకు చదువు చెప్పటంపట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ సావిత్రిబాయి దానిని కొనసాగించింది. జ్యోతిరావు ఫూలే చనిపోయిన తరువాత 'సత్య శోధక్ సమాజ్' బాధ్యతలను సావిత్రిబాయి చేపట్టింది. ఆమె సమావేశాలకు అధ్యక్షత వహించి, కార్యకర్తలకు మార్గదర్శకం చేసింది. ప్లేగు మహమ్మారి బారిన పడిన ప్రజల కోసం సావిత్రిబాయి అవిశ్రాంతంగా పని చేసింది, పేద పిల్లల కోసం శిబిరాలు నిర్వహించింది. ఈ మహమ్మారి కాలంలో ఆమె ప్రతి రోజూ రెండు వేలమంది పిల్లలకి అన్నం పెట్టింది.

> మీకు మీ ప్రాణంమీద ఎంత ప్రేమో మహిళలకు కూడా అలా ఉండదా?... ఒక స్త్రీ భర్త చనిపోతే... ఆమెకి జీవితంలో ఏం మిగిలి ఉంది? మంగలి వచ్చి మీ కళ్ళు చల్లబడటానికి ఆమె కురులు, జుత్తు పూర్తిగా తొలగిస్తాడు... ఆమె పెళ్ళిళ్లకు, శుభకార్యాలకు, సుమంగళులైన ఇతర మహిళల వలె కార్యక్రమాలకు వెళ్లకూడదు. ఈ నిషేధాలన్నీ ఎందుకు? ఆమె భర్త చనిపోయినందుకు. ఆమె దురదృష్టవంతురాలు: ఆమె నుదుటి మీద కష్టాలు రాసి ఉన్నాయి. ఆమె దుశ్శకునం, ఆమె ముఖమే చూడకూడదు.
>
> – తారాబాయి షిండే
>
> స్త్రీ పురుష్ తులనా, 1882
>
> (సావిత్రిబాయి ఫూలేతో కలిసి తారాబాయి పనిచేసింది)

### పండిత రమాబాయి సరస్వతి (1858-1922)


పండిత రమాబాయి సరస్వతి

రమాబాయి మహారాష్ట్రలో జన్మించింది. సనాతనులు వ్యతిరేకించినప్పటికీ ఆమె తండ్రి ఆమెకు సంస్కృత గ్రంథాలు బోధించాడు. తండ్రి చనిపోయిన తరువాత సోదరునితో కలిసి రమాబాయి దేశమంతా తిరిగింది. బంగాల్‌లోని కోల్‌కతాకి కూడా వెళ్ళింది.

SCERT TELANGANA

She came to be known as Pandita Ramabai Saraswati in recognition of her learning.

> "Men behave with us women like they behave towards animals. When we make efforts to improve our situation, it is said that we are revolting against men and that it is a sin. In fact, the biggest sin is to endure the ill deeds and not oppose them" Ramabai Saraswati.

Ramabai devoted her entire life to helping women, especially widows. She travelled alone to England and America to learn about women's organisations. On her return to India, she started an *ashram* and school known as *Sharada Sadan* in Mumbai to educate widows. Women were taught many kinds of skills and vocations at this school so that they could stand on their own feet. It also provided housing, education, vocational training and medical services for many needy groups including widows, orphans and the blind. She often said that women bear everything silently because they have to depend on men and unless they became self-supporting they cannot assert their rights.

## Education among Muslim women

From the early twentieth century, Muslim women like the Begums of Bhopal played a notable role in promoting education among women. Another remarkable woman, Begum Rokeya Sakhawat Hossain started schools for Muslim girls in Patna and Calcutta. She was a fearless critic of conservative ideas, arguing that religious leaders of every faith accorded an inferior place to women.

As a result of the efforts of these social reformers, schools and colleges were opened for girls and many of them even became doctors and teachers.

However, there were many people who strongly resisted these efforts to spread education among girls. They felt that if girls became educated, they would not remain under the control of their husbands and would not do household duties. Parents who were courageous enough to send their daughters to school were socially boycotted. Nevertheless, many families began opting for social change and slowly, girls began to study in schools and colleges.

- Do you think equal importance is given to the education of girls today or the girls still face discrimination?
- What problems do girls face in getting educated which boys do not face?
- To what extent has the treatment of widows changed today?
- Do dalit girls and Muslim girls face special problems in education even today?

## Social Reforms - Caste System

You have read about caste discrimination in the previous classes. The upper castes like Brahmins and *kshatriyas* treated the labouring groups at the bottom of the society as *shudras* or "untouchables". They were not allowed to enter temples, draw water from the wells used by the upper castes, to learn to read or write or study scriptures. They were seen as inferior human beings whose only work was serving the upper castes. Rulers of those times enforced such caste discrimination by punishing those who did not follow the caste norms.

SCERT, TELANGANA

ఆమె పాండిత్యానికి గుర్తింపుగా ఆమె పండిత రమాబాయి సరస్వతిగా పిలువబడేది.

"పశువులతో ప్రవర్తించినట్లు పురుషులు స్త్రీలతో ప్రవర్తిస్తారు. మా పరిస్థితిని మెరుగుపరుచుకోటానికి ప్రయత్నిస్తుంటే మేం పురుషులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్నామని, అది పాపమని అంటారు. మగవాళ్ళ దుష్కార్యాలను చూస్తూ వాటిని వ్యతిరేకించకపోవటమే పెద్దపాపం." అన్నారు రమాబాయి.

మహిళలకు, ప్రత్యేకించి వితంతువులకు సహాయపడటానికి రమాబాయి తన జీవితమంతా అంకితం చేసింది. ఇంగ్లాండ్, అమెరికా దేశాల మహిళా సంఘాల గురించి తెలుసుకోటానికి ఆమె ఒంటరిగా ఆ దేశాలకు వెళ్ళింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తరవాత ఆమె వితంతువులకు విద్యావకాశాలను కల్పించటానికి ముంబయిలో శారదా సదన్ అన్న పాఠశాలను, ఆశ్రమాన్ని స్థాపించింది. ఈ పాఠశాలలో మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడేలా అనేక వృత్తి విద్యలు, నైపుణ్యాలు నేర్పించేవాళ్ళు. ఈ ఆశ్రమం వితంతువులు, అనాథలు, అంధుల మొదలైన వాళ్ళకి వసతి సౌకర్యంతోపాటు చదువు, వృత్తి విద్య, వైద్య సేవలు అందించేది. పురుషులపై ఆధారపడి ఉంటూ కాబట్టి మహిళలు ఎన్నో బాధలను మౌనంగా భరించాల్సి వస్తుందని, సొంత సంపాదన ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలుగుతారని ఆమె తరచూ అంటూ ఉండేది.

## ముస్లిం మహిళలలో చదువు

ఇరవయ్యవ శతాబ్దం ఆరంభం నుంచి భోపాల్‌కి చెందిన బేగంలు ముస్లిం మహిళల్లో విద్యావ్యాప్తికి కృషి చేశారు. పాట్నా, కోల్‌కతాలలో ముస్లిం బాలికలకు బేగం రోకియా సఖావత్ హుస్సేన్ పాఠశాలలు ప్రారంభించారు. అప్పటి మత నాయకులు మహిళలకు తక్కువ స్థానాన్ని ఇస్తారని వాదిస్తూ సనాతన భావాలను నిర్భయంగా విమర్శిస్తూ ఉండేది.

ఈ సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా బాలికల కోసం పాఠశాలలు, కళాశాలలు స్థాపించారు. మహిళల్లో చాలామంది డాక్టర్లు, టీచర్లు కూడా అయ్యారు.

అయితే, మహిళల్లో విద్యావ్యాప్తిని బలంగా వ్యతిరేకించిన వాళ్ళు కూడా ఉన్నారు. ఆడపిల్లలకు చదువు వస్తే వాళ్ళు భర్తల అదుపులో ఉండరనీ, ఇంటి పనులు చేయరనీ వాళ్ళు భావించారు. తమ కూతుళ్ళను బడికి పంపించే సాహసం చేసిన తల్లిదండ్రులను సాంఘికంగా బహిష్కరించారు. అయినప్పటికీ అనేక కుటుంబాలు సామాజిక మార్పును ఎంచుకున్నాయి. మెల్లగా ఆడపిల్లలు పాఠశాలల్లో, కళాశాలల్లో చదవటం మొదలు పెట్టారు.

- బాలుర మాదిరిగా బాలికల చదువులకు ఈనాడు సమాన ప్రాముఖ్యతను ఇస్తున్నారా? లేక బాలికలు వివక్షతకు గురవుతున్నారా?
- చదువుకోటానికి బాలురు ఎదుర్కోని ఏ కష్టాలను బాలికలు ఎదుర్కొంటున్నారు?
- వితంతువుల పట్ల వ్యవహరించే తీరు ఈనాడు ఎంత వరకు మారింది?
- ఈనాటికీ దళిత బాలికలు, ముస్లిం బాలికలు చదువుకోటానికి ప్రత్యేక సమస్యలను ఎదుర్కొంటున్నారా?

## సంఘ సంస్కరణలు, కుల వ్యవస్థ

గత తరగతులలో మీరు కులవ్యవస్థ గురించి చదివారు. బ్రాహ్మణులు, క్షత్రియులు వంటి ఉన్నత కులాల వాళ్ళు సమాజంలోని అట్టడుగు వర్గాలైన శ్రామిక ప్రజలను శూద్రులుగా, 'అంటరానివాళ్ళు'గా చూసేవాళ్ళు. వాళ్ళని దేవాలయాలలోకి రానిచ్చేవాళ్ళు కాదు, ఉన్నత కులాల వాళ్ళు ఉపయోగించే బావుల నుంచి నీళ్ళు తోడుకోనిచ్చే వాళ్ళు కాదు, చదవటం, రాయటం నేర్చుకోనిచ్చేవాళ్ళు కాదు, మత గ్రంథాలు చదవనిచ్చేవాళ్ళు కాదు. వాళ్ళు తక్కువ వాళ్ళని, ఉన్నత కులాలకు సేవ చేయటమే వాళ్ళ పని అని భావించే వాళ్ళు. అనాటి పాలకులు, రాజులు ఈ కుల నియమాలను పాటించని వాళ్ళను శిక్షిస్తూ ఈ కుల వ్యవస్థను కొనసాగించేవాళ్ళు.

This began to change with the establishment of British rule in India. The British courts implemented the same laws for all. The Christian missionaries and the government opened schools where admission was given to all children irrespective of their caste background. The missionaries were particularly active in educating the children of lower castes who had till then been deprived of all education. Government service, especially in the army, was now open to all even people from castes considered as low or untouchable. Many moved to the new emerging towns to find new kinds of employment. All this brought about changes in the position of the lower castes, who began to question caste based discrimination. Let us see how this happened and who were the people who led these movements for equality and ending the caste system.

### No place inside the classroom

In the Bombay presidency, as late as 1829, some people were called untouchables and not allowed into even Government schools. When some of them pressed hard for their right, they were only allowed to sit in the veranda outside the classroom and listen to the classes, without "polluting" the room where upper-caste boys were taught.

1. Imagine that you are one of the students sitting in the school veranda and listening to the classes. What kind of questions would be rising in your mind?
2. Some people thought this situation was better than the total lack of education for untouchable people. Would you agree with this view?

## Jyotiba Phule (1827-1890) and *Satya Shodhak Samaj*



*Jyotiba Phule*

Jyotiba Phule was born in Maharashtra and studied in schools setup by Christian Missionaries.

The turning point in Jyotiba's life was when he joined the marriage procession of his Brahmin friend and was insulted by the family members. On growing up, he developed his own ideas about discrimination in caste based society and he set out to attack the claim of the Brahmin's that they were superior to others. He proposed that *Shudras* (labouring castes) and *Ati Shudras* (untouchables) should unite to challenge caste discrimination.

Jyotiba Phule founded *Satya Shodhak Samaj* to build a new society based on truth and equality. He and his wife, Savitribai Phule, started a school for girls of the *Mahar* and *Maang* castes which were considered untouchable. They had to face the opposition of their closest relatives also.

Phule wrote several books like *"Gulamgiri"*, attacking caste system which he equated with slavery. Phule and *Satya Shodhak Samaj* campaigned for special schools, colleges and hostels for the children of 'low' castes where the teachers too would be from 'low' castes. They conducted competitions in essay writing, debates and public speaking so that they could gain confidence and self respect. They called upon the 'low' castes to conduct marriage and death ceremonies without the Brahmins.

SCERT, TELANGANA

భారతదేశంలో బ్రిటిష్ పాలనతో ఈ పరిస్థితులు మారసాగాయి. బ్రిటిష్ న్యాయస్థానాలు అందరికీ ఒకే చట్టాలు అమలుపరచసాగాయి. ప్రభుత్వం, క్రైస్తవ మత ప్రచారకులు బడులు ఏ కులంతో సంబంధం లేకుండా పిల్లలందరినీ చేర్చుకునేవాళ్లు. అప్పటివరకు చదువు అందకుండా చేయబడిన కింది కులాల పిల్లలకు చదువు చెప్పటంలో క్రైస్తవ మత ప్రచారకులు ప్రత్యేక పాత్ర పోషించారు. ప్రభుత్వ ఉద్యోగాలు అన్ని కులాలవాళ్లకి ఇవ్వటంతో ప్రత్యేకించి సైన్యంలో తక్కువ కులాలకు చెందిన వాళ్లు పెద్ద సంఖ్యలో చేరారు. కొత్తగా ఏర్పడుతున్న పట్టణాలలో కొత్త ఉద్యోగాలను వెతుక్కుంటూ చాలామంది అక్కడికి వెళ్లారు. వీటన్నిటివల్ల కింది కులాల పరిస్థితుల్లో మార్పు వచ్చి, కుల ఆధారిత వివక్షతను వాళ్లు ప్రశ్నించసాగారు. ఇది ఎలా జరిగిందో, కుల వ్యవస్థకు అంతం పలుకుతూ సమానత్వం కోసం ఉద్యమాలు నడిపిన నాయకులు ఎవరో తెలుసుకుందాం.

### తరగతి గదిలో చోటులేదు

1829లో బొంబాయి రాష్ట్రంలో కొంతమందిని అంటరానివాళ్లుగా పరిగణిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లోకి రానిచ్చేవాళ్లు కాదు. కొంతమంది తమ హక్కు కోసం గట్టిగా అడిగినప్పుడు తరగతిలోని ఉన్నతకులాల పిల్లలపై 'మైల' పడకుండా తరగతి గది బయట వరండాలో కూర్చుని, పాఠాలు వినమనేవాళ్లు.

1. వరండాలో కూర్చుని పాఠాలు వింటున్న పిల్లల్లో మీరు ఒకరని ఊహించుకోండి. మీ మనసులో ఎటువంటి ప్రశ్నలు రేగుతుంటాయి?
2. అంటరాని ప్రజలు అసలు చదువులేకుండా ఉండటంకంటే ఇది మెరుగని కొంతమంది భావించారు. మీరు వీళ్లతో ఏకీభవిస్తారా?

## జ్యోతిబా ఫూలే (1827-1890), సత్యశోధక్ సమాజ్


జ్యోతిబా ఫూలే

జ్యోతిబా ఫూలే మహారాష్ట్రలో జన్మించాడు. క్రైస్తవ మత బోధకులు ప్రారంభించిన పాఠశాలల్లో చదువుకున్నాడు.

జ్యోతిబా తన బ్రాహ్మణ మిత్రుని పెళ్లి ఊరేగింపులో పాల్గొన్నప్పుడు ఆ పెళ్లి కుటుంబ సభ్యులు చేసిన అవమానంతో అతడి జీవితం మలుపు తిరిగింది. పెద్దయిన తరువాత అతడు సమాజంలోని కుల వివక్షతపై తనదైన అభిప్రాయాలు ఏర్పరచుకున్న అతడు మిగిలిన వాళ్లకంటే ఉన్నతులమన్న బ్రాహ్మణుల వాదనను ఖండించసాగాడు. శూద్రులు (శ్రామిక కులాలు), అతిశూద్రులు (అంటరాని వాళ్లు) కలిసి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని అతడు కోరాడు.

సత్యం, సమానత్వం అన్న సూత్రాల ఆధారంగా నూతన సమాజాన్ని ఏర్పాటు చేయటానికి సత్య శోధక్ సమాజ్ అన్న సంస్థను జ్యోతిబా ఫూలే స్థాపించాడు. అంటరాని వాళ్లుగా భావించే మహార్, మాంగ్ కులాలకు చెందిన బాలికల కోసం అతడు, అతని భార్య సావిత్రిబాయి ఫూలే ఒక పాఠశాల తెరిచారు. తమ బంధువుల నుంచి సైతం వాళ్లు వ్యతిరేకతను ఎదుర్కొన్నారు.

కుల వ్యవస్థను బహిరంగంగా విమర్శిస్తూ అతడు దానికి వ్యతిరేకంగా 'గులాంగిరి' వంటి అనేక పుస్తకాలు రాశాడు. నిమ్నకులాల పిల్లల కోసం, నిమ్నకులాల దేశీ పాఠాలు చెప్పే ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల కోసం సత్య శోధక్ సమాజ్, ఫూలే ఉద్యమించారు. వ్యాసరచన, వక్తృత్వం వంటి అంశాల్లో పోటీలు పెట్టి నిమ్నకులాల వాళ్లల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెంపొందేలా చేశారు. బ్రాహ్మణులు లేకుండా వివాహాలను, కర్మకాండలను నిర్వహించమని నిమ్న కులాలకు అతడు పిలుపునిచ్చాడు.

SCERT TELANGANA

- Do you think these demands are necessary even today?
- Why do you think did he insist on 'low' caste teachers to teach such students?

## Narayana Guru (1856-1928)

Narayana Guru was a religious leader who preached the idea of "One *Jathi*, One God and One Religion for all".



*Narayana Guru*

His father was an ayurveda doctor and ran a school for children in which Narayana also studied.

Narayana Guru called upon the Ezhava community to give up several aspects of their low caste status like making liquor and animal sacrifices. He set up temples where no caste discrimination would be practiced and very simple rituals would be followed without Brahmin priests. He also said that building schools for children was more important than building temples. Soon, his followers increased to include people of other castes who were influenced by his scholarship and spirituality. Narayana Guru actively criticized caste system and called for an end to all forms of caste discrimination.

- Compare the efforts of Narayana Guru and Jyotiba Phule. What similarities and differences do you see between them?

## Dr. B. R. Ambedkar (1891–1956)

Ambedkar was born in Maharashtra. His father who was employed in the army encouraged his children to go to school.



*Dr. B. R. Ambedkar*

As a child, Ambedkar experienced what caste prejudice meant in everyday life. In school, Ambedkar and other untouchable children were segregated and given little attention or assistance by the teachers. They were not allowed to sit inside the class. Even if they needed to drink water, somebody from a higher caste would have to pour it from a height as they were not allowed to touch either the water or the vessel that contained it. Overcoming numerous social and financial obstacles, Ambedkar became one of the first dalits to obtain college education in India.

He went to America and England for higher studies. On his return to India, he practised as a lawyer and teacher. In 1927, he began public movements for the rights of dalits to use public drinking water resources and to enter Hindu temples. Ambedkar wanted the national movement to focus on caste question particularly untouchability, so that the Independent India will be free from historically inherited caste evil. In view of his role in mobilising the dalits, he was invited in 1932 by the colonial government to a conference on political future of India. He argued that the dalits should vote separately for dalit candidates to the legislatures. Even though the British accepted this recommendation, it was opposed by Gandhiji. Finally an agreement was reached that there would be some seats reserved for dalits to which all could vote.

SCERT TELANGANA

- ఈనాటికీ ఈ భావాలు అవసరమని మీరు భావిస్తున్నారా?
- నిమ్నకులాల విద్యార్థులకు ఆ కులాల ఉపాధ్యాయులే చదువు చెప్పాలని అతడు ఎందుకు అన్నాడు?

## నారాయణ గురు (1856-1928)


నారాయణ గురు

మనుషులందరికీ 'ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు' అన్న భావనను ప్రచారం చేసిన మత గురువు నారాయణ గురు.

అతని తండ్రి ఆయుర్వేద డాక్టరు. పిల్లల కోసం అతడు నడిపిన బడిలోనే నారాయణ కూడా చదువుకున్నాడు. ఈఝవా కులస్థులను నాయరు తాకటం, ఇంత జులుం వంటి వాటిని మానుకోవాలని నారాయణ గురు పిలుపునిచ్చాడు. అతడు కుల వివక్షతను పాటించని దేవాలయాలను స్థాపించాడు. వాటిలో బ్రాహ్మణ పూజారులు లేకుండా సామాన్యులైన పూజా విధానాలను అనుసరించే వాళ్లు. గుడులు కట్టటం కంటే బాలలకు బడులు కట్టటం ఎంతో ముఖ్యమని అతడు చెప్పేవాడు. అతడి వ్యక్తిత్వం, ఆధ్యాత్మికతలతో ప్రభావితులైన ఇతర కులాలవాళ్లు కూడా అతడి అనుచరులుగా మారారు. నారాయణ గురు కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించాడు. అన్ని రూపాలలో కుల వివక్షత అంతం కావాలని అతడు ఉద్బోధించాడు.

- నారాయణ గురు, జ్యోతిబా పూలేల కృషిని పోల్చండి. వాళ్ల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి?

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (1891-1956)

అంబేద్కర్ మహారాష్ట్రలో జన్మించాడు. సైన్యంలో పనిచేస్తున్న అతని తండ్రి పిల్లల్ని చదువుకోమని ప్రోత్సహించాడు.


డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

రోజువారీ జీవితంలో కుల వివక్షతకు గురి కావటం అంటే ఏమిటో అంబేద్కర్ బాల్యంలోనే అనుభవించాడు. బడిలో అంబేద్కర్, ఇతర అంటరాని పిల్లలను వేరుగా కూర్చోపెట్టేవారు. టీచర్లు వాళ్ళపై శ్రద్ధ చూపేవాళ్లు కాదు. వాళ్లకి దాహం అయితే మంచినీళ్ల కుండను తాకకూడదు కాబట్టి ఉన్నత కులానికి చెందిన వ్యక్తులు పైనుంచి నీళ్లు పోయాల్సి వచ్చేది. అనేక సామాజిక, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని భారతదేశంలో కళాశాల విద్య పూర్తిచేసిన మొదటి దళితులలో అంబేద్కర్ ఒకడయ్యాడు.

పై చదువులకు అతడు అమెరికా, ఇంగ్లండ్ దేశాలకు వెళ్లాడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరవాత న్యాయవాద వృత్తి చేపట్టాడు. తీవ్రంగా పనిచేశాడు. 1927లో దళితులు హిందూ దేవాలయాల్లో ప్రవేశం కోసం, ప్రభుత్వ మంచినీటి వనరుల నుంచి నీళ్లు ఉపయోగించుకునే హక్కుల కోసం అతడు ఉద్యమాలు చేపట్టాడు. కుల వ్యవస్థ పై, ప్రత్యేకంగా అంటరానితనం పై జాతీయ ఉద్యమం దృష్టి నిలపాలని, తద్వారా చారిత్రక వారసత్వంగా వస్తున్న కులవివక్ష లేని స్వతంత్ర భారతదేశం కావాలని అంబేద్కర్ ఆకాంక్షించాడు. దళితులను ప్రత్యేక వర్గంగా గుర్తించటంలో అతడు చేసిన కృషిని గుర్తించి, 'భారతదేశ రాజకీయ భవిష్యత్తు' అన్న అంశం పై 1932లో లండన్ ప్రభుత్వం నిర్వహించిన సమావేశానికి అతడిని ఆహ్వానించారు. శాసనసభలలో దళిత అభ్యర్థులకు దళితులే వేరుగా ఓటు వేయాలని అతడు వాదించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను అంగీకరించింది. కానీ, గాంధీజీ దీనిని వ్యతిరేకించాడు. చివరికి దళితులకు కొన్ని సీట్లు రిజర్వు చేసి అందరు వాళ్లకు ఓట్లు వేసేలా అంగీకారానికి వచ్చారు.

SCERT, TELANGANA

He founded an Independent Labour Party to represent the interests of the dalits.

Around 1932, Gandhiji started a movement against untouchability. He called the 'untouchable' castes as *Harijans* or 'People of God'. He wanted to ensure equal access to temples, water sources and schools for them. This campaign was taken up by the Congress in a big way and helped to bring millions of dalits into the national movement.

After India's independence in 1947, Ambedkar was invited to serve as the nation's first law minister. Ambedkar was appointed as the Chairman of the Constitution Drafting Committee, nominated by the Constituent Assembly to write India's new constitution. The text prepared by Ambedkar provided constitutional guarantees and protections for a wide range of civil liberties for individual citizens, including freedom of religion, the abolition of untouchability and the outlawing of all forms of discrimination.

Ambedkar argued for extensive economic and social rights for women. He also won the Constituent Assembly's support for introducing a system of reservation of jobs in the civil services, schools and colleges for members of scheduled castes and scheduled tribes. Towards the end of his life, he converted to Buddhism.

- What are the similarities and differences in the approaches of Gandhiji and Ambedkar towards dalits?
- Do you think dalits have equal access to temples, water sources and schools today? What problems do dalits face today?

## Bhagya Reddy Varma (1888-1939)



*Bhagya Reddy Varma*

Several dalit leaders of Telangana like Bhagya Reddy Varma (his original name was Maderi Bagaiah), worked tirelessly to make the dalit people aware of their plight and fight for their rights.

They were of the view that the dalits were the original inhabitants of the land and had been subjugated by force by Aryan upper castes. They called upon dalits to call themselves '*Adi Hindus*'. His basic aim was to become "part of Hindu Society rather than to remain outside of it". In 1906, Bhagya Reddy started "Jagan Mitra Mandali" to spread awareness among dalits by using popular folk arts. However he invoked Hindu Puranic tradition to eradicate caste. They set up schools and also persuaded the Nizam to allocate special funds for the education of dalits. They also led successful agitations against the practice of dedicating girls, especially dalit girls, as *devadasis* or *joginis* to temples and forcing them into prostitution. As a part of their campaign to fight the Hindu caste system, they took keen interest in the teachings of the Buddha and promoted the adoption of Buddhism by Dalits.

## Arigey Ramaswamy

Arigey Rama-swamy was an important Dalit leader in Hyderabad State. He was a follower of Achala Siddhanta and Brahma Samaj.



*Arigey Ramaswamy*

SCERT, TELANGANA

దళితుల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించటానికి అతడు 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ'ని స్థాపించాడు.

1932 ప్రాంతంలో అంటరానితనానికి వ్యతిరేకంగా గాంధీజీ ఉద్యమం ప్రారంభించాడు. 'అంటరాని' కులాల వాళ్లకు అతడు 'హరిజనులు' అంటే 'దేవుడి ప్రజలు' అని పేరు పెట్టాడు. దేవాలయాలు, నీటి వనరులు, పాఠశాలలు వంటి వాటిల్లో ప్రవేశహక్కులు, సమానహక్కులు కల్పించాలని ఆశించాడు. ఈ ఉద్యమాన్ని కాంగ్రెస్ పెద్ద ఎత్తున చేపట్టటంతో జాతీయ ఉద్యమంలో దళితులు లక్షల సంఖ్యలో చేరారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరవాత దేశానికి మొదటి న్యాయశాఖ మంత్రిగా పదవి చేపట్టమని అంబేద్కర్‌ని ఆహ్వానించారు. భారతదేశానికి కొత్త రాజ్యాంగాన్ని రాసే రచనా సంఘానికి అంబేద్కర్‌ని ఛైర్మన్‌గా రాజ్యాంగసభ నియమించింది. అంబేద్కర్ రాసిన ముసాయిదాలో పౌరుల విస్తృత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, హక్కులకు రాజ్యాంగపరంగా హామీ లభించింది. ఉదా: మత స్వేచ్ఛ, అంటరానితనాన్ని నిషేధించటం, అన్ని రకాల వివక్షతను నిషేధించటం.

మహిళలకు విస్తృత సామాజిక, ఆర్థిక హక్కుల కోసం అంబేద్కర్ పోరాడాడు. షెడ్యూల్డు కులాలు, తెగలకు పాఠశాలలు, కళాశాలల్లో, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషను కల్పించేలా రాజ్యాంగ సభను అంబేద్కర్ ఒప్పించగలిగాడు. అంబేద్కర్ తన జీవిత చరమ దశలో బౌద్ధమతాన్ని స్వీకరించాడు.

- దళితుల పట్ల తమ దృక్పథంలో గాంధీజీ, అంబేద్కర్‌ల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి?
- ఈనాడు దేవాలయాలు, నీటి వనరులు, పాఠశాలల్లో దళితులకు సమాన హక్కులు ఉన్నాయా? వాళ్లు ఇప్పటికీ ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?

## భాగ్యరెడ్డి వర్మ (1888–1939)


భాగ్యరెడ్డి వర్మ

తెలంగాణలో దళితులు తమ పరిస్థితిని గుర్తించి, హక్కుల కోసం పోరాడేలా చేయటానికి భాగ్యరెడ్డి వర్మ వంటి దళిత నాయకులు అవిశ్రాంతంగా కృషి చేశారు. ఆయన అసలు పేరు మాదరి భాగయ్య.

దళితులే ఈ ప్రాంతపు మూలవాసులని, ఉన్నత కులాలకు చెందిన ఆర్యులు దళితులను బలంతో అణచివేశారని చెప్పారు. దళితులు తమను 'ఆది హిందువులు' అని పిలుచుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ సమాజానికి బయట ఉండటం కాకుండా ఆ సమాజంలో ఉండాలనేది అతని ముఖ్య ఉద్దేశ్యం. ఆదరణ పొందిన కళలను ఉపయోగించుకుని దళితులలో చైతన్యం కలిగించటానికి 1906లో 'జగన్ మిత్ర మండలి'ని భాగ్యరెడ్డి ప్రారంభించాడు. అయినప్పటికీ హిందూ పౌరాణిక సంప్రదాయంలోని కులాన్ని నిరాకరించాలని పిలుపునిచ్చాడు. వాళ్లు పాఠశాలలను నెలకొల్పారు. దళితుల విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించేలా నిజామును ఒప్పించారు. ఆడపిల్లలను, ప్రత్యేకించి దళిత బాలికలను గుడులలో దేవదాసీలు, లేదా జోగినులుగా చేసి బలవంతంగా వేశ్యలుగా చేయటానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి మంచి ఫలితాలు సాధించారు. హిందూ–కుల వ్యవస్థపై పోరాటంలో భాగంగా బుద్ధుని బోధనలలో ఆసక్తి కనబరచారు, దళితులు బౌద్ధమతాన్ని చేపట్టాలని ప్రోత్సహించారు.

## అరిగె రామస్వామి


అరిగె రామస్వామి

హైదరాబాదు రాష్ట్రంలో ప్రముఖ దళిత నాయకులలో అరిగె రామస్వామి ఒకరు. అతడు వేద సిద్ధాంతం, బ్రహ్మసమాజాల అనుచరుడు.

SCERT, TELANGANA

He founded Sunitha Bala Samajam and carried out social reform activities among the dalits in Secunderabad. He also founded Adi- Hindu Jatiyonnati Sabha. He was for dalits to abandon drinking of liquor to get respect in the society on par with others. He also took up eradication of the Jogini system and preached against animal sacrifice and child marriage.

- Recall the teachings of Buddha with regard to caste system.
- How would the feeling that the dalits were the original inhabitants of Telangana and Andhra have helped in boosting the confidence of the dalits?

## Women and Dalits in Freedom Movement

Gandhiji encouraged women to participate in the non-cooperation movement and *satyagrahas*. His success in enlisting women in his campaigns, including the salt *satyagraha*, anti-untouchability campaign and the peasant movement, gave many women a new self-confidence and dignity in the mainstream of Indian public life. Women joined the national movement in large numbers. They hoped that they would enjoy equal rights with men when India became independent.

### Eshwari Bai

Hyderabad was no less in women's participation in political movements. Eshwari Bai is one among them.



*Eshwari Bai*

Eshwari Bai transformed as dalit politician and became a champion of SCs/STs. She was an ardent follower of Dr.B.R.Ambedkar. She served as a national president of the Republican party of India. She was elected councilor of the Secunderabad Municipal Corporation in 1950. She established a vocational "Work Centre for Women' in 1950 and trained number of women in tailoring, spinning, knitting and other crafts.

She constructed a school at Chinta Bai, Chilkalguda, with her own funds and donated it to the government. She also served as secretary of Indian Conference of Social Welfare (ICSW) and member of the Indian Red Cross Society. As a chairperson of the Women and Child Welfare Committee, she was instrumental in bringing legislation for free education of girl students up to higher education. She used to fight against all social evils, atrocities, injustices against dalits and women, land distribution for the landless poor during her tenure as MLA. She also fought for separate statehood for Telangana.

### T.N. Sadalakshmi



*T. N. Sadalakshmi*

T.N.Sadalakshmi was a prominent dalit political leader and a social activist of Telangana. She was a member of Arya Samaj and took active part in the social reform movement among dalit communities. She was elected to the Legislative Assembly and worked as Minister and Deputy Speaker.

SCERT TELANGANA

అతడు వనిత బాల సమాజాన్ని స్థాపించాడు. సికింద్రాబాదులోని దళితులలో సాంఘిక సంస్కరణ కార్యకలాపాలను చేపట్టాడు. అతడు 'ఆది హిందూ' జాతీయోన్నతి సభను స్థాపించి, మద్యపానం, జోగిని వ్యవస్థ వంటివి మానమని దళితులను కోరాడు. జంతు బలులు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు.

- కులవ్యవస్థకు సంబంధించి గాంధీ బోధనలను గుర్తుకు తెచ్చుకోండి.
- తెలంగాణ మరియు ఆంధ్ర ప్రాంతంలో దళితుల మహాసమ్మేళనాలు అన్ని కులాల దళితుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఏ విధంగా తోడ్పడింది?

## స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు మరియు దళితులు

సహాయ నిరాకరణ, సత్యాగ్రహ ఉద్యమాల్లో పాల్గొనవలసిందిగా మహిళలను గాంధీజీ ప్రోత్సహించాడు. ఉప్పు సత్యాగ్రహం, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమం, ఖాదీ ఉద్యమం వంటి వాటిలో మహిళలు పాల్గొనేలా చేయడం ద్వారా గాంధీజీ అనేకమంది మహిళలకు జనజీవనంలో గౌరవప్రదమైన స్థానంతోపాటు వాళ్ళలో ఆత్మవిశ్వాసాన్ని నింపాడు. జాతీయ ఉద్యమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పురుషులతోపాటు మహిళలు సమాన హక్కులు పొందుతారని వాళ్ళు ఆశించారు.

### ఈశ్వరీ బాయి

రాజకీయ ఉద్యమాలలో మహిళల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఏ రకంగానూ తీసిపోదు. అలాంటి మహిళల్లో ఈశ్వరీబాయి ఒకరు.



ఈశ్వరీబాయి

దళితులు మరియు గిరిజనుల పక్షాన నిలిచిన యోధురాలు ఈశ్వరీ బాయి. ఆమె డా|| బి.ఆర్. అంబేద్కర్‌ని అంకిత భావంతో అనుసరించినది. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాకి ఆమె జాతీయ అధ్యక్షురాలిగా పని చేశారు. 1950లో ఆమె సికింద్రాబాద్ నగరపాలిక సంస్థకి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అదే సంవత్సరంలో ఆమె మహిళల కోసం వృత్తిపరమైన శిక్షణా కేంద్రాన్ని స్థాపించి కుట్టుపని, చారంపదుకుట, అల్లికలతోపాటు ఇతర చేతి పనులలో అనేకమంది మహిళలకు శిక్షణ ఇప్పించింది.

చిలకలగూడలోని తన ఇంటి వద్ద ఆమె ఒక పాఠశాలను సొంత ఖర్చుతో నిర్మించి ప్రభుత్వానికి అప్పగించింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ (ICSW) ఉపాధ్యక్షురాలిగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలిగా సేవ చేసింది. మహిళా శిశు సంక్షేమ విభాగం అధ్యక్షురాలిగా బాలికలు ఉన్నత విద్య వరకు ఉచితంగా పొందే చట్టం చేయడానికి కృషి చేసింది. సాంఘిక దురాచారాలకు, దళితులు, మహిళలపై దాడులు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడటంతో పాటు భూమిలేని పేదలకి భూపంపిణీ గురించి శాసన సభ్యురాలిగా ఆమె నిరంతరం కృషి చేసింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కూడా పోరాడింది.

### టి.ఎన్.సదాలక్ష్మి

తెలంగాణలోని ముఖ్యమైన దళిత రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలలో టి.ఎన్.సదాలక్ష్మి ఒకరు. ఆమె ఆర్య సమాజ్ సభ్యురాలు. దళితుల సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఆమె క్రియాశీలక పాత్ర పోషించింది. ఆమె నాటి శాసనసభకు సభ్యురాలిగా ఎన్నికయ్యి మంత్రిగాను, డిప్యూటీ స్పీకర్‌గాను పని చేసింది.



టి.ఎన్.సదాలక్ష్మి

SCERT TELANGANA

Sadalakshmi worked for the educational and economic upliftment of dalit communities along with Arigey Ramaswami. She was a pioneer leader of dalit empowerment in Telangana. She was also Vice-President of Telangana Praja Samithi.

- Find out about some important women leaders of the freedom struggle – Kalpana Dutt, Aruna Asaf Ali, Captain Lakshmi Sehgal, Sarojini Naidu, Kamla devi Chattopadhyaya, etc.
- Did all women get the right to vote in independent India?

## Keywords

1. Reforms
2. *Sati*
3. *Purdah*
4. Widow marriages
5. *Untouchability*

## Improve your learning

H2I8Z7

1. Do you agree with the following statement : "Western education and Christian Missionaries influenced the Social and Religious reform movement in India"? Why?
2. What was the importance of printing press in the development of reform movement?
3. The main idea behind religious reform was to end complex rituals, worshipping of many gods and idol worship, purdah system. Do you think people have accepted these reforms? Explain.
4. Why do you think people like Ramabai paid special attention to the condition of widows?
5. Explain the role of Raja Rammohan Roy as a social reformer in India in the 19$^{th}$ century.
6. What was the main concern of Sir Syed Ahmad Khan in promoting English Education?
7. Different leaders thought of different ways in which the 'untouchable' castes could be made equals with all others. Make a table with the suggestions of leaders like Phule, Bhagya Reddy Varma, Narayana Guru, Ambedkar and Gandhiji.
8. Why does caste remain such a controversial issue today? What do you think was the most important movement against caste in colonial times?
9. What did Ambedkar want to achieve through the temple entry movement?
10. How in your opinion were the movements of social reform effective in ridding Indian society of social evils? What social evils do you find today?
11. Create a pamphlet that reflects the issue of girls education and its importance.
12. What qualities of Social Reformers did you like? Why?

SCERT TELANGANA

అరిగె రామస్వామితో కలిసి సదాలక్ష్మి దళిత ప్రజల విద్యా, ఆర్థిక ప్రగతికి కృషి చేసింది. తెలంగాణలో దళితుల సాధికారతకు పనిచేసిన నాయకులకు మార్గదర్శి. ముందుతరం నాయకులలో ఆమె ఒకరు. తెలంగాణ ప్రజాసమితి ఉపాధ్యక్షురాలిగా పనిచేసింది.

- స్వాతంత్ర్య పోరాటంలోని ముఖ్యమైన మహిళా నాయకుల గురించి తెలుసుకోండి – కల్పనా దత్, అరుణ అసఫ్ అలి, లక్ష్మీ సెహగల్, సరోజిని నాయుడు, కమలా దేవి ఛటోపాధ్యాయ మొదలగువారు.
- స్వతంత్ర భారతదేశంలో మహిళలందరికీ ఓటు హక్కు లభించిందా?

## కీలకపదాలు

1. సంస్కరణలు　　2. సతి　　3. పరదా
4. వితంతు పునర్వివాహం　　5. అంటరానితనం

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి

W4C5Y3

1. "పాశ్చాత్యవిద్య, క్రైస్తవ మత ప్రభావాలు భారతదేశంలోని సామాజిక మత సంస్కరణ ఉద్యమాన్ని ప్రభావితం చేశాయి." దీనితో నీవు ఏకీభవిస్తావా? ఎందుకు?
2. సంస్కరణ ఉద్యమం బలోపేతం కావటంలో ముద్రణాయంత్రం ప్రాముఖ్యత ఏమిటి?
3. అనేక దేవుళ్లను ఆరాధించటం, విగ్రహారాధన, పరమాత్మ సంక్లిష్ట సంప్రదాయాలు వంటి వాటిని మార్చటానికి మత సంస్కర్తలు ప్రయత్నించారు. ఈ సంస్కరణలను ప్రజలు ఆహ్వానించారా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి.
4. రమాబాయి వంటి వ్యక్తులు వితంతువుల పరిస్థితిపై ప్రత్యేక కృషి ఎందుకు చేశారు?
5. భారతదేశంలో, 19వ శతాబ్దంలో సంఘ సంస్కర్తగా రాజా రామమోహన్ రాయ్ పాత్ర వివరించండి.
6. ఆధునిక విద్యను ప్రోత్సహించటంలో సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ప్రధాన ఉద్దేశం ఏమిటి?
7. అంటరాని కులాలను మిగిలిన వాటితో సమానంగా చేయటానికి వివిధ నాయకులు వివిధ పద్ధతులను అనుసరించారు. పూలే, భాగ్యరెడ్డి వర్మ, నారాయణ గురు, అంబేద్కర్, గాంధీజీ వంటి నాయకులు సూచించిన పద్ధతుల జాబితాను తయారుచేయండి.
8. ఈనాటికి కూడా కులం ఎందుకు వివాదాస్పద విషయంగా ఉంది? మీ పాఠంలో కులానికి వ్యతిరేకంగా జరిగిన ముఖ్యమైన ఉద్యమం ఏది?
9. ఆలయ ప్రవేశ ఉద్యమం ద్వారా అంబేద్కర్ ఏమి సాధించదలుచుకున్నారు?
10. భారత సమాజంలోని సామాజిక దురాచారాలు లేకుండా చేయటంలో సంఘ సంస్కరణ ఉద్యమాలు ఏ విధంగా తోడ్పడ్డాయి. ఈనాడు ఎటువంటి సామాజిక దురాచారాలు ఉన్నాయి?
11. బాలికల విద్య ప్రాధాన్యతను తెలిపే ఒక కరపత్రం తయారుచేయండి.
12. సంఘ సంస్కర్తల్లో మీకు నచ్చిన గుణాలు ఏవి? అవి ఎందుకు నచ్చాయి?

SCERT, TELANGANA

CHAPTER 20

# Understanding Secularism

P5Y7M4

Imagine yourself as a Hindu or Muslim living in a part of the United States of America where Christian fundamentalism is very powerful. Despite being a US citizen, no one is willing to rent their house to you. How would this make you feel? Would it not make you feel resentful? What if you decided to complain against this discrimination and were told to go back to India? Would this not make you feel angry? Your anger could take two forms. First, you might react by saying that Christians should be treated in the same way in places where Hindus and Muslims are in a majority. This is a form of retaliation. Or, you might take the view that there should be justice for all. You may fight, stating that no one should be discriminated against on grounds of their religious practices and beliefs. This statement rests on the assumption that all forms of domination related to religion should end. This is the essence of secularism. In this chapter, you will read more about what secularism means in the Indian context.

- Read the above para again. Why do you think is retaliation is not the proper response to this problem? What would happen if different groups followed this path?

History provides us with many examples of discrimination, exclusion and persecution on the grounds of religion. You may have read about how Jews were persecuted by Hitler in Germany and how several million Jews were killed.

Now, however, the Jewish state of Israel treats its own Muslim and Christian minorities quite badly. In Saudi Arabia, non-Muslims are not allowed to build a temple, church etc. nor can they gather in a public place for prayers.

In all of the above examples, members of one religious community either persecute or discriminate against members of other religious communities. These acts of discrimination take place more easily when one religion is given official recognition by the State at the expense of other religions. Clearly no one would wish to be discriminated against because of their religion nor dominated by another religion. In India, can the State discriminate against a citizen on the grounds of their religion?

## What is Secularism?

In the previous chapter, you read about how the Indian Constitution contains Fundamental Rights that protect us against the State power as well as against the tyranny of the majority. The Indian Constitution gives individuals the freedom to live by their religious beliefs and practices as they interpret them. In keeping with this idea of religious freedom for all, India also adopted a strategy of separating the power of religion and the power of the State. Secularism refers to this distinction between religion and the State.

SCERT, TELANGANA

పాఠం 20

# లౌకికత్వం - అవగాహన

W6F8C9

మీరు ఒక ఊరిలో ఉంటున్న హిందువుగానో, ముస్లింగానో ఊహించుకోండి, అక్కడ క్రైస్తవ మతస్థుల ధోరణి బలంగా ఉందని ఊహించుకోండి. మీరు అందరిలా పౌరులైనప్పటికీ మీకు ఇష్టం అయినట్టు ఉండటానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు. అప్పుడు మీకు ఎలా అనిపిస్తుంది? అప్పుడు మీకు బాధ కలగదా? మీరు ఆ వివక్షత గురించి ఫిర్యాదు చేస్తే మిమ్మల్ని భారతదేశం వెళ్లిపొమ్మన్నారనుకోండి. అప్పుడు మీకు కోపం కలగదా? మీ కోపం రెండు రూపాలు తీసుకోవచ్చు. ఒకటి, మీపట్ల ప్రవర్తించినట్లే ముస్లింలు, హిందువులు అధిక సంఖ్యలో ఉన్నచోట క్రైస్తవుల పట్ల ప్రవర్తించాలని కోరుకోవచ్చు. ఇది ప్రతీకారం తీర్చుకోవటం వంటిది. లేదా, అందరికీ న్యాయం జరగాలి అన్న దృక్పథాన్ని వ్యక్తపరచవచ్చు. తమ మతపర నమ్మకాలు, ఆచరణల ఆధారంగా ఏ వ్యక్తి వివక్షతకు గురికాకూడదని మీరు పోరాటం మొదలుపెట్టవచ్చు. మతపరమైన అధిపత్యాలన్నిటికీ అంతం పలకాలన్న ఆలోచన మీద ఇది ఆధారపడి ఉంది. లౌకికవాదం సారం ఇదే. భారతదేశ సందర్భంలో దీని అర్థం ఏమిటో ఈ అధ్యాయంలో తెలుసుకుందాం.

- పై పేరాను మరొకసారి చదవండి. ఈ సమస్యకు ప్రతీకార చర్య సరైనది ఎందుకు కాదు? వివిధ బృందాలు ఈ పద్ధతిని అనుసరిస్తే ఏమవుతుంది?

మతకారణంగా వివక్షత, నిషేధాలు, సామాజిక కార్యక్రమాలలో పాల్గొననివ్వకపోవటం వంటివాటికి చరిత్రలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. జర్మనీలో యూదులను హింసించి, లక్షలాదిమందిని హిట్లర్ చంపటం మీరు చదివి ఉంటారు.

అయితే ఇప్పుడు యూదు దేశమైన ఇజ్రాయెల్ తన దేశంలోని ముస్లిం, క్రైస్తవ అల్పసంఖ్యాక వర్గాలను ఎన్నో నిషేధాలకు గురి చేస్తోంది. సౌదీఅరేబియాలో ముస్లింలు కాని వాళ్లను దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు కట్టుకోటానికి అనుమతించరు. ప్రార్థనల కోసం బహిరంగ ప్రదేశంలో సమావేశం కావటానికి వీలులేదు.

పైన పేర్కొన్న ఉదాహరణల్లో ఒక మతవర్గ ప్రజలు మరొక మతవర్గ ప్రజల పట్ల వివక్షత చూపుతున్నారు, లేదా నిషేధాలకు గురి చేస్తున్నారు. దేశ ప్రభుత్వం ఇతర మతాలకు అండలేకుండా ఒక మతానికి అధికారిక గుర్తింపు ఇచ్చినప్పుడు ఇటువంటి వివక్షత ఎక్కువగా ఉండే అవకాశాలు ఎక్కువ. తమ మతం కారణంగా వివక్షతకు గురికావడాన్ని ఎవరూ కోరుకోరు, ఇంకో మతం తమ పై అధిపత్యాన్ని చెలాయించటం ఇష్టపడరు. భారతదేశంలో మతకారణంగా ఒక వ్యక్తిపట్ల ప్రభుత్వం వివక్షత చూపే అవకాశం ఉందా?

## లౌకికవాదం అంటే ఏమిటి?

గత అధ్యాయాల్లో మీరు రాజ్యాధికారం నుంచి, అధిక సంఖ్యాకుల వల్ల దురాగతాలకు గురికావటం నుంచి వ్యక్తులను భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఎలా కాపాడుతాయో చదివారు. తమ మత నమ్మకాలకి, తాము వాటిని లక్ష్యం చేసుకున్నట్లయితే అనుగుణంగా జీవించటానికి వ్యక్తులకు భారత రాజ్యాంగం స్వేచ్ఛను ఇస్తోంది. అందరికీ మత స్వేచ్ఛ ఉన్న భావనకు అనుగుణంగా మతాన్ని, ప్రభుత్వ అధికారాన్ని భారతదేశం వేరు చేసింది. ప్రభుత్వం నుంచి మతాన్ని వేరు చేయటాన్ని లౌకికవాదం అంటారు.

SCERT, TELANGANA

### Why is it important to separate religion from the state?

As discussed above, the most important aspect of secularism is its separation of religion from State power. This is important for a country to function democratically. Almost all the countries of the world will have more than one religious group living in them. Within these religious groups, there will most likely be one group that is in a majority. If this majority religious group has access to State power, then it could quite easily use its power and financial resources to discriminate against and persecute the persons of other religions. This tyranny of the majority could result discrimination, coercion and at times, even the killing of religious minorities. The majority could quite easily prevent the minorities from practising their religions. Any form of domination based on religion is in violation of the rights that a democratic society guarantees to each and every citizen, irrespective of their religion. Therefore, the tyranny of the majority and the violation of Fundamental Rights that can result from it is one reason why it is important to separate the State and religion in democratic societies.

Another reason that it is important to separate religion from the State in democratic societies is because we also need to protect the freedom of individuals to exit from their religion, embrace another religion or have the freedom to interpret religious teachings differently.

- **Discuss in class:** Can there be different views within the same religion?



### What is Indian Secularism?

The Indian Constitution mandates that the Indian State be secular. According to the Constitution, only a secular State can realise its objectives to ensure the following:

1. that one religious community does not dominate another;
2. that some members of a religion do not dominate the other members of the same religious community;
3. that the State does not enforce any particular religion on individuals nor takes away the religious freedom of individuals.

The Indian State works in various ways to prevent the above mentioned domination. First, it uses a strategy of distancing itself from religion. The Indian State is not ruled by a religious group nor does it support any one religion.

SCERT, TELANGANA

## ప్రభుత్వం నుంచి మతాన్ని వేరు చేయటం ఎందుకు ముఖ్యం?

ముందు చెప్పుకున్నట్లుగా లౌకికవాదంలో ముఖ్యమైన అంశం ప్రభుత్వ అధికారం నుంచి మతాన్ని వేరు చేయటం. ఒక దేశం ప్రజాస్వామికంగా పని చేయాలంటే ఇది ముఖ్యం. ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాల్లో ఒకటికంటే ఎక్కువ మతాల ప్రజలు నివసిస్తుంటారు. ఈ మతాలలో ఏదో ఒకటి అధిక ప్రజలను కలిగి ఉంటుంది. అధిక సంఖ్యలో ఉన్న మత బృందం ప్రభుత్వాధికారంలోకి వస్తే, ఈ అధికారాన్ని, ఆర్థిక వనరులను వినియోగించుకుని ఇతర మతాలకు చెందిన వ్యక్తులను వేధించవచ్చు, వివక్షతకు గురిచేయవచ్చు. అధిక సంఖ్యాకుల ఆధిపత్యం వల్ల ఈ అల్పసంఖ్యాక ప్రజలు వివక్షత, ఒత్తిడికి గురికావచ్చు, ఒక్కొక్కసారి చంపబడవచ్చు. అధిక సంఖ్యలో ఉన్నవాళ్లు తేలికగా తక్కువ సంఖ్యలో ఉన్నవాళ్లను వాళ్ల మతాన్ని పాటించకుండా చేయవచ్చు. మతంతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తికీ ప్రజాస్వామిక సమాజం ఇచ్చే హక్కులు మత ఆధిపత్యం వల్ల ఉల్లంఘించబడతాయి. అంటే అధిక సంఖ్యాకుల పెత్తనాన్ని అడ్డుకోవాలన్నా, ప్రాథమిక హక్కులు ఉల్లంఘించబడకుండా చూడాలన్నా ప్రజాస్వామిక సమాజాలలో ప్రభుత్వాధికారం నుంచి మతాన్ని వేరు చేయటం చాలా ముఖ్యమవుతుంది.

వ్యక్తులకు ఒక మతాన్ని వదిలిపెట్టి మరొక మతాన్ని స్వీకరించటానికి, మత బోధనలను భిన్నంగా విశ్లేషించటానికి స్వేచ్ఛను కాపాడటానికి కూడా ప్రజాస్వామ్య సమాజంలో ప్రభుత్వాధికారం నుంచి మతాన్ని వేరుచేయటం ముఖ్యమవుతుంది.

- ఒకే మతంలో భిన్న దృక్పథాలు ఉండవచ్చా? తరగతిలో చర్చించండి.



## భారతదేశ లౌకికవాదం ఏమిటి?

భారత రాజ్యం లౌకికంగా ఉండాలని భారత రాజ్యాంగం ప్రకటిస్తోంది. ఈ కింది ఉద్దేశాలను లౌకిక రాజ్యం మాత్రమే సాధించగలదని భారత రాజ్యాంగం భావిస్తోంది.

1. ఒక మతవర్గం మరొక మతవర్గం పై ఆధిపత్యం చలాయించకూడదు.
2. ఒకే మతంలోని కొంతమంది వ్యక్తులు మరికొంతమంది పై ఆధిపత్యం చలాయించకూడదు.
3. ప్రభుత్వం ఏ ఒక్క మతాన్నీ వ్యక్తుల పై రుద్దకూడదు. వ్యక్తుల మత స్వేచ్ఛను హరించకూడదు.

ఈ పరిస్థితులను అధిగమించటానికి భారత రాజ్యం వివిధ విధానాలను అవలంబిస్తుంది. మొదటగా అది మతానికి దూరంగా ఉంటుంది. భారత రాజ్యం ఒక మత బృందం ద్వారా పాలించబడటం లేదు. అది ఏ ఒక్క మతాన్ని సమర్థించటం లేదు.

SCERT, TELANGANA

In India, government places like law courts, police stations, government schools and offices are not supposed to display or promote any one religion.

The second way in which Indian secularism works to prevent the above domination is through a strategy of non-interference. This means that in order to respect the sentiments of all religions and not interfere with religious practices, the State makes certain exceptions for particular religious communities.

The third way to promote secularism prevent to change religion-based exclusion and discrimination of 'lower castes' is that the Indian Constitution bans untouchability. In this instance, the State is intervening in religion in order to end a social practice that it believes discriminates and excludes, and that violates the Fundamental Rights of 'lower castes' who are citizens of this country. Similarly, to ensure that laws relating to equal inheritance rights are respected, the State may have to intervene in the religion-based 'personal laws' of the communities.

The intervention of the State can also be in the form of support. The Indian Constitution grants the right to religious communities to set up their own schools and colleges. It also gives them financial aid on a non-preferential basis.

- In what way is Indian secularism different from that of other democratic countries?

In Indian secularism, the State can intervene in religious affairs. You have read about how the Indian Constitution intervened in Hindu religious practices in order to abolish untouchability. In Indian secularism, though the State is not strictly separate from religion, it does maintain a principled distance vis-à-vis religion. This means that any interference in religion by the State has to be based on the ideals laid out in the Constitution. These ideals serve as the standard through which we can judge whether the State is behaving according to secular principles.

The Indian State is secular and it works in various ways to prevent religious domination. The Indian Constitution guarantees Fundamental Rights that are based on these secular principles. However, this is not to say that there is no violation of these rights in Indian society. It is precisely because such violations happen frequently that we need a constitutional mechanism to prevent them from happening. The knowledge that such rights exist makes us sensitive to their violations and enables us to take action when these violations take place.

- Can you think of a recent incident, from any part of India in which the secular ideals of the Constitution were violated and persons were persecuted and killed because of their religious backgrounds?

SCERT, TELANGANA

భారతదేశంలో న్యాయస్థానాలు, పోలీసు స్టేషన్లు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు వంటి ప్రభుత్వ స్థలాల్లో ఏ ఒక్క మత చిహ్నాలనూ ప్రదర్శించకూడదు, ఏ మతాన్నీ ప్రోత్సహించకూడదు.

రెండవది, ఆధిపత్యాన్ని నివారించటానికి భారత లౌకికవాదం జోక్యం చేసుకోకుండా ఉండటం అన్న విధానాన్ని కూడా అనుసరిస్తుంది. అన్ని మతాల భావనలను గౌరవించటానికి, మత ఆచారాలలో జోక్యం చేసుకోకుండా ఉండటానికి కొన్ని మతాలకు భారత ప్రభుత్వం కొన్ని మినహాయింపులను ఇస్తుంది.

మూడవది, ఇతర కులాల పట్ల వివక్షత, అంటరానితనం వంటి వాటిని నివారించటానికి భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధిస్తోంది. అంటే ఈ దేశ పౌరులైన ఇతర కులాల ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ, వారిని వివక్షతకు, ఎగతాళికి గురిచేసే సామాజిక ఆచారాలను అంతం చేయటానికి భారత రాజ్యం మతంలో జోక్యం చేసుకుంటోంది. అదే విధంగా వారసత్వంలో సమాన ఆస్తి హక్కును కాపాడటానికి ప్రజల మత ఆధారిత 'సొంత చట్టాల'లో (personal law) రాజ్యం జోక్యం చేసుకోవలసి రావచ్చు.

ప్రభుత్వ జోక్యం మద్దతు రూపంలో కూడా ఉండవచ్చు. మతవర్గాలు తమ సొంత పాఠశాలలు, కళాశాలలు స్థాపించుకునే హక్కును భారత రాజ్యాంగం కల్పిస్తుంది. ఇటువంటి వాటికి ఆర్థిక మద్దతు కూడా అందిస్తుంది.

- ఇతర ప్రజాస్వామిక దేశాలతో పోలిస్తే భారత లౌకికవాదం ఏవిధంగా భిన్నమైనది?

భారత లౌకిక విధానం మతాలలో జోక్యం చేసుకుంటుంది. అంటరానితనాన్ని నిషేధించటానికి భారత రాజ్యాంగం హిందూమత ఆచారాలలో జోక్యం చేసుకున్న విధానం గురించి మీరు చదివారు. భారత లౌకిక విధానంలో మతం నుంచి ప్రభుత్వం పూర్తిగా వేరుచేయబడనప్పటికీ మతాలనుంచి అది సూత్రబద్ధ దూరంలో ఉంటుంది. దీని అర్థం మతంలో రాజ్యం జోక్యం చేసుకోవటం అన్నది రాజ్యాంగంలోని ఆదర్శాలకు అనుగుణంగా ఉండాలి. ఈ ఆదర్శాల ఆధారంగా ప్రభుత్వం లౌకిక సూత్రాన్ని అనుసరిస్తోందో లేదో అంచనా వేయాల్సి ఉంటుంది.

భారత రాజ్యం లౌకికరాజ్యం, మత ఆధిపత్యాన్ని నివారించటానికి అది అనేక రకాలుగా పని చేస్తుంది. లౌకిక సూత్రాలపై ఆధారపడిన ప్రాథమిక హక్కులకు భారత రాజ్యాంగం హామీ ఇస్తోంది. అయితే ఈ హక్కులకు భారతదేశంలో భంగం కలగటం లేదని కాదు. ఇటువంటి ఉల్లంఘనలు జరుగుతున్నాయి కాబట్టే వీటిని నివారించటానికి రాజ్యాంగ విధానం కావాలి. ఇటువంటి హక్కులు ఉన్నాయని తెలియటం వల్ల అవి ఉల్లంఘించ-బడినప్పుడు స్పందించి, ఉల్లంఘనలను వ్యతిరేకిస్తూ చర్యలకు పూనుకోగలం.

- ఇటీవల కాలంలో భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా రాజ్యాంగంలోని లౌకిక ఆదర్శాలు ఉల్లంఘించబడిన ఘటనలు విన్నారా? మతం కారణంగా వ్యక్తులు వేధించబడి, చంపబడిన ఘటనలు విన్నారా?

In February 2004, France passed a law banning students from wearing any conspicuous religious or political signs or symbols such as the Islamic headscarf, the Jewish skullcap, or large Christian crosses. This law has encountered a lot of resistance from immigrants who are mainly from the former French colonies of Algeria, Tunisia and Morocco. In the 1960s, France had faced a shortage of workers and therefore, had provided visas to these immigrants to come and work in the country. The daughters of these immigrants often wear headscarves while attending school. However, with the passing of this new law, they have been expelled from their schools for wearing headscarves.

## Keywords

1. Fundamental Rights
2. Democracy
3. Tyranny
4. Personal Law
5. Coercion
6. Freedom to interpret
7. Intervene

## Improve your learning

Q9M3B4

1. List the different types of religious practices that you find being practiced in your neighbourhood. They could be different forms of prayers, worship of different gods, sacred sites, different kinds of religious music and singing. Does this indicate freedom of religious practice?
2. Will the government intervene if some religious group says that their religion allows them to practise infanticide? Give reasons for your answer.
3. Find out some examples of different views within the same religion.
4. The Indian State both keeps away from religion as well as intervenes in religion. This idea can be quite confusing. Discuss this once again in the class using examples from the chapter as well as those that you might have come up with.
5. Read the paragraph under the heading 'What is Secularism?' and comment on it.

SCERT, TELANGANA

2004 ఫిబ్రవరిలో ముస్లిం ఆడపిల్లలు కట్టుకునే తలగుడ్డ, యూదుల టోపీ, క్రైస్తవ శిలువలు వంటి మత, రాజకీయ చిహ్నాలను పాఠశాల విద్యార్థులు ధరించకుండా ఫ్రాన్స్ ఒక చట్టం చేసింది. ఫ్రాన్స్ కింద ఒకప్పుడు వలస దేశాలుగా ఉన్న అల్జీరియా, ట్యునీషియా, మొరాకో దేశాల నుంచి వచ్చి ఫ్రాన్స్‌లో నివసిస్తున్న వాళ్లు ఈ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1960లలో ఫ్రాన్స్‌లో కార్మికుల కొరత తీవ్రంగా ఉండటంతో ఆ దేశాలనుంచి వలస వచ్చి పనిచేయటానికి వీసాలు ఇచ్చింది. ఈ వలస కుటుంబాల ఆడపిల్లలు బడికి వెళ్లేటప్పుడు తలకి గుడ్డ కట్టుకుంటారు. ఈ చట్టం చేసిన తరవాత తలకి గుడ్డ కట్టుకున్నందుకు ఈ పిల్లలు బడినుంచి బహిష్కరించబడ్డారు.

## కీలకపదాలు

1. ప్రాథమిక హక్కులు 2. ప్రజాస్వామ్యం 3. ఛాందసవాదం 4. పౌర చట్టాలు

5. బలవంతపు (నిర్బంధం) చేయు 6. వ్యాఖ్యానించే హక్కు 7. జోక్యం చేసుకోకుండుట

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి

Y2P7Z6

1. మీ పరిసర ప్రాంతాలలో వివిధ మత ఆచారాల జాబితా తయారు చేయండి – రకరకాల ప్రార్థనలు, దేవుడిని కొలిచే విధానాలు, పవిత్ర స్థలాలు, భక్తిపాటలు, సంగీతం, మొదలైనవి. మత ఆచరణ స్వేచ్ఛను ఇది సూచిస్తోందా?

2. మా మతం వేరే మతాలను అనుమతిస్తుంది అని ఒక మత ప్రజలు అంటే ప్రభుత్వం అందులో జోక్యం చేసుకుంటుందా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి.

3. ఒకే మతంలో భిన్న దృక్పథాలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను సేకరించండి.

4. భారత రాజ్యం మతానికి దూరంగా ఉంటుంది, మతంలో జోక్యం చేసుకుంటుంది. ఈ భావన గందరగోళం సృష్టించవచ్చు. ఈ అధ్యాయంలో ఇచ్చిన ఉదాహరణలతో పాటు మీకు అనుభవంలోకి వచ్చిన/ తెలిసిన ఇతర ఉదాహరణలతో దీనిని మరోసారి చర్చించండి.

5. 'లౌకికవాదం అంటే ఏమిటి?' అన్న భాగం చదివి దానిపై వ్యాఖ్యానించండి.

SCERT, TELANGANA

CHAPTER 21

# Performing Arts and Artistes in Modern Times

W9E6A1









______ ______ ______ ______

- Given above are some photos of diffferent performing arts. How many of them can you identify? Write down the names under each of the photos.
- Did you see any of them being performed in your area ? Share your experience with the class.

In this chapter, we will read about performing *artistes* in the 20th century. By performing *artistes,* we mean those who dance, sing, perform plays etc. They are different from other *artistes* like painters, sculptors and writers in that their work cannot be preserved – they have to perform afresh each time.

Many of the folk arts are performed by the people themselves. People sing and dance as part of their work and also during leisure time and festivals. The *Chuttuukamudu* is one of the art form of Telangana that came out of the daily labour of the peasants.

Their work songs were molded into dancing songs. Usually, they are performed by women who gather under the moonlight, sing *Chuttukamudu* songs and dance to the rhythm of clapping. Similarly, village girls hang swings on trees and sing the *Vuyyala Patalu* with devotional stories of Goddess Lakshmi and Gowri. Many other art forms are performed by special people.

- Find out from your parents and grandparents about the songs sung and dances performed by family members on special occasions. Make a chart listing these songs, the occasions on which they are performed and some sample songs. Have any changes come in these performances in the recent years? Share your findings with the rest of the class.
- If any of you know some of these songs and dances, perform them in the class.

SCERT, TELANGANA

పాఠం 21

# ఆధునిక కాలంలో కళలు - కళాకారులు

M7N6K4









- ప్రదర్శన కళల ఫోటోలు ఇక్కడ కొన్ని ఉన్నాయి. వాటిలో ఎన్నింటిని మీరు గుర్తించగలుగుతారు? ఫోటోల కింద వాటి పేర్లు రాయండి.
- వీటిలో ఏదైనా మీ ప్రాంతంలో ప్రదర్శింపబడటం చూశారా? మీ అనుభవాన్ని తరగతిలో పంచుకోండి.

ఈ అధ్యాయంలో 20వ శతాబ్దంలో ప్రదర్శన కళాకారుల గురించి తెలుసుకుందాం. పాటలు, నాట్యం, నాటకాలు ప్రదర్శించే వాళ్లని ప్రదర్శన కళాకారులు అంటారు. చిత్ర కళాకారులు, శిల్ప కళాకారులు, రచయితలు వంటి కళాకారులకీ ఈ కళాకారులకీ తేడా ఉంది. ప్రదర్శన కళాకారుల పనిని భద్రపరచలేము – ప్రతిసారీ వాళ్లు కొత్తగా ప్రదర్శించాల్సి ఉంటుంది.

చాలా వరకు జానపద కళలలో ప్రజలే పాల్గొంటారు. రైతాంగ, గిరిజన స్త్రీ, పురుషులు తమ పనిలో భాగంగా లేదా పండుగలు, తీరిక సమయాల్లో ఆడి, పాడతారు. తెలంగాణలో వ్యవసాయ కూలీల రోజువారీ శ్రమనుంచి 'చుట్టుకాముడు' అనే కళారూపం రూపు దిద్దుకుంది.

పనిలో పాడుకునే పాటలే నాట్యం చేస్తూ పాడే పాటలుగా మారాయి. సాధారణంగా వెన్నెల రాత్రులలో మహిళలు చుట్టుకాముడు పాటలు పాడుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆడతారు. అదే విధంగా గ్రామాల్లోని ఆడపిల్లలు చెట్లకు ఉయ్యాలలు కట్టి ఊగుతూ ఉయ్యాల పాటలుగా లక్ష్మి, గౌరీ దేవతలకు సంబంధించిన భక్తి కథలను తెలిపే పాటలు పాడేవాళ్లు. అనేక ఇతర కళారూపాలను ప్రత్యేక బృందాలు ప్రదర్శించేవారు.

- ప్రత్యేక సందర్భాలలో కుటుంబ సభ్యులు పాడేపాటలు, చేసే నాట్యాల గురించి మీ తల్లిదండ్రులతో, తాత, అవ్వలతో మాట్లాడి తెలుసుకోండి. సందర్భం, నమూనా పాటలతో ఒక జాబితా తయారుచేయండి. ఇటీవల కాలంలో ఈ ప్రదర్శనల్లో ఎటువంటి మార్పులు వచ్చాయి? మీరు తెలుసుకున్న విషయాలు తరగతిలో మిగిలిన విద్యార్థులతో పంచుకోండి.
- మీలో ఎవరికైనా ఈ పాటలు, నాట్యాలు తెలిసి ఉంటే తరగతి గదిలో ప్రదర్శించండి.

SCERT, TELANGANA

## Different forms of dances

### Yaksha Ganam

Yaksha Ganam or Jakkula Bhagavatham or Veedhi Bhagavatham is a popular telugu folk art. As the artists dance rhythmatically, this is also called "Chindu Bhagavatham". Books like *Panditharadhya charitra* and *Basava Puranam* tell us that it became popular from the 13th century. They perform on a stage that have a cover on the public places. Initially, all the different roles were played by a single person by singing and dancing. But today, each role would be performed by a different artist. It is not the action itself that is important but the narration of the story which is important. These are a mix of dialogue, songs and poem. The stage perfomers are accompanied by tabala, harmonium and singing chorus. Movement of the actor's legs and hands exhibit different expressions according to the role and its importance. The roles played by different artists can be identified by their costumes and specific props or weapons with them. Each story can have different roles such as Gods, kings, ministers, soldiers, brahmins, peasants, common people, jokers etc.

Some of the most narrated stories are *Sugreeva Vijayam, Bala Nagamma Katha, Rambha Rampala, Chitrangada Vilasam,* and *Krishnarjuna Yuddam*.. Traditionally, plays were performed mostly by people of *Chindu* caste. Today, however, many people, irrespective of caste, come forward and learn this performing art.

### Gusadi :

Raja Gonds of Adilabad celebrate Deepavali with a lot of fanfare. The dance they perform during this celebrations is called 'Gusadi'. They decorate themselves in colourful costumes of peacock feather, deer horn etc. It is accompanied by musical instruments like *Dappu, Tudumu, Pipri* and *Kalikom.*

### Sadir Natyam :

A solo dance form performed for centuries by *devadasis* in temples and eventually, in the royal courts of South India, especially in Tamil Nadu.

### Lambadi :

Lambadi, a semi-nomadic tribe in Telangana, has dances inspired by the movements associated with daily tasks like harvesting, planting and sowing. The costumes, embroidered with glass-beads and shining discs, are beautiful. When they perform on festivals like Dussehra, Deepavali and Holi, people pay them money.

### Kuravanji :

A group dance by women, interpreting literary or poetic compositions, typically on the theme of fulfillment of the love of a girl for her beloved.

### Kuchipudi :

A group form of dance drama from Kuchipudi, a village in Andhra Pradesh, with all roles performed by men and themes based on mythology.

SCERT, TELANGANA

## వివిధ నాట్యరూపాలు

### యక్షగానం :

యక్షగానం లేదా జక్కుల భాగవతం లేదా వీధి భాగవతం ఒక ప్రసిద్ధి తెలుగు జానపద కళారూపం. కళాకారులు లయబద్ధంగా నాట్యం చేస్తూ చిందులు వేయడం వలన దీనికి చిందు భాగవతం అనికూడా అంటారు. 13వ శతాబ్ధం నుండి ఇది బాగా ప్రచుర్యంలోకి వచ్చినట్లు పండితారాధ్య చరిత్ర, బసవపురాణం వంటి గ్రంథాల ద్వారా తెలుస్తుంది. బహిరంగ స్థలాల్లో, నాలుగు రోడ్ల కూడళ్ళలో వేదికపై పందిరివేసి ప్రదర్శిస్తారు. ప్రారంభంలో అనేక రకాల పాత్రలను ఒక్కరే ప్రదర్శిస్తూ, పాటలు పాడుతూ నాట్యం చేసేవాడు. కాని నేడు ఒక్కొక్క పాత్రను వేరు వేరు కళాకారులు పోసిస్తున్నారు. ఇందులో నటన ప్రధానం కాదు. కాని కథ యొక్క వివరణ చాలా ప్రధానమైనది. ఈ యక్షగానం సంభాషణలు, పాటలు, మరియు పద్యాలతో కలిసి ఉంటుంది. వేదికపై ప్రదర్శించే వారితో పాటు తబలా, హార్మోనియం వాయించేవారు, కోరస్ పాడేవారు ఉంటారు. నటుల కాళ్ళు, చేతుల కదలికలు వివిధ రకాల భావాలను పాత్రను బట్టీ, ప్రాముఖ్యతను బట్టీ, వేర్వేరుగా ఉంటాయి. వారు ధరించే పాత్రలను బట్టీ దుస్తులు, ఆయుధాలు మరియు ఇతర ప్రత్యేకాంశాలు ధరిస్తారు. ఒక్కొక్క కథలో దేవుళ్ళు, రాజులు, మంత్రులు, సైనికులు, బ్రాహ్మణులు, రైతులు, సాధరణ ప్రజలు, జోకర్లు వంటి వేర్వేరు పాత్రలు ఉంటాయి.

సుగ్రీవ విజయం, బాలనాగమ్మ కథ, రంభరంపాల, చిత్రాంగధ విలాసం మరియు కృష్ణార్జున యుద్ధం వంటివి వారు ప్రదర్శించే ముఖ్యమైన కథలలో కొన్ని. సాంప్రదాయంగా యక్షగానులు ఎక్కువగా చిందు కులానికి చెందిన (ఆశ్రిత) వారు ప్రదర్శించేవారు. ఇప్పుడు కులంతో సంబంధం లేకుండా, అనేక మంది ఈ కళను నేర్చుకోవడానికి ముందుకు వస్తున్నారు.

### గుసాడి

ఆదిలాబాద్‌కి చెందిన రాజగోండ్లు దీపావళిని పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఈ సందర్భంగా వీరు చేసే నాట్యాన్ని గుసాడి అంటారు. వీరు నెమలి ఈకలు, దుప్పి కొమ్ములు వంటి వాటితో చక్కగా అలంకరించుకుంటారు. దీనితో పాటు డప్పు, తుడుం, పిప్రి, కలికోం వంటి వాద్య పరికరాలతో సంగీతం వాయిస్తారు.

### సదిర్ నాట్యం

ఇది ఒక్కరు చేసే నాట్యం. శతాబ్దాలుగా దేవాలయాల్లో దేవదాసీలు ఈ నాట్యం చేసే వాళ్లు. దక్షిణ భారతంలో ప్రత్యేకించి తమిళనాడులో రాజదర్బారులో ప్రదర్శించేవాళ్లు.

### లంబాడి

తెలంగాణలో లంబాడీలు పాక్షిక సంచార జాతులు. విత్తటం, నాటటం, కోయటం వంటి రోజువారీ పనులతో ముడిపడిన కదలికల ఆధారంగా వీరి నాట్యాలు ఉంటాయి. పూసలు, అద్దాలతో కుట్టిన వాళ్ల బట్టలు చాలా అందంగా ఉంటాయి. దసరా, దీపావళి, హోలి వంటి పండుగలప్పుడు వాళ్లు ప్రదర్శనలు ఇస్తే ప్రజలు డబ్బులు ఇచ్చేవాళ్లు.

### కురవంజి

మహిళలు చేసే బృందనాట్యం. ప్రత్యేకించి ప్రేమికుడి ప్రేమను పొందే అంశంతో అమ్మాయిలు సాహిత్యం లేదా కవితా రూపంలో ప్రదర్శించే బృందనాట్యం.

### కూచిపూడి

ఆంధ్రప్రదేశ్‌లోని కూచిపూడి గ్రామానికి చెందిన ఒక నృత్య నాటకం. ఇందులో పాత్రలన్నింటిని పురుషులే అభినయిస్తారు. ఇది పురాణాలకు సంబంధించిన కథాంశాలతో కూడినది.

SCERT, TELANGANA



*Fig 21.1: Yaksha Ganam*

Over the ages, artistes like dancers, storytellers, singers, actors etc. have not only entertained people and given them aesthetic experience, but also helped to communicate spiritual messages and criticise the ills of our society and suggest alternatives. Performing *artistes* could play a powerful social role by mobilising people for important social causes. *Fakeer patalu, Bairagi patalu, Dandaganam, Latkorusaab* etc. were songs sung by travelling *fakirs* and *bairagis*. They were sung in Telugu and Deccani Urdu and mixed language.

Several other art forms required larger teams like in Burrakatha and *Golla Suddulu*.

It is said that initially these Golla Suddulu were practiced by shepherds who migrated from place to place. Some of them were associated with religious groups like *Virashaivas*.

- Have you seen any such performances by travelling *artistes*? Tell your class mates about them, who they were, what they sang and how were they treated by the audience.
- If any such artistes live nearby, meet them and find out about their lives and art.

How did the performing *artistes* earn a livelihood? Some *artistes* travelled from place to place giving their performances. Such *artistes* were patronised by the village headman or the landlord and ordinary villagers. They also collected grains from the villagers. They were highly regarded as *artistes* and were welcomed in any village for the entertainment they provided. They were an essential part of temple festivals and annual village festivals. People also organised special performances as they believed that they would help in bringing rain and ward off evil.

Many *artistes* did not travel like this but were attached to the palaces of zamindars, kings and emperors.



*Fig 21.2: Gusadi Dance*

SCERT, TELANGANA



చిత్రం 21.1 : యక్షగానం

శతాబ్దాలుగా నాట్య కళాకారులు, కథలు చెప్పేవాళ్లు, పాటలు పాడేవాళ్లు, నాటకాలు వేసే వాళ్లు ప్రజలకు వినోదం, రసాస్వాద అనుభూతులు అందించటమే కాకుండా ఆధ్యాత్మిక సందేశాలు ఇచ్చేవాళ్లు. సమాజంలోని దురాచారాలను విమర్శించి ప్రత్యామ్నాయాలను సూచించేవాళ్లు. విస్తృత సామాజిక లక్ష్యాల కోసం ప్రజలను సమీకరిస్తూ ఈ ప్రదర్శన కళాకారులు కీలకపాత్ర పోషించేవాళ్లు. ఫకీరు పాటలు, బైరాగి పాటలు, దండగానం, లత్కోరుసాబ్ మొదలైన వాటిని సంచార బైరాగులు, ఫకీర్లు పాడేవాళ్లు. అవి తెలుగులో, దెక్కనీ ఉర్దూలోనే కాకుండా రెండు భాషలూ కలగలిపి కూడా ఉండేవి.

బుర్రకథ, గొల్లసుద్దులు వంటి అనేక ఇతర కళా రూపాలకు పెద్ద బృందం అవసరం.

మొదట ఒక ఊరినుంచి వేరొక ఊరు వెళ్లే గొర్రెల కాపరులు ఈ కళారూపాలను ప్రదర్శించేవాళ్లు. వీళ్లలో కొంతమంది వీరశైవం వంటి మత సాంప్రదాయాలకు చెందిన వాళ్లు కూడా ఉండేవాళ్లు.

- ఊరూరూ తిరిగే కళాకారులు ప్రదర్శించేవాటిని మీరు ఏమైనా చూశారా? వాళ్లు ఎవరు, ఏం చేశారు, ప్రేక్షకులు వాళ్లపట్ల ఎలా వ్యవహరించారు వంటి వివరాలను తోటి విద్యార్థులతో పంచుకోండి.
- అటువంటి కళాకారులు దగ్గరలో నివసిస్తూ ఉంటే వాళ్లని కలుసుకుని వాళ్ల కళలు, జీవితాల గురించి తెలుసుకోండి.

ప్రదర్శన కళాకారులు తమ మనుగడ ఎలా సంపాదించుకునేవాళ్లు? కొంతమంది కళాకారులు ప్రదర్శనలు ఇస్తూ ఊరూరా తిరిగేవాళ్లు. ఇటువంటి కళాకారులను గ్రామపెద్ద లేదా భూస్వామితో పాటు సాధారణ ప్రజలు కూడా ఆదరించేవారు. గ్రామప్రజలు ఈ కళాకారులకు ధాన్యం ఇచ్చేవాళ్లు. వాళ్లని కళాకారులుగా ప్రజలు గౌరవించేవాళ్లు, వాళ్లు అందించే వినోదానికి ప్రజలు వాళ్లని స్వాగతించే వాళ్ళు. గుడులలో జరిగే పండుగలలో, ఊరిలో జరిగే ఉత్సవాల్లో వీళ్లు తప్పనిసరిగా పాల్గొనేవాళ్లు. వానలు కురుస్తాయని, చెడు దరిచేరకుండా ఉంటుందని నమ్మటం వల్ల ప్రజలు వీళ్లతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసేవాళ్లు.

చాలామంది కళాకారులు ఊరూరు తిరగకుండా చక్రవర్తులు, రాజులు, జమీందార్ల పోషణలో ఉండే వాళ్లు.



చిత్రం 21.2 : గుసాడి నాట్యం

SCERT, TELANGANA

They spent most of their time learning and teaching and performing for their patrons in courts and palaces.

We will first read about some travelling *artists* - Burrakatha and Tholubommalata performers.

## Burrakatha

*Burrakatha* is a Telugu art form of storytelling. The origin of *Burrakatha* is associated with *Virashaiva* movement in 12th and 13th centuries.

The term *'burra'* refers to *'tambura'* a stringed instrument worn across the right shoulder of the main performer *(kathakudu)*. Usually, this art is practiced by a team of two or three people from the same family of certain social groups like *picchuguntla* or *jangalu*. In this form of narration, the main storyteller tells the story while playing a *tambura* and dancing wearing *andelu* (anklets). He dances rhythmically forward and backward on the stage while reciting a story. The performer also wears a hollow ring over his right thumb with which he beats the basic tempo of the songs. One or two associates assist the main narrator with a two-headed earthern drum called *dakki* or *budike.*

The drummer to the right of the performer comments on contemporary political and social issues even if the story is mythological and the drummer on the left provides comic relief.

*'Vinara Bharata Veera Kumara Vijayam Manadera'*, *'Tandana Tana'* is the popular refrain of the *Burrakatha.* Performance begins in the evening with songs in praise of various gods. Then the *kathakudu* introduces the main story by telling about the place, time and context of the story, while the assistants repeat the refrain of the narrative.

Burrakatha is performed mostly during Dasara or Sankranti festival seasons. Mostly, mythological stories from epics like the Ramayana and the Mahabharata and some stories of kings like *Kambojaraju katha, Bobbili katha, Palnati katha, Katamaraju katha* etc. are told.

Nazar performed many *Burrakathas* during the Telangana movement. The Telangana *artistes* also began to compose and perform new *Burrakathas* to campaign among people. The more notable among these were Tirunagari Ramanjaneylus '*Telangana Veera-yodhulu'*, Aduri Ayodhya Rama's '*Naizam Viplavam'* S.K. Chaudh-ary's *Kasim Razvi' and* Sunkara Satyanarayna's *'Kashta Jivi'*. These *Burrakathas* focused on the socio-economic problems of the people and the heroic deeds of the leaders of the movement. For example, Sunkara Satyanarayana's '*Telangana*' was written in 1944. It focused on the heroism of Shaik Bandagi, a Muslim peasant, who fought valiantly against the oppression of the feudal landlord, Visnuru Deshmukh.



*Fig 21.3: Photo of Burrakatha performance*

SCERT, TELANGANA

ఈ కళలను అభ్యసిస్తూ, ఇతరులకు నేర్పుతూ, దర్బారులో, మహల్లులో ప్రదర్శనలు ఇస్తూ వీళ్లు కాలం గడిపేవాళ్లు.

ముందుగా మనం బుర్రకథ, తోలుబొమ్మలాట మొదలైన సంచార కళాకారుల గురించి తెలుసుకుందాం.

## బుర్రకథ

బుర్రకథ అనేది తెలుగులో కథచెప్పే కళారూపం. 12, 13వ శతాబ్దంలో వీరశైవ ఉద్యమ నేపథ్యంలో బుర్రకథ ఏర్పడింది.

దీంట్లో ప్రధాన కథకుడు కుడి భుజం మీదగా వేసుకునే తంత్రి వాద్యమైన తంబురను 'బుర్ర' అంటారు. సాధారణంగా ఈ కళను పిచ్చుగుంట్ల లేదా జంగాలు వంటి కులాలు/ తెగలకు సంబంధించిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు లేదా ముగ్గురు ప్రదర్శిస్తారు. దీంట్లో కథకుడు అందెలు వేసుకుని ఆడుతూ, తంబుర మీటుతూ కథ చెబుతాడు. ఈ కథచెపుతూ అతడు రంగస్థలం మీద లయబద్ధంగా ముందుకీ వెనక్కీ కదులుతుంటాడు. కథకుడు కుడిచేయి బొటనవేలుకు అందెలు తొడుక్కొని పాటకు అనుగుణంగా తాళం వేస్తుంటాడు. ప్రధాన కథకుడికి ఒకరు లేదా ఇద్దరు వంతగాళ్లు ఉంటారు. వీళ్ల చేతిలో దక్కి లేదా బుడికె అనే మట్టితో చేసిన మృదంగంలాంటి పరికరం ఉంటుంది.

కుడిచేతివైపున ఉండే వంతగాడు పౌరాణిక, జానపద కథలలో సైతం ప్రస్తుత సామాజిక, రాజకీయ అంశాలను చొప్పిస్తూ వ్యాఖ్యానిస్తుంటాడు. ఎడమ చేతివైపు ఉండే వంతగాడిది ప్రధానంగా హాస్యగాని పాత్ర.

'వినరా భారత వీర కుమార విజయం మనదేరా', 'తందాన తాన' అన్నది బుర్రకథలో తరచు వినిపించే పల్లవి. బురక్రథ వివిధ దేవుళ్లను కీర్తిస్తూ సాయంత్రం మొదలవుతుంది. స్థల, కాల, సందర్భ వివరాలతో కథకుడు కథను పరిచయం చేస్తాడు, వంతగాళ్లు వంత పాడుతుంటారు.

బుర్రకథను ఎక్కువగా దసరా లేదా సంక్రాంతి పండుగ సందర్భాల్లో ప్రదర్శిస్తారు. సాధారణంగా రామాయణ, మహాభారతంలోని కథలు, కాంభోజరాజు కథ, బొబ్బిలి కథ, పల్నాటి కథ, కాటమరాజు కథ వంటి రాజుల కథలు చెబుతారు.

తెలంగాణ సాయుధ పోరాట సమయంలో నాజర్ అనేక బుర్రకథ ప్రదర్శనలు ఇచ్చాడు. ఉద్యమం కోసం తెలంగాణ కళాకారులు కొత్త బుర్రకథలను రాసి ప్రదర్శించారు. వాటిల్లో తిరునగిరి రామాంజనేయులు 'తెలంగాణ వీరయోధులు', ఆదూరి అయోధ్య రామ 'నైజాం విప్లవం', ఎస్.కె. చౌదరి 'కాసిం రజ్వీ', సుంకర సత్యనారాయణ 'కష్టజీవి' ఎన్నదగినవి. ఈ బుర్ర కథలలో ప్రజల సామాజిక- ఆర్థిక సమస్యలు, ఉద్యమ నాయకుల సాహస గాథలు ప్రధానంగా ఉండేవి. ఉదాహరణకు సుంకర సత్యనారాయణ 1944లో 'తెలంగాణ' అన్న బుర్రకథ రాశాడు. విస్నూరి దేశ్‌ముఖ్ అనే భూస్వామి దౌర్జన్యాలు, అణచి-వేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ముస్లిం పేదరైతు షేక్ బందగి సాహసాలను వివరించే కథ ఇది.



చిత్రం 21.3 : బుర్రకథ ప్రదర్శన

SCERT TELANGANA

Presently, Burrakatha troupes are being patronised by the Government for creating awareness on various social issues like literacy, AIDS etc. *Burrakatha* performances are broadcast on TV but the traditional performers have left this art form as their place has been taken over by other forms of entertainment and have no more patrons in the villages.

## Tholubommalata

This is a shadow puppet show performed by travelling *artists.* Puppets are made of animal skins. These hides are tanned, made translucent and cut into various shapes and sizes. The sizes of puppets range from one to six feet depending upon the age and nature of the characters. The brightly painted puppets have joints at the shoulders, elbow and hip, all secured for manipulation by a string.

### Performance

Traditional shadow theatre has a narrative text, which is presented in poetic form. Neither the narrator nor the singers are visible to the audience. Through variations in pitch, the actor gives each puppet its own voice.

Performances begin at 9 p.m. and last throught the night. The troupe of shadow puppeteers consists of eight to twelve artistes. The troupe have at least two women for singing and speaking the dialogues for female characters, two men for male characters, three instrumentalists to play the harmonium, *sruthi,* and cymbals and one assistant who quickly supplies puppets and maintains the lamps.



*Fig 21.4: Tholubommalata*

They select an open place in the village for the stage, planting four-bamboo sticks to form a rectangle shape with a white cloth tied to the poles. The commentator is behind the curtain and there is a row of lights that throws the shadow on the screen.

## The Themes of the plays

The performances draws from the epics like Ramayana and Mahabharata and local legend with raucous humor and wisecracks about current events. For epics, the troupe uses regional versions. They write new stories very rarely. Performers are mostly wandering troupes. They wander for nine months in a year from village to village giving performances in return for money and grains.

With the advent of modern means of information and entertainment like films and television, people are turning away from traditional forms of performing arts. The landlords and headmen no longer patronise *artistes* as they did in the past. As a result, the folk *artistes* are facing a decline and crisis of livelihood.

SCERT TELANGANA

ప్రస్తుతం అక్షరాస్యత, ఎయిడ్స్ వంటి అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించటానికి ప్రభుత్వం బుర్రకథ బృందాలను ఆదరిస్తోంది. బుర్రకథలు టీవీలో ప్రసారమవుతున్నాయి. అయితే గ్రామాలలో తమ స్థానాన్ని ఇతర వినోద సాధనాలు ఆక్రమించడం వల్ల ప్రజల ఆదరణను కోల్పోయిన సంప్రదాయ కళాకారులు ఈ కళను వదిలి వేశారు.

### తోలుబొమ్మలాట

సంచార కళాకారులు తెరవెనక నుంచి ప్రదర్శించే తోలు బొమ్మలాట ఇది. తోలుబొమ్మలను జంతు చర్మంతో చేస్తారు. జంతుచర్మాన్ని శుద్ధిచేసి, కొంత మేరకు పారదర్శకంగా చేస్తారు. తరవాత రకరకాల ఆకారాలు, పరిమాణాలలో కత్తిరిస్తారు. పాత్ర వయసు, స్వభావాలను బట్టి తోలుబొమ్మలు 1 నుంచి 6 అడుగుల వరకు ఉంటాయి. రంగు రంగులతో ఉండే ఈ తోలుబొమ్మలు మెడ, భుజం, మోచేయి, తుంటి, మోకాలు వద్ద అతుకులతో ఉంటాయి. వీటికి ఉండే కట్టెపుల్లలతో అవి కదిలేటట్లు చేస్తారు.

### ప్రదర్శన

సంప్రదాయ తోలుబొమ్మలాటలో కథనం పాటలాగా ఉంటుంది. కథకుడుగానీ, గాయకులుగానీ ప్రేక్షకులకు కనపడరు. గొంతు మార్చటం ద్వారా ఒక్కొక్క పాత్రకి ఒక ప్రత్యేకతను కథకులు ఇస్తారు.



చిత్రం 21.4 : తోలుబొమ్మలాట

ఈ ప్రదర్శనలు సాధారణంగా రాత్రి 9 గంటలకు మొదలయ్యి రాత్రంతా కొనసాగుతాయి. తోలుబొమ్మలాట బృందంలో 8 నుండి 12 మంది కళాకారులు ఉంటారు. సాధారణంగా ఈ బృందంలో మహిళా పాత్రలకు గొంతు ఇచ్చే ఇద్దరు మహిళలు, పురుష పాత్రలకు ఇద్దరు పురుషులు, హార్మోనియం, శృతి, తప్పెట వంటి ముగ్గురు వాయిద్యకారులు, తోలుబొమ్మలను అందించటానికి, దీపాలను చూసుకోటానికి ఒక సహాయకుడు ఉంటారు.

ప్రదర్శనకు ఊరిలో బహిరంగ ప్రదేశాన్ని ఎన్నుకుంటారు. చతురస్రాకారంలో నాలుగు వెదురుబొంగులకు తెల్లని గుడ్డకట్టి తెరగా ఉపయోగిస్తారు. కథకుడు లేదా వ్యాఖ్యాత తెరవెనక ఉంటాడు. తెరకు ముందు ఉండే దీపాల వల్ల తోలుబొమ్మలు కనపడతాయి.

### తోలుబొమ్మలాటలో ప్రదర్శించే అంశాలు

ప్రధానంగా రామాయణ, మహాభారతం వంటి ఇతిహాసాలు, స్థానిక వీరగాథలకు సంబంధించిన అంశాలను ప్రదర్శనకు ఎంచుకుంటారు. పెద్దపెట్టున ఉండే హాస్యం, ప్రస్తుత పరిస్థితులపై చెణుకులు ఉంటాయి. ఇతిహాసాలలో అంశాన్ని తీసుకున్నప్పుడు స్థానికంగా ప్రచారంలో ఉన్న కథనాన్ని ఎంచుకుంటారు. కొత్త కథలు చాలా అరుదుగా రాస్తారు. ఈ ప్రదర్శకులు సాధారణంగా ఒక ఊరినుంచి మరొక ఊరికి తిరుగుతుంటారు. గ్రామస్తుల నుంచి డబ్బులు, ధాన్యం తీసుకుంటూ, ప్రదర్శనలు ఇస్తూ ఇలా సంవత్సరంలో తొమ్మిది నెలలపాటు సంచారం చేస్తుంటారు.

సినిమాలు, టెలివిజన్ వంటి ఆధునిక సమాచార, వినోద రూపాలు అందుబాటులోకి రావటంతో సంప్రదాయ ప్రదర్శన కళలకు ప్రజల ఆదరణ తగ్గిపోతూ ఉంది. అంతే కాకుండా గతంలో మాదిరి గ్రామ పెద్దలు, భూస్వాములు ఈ కళాకారులకు పోషకులుగా ఉండటం లేదు. ఈ కారణంగా జానపద కళలు క్షీణించిపోతున్నాయి, కళాకారులు జీవనోపాధి సమస్యను ఎదుర్కొంటున్నారు.

SCERT, TELANGANA

Since they are travelling *artistes*, they also lack modern school education and the only other profession they can adopt is that of unskilled workers.

The government has stepped in to use some of these art forms to propagate government programmes. Many traditional troupes are now performing plays on themes like sanitation, healthcare, girl's education, family planning and environment. Such scripts are generally provided by the government who sponsors the shows.

Some families of *Tholubommalata artistes* have also opted for alternate sources of livelihood like production of decorative lampshades and wall hangings of leather.

- Do you think it is important to preserve the folk art traditions when TV and films are becoming the dominant forms of entertainment? Give your reasons.
- What changes do you see in the position of the *artistes* and the subject of their performances since the time of the national movement?
- Why do you think did the nationalists and communists try to revive and renew folk arts?

**Bharatanatyam : Its decline and revival**

A large number of classical dance forms of India trace their origin to Bharata's book 'Natyashastra'.



*Mogulaiah Playing Kinnera Instrument*

Today, the name Bharatanatyam refers to a particular dance form of Tamilnadu. However, a hundred years ago, the name Bharatanatyam was not in use.

What we know as Bharatanatyam today springs from *Sadir Natyam*. These dances were actually performed by *devadasis* as a part of temple worship.

A *devadasi*, whose name means slave (*dasi*) of god (*deva*), is an artist dedicated to the services of a temple. The dance of the *devadasi* was integral to the temple ritual and worship. Young girls were dedicated to temples as an offering to gods by their parents. They were not allowed to marry and were exploited by priests and influential men. Their children continued to live like them. *Devadasi* families specialised in the arts of music and dance, and with the *nattuvanars* (dance masters, who usually were male children of *devadasis*), they maintained these traditions from generation to generation.

A law ending the *devadasi* system (of dedicating girls to temples) was enacted between 1934 and 1947 in Bombay and Madras Presidency. Bhagya Reddy Varma led a campaign against it in Hyderabad state and persuaded the Nizam to end the *devadasi* system in the state.

SCERT, TELANGANA

వీళ్లు సంచార కళాకారులు కావటంవల్ల వాళ్ల పిల్లలు ఆధునిక పాఠశాలల్లో చదువుకునే అవకాశం లేదు. ఇక వాళ్లకు మిగిలింది నైపుణ్యంలేని కూలిపని చేయటమే.

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయటానికి ఈ కళారూపాలను ఎంచుకోవటం ద్వారా ప్రభుత్వం కొంతమేరకు సహాయపడుతోంది. పారిశుద్ధ్యం, ఆరోగ్య సేవలు, ఆడపిల్లల చదువులు, కుటుంబ నియంత్రణ, పర్యావరణం వంటి అంశాలపై అనేక సంప్రదాయ బృందాలు ప్రదర్శనలు ఇస్తున్నాయి. ఇటువంటి ప్రదర్శనలలో చెప్పాల్సిన అంశాన్ని ఈ ప్రదర్శనలకు ప్రాయోజకులైన ప్రభుత్వమే అందచేస్తుంది.

తోలుబొమ్మలాట కళాకారుల్లో కొన్ని కుటుంబాలు తోలుతో చేసి గోడకు వేలాడదీసే బొమ్మలు, విద్యుత్తు దీపాలకు అలంకరణలు వంటి ప్రత్యామ్నాయ జీవనోపాధులను చేపట్టారు.

- టీవి, సినిమాలు ప్రధాన వినోద సాధనాలుగా మారుతున్న పరిస్థితుల్లో సంప్రదాయ జానపద కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందా? కారణాలు పేర్కొనండి.
- జాతీయ ఉద్యమ కాలంలో కళాకారుల పరిస్థితుల్లో, వాళ్లు ఇచ్చే ప్రదర్శనల్లోని అంశాల్లో ఎటువంటి మార్పులు చోటు చేసుకున్నాయి?
- జాతీయవాదులు, కమ్యూనిస్టులు జానపద కళలను పునరుద్ధరించటానికి ఎందుకు ప్రయత్నించారు?

## భరతనాట్యం – క్షీణత, పునరుజ్జీవనం

భారతదేశంలోని సంప్రదాయ నృత్యాలలో అనేకం తమ మూలాలు భరతుడు రాసిన 'నాట్యశాస్త్రం'లో ఉన్నాయని పేర్కొంటాయి.



కిన్నెర వాయిద్యాన్ని వాయిస్తున్న మొగులయ్య

ఏదేమైనా ఈనాడు భరతనాట్యం అన్నది తమిళనాడుకు చెందిన ఒక ప్రత్యేక నాట్యరూపాన్ని సూచిస్తుంది. వంద సంవత్సరాల క్రితం భరతనాట్యం అన్నపదం ఉపయోగంలో లేదు.

మనకి ఈనాడు తెలిసిన భరతనాట్యం సదిర్ నాట్యంనుండి ఉద్భవించింది. సదిర్ నాట్యాన్ని దేవాలయాల్లో ఆరాధనలో భాగంగా దేవదాసీలు ప్రదర్శించేవాళ్లు. దేవాలయాలలో సేవలకు అంకితం చేసిన దాసీలను దేవదాసీలు అనేవాళ్లు. ఆలయ పూజలు, ఆచారాలలో దేవదాసీల నృత్యం ఒక భాగం. దేవునికి కానుకగా యుక్తవయస్సులోని ఆడపిల్లలను తల్లిదండ్రులు అర్పించేవాళ్లు. ఇలాంటి ఆడవాళ్లు పెళ్లి చేసుకోకూడదు. పూజారులు, పెద్దమనుషుల చేతిలో వీళ్లు దోపిడీకి గురయ్యేవాళ్లు. దేవదాసీలకు పుట్టిన పిల్లలు వాళ్ల మాదిరే జీవించేవాళ్లు. సంగీత, నాట్య కళల్లో దేవదాసీలు నైపుణ్యాన్ని సాధించారు. నట్టువనార్ల (నాట్యంనేర్పే గురువులు, సాధారణంగా వీళ్లు దేవదాసీలకు పుట్టిన మగ సంతానం) సహాయంతో వీళ్లు తరతరాలుగా తమ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు.

బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో 1934–1947 మధ్య దేవదాసీ వ్యవస్థను (ఆలయాలల్లో/ దేవుళ్లకు ఆడపిల్లలను అంకితం చేయటాన్ని) రద్దుచేస్తూ చట్టం చేశారు. దేవదాసీ విధానానికి వ్యతిరేకంగా హైదరాబాదు రాష్ట్రంలో భాగ్యరెడ్డి వర్మ ఉద్యమాన్ని నడిపి దేవదాసీ వ్యవస్థను అంతంచేయడానికి నైజాంను ఒప్పించాడు.

SCERT, TELANGANA

- Imagine the plight of a young devadasi girl who does not want to live the life of a devadasi. Describe her feelings in an imaginary letter written by her to her friend.

## Revival

E. Krishna Iyer was a freedom fighter and lawyer who had also learnt Bharatanatyam. He would perform it in female costume to remove the stigma associated with the dance, and campaigned to raise public interest in the art. He also played a role in founding the Music Academy in Madras (now Chennai), and used its platform to present Bharatanatyam performances by *devadasis*.

Bharatanatyam attracted young *artistes* from respectable families. Initially, met with shock, their participation ultimately helped to shift public opinion in favour of reviving the art.



Fig 21.5: Oggu katha Performance

Also during this time, Western *artistes* like the Ballerina Anna Pavlova started taking interest in the artistic heritage of India, while the spiritual heritage of India was being promoted by Westerners in the Theosophical movement.



Fig 21.6: Rukmini Devi

Rukmini Devi had trained in ballet under a pupil of Anna Pavlova's, but Pavlova advised Rukmini Devi to learn Indian classical dance instead. Raised in a Theosophist family, Rukmini Devi's unique background equipped her to reform the existing Bharatanatyam to emphasise its spirituality.

An association of *devadasis* joined the effort to revive Bharatanatyam. Its ranks included a teacher of Rukmini Devi as well as *artistes* like Bangalore Nagaratnamma and the legendary dancer Bala-saraswati. They advocated preserving the tradition, and also keeping it in the hands of the *devadasi* community.

SCERT, TELANGANA

- దేవదాసీ జీవితం గడపటం ఇష్టంలేని ఆ కుటుంబంలో పుట్టిన అమ్మాయి కష్టాలు ఊహించుకోండి. ఆమె తన మిత్రురాలికి తన వ్యధను వ్యక్తపరుస్తూ ఉత్తరం రాసినట్టు ఊహించుకుని ఆ ఉత్తరం మీరు రాయండి.

## పునరుద్ధరణ

లాయరు, స్వాతంత్ర్య పోరాటయోధుడైన ఇ.కృష్ణ అయ్యర్ భరతనాట్యం నేర్చుకున్నాడు. దీనికున్న కళంకాన్ని తొలగించటానికి అతడు మహిళా వేషధారణలో నాట్య ప్రదర్శనలు ఇచ్చేవాడు. ఈ కళలో ప్రజలకు ఆసక్తి కలిగించటానికి ఉద్యమించాడు. మద్రాసు (ప్రస్తుత చెన్నై)లో సంగీత అకాడమీని స్థాపించటంలో కూడా అతడు పాత్ర పోషించాడు. ఈ వేదికపై నుంచి దేవదాసీల ద్వారా భరతనాట్య ప్రదర్శనలు ఇప్పించాడు.

గౌరవప్రదమైన కుటుంబాల నుంచి కూడా యువ కళాకారులు భరతనాట్యం పట్ల ఆకర్షితులు కాసాగారు. ప్రజలు ముందుగా విభ్రాంతికి గురైనా గౌరవప్రదమైన కుటుంబాలు దీంట్లో భాగస్వాములు కావటంతో ఈ కళ పునరుద్ధరణకు అనుకూలంగా ప్రజామద్దతు కూడా తోడయ్యింది.



చిత్రం 21.5 : 'ఒగ్గుకథ' కళారూప ప్రదర్శన

ఇదే సమయంలో బ్యాలెరినా అన్నా పావ్‌లోవా వంటి పాశ్చాత్య కళాకారులు భారతీయ సాంస్కృతిక వారసత్వంపై ఆసక్తి కనబరచసాగారు. థియోసాఫికల్ ఉద్యమంలోని పాశ్చాత్యులు భారతీయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రచారం చేయసాగారు.

అన్నా పావ్‌లోవా శిష్యురాలి వద్ద రుక్మిణీదేవి బ్యాలే నృత్యం నేర్చుకుంది. భారతీయ సంప్రదాయ నృత్యం నేర్చుకోమని రుక్మిణి దేవికి పావ్‌లోవా సలహా ఇచ్చింది. థియోసోఫిస్ట్ కుటుంబంలో పెరిగిన ప్రత్యేక నేపథ్యం వల్ల అప్పటి భరతనాట్యాన్ని సంస్కరించి దాంట్లోని



చిత్రం 21.6 : రుక్మిణీదేవి

ఆధ్యాత్మికతను వెలికి తీయటం రుక్మిణీదేవికి సాధ్యమయ్యింది.

భరతనాట్యం పునరుద్ధరణకు దేవదాసీల సంఘం ఒకటి చేతులు కలిపింది. రుక్మిణీదేవి గురువుతోపాటు బెంగుళూరు నాగరత్నమ్మ వంటి కళాకారులు, బాలసరస్వతి వంటి ప్రఖ్యాత నాట్యకళాకారులు ఉన్నారు. ఈ సాంప్రదాయాన్ని పునరుద్ధరించాలని, అది దేవదాసీల చేతుల్లోనే ఉండాలని వాళ్లు కోరుకున్నారు.

SCERT, TELANGANA

Their argument was that the art would die if separated from the community, while advocates for Bharatanatyam from the educated community argued that the art had to be transferred to respectable hands to be saved. Ultimately, both communities carried on with the dance. It was, after all, the *devadasis* and *nattuvanars* that trained the new dancers from other castes.

Rukmini Devi's debut performance in 1935 was a milestone. Her efforts won over much of the orthodox community of Madras. She went on to found the Kalakshetra institute, to which she attracted many great *artistes* and musicians, with whom she trained generations of dancers.

Balasaraswati promoted the traditional art of the *devadasis*, maintaining that reforms were unnecessary and detracted from the art. Staying true to her *devadasi* lineage, she achieved recognition for her excellence.



*Fig 21.7: Balasaraswati*

The renewed awareness about Bharatanatyam in Indian society allowed many *nattuvanars* to resume their training activities, and many *artists* to enter the field of classical dance. A diversity of styles like Pandanallur, Vazhuvur, and Thanjavur, named after the villages from which the *nattuvanars* came, became recognised. Bharatanatyam soon became the most widespread and popular of the Indian classical dance forms.

- Why do you think it became important for other caste to take over the dance in order to revive it?
- What kind of changes do you think they would have made to the dance to make it respectable?
- On one hand, the traditional custodians of the dance were not allowed to practice it and on the other hand, people of other castes took over the dance to make it respectable. Do you think there is something unjust about this development?

## Bharatanatyam today

In the vital decades after its revival, Bharatanatyam achieved such esteem that by the late 20th century, the demand for learning Bharatanatyam exceeded the infrastructure to support the art and maintain its standards. Today, it is the demand for learning it, rather than a growth in its audience or sponsorship, that fuels the spread of Bharatanatyam.

వాళ్ల నుంచి వేరుచేస్తే ఆ కళ అంతరించిపోతుందన్నది వాళ్ల వాదన. ఈ కళ బతకాలంటే దానిని గౌరవప్రదమైన చేతులకు బదిలీ చేయాలని చదువుకున్నవాళ్లు భావించారు. చివరికి రెండు వర్గాల వాళ్లు ఈ నాట్య పునరుద్ధరణకు దోహదపడ్డారు. ఇతర కులాల నుంచి వచ్చినవాళ్లకి దేవదాసీలు, నట్టువనార్లే శిక్షణ ఇచ్చారు.

1935లో రుక్మిణీదేవి ఇచ్చిన తొలి ప్రదర్శన ఒక మైలురాయి వంటిది. ఆమె ప్రయత్నాల వల్ల మద్రాసులోని సనాతన కుటుంబాలలో అధిక శాతం ఈ నాట్యానికి మద్దతు ఇచ్చాయి. ఆమె కళాక్షేత్ర అనే సంస్థను స్థాపించి గొప్ప కళాకారులను, వాయిద్యకారులను దానికి ఆకర్షింపజేసి వారితో కలసి నాట్యంలో కొన్ని తరాలకు ఆమె శిక్షణ ఇచ్చింది.

దేవదాసీల సంప్రదాయకళను బాలసరస్వతి ప్రోత్సహించారు. ఈ కళలో సంస్కరణలు అవసరం లేదని, దానివల్ల కళ పక్కదారులు పట్టే అవకాశం ఉందని ఆమె భావించారు. ఆమె తన దేవదాసీ వారసత్వానికి కట్టుబడి తన నృత్యకళకు ఎంతో గుర్తింపు సాధించారు.



*చిత్రం 21.7 : బాలసరస్వతి*

భరతనాట్యం పట్ల భారత సమాజంలో తిరిగి ప్రారంభమైన అవగాహన, ఆసక్తి వల్ల ఎంతోమంది నట్టువనార్లు తమ శిక్షణ కార్యకలాపాలను మళ్లీ ప్రారంభించగలిగారు, ఈ సంప్రదాయ నృత్యంలోకి ఎంతో మంది కళాకారులు ప్రవేశించగలిగారు. నట్టువనార్ల గ్రామాలైన పాండనల్లూర్, వఝువూర్, తంజావూర్ పేర్లతో ప్రఖ్యాతిగాంచిన వైవిధ్యభరిత నాట్యరీతులు గుర్తింపు పొందాయి. అనతికాలంలోనే భారతీయ సంప్రదాయ నృత్యాలలో భరతనాట్యం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుని, ఎంతో జనాదరణ పొందింది. భారతీయ సంపదగా అంతర్జాతీయ గుర్తింపు పొందటానికి దానికి ఎంతో సమయం పట్టలేదు.

- ఈ నాట్యాన్ని పునరుద్ధరించటానికి ఇతర కులాలవాళ్లు దాన్ని హస్తగతం చేసుకోవటం ఎందుకు ముఖ్యమయ్యింది?
- ఈ నాట్యాన్ని గౌరవప్రదమైనదిగా చేయటానికి అందులో ఎటువంటి మార్పులు చేసి ఉంటారు?
- ఒక వైపున సంప్రదాయంగా ఈ నాట్యం చేస్తున్నవాళ్లని దాంట్లో కొనసాగనివ్వలేదు, ఇంకోవైపున దానిని గౌరవప్రదంగా మార్చటానికి ఇతర కులాలవాళ్లు దానిని చేజిక్కించుకున్నారు. ఈ మార్పులలో ఏదైనా అన్యాయం జరిగిందా?

## ప్రస్తుత కాలంలో భరతనాట్యం

భరతనాట్యం పునరుద్ధరింపబడిన తరవాత 20వ శతాబ్దం చివరికాలం నాటికి అది ఎంతటి ఆదరణ పొందిందంటే భరతనాట్యం నేర్చుకోటానికి ముందుకు వచ్చిన వాళ్లకు సరిపోయేటంతగా శిక్షణా సదుపాయాలు, దాని ప్రమాణాలను కాపాడే పరిస్థితులు లేవు. ఈనాడు భరతనాట్యానికి ప్రేక్షకులు, ప్రాయోజకుల కంటే నేర్చుకునేవాళ్లు ఎక్కువగా ఉన్నారు కాబట్టి అది విస్తరిస్తోంది.

SCERT, TELANGANA

Dancers, rather than the *nattuvanars*, have become the custodians of the art form. The generation of *nattuvanars* that trained dancers during the revival period was the last generation of exclusive *nattuvanars*. Due to sheer numbers of aspiring dancers, *nattuvanars* no longer are the only trainers.

Many are forced to use recorded music in dance performances to keep the costs down. Dancers today usually can't make a living by performing. With a few exceptions, Bharatanatyam is today a secondary career, or a profession for those with family support. Few dancers can devote their entire lives to training and developing as dancers. To earn money, dancers start teaching early in their careers. This affects the quality of their dance and also their teaching.

Without *nattuvanars*, and with more and more dancers becoming teachers, the unbroken lineage of instruction that maintained the integrity of the dance form has been lost. In the hands of many dancers rather than a few trainers, Bharatanatyam is now subjected to numerous innovations.

While this has been the experience of Bharatanatyam, many other dance forms like *Kathakali, Yakshagana, Odisi, Manipuri* and *Kathak* went through similar experience and struggles. Try to find out about them too.

- What was the special role of the *nattuvanars*? What impact do you think it will have on the dance if they are replaced by dancers themselves?
- In what way has the immense popularity of Bharatanatyam helped it. Has it also created some problems?

***Perini Nrityam*** **:** The dance was performed to worship Lord Siva aggressively in front of a Nataraj idol at the Siva Temples and to motivate soldiers before going to wars. The dance is performed only by males with a breath taking enthusiasm. This dance form has been in practice since the 13th century. A detailed description of perini nrityam




*Perini Nrityam*

'Nritya Ratnavali', written by 'Jayapa Senani', (brother-in-law) a colonel of the Elephant troop under the Kakatiya king Ganapathi deva. Nataraj Ramakrishna, a well-known dancer brought this dance into lime light, performed it along with his disciples and made it popular all over the world.

***Dappu Natyam*** **:** The musical instrument '*Dappu*' made with the hide of goat attracts and makes the people to dance when it is played with two sticks. A group of 15-20 dancers play the drums (Dappu), wearing *Gajjelu* and dance before and during the celebrations and processions.

SCERT, TELANGANA

ఈ కళా రూపానికి నట్టువనార్లు కాకుండా నాట్యం చేసేవాళ్లు సంరక్షకులుగా మారారు. పునరుద్ధరణ కాలంలో నాట్యంలో శిక్షణనిచ్చిన నట్టువనార్లే ఆ వారసత్వానికి చెందిన ఆఖరి తరం. నాట్యం నేర్చుకోవాలని చాలామంది కోరుకుంటూ ఉండటం వల్ల శిక్షణ ఇవ్వటం కేవలం నట్టువనార్లకే పరిమితం కాలేదు.

భరతనాట్య ప్రదర్శనలో ఖర్చులు తగ్గించటానికి చాలామంది రికార్డు చేసిన సంగీతాన్ని ఉపయోగించాల్సి వస్తోంది. ప్రదర్శనల ద్వారా నేడు నాట్యకారులు జీవనోపాధిని సాధారణంగా పొందలేరు. కొన్ని మినహాయింపులు తప్పించి భరతనాట్యం ఈనాడు కుటుంబ మద్దతు ఉన్నవారికి రెండవ ఉపాధిగానే ఉంది. కొంతమంది మాత్రమే ఈ నాట్యం నేర్చుకోటానికి, నాట్యకారులుగా ఎదగటానికి తమ జీవితమంతా అంకితం చేయగలుగుతున్నారు. డబ్బులు సంపాదించటానికి నాట్యకారులు తమ వృత్తిజీవిత తొలి సంవత్సరాలలోనే దీనిని ఇతరులకు నేర్పటం మొదలు పెడుతున్నారు. ఇది వారి నాట్య నాణ్యతనే కాకుండా వారి బోధనను కూడా ప్రభావితం చేస్తుంది.

నట్టువనార్లు లేకుండా మరింతమంది నాట్యకారులు బోధకులుగా మారటంతో తరతరాలుగా సంప్రదాయంగా నాట్యరూపాన్ని కాపాడుతూ వచ్చిన వారసత్వానికి తెర పడింది. కొంతమంది శిక్షకుల చేతిలో కాకుండా అనేకమంది నాట్యకారులు భరతనాట్యాన్ని బోధించటం వల్ల దీంట్లో కొత్త కొత్త మార్పులు వచ్చే అవకాశాలు పెరిగాయి.

భరతనాట్యంలోని ఈ అనుభవాల మాదిరిగానే కథాకళి, యక్షగానం, ఒడిస్సి, మణిపురి, కథక్ వంటివి కూడా ఇలాంటి ఘర్షణలకు, అనుభవాలకు గురయ్యాయి. వాటి గురించి కూడా తెలుసుకోటానికి ప్రయత్నించండి.

- నట్టువనార్ల ప్రత్యేక పాత్ర ఏమిటి? వాళ్ల పాత్రను నాట్యం చేసేవాళ్లే చేపడితే భరతనాట్యం నాట్యం మీద ఎటువంటి ప్రభావం ఉంటుంది?
- భరతనాట్యానికి వచ్చిన విపరీత ప్రజాదరణ దానికి ఎలా తోడ్పడింది? ఏ కొత్త సమస్యలకు కారణమయ్యింది?

***పేరిణి నృత్యం :*** శివుడ్ని ఆరాధ్య దైవంగా భావించి, నాటరాజ విగ్రహం ముందుగాని, శివాలయాల్లోగాని, సైన్యాలు యుద్ధానికి వెళ్లే ముందు ఆవేశంతో ప్రదర్శించే నృత్యం. ఉపిరి సల్పనంత ఉత్కంఠతలో సాగే నాట్యం కేవలం పురుషులు మాత్రమే చేస్తారు. ఈ కళారూపం క్రీ.శ.13వ శతాబ్దం నుండే ప్రాచుర్యంలో ఉంది. కాకతీయ గణపతి దేవుని బావమరిది గజసాహిణియైన జాయప సేనాని రచించిన నృత్య రత్నావళిలో (సంస్కృత) పేరిణి నృత్యం గురించి విపులంగా రాయబడింది. ఈ నృత్యాన్ని వెలుగులోకి తెచ్చి బహుళ ప్రాచుర్యం కల్పించిన నటరాజ రామకృష్ణ, అతని శిష్య బృందంతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చాడు.




***దప్పునాట్యం :*** మేకతోలుతో చేసిన వాద్య పరికరమైన డప్పులను పుల్లలతో కొడుతుంటే పుట్టుకొచ్చే నాద ప్రభంజనం చూచేవారిని కూడా నాట్యం చేయిస్తుంది. 15–20 మంది గల నాట్య బృందం కాళ్ళకు గజ్జలు కట్టి డప్పులను వాయిస్తు చేసే నాట్యం. దీనిని ఉత్సవాలు, ఊరేగింపులకు ముందుగా చేస్తారు.

SCERT, TELANGANA



*Dappu Natyam*

## Keywords

1. Cymbals
2. Anklets
3. Alms
4. Mime
5. Tarangam
6. Nattuvanars

## Improve your learning

P7D9J9

1. Correct the false statements:
   a. All dance forms emerged as part of devotion.
   b. Historically, *artistes* were supported by big Zamindars.
   c. *Burrakatha* was adopted to mobilise people.
   d. Today, Bharatanatyam is largely taught by *nattuvanars.*
2. Discuss the changes that have come about in the lives of folk *artistes* during the last 50 years.
3. Do you think folk arts are declining? What loss do you think it will cause to our culture?
4. Is it possible to orient folk arts to new requirements of modern life and revive them?
5. What are the major changes that have taken place in Bharatanatyam dance since the days of *Sadir?*
6. Who among the following were the supporters of *devadasi* system and those who opposed it and who wanted to reform it:

   Balasaraswati, Rukmini Devi, Veeresalingam, Bhagya Reddy Varma, Krishna Iyer, Bangalore Nagaratnamma.
7. Why has it always been difficult for *artistes* to earn their livelihood by practicing their art? How can *artistes* be supported to stand on their own feet?
8. Collect and prepare a table with the information about arts and dramas performed by the *artistes* of your area.

### Interview:

Invite a local artist to your class room and conduct an interview on their arts and their future.

SCERT, TELANGANA



డప్పునాట్యం

## కీలకపదాలు

1. తప్పెటలు
2. అందెలు
3. భిక్షం
4. మూకాభినయం
5. తరంగం
6. నట్టువనార్లు

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి

Z6D3N6

1. తప్పు వాక్యాలను సరిచేయండి:

   అ. అన్ని నృత్య రూపాలు భక్తిలో భాగంగా రూపుదిద్దుకున్నాయి.

   ఆ. చారిత్రికంగా కళాకారులను పెద్ద పెద్ద జమిందారులు పోషించారు.

   ఇ. ప్రజలను చైతన్యపరచటానికి బుర్రకథను ఉపయోగించుకున్నారు.

   ఈ. ప్రస్తుతం భరతనాట్యాన్ని ప్రధానంగా నట్టువనార్లు నేర్పుతున్నారు.

2. గత 50 సంవత్సరాలలో జానపద కళాకారుల జీవితాల్లో వచ్చిన మార్పులను చర్చించండి.
3. జానపద కళలు క్షీణతకు గురి అవుతున్నాయా? దీనివల్ల మన సంస్కృతికి ఎటువంటి నష్టం జరుగుతుంది?
4. ఆధునిక జీవితంలోని కొత్త అవసరాలకు అనుగుణంగా జానపద కళలను మలిచి వాటిని పునరుద్ధరించటం సాధ్యమవుతుందా?
5. సదిర్ నాటినుంచి భరతనాట్యంలో చోటుచేసుకున్న ముఖ్యమైన మార్పులు ఏమిటి?
6. కింద పేర్కొన్న వాళ్లల్లో దేవదాసీ వ్యవస్థను సమర్థించినవాళ్లు, వ్యతిరేకించినవాళ్లు, అందులో సంస్కరణలు చేయాలన్నవాళ్లు ఎవరు?

   బాలసరస్వతి, రుక్మిణీదేవి, వీరేశలింగం, భాగ్యరెడ్డి వర్మ, కృష్ణ అయ్యర్, బెంగుళూరు నాగరత్నమ్మ.

7. తమ కళద్వారా జీవనోపాధి పొందటం కళాకారులకు ఎప్పుడూ కష్టంగా ఉండేది. కళాకారులు తమ కాళ్లపై తాము నిలబడాలంటే వారికి ఎలాంటి మద్దతు అవసరం?
8. మీ ప్రాంతంలోని కళాకారులను కలిసి, వారు ప్రదర్శించే నాటకాలు, కళారూపాలతో పట్టిక తయారుచేయండి.

**ముఖాముఖి :**

స్థానికంగా ఉన్న ఒక కళాకారుడిని తరగతి గదికి ఆహ్వానించి, వారి కళలపై, వాటి ప్రస్తుత స్థితి, భవిష్యత్తుపై ముఖాముఖి నిర్వహించండి.

SCERT, TELANGANA

# CHAPTER 22

# Film and Print Media

K2G4B4

- Ask your parents about the plays they had seen during their childhood.
- What changes have occurred in drama over the period?

Latha went to her great grandfather's town in the summer holidays. She wanted to watch the latest film with her great grandfather, Rangaiah. Since Rangaiah was not well, they talked about his childhood days. Latha was surprised to know that there were no films in her great grandfather's childhood. There were performances of various arts like *plays, Harikatha*, *Burrakhatha* and *Tholubommalata by folk artistes*. The plays were both *Padya natakam,* famous for rendering poems with lengthy ragas, and *Gadya natakam*. Rangaiah vividly recalled the experience of watching the play *Satya Harishchandra* and staying awake until dawn. The other plays he recalled were *'Bhuvana Vijayam'*, *'Kanyashulkam'*, *'Bobbili Yudham' and 'Vara Vikrayam'.* Latha has acted in a play that they performed for their school anniversary and has also seen a stage performance. But she was surprised to know that at one time, they were the major form of entertainment.



*Fig 22.1: Camera (above), Projector (below)*



## Birth of Cinema

The birth of cinema in India can be attributed to Lumiere brother's first public show at Watson Hotel in Mumbai on July 7, 1896. In 1887, William Friese-Green of England invented camera capable of taking upto ten photographs per second using perforated celluloid film (Fig 22.1). In 1895, Woodwill Latham invented cinema projector capable of exhibiting lengthy film reels without break.

## Evolution of cinema

While drama is to be performed live with all the instruments for music, development of technology has helped in shooting of a play and projecting it at several places at the same time and again and again. Further, the cinema could be shot over a period of time and mixing and editing of the footage can give an entirely new effect.

SCERT, TELANGANA

పాఠం 22

# సినిమా - ముద్రణా మాధ్యమాలు

I4U3Q5

లత వేసవి సెలవుల్లో వాళ్ల ముత్తాతగారి పట్టణానికి పోయింది. ముత్తాత రంగయ్యతో కలిసి కొత్తగా విడుదలైన సినిమా చూడాలని అనుకుంది. కాని రంగయ్యకు ఆరోగ్యం బాగుండకపోవటం వల్ల వాళ్లు అతని బాల్యం గురించి కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు. తాతగారి బాల్యంలో సినిమాలు లేవని తెలుసుకుని లత ఆశ్చర్యపోయింది. ఆ కాలంలో నాటకాలు ఉండేవి. జానపద కళాకారులు హరికథ, బుర్రకథ, తోలుబొమ్మలాట వంటివి ప్రదర్శించేవాళ్లు. నాటకాలలో పద్య నాటకాలు, గద్య నాటకాలు ఉండేవి. సుదీర్ఘ రాగాలకు పద్య నాటకాలు ఖ్యాతిగడించాయి. రాత్రంతా మెలకువగా ఉండి చూసిన సత్యహరిశ్చంద్ర నాటకం ఈనాటికీ రంగయ్యకు బాగా గుర్తుంది. భువన విజయం, కన్యాశుల్కం, బొబ్బిలియుద్ధం, వరవిక్రయం వంటి నాటకాలు కూడా అతడు చూశాడు. తన పాఠశాల వార్షికోత్సవంలో లత కూడా ఒక నాటకంలో పాల్గొంది. ఆమె ఒక నాటక ప్రదర్శన కూడా చూసింది. ఆ కాలంలో ప్రధానంగా నాటకాలే వినోద మార్గాలుగా ఉండేవని తెలుసుకుని లత ఆశ్చర్యపోయింది.

- మీ తల్లిదండ్రులను వారి బాల్యంలోని నాటకాల గురించి అడిగి తెలుసుకోండి.
- కాలక్రమంలో నాటకాలలో ఎటువంటి మార్పులు వచ్చాయి?



చిత్రం 22.1 : కెమెరా (ఎగువ), ప్రొజెక్టరు (దిగువ)



### సినిమా పుట్టుక

భారతదేశంలో సినిమా పుట్టుక 1896, జులై 7న ముంబయిలో వాట్సన్ హోటల్‌లో ల్యుమియర్ సోదరుల మొదటి బహిరంగ ప్రదర్శనతో జరిగిందని చెప్పవచ్చు. అంచులలో రంధ్రాలు ఉండే సెల్యులాయిడ్ ఫిలిం (చిత్రం 22.1) ఉపయోగించి సెకనుకు పది ఫోటోలు తీయగల కెమేరాను 1887లో ఇంగ్లాండుకు చెందిన విలియం ఫ్రీస్-గ్రీన్ రూపొందించాడు. పొడవైన ఫిలిం రీళ్లను మధ్యలో అంతరాయం లేకుండా ప్రదర్శించగల సినిమా ప్రొజెక్టరును 1895లో ఉడ్‌విల్ లాథాం కనుగొన్నాడు.

### పరిణామ క్రమంలో సినిమా

కళాకారులు నాటకాన్ని సంగీత వాయిద్యాలన్నింటితో ప్రతిసారీ సజీవంగా ప్రదర్శించాలి. అయితే సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందటంతో కళాకారులు నటించిన దానిని చిత్రంగా తీసి ఒకేసారి అనేక ప్రదేశాలలో ప్రదర్శించటం సాధ్యమయ్యింది, దానిని మళ్లీ, మళ్లీ ఎన్నిసార్లయినా ప్రదర్శించవచ్చు. అంతేకాకుండా సినిమాను కొంత కాలంపాటు చిత్రించవచ్చు. తీసిన రీళ్లను రకరకాలుగా కలపటం వల్ల, ఎడిటింగ్ వల్ల పూర్తిగా కొత్త అనుభూతిని కలిగించవచ్చు.

SCERT, TELANGANA

The plays written by George Bernard Shaw and Shakespeare were visualised with camera and exhibited on the screen as a film. Similarly, popular plays in Telugu like *Vara Vikrayam*, *Satya Harishchandra*, *Kanyashulkam* were made into films. The stage artistes made a beeline to the studios for a chance in films. The popularity of plays has decreased significantly while the films have gained prominence. However, several film artistes



*Fig 22.2: Photograph of a scene from Shakespeare's play*

who became famous continue to work for the theatre like Gollapudi Maruti Rao, Naseeruddin Shah.

- What are the differences in a stage play and a film? Make a comparative table.
- With the help of your teacher, discuss the changes in the livelihood opportunities from play to films.

Latha was surprised to know that initially, the cinema did not have sound and that the projection was to be accompanied by live musicians and sometimes by commentary by the projectionist.

It was only after several technical developments that the films had sound and were known as 'talkies' as they could talk.

In Telugu, the first *mooki* was *'Bhishma Pratigna'*. The first talkie movie was *'Bhakta Prahalada'* released in 1931, produced by H. M. Reddy.

- Make a mime presentation of five minutes and a play for five minutes. Compare the ease of performance, the themes that can be presented and the communication to the audience.

The first Talkie movie in Hindi *'Alam Ara'* was released in 1931. This was made by Ardesher Irani.




*Fig 22.3: Poster of Alam Ara*

The father of Telugu film industry is Raghupathi Venkaiah. He was born in Bandar and settled in Madras as a still photographer. He built a cinema studio named 'Gaity' in Madras. As the owner of Cinema Studios and Theatres and the producer of cinemas, he rendered his valuable services to Telugu industry.



*Raghupathi Venkaiah*



*Fig 22.4: Nandi Award*



SCERT, TELANGANA

జార్జ్ బెర్నార్డ్ షా, షేక్స్‌పియర్ రాసిన నాటకాలను కెమేరాతో చిత్రించి, తెరపై సినిమాగా ప్రదర్శించేవాళ్లు. అదేవిధంగా తెలుగులో ప్రజాదరణ పొందిన వరవిక్రయం, సత్యహరిశ్చంద్ర, కన్యాశుల్కం వంటి నాటకాలను సినిమాగా తీశారు. సినిమాల్లో అవకాశాల కోసం రంగస్థల కళాకారులు స్టూడియోల చుట్టూ తిరగ సాగారు. ఈ పరిణామాలతో నాటకాల ప్రాధాన్యత తగ్గి సినిమాలకు ఆదరణ పెరగసాగింది. అయినప్పటికీ సినిమా నటులుగా ప్రఖ్యాతి గాంచినప్పటికీ నాటకాల కోసం పని చేస్తున్న కళాకారులు గొల్లపూడి మారుతీరావు, నసీరుద్దీన్ షా లాగా ఎంతో మంది ఉన్నారు.



*చిత్రం 22.2 : షేక్స్‌పియర్ నాటక ప్రదర్శనలో ఒక దృశ్యం*

- నాటక ప్రదర్శనకు, సినిమాకు మధ్య తేడాలు ఏమిటి? పోలికలు, తేడాలతో ఒక పట్టిక తయారు చేయండి.
- నాటకాలనుండి సినిమాలకు మారటం వల్ల కళాకారులు జీవనోపాధి పొందే అవకాశాలలో ఎటువంటి మార్పులు వచ్చాయో మీ టీచరు సహాయంతో చర్చించండి.

మొదట్లో సినిమాల్లో శబ్దం ఉండేది కాదని, ప్రదర్శనతోపాటు సంగీతకారులు వాయిద్యాలు వాయించటం లేదా సినిమా ప్రదర్శించే వ్యక్తి వ్యాఖ్యానం చేయటం జరిగేవని తెలుసుకుని లత ఆశ్చర్యపోయింది.

సాంకేతికంగా అభివృద్ధి చెందిన తరవాత మాత్రమే మాటలతో కూడిన సినిమాలు వచ్చాయి. వీటిని 'టాకీలు' అనేవాళ్లు.

తెలుగులో మొదటి మూకీ చిత్రం 'భీష్మ ప్రతిజ్ఞ'. మొదటి టాకీ చిత్రం 'భక్తప్రహ్లాద' 1931 లో విడుదల అయ్యింది. ఈ చిత్రాన్ని హెచ్.ఎం. రెడ్డి నిర్మించాడు.

- అయిదు నిమిషాలపాటు ఎటువంటి మాటలు లేకుండా మూకాభినయం చేయండి. ఒక అయిదు నిమిషాల నాటకం వేయండి. ఈ రెండింటిలో నటనలో సౌలభ్యం, ఎంచుకోగల అంశాలు, ప్రేక్షకులకు అర్థం కావటం వంటి విషయాలను పోల్చండి.

హిందీలో మొదటి టాకీ సినిమా 'ఆలం ఆరా' 1931లో విడుదలైంది. దీని నిర్మాత అర్దేషర్ ఇరాని.




*చిత్రం 22.3 : 'ఆలం ఆరా' పోస్టర్*

తెలుగు చిత్ర పరిశ్రమకు రఘుపతి వెంకయ్యను ఆద్యుడుగా భావిస్తారు. అతడు బందరులో పుట్టాడు. మద్రాసులో కదలని ఫోటోలు తీసే వ్యక్తిగా స్థిరపడ్డాడు. మద్రాసులో 'గెయిటీ' పేరుతో సినిమా స్టూడియో నిర్మించాడు. సినిమా స్టూడియో, థియేటర్ల యజమానిగా, సినిమా నిర్మాతగా తెలుగు చిత్ర పరిశ్రమకు అతడు ఎనలేని సేవలు చేశాడు.



*రఘుపతి వెంకయ్య*



*చిత్రం 22.4 : నంది అవార్డు*

SCERT, TELANGANA

Hence , the then Government of Andhra Pradesh awards, Raghupathi Venkaiah Award every year along with Nandi to artistes for their contributions to Telugu film industry.

## Cinema - form of entertainment

Before cinema, there were various forms of entertainment like folk art forms, folk dances, classical dances, music, dramas etc. But gradually, cinema became the major form of entertainment. The songs from films have a popularity of their own. Earlier radio and now television broadcasts these songs independent of the movie. The actors have a following in the public and fan clubs have emerged. Popular dialogues from films have become a part of daily life. The style and dresses of the actors and actresses are imitated by the people. With the advent of TV, one need not go to a theatre to watch a movie. There are dedicated channels and time slots for telecasting films, songs, news about the film industry etc.

- Make a list of sources of entertainment in your village or town. How will you assess their popularity? What changes are taking place over time?

## Cinema and freedom movement

Rangaiah is visibly excited even now when he talks about the films *Mala Pilla* and *Ryhtu Bidda* released in 1938 and 1939. Mala Pilla is a film about untouch-ability and about the entry of dalits into the temple.

The protagonist is Chowdarayya, a Gandhian, who preaches to the upper caste to mend their ways and exhorts the dalits to give up drinking and get educated. The priest's son falls in love with a dalit girl. The priest's wife, who is caught in a fire, is saved by a dalit, and the priest realises that there should be no untouchability. Dalits are the given entry into the temple and the marriage of the priest's son and the dalit girl is blessed.

*Rythu Bidda* is about the Zamindari system, which shows the plight of the toiling farmers. A farmer who takes a loan from the zamindar votes for the peasant party in elections. For this, he is harassed and put through difficulties. The zamindar's son is kidnapped by his own brother, which brings a change of heart in the zamindar. In the true Gandhian thinking of Trusteeship, he gives away his lands to the tillers of the land.

Latha told Rangaiah that their school screened the film 'Gandhi'. Rangaiah informed her that this film was made in 1982 by Richard Attenborough in English. What she saw was the dubbed film in Telugu. This film was also dubbed into Hindi and many regional languages.

Several films on national movement were made later. In Telugu, 'Maa Bhoomi' and 'Komaram Bheem' are films based on landlordism and the struggles of the tribal people respectively.

"Maa Bhoomi", directed by Narasinga Rao, depicts the revolt by Telangana farmers. Ramaiah, the main character as, was a labourer of a zamindar who owns 50 thousand acres of land. Ramaiah migrates to Hyderabad and joins a factory.

SCERT, TELANGANA

కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది బహుమతులతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమకు గణనీయమైన సేవలు చేసిన వాళ్లకు ప్రతి సంవత్సరం రఘుపతి వెంకయ్య అవార్డును ఇస్తుంది.

## సినిమా – వినోదరూపం

సినిమా కంటే ముందు జానపద కళలు, జానపద నృత్యాలు, సాంప్రదాయ నృత్యాలు, సంగీతం, నాటకం వంటి అనేక వినోద రూపాలు ఉండేవి. కాలక్రమంలో వినోదానికి సినిమా ప్రధాన రూపంగా మారింది. సినిమాలో పాటలకు తగినంత ప్రత్యేక ప్రజాదరణ ఉంది. ఇంతకు ముందు రేడియో, ఇప్పుడు టీవి సినిమా పాటలను విడిగా ప్రసారం చేస్తున్నాయి. సినీనటులంటే ప్రజల్లో ఎంతో అభిమానముంది, అభిమాన సంఘాలు ఏర్పడ్డాయి. సినిమాల్లోని జనాదరణ పొందిన సంభాషణలు రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. నటీనటుల వేషధారణ, కేశాలంకరణలను ప్రజలు అనుకరిస్తున్నారు. టెలివిజన్ రాకతో సినిమాలు చూడటానికి సినిమాహాళ్లకే వెళ్లవలసిన పనిలేకుండా పోయింది. సినిమాలు, సినిమా పాటలు, సినిమా వార్తలు ప్రసారం చేయటానికి ప్రత్యేక ఛానళ్లు లేదా ప్రత్యేక కార్యక్రమాలు ఉన్నాయి.

- మీ ఊళ్లో, పట్టణంలో గల వినోద సాధనాల జాబితా తయారుచేయండి. వాటి జనాదరణను ఎలా అంచనా వేస్తారు? కాలక్రమంలో వాటిలో వస్తున్న మార్పులు ఏమిటి?

## సినిమా, స్వాతంత్ర్య ఉద్యమం

*1938, 1939లో విడుదలైన 'మాలపిల్ల', 'రైతుబిడ్డ' సినిమాల గురించి రంగయ్య మాటల్లో ఆనాటి ఉత్సాహం ఈనాటికీ కనపడుతోంది. అంటరానితనం, దళితుల ఆలయ ప్రవేశం 'మాలపిల్ల'లో ప్రధాన అంశం.*

*దీంట్లోని కథానాయకుడు చౌదరయ్య గాంధేయవాది. అతడు ఉన్నత కులాల వాళ్లకు తమ పద్ధతులను మార్చుకోమనీ, నిమ్న కులాల వాళ్లకు తాగుడు మానెయ్యమనీ, చదువుకోమనీ చెబుతుంటాడు. పూజారి కొడుకు దళిత అమ్మాయితో ప్రేమలో పడతాడు. పూజారి భార్య మంటల్లో చిక్కుకుంటే ఒక దళితుడు ఆమెను కాపాడతాడు. ఈ ఘటనతో అంటరానితనం ఉండగూడదని పూజారి గుర్తిస్తాడు. దీంతో అతడు దళితులకు ఆలయ ప్రవేశం కల్పిస్తాడు. పూజారి కొడుకు, దళిత అమ్మాయి పెళ్లిని అందరూ ఆశీర్వదిస్తారు.*

*జమీందారీ వ్యవస్థలో రైతాంగ కష్టాలను 'రైతుబిడ్డ' చూపిస్తుంది. జమీందారు దగ్గర అప్పు తీసుకున్న ఒక రైతు ఎన్నికల్లో రైతు పార్టీకి ఓటు వేస్తాడు. దీనికి అతడిని వేధించి, కష్టాలపాలు చేస్తారు. జమీందారు కొడుకును అతడి సొంత తమ్ముడే అపహరించటంతో జమీందారులో హృదయ పరివర్తన కలుగుతుంది. ఆస్తికి మనం ధర్మకర్తలం అన్న గాంధీ ఆలోచనా విధానానికి అనుగుణంగా జమీందారు తన భూములను వాటిని దున్నే వాళ్లకు ఇస్తాడు.*

*వాళ్ల బడిలో 'గాంధీ' సినిమా చూపించారని లత తాతయ్యతో చెప్పింది. ఆ సినిమాని 1982లో రిచర్డ్ ఆటన్‌బరో తీశాడని తాతయ్య చెప్పాడు. ఆమె తెలుగులోకి డబ్బింగు చేసిన సినిమాను చూసింది. ఈ సినిమా హిందీ, ఇతర ప్రాంతీయ భాషలలోకి కూడా డబ్బింగ్ చేశారు.*

ఆ తరవాత కాలంలో జాతీయోద్యమంపై అనేక సినిమాలు తీశారు. వీటిలో భూసామ్య వ్యవస్థపై 'మా భూమి', గిరిజన పోరాటాలకు సంబంధించి, 'కొమరంభీం' వంటి తెలుగు సినిమాలు ముఖ్యమైనవి.

నర్సింగరావు దర్శకత్వం వహించిన 'మా భూమి' సినిమా తెలంగాణా రైతుల తిరుగుబాటును వివరిస్తుంది. సినిమా ప్రధానపాత్ర ధారియైన రామయ్య యొక్క తండ్రి, 50 వేల ఎకరాల జమీందారు వద్ద జీతగాడిగా ఉంటాడు. రామయ్య హైదరాబాద్‌కు వలస వెళ్లి ఒక కర్మాగారంలో ఉద్యోగిగా చేరుతాడు.

SCERT TELANGANA

He interacts and develops friendship with communist leaders. He learns about changes brought about by the Revolution in Russia. He decides to return to the village and struggles against Feudalism. Thus, bringing an end to the Nizam's rule through an armed struggle, after the merger of Hyderabad, the Indian Army suppresses the armed struggle and during the course, Ramaiah dies. The songs " *Bandenaka Bandi Katti*" and "*Palleturi Pillagada, Pashulagache Monagada*" became very popular among the people and are popular even today.

'Komram Bheem' was made into a feature film and was released in July 2010, after more than 20 years of its making. Mukumdamgari Bhupal Reddy played the lead role. The director of the film Allani Sridhar, received the Best First Film Director Award. The film also received Best Feature Film on National Integration and several state level Nandi awards. Komram Bheem is a Gond tribal from Present Asifabad. Though illiterate, he fought against the exploitation of the tribals by the Nizam government. He took up both legal battles and armed struggles. Bheem was killed on 27th October, 1940 in his fight with the Nizam government at Babe Jhari.

There are several other films in Telugu which are based on national movements or have a part of the story focusing on it. Similarly, there are several songs on patriotism and national movement.

Suddenly, Rangaiah started singing the song '*Vedalipo Tella Dora Vedalipo...*' ('Go away white ruler, go away...') from the film '*Mana Desam*' made in 1949. Latha sang '*Bhale taata mana Bapuji...*', which is regularly played in her school on Gandhi Jayanthi and other national celebrations. She was surprised to know from her grandfather that this song was from the film '*Donga Ramudu*' released in 1955.

- List at least two more films which are based on the freedom struggle.
- Collect some patriotic songs from Telugu movies.

## Influence of film on the society

While the society influences the art, and hence films, it is also true that the films influence the society. Hair and dressing styles follow the latest popular films. Dialogues, songs and mannerisms are also copied and mimicked. The fan following is the highest and most organised for various heroes and heroines and there are several fan organisations. No other professionals nor sports persons have such a fan following.

- Form two groups and have a debate on the pros and cons of fan clubs.

Films can influence opinions and ideas of people in the society. There are several films in Telugu depicting patriotism, people's struggles for land, real life heroes who have braved many challenges, fought against corruption etc. While this is so, there are several bad influences of films. Women are shown in poor light in most of the films, which strengthens the gender discrimination in the society. Smoking and drinking are often depicted in the films which influence the young impressionable minds as acts of adults and heroism.

SCERT, TELANGANA

అక్కడ కమ్యూనిస్టు నాయకులతో పరిచయం ఏర్పడి స్నేహం పెరుగుతుంది. ఈయన రష్యా విప్లవంతో, అక్కడ వచ్చిన మార్పుల గురించి తెల్సుకుంటాడు. తరువాత తమ గ్రామానికి వెళ్ళి భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని నిర్ణయించు- కుంటాడు. సాయుధ పోరాటం ద్వారా నిజాం పాలనకు ముగింపు పలికే ప్రయత్నం చేస్తుండగా, హైదరాబాద్ భారత్‌లో విలీనమైనందున, భారతసైన్యం సాయుధ పోరాటాన్ని అణచివేసే సందర్భాల్లో రామయ్య అమరుడౌతారు. 'బండెనుక బండికట్టి', పల్లెటూరి పిల్లగాడా, పసులగాసే మొనగాడా వంటి పాటలు జనాదరణ పొందాయి.

'కొమ్రం భీం' సినిమా అది తీసిన 20 సంవత్సరాల తరవాత జులై 2010లో విడుదలైంది. ముకుందంగారి భూపాల్‌రెడ్డి దీంట్లో కథానాయకుడి పాత్ర పోషించాడు. చిత్ర దర్శకుడు అల్లాణి శ్రీధర్‌కు దర్శకుని తొలి ఉత్తమ చిత్రం శ్రేణిలో జాతీయ బహుమతి లభించింది. ఈ సినిమాకు జాతీయ సమగ్రతకు ఉత్తమ చిత్రం బహుమతితోపాటు రాష్ట్ర స్థాయిలో అనేక నంది బహుమతులు లభించాయి. కొమురం భీం ప్రస్తుత ఆసీఫాబాద్ జిల్లాకు చెందిన గోండు జాతి ఆదివాసి. అతడు నిరక్షరాస్యుడు అయినప్పటికీ నైజాం ప్రభుత్వం సాగిస్తున్న గిరిజనుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాడు. అతడి పోరాటాలు న్యాయస్థానంలోనూ, ఆయుధాలతోనూ సాగాయి. బాబేఝరి వద్ద నైజాం ప్రభుత్వంతో పోరాటంలో కొమురం భీం 1940 అక్టోబరు 27న చనిపోయాడు.

జాతీయోద్యమంపైన తీసిన సినిమాలు తెలుగులో చాలా వచ్చాయి. అదేవిధంగా జాతీయోద్యమం, దేశభక్తిపై ఎన్నో సినిమా పాటలు ఉన్నాయి.

*ఉన్నట్టుండి రంగయ్య 'వెడలి పో తెల్ల దొర వెడలి పో...' అన్న పాట పాడటం మొదలుపెట్టాడు. ఇది 1949లో తీసిన 'మన దేశం' సినిమాలోది. గాంధీ జయంతి రోజున, ఇతర జాతీయ పర్వదినాలలో తమ బడిలో వినిపించే 'భలే తాత మన బాపూజీ...' అన్న పాటను లత పాడింది. ఈ పాట 1955లో తీసిన 'దొంగరాముడు' అన్న సినిమాలోనిది అని తాతయ్య ద్వారా లత తెలుసుకుంది.*

- జాతీయోద్యమానికి సంబంధించి తీసిన మరో రెండు సినిమాలు చెప్పండి.
- తెలుగు సినిమాలలోని దేశభక్తి గీతాలను సేకరించండి.

## సమాజంపై సినిమా ప్రభావం

సమాజం కళలను, తద్వారా సినిమాను ప్రభావితం చేస్తుంది. సినిమా తిరిగి సమాజాన్ని ప్రభావితం చేస్తుందన్నది కూడా నిజమే. సరికొత్త సినిమాలనుబట్టి బట్టలు, కేశాలంకరణ రీతులు మారుతుంటాయి. సంభాషణలు, పాటల, నటీనటుల హావభావాలను ప్రజలు అనుసరించి, అనుకరిస్తుంటారు. వివిధ కథానాయకులు, నాయికలకు అభిమానులు ఎక్కువ, అభిమాన సంఘాలు కూడా ఎక్కువ. ఇతర రంగాలలో వ్యక్తులకు, క్రీడాకారులకు ఇంతటి అభిమానులు లేరు.

- రెండు బృందాలుగా ఏర్పడి అభిమాన సంఘాల వల్ల ప్రయోజనాలు, సమస్యల గురించి చర్చించండి.

సినిమాలు సమాజంలోని వ్యక్తుల భావాలను, అభిప్రాయాలను ప్రభావితం చేయగలుగుతాయి. దేశభక్తి, భూమికోసం పోరాటాలు, ప్రతికూలతలకు ఎదురొడ్డి నిలిచిన నిజ జీవిత వ్యక్తులు, అవినీతిపై పోరాటం వంటి అంశంతో అనేక సినిమాలు ఉన్నాయి. అయితే సినిమాల వల్ల అనేక చెడు ప్రభావాలు కూడా ఉన్నాయి. సినిమాలలో మహిళలను చూపించే విధానం వల్ల సమాజంలో మహిళల పట్ల వివక్షత పెరుగుతుంది. పొగతాగటం, మద్యం సేవించటం సినిమాల్లో హీరోచిత దృశ్యాలుగా చూపించడం వల్ల యువ మనస్సులపై అవి ముద్ర వేస్తాయి.

SCERT, TELANGANA

Many films depict violence and vulgar language. Juveniles caught in acts of robberies and violence have said that they got the idea after seeing such and such a film. Children exposed to too much violence can either become immune to violence or become violent themselves.

On the other hand, there are also films made on social or political events happening in society. These are called documentary films.

- Analyse the latest movie that you saw for its content and influence on children like you.
- Make a list of movies that various students in the class have seen during the month. Rank them on a scale of 0 to 5 for violence; where 5 is for films with no violence and 0 for films with repulsive violence.

## Film as an industry

The Telugu film industry has a record of number of films produced in a year – averaging about 200, which also includes dubbed films. The film industry which was initially located in Chennai shifted to Hyderabad with the encouragement from the government. The production of each film costs anywhere between Rs. 5 to 50 crores. There are more than 2000 theatres in the state. The film industry employs thousands of people directly in production and indirectly in exhibition.

# Print Media

In the earlier classes, you have learnt about some great texts. Initially, people wrote on various materials like palm leaves, bark and cloth. With the introduction of paper production in the 11th century and the printing machine by Gutenberg in the mid 15th century, things have changed. Earlier, reading and writing was limited to the few elite people. Printing has played an important role in spreading literacy to the masses.



Apart from making copies of various texts easily available, printing also introduced the culture of newspapers and magazines which are published daily, weekly, fortnightly, and monthly.

- There are also journals on various subjects. Collect the cover pages of old issues of various magazines available in your village/ town and classify them according to the subject. Are there any other ways of classifying these journals?

Print media includes daily newspapers, weeklies, monthlies and other forms of printed journals. The contribution of print media in providing information and knowledge is remarkable. Even after the advent of electronic media, the print media had not lost its importance.

The newspapers play a very important role in our daily life. Many researchers consider "The Peking Gazette", published from China, as the first newspaper. It was started in the year 618. In the initial stages, this newspaper was handwritten. Later, it was printed and circulated. The first newspaper with the

SCERT TELANGANA

చాలా సినిమాల్లో హింస, అసభ్యకర దృశ్యాలు ఎక్కువవుతున్నాయి. దొంగతనం, హింసాత్మక చర్యలకు పాల్పడి పట్టుబడిన బాలనేరస్తులు ఫలానా సినిమా చూసి తాము ప్రభావితులమయ్యామని చెప్పిన సందర్భాలున్నాయి. హింస ఎక్కువ పాళ్లుగా ఉన్న సినిమాలు చూసే పిల్లలు హింసాత్మకంగా మారవచ్చు, లేదా సమాజంలోని హింసకు ఎటువంటి స్పందన లేకుండా ఉండవచ్చు.

సమాజంలోని రాజకీయ, సామాజిక అంశాలపై అనేక డాక్యుమెంటరీ సినిమాలు కూడా ఉన్నాయి.

- మీరు ఇటీవల చూసిన సినిమాలోని కథ, సన్నివేశాలు మీబోటి పిల్లలపై ఎటువంటి ప్రభావం చూపుతాయో విశ్లేషించండి.
- గత నెలలో వివిధ విద్యార్థులు చూసిన సినిమాల జాబితా తయారు చేయండి. వీటిల్లో హింసను బట్టి 0–5 మార్కులు వేయండి. ఏమాత్రం హింసలేని సినిమాలకు 5 మార్కులు, ఏహ్యత పుట్టించే తీవ్ర హింస ఉన్న సినిమాలకు 0 మార్కులు వేయాలి.

### సినిమా ఒక పరిశ్రమ

సంవత్సరంలో సగటున (డబ్బింగ్ సినిమాలతో సహా) 200 సినిమాలతో అత్యధిక సినిమాలు నిర్మించే ఘనత తెలుగు చిత్ర పరిశ్రమకే ఉంది. మొదట చెన్నైలో ఉన్న పరిశ్రమ ప్రభుత్వ ప్రోత్సాహంతో హైదరాబాదుకు మారింది. ఒక సినిమా తీయటానికి 5 నుంచి 50 కోట్ల రూపాయలవరకు ఖర్చు కావచ్చు. రాష్ట్రంలో 2000కు పైగా సినిమా హాళ్లు ఉన్నాయి. సినిమా తయారీలో నేరుగా, ప్రదర్శనలో పరోక్షంగా సినిమా రంగం వేలాదిమందికి ఉపాధి కల్పిస్తోంది.

## పత్రికా రంగం

గత తరగతుల్లో మీరు ముఖ్యమైన పుస్తకాల గురించి తెలుసుకున్నారు. మొదట్లో ప్రజలు తాటి ఆకులు, బెరడు, గుడ్డ వంటి వాటిపై రాసేవారు. 11వ శతాబ్దంలో కాగితం, 15వ శతాబ్దంలో జాన్ గుటెన్‌బర్గ్ ముద్రణా యంత్రాన్ని కనుగొనటంతో పరిస్థితులు మారాయి. చదవటం, రాయటం ఒకప్పుడు కులీన వర్గాలకు పరిమితమయ్యేది. ప్రజలలో అక్షరాస్యత వ్యాప్తి చెందటానికి ముద్రణ దోహదపడింది.



వివిధ పుస్తకాల ప్రతులను అందుబాటులోకి తీసుకురావటమే కాకుండా రోజు, వారం, పక్షం, నెల వ్యవధితో ముద్రితమయ్యే వార్తా పత్రికలను, పత్రికల సంస్కృతిని ముద్రణ యంత్రం ప్రవేశపెట్టింది.

- వివిధ విషయాలపై రకరకాల పత్రికలున్నాయి. మీ ఊరు/ పట్టణంలో దొరికే పత్రికల పాత సంచికల నుంచి ముఖచిత్ర పేజీలను సేకరించండి. వీటిని విషయాల వారీగా వర్గీకరించండి. వీటిని ఇంకే రకంగానైనా వర్గీకరించవచ్చా?

ముద్రణా మాధ్యమంలో వార్తా (దిన) పత్రికలు, వారపత్రికలు, నెలపత్రికలు ఇతర పత్రికలు ఉంటాయి. సమాచారం, విజ్ఞానం అందించటంలో ముద్రణా మాధ్యమం గణనీయమైన పాత్ర పోషిస్తోంది. ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాలు వచ్చిన తరవాత కూడా ముద్రణా మాధ్యమం తన ప్రాధాన్యతను కోల్పోలేదు.

మన రోజువారీ జీవితంలో వార్తాపత్రికలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. చైనా నుంచి ప్రచురితమైన 'ది పెకింగ్ గెజెట్'ను చాలామంది పరిశోధకులు మొట్టమొదటి పత్రికగా పరిగణిస్తారు. ఇది 618 సంవత్సరంలో ముద్రితమయ్యింది. మొదట్లో దినపత్రికను చేతితో రాసేవారు.

SCERT TELANGANA

modern concept was published at Oxford in London in 1655. It was the 'Oxford Gazette'. In USA, the first newspaper was "Public Occurrences" which was launched in 1690. It was from Calcutta that the first newspaper was published in India in 1780. Its name was 'Bengal Gazette'. It also had another title 'Calcutta Advertiser'. The Indian Gazette, the Calcutta Gazette, Bengal Journals, India's second, third, fourth newspapers also started from Calcutta. The first newspaper in Telugu was '*Krishna Patrika*'. It was edited by Mutnuri Krishna Rao.

Technological revolution has modernised the print media. For a long time, newspapers were written by hand. Later, these were replaced by monotype and linotype. In this process, a machine operated by a keyboard was used to compose letters. This has also become obsolete now and type setting computers, offset and laser printing have taken over. In earlier days, newspapers were printed only in black and white. But now almost all the newspapers are printed in colour.

The newspapers give information about current affairs/politics, business, sports, films etc.

- Bring to the classroom various newspapers available in your area. Form as many teams. Now, analyse the papers for the way the news is organised.
- Collect one week issues of the above newspapers. In the above teams, make a list of special features and the days on which they appear and present it to the class. Give your reasons for why such features are published by the newspaper.



Golkonda news paper cutting in 1938

## Role of Newspapers in Cultural Awakening and Freedom Movement

During the British period, social reformers began actively campaigning for radical changes in the society. The reformation of Hinduism, the move for abolition of '*Sati*' and efforts to encourage widow re-marriage were some of the major reforms. Inspired by these great leaders, many newspapers were started in different parts of the country.

Many freedom fighters of Indian Independence were the editors of newspapers. *Amrit Bazar Patrika* (started in 1868) was edited by Sisir Kumar Ghosh, *Bengalee* (started in 1833) was edited by Surendranadh Banerjee, *'The Hindu'* (started in 1878) was edited by G. Subramaniya Iyer, *'Kesari'* (started in 1881) was edited by Balagangadhara Tilak. The editors expressed their views through these newspapers. These papers played a prominent role in arousing national consciousness among Indians. You have already read in brief about the *Krishna Patrika* edited by Mutnuri Krishna Rao in an earlier chapter.

SCERT, TELANGANA

ఆ తరవాత దానిని ముద్రించటం మొదలుపెట్టారు. ఆధునిక భావనలో మొదటి దినపత్రిక 1655లో లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ నుంచి ప్రచురితమయ్యింది, దాని పేరు 'ఆక్స్‌ఫర్డ్ గజెట్'. అమెరికాలోని మొదటి వార్తాపత్రిక అయిన 'పబ్లిక్ అక్కరెన్సెస్' 1690లో మొదలయ్యింది. భారతదేశంలోని మొదటి వార్తాపత్రిక కలకత్తానుంచి 1780లో ప్రచురితమయ్యింది, అది 'బెంగాల్ గెజెట్'. దానికి 'కలకత్తా అడ్వటైజర్' అన్న మరో పేరు కూడా ఉంది. భారతదేశ రెండవ, మూడవ, నాల్గవ వార్తా పత్రికలు అయిన ఇండియన్ గెజెట్, కలకత్తా గెజెట్, బెంగాల్ జర్నల్ కూడా కలకత్తానుంచే వెలువడ్డాయి. తెలుగులో మొదటి దినపత్రిక 'కృష్ణా పత్రిక'. దాని సంపాదకుడు ముట్నూరి కృష్ణారావు.

సాంకేతిక విప్లవం వల్ల ముద్రణా మాధ్యమంలో చాలా మార్పులు వచ్చాయి. చాలా కాలంపాటు దిన పత్రికలు చేతితో కంపోజింగ్ ద్వారా ముద్రితమయ్యేవి. ఆ తరవాత దీని స్థానంలో మోనోటైప్, లీనోటైప్ వచ్చాయి. ఈ ప్రక్రియలో కీబోర్డుతో నడిచే యంత్రంతో అక్షరాలను కంపోజ్ చేసేవాళ్లు. ప్రస్తుతం దీనికి కూడా కాలంచెల్లి టైప్ సెట్టింగ్ కంప్యూటర్లు, ఆఫ్‌సెట్, లేజర్ ముద్రణ వచ్చాయి. పాతకాలంలో దినపత్రికలు నలుపు, తెలుపులో ముద్రితమయ్యేవి. ప్రస్తుతం దాదాపుగా అన్ని ప్రముఖ దినపత్రికలు రంగులలో అచ్చువుతున్నాయి.

ప్రస్తుత వ్యవహారాలు, వివిధ స్థాయిలలోని ఘటనలు, రాజకీయ వార్తలు, వ్యాపారం, క్రీడలు, సినిమాలు వంటివాటికి సంబంధించిన వివరాలను దినపత్రికలు అందిస్తున్నాయి.

- మీ ప్రాంతంలో దొరికే వివిధ రకాల దిన పత్రికలను తరగతికి తీసుకురండి. ఎన్ని పత్రికలు ఉన్నాయో అన్ని బృందాలుగా ఏర్పడండి. వార్తలు, విశేషాలు ఎలా పొందుపరిచారో (ఏ పేజీలో ఏముంది) విశ్లేషించండి.
- పైన పేర్కొన్న దిన పత్రికల సంచికలను వరసగా వారం రోజులపాటు సేకరించండి. పై బృందాలలో ఒక్కొక్క పత్రికలో ఏఏ రోజున ఏ ప్రత్యేక అంశాలు ప్రచురితమవుతాయో తెలుసుకోండి. ఆ వివరాలను తరగతి గదిలో పంచుకోండి. దినపత్రికలలో ఇటువంటి అంశాలు ఎందుకు ప్రచురిస్తున్నారో కారణాలను పేర్కొనండి.



**1938 నాటి గోలకొండ పత్రిక**

## సాంస్కృతిక చైతన్యం, జాతీయోద్యమంలో దిన పత్రికల పాత్ర

బ్రిటిషు పాలనలో సంఘ సంస్కర్తలు సమాజంలో మార్పులకోసం ఉద్యమించారు. హిందూమతంలో సంస్కరణలు, 'సతి'ని నిషేధించటం, వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించటం వంటివి ముఖ్యమైన సంస్కరణలు. ఈ సంస్కర్తలతో ప్రేరణపొంది దేశ వివిధ ప్రాంతాల నుంచి పలు పత్రికలు ప్రచురితం కాసాగాయి.

భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అనేకమంది నాయకులు పత్రికా సంపాదకులు. 'అమృత్ బజార్ పత్రిక' (1868లో మొదలయ్యింది) సంపాదకుడు శిశిర్‌కుమార్ ఘోష్, 'బెంగాలీ' (1833లో మొదలు) సంపాదకుడు సురేంద్రనాథ్ బెనర్జీ, 'ది హిందూ' (1878లో మొదలు) సంపాదకుడు జి. సుబ్రహ్మణ్యం అయ్యర్, 'కేసరి' (1881లో మొదలు) సంపాదకుడు బాలగంగాధర తిలక్ ఇందులో చెప్పుకోదగిన వాళ్లు. ఈ పత్రికల సంపాదకులు తమ భావాలను, దృక్పథాలను ఈ పత్రికల ద్వారా ప్రచారం చేసేవారు. భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించటంలో వార్తాపత్రికలు ప్రముఖ పాత్ర పోషించాయి. ముట్నూరి కృష్ణారావు సంపాదకత్వంలోని కృష్ణా పత్రిక గురించి క్లుప్తంగా ఇంతకు ముందు అధ్యాయాలలో తెలుసుకున్నాం.

SCERT TELANGANA

Andhra Mahasabha published pamphlet called *vettichakiri raddu (abolish the bonded labour)* to sensitise the people of Hyderabad state towards the civic problems



under the rule of Nizam landlords, and jagirdars. Some of the important magazines and publications in Telangana were : *Nilagiripathrika,* edited by Sabdavishu Venkatarama Narasimha Rao of the then Nalgonda; *Tenugu pathrika* by Vaddiraju brothers from Inugurthi in the then Warangal. *Golkonda,* edited by Suravaram Pratapa Reddy, began with the objective to create nationalist feelings; Urdu magazine *Rayyat,* edited by Mandumula Narasing Rao, highlighted the peasent problems; Shoiabulla Khan's *Imroz* published articles that criticized the dictatorial rule of Nizam, and gundaism of the landlords. As a result, his hands were cut off and he was murdered by the Razakars.

Mahatma Gandhi also wrote profusely. He took over the 'Young India' in 1918 and started another journal 'Navjeevan' in Gujarati. He wrote extensively in 'Harijan' under the editorship of Mahadev Desai.

### Keywords

1. Projector
2. Commentary
3. Compose
4. Gazette
5. Publish

## Improve your learning

1. Find any three differences between drama and film.
2. Do you think any story or poem in your language textbook could be made into a small film? Can you think of the various people you will need in making a film based on that?
3. Some people argue "Cinema is a powerful tool to transform the society"; others argue that "It has a negative impact". Whom do you agree with and why?
4. What were the major themes discussed in early films? How is it similar or different from the films you have seen?
5. How did newspapers play a major role in the freedom movement?
6. What are the reasons for the disappearance of dramas now-a-days.

**Debate:** Is cinema knowledge giving or life spoiling? Conduct a debate.

**Project:**

1. Look at a News Paper and classify how the pages have been organised? What type of images and photograhs are used? How much space is given for advertisment ? What issues are covered in the editorial?
2. Select some popular TV channels. Form a team of 4 to 5 children. Each team should assess the proportion of time allocated by a channel to various themes like religion, news, films, serials etc. Share your findings with the other teams in the class.

S5W2Y1

SCERT, TELANGANA

నిజాం పరిపాలనలో భాగస్వాములు, జాగీర్ధారులు, హైదరాబాద్ స్టేట్‌లోని ప్రజలకు కలిగిస్తున్న బాధల పట్ల, ప్రజలను చైతన్యం చేయుటకు ఆంధ్ర మహాసభ 'వెట్టిచాకిరి రద్దు' అనే కరపత్రాన్ని ముద్రించింది. తెలంగాణాలోని కొన్ని ముఖ్యమైన పత్రికలు మరియు ప్రచురణ సంస్థలు:



అప్పటి నల్లగొండకు చెందిన శబ్దవీశు వెంకట రామ నరసింహారావు సంపాదకత్వంలో వెలువడిన, 'నీలగిరి పత్రిక' అప్పటి వరంగల్ జిల్లాలోని ఇనగుర్తి నుండి వద్దిరాజు సోదరులచే వెలువడిన 'తెనుగు పత్రిక', ప్రజలలో జాతీయ భావాలను కలిగించే ఉద్దేశ్యంలో సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వంలో వెలువడిన 'గోలకొండ' పత్రిక మందుముల నరసింగరావు రైతు సమస్యలను వెలుగులోకి తెస్తూ, సంపాదకత్వం వహించిన ఉర్దు పత్రిక 'రయ్యత్';, మొదలయినవి. నిజాం నియంత్రత్వ పాలనను, భూస్వాముల గుండాయిజాన్ని విమర్శిస్తూ 'ఇమ్రోజ్' పత్రికలో షోయబుల్లాఖాన్ వ్యాసాలు రాసాడు. దీని ఫలితంగా రజాకార్లు అతని చేతులు నరికి వేసి హత్యగావించారు.

మహాత్మా గాంధీ 1918లో 'యంగ్ ఇండియా' అనే పత్రిక బాధ్యత చేపట్టాడు. ఆ తరవాత గుజరాతీలో 'నవజీవన్' అనే పత్రికను స్థాపించాడు. మహాదేవ్ దేశాయి సంపాదకత్వంలోని 'హరిజన్' అనే పత్రికకు విరివిగా వ్యాసాలు రాసేవాడు. ఇలా గాంధీగారు పత్రికలకు చాలా విస్తృతంగా రాసేవాడు.

## కీలకపదాలు

1. ప్రొజెక్టరు
2. వ్యాఖ్యానం
3. కంపోజ్
4. గెజెట్
5. ప్రచురణ

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి

A8Y9H2

1. సినిమాలకు, నాటకాలకు ఉన్న మూడు తేడాలను పేర్కొనండి.
2. మీ తెలుగు పాఠ్యపుస్తకంలోని ఏదైనా కథను లేదా పాటను చిన్న సినిమాగా తీయవచ్చా? దీని ఆధారంగా సినిమా తీయటానికి ఎవరెవరు అవసరమో జాబితా తయారుచేయండి.
3. "సమాజాన్ని మార్చటానికి సినిమా ఒక బలమైన ఆయుధం," అని కొంతమంది వాదిస్తారు, "సినిమా ప్రభావం చెడుగా ఉంటుంది," అని మరికొంత మంది అంటారు. మీరు ఎవరితో ఏకీభవిస్తారు? ఎందుకు?
4. ముందుకాలం సినిమాల్లోని అంశాలు ఏమిటి? మీరు చూసిన సినిమాలు, గతంలోని సినిమాలలోని అంశాలకు తేడాలు, పోలికలు ఏమిటి?
5. స్వాతంత్ర్యోద్యమంలో దినపత్రికలు ప్రధాన పాత్ర ఎలా పోషించాయి?
6. ప్రస్తుత కాలంలో నాటకాలు అంతరించిపోవడానికి గల కారణాలు ఏమిటి?

**డిబేట్ :** సినిమా విజ్ఞానదాయకమా లేక వినాశకరమా? డిబేట్ నిర్వహించండి.

**ప్రాజెక్టు:**

1. దినపత్రికను చూసి అందలి పేజీలను ఏ విధంగా రూపొందించారు? వివరించండి. ఏ రకమైన చిత్రాలు ఉపయోగించారు? వాణిజ్య ప్రకటనలకు ఎంత స్థలము కేటాయించారు? సంపాదకీయంలో ఏ అంశాలు ప్రస్తావిస్తారు?
2. ఎక్కువగా చూసే కొన్ని టీవి ఛానళ్లను ఎంచుకోండి. 4-5 విద్యార్థులతో బృందాలుగా ఏర్పడండి. ఒక్కొక్క బృందం ఒక ఛానల్ తీసుకోవాలి, అవి మతం, వార్తలు, సినిమాలు, సీరియల్స్ వంటి వాటికి ఎంత శాతం సమయాన్ని కేటాయిస్తున్నాయో అంచనా వేయాలి. మీరు తెలుసుకున్న వివరాలు తరగతిలో మిగిలిన బృందాలతో పంచుకోండి.

SCERT TELANGANA

CHAPTER 23

# Sports: Nationalism and Commerce

S7Z5C7

- Do you like to play games?
- What games do you play?
- Which game do you like the most?
- Think of some sports in which only girls or only boys participate.
- Are some games played only in the villages?
- Are some games played only by very rich people?

## Why do you play?

Put a (✓) if you agree with the reason given. Put (×) if you disagree. If you find other reasons, add them to the list.

| | |
|---|---|
| Playing games is easy | |
| It is fun to play games | |
| Parents, teachers and friends appreciate it | |
| Games are challenging | |
| Games keep the body healthy | |
| Lot of scope to imitate their favourites like Sachin, Sania etc. | |
| Games are easier than studies | |
| Appear on the television | |
| No written tests and examinations in games | |
| Win medals in international games | |
| To bring glory to the country | |
| Win name, money and fame | |

***Collect the views of all the students in the class and find out which reason is considered most important.***

We play games for a variety of reasons. But what games we play and watch is also deeply influenced by what is going on in the society. Take the example of cricket. It was a game played by villagers of England in open fields of their village just like our villagers play *kabaddi*.

However, today it is played all over India, in villages and towns. Especially, the youth have develo-ped a craze and devotion for the game. People spare their valuable time to watch the match on television. There are some people who offer prayers for the victory of their favourite team.

SCERT, TELANGANA

పాఠం 23

# క్రీడలు : జాతీయత, వాణిజ్యం

K2I5A7

- మీకు ఆటలు ఆడటం అంటే ఇష్టమా?
- ఏ ఆటలు ఆడతారు?
- ఏ ఆట అంటే మీకు ఎక్కువ ఇష్టం?
- కేవలం ఆడపిల్లలు, లేదా కేవలం మగపిల్లలు ఆడే ఆటలు పేర్కొనండి.
- కొన్ని ఆటలను కేవలం పల్లెల్లోనే ఆడతారా?
- కొన్ని ఆటలను కేవలం బాగా డబ్బు ఉన్న వాళ్లే ఆడతారా?

## మీరు ఎందుకు ఆడతారు?

కింద ఇచ్చిన కారణంతో మీరు అంగీకరిస్తే (✓) టిక్కు పెట్టండి, అంగీకరించకపోతే (×) గుర్తు పెట్టండి. మీకు అదనంగా తోచిన కారణాలను జాబితాకు చేర్చండి.

| | |
|---|---|
| ఆటలు ఆడటం తేలిక | |
| ఆటలు ఆడటం సరదాగా ఉంటుంది | |
| తల్లిదండ్రులు, టీచర్లు, స్నేహితులు మెచ్చుకుంటారు | |
| ఆటలు సవాళ్లను విసురుతాయి | |
| ఆటల వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది | |
| సచిన్, సానియా వంటి అభిమాన క్రీడాకారులను అనుకరించే అవకాశం | |
| చదువులకంటే ఆటలు తేలిక | |
| టెలివిజన్‌లో కనపడతాం | |
| ఆటలలో రాత పరీక్షలు, ఇతర పరీక్షలు ఉండవు | |
| అంతర్జాతీయ పోటీలలో పతకాలు పొందవచ్చు | |
| దేశానికి ఖ్యాతి తీసుకురావటానికి | |
| పేరు, డబ్బు, ఖ్యాతి గడించటానికి | |

*తరగతిలోని విద్యార్థులందరి అభిప్రాయాలను క్రోడీకరించి ఏ కారణాన్ని వారు ముఖ్యమైనదిగా భావిస్తున్నారో తెలుసుకోండి.*

అనేక కారణాల వల్ల ఆటలు ఆడతాం. అయితే మనం ఏ ఆటలు ఆడతాం, ఏ ఆటలు చూస్తాం అన్నది సమాజంలో జరుగుతున్న దానితో ప్రభావితం అవుతుంది. ఉదాహరణకు క్రికెట్‌ను తీసుకోండి. మన ఊరి ప్రజలు కబడ్డీ ఆడినట్లు ఒకప్పుడు ఇంగ్లండులోని గ్రామస్తులు ఖాళీ మైదానాల్లో క్రికెట్‌ను ఆడేవాళ్లు.

కానీ, ప్రస్తుతం భారతదేశమంతటా పల్లెల్లో, పట్టణాల్లో ఈ ఆటను ఆడుతున్నారు. ప్రత్యేకించి యువత ఈ ఆట అంటే విపరీతమైన మోజు, అభిమానం పెంచుకుంది. ప్రజలు తమ విలువైన సమయాన్ని వృథా చేస్తూ టెలివిజన్‌లో ఈ ఆటను చూస్తున్నారు. తమ అభిమాన పక్షం ఆటలో గెలవాలని పూజలు చేసేవారు కొంత మంది ఉన్నారు.

SCERT, TELANGANA

Cricket has gained such popularity that the other games like hockey, football and traditional games like *kabbadi*, *khokho* lack the support, encouragement and enthusiasm from the people. What could be the reason for this? Why do you think has a game, which played in the villages of England has assumed such popularity in our country? Let us find out more about this.

Cricket was invented in England. By the end of the 19th century, it had become a game of 'gentlemen', that is the rich men lots of land the game required and to play on. The game was expected to represent all that the English valued – fair play, discipline, gentlemanly attitude. It was introduced in schools as a part of a wider programme of physical training through which boys were to be moulded into ideal citizens. Girls were not supposed to play the games meant for boys.

Unlike other team games of England like football or hockey, which became popular all over the world, cricket took root only in countries that the British ruled. In these colonies, cricket was established as a popular sport either by white settlers (as in South Africa, Zimbabwe, Australia, New Zealand, the West Indies and Kenya) or by local elites who wanted to copy the habits of their colonial masters, as in India.

- Locate the cricket playing nations in your atlas.
- Did you notice that there is no single country called West Indies? Identify one of these islands that has the best athletes in running __________

## Cricket in India

Cricket fans know that watching a match involves taking sides. In a Ranji Trophy match, when Delhi plays against Mumbai, the loyalty of spectators depends on which city they come from or support. When India plays against Australia, the spectators watching the match on television in Hyderabad or Chennai feel involved as Indians – they are moved by nationalist loyalties. But through the early history of Indian first class cricket, teams were not organised on geographical principles. It was not untill 1932 that a national team was given the right to represent India in a Test match. So how were teams organised and in the absence of regional or national teams, how did cricket fans choose sides? We turn to history for answers, to discover how cricket in India developed and to get a sense of the loyalties that united and divided Indians in the days of the Raj.

The origins of Indian cricket, that is, cricket played by Indians are to be found in Bombay and the first Indian community to start playing the game was the small community of Parsis. Brought into close contact with the British because of their interest in trade and the first Indian community to westernise, the Parsis founded the first Indian cricket club, the Oriental Cricket Club in Bombay in 1848. Parsi clubs were funded and sponsored by Parsi businessmen like the Tatas and the Wadias. The white cricket elite in India offered no help to the enthusiastic Parsis. In fact, there was a quarrel between the Bombay Gymkhana, a whites-only club, and Parsi cricketers over the use of a public park.

SCERT, TELANGANA

క్రికెట్ ఇంతటి ప్రజాదరణ పొందింది కానీ హాకీ, ఫుట్‌బాల్ వంటి ఇతర ఆటలకు, కబడ్డీ, ఖో ఖో వంటి సాంప్రదాయ ఆటలకు ప్రజలనుంచి మద్దతు, ప్రోత్సాహం కరువయ్యాయి, వీటిపట్ల ఎవరికీ ఆసక్తి ఉండటం లేదు. దీనికి కారణం ఏమై ఉండవచ్చు? ఇంగ్లాండ్‌లోని పల్లెల్లో ఆడిన ఆట మన దేశంలో ఇంతటి ఆదరణ పొందటానికి కారణం ఏమై ఉంటుంది? రండి, తెలుసుకుందాం.

క్రికెట్ ఇంగ్లాండ్‌లో పుట్టింది. ఇది 19వ శతాబ్దం చివరినాటికి పెద్దమనుషులు, అంటే బాగా భూమి ఉన్న సంపన్న పురుషుల ఆటగా మారింది. బ్రిటిషు వాళ్లు ముఖ్యమైనవిగా భావించే న్యాయమైన ఆట, క్రమశిక్షణ, పెద్దమనిషి తరహా వంటి వాటికి ఈ ఆట ప్రత్యేకంగా నిలుస్తుందని భావించేవాళ్లు. శారీరక శిక్షణ ద్వారా బాలురను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా దీనిని పాఠశాలల్లో ప్రవేశపెట్టారు. మగపిల్లలకు ఉద్దేశించిన ఆటలను ఆడపిల్లలను ఆడనిచ్చేవాళ్లు కాదు.

ఇంగ్లాండుకు చెందిన ఫుట్‌బాల్, హాకీ వంటి బృంద (జట్టు) ఆటలు ప్రపంచమంతా ఆదరణ పొందాయి. కానీ, క్రికెట్ మాత్రం బ్రిటిషు పాలించిన దేశాల్లో మాత్రమే విస్తరించింది. తమ వలస ప్రాంతాలలో శ్వేతజాతి పాలకులు జనాదరణ గల ఆటగా దీనిని మలిచారు (ఉదా: దక్షిణాఫ్రికా, జింబాబ్వే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, కెన్యా) లేదా భారతదేశంలో మాదిరి వలస పాలకుల అలవాట్లను అనుకరించిన స్థానిక సంపన్నవర్గాల వల్ల ఈ ఆట ఆదరణ పొందింది.

- మీ అట్లాస్‌లో క్రికెట్ ఆడే దేశాలను గుర్తించండి.
- వెస్టిండీస్ అన్న పేరుగల ఒక దేశం ఏదీ లేదన్న విషయం గుర్తించారా? బాగా వేగంగా పరిగెత్తే క్రీడాకారుడు ఈ దీవులలో ఏ దీవినుంచి వచ్చాడో గుర్తించండి.

## భారతదేశంలో క్రికెట్

క్రికెట్ మ్యాచ్ చూడటం అంటే ఏదో ఒక పక్షానికి మద్దతు ఇవ్వటం అని అభిమానులకు తెలుసు. రంజీట్రోఫీలో ఢిల్లీ, ముంబయి తలపడుతుంటే అభిమానులు ఏ పట్టణం నుంచి వచ్చారు, దేనికి మద్దతునిస్తారు అన్నదాన్ని బట్టి ఒక పక్షం వహిస్తారు. భారతదేశం, ఆస్ట్రేలియాల మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుంటే హైదరాబాదు లేదా చెన్నైలలో టీవీలో మ్యాచ్ చూస్తున్న వాళ్లు భారతీయులుగా తమ దేశం వైపున నిలబడతారు. అయితే భారతదేశ తొలి రోజులలో బృందాలు ప్రాంతీయ ప్రాతిపదికన ఏర్పడలేదు. 1932దాకా టెస్ట్ మ్యాచ్‌లలో భారతదేశ బృందానికి అవకాశం ఇవ్వలేదు. మరి బృందాలను ఎలా ఏర్పాటు చేసేవాళ్లు? ప్రాంతీయ, జాతీయ బృందాలు లేనప్పుడు అభిమానులు తమ మద్దతు తెలపటానికి బృందాన్ని దేని ప్రాతిపదికగా ఎంచుకునే వాళ్లు? వీటికి సమాధానాల కోసం మనం చరిత్రలోకి వెళ్లి భారతదేశంలో క్రికెట్ ఎలా అభివృద్ధి చెందిందో, బ్రిటిషు పాలనలో ఈ ఆట అభిమానులను ఎలా విభజించిందో, ఎలా ఐక్య పరిచిందో తెలుసుకోవాలి.

భారతీయ క్రికెట్ అంటే భారతీయులు ఆడిన క్రికెట్టు బొంబాయిలో పుట్టింది. ఈ ఆటను మొదట చేపట్టిన వాళ్లు తక్కువ సంఖ్యలో ఉన్న పార్శీలు. తమ వ్యాపారాల వల్ల బ్రిటిషువాళ్లతో దగ్గరి సంబంధాలు పార్శీ సమాజానికి ఏర్పడ్డాయి. మొదట పాశ్చాత్యీకరణ చెందింది పార్శీలే. భారతదేశ మొదటి క్రికెట్ క్లబ్బును వీళ్లు 1848లో బొంబాయిలో స్థాపించారు, దానిపేరు ఓరియంటల్ క్రికెట్ క్లబ్. పార్శీ వ్యాపారస్తులైన టాటాలు, వాడియాలు పార్శీ క్రికెట్ క్లబ్బులకు నిధులు సమకూర్చారు, వాటికి ప్రాయోజకులుగా ఉన్నారు. అయితే భారతదేశంలోని శ్వేతజాతీయ కులీనులు ఈ ఆటలో ఆసక్తి కనబరుస్తున్న పార్శీలకు ఏవిధంగానూ సహాయపడలేదు. వాస్తవానికి తెల్లజాతివాళ్లకే పరిమితమైన బాంబే జింఖానాలో పార్కింగ్ ప్రదేశం వినియోగించుకోవటంలో పార్శీ క్రికెటర్లతో తెల్లజాతి వాళ్లు గొడవపడ్డారు.

SCERT TELANGANA

When it became clear that the colonial authorities were prejudiced in favour of Englishmen, the Parsis built their own gymkhana to play cricket in. The rivalry between the Parsis and the racist Bombay Gymkhana had a happy ending for these pioneers of Indian cricket. A Parsi team beat the Bombay Gymkhana at cricket in 1889, just four years after the foundation of the Indian National Congress in 1885.

The establishment of the Parsi Gymkhana became a **precedent** for other Indians who in turn established clubs based on the idea of religious community.

By the 1890s, Hindus and Muslims were busy gathering funds and support for a Hindu Gymkhana and an Islam Gymkhana. This history of gymkhana cricket led to first class cricket being organised on communal and racial lines. The teams that played colonial India's greatest and most famous first class cricket tournament did not represent regions, as teams in today's Ranji Trophy currently do, but represented religious communities. The tournament was called the Pentangular, because it was played by five teams: the Europeans, the Parsis, the Hindus, the Muslims and Others. By the late 1930s and early 1940s, journalists, cricketers and political leaders had begun to criticise the racial and communal foundations of the Pentangular tournament.

### Mahatma Gandhi and colonial sports

Mahatma Gandhi believed that a sport was essential for a balance between the body and the mind. However, he often emphasised that games like cricket and hockey were imported into India by the British and were replacing traditional games. They showed a colonial mindset and were a less effective education than the simple exercise of those who worked on the land.

'I should, however, be exceedingly surprised and even painfully surprised, if I were told your boys were devoid of all game. If you have national games, I would urge upon you that yours is an institution that should lead in reviving old games. I know that we have in India many indigenous games just as interesting and exciting as they are inexpensive, because the cost is practically next to nothing.'

Speech at Mahindra College, 24 November 1927, The Collected Works of Mahatma Gandhi.

'A sound body means one which bends itself to the spirit and is always a ready instrument at its service. Such bodies are not made, in my opinion, on the football field. They are made on cornfield and farms. I would urge you to think this over and you will find innumerable illustrations to prove my statements. Our colonial-born Indians are carried away with this football and cricket mania. These games may have their place under certain circumstances… Why do we not take the simple fact into consideration that the vast majority of mankind who are vigorous in body and mind are simple agriculturists and that they are strangers to these games…?'

Letter to Lazarus, 17 April 1915, The Collected Works of Mahatma Gandhi, Vol.14.

SCERT, TELANGANA

వలస పాలకులు శ్వేతజాతీయుల పట్ల పక్షపాతం వహిస్తారని నిర్ధారణ కావటంతో క్రికెట్ ఆడటానికి పార్శీలు తమ సొంత జింఖానా ఏర్పాటు చేసుకున్నారు. పార్శీలకు, జాతి వివక్షత ప్రదర్శించిన బాంబే జింఖానాకు మధ్య వైరుధ్యంలో భారతీయ తొలి క్రికెట్ ఆటగాళ్లకు తీయని విజయం లభించింది. 1885లో భారత జాతీయ కాంగ్రెసు ఏర్పడిన నాలుగు సంవత్సరాలకు అంటే 1889లో క్రికెట్టులో బాంబే జింఖానాని ఒక పార్శీ బృందం ఓడించింది.

పార్శీ జింఖానా ఏర్పాటు కావటంతో భారత దేశంలో మతం ఆధారంగా జింఖానాలు ఏర్పడటానికి బాట వేసింది.

1890 నాటికి హిందూ జింఖానా, ముస్లిం జింఖానాల ఏర్పాటు కోసం హిందువులు, ముస్లింలు నిధులు సమీకరించటంలో తలమునకలు అయ్యారు. ఈ జింఖానాల క్రికెట్ చరిత్ర కారణంగా మొదటిశ్రేణి క్రికెట్ పోటీలు మత, జాతి ఆధారంగా ఉండేవి. ప్రస్తుత రంజీట్రోఫీలో బృందాలు రాష్ట్రాల వారీగా ఉన్నట్టు కాకుండా వలస పాలనలో క్రికెట్ బృందాలు మతాలవారీగా ఉండేవి. ఈ పోటీలో అయిదు బృందాలు ఉండేవి కాబట్టి 'పంచముఖ పోటీ' అనేవారు: యూరోపియన్లు, పార్శీలు, హిందువులు, ముస్లింలు, ఇతరులు. 1930ల చివర, 1940ల ఆరంభం నాటికి ఈ పంచముఖ పోటీలను జాతి, మత పునాదులను పాత్రికేయులు (Journalists), క్రికెట్ ఆటగాళ్లు, రాజకీయ నాయకులు విమర్శించసాగారు.

### మహాత్మాగాంధీ, వలస పాలకుల క్రీడలు

శరీరం, మనసు మధ్య సమతుల్యానికి క్రీడలు అవసరమని మహాత్మాగాంధీ నమ్మాడు. అయితే క్రికెట్, హాకీ వంటి ఆటలు బ్రిటిషు వాళ్ల ద్వారా భారతదేశంలోకి దిగుమతి చేసుకోబడి సంప్రదాయ ఆటలను కనుమరుగు చేస్తున్నాయని అతడు తరచు విమర్శించేవాడు. ఇది వలస పాలిత మనస్తత్వాన్ని చూపిస్తోంది. చేనులో పనిచేయటం ద్వారా పొందే వ్యాయామంతో పోలిస్తే ఈ ఆటల వల్ల విద్యాప్రయోజనం చాలా తక్కువ.

'మీ బాలురకు ఎటువంటి ఆటలు లేవంటే నాకు బాధతో కూడిన ఆశ్చర్యం కలుగుతుంది. జాతీయ క్రీడలు, సంప్రదాయ ఆటలను పునరుద్ధరించటంలో మీ సంస్థ ముందు ఉండాలి. మనదేశంలో ఎన్నో సంప్రదాయ ఆటలు ఉన్నాయి. ఇవి ఆసక్తికరమూ, ఉత్సాహభరితంగా ఉండటమే కాకుండా వీటికి అయ్యే ఖర్చు చాలా తక్కువ.'

*– మహీంద్ర కళాశాలలో 1927 నవంబరు 24న ఇచ్చిన ఉపన్యాసం, మహాత్మా గాంధీ సంకలిత రచనలు.*

'ఆరోగ్యకరమైన శరీరం అంటే మనసుకి తగినట్టుగా ఉండి, ఎల్లప్పుడూ దాని సేవకు సిద్ధంగా ఉండేది. నా దృష్టిలో ఇటువంటి శరీరాలు ఫుట్‌బాల్ మైదానంలో తయారుకావు. అవి మొక్కజొన్న, పంటపొలాల్లో తయారవుతాయి. దీని గురించి ఆలోచిస్తే, ఇందుకు రుజువుగా మీకు అనేక ఉదాహరణలు దొరుకుతాయి. వలస పాలకుల మోజులో ఉన్న భారతీయులకు ఫుట్‌బాల్, క్రికెట్ పిచ్చి పట్టుకుంది. కొన్ని సందర్భాలలో ఈ ఆటలకు చోటు ఉండవచ్చు... శారీరకంగా, మానసికంగా చురుకుగా ఉండే మానవాళిలోని అధికశాతం రైతులకు ఈ ఆటలు తెలియవన్న వాస్తవాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోవటం లేదు...?'

*– లాజారస్‌కి లేఖ, 1915 ఏప్రిల్ 17, మహాత్మా గాంధీ సంకలిత రచనలు, సంపుటి 14.*

SCERT, TELANGANA

- What has been the relationship between the cricket and the idea of developing western culture?

Modern cricket is dominated by Tests and one-day internationals, played between national teams. The players who become famous, who live in the memories of cricket fans, are those who have played for their country. India entered the world of Test cricket in 1932, a decade and a half before it became an independent nation. This was possible because test cricket, from its origins in 1877, was organised as a contest between different parts of the British empire and not sovereign nations. Playing cricket also became a way of claiming equality with the colonial rulers and challenging them.



There are different sports equipments to play games as you can see here. You may notice that they are of very different quality than the one's available in your local market. Do you think such equipments will be affordable for children to play for fun as against professional adults playing game for making money?

## Transformation of Cricket

The 1970s was the decade in which cricket was transformed: it was a time when a traditional game evolved to fit a changing world. If 1970 was notable for the exclusion of South Africa from international cricket, 1971 was a landmark year because the first one-day international was played between England and Australia in Melbourne. The enormous popularity of this shortened version of the game led to the first World Cup being successfully staged in 1975. Then in 1977, even as cricket celebrated 100 years of test matches, the game was changed forever, not by a player or cricket administrator, but by a businessman. Kerry Packer, an Australian television tycoon who saw the moneymaking potential of cricket as a televised sport, signed up fifty-one of the world's leading cricketers against the wishes of the national cricket boards and for about two years staged unofficial Tests and One-Day internationals under the name of World Series Cricket. Packer's 'circus', as it was then described, folded

SCERT, TELANGANA

● క్రికెట్టుకీ,పాశ్చాత్య సంస్కృతిని ప్రోత్సహించటానికీ మధ్య సంబంధం ఏమిటి?

ఆధునిక క్రికెట్‌లో దేశాల మధ్య జరిగే అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్‌లు, ఒకరోజు మ్యాచ్‌లు ఎక్కువ. దేశం కోసం ఆడే ఆటగాళ్లు ఖ్యాతి గడిస్తారు, క్రికెట్ అభిమానుల జ్ఞాపకాల్లో నిలిచిపోతారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందటానికి పదిహేను సంవత్సరాలకు ముందే, అంటే 1932లో టెస్ట్ క్రికెట్ ఆడే దేశం అయ్యింది. క్రికెట్ పుట్టిన 1877 నాటినుంచి అది స్వతంత్ర దేశాల మధ్య పోటీగా కాకుండా బ్రిటిష సామ్రాజ్య వివిధ ప్రాంతాల మధ్య పోటీగా ఉండటం వల్ల ఇది సాధ్యమైంది. క్రికెట్ ఆడటం వలన పాలకులతో సమానులుగా భావించి వాళ్లని సవాలు చేయటంగా భావించే వాళ్లు.



ఇక్కడ ఆటలు ఆడటానికి వివిధ క్రీడా పరికరాలు ఉన్నాయి. మీకు స్థానికంగా దొరికే వాటితో పోలిస్తే వీటి నాణ్యత తేడాగా ఉందని మీరు గమనించి ఉంటారు. డబ్బుకోసం వృత్తి క్రీడాకారులు ఉపయోగించే ఈ పరికరాలను సరదా కోసం ఆడుకునే పిల్లలు కొనగలుగుతారా?

## క్రికెట్టులో మార్పులు

1970ల దశకంలో క్రికెట్ మార్పులకు గురయ్యింది. మారుతున్న ప్రపంచానికి అనువుగా ఒక సంప్రదాయ ఆట మారిన సమయమది. అంతర్జాతీయ క్రికెట్ నుంచి దక్షిణ ఆఫ్రికాని 1970లో బహిష్కరించారు. 1971లో మెల్‌బోర్న్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల మధ్య మొదటి ఒకరోజు అంతర్జాతీయ పోటీ జరిగింది. అయిదు రోజులకు కాకుండా ఒక రోజుకి కుదించిన ఆట ఎంతో జనాదరణ పొందటంతో 1975లో మొదటి ప్రపంచ కప్ పోటీని విజయవంతంగా నిర్వహించారు. 1977లో టెస్టు మ్యాచులు మొదలై 100 సంవత్సరాల సంబరాలు జరుపుకుంటున్న పరిస్థితుల్లో ఈ ఆట పూర్తి మార్పుకి లోనయ్యింది. ఈ మార్పులకు క్రికెట్ ఆటగాళ్లో, నిర్వాహకులోకాక ఒక వ్యాపారవేత్త కారకుడయ్యాడు. ఆస్ట్రేలియా టెలివిజన్ సామ్రాట్టు అయిన కెర్రి పాకర్ క్రికెట్‌ను టెలివిజన్‌లో ప్రసారం చేయటం ద్వారా డబ్బు చేసుకోటానికి గల అవకాశాన్ని చూసి జాతీయ క్రికెట్ బోర్డుల ఇష్టానికి వ్యతిరేకంగా 51 మంది ప్రపంచ ప్రముఖ క్రికెట్ ఆటగాళ్లతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. వరల్డ్ సిరీస్ క్రికెట్ పేరుతో రెండేళ్లపాటు అనధికారికంగా ఒకరోజు అంతర్జాతీయ

SCERT, TELANGANA

up after two years. But the innovations he introduced during this time to make cricket more attractive to television audiences endured and changed the nature of the game.

Coloured dress, protective helmets, field restrictions, cricket under lights became a standard part of the post-Packer game. Crucially, Packer drove home the lesson that cricket was a marketable game, which could generate huge revenues. Cricket boards became rich by selling television rights to television companies. Television channels made money by selling television spots to companies who were happy to pay large sums of money to advertise their products to cricket's captive television audience. Continuous television coverage turned cricketers into celebrities who, besides being paid better by their cricket boards, now made even larger sums of money by making commercials for a wide range of products, from tyres to colas. Television coverage changed cricket. It expanded the spectators for the game by bringing cricket into small towns and villages. It also broadened cricket's social base. Children who had previously never had the chance to watch international cricket because they lived outside the big cities, could now watch and learn by imitating their heroes. The technology of satellite television and the world wide reach of multinational television companies created a global market for cricket.

- List the changes that occurred with end of the dominance of Test cricket.

## Commerce, Media and Cricket Today

Matches in Sydney could now be watched live in Surat. This simple fact shifted the balance of power in cricket: a process that had begun by the break-up of the British Empire was taken to its logical conclusion by globalisation. Since India had the largest viewership for the game amongst the cricket-playing nations and the largest market in the cricketing world, the game's centre of gravity shifted to South Asia. This shift was symbolised by the shifting of the ICC headquarters from London to tax-free Dubai.

A more important sign that the centre of gravity in cricket had shifted away from the old, Anglo-Australian axis is that innovations in cricket technique in recent years have mainly come from the practice of subcontinental teams in countries like India, Pakistan and Sri Lanka. Pakistan has pioneered two great advances in bowling: the '*doosra*' and the 'reverse swing'. Both the skills were developed in response to subcontinental conditions: the *doosra* to counter aggressive batsmen with heavy modern bats who were threatening to make finger-spin obsolete and 'reverse swing' to move the ball in on dusty, unresponsive wickets under clear skies. Initially, both innovations were greeted with great suspicion by countries like Britain and Australia which saw them as an underhanded, illegal bending of the laws of cricket. In time, it came to be accepted that the laws of cricket could not continue to be framed for British or Australian

SCERT, TELANGANA

పోటీలు నిర్వహించాడు. పాకర్ 'సర్కస్'గా పేర్కొనబడిన ఈ పోటీలు రెండు సంవత్సరాల్లో మూతబడినప్పటికీ టెలివిజన్ ప్రేక్షకులకు ఈ ఆటను ఆకర్షణీయంగా చేయటానికి మార్పులు చేయడం ద్వారా ఆట స్వభావాన్ని మార్చివేసింది.

రంగు రంగుల బట్టలు, రక్షణ హెల్మెట్లు, క్షేత్ర రక్షణలో పరిమితులు, దీప కాంతులలో క్రికెట్టు వంటివి పాకర్ అనంతర ఆటలో ప్రామాణికంగా మారాయి. అన్నిటికీమించి క్రికెట్టును సొమ్ము చేసుకోగల ఆటగా, పెద్ద ఎత్తున ఆదాయాలు సమకూర్చే ఆటగా పాకర్ దానికి గుర్తింపు తెచ్చాడు. టెలివిజన్ కంపెనీలకు ప్రసార హక్కులు అమ్ముకోవటం ద్వారా క్రికెట్టు బోర్డులు విపరీతంగా డబ్బును సంపాదించాయి. టివికి అతుక్కుపోయిన క్రికెట్టు అభిమానులకు వాణిజ్య ప్రకటనలు జారీ చేయటానికి వివిధ కంపెనీలు పెద్ద ఎత్తున డబ్బును ఖర్చుచేయ సాగాయి. టెలివిజన్‌లో నిరంతర ప్రసారాల వల్ల క్రికెట్టు ఆటగాళ్లు హీరోలైపోయారు. క్రికెట్టు బోర్డు వీళ్లకి చెల్లించే మొత్తం గణనీయంగా పెరిగింది. అంతేకాదు టైర్లనుంచి శీతలపానీయాల వరకు వివిధ వస్తువులకు వాణిజ్య ప్రకటనలలో పాల్గొనటం ద్వారా క్రికెట్టు ఆటగాళ్లు ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించసాగారు. టెలివిజన్ ప్రసారాలు క్రికెట్టు ఆటను మార్చివేశాయి. చిన్న చిన్న పట్టణాలు, గ్రామాలలో సైతం ప్రసారం చేయటం ద్వారా క్రికెట్టు ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. క్రికెట్టు ఆడే వాళ్ల సామాజిక నేపథ్యాన్ని కూడా విస్తరింప చేసింది. పెద్ద పట్టణాల్లో అంతర్జాతీయ క్రికెట్టు మ్యాచులు చూసే అవకాశం లేని పిల్లలు ఇప్పుడు తమ అభిమాన క్రీడాకారులను అనుకరించి, ఆట నేర్చుకోగలిగారు. ఉపగ్రహ టెలివిజన్ సాంకేతిక విజ్ఞానం వల్ల, బహుళజాతి టెలివిజన్ కంపెనీల వల్ల, క్రికెట్టుకి అంతర్జాతీయ మార్కెట్టు ఏర్పడింది.

- టెస్టు క్రికెట్టు ప్రాముఖ్యత అంతరించటం వల్ల సంభవించిన మార్పుల జాబితా తయారు చేయండి.

## వాణిజ్యం, ప్రసార సాధనాలు, నేటి క్రికెట్

సిడ్నీలో జరిగే మ్యాచులు నేడు సూరత్‌లో ప్రత్యక్ష ప్రసారంగా చూడవచ్చు. ఈ చిన్న వాస్తవం క్రికెట్ ఆధిపత్యంలోని సమీకరణలను మార్చివేసింది. బ్రిటిషు సామ్రాజ్యం అంతరించిపోవటంతో మొదలైన ప్రక్రియ ప్రపంచీకరణతో దాని తార్కిక ముగింపుకి చేరుకుంది. క్రికెట్టు ఆడే దేశాలలో అత్యధిక ప్రేక్షకులు భారతదేశంలో ఉన్నందువల్ల, క్రికెట్‌కు ప్రపంచంలో అతి పెద్ద మార్కెట్ ఉన్నందువల్ల దీని కేంద్రం దక్షిణాసియాకు మారింది. ఐసిసి ప్రధాన కార్యాలయం లండన్ నుంచి పన్నులు విధించని దుబాయికి మారటం ఈ మార్పుకు సంకేతం.

పాత ఆంగ్ల-ఆస్ట్రేలియా అక్షం నుంచి క్రికెట్టు కేంద్రం మారిందనటానికి మరొక ముఖ్య సంకేతం. క్రికెట్ పద్ధతుల్లో వినూత్న ప్రయోగాలు ఉపఖండ దేశాలైన భారత, పాకిస్తాన్, శ్రీలంక వంటి క్రికెట్టు దేశాలనుంచి వచ్చాయి. బౌలింగ్‌లో రెండు గొప్ప పరిణామాలకు పాకిస్తాన్ బీజం వేసింది: 'దూస్‌రా', 'రివర్స్ స్వింగ్'. ఈ రెండు నైపుణ్యాలు కూడా ఉపఖండంలోని స్థితులకు అనుగుణంగా రూపొందాయి. బరువైన ఆధునిక బ్యాటులతో దుందుడుకు ఆటగాళ్లు 'ఫింగర్ స్పిన్'కి చరమగీతం పాడుతున్న పరిస్థితుల్లో 'దూస్‌రా' ముందుకొచ్చింది. నిర్మలమైన ఆకాశం కింద, వికెట్టుపడని దుమ్ము పరిస్థితులలో బంతిని కదిలించటానికి 'రివర్స్ స్వింగ్' వచ్చింది. మొదట్లో ఈ రెండు పద్ధతులను బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు అనుమానంతో చూశాయి. క్రికెట్టు నియమాలను అక్రమంగా మారుస్తున్నారని ఇవి ఆరోపించాయి. బ్రిటిషు, ఆస్ట్రేలియాలోని ఆట పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే క్రికెట్టు

conditions of play, and they became part of the technique of all bowlers, everywhere in the world.

One hundred and fifty years ago, the first Indian cricketers, the Parsis, had to struggle to find an open space to play in. Today, the global marketplace has made Indian players the best-paid, most famous and for whom the world is a stage. The history that brought about this transformation was made up of many smaller changes: the replacement of the gentlemanly amateur by the paid professional, the triumph of the one-day game and twenty-twenty as it over-shadowed Test cricket in terms of popularity, and the remarkable changes in global commerce and technology. The business of history is to make sense of change over time. In this chapter, we have followed the spread of a colonial sport through its history, and tried to understand how it adapted to a post-colonial world.

- After thinking about cricket for sometime, Vinayak listed a few words that are only in English language – 'boundary', 'over', 'wicket'. Can you explain to him why there are no Telugu words for it?

**Interview with G H Vihari , under 19 World Cup Indian Cricket Team Member from erstwhile Andhra Pradesh**

**Q. Share your feelings that you experienced when our team beat Australia in the World Cup Final.**

A. [with a smile]… a scintillating performance by us. It was thrilling you know…, defeating kangaroos in their home ground is a daunting task. The win is a feather in our cap.

**Q. Why do you think the game of cricket is gaining importance in India?**

A. In our country there is a lot of craze and lot of opportunities. You see children playing in the *gallies* (streets) in India. It is a game of feasibility… People love to watch their players performing best. In India after the victory in World Cup 1983 more or less there is consistency in the performance level… Now we won 2011 World Cup and now under 19 World Cup… many outstanding performances like these will follow… consequently there would be importance…

**Q. Don't you think this game of cricket is surpassing the other games like *kabbadi*, *khokho*, hockey etc.?**

A. Yeah to some extent. But it is necessary to give encouragement to other games also. I feel sorry over the lack of funds in hockey… Sponsors should come forward. People and the govt. should look into this.

**Q. How do you think sports promote nationalism?**

A. Yeah I think sports and nationalism are intertwined. Sports and games flourish when there is encouragement, support from the people who watch them. Encouraging the players is a trend in sports arena now. The underlying principle is… unity and industry

SCERT, TELANGANA

నియమాలను రూపొందించటం సాధ్యం కాదని కాలక్రమంలో రుజువయ్యింది, ప్రపంచ వ్యాప్తంగా బౌలర్లు అందరూ ఉపయోగించే పద్ధతిగా ఇవి మారాయి.

నూటయాభై సంవత్సరాల క్రితం భారతదేశంలో మొదటి క్రికెట్టు ఆటగాళ్లైన పార్శీలు ఆడటానికి ఖాళీ ప్రదేశం కోసం పోరాడవలసి వచ్చింది. ఈనాడు ప్రపంచ మార్కెటు ఫలితంగా భారతీయ ఆటగాళ్లకు అత్యధికంగా డబ్బులు చెల్లిస్తున్నారు, అత్యధిక ప్రజాదరణ కూడా వీళ్లకే ఉంది. ప్రపంచమంతా వీళ్లకి వేదికగా మారింది. ఎన్నో చిన్నచిన్న మార్పుల కారణంగా ఈ చారిత్రిక మార్పులు సంభవించాయి. సరదా కోసం ఆడే పెద్దమనుషుల స్థానాన్ని, వృత్తిగా డబ్బు కోసం ఆడే క్రీడాకారులు తీసుకున్నారు. ప్రజాదరణలో టెస్టు మ్యాచుల స్థానాన్ని ఒకరోజు మ్యాచులు మరియు ట్వంటీ-ట్వంటీలు ఆక్రమించాయి, సాంకేతిక విజ్ఞానంలో, ప్రపంచ వాణిజ్యంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. మారుతున్న కాలంతో మారటమే వ్యాపార చరిత్ర అవుతుంది. ఈ అధ్యాయంలో వలస పాలకుల ఆట పరిణామం చెందిన తీరుని చూశాం, ఈ ఆటను వలసానంతర ప్రపంచం ఎలా స్వీకరించిందో చూశాం.

- క్రికెట్టు గురించి కొంచెం సేపు ఆలోచించిన తరవాత వినాయక్ ఇంగ్లీషులోనే ఉన్న పదాలను కొన్నింటిని రాశాడు – 'బౌండరీ', 'ఓవరు', 'వికెట్'. వీటికి తెలుగు పదాలు ఎందుకు లేవో అతడికి వివరించండి.

***19 సంవత్సరాల లోపు ప్రపంచ కప్‌కి భారతీయ క్రికెట్ బృందంలో సభ్యుడు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన జి. హెచ్. విహారితో ముఖాముఖి.***

**ప్రశ్న: ప్రపంచ కప్ తుది పోరులో మీ బృందం ఆస్ట్రేలియాని ఓడించినప్పుడు మీ అనుభూతుల గురించి చెప్పండి.**

సమాధానం: (నవ్వుతూ) ... మేం చాలా బాగా ఆడాం. చాలా అద్భుత ఆనందాన్ని ఇచ్చింది... 'కంగారూ'లను వాళ్ల దేశంలోనే ఓడించటం చాలా కష్టం. ఈ విజయం మా కిరీటంలో కలికితురాయి వంటిది.

**ప్ర: భారతదేశంలో క్రికెట్టు ఎందుకు ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది?**

స: మన దేశంలో క్రికెట్టు అంటే ఎంతో అభిమానం ఉంది, ఎన్నో అవకాశాలు ఉన్నాయి. భారతదేశంలో పిల్లలు సందుల్లో సైతం ఈ ఆటను ఆడుతుంటారు. ఇది సాధ్యమైన ఆట... తమ అభిమాన ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనను చూడటం ప్రజలకు ఇష్టం. 1983లో భారతదేశం ప్రపంచకప్పు గెలుచుకున్న తరవాత చెప్పుకోదగిన రీతిలో ఈ ఆటను ఆడుతోంది... 2011లో తిరిగి ప్రపంచ కప్పును గెలుచుకున్నాం... ఇప్పుడు 19 సంవత్సరాల లోపు ప్రపంచ కప్పును గెలుచుకున్నాం... భవిష్యత్తులో కూడా ఇటువంటి విజయాలు ఎన్నో ఉంటాయి... దాంతో ఈ ఆటకి ప్రాముఖ్యత పెరుగుతూ ఉంటుంది...

**ప్ర: కబడ్డీ, ఖో ఖో, హాకీ వంటి ఇతర ఆటలకు క్రికెట్టు ఆదరణ లేకుండా చేస్తోందా?**

స: అవును, కొంతవరకు ఇది నిజమే. అయితే ఇతర ఆటలకు కూడా ప్రోత్సాహమివ్వాలి. హాకీకి తగినన్ని నిధులు లేకపోవటం విచారకరం... ప్రాయోజకులు ముందుకు రావాలి. ప్రభుత్వం, ప్రజలు ఈ విషయాన్ని పరిశీలించాలి.

**ప్ర: ఆటలు జాతీయతావాదాన్ని ఎలా ప్రోత్సహిస్తాయి?**

స: ఆటలు, జాతీయతావాదం కలగలసే ఉంటాయి. ప్రోత్సాహముంటే, ప్రేక్షకుల నుంచి మద్దతు ఉంటే ఆటలు, క్రీడలు వికసిస్తాయి. క్రీడా మైదానంలో ఆటగాళ్లకు మంచి ప్రోత్సాహం లభిస్తోంది.

Sports promote unity which is a salient feature in nation building... Representing a nation is a nationalistic feeling.

**Q. Why is there much commercial support for cricket than other games?**

A. Television, media, sponsors are the factors for this. Other games need to be given publicity and encouragement.

**Q. Do you see this game as a career or entertainment only?**

A. mmmm… upto my middle school I enjoyed it, now I see it as a profession. I would like to win laurels to my country through this…

**Q. Is cricket overshadowing other games?**

A. Many people believe that too much significance is being given to cricket in our country. Companies sponsor the game and Sports channels broadcast the matches live. But this is not happening in case of other games. Consequently traditional games like *kabbadi*, *khokho*, chess are losing their prominence . To excel in certain game a player must have perseverance, dedication and hard work. Miracles never work. Sheer determination alone pays the reward.

## Other popular games and their status

Hockey is another popular game in India. Indian team had won many competitions even during the colonial rule. Till 1980's, India was able to dominate the international Hockey games. However, there has been a decline in the last decades. Unlike Cricket, games like Hockey do not get equal amount of media attention or commercial support. *Kabbadi* is another traditional popular game in India. However, it was only about 10 years ago that it began to be played on the international level. India has been successful in it. In many other games, like Archery, Badminton, Boxing, Weightlifting, Chess, Tennis etc. too, Indian players have won many medals in international competitions.

However, we have not been very successful in athletics, or other internationally popular games like Football, Volleyball, Basketball etc. Nor do we find many of our popular children's games, as in the following pictures, being played by adults! Have you played any of them? Can you describe the rules about it? Why do you think adults don't play such games?

Sports develop us mentally and physically. The government initiates various programmes for encouraging the children by recognizing their talent and interests at the school level. The government organises coaching classes to



develop sports. For this, under the Ministry of Human Resources Development, the Department of Sports and Games trains the children to show their performance on the international platform.

SCERT, TELANGANA

దీని వెనకనున్న సిద్ధాంతం... ఐక్యత, కృషి. జాతి నిర్మాణంలో కీలకాంశమైన ఐక్యతను ఆటలు పెంపొందిస్తాయి... దేశం తరపున ఆడటం జాతీయతా భావాన్ని కలిగిస్తుంది.

**ప్ర: ఇతర ఆటలకంటే క్రికెట్టుకి ఎక్కువ వాణిజ్య మద్దతు ఎందుకు ఉంది?**

స: టెలివిజను, ప్రసారసాధనాలు, ప్రాయోజకులు దీనికి కారణం. ఇతర ఆటలకు ప్రచారం, ప్రోత్సాహం ఇవ్వాలి.

**ప్ర: ఈ ఆటను వినోదంగా చూస్తున్నారా, వృత్తిగానా?**

స: ఊ.... పాఠశాల వరకు దీనిని సరదాగా భావించాను, ఇప్పుడు వృత్తిగా చూస్తున్నాను. ఈ ఆట ద్వారా మన దేశానికి పతకాలు సాధించాలని అనుకుంటున్నాను...

**ప్ర: ఇతర ఆటలను క్రికెట్టు కమ్మేస్తోందా?**

స: మనదేశంలో క్రికెట్టుకి చాలా ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారని చాలామంది భావిస్తున్నారు. కంపెనీలు ఆటకు ప్రాయోజకులుగా ఉంటున్నాయి. మ్యాచులను క్రీడల ఛానళ్లు ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నాయి. ఇది ఇతర ఆటల విషయంలో జరగటం లేదు. దాంతో కబడ్డి, ఖో ఖో, చదరంగం వంటి సంప్రదాయ ఆటలకు ప్రాముఖ్యత లభించటం లేదు. ఏదైనా ఒక ఆటలో ప్రతిభ కనబరచాలంటే క్రీడాకారులు బాగా కష్టపడాలి, పట్టు సడలకుండా అంకితం కావాలి. అద్భుతాలు ఎన్నడూ పనిచేయవు. కృతనిశ్చయం ఒక్కటే ఫలితాలను ఇస్తుంది.

## ఇతర ఆటలు, వాటి స్థాయి

భారతదేశంలో జనాదరణ పొందిన మరొక ఆట హాకీ. వలస పాలనలో ఉన్నప్పుడే భారత బృందం ఎన్నో పోటీలలో గెలిచింది. 1980ల వరకు అంతర్జాతీయ హాకీ రంగంలో భారత్‌దే పైచేయి. అయితే, గత కొన్ని దశాబ్దాలుగా ఈ ఆట పరిస్థితి దిగజారుతోంది. క్రికెట్టు మాదిరి హాకీ వంటి ఆటలకు ప్రసార సాధనాలనుంచి, వ్యాపార రంగాలనుంచి అంత మద్దతు లభించటం లేదు. భారతదేశంలో ప్రజాదరణ పొందిన మరొక సంప్రదాయ ఆట కబడ్డీ. దీనిని అంతర్జాతీయ స్థాయిలో ఆడటం మొదలుపెట్టి పది సంవత్సరాలు కావస్తోంది. దీంట్లో మన దేశం విజేతగా నిలుస్తోంది. విలువిద్య, బాడ్మింటన్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, చదరంగం, టెన్నిస్ వంటి ఆటలలో భారతీయ క్రీడాకారులు అంతర్జాతీయ పోటీలలో పలు పతకాలు సాధించారు.

అయితే అథ్లెటిక్స్‌లో, ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ వంటి అంతర్జాతీయంగా ఆదరణ పొందిన ఆటలలో మనం పెద్దగా విజయాలు సాధించలేకపోతున్నాం. పిల్లలు ఇష్టంగా ఆడుకునే ఆటలను పెద్దవాళ్లు ఆడటం మనం చూడం. ఈ చిత్రాలలోని ఆటలు మీరు ఏమైనా చూశారా? వాటి నియమాలను వివరించండి. ఈ ఆటలను పెద్ద వాళ్లు ఎందుకు ఆడరు?

క్రీడలు మానసిక వికాసంతోపాటు శారీరకాభివృద్ధిని పెంపొందిస్తాయి. పాఠశాల స్థాయి



నుండే పిల్లల్లోని క్రీడాసక్తిని, అభిరుచిని గుర్తించి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తుంది. ప్రభుత్వం వ్యవస్థాపరంగా, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని క్రీడాశాఖ దేశంలో క్రీడారంగం అభివృద్ధికి, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి క్రీడామండలుల ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంది.

SCERT TELANGANA

The skilled children are chosen and provided special training through sports councils. The government conducts Mandal, Division, District, State, Zonal and National level competitions. The winners are awarded with prizes and special coaches are appointed for their empowerment. These competitions are not organized for commercial purposes. They develop the cult towards sports and games as well as international understanding, cultural development and universal brotherhood. Sports promote national integration in India, a multi cultural country.



### Keywords

1. Colonial Sport 2. Global Commerce 3. Nationalism 4. Sponsors

## Improve your learning

1. Correct the false statements:
   - Colonial rulers promoted Cricket to be played between nations that were under their power.
   - People adopted the game of cricket to become westernised.
   - Indian villagers played cricket.
   - Cricket was introduced in schools to teach good manners.

B5S4X5

2. Write a short note on Gandhiji's views on other sports and cricket.
3. Give brief explanations for the following.
   - The Parsis were the first Indian community to set up a cricket club in India.
   - The significance of the shift of the ICC headquarters from London to Dubai.
4. Find out the history of any one local sport. Ask your parents or grandparents about how this game was played in their childhood. Find outwhether it is played in the same way now. Try and think of the historical forces that might account for the changes.
5. How have advances in technology, especially television technology, influenced the development of contemporary cricket?
6. Prepare a pamphlet on the consequences of commercialisation of cricket.
7. Point out any five cricket playing countries on the world map.

**Debate:** Does a Nation's prestige increase by sports? Conduct a debate.

**Project:** Collect information about any game. Write the history of the game in the form of a report.

SCERT TELANGANA



అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడలతోపాటు స్థానిక క్రీడాంశాలు మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తూ విజేతలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా కోచ్‌లను ఏర్పాటు చేశారు. క్రీడల పట్ల అభిరుచిని పెంపొందించడంతో పాటు అంతర్జాతీయ అవగాహనకు, సాంస్కృతిక వికాసానికి తోడ్పడుతూ విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని క్రీడలు పెంపొందిస్తాయి. భిన్న సంస్కృతులు కలిగిన మన దేశంలో జాతీయ సమైక్యతను పెంపొందించడానికి క్రీడలు ఇతోధికంగా దోహదం చేస్తున్నాయి.

### కీలకపదాలు

1. వలసక్రీడ   2. ప్రపంచ వాణిజ్యం   3. జాతీయవాదం   4. ప్రాయోజకులు

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి

Q7L1W1

1. తప్పు వాక్యాలను సరిచేయండి:
   - తమ పాలనలో ఉన్న దేశాల మధ్య పోటీలు నిర్వహించటానికి క్రికెట్‌ను వలస పాలకులు ప్రోత్సహించారు.
   - పాశ్చాత్యీకరణ చెందటానికి ప్రజలు ఈ ఆటను నేర్చుకోసాగారు.
   - భారతీయ గ్రామస్తులు క్రికెట్ ఆడేవాళ్లు.
   - మంచి నడవడిక అలవాటు చేయటానికి ఈ ఆటను పాఠశాలల్లో ప్రవేశపెట్టారు.
2. క్రికెట్, ఇతర ఆటలపై గాంధీజీ దృక్పథం గురించి కొన్ని వాక్యాలు రాయండి.
3. కింది వాటిని క్లుప్తంగా వివరించండి:
   - భారతదేశంలో క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేయటంలో పార్సీలు మొదటివాళ్లు.
   - ఐసిసి ప్రధాన కార్యాలయం లండన్ నుంచి దుబాయికి మారటంలోని ప్రాముఖ్యత.
4. ఏదైనా ఒక స్థానిక ఆట చరిత్ర తెలుసుకోండి. మీ తల్లిదండ్రులను, తాతా, అవ్వలను వాళ్ల బాల్యంలో ఈ ఆటను ఎలా ఆడేవాళ్లో అడగండి. ఇప్పుడు కూడా ఆ ఆటను అలాగే ఆడుతున్నారా? మార్పులకు కారణమైన చారిత్రిక శక్తులు ఏవై ఉంటాయో ఆలోచించండి.
5. సాంకేతిక విజ్ఞానంలో, ప్రత్యేకించి టెలివిజన్ సాంకేతిక విజ్ఞానంలో మార్పులు ప్రస్తుత క్రికెట్‌ను ఏరకంగా ప్రభావితం చేశాయి?
6. క్రికెట్ వాణిజ్య క్రీడగా మారటం వల్ల సంభవించిన పరిణామాలపై ఒక కరపత్రం తయారు చేయండి.
7. ప్రపంచ పటంలో క్రికెట్ ఆడే ఐదు దేశాలను గుర్తించండి.

**డిబేట్ :** క్రీడల వల్ల దేశగౌరవం పెరుగుతుందా? దీనిపై తరగతి గదిలో డిబేట్ నిర్వహించండి.

**ప్రాజెక్టు:** ఏదైనా ఒక క్రీడ గురించి సమాచారాన్ని సేకరించి, ఆ క్రీడా చరిత్రను నివేదిక రూపంలో రాయండి.

SCERT, TELANGANA

CHAPTER 24

# Disaster Management

F8L7S4

India, with its vast population and unique geo-physical characteristics, is one of the world's most "Disaster-Prone" countries. Natural hazards such as cyclones, earthquakes, drought, floods or landslides occur in different parts of India in varying intensities. The East and the South-Eastern parts of India are frequently affected by cyclones. In the interior of the plateau in the Himalayas, earthquakes are common and in the Ganga-Brahmaputra plain, floods are more common. Rajasthan and Rayalaseema often experience severe droughts, as do other areas in South India. This means that we are all 'vulnerable' in different degrees to these hazards. People living in an area may be vulnerable to more than one hazard. For instance, people residing in coastal area may face floods and cyclones frequently, while being located in an earthquake zone. Such an area is called a Multi Hazard Zone.

The damage caused due to a hazard increases when people are not adequately prepared to face the "disaster". For instance, a flood is a hazard when it occurs, and if people are not prepared to face it, it may wash away persons, homes, cattle and valuables. Then, the flood becomes a disaster.

## Types of Disasters

Disasters can be categorised into different types based on the speed and origin/cause.

**1.** Based on speed, a disaster can be termed as slow or rapid.

**i) Slow onset disaster:** A disaster that prevails for many days, months or even years like drought, environmental degradation, pest infection, famine are some examples of a slow onset disaster.

**ii) Rapid onset disaster:** A disaster that is triggered by an instance causes shock. The impact of this disaster may be short lived or long-term. Earthquake, cyclone, flash floods, volcanic eruptions are some examples of rapid onset disasters.

**2.** Based on the cause, disaster can be natural or human induced.

**i) Natural disaster:** A natural disaster is an event that is caused by nature and leads to human, material, economic and environmental losses. The types of natural disasters:

a. Earthquakes
b. Cyclones
c. Floods
d. Droughts
e. Tsunamis
f. Land slides
g. Volcanoes

In Class VII, you studied about cyclones and floods and their mitigation. In the Class VIII Science text book, you will know about the earthquakes and their impact.

SCERT, TELANGANA

పాఠం 24

# విపత్తులు - నిర్వహణ

Q9P4A7

ప్రత్యేక భూ–భౌతిక పరిస్థితుల వల్ల, అధిక జనాభా వల్ల ప్రపంచంలో విపత్తులకు ఎక్కువ గురయ్యే దేశాల్లో భారతదేశం ఒకటి. తుఫానులు, భూకంపాలు, కరువు, వరదలు, కొండచరియలు విరిగి పడటం వంటి ప్రకృతి విపత్తులు దేశంలోని వివిధ ప్రాంతాలలో, వివిధ తీవ్రతలతో సంభవిస్తుంటాయి. భారతదేశంలో తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు తరచు తుఫానులకు గురి అవుతూ ఉంటాయి. పీఠభూమిలో, హియాలయాల్లో భూకంపాలు సంభవిస్తూ ఉంటాయి. గంగ–బ్రహ్మపుత్ర మైదానంలో వరదలు తరచు సంభవిస్తూ ఉంటాయి. పశ్చిమాన రాజస్థాన్, దక్షిణ భారతంలో రాయలసీమ ప్రాంతాలు తీవ్ర కరువుకు గురవుతుంటాయి. అంటే అనేక రకాలైన ప్రమాదాలను మనం ఎంతో కొంత ఎదుర్కొనే 'ముప్పు' ఉంది. ఒక ప్రాంతంలో ఉంటున్న ప్రజలు ఒకటికంటే ఎక్కువ ప్రమాదాలకు గురికావచ్చు. ఉదాహరణకు కోస్తా ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు తరచు వరదలు, తుఫానులకు గురికావచ్చు, వారు ఉంటున్న ప్రాంతం భూ కంపాలకు గురికావచ్చు. ఇటువంటి ప్రాంతాలను 'బహుళ ప్రమాదాల ప్రాంతం' (Multi Hazard Zone) అంటారు.

ఈ 'విపత్తులను' ఎదుర్కోటానికి ప్రజలు సంసిద్ధంగా లేనప్పుడు దానివల్ల జరిగే నష్టం చాలా ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు వరద సంభవించినపుడు అది ప్రమాదమవుతుంది, దానిని ఎదుర్కోటానికి ప్రజలు సంసిద్ధంగా లేకపోతే ఇళ్లు, పశువులు, మనుషులు కొట్టుకుపోతారు. అప్పుడు వరద విపత్తు అవుతుంది.

## విపత్తులు - రకాలు

విపత్తులు ఏర్పడటానికి గల కారణాలనుబట్టి, అది సంభవించే వేగాన్ని బట్టి వీటిని అనేక రకాలుగా విభజించవచ్చు.

**1.** సంభవించే వేగాన్ని బట్టి నిదానంగా వచ్చే, వేగంగా వచ్చే విపత్తులను రెండుగా విభజించవచ్చు.

**i) నిదానంగా సంభవించే విపత్తులు:** అనేక రోజులు, నెలలు, ఒక్కొక్కసారి సంవత్సరాలపాటు సంభవించే కరువు, పర్యావరణ క్షీణత, చీడ పురుగుల తాకిడి, కాటకం వంటివి నిదానంగా సంభవించే విపత్తులకు ఉదాహరణలు.

**ii) వేగంగా సంభవించే విపత్తులు:** త్రుటికాలంలో సంభవించే విపత్తు విభ్రాంతికి గురిచేస్తుంది. ఇటువంటి విపత్తుల ప్రభావం కొద్దికాలం ఉండవచ్చు, లేదా ఎక్కువ రోజులు ఉండవచ్చు. భూకంపాలు, తుఫాను, ఆకస్మిక వరదలు, అగ్ని పర్వతాలు బద్దలవటం వంటివి వేగంగా సంభవించే విపత్తులకు ఉదాహరణలు.

**2.** కారణాలను బట్టి ప్రకృతి/ సహజ, మానవ నిర్మిత విపత్తులను రెండు రకాలుగా విభజించవచ్చు.

**i) ప్రకృతి విపత్తులు:** ప్రకృతి సహజ కారణాల వల్ల ఇటువంటి విపత్తులు ఏర్పడి మానవ, భౌతిక, ఆర్థిక, పర్యావరణ నష్టాలకు దారితీస్తాయి. ప్రకృతి విపత్తులలో రకాలు:

అ. భూకంపాలు

ఆ. తుఫానులు

ఇ. వరదలు

ఈ. కరువు

ఉ. సునామీ

ఊ. కొండ చరియలు విరిగి పడటం

ఎ. అగ్నిపర్వతాలు మొదలైనవి

ఏడవ తరగతిలో మీరు తుఫానులు, వరదలు, వాటి నష్ట నివారణ వంటి వాటి గురించి చదివారు. ఎనిమిదవ తరగతి విజ్ఞాన శాస్త్రం పుస్తకంలో మీరు భూకంపాలు వాటి ప్రభావం గురించి చదివారు.

SCERT TELANGANA

**ii) Human induced disasters:** A serious disruption to normal life triggered by human-induced hazard causing human, material, economic and environmental losses, which exceed the ability of those affected to cope. Some examples are the 1984 Bhopal Gas tragedy, the 1997 Uphaar Cinema fire in Delhi, Rajdhani Express train derailment in 2002, Kumbakonam school fire tragedy in 2003, Jaipur serial blasts in 2008 etc.

## What is disaster management?

Disaster management covers the range of activities designed to maintain control over disasters/ emergency situations and to provide a framework for helping people to avoid, reduce the effects of, or recover from the impact of a disaster. These activities may be related to preparedness, mitigation, emer-gency response, relief and recovery (recon-struction and rehabilitation) and may be conducted before, during or after a disaster.

The Teachers and students are an integral part of the community and have an important role to play in being prepared for disasters. Students are effective carrier of messages to educate their parents and their community. Teachers have an important responsibility to guide the students in this regard.

*Fig 24.1:*




SCERT TELANGANA

ii) **మానవ నిర్మిత విపత్తులు:** మానవ తప్పిదాల కారణంగా సంభవించే విపత్తుల వల్ల సాధారణ జీవితం అస్తవ్యస్తమవుతుంది. ప్రాణ, ఆస్తి, ఆర్థిక, పర్యావరణ నష్టం కలుగుతుంది. వీటికి గురయ్యే ప్రజలు ఈ సమస్యలను ఎదుర్కొగల స్థితిలో ఉండరు. 1984 భోపాల్ గ్యాస్ విషాదం, 1997లో ఢిల్లీలో ఉపహార్ సినిమాహాలులో అగ్నిప్రమాదం, 2002లో రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పటం, 2003లో కుంభకోణం (తమిళనాడు)లో పాఠశాలలో అగ్నిప్రమాదం, 2008లో జైపూర్‌లో వరుస పేలుళ్ళు .... ఇతరములు వంటివి దీనికి ఉదాహరణలు.

## విపత్తుల నిర్వహణ అంటే ఏమిటి?

విపత్తులపై/ అత్యవసర పరిస్థితులపై నియంత్రణ సాధించటం, విపత్తుల ప్రభావాన్ని నివారించటానికి, తగ్గించటానికి లేదా వాటినుంచి కోలుకోటానికి దోహదం చేసే విధానాలను అందించే దానిని విపత్తుల నిర్వహణ అంటారు.

ఈ కార్యక్రమాలు సంసిద్ధతకు, తీవ్రతను తగ్గించటానికి, అత్యవసర స్పందనకు, సహాయానికి, కోలుకోటానికి (పునర్నిర్మాణం, పునరావాసం) సంబంధించినవికావచ్చు. టీచర్లు, విద్యార్థులు ఒక ప్రాంత జనాభాలో సమగ్ర భాగం. విపత్తులకు సంసిద్ధంగా ఉండటంలో వీళ్లకు ముఖ్యమయిన పాత్ర ఉంది. తల్లిదండ్రులు, ఇతర ప్రజలలో అవగాహన కల్పించటంలో విద్యార్థులు ముఖ్యపాత్ర పోషించవచ్చు. ఈ విషయంలో విద్యార్థులకు మార్గదర్శనం చేయటం ఉపాధ్యాయుల గురుతరమైన బాధ్యత.

*చిత్రం 24.1 : విపత్తుల యాజమాన్యం గురించి తెలిసి ఉండటం*





**విపత్తు సంభవించింది**

*1977 నవంబరు 15న ఆంధ్రప్రదేశ్‌ను పెనుతుఫాను తాకింది. 200 కి.మీ. మించిన వేగంతో గాలులు వీచాయి. పదివేలకు పైగా ప్రజలు చనిపోయారు, 50,00లకు పైగా నిరాశ్రయు లయ్యారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రత్యేకించి చేపలు పట్టేవాళ్లు తమ ఉపాధి కోల్పోయారు. మొత్తం 378 కోట్ల రూపాయల నష్టం సంభవించింది.*



| 1977 తుఫాను | | |
|---|---|---|
| చనిపోయినవాళ్లు | నిరాశ్రయులైనవాళ్లు | ప్రభావితమైనప్రజలు |
| 10,454 | 55,00,000 | 90,37,400 |

*1990లో ఆంధ్రప్రదేశ్‌ను మరో పెను తుఫాను తాకింది. దీని తీవ్రత 1977 తుఫాను కంటే ఎక్కువగా ఉన్నా, ఎక్కువ జనాభా ఉన్నా నివారణ, సంసిద్ధత చర్యలు సమర్థంగా చేపట్టినందువల్ల ప్రభావిత ప్రజల సంఖ్య చాలా తక్కువగా ఉంది.*

| 1990 తుఫాను | | |
|---|---|---|
| చనిపోయినవాళ్లు | నిరాశ్రయులైనవాళ్లు | ప్రభావితమైనప్రజలు |
| 969 | 63,40,000 | 26,00,000 |

**విపత్తు నిర్వహణ దశలు**

**సంసిద్ధత**

ఈ పెను తుఫాను సంభవించిన తరవాత ఇటువంటి సందర్భాలలో ప్రజలు సంసిద్ధంగా ఉండేలా చేయటానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్రాధాన్యతను ఇచ్చాయి. గ్రామ వైపరీత్య యాజమాన్య బృందాలను ఏర్పాటు చేసి, వాటికి శిక్షణ ఇచ్చారు. తుఫాను సంభవించి నప్పుడు తలదాచుకోటానికి/ ప్రాణాలు కాపాడుకోటానికి కీలక ప్రదేశాలలో తుఫాను షెల్టర్లు, దిబ్బలు నిర్మించారు.

**అత్యవసర స్పందన, సహాయం**

తుఫాను సంభవించిన వెంటనే ప్రభావితులైన ప్రజలకు ప్రభుత్వం, సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహాయం అందించ సాగాయి. ప్రమాదంలో ఉన్న వాళ్లను కాపాడడంతోపాటు ఆహారం, వసతి, బట్టలు, మందులు అందించారు.





**పునరావాసం, పున్ణనిర్మాణం**

తక్షణ సహాయం తరవాత ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వంటివి ఇళ్ల నిర్మాణం, రోడ్లు, వంతెనల నిర్మాణం, విద్యుత్తు, ప్రసారసాధనాల పునరుద్ధరణ వంటి పున్ణనిర్మాణం, పునరావాస పనులను చేపట్టారు. జీవనోపాధిలో మద్దతు వంటి ఆర్థిక సహాయం కూడా ఇందులో భాగమే.

**నష్ట నివారణ**

నష్ట నివారణ చర్యలను సమర్థంగా అమలు చేయటం, తగినంత సంసిద్ధతల వల్ల వైపరీత్యాల ప్రతికూల ప్రభావాలను గణనీయంగా తగ్గించవచ్చు. మడచెట్ల పెంపకం, భద్రమైన ప్రదేశాలలోకి గ్రామాలను మార్చటం, తుఫానులను తట్టుకునే భవనాల నిర్మాణం ప్రోత్సహించటం వంటివి (తుఫానులలో) నష్ట నివారణ చర్యలు అవుతాయి.

SCERT TELANGANA

## TSUNAMI

- Do you know what tsunamis are? How they are formed? How they can be predicted and how you can save yourself if you are residing in any of the coastal districts.

The term "Tsunami" has been coined from Japanese words 'tsu' meaning harbour and 'name' meaning waves. Tsunamis are huge waves generated by earthquakes, volcanic eruptions, or under water landslides which devastate the coastal communities. Tsunamis caused by nearby earthquakes may reach the coast within minutes. When the waves enter shallow water, they may rise to several feet or, in rare cases, tens of feet, striking the coast with a devastating force. The tsunami danger period can continue for many hours after a major earthquake.

- Collect more information and pictures on tsunami. Discuss it and display the pictures on the notice board.



*Fig 24.2: Graphic representation of Tsunami waves*

### Did you know?

A. A tsunami consists of a series of waves and the first wave may not be the largest. The danger from subsequent tsunami waves can last for several hours after the arrival of the first wave.

B. Tsunami can move at 50 km per hour on coastal plain, faster than a person can run.

C. Tsunamis can occur at any time of the day or night.

### What to do BEFORE Tsunami?

1. Find out if your home, school, work place, or other frequently visited locations are in tsunami hazard prone areas.
2. Plan evacuation routes from your home, school, work place or any other place you could be in where tsunamis present a risk.
3. Practice your evacuation routes.
4. Have disaster supplies ready at hand.

SCERT, TELANGANA

## సునామీ (Tsunami)

- సునామీలు అంటే ఏమిటో మీకు తెలుసా? అవి ఎలా ఏర్పడతాయి? వాటిని ముందుగా ఎలా ఊహించవచ్చు? మీరు కోస్తా జిల్లాల్లో నివసిస్తున్నట్లయితే సునామీ సంభవించినపుడు మిమ్మల్ని ఎలా రక్షించుకుంటారు?

జపాన్ భాషలో 'సు' అంటే రేవు, 'నామె' అంటే అలలు అని అర్థం. ఈ రెండూ కలిసి 'సునామీ' అన్న పదం ఏర్పడింది. సముద్రంలోని భూకంపాలు, అగ్నిపర్వతాలు పేలటం, లేదా కొండచరియలు విరిగి పడటం వల్ల పెద్ద పెద్ద అలలు చెలరేగి తీరప్రాంతాలను అతలాకుతలం చేయటాన్ని 'సునామీ' అంటారు. దగ్గరలోని భూకంపాల వల్ల ఉత్పన్నమైన సునామీ అలలు కొద్ది నిమిషాలలోనే తీరాన్ని తాకుతాయి. ఈ అలలు తక్కువలోతు నీటిని చేరినప్పుడు చాలా అడుగుల ఎత్తు, అరుదుగా పదుల అడుగుల ఎత్తు పైకెగసి తీరప్రాంతాన్ని విధ్వంసకర శక్తితో తాకుతాయి. ఒక పెద్ద భూకంపం తరవాత సునామీ ముప్పు చాలాగంటలపాటు ఉండవచ్చు.

- సునామీపై మరింత సమాచారం, చిత్రాలు సేకరించండి. తరగతి గదిలో చర్చించండి. సమాచారాన్ని నోటీస్ బోర్డులో ప్రదర్శించండి.




*చిత్రం 24.2: సునామీ అలలను ప్రతిబింబించే గ్రాఫిక్ చిత్రం*

### మీకు తెలుసా?

అ. సునామీలో అనేక అలలు ఉంటాయి, మొదటి అల అన్నిటికంటే పెద్దది కాకపోవచ్చు. మొదటి అల తరవాత అనేక గంటలపాటు పెద్ద అలలు తాకే ప్రమాదముంటుంది.

ఆ. మైదాన ప్రాంతంలో సునామీ మనిషికంటే వేగంగా, అంటే గంటకి 50 కి.మీ. వేగంతో పయనించగలదు.

ఇ. సునామీ పగలు కానీ, రాత్రి కానీ ఏ సమయంలోనైనా సంభవించవచ్చు.

## సునామీ ముందు ఏం చేయాలి?

1. సునామీ ముప్పుకి గురయ్యే ప్రాంతంలో మీ ఇల్లు, బడి, పని ప్రదేశం, తరచు సందర్శించే ప్రదేశాలు ఏమైనా ఉన్నాయేమో తెలుసుకోండి.
2. సునామీ సంభవించినప్పుడు మీరు ఉండటానికి అవకాశం ఉన్న మీ ఇల్లు, బడి, పని ప్రదేశం, ఇతర ప్రదేశాలనుంచి తప్పించుకునే మార్గం గురించి ముందే తెలుసుకుని ఉండండి.
3. తప్పించుకునే మార్గాల ద్వారా క్షేమంగా ఉండే ప్రాంతాలను చేరుకోటాన్ని సాధనచేస్తూ ఉండండి.
4. అత్యవసర పరిస్థితుల్లో ఉంచుకోవలసిన సామగ్రితో సిద్ధంగా ఉండండి.

SCERT, TELANGANA

5. Discuss tsunamis with your family.

## Detecting Tsunamis

With the use of satellite technology, it is possible to provide nearly immediate warning of potentially tsunamigenic earthquakes. Warning time depends upon the distance of the epicenter from the coast line. The warning includes predicting the time at which the selected coastal communities where the tsunami could travel and reach in a few hours.

Coastal tidal gauges can stop tsunamis close to the shore, but they are useless in deep oceans. Tsunami detectors, linked to land by submarine cables, are deployed 50 odd kms out at sea. 'Tsunameters' transmit warnings of buoys on the sea surface, which relay it to satellites.

## What to do DURING a Tsunami?

- If you are at home and hear a tsunami warning, you should make sure your entire family is aware of the warning. Your family should evacuate the house if you live in a tsunami prone area. Evacuate to a safe elevated area and move in an orderly, calm manner to the evacuation site.
- Take your Disaster Supplies Kit. Having supplies will make you more comfortable during the evacuation.
- If you evacuate, take your animals with you.
- If you are at the beach or near the ocean and you feel the earth shake, move immediately to higher ground, do not wait for tsunami warning. Stay away from rivers and streams that lead to the oceans.
- High multi-storey, reinforced concrete buildings (like hotels etc.) are located in many low-lying coastal areas. The upper floors of these buildings can provide a safe place.
- Offshore reefs and shallow areas may help break the forces of tsunami waves, but large and dangerous waves can still be a threat to coastal residents in these areas. Staying away from low-lying coastal areas is the safest advice when there is a tsunami warning.
- Update yourself on emergency information or warning announced on radio and television from time to time.

## What to do AFTER Tsunami?

- Continue using a radio or television for updated emergency information. The tsunami may have damaged roads, bridges, or other places that may be unsafe.
- Check yourself for injuries and get first aid if necessary before helping injured or trapped persons. If someone needs to be rescued, call professionals with the right equipment to help. Many people might get killed or injured while trying to rescue others in flooded areas.
- Help people who require special assistance - infants, elderly people, those without transportation, large families who may need additional help in an emergency situation, people with disabilities.
- Avoid disaster areas. Your presence might hamper rescue and other emergency operations and put you at further risk from the residual effects of floods, such as contaminated water, crumbled roads, landslides, mudflows and other hazards.

SCERT TELANGANA

5. సునామీల గురించి మీ కుటుంబంతో చర్చిస్తూ ఉండండి.

### సునామీల గురించి ముందుగా పసిగట్టడం

సునామీకి కారణమయ్యే భూకంపాల గురించి ఉపగ్రహ సాంకేతిక విజ్ఞానంతో దాదాపు వెనువెంటనే హెచ్చరికలు జారీచేయవచ్చు. సునామీ కేంద్రం నుంచి తీరం ఎంత దూరం అన్నదాన్నిబట్టి హెచ్చరిక ఎంత ముందుగా చేయవచ్చున్నది ఆధారపడి ఉంటుంది. హెచ్చరికలో ఏ ఏ తీర ప్రాంతాన్ని ఎంత సమయంలో సునామీ తాకవచ్చో చెబుతారు.

తీరప్రాంత అలల కొలతల పరికరాలు సునామీలను తీరం దగ్గరగా గుర్తించగలవు కానీ సముద్రంలోపల ఇవి ఉపయోగపడవు. సముద్రం లోపలి కేబుళ్ల ద్వారా భూమికి అనుసంధానం చేసిన సునామీ డిటెక్టర్లు సముద్రంలో 50 కి.మీ. లోపలికి ఉంటాయి. సునామీ మీటర్లు సముద్ర ఉపరితలంపై అలజడులను గుర్తించి వాటిని ఉపగ్రహాలకు ప్రసారం చేస్తాయి.

### సునామీ సమయంలో ఏం చేయాలి?

- మీరు ఇంటిదగ్గర ఉండి, సునామీ హెచ్చరిక వింటే కుటుంబంలో అందరికీ ఆ విషయం తెలియ చేయాలి. సునామీ తాకిడి ప్రాంతంలో ఉంటే కుటుంబమంతా ఇల్లు విడిచి వెళ్లాలి. ఎత్తుగా, భద్రంగా ఉండే ప్రాంతానికి వెళ్లాలి. ఇలా వెళ్లేటప్పుడు ప్రశాంతంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలి.
- విపత్తులలో అవసరమయ్యే సరుకులను మీతో పాటు తీసుకెళ్లాలి. ఇవి మీతో ఉంటే మీకు నిశ్చింతగా ఉంటుంది.
- మీరు సముద్ర తీరానికి దగ్గరగా ఉండి భూమి కంపించటం తెలిస్తే సునామీ హెచ్చరిక కోసం వేచి చూడకుండా వెంటనే ఎత్తైన ప్రదేశానికి బయలుదేరాలి. సముద్రంలో కలిసే వాగులు, వంకలకు దూరంగా ఉండండి.
- పల్లపు సముద్రతీర ప్రాంతాలలో పలు అంతస్తుల (హోటళ్ల వంటి) భవనాలు ఉంటే పై అంతస్తులు సునామీ నుంచి రక్షణనిస్తాయి.
- సముద్రంలోకి చొచ్చుకుపోయే కొండలు, లోతు తక్కువ ప్రాంతాలు సునామీ అలల తీవ్రతను తగ్గించవచ్చు. అయినప్పటికీ ఈ ప్రాంతాల్లో తీరప్రాంత వాసులకు పెద్ద అలల ముప్పు ఇంకా ఉంటుంది. సునామీ హెచ్చరిక జారీ అయినప్పుడు లోతట్టు తీరప్రాంతాలకు దూరంగా ఉండటమే మంచిది.
- ఎప్పటికప్పుడు రేడియో, టీవీల ద్వారా జారీ అయ్యే తాజా హెచ్చరికల గురించి తెలుసుకుంటూ ఉండండి.

### సునామీ తరవాత ఏం చేయాలి?

- రేడియో, టెలివిజన్ ద్వారా తాజా సమాచారం తెలుసుకుంటూ ఉండండి. సునామీ వల్ల రోడ్లు, వంతెనలు, ఇతర ప్రదేశాలు దెబ్బతిని ప్రమాదకారిగా ఉండవచ్చు.
- గాయపడిన లేదా చిక్కుకుపోయిన వ్యక్తులకు సహాయం చేసేముందు మీకు గాయాలు అయ్యాయేమో చూసుకోండి. అవసరమైతే ప్రథమ చికిత్స పొందండి. ఒకవేళ ఎవరైనా ప్రమాదంలో ఉంటే సహాయ సిబ్బందిని పిలవండి. వరదకు గురైన ప్రాంతాలలో ఇతరులకు సహాయపడే క్రమంలో గాయపడే, ప్రాణాపాయం జరిగే ప్రమాదముంది.
- ప్రత్యేక అవసరమున్న పిల్లలు, వృద్ధులు, అంగవైకల్యం ఉన్నవాళ్లు, రవాణా సదుపాయం లేని వాళ్లు, అదనపు సహాయం అవసరమయ్యే పెద్ద కుటుంబాల వాళ్లకు సహాయపడండి.
- ప్రమాద ప్రాంతాలకు వెళ్లవద్దు. మీరు వెళ్లటం వల్ల సహాయ చర్యలకు ఇతర అత్యవసర పనులకు ఆటంకంగా పరిణమించవచ్చు. కలుషిత నీళ్లు, మట్టిపెళ్లలు విరిగి పడటం, బురద ప్రవాహం, దెబ్బతిన్న రోడ్లు, ఇతర ప్రమాదాల వల్ల మీరు ఇబ్బందికి గురికావచ్చు.

- Use the telephone only for emergency calls. Telephone lines are frequently overwhelmed in disaster situations. They need to be cleared for emergency calls to get through.
- Stay out of a building if water remains around it. Tsunami water, like floodwater, can undermine foundations, causing buildings to sink, floors to crack, or walls to collapse.
- When re-entering building or homes, be very careful! Tsunami-driven floodwater may have damaged buildings where you least expect it. Carefully watch every step you take.
- Wear long pants, a long-sleeved shirt and sturdy shoes. The most common injury following a disaster is cut feet.
- Use battery-powered lanterns or flashlights when examining buildings. Battery powered lighting is the safest and easiest to use and it does not present a fire hazard for the user, occupants or building. Do not use candles.
- Examine walls, floors, doors, staircases and windows to make sure that the building is not in danger of collapsing.



*Fig 24.3: Tsunami battered boats*

- Inspect foundations for cracks or other damages. Cracks and damage, to a foundation can render a building uninhabitable.
- Look for fire hazards. There may be broken or leaking gas lines, flooded electrical circuits, or submerged furnaces or electrical appliances. Flammable or explosive materials may have come from upstream. Fire is the most frequent hazard following floods.
- Watch out for wild animals, especially poisonous snakes that may have come into buildings with the water. Use a stick to poke through debris. Tsunami floodwater flushes snakes and animals out of their homes.
- Watch for loose plaster, drywall, and ceilings that could fall.
- Open the windows and doors to help dry the building.
- Shovel out mud before it solidifies.

SCERT, TELANGANA

- అత్యవసరంగా మాట్లాడటానికే టెలిఫోను ఉపయోగించండి. విపత్తు పరిస్థితిలో టెలిఫోన్ లైన్లపై ఒత్తిడి ఉంటుంది. అత్యవసర విషయాలు మాట్లడటానికి అవకాశం ఇవ్వండి.
- చుట్టూ నీళ్లు నిలబడిన ఇంటిలో ఉండవద్దు. వరదనీటిలాగానే సునామీ నీళ్లు పునాదులను బలహీనపరిచి భవనాలు కూలిపోవచ్చు, గచ్చులు బీటలు వారవచ్చు, గోడలు పడిపోవచ్చు.
- ఇళ్లల్లోకి తిరిగి వెళుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి! సునామీ వరదనీటివల్ల మీరు ఊహించని చోట్లలో సైతం భవనం దెబ్బతిని ఉండవచ్చు. మీరు వేసే ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయండి.
- పొడుగు ప్యాంటు, పొడుగు చేతుల చొక్కా, గట్టి బూట్లు వేసుకోండి. ఇటువంటి విపత్తుల తరవాత కాళ్లు కోసుకుపోవటం తరచు జరిగే ప్రమాదం.
- భవనాలను పరిశీలించేటప్పుడు బ్యాటరీ దీపాలను ఉపయోగించండి. ఇది చాలా ప్రమాదరహితమైనది –వీటివల్ల అగ్ని ప్రమాదం సంభవించదు. కొవ్వొత్తులు ఉపయోగించవద్దు.
- గోడలు, గచ్చు, తలుపులు, మెట్లు, కిటికీలు వంటివి పరీక్షించి ఇల్లు పడిపోయే ప్రమాదం లేదని నిర్ధారించుకోండి.
- బీటలు లేదా ఇతర సమస్యలకు పునాదులను పరీక్షించండి. బీటలు, పగుళ్ళు ఉంటే ఉంటే ఇల్లు నివాసయోగ్యం కాకపోవచ్చు.
- అగ్ని ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయోమో చూడండి. గ్యాసుపైపులు విరిగి పగిలిపోయి ఉండవచ్చు, విద్యుత్తు సర్క్యూట్లు ఇతర విద్యుత్తు పరికరాలు నీటమునిగి ఉండవచ్చు. అంటుకునే, పేలే ప్రమాదమున్న వస్తువులు బయటినుంచి కొట్టుకుని వచ్చి ఉండవచ్చు. వరదల తరవాత ఎక్కువగా అగ్నిప్రమాదాలు సంభవిస్తుంటాయి.
- అడవి జంతువులు ఉన్నాయోమో గమనించండి. ప్రత్యేకించి నీటితోపాటు విషపు పాములు వచ్చి ఉండవచ్చు. వ్యర్థ పదార్థాలను పరిశీలించటానికి కర్ర ఉపయోగించండి. సునామీ వరద నీటివల్ల ఆశ్రయం కోల్పోయిన పాములు, జంతువులు బయటకు వస్తాయి.
- పడిపోయే ప్రమాదం ఉన్న గోడ, పైకప్పు పెచ్చులను గమనించండి.
- ఇల్లు ఆరటానికి కిటికీలు, తలుపులు తెరవండి.
- గట్టిపడకముందే బురద బయటకు తోడెయ్యండి.



*చిత్రం 24.3 : సునామీ తాకిడికి దెబ్బతిన్న పడవలు*



SCERT, TELANGANA




*Fig 24.4: Tsunami Hits Eastern and Southern Coastal India*

SCERT, TELANGANA

## DROUGHT

Drought is basically a disaster situation caused by lack of rainfall. The deficiency in rainfall is defined as meteorological drought. While in a year, there may be normal rainfall, there might be a wide gap separating two consecutive spells of rain, resulting in crop failure which is termed as agricultural drought. Thus, the quantum as well as the distribution of rainfall are important.

Excess or deficient rainfall is determined by the percent variation from the average rainfall (of 70-100 years) as follows:

| | |
|---|---|
| Excess | +20 percent or more of the average rainfall |
| Normal | +19 percent to -19 percent of the average rainfall |
| Deficient | -20 percent to -59 percent of the average rainfall |
| Scanty | -60 percent or less of the average rainfall |

Certain regions due to their geographical location are more likely to receive less rainfall. These are called 'drought prone areas'.



పటం : భారతదేశ తూర్పు, దక్షిణ తీరాలను తాకిన సునామీ

## కరువు

కరువు అన్నది వర్షపాత లోపం వల్ల ఏర్పడే ప్రకృతివైపరీత్యం. ఒక ప్రాంతంలో సాధారణంగా పడవలసినంతగా వర్షం పడకపోతే దానిని వాతావరణ కరువు అంటారు. ఒక సంవత్సరంలో వర్షం సాధారణంగానే ఉండవచ్చు, కానీ రెండు వానల మధ్య వ్యవధి చాలా ఎక్కువగా ఉండి వర్షాధార పంటలు దెబ్బతినవచ్చు, దీనిని వ్యవసాయ కరువు అంటారు. కాబట్టి ఎంత వర్షం అన్నదే కాకుండా, ఎప్పుడెప్పుడు పడిందన్నది కూడా ముఖ్యమవుతుంది.

అధిక లేదా తక్కువ వర్షపాతం అన్నది (70-100 సంవత్సరాల) సగటు సాధారణ వర్షపాతంతో పోల్చి ఈ విధంగా చెబుతారు:

| | | |
|---|---|---|
| అధిక | + | సగటు వర్షపాతం కంటే ఎక్కువ లేదా 20%. |
| సాధారణ | + | సగటు వర్షపాతం కంటే 19% ఎక్కువ నుంచి 19% తక్కువ వరకు. |
| తక్కువ | – | సగటు వర్షపాతం కంటే 20% నుంచి 59% తక్కువ వరకు. |
| బాగా తక్కువ | – | సగటు వర్షపాతం కంటే 60 శాతం కంటే తక్కువ. |

కొన్ని ప్రాంతాలలో అవి ఉన్న భౌగోళిక స్థితుల వల్ల తక్కువ వర్షపాతం పడటానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. వీటిని 'కరువు పీడిత' ప్రాంతాలు అంటారు.

SCERT, TELANGANA

For example, in Rayalaseema region of Andhra Pradesh and some areas in Telengana state, the probability of drought occurrence is twice in every five years.

## Impact of Drought

There is a sequential impact of drought:

- Scarcity of drinking water; fall in water-table.
- Decline in crop acreage.
- Fall in employment in the agricultural sector due to slowing down of agricultural activity.
- Fall in purchasing power of those engaged in agriculture.
- Scarcity of food grains.
- Scarcity of fodder.
- Loss of cattle life.
- Malnutrition, especially among a children.
- Ill health and spread of diseases like diarrhoea, dysentery or cholera and opthalmia caused by starvation.
- Distress sale and mortgage of land, jewellery and personal property.
- Migration of people in search of employment.

## How to cope with Drought?

Unlike sudden disasters, drought being slow onset disaster, gives us ample time for preparedness, response and mitigation. Monitoring and early warning enables timely action by decision makers at all levels. In areas that are normally affected by drought, Government, Non-Governmental Organizations (NGOs), local officials and other key players have taken the initiative to bring in awareness on water conservation strategies etc.

## Rainwater harvesting

In urban areas, all the rainwater should be harvested as it falls over roofs of houses. The easiest thing is to divert it into soak pits for recharging of groundwater. The rainwater may also be stored in sumps/ tanks which are built for this purpose. In certain places, with simple filtering, rain water can be the best source of drinking water.

## Watershed Development

The government is implementing Integrated Watershed Management Programme (IWMP) in drought prone areas to reduce the impact of droughts. The main objective is to strengthen the community and enable them to plan for proper utilisation of natural resources. Land use based on its capability helps in optimum use of land and water and can prevent misuse. The main activities include harvesting rain water in the fields, afforestation, promotion of crops/ trees that require less water and alternative livelihoods.

## Are you a water saver or spender?

Find out whether you are a water saver or spender with the help of the following questionnaire. Check how much water you can save and whether you are a water hero or villain!

SCERT, TELANGANA

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ప్రతి అయిదు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు కరువు చోటుచేసుకునే అవకాశం ఉంది.

### కరువు ప్రభావం

కరువు ప్రభావం క్రమేణ తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది:

- భూగర్భజల నీటిమట్టం పడిపోవటం, తాగునీటి కొరత.
- పంటల విస్తీర్ణం తగ్గటం.
- వ్యవసాయం కుంటు పడటంతో వ్యవసాయ రంగంలో ఉపాధి తగ్గిపోవటం.
- వ్యవసాయ, అనుబంధ రంగాలలోని ప్రజల కొనుగోలుశక్తి పడిపోవటం.
- ఆహారధాన్యాల కొరత.
- పశుగ్రాస కొరత.
- పశువులు చనిపోవటం.
- పోషకాహారలోపం, ప్రత్యేకించి చిన్నపిల్లల్లో.
- అతిసారం, విరోచనాలు, కలరా వంటి రోగాలు, అనారోగ్యం విస్తరించటం, ఆకలికి గురికావటం వల్ల కంటిచూపులో లోపం ఏర్పడటం.
- భూమి, నగలు, ఆస్తులు వంటివి తప్పనిసరై తాకట్టు పెట్టటం లేదా అమ్మటం.
- పనికోసం వెతుక్కుంటూ ప్రజలు వలస వెళ్లటం.

### కరువును ఎదుర్కోవటం ఎలా?

ఒక్కసారిగా సంభవించే ప్రమాదం మాదిరి కాకుండా కరువు మెల్లగా సంభవిస్తుంది కాబట్టి మనం దానికి సంసిద్ధతగా ఉండటానికి, ప్రతిస్పందించటానికి, దాని ప్రభావాన్ని తగ్గించటానికి తగినంత సమయం ఉంటుంది. పర్యవేక్షణ, ముందుగా జారీచేసే హెచ్చరికలవల్ల అన్నిస్థాయిల్లో నిర్ణయాత్మక బాధ్యతలు ఉన్నవాళ్లు సకాలంలో స్పందించవచ్చు. కరువుకు గురయ్యే ప్రాంతాల్లో నీటి సంరక్షణ విధానాలు వంటి అంశాలపై అవగాహన కల్పించటానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక అధికారులు కృషి చేస్తున్నారు.

### వర్షపు నీటి నిల్వ

పట్టణ ప్రాంతాల్లో ఇంటిపైకప్పుపై పడే వర్షపునీటినంతా జాగ్రత్తగా నిలువ చేయాలి. ఈ వాన నీటినంతా ఇంకుడు గుంతలలోకి మళ్లించటం అన్నింటికంటే తేలికైన పని. ప్రత్యేకించి కట్టిన ట్యాంకులు, సంపు(sump)లలోకి వాననీటిని మళ్లించి రోజువారీ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. కొన్ని ప్రాంతాల్లో తేలికైన వడపోత విధానాలతో తాగటానికి అత్యంత శుద్ధమైన నీటిని పొందవచ్చు.

### వాటర్‌షెడ్ అభివృద్ధి (Integrated Watershed Management Programme)

కరువు ప్రభావాలను తగ్గించటానికి ప్రభుత్వం కరువు పీడిత ప్రాంతాలలో సమగ్ర వాటర్‌షెడ్ యాజమాన్య పథకాలను (IWMP) అమలు చేస్తోంది. దీని ప్రధాన ఉద్దేశం ప్రజలలో నైపుణ్యాలను పెంపొందించి ప్రకృతి వనరులను సరిగ్గా ఉపయోగించుకునేలా చేయటం. సామర్థ్యాన్ని బట్టి నేలను ఉపయోగించుకోవటం ద్వారా నేల, నీటి వనరులను అభిలషణీయంగా వినియోగించుకోవచ్చు, వాటి దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు. వాటర్‌షెడ్ కార్యక్రమంలో చేపట్టే ముఖ్యమైన పనులు పొలాల్లో వాననీటి సంరక్షణ, అడవుల పెంపకం, తక్కువనీళ్లు అవసరమయ్యే చెట్లు/ పంటలను ప్రోత్సహించటం, ప్రత్యామ్నాయ జీవనోపాధులు మొదలైనవి.

### మీరు నీటిని ఆదా చేసేవారా, వృథా చేసేవారా?

కింది ప్రశ్నల ఆధారంగా మీరు నీటిని పొదుపు చేస్తున్నారో, వృథా చేస్తున్నారో తెలుసుకోండి. మీరు నీటి నాయకుడో (హీరో), ప్రతినాయకుడో (విలన్) తెలుసుకోండి.ఎంతనీటిని పొదుపు చేయవచ్చో తెలుసుకోండి.

SCERT TELANGANA

| Activity | User 1 (Litres) | User 2 (Litres) | Your Use (Litres) |
|---|---|---|---|
| Brushing Teeth | Running tap water (19) | Wet brush, Turn water off, rinse (2) | |
| Cleaning vegetables | Running tap water (11) | Fill pan to clean vegetables (2) | |
| Dish washing | Running tap water (114) | Wash & rinse in dishpan or sink (19) | |
| Flushing | Depends on tank size (20) | Displacement bottles in the tank (15) | |
| Shaving | Running tap water (18) | Shaving mug (0.5) | |
| Showering | Water running (95) | Wet down, soap down (15) | |
| Washing car/ bike/ cycle | Running hose (400/50/20) | Bucket (40/20/10) | |
| Washing clothes (with machine) | Full cycle, top water level (227) | Short cycle, minimal water level (102) | |
| Washing Floor | Running hose for 5 min (200) | Buckets (40) | |
| Washing Hands and face | Running tap water (8) | Plug and fill basin (4) | |
| Total | - | - | |

Total the water you use and check your ranking:

- Eco Hero: <200 lt.,
- Water saver: 201 – 400 lt.,
- Water spender: 400 – 600 lt.,
- Water villain: >601 lt.

## Keywords

1. Multi Hazard Zone
2. Human Induced Hazard
3. Famine
4. Pest Infection
5. Environmental Degradation
6. Drought

## Improve your learning

1. Describe any disaster that occured in your area or that you watched on T.V.? What measures could have been taken to reduce its impact.
2. How could the disaster be prevented/managed?
3. Discuss experiences of your elders with regard to the disasters and the management and write a note.
4. Suggest the precautions to be taken by the people to face the disasters.
5. Mention the effects of drought.
6. Mention the occasions where the water is wasted and suggest the preventive measures.
7. Make an album with the pictures of natural disasters.

S7B4V6

SCERT, TELANGANA

| కృత్యం | వినియోగదారు 1 (లీటర్లు) | వినియోగదారు 2 (లీటర్లు) | మీ వాడకం (లీటర్లు) |
|---|---|---|---|
| పళ్లు తోముకోవటం | నల్లా వదిలిపెడితే (19) | బ్రష్షు తడుపుకుని నల్లా కట్టేసి వాడితే (2) | |
| కూరగాయలు కడగటం | నల్లావదిలి దానికింద (11) | పాత్రలో నీళ్లునింపి కడిగితే (2) | |
| అంట్లు కడగటం | నల్లావదిలి దానికింద (114) | కడిగి, పాత్రలో తొలిపితే (19) | |
| మరుగుదొడ్డికి వెళ్లిన తరవాత | ట్యాంకును బట్టి (20) | ట్యాంకులో సీసా ఉంచితే (15) | |
| గడ్డం చేసుకోవటం | నల్లా వదిలిపెడితే (18) | మగ్గుతో నీళ్లు (0.5) | |
| షవర్‌తో స్నానం | నీళ్లువదిలి ఉంచితే (95) | ఒళ్లు తడుపుకుని, సబ్బు వదిలేలాకడుక్కుంటే (15) | |
| కారు/మోటారుసైకిలు/ బట్టలు ఉతకటం (వాషింగ్ మెషిన్‌తో) | పైపుతో నీళ్లు వదిలి (400/50/20) సైకిలు కడగటం పూర్తిగా నీళ్లునింపి (227) | బక్కెట్టుతో (40/20/10) కనీస స్థాయికి నీళ్లు నింపి(102) | |
| గచ్చు కడగటం | 5 నిమిషాలపాటు పైపు వదిలి (200) | బక్కెట్టుతో (40) | |
| చేతులు,ముఖంకడగటం | నల్లా వదిలిపెడితే (8) | తడుపుకుని, కడుక్కుంటే (4) | |
| మొత్తం | - | - | |

మీరు వాడుతున్న నీటిని పట్టికలో నింపి మొత్తం కూడండి, మీరు ఏ స్థానంలో ఉన్నారో తెలుసుకోండి.

- 200 లీటర్ల కంటే తక్కువ - పర్యావరణ హీరో
- 201 - 400 లీటర్లు - నీటి పొదుపరి
- 401 - 600 లీటర్లు - నీటి ఖర్చుదారు
- 600 లీటర్ల కంటే ఎక్కువ - నీటి విలన్

## కీలకపదాలు

1. పలు ప్రమాదాల ప్రాంతం
2. మానవ ప్రేరిత ప్రమాదం
3. క్షామము
4. పురుగు ఆశించడం
5. పర్యావరణ క్షీణత
6. కరువు

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి

L6V1F8

1. మీ ప్రాంతంలో సంభవించిన లేదా టీవీలో చూసిన ప్రకృతి వైపరీత్యాలను, జరిగిన నష్టాన్ని చెప్పండి. నష్టాన్ని తగ్గించాలంటే ఏ ఏ చర్యలు చేపట్టాలో తెల్పండి.
2. వైపరీత్యాలను ఎలా నివారించవచ్చు, ఎలా ఎదుర్కోవచ్చు?
3. వైపరీత్యాలకు సంబంధించి పెద్దవాళ్ల అనుభవాలు, వాటిని ఎలా ఎదుర్కొన్నారో తెలుసుకుని వాటి గురించి రాయండి.
4. ప్రజలు విపత్తులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను సూచించండి.
5. కరవు ప్రభావాలను పేర్కొనండి.
6. నీటి వృథా జరిగే సందర్భాలను పేర్కొని, దాని నివారణకు మార్గాలను సూచించండి.
7. ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన చిత్రాలతో ఆల్బమ్ తయారుచేయండి.

SCERT, TELANGANA

## WORLD HEALTH ORGANIZATION

### BMI CHART for age 14 and 15 – BOYS AND GIRLS

| Years | Months | Malnourished (Underweight) Less than | | Normal | | Malnourished (Obesity) More than | |
|---|---|---|---|---|---|---|---|
| | | GIRLS | BOYS | GIRLS | BOYS | GIRLS | BOYS |
| 14 | 0 | 15.4 | 15.5 | 15.4 - 27.3 | 15.5 - 25.9 | 27.3 | 25.9 |
| 14 | 1 | 15.5 | 15.5 | 15.5 - 27.4 | 15.5 - 26.0 | 27.4 | 26.0 |
| 14 | 2 | 15.5 | 15.6 | 15.5 - 27.5 | 15.6 - 26.1 | 27.5 | 26.1 |
| 14 | 3 | 15.6 | 15.6 | 15.6 - 27.6 | 15.6 - 26.2 | 27.6 | 26.2 |
| 14 | 4 | 15.6 | 15.7 | 15.6 - 27.7 | 15.7 - 26.3 | 26.3 | 26.3 |
| 14 | 5 | 15.6 | 15.7 | 15.6 - 27.7 | 15.7 - 26.4 | 27.7 | 26.4 |
| 14 | 6 | 15.7 | 15.7 | 15.7 - 27.8 | 15.7 - 26.5 | 27.8 | 26.5 |
| 14 | 7 | 15.7 | 15.8 | 15.7 - 27.9 | 15.8 - 26.5 | 27.9 | 26.5 |
| 14 | 8 | 15.7 | 15.8 | 15.7 - 28.0 | 15.8 - 26.6 | 28.0 | 26.6 |
| 14 | 9 | 15.8 | 15.9 | 15.8 - 28.0 | 15.9 - 26.7 | 28.0 | 26.7 |
| 14 | 10 | 15.8 | 15.9 | 15.8 - 28.1 | 15.9 - 26.8 | 28.1 | 26.8 |
| 14 | 11 | 15.8 | 16.0 | 15.8 - 28.2 | 16.0 - 26.9 | 28.2 | 26.9 |
| 15 | 0 | 15.9 | 16.0 | 15.9 - 28.2 | 16.0 - 27.0 | 28.2 | 27.0 |
| 15 | 1 | 15.9 | 16.1 | 15.9 - 28.3 | 16.1 - 27.1 | 28.3 | 27.1 |
| 15 | 2 | 15.9 | 16.1 | 15.9 - 28.4 | 16.1 - 27.1 | 28.4 | 27.1 |
| 15 | 3 | 16.0 | 16.1 | 16.0 - 28.4 | 16.1 - 27.2 | 28.4 | 27.2 |
| 15 | 4 | 16.0 | 16.2 | 16.0 - 28.5 | 16.2 - 27.3 | 28.5 | 27.3 |
| 15 | 5 | 16.0 | 16.2 | 16.0 - 28.6 | 16.2 - 27.4 | 28.5 | 27.4 |
| 15 | 6 | 16.0 | 16.3 | 16.0 - 28.6 | 16.3 - 27.4 | 28.6 | 27.4 |
| 15 | 7 | 16.1 | 16.3 | 16.1 - 28.7 | 16.3 - 27.5 | 28.6 | 27.5 |
| 15 | 8 | 16.1 | 16.3 | 16.1 - 28.7 | 16.3 - 27.6 | 28.7 | 27.6 |
| 15 | 9 | 16.1 | 16.4 | 16.1 - 28.7 | 16.4 - 27.7 | 28.7 | 27.7 |
| 15 | 10 | 16.1 | 16.4 | 16.1 - 28.8 | 16.4 - 27.7 | 28.8 | 27.7 |
| 15 | 11 | 16.2 | 16.5 | 16.2 - 28.8 | 16.5 - 27.8 | 28.8 | 27.8 |

SCERT, TELANGANA

## ప్రపంచ ఆరోగ్య సంస్థ

### 14 మరియు 15 సంవత్సరాల వయస్సుగల బాల బాలికల BMI చార్టు

| సంవత్సరాలు | నెలలు | పోషకాహార లోపం (తక్కువ బరువు) దిగువ ఇచ్చిన సంఖ్య కంటే తక్కువ | | సాధారణ | | పోషకాహార లోపం (అధిక బరువు) దిగువ ఇచ్చిన సంఖ్య కంటే ఎక్కువ | |
|---|---|---|---|---|---|---|---|
| | | బాలికలు | బాలురు | బాలికలు | బాలురు | బాలికలు | బాలురు |
| 14 | 0 | 15.4 | 15.5 | 15.4 - 27.3 | 15.5 - 25.9 | 27.3 | 25.9 |
| 14 | 1 | 15.5 | 15.5 | 15.5 - 27.4 | 15.5 - 26.0 | 27.4 | 26.0 |
| 14 | 2 | 15.5 | 15.6 | 15.5 - 27.5 | 15.6 - 26.1 | 27.5 | 26.1 |
| 14 | 3 | 15.6 | 15.6 | 15.6 - 27.6 | 15.6 - 26.2 | 27.6 | 26.2 |
| 14 | 4 | 15.6 | 15.7 | 15.6 - 27.7 | 15.7 - 26.3 | 26.3 | 26.3 |
| 14 | 5 | 15.6 | 15.7 | 15.6 - 27.7 | 15.7 - 26.4 | 27.7 | 26.4 |
| 14 | 6 | 15.7 | 15.7 | 15.7 - 27.8 | 15.7 - 26.5 | 27.8 | 26.5 |
| 14 | 7 | 15.7 | 15.8 | 15.7 - 27.9 | 15.8 - 26.5 | 27.9 | 26.5 |
| 14 | 8 | 15.7 | 15.8 | 15.7 - 28.0 | 15.8 - 26.6 | 28.0 | 26.6 |
| 14 | 9 | 15.8 | 15.9 | 15.8 - 28.0 | 15.9 - 26.7 | 28.0 | 26.7 |
| 14 | 10 | 15.8 | 15.9 | 15.8 - 28.1 | 15.9 - 26.8 | 28.1 | 26.8 |
| 14 | 11 | 15.8 | 16.0 | 15.8 - 28.2 | 16.0 - 26.9 | 28.2 | 26.9 |
| 15 | 0 | 15.9 | 16.0 | 15.9 - 28.2 | 16.0 - 27.0 | 28.2 | 27.0 |
| 15 | 1 | 15.9 | 16.1 | 15.9 - 28.3 | 16.1 - 27.1 | 28.3 | 27.1 |
| 15 | 2 | 15.9 | 16.1 | 15.9 - 28.4 | 16.1 - 27.1 | 28.4 | 27.1 |
| 15 | 3 | 16.0 | 16.1 | 16.0 - 28.4 | 16.1 - 27.2 | 28.4 | 27.2 |
| 15 | 4 | 16.0 | 16.2 | 16.0 - 28.5 | 16.2 - 27.3 | 28.5 | 27.3 |
| 15 | 5 | 16.0 | 16.2 | 16.0 - 28.6 | 16.2 - 27.4 | 28.5 | 27.4 |
| 15 | 6 | 16.0 | 16.3 | 16.0 - 28.6 | 16.3 - 27.4 | 28.6 | 27.4 |
| 15 | 7 | 16.1 | 16.3 | 16.1 - 28.7 | 16.3 - 27.5 | 28.6 | 27.5 |
| 15 | 8 | 16.1 | 16.3 | 16.1 - 28.7 | 16.3 - 27.6 | 28.7 | 27.6 |
| 15 | 9 | 16.1 | 16.4 | 16.1 - 28.7 | 16.4 - 27.7 | 28.7 | 27.7 |
| 15 | 10 | 16.1 | 16.4 | 16.1 - 28.8 | 16.4 - 27.7 | 28.8 | 27.7 |
| 15 | 11 | 16.2 | 16.5 | 16.2 - 28.8 | 16.5 - 27.8 | 28.8 | 27.8 |

SCERT TELANGANA

# ACADEMIC STANDARDS (AS)

Time should be spent in making sure that children comprehend the passages given in text. In between questions are useful in this context. These questions are of different types that would include the aspects reasoning, cause and effect, justification, mind mapping / concept mapping, observation, analysis, thinking and imagination, reflection, interpreting etc. The key concepts have been discussed subconceptwise in every chapter with examples and also given in the form of keywords.

1) **Conceptual understanding (AS1):** Promoting learning of basic concepts through inquiry, discussion, reflection giving examples through case studies interpreting, observation etc.

2) **Reading the text (given), understanding and interpretation (AS2) :** Occasionally there are case studies about farmers, labourers in factory, or images that are used in text which do not directly convey the concept. Time should be given for children to grasp the main ideas, interpret images etc.

3) **Information skills (AS3):** Textbooks alone cannot cover all different aspects of social studies methodology. For example children living in an urban area can collect information regarding their elected representatives or children living in the rural area can collect information about the way irrigation / tank facilities are made available in their area. These information may not exactly match with that of the textbooks and will have to be clarified. Representing the information that they have collected through projects are also an important ability. For example if they collect information about a tank – they may decide to draw an illustration or map etc along with written material. Or represent the information collected through images or posters. Information skill includes, collection of informatic tabulation / records and analysis.

4) **Reflection on contemporary issues and questioning (AS4):** Students need to be encouraged to compare their living conditions along with that of different regions or people from different times. There may not be a single answer to these situations of comparison. Giving reasons for certain happening process and justification of informatic and interpretative.

5) **Mapping skills (AS5):** There are different types of maps and pictures used in the textbook. Developing ability related to maps as abstract representation of places are important. There are different stages of developing this ability, from creating a map of their classroom to understanding height, distance as represented in a map. There are illustrations, posters and photographs used in the textbook, these images often relate to the text and are not merely for visual effect. Sometimes there are activities like write a caption or read the images that are about architecture etc.

6) **Appreciation and Sensitivity (AS6):** Our country has vast diversity in terms of language, culture, caste, religion, gender etc. Social studies does take into consideration these different aspects and encourages students to be sensitive to these differences.

SCERT, TELANGANA

## విద్యా ప్రమాణాలు (ACADEMIC STANDARDS)

**పాఠంలోని అంశాలు విద్యార్థులకు అర్థమయ్యేందుకు తగినంత సమయం వెచ్చించాలి. మధ్యమధ్యలో ఉన్న ప్రశ్నలు ఇందుకు ఉపయోగపడతాయి. ఇవి భిన్నమైన ప్రశ్నలు: హేతువు, కారణ-కార్యం, సమర్థన, మేథోపటం/ భావనల పటం, పరిశీలన, విశ్లేషణ, ఆలోచన, ఊహ, సమాలోచన, వ్యాఖ్యానం వంటి వాటికి సంబంధించినవి. ముఖ్యమైన భావనలను ప్రతి అధ్యాయంలోనూ ఉదాహరణలతో చర్చించారు, కీలక పదాలుగా కూడా ఇచ్చారు.**

**1) విషయావగాహన (AS1):** విచారణ, చర్చ, సమాలోచనలు, కేస్ స్టడీల ద్వారా ఉదాహరణలు, వ్యాఖ్యానం, పరిశీలనవంటి వాటి ద్వారా మౌలిక భావనల అధ్యయనాన్ని ప్రోత్సహించటం.

**2) పాఠ్యాంశాన్ని (ఇచ్చిన) చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం (AS2):** అప్పుడప్పుడూ నేరుగా భావనలను తెలియచేయని రైతుల, కార్మికుల కేస్ స్టడీలు, కొన్ని చిత్రాలు ఉంటాయి. వీటిని అర్థం చేసుకోవటానికి, చిత్రాలను వ్యాఖ్యానించటానికి విద్యార్థులకు తగినంత సమయం ఇవ్వాలి.

**3) సమాచార నైపుణ్యాలు (AS3):** సామాజిక శాస్త్రాల విధానాలన్నింటినీ కేవలం పాఠ్యపుస్తకాలు చర్చించలేవు. ఉదాహరణకు పట్టణ ప్రాంతంలో ఉన్న పిల్లలు తమ ఎన్నికైన ప్రజా ప్రతినిధుల గురించి, పల్లెప్రాంతాలలో ఉండే పిల్లలు తమ ప్రాంతంలోని చెరువు/ సాగునీటి సౌకర్యాల గురించి సమాచారం సేకరించవచ్చు. ఈ సమాచారమూ, పాఠ్యపుస్తకాలలో ఇచ్చినది ఒకటిగా ఉండకపోవచ్చు దీనిని వివరించాల్సి ఉంటుంది. ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు సేకరించిన సమాచారాన్ని తెలియ చెప్పటం కూడా ముఖ్యమైన సామర్థ్యం అవుతుంది. ఉదాహరణకు చెరువుకు సంబంధించి సమాచారం సేకరిస్తే లిఖిత నివేదికతోపాటు చిత్రం లేదా పటం జోడించవచ్చు. సేకరించిన సమాచారాన్నే చిత్రాలు, గోడ పత్రికల రూపంలో ప్రదర్శించవచ్చు. సమాచార సేకరణ, క్రోడీకరణ, విశ్లేషణ వంటివి కూడా సమాచార నైపుణ్యాలు అవుతాయి.

**4) సమకాలీన (సామాజిక/ సాంఘిక) అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించటం (AS4):** తమ జీవన ప్రమాణాలను వివిధ ప్రాంతాల, వివిధ కాలాల ప్రజల జీవన ప్రమాణాలతో పోల్చేలా విద్యార్థులను ప్రోత్సహించాలి. ఈ పోలికల సందర్భంలో తలెత్తే ప్రశ్నలకు ఒకే సమాధానం ఉండకపోవచ్చు.

**5) పటనైపుణ్యాలు (AS5):** ఈ పాఠ్యపుస్తకంలో వివిధ రకాల పటాలు, చిత్రాలు ఉన్నాయి. ప్రదేశాలకు సంబంధించి పటాలు నైరూప్య చిత్రణలు అని అర్థం చేసుకుని దానికి సంబంధించి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. దీంట్లో వివిధ దశలు ఉన్నాయి. గత తరగతుల్లో ఎత్తు, దూరాలను పటంలో ఎలా చూపించాలో తెలుసుకున్నాం. సమతల ఎత్తుల గురించి ఈ తరగతిలో తెలుసుకుంటాం. పాఠ్యపుస్తకంలో వివిధ చిత్రాలు, ఫోటోలు, గోడ పత్రికలు ఉన్నాయి. ఇవి కేవలం అందం కోసం పొందుపరచినవి కావు, పాఠానికి సంబంధించినవి. చిత్రాలకు సంబంధించి కూడా కొన్ని కృత్యాలు ఉన్నాయి.

**6) ప్రశంస - సున్నితత్వం (AS6):** భాష, సంస్కృతి, కులం, మతం, స్త్రీ-పురుషుల విషయాలలో మన దేశంలో ఎంతో వైవిధ్యత ఉంది. సామాజిక శాస్త్రం ఈ వైవిధ్యతలను పరిగణనలోకి తీసుకుంటుంది, వీటి పట్ల సున్నితత్వం ప్రదర్శించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తుంది.

SCERT TELANGANA

# Appendix

This additional information and the maps are to be used wherever necessary.




SCERT, TELANGANA

# అనుబంధం

ఈ అదనపు సమాచారము మరియు పటాలను అవసరమైన సందర్భంలో ఉపయోగించండి.




SCERT, TELANGANA

# World Outline Map




SCERT, TELANGANA

ప్రపంచ అవుట్‌లైన్ పటం




SCERT, TELANGANA

## Telangana Political Map



SCERT, TELANGANA

# తెలంగాణ రాజకీయ ఔట్‌లైన్ పటం



SCERT, TELANGANA

## European Period in India - Timeline

[illegible]

## National Movement - Timeline

[illegible]

SCERT, TELANGANA

## భారతదేశంలో యూరోపియన్ల ప్రస్థానం - కాలక్రమ పట్టిక

| | |
|---|---|
| 1500-1700 | భారతదేశంలో యూరోపియన్ వాణిజ్య సంస్థల స్థావరాల ఏర్పాటు: 1510లో పానాజీలో పోర్చుగీసు వారి స్థావర ఏర్పాటు, 1605లో మసులీపట్నంలో (ప్రస్తుత మచిలీపట్నం) డచ్ వారి స్థావర ఏర్పాటు, 1639 లో మద్రాసులోను, 1661లో పోర్చుగస్లు బొంబేలను మరియు 1690లో కలకత్తాలోను, బ్రిటీషు వారి స్థావరాల ఏర్పాటు, 1673లో పాండిచ్చేరిలో ఫ్రెంచ్ వారి స్థావర ఏర్పాటు. |
| 1757 | ప్లాసీ యుద్ధంలో బ్రిటీషు వారి సంపూర్ణ విజయం: బెంగాల్‌లో బ్రిటీషు వారి పాలన ప్రారంభం. |
| 1773 | ఈస్ట్ ఇండియా కంపెనీ వారిచే కలకత్తాలో సుప్రీం కోర్టు ఏర్పాటు. |
| 1803 | కలకత్తా నగర అభివృద్ధి కోసం లార్డ్ వెల్లస్లీ యొక్క కార్యాచరణ ప్రణాళిక. |
| 1818 | బ్రిటీషు వారిచే దక్కను స్వాధీనం: కొత్త సంస్థానం యొక్క రాజధానిగా బొంబే. |
| 1853 | బొంబే నుండి థానే వరకు రైల్వే లైను నిర్మాణం. |
| 1857 | బొంబేలో మొట్టమొదటి నూలు మిల్లు స్థాపన. |
| 1857 | బొంబే, మద్రాసు, కలకత్తాలలో విశ్వవిద్యాలయాల ప్రారంభం. |
| 1870 దశకం | మున్సిపాలిటీలలో ఎన్నికకాబడిన ప్రతినిధుల ప్రవేశం ప్రారంభం. |
| 1881 | మద్రాసు నౌకాశ్రయ నిర్మాణ పూర్తి. |
| 1896 | బొంబేలోని వాట్సన్ హోటల్ నందు మొట్టమొదటి సినిమా ప్రదర్శన. |
| 1896 | ప్రధాన నగరాలకు ప్లేగు వ్యాధి వ్యాప్తి. |
| 1911 | కలకత్తా నుండి ఢిల్లీకి రాజధాని బదిలీ. |

## జాతీయోద్యమము- కాలక్రమ పట్టిక

| | |
|---|---|
| 1915 | దక్షిణాఫ్రికానుండి భారతదేశానికి మహాత్మా గాంధీ రాక. |
| 1917 | చంపారన్ ఆందోళన |
| 1918 | ఖేదా (గుజరాత్)లో రైతు ఉద్యమం మరియు అహ్మదాబాద్‌లో శ్రామికోద్యమం. |
| 1919 | రౌలత్ సత్యాగ్రహం (మార్చి-ఏప్రిల్) |
| 1919 | జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ (ఏప్రిల్) |
| 1921 | సహాయ నిరాకరణ మరియు ఖిలాఫత్ ఉద్యమాలు |
| 1928 | బార్డోలీలో రైతు ఉద్యమం |
| 1929 | లాహోర్ కాంగ్రెస్ (డిసెంబర్) సమావేశంలో పూర్ణ స్వరాజ్ లక్ష్యంగా నిర్ణయం. |
| 1930 | దండి సత్యాగ్రహం (మార్చి-ఏప్రిల్) |
| 1931 | గాంధీ-ఇర్విన్ ఒప్పందం (మార్చి) ; రెండవ రౌండు టేబులు సమావేశం (డిసెంబర్) |
| 1935 | భారత ప్రభుత్వ చట్టముచే ప్రాతినిధ్య ప్రభుత్వ ఏర్పాటుకు వాగ్దానం . |
| 1939 | కాంగ్రెస్ మంత్రుల రాజీనామా |
| 1942 | క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభం (ఆగష్టు) |
| 1946 | మత హింసను ఆపడానికి మహాత్మా గాంధీచే నోఖలీ మరియు ఇతర ఘర్షణలు జరిగిన ప్రదేశాల సందర్శన. |
| 14-15 ఆగష్టు 1947 | పాకిస్తాన్ ఏర్పాటు ; భారతదేశం స్వాతంత్ర్యం పొందడం. మతసామరస్య పునరుద్ధరణకు తూర్పు బెంగాల్ లోని నోఖలీకి మహాత్మా గాంధీ పయనం. |

SCERT TELANGANA

## Members of the Drafting Committee of the Constitution

The Drafting Committee for framing the constitution was appointed on 29 August 1947, . The committee comprised of a chairman and six other members. In addition a constitutional advisor was also appointed.

The committee members were:

***Dr B. R. Ambedkar - Chairman***

**K M Munshi** (Ex- Home Minister, Bombay)

**Alladi Krishnaswamy Iyer** (Ex- Advocate General, Madras State)

**N Gopalaswami Ayengar** (Ex-Prime Minister, J&K, member of Nehru Cabinet)

**B L Mitter** (Ex-Advocate General, India)

**Md. Saadullah** (Ex- Chief Minister of Assam, Muslim League member)

**D P Khaitan** (lawyer).

Sir Benegal Narsing Rao was appinted as the constitutional advisor.He later became First Indian Judge in International Court of Justice in 1950.

**Other Committee members:**

**B L Mitter** resigned from the committee. He was replaced by **Madhav Rao** (Legal Advisor of Maharaja of Vadodara).

**D P Khaitan** passed away and was replaced by **T T Krishnamachari**.

## Socio - Religious Movements

| Sl. No. | Organisation | Founder | Year of Foundation | Purpose |
|---|---|---|---|---|
| 1. | Brahma Samaj | Raja Rammohan Roy | 1828 | The aim of these organi-sations (1&2) was to attack evils in Hinduism and purify Hinduism, social and economic reforms, inter caste marriages, western education,women education, widow remarriage. |
| 2. | Prarthana Samaj | Dr.Atma Ram Pandurang | 1867 | |
| 3. | Satya Shodhak Samaj | Jyotiba Phule | 1873 | Upliftment of lower to reform and protected orthodoxy. |
| 4. | Mohammedan Literacy Society | Nawab Abdul Latif | 1863 | Spread of education, among Muslims. |
| 5. | Arya Samaj | Swami Dayanand Saraswati | 1875 | Religious and social reforms, Vedic philosophy. |
| 6. | Theosophical Society | Madam Blavatsky, Henry Olcott | 1882 | Revival of Vedic philosophy. |
| 7. | Ramakrishna Mission | Swami Vivekananda | 1887 | Propagate teaching of Rama krishna and to do social work. |
| 8. | Harijan Sewak Sangha | Mahatma Gandhi | 1932 | Upliftment of backward classes and provide education to them. |

SCERT, TELANGANA

## భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యులు

29 ఆగష్టు 1947న, భారత రాజ్యాంగ నిర్మాణ ముసాయిదా కమిటీ నియమింపబడింది. ఈ కమిటీలో అధ్యక్షునితో పాటు ఆరుగురు సభ్యులు ఉన్నారు. వీరితో పాటు ఒక రాజ్యాంగ సలహాదారుని కూడా నియమించారు.

ముసాయిదా కమిటీ సభ్యులు :

***డా॥ బి.ఆర్. అంబేద్కర్ – అధ్యక్షులు***

**కె.యం. మున్షీ** (మాజీ గృహశాఖ మంత్రి, బాంబే)

**అల్లాడి కృష్ణస్వామి అయ్యర్** (మాజీ అడ్వకేట్ జనరల్, మద్రాస్ రాష్ట్రం)

**ఎన్. గోపాలస్వామి అయ్యంగార్** (జమ్మూ & కాశ్మీర్ మాజీ ప్రధానమంత్రి, నెహ్రూ మంత్రి మండలిలో సభ్యులు)

**బి.యల్. మిట్టర్** (భారతదేశ మాజీ అడ్వకేట్ జనరల్, )

**మహమ్మద్. సాదుల్లా** (అస్సాం మాజీ ముఖ్యమంత్రి, ముస్లి లీగు సభ్యులు)

**డి.పి. ఖైతాన్** (న్యాయవాది)

రాజ్యాంగ సలహాదారునిగా శ్రీ బెనగల్ నర్సింగ్‌రావు గారు నియమింపబడ్డారు. తరువాత కాలంలో, 1950వ సంవత్సరంలో వీరు అంతర్జాతీయ న్యాయస్థానంలో భారతదేశం నుండి మొట్టమొదటి న్యాయమూర్తిగా నియమింపబడ్డారు.

**ఇతర కమిటీ సభ్యులు :**

**బి.యల్. మిట్టర్** కమిటీ నుండి రాజీనామా చేశారు. వీరి స్థానంలో **మాధవ రావు** (వదోదరా మహారాజు యొక్క న్యాయసలహాదారులు) నియమింపబడ్డారు.

**డి.పి.ఖైతాన్** గారి మరణం వలన ఆయన స్థానంలో **టి.టి.కృష్ణమాచారి** గారు నియమింపబడ్డారు.

## సాంఘిక – మత సంస్కరణోద్యమాలు

| క్రమ సంఖ్య | సంస్థ | స్థాపించినవారు | స్థాపించిన సంవత్సరం | స్థాపనా లక్ష్యం |
|---|---|---|---|---|
| 1.<br>2. | బ్రహ్మ సమాజము<br>ప్రార్థన సమాజము | రాజారాంమోహన్‌రాయ్<br>డా॥ ఆత్మరాం పాండురంగ | 1828<br>1867 | ఈ సంస్థల (1&2) ప్రధాన లక్ష్యం హిందూ మతంలోని దురాచారాలను రూపుమాపి మతాన్ని పరిశుద్ధం చేయడం మరియు సాంఘిక, ఆర్థిక సంస్కరణలు చేపట్టడం, కులాంతర వివాహాలు, వితంతు వివాహాలు నిర్వహించడం, స్త్రీ విద్య, పాశ్చాత్య విద్యను ప్రోత్సహించడం. |
| 3. | సత్య శోధక్ సమాజము | జ్యోతిబా పూలే | 1873 | అట్టడగు వర్గాల వారిని ఉన్నత స్థితిలోనికి తీసుకురావడం మరియు మూఢవిశ్వాసాలను వ్యతిరేకించడం |
| 4. | మొహమ్మదియన్ లిటరసీ సొసైటి | నవాబ్ అబ్దుల్ లతీఫ్ | 1863 | ముస్లిం ప్రజలలో విద్యను వ్యాప్తి చేయడం. |
| 5. | ఆర్య సమాజము | స్వామి దయానంద సరస్వతి | 1875 | మత మరియు సాంఘిక సంస్కరణలు, వేద వాఙ్మయాన్ని ప్రచారం చేయడం. |
| 6. | దివ్యజ్ఞాన సమాజము | మేడం బ్లావట్స్కీ, హెన్రీ ఆల్కాట్ | 1882 | వేద వాఙ్మయాన్ని పునరుద్ధరించడం |
| 7. | రామకృష్ణ మిషన్ | స్వామి వివేకానంద | 1887 | రామకృష్ణ పరమహంస బోధనలను ప్రచారం చేయడం మరియు సామాజిక సేవలో పాల్గొనడం. |
| 8. | హరిజన్ సేవక్ సంఘ్ | మహాత్మా గాంధీ | 1932 | వెనుకబడిన తరగతులను ఉన్నత స్థితికి తీసుకురావడం, వారికి విద్యా సౌకర్యాలను కల్పించడం |

SCERT, TELANGANA

# Telangana State - Places to Visit

| District | Places to Visit |
|---|---|
| Jayashankar Dist | More forest Area, Medaram-Samakka Sarakka -Biggest tribal "Jathara", Palampeta Ramappa, Kaleshwara Muktheshwara Swamy, Ghanapuram Kotagullu, Pandavula Gutta, Lkanavaram Tank, Kochenta Narasimha Swamy Temple, The biggest ITDA-Yeturunagaram. |
| Janagaon Dist | Janagoan by the Impact of Jaina's, Palakurthy Someshwara Laxminarasimha Swamy, Jeedical Veerachala Sri Seetharama chandra swamy, Pembarthi Handmades, Bammera - Birth Place of a great Poet Sri Bammera Pothana, Palakurthy - Birth place of Palkurki Somanatha. |
| Warangal Urban Dist | Mamunuru airport, NIT Engineering college, Bhadrakali Temple, Thousand pillars temple, Warangal Mudfort, Rockfort, Kushmahal, Kaloji Health University, Khajipeta junction. |
| Warangal Rural Dist | Pakalalake, Pakala Shiva Temple, Ainavolu Temple, Bheemunipadam waterfall, Kommala Jathara, Gangadevipalli Grampanchayat. |
| Mahabubabad Dist | Kurivi Sri Veerabhadra Swamy Temple, Anantharam-Sri Venkateshwara Swamy, Dornakal - Church, Gudur - Bheemunipadam, Narsimhulupeta - Sri Venkateshwara Swamy. |
| Adilabad Dist | Gayatri kanakai waterfall, Pochera waterfall, Sathnala Project, Mathadi Vagu Project. |
| Nirmal Dist | Basara Gnanasaraswathi devi Temple, Papeshwaram Temple, Adelli Mahapochamma Temple, Swarna, Gaddenna Vagu, Kadem lake, Sadarmat Barage. |
| Manchiryal Dist | Singareni Coal Mines, Gandhari Quila, Gandhari Sylvan, Jaipur Mandal - Crocodiles sanctuary, Kotapally Mandal-Blackbuck sanctuary, Jannaram Mandal - Tigers sanctuary, Jaipur Mandal - Power Project. |
| Komaram Bheem Dist | Jodeghat, Saptagundala waterfall,Samuthula waterfall, Shankarloddi, Arjunloddi Caves, Shiva Temple in Wankidi |
| Nalgonda Dist | Nagarjunasagar, Moosi Project, Chandampet caves, Devarkonda Fort, Mallanna Temple in Yeleshwaram. |
| Suryapet Dist | 1000 Years Old Chennakeshwava Temple in Pillalamarri |
| Yadadri Dist | Laxminarasimha swamy in Yadadri, Jaina Temple in Kolanupaka, 1000 Years old Bhuvanagiri Fort built on single Rock |

SCERT TELANGANA

# తెలంగాణ రాష్ట్రంలో దర్శనీయ స్థలాలు

| జిల్లా | దర్శనీయ స్థలాలు |
|---|---|
| జయశంకర్ జిల్లా | అధిక అడవీ విస్తీర్ణం, అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సారక్క, పాలంపేట రామప్ప, కాళేశ్వరం ముక్తేశ్వరస్వామి, గణపురంకోటగూళ్ళు పాండవుల గుట్ట, లక్నవరం జలాశయం, కోచంట నరసింహ్మ స్వామి దేవాలయం, ఏటూరునాగారం అతిపెద్ద ITDA |
| జనగాం జిల్లా | జైనుల ప్రాబల్యం కలిగినందున- జనగాం, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మినరసింహ్మ స్వామి, జీడికల్ వీరాచల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, పెంబర్తి హస్తకళలు, మహాకవి బమ్మెరపోతన జన్మస్థలం బమ్మెర, పాల్కుర్కి సోమనాథుని జన్మస్థలం పాలకుర్తి. |
| వరంగల్ పట్టణ జిల్లా | మామునూరు విమానాశ్రయం, NIT ఇంజనీరింగ్ కళాశాల, భద్రకాళి దేవాలయం, వేయి స్థంబాల గుడి, వరంగల్ మట్టికోట, రాతికోట, కుష్‌మహల్, కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం, కాజీపేట జంక్షన్. |
| వరంగల్ గ్రామీణ జిల్లా | పాకాల సరస్సు, పాకాల గుండం శివాలయం, అయినవోలు దేవస్థానం, భీమునిపాదం జలపాతం, కొమ్మాల జాతర, గంగదేవిపల్లి గ్రామపంచాయతి. |
| మహబూబాబాద్ జిల్లా | కురివి శ్రీవీరభద్ర స్వామి దేవాలయం, అనంతారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి డోర్నకల్ లో చర్చ్, గూడూరులోని భీముని పాదం, నర్సింహులు పేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి. |
| ఆదిలాబాద్ జిల్లా | గాయత్రి కనకాయి జలపాతం, పొచ్చెర జలపాతం, సాత్నాల ప్రాజెక్ట్, మత్తడి వాగు ప్రాజెక్ట్. |
| నిర్మల్ జిల్లా | బాసర జ్ఞానసరస్వతి దేవి ఆలయం, పాపేశ్వర ఆలయం, ఆడెల్లి |
| | మహాపోచమ్మ ఆలయం, స్వర్ణ, గడ్డెన్న వాగు, కడెం జలాశయం, సదర్మాట్ బ్యారేజి. |
| మంచిర్యాల జిల్లా | సింగరేణి బొగ్గు నిక్షేపాలు, గాంధారిఖిల, గాంధారివణం, జైపూర్ మండలంలోని మొసల్ల అభయారణ్యం, కోటపల్లి మండలంలోని కృష్ణజింకల అభయారణ్యం, జన్నారం మండలంలోని పులుల అభయారణ్యం, జైపూర్ మండలంలోని విద్యుత్ ప్రాజెక్ట్ |
| కొమరంభీమ్ జిల్లా | జోడెఘాట్, సప్తగుండాల జలపాతం, సముతుల గుండం జలపాతం, శంకర్‌లొద్ది, అర్జున్‌లొద్ది గుహలు, వాంకిడిలోని శివాలయం. |
| నల్గొండ జిల్లా | నాగార్జున సాగర్, మూసీ ప్రాజెక్ట్, చందంపేట గుహలు, దేవరకొండ కోట, ఏలేశ్వరంలోని మల్లన్న స్వామి ఆలయం. |
| సూర్యాపేట జిల్లా | పిల్లలమర్రిలోని వెయ్యేళ్ళ నాటి చెన్నకేశవాలయం |
| యాదాద్రిజిల్లా | యాదాద్రి లక్ష్మీనరసింహ్మ స్వామి, కొలనుపాక జైన దేవాలయం, ఏకశిలపై వెయ్యేల క్రితం నిర్మించిన భువనగిరి కోట. |

SCERT TELANGANA

# Telangana State - Places to Visit

| District | Places to Visit |
|---|---|
| Hyderabad Dist | Golkonda Fort, Charminar, Hussain Sagar, Birla Mandir, Birla Science Museum, Birla Planetorium, Public Gardens, Assembly, Hi-tech City, Silparamam, Ocean Park, Nehru Zoological Park, Qutub Shahi Tombs, Indira Park, NTR Gardens, Lumbini Park, Ravindra Bharathi, Salar Jung Museum, ... |
| Jogulamba Dist | Jogulamba Temple - 5th Temple of 18 Shaktipeetas, Gadwala Estate, Anjaneya Swamy Temple at Bichupally, Nettempadu Joorala Project. |
| Nagarkurnool Dist | Nagarjuna Sagar Tiger Sanctuary, Kalwakurthy Lift Irrigation, Srisailam Left Canal Tunnel, Nallamala Sanctuary, Umamaheshwaraswamy Temple, Vattem Venkateshwara Swamy Temple, Someshwara Temple in Somashila, Mallelatheertham waterfall |
| Kama Reddy Dist | Siddarameshwara Temple in Bikkanur, Kalabhairava Temple, Laxmi Narasimha Swamy Temple, Bugga Rameshwara Temple, Nizamsagar, Pocharam, Koulasanala Project, Domakonda Estate, Pocharam Project, Pocharam Sanctuary, Gayatri, Magi Sugar Mill. |
| Wanaparthy Dist | Sri Ranganayaka Temple in Srirangapuram, Ramanpadu Balancing Reservoir, Wanaparthy Estate. |
| Mahabubnagar Dist | Pillalamarri, Sri Venkateshwara Temple in Mannemkonda. |
| Nizambad Dist | Sriramsagar Project, Nizam Sugar Mill at Bodhan, Rurdruru Agriculture Research Centre, Badapahad Darga, Prison of Quila, Ghadi of Sirnapally, Sarangapur, Hanuman Temple, Quila of Dischpally, Rama Temple, Deval Masjid, Kandakurthy Triple Allience, Ramadugu Lake, Guthpa Lift Irrigation, Ali Sagar, Ashok Sagar, Janakampeta, Bheema Hills, Ashtamukhi Lake. |

SCERT, TELANGANA

## తెలంగాణ రాష్ట్రంలో దర్శనీయ స్థలాలు

| జిల్లా | దర్శనీయ స్థలాలు |
|---|---|
| హైదరాబాద్ జిల్లా | గోల్కొండ కోట, చార్మినార్, హుస్సేన్ సాగర్, బిర్లా మందిర్, బిర్లా సైన్స్ మ్యూజియం, బిర్లా ప్లానిటోరియం, పబ్లిక్ గార్డెన్స్, అసెంబ్లీ, హైటెక్ సిటీ, శిల్పారామం, ఓషన్ పార్క్, నెహ్రూ జూలాజికల్ పార్క్, కుతుబ్ షాహీ టూంబ్స్, ఇందిరా పార్క్, ఎన్.టి.ఆర్ గార్డెన్స్, లుంబినీ పార్క్, రవీంద్ర భారతి, సాలార్ జంగ్ మ్యూజియం... |
| జోగుళాంబ జిల్లా | అష్టాదశ శక్తి పీఠాలలో 5వ దేవాలయం జోగుళాంబ దేవాలయం గద్వాల సంస్థానం, బీచుపల్లి ఆంజనేయస్వామి, నెట్టెంపాడు జూరాల ప్రాజెక్టు. |
| నాగర్‌కర్నూల్ జిల్లా | నాగార్జున సాగర్ పులుల అభయారణ్యం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగం, నల్లమల అభయారణ్యం, ఉమామహేశ్వర స్వామి దేవాలయం, వట్టెం వెంకటేశ్వర స్వామి దేవాలయం, సోమశిలలో సోమేశ్వర దేవాలయం, మల్లెలతీర్థం జలపాతం. |
| కామారెడ్డి జిల్లా | బిక్కనూరు సిద్దరామేశ్వర ఆలయం, కాళభైరవ స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, బుగ్గరామేశ్వరాలయం, బసవేశ్వరాలయం,నిజాంసాగర్, పోచారం, కౌలాస్‌నాల ప్రాజెక్టు, దోమకొండ సంస్థానం, పోచారం ప్రాజెక్టు, పోచారం అభయారణ్యం, గాయత్రి, మాగి చక్కెర కర్మాగారం. |
| వనపర్తి జిల్లా | శ్రీరంగాపురం రంగనాయకస్వామి ఆలయం, రామన్‌పాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు, వనపర్తి సంస్థానం. |
| మహబూబ్‌నగర్ జిల్లా | పిల్లలమర్రి, మన్యంకొండ శ్రీ వేంకటేశ్వర ఆలయం. |
| నిజామాబాద్ జిల్లా | శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, బోధన్‌లో నిజాం చెక్కర కార్మాగారం, రుద్రూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం, బడాపహాడ్ దర్గ, ఖిల్లా జైలు, సిర్నాపల్లిగడి, సారంగాపూర్, హనుమాన్ దేవాలయం, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మజీద్, కందకుర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, గుత్ప ఎత్తిపోతల పతకం, అలీసాగర్, అశోక్ సాగర్, జానకంపేట, అష్టముఖి కోనేరు, భీముని గుట్టలు. |

SCERT, TELANGANA

## Telangana State - Places to Visit

| District | Places to Visit |
|---|---|
| Khammam Dist | Sthambhadri Laxminarasimha Swamy, Nelakondapally Budha Sthoopa, Sttupalli opencost mining, House of Ramadas, Quila of Khammam. |
| Medak Dist | Yedupayala Vanadurga Jathara, Medak Church, Quila of Medak, Jaina Mandir in Kolcharam, Forest of Narsapur, Pocharam Sanctuary. |
| Ranga Reddy Dist | International Airport, Chilkur Balaji Temple, Ammapalli Temple at Narkuda, Himayat Sagar, Osman sagar (Gandipet), NRSC - Shadnagar, Swayambhu Ramalingeshwara Temple. |
| Siddipet Dist | Komaravelli Mallanna, Saraswathi Temple at Wargal, Nacharam Laxmi Narasimha Swamy Temple, Jagdevpur Varadaraja Swamy, Konda pochamma, Panduranga Ashram, Karkapatla Industrial Park, Kotilingeshwara Temple, Komati Tank. |
| Jagityal Dist | Laxminarasimha Swamy Temple in Dharmapuri, Kondagattu Anjaneya Swamy. |
| Vikarabad Dist | Ananthagiri Hills, Padmanabhaswamy Temple, Bugga Rameshwaram, Bhookailash, Ekamabareshwaram, Juntupally Ramudu, Kondagal Venkateshwara Swamy, Projects of Kotipally, Laknapur, Sarpan Pally, Juntu Pally. |
| Rajnna Dist | Rajarajeshwara Swamy Temple in Vemulawada, Upper Maner Lake. |
| Medchal Dist | Sri Ramalingeshwara Swamy Temple at Keesaragutta, Jaina, Budha Centres. |
| Bhadradri Dist | Sri Seetha Ramaswamy Temple in Bhadradri, Bogtha Water Falls, Pranashala, Projects of Peddavagu, Mukha Mamidi, Kinnerasani, Palem Vagu, KPTS, GENCO Power Plants, National Mining Development Organisation. |
| Peddapalli Dist | Yellampally, Yelmadugu Lakes, Quila of Ramagiri, Sabitham Waterfalls. |
| Sanga Reddy Dist | ICRISAT, BHEL, Singuru Lake, Zarasangham, Kethaki Sangameshwara Temple, Yeddumailaram Ordinance factory. |
| Karimnagar Dist | Old Name was Yelagandula, Lower Maner Lake, World Famous Silver Philigri Art. |

SCERT, TELANGANA

## తెలంగాణ రాష్ట్రంలో దర్శనీయ స్థలాలు

| జిల్లా | దర్శనీయ స్థలాలు |
|---|---|
| ఖమ్మం జిల్లా | స్తంబాద్రి లక్ష్మీనరసింహ్మ స్వామి, నేలకొండపల్లి భౌద్దస్థూపం, సత్తుపల్లి బొగ్గుగని, భక్తరామదాసు నివాసం, ఖమ్మంఖిల్లా. |
| మెదక్ జిల్లా | ఏడుపాయల వనదుర్గ జాతర, మెదక్ చర్చి, మెదక్‌ఖిల్లా, కొల్చారంలోని జైన మందిరం, నర్సాపూర్ అడవులు, పోచారం అభయారణ్యం. |
| రంగారెడ్డి జిల్లా | అంతర్జాతీయ విమానాశ్రయం, చిల్కూరు బాలాజీ టెంపుల్, నర్కుడలోని అమ్మపల్లి, హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ (గండిపేట), *NRSC* షాద్‌నగర్, స్వయంభూ రామలింగేశ్వర స్వామి దేవస్థానం. |
| సిద్ధిపేట జిల్లా | కొమరవెల్లి మల్లన్న, వర్గల్ సరస్వతి క్షేత్రం, నాచారం లక్ష్మీ నరసింహ్మ స్వామి దేవాలయం, జగదేవ్‌పూర్ వరదరాజు స్వామి, కొండ పోచమ్మ, పాండురంగ ఆశ్రమం, కర్కపట్ల పారిశ్రామిక పార్కు, కోటి లింగేశ్వర ఆలయం, కోమటి చెరువు. |
| జగిత్యాల జిల్లా | ధర్మపురి లక్ష్మీనరసింహ్మ స్వామి దేవాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం. |
| వికారాబాద్ జిల్లా | అనంతగిరి కొండలు, పద్మనాభస్వామి ఆలయం, బుగ్గరామేశ్వరం, భూకైలాస్, ఏకాంభరేశ్వర ఆలయం, జుంటుపల్లి రాముడు, కొండగల్ వెంకటేశ్వర స్వామి, కోటిపల్లి, లక్నాపూర్, సర్పన్‌పల్లి, జుంటుపల్లి ప్రాజెక్టులు. |
| రాజన్న జిల్లా | వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం, ఎగువ మానేరు జలాశయం. |
| మేడ్చల్ జిల్లా | కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం, జైన, భౌద్ధ కేంద్రాలు |
| భద్రాద్రి జిల్లా | భద్రాద్రి శ్రీ సీతారామస్వామి దేవాలయం, బోగత జలపాతం, పర్ణశాల, పెద్దవాగు, మూక మామిడి, కిన్నెరసాని, పాలెంవాగు ప్రాజెక్టులు. కె.టి.పి.యస్., జెన్‌కో విద్యుత్ ప్లాంట్లు, జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ. |
| పెద్దపల్లి జిల్లా | ఎల్లంపల్లి, ఎల్మదుగు జలాశయాలు, రామగిరి ఖిల్లా, సబితం జలపాతం |
| సంగారెడ్డి జిల్లా | ఇక్రిశాట్, బి.హెచ్.ఇ.ఎల్., సింగూరు జలాశయం, ఝరాసంఘం కేతకీ సంఘమేశ్వర ఆలయం, ఎద్దుమైలారంలోని ఆయుధ కర్మాగారం. |
| కరీంనగర్ జిల్లా | పాతపేరు ఎలగందుల, దిగువ మానేరు జలాశయం, వెండి వస్తువులు తయారు చేసే "ఫిలిగ్రీ" కళ ప్రపంచ గుర్తింపు పొందింది. |

SCERT, TELANGANA

# RIGHTS OF THE CHILD

India is a signatory to the 'Convention on the Rights of the Child'. Thus India is obliged to protect the Rights of Children. Some of them are:

- ***The Right to Survival***: which includes the Right to life, health, nutrition and adequate standards of living;
- ***The Right to Protection***: which includes the Freedom from all forms of exploitation, abuse , inhuman or degrading treatment and neglect;
- ***The Right to Development***: which includes the Right to Education, support for early childhood development and care, social security and the right to leisure, recreation and cultural activities;
- ***The Right to Participation***: which includes respect for the views of the Child, freedom of expression, access to appropriate information and freedom of thought, conscience and religion.

The Indian state has made some significant Laws for Children such as:

- The Children (pledging of labour) Act, 1933 aims at eradicating the evil of pledging the labour of young children by their parents to employers in lieu of loans and advances;
- The Employment of Children Act, 1938 lays down that children cannot be employed in hazardous works;
- The Factories Act, 1948 provides that children shall not be required or allowed to work in any factory.

## బాలల హక్కులు

బాలల హక్కుల పరిరక్షణ సదస్సులో చేసిన తీర్మానాలపై మనదేశం కూడా సంతకం చేసింది. ఆ విధంగా మనదేశం కూడా బాలల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంది. ప్రధానమైన బాలల హక్కులు ఇవి.

- **జీవించే హక్కు:** ఆరోగ్యం, పోషకాహారం, తగిన జీవన ప్రమాణాలు పొందు హక్కు.
- **రక్షణ హక్కు:** దోపిడీ నుండి, క్రూరత్వం నుండి, దుర్వినియోగం నుండి, ఉపేక్షనుండి స్వేచ్ఛ రక్షణలు పొందే హక్కు.
- **అభివృద్ధి హక్కు:** విద్య, శిశుపోషణ, సామాజిక భద్రత, విరామం, సంస్కృతి, కాలక్షేపం మొదలగునవి కలిగి ఉండు హక్కు.
- **భాగస్వామ్య హక్కు:** బాలల అభిప్రాయాలను మన్నించుట, వ్యక్తీకరణ స్వేచ్ఛ, సమాచారం పొందుట, ఆలోచించుట మొదలైన మత, ఆత్మపరమైన హక్కులు.

**భారత ప్రభుత్వం బాలల కోసం కొన్ని చెప్పుకోదగిన చట్టాలు చేసింది. వానిలో**

- **క్రీ.శ. 1933వ సంవత్సరంనాటి బాలల చట్టం:** చిన్న పిల్లలను శ్రమ, దోపిడీ నుండి రక్షించడానికి అవసరమైన ఆర్థిక సహాయం చేయడం (తల్లిదండ్రులకు ఉపాధి కల్పనాకర్తలకు).
- **క్రీ.శ. 1938వ సంవత్సరం నాటి బాలల ఉద్యోగ కల్పన చట్టం:** కఠిన శ్రమకులోనైన పనుల్లో పిల్లలను నియోగించరాదనే చట్టం.
- **క్రీ.శ. 1948వ సంవత్సరం నాటి కర్మాగారాల చట్టం:** కర్మాగారాల్లో పిల్లలతో పని చేయించరాదనే చట్టం.

SCERT, TELANGANA

# LEARNING OUTCOMES

## SOCIAL STUDIES

## The learner....

- Locates the mining regions of coal and other minerals and extension of forests in Telangana map.
- Analyses on issues of women, social reforms, child marriages and caste.
- Locates the places where national movement in India took place.
- Explains about First Information Report related to complain to the police and the functioning of judiciary in India.
- Explains the election process for Lok Sabha Members, President, Vice President of India.
- Explains the uses of Maps.
- Analyses the reasons for Global Warming
- Explains the process of seasons occurence.
- Explains the living of people in polar regions and their food, clothing, transportation and shelter.
- Analyses the bank services, different activities and various accounts.
- Analyses the effect of the changes in technology in agriculture sector.
- Creates a pamphlet on the government activities with regard to Public Health
- Distinguishes the Permanent Settlement Act and Ryotwari System.
- Compares the extremist and the moderate stages of Indian National Movement.
- Explains about the movements taken up by Mahatma Gandhi prior to his joining with the National movement and Non cooperation, Quit India movement.
- Explains the feudal system of Nizam's period and the atrocities of Razakars.
- Prepares a table showing various Arts and Art forms.
- Interprets impact of Cinema on Society.
- Locates the Cricket Playing Countries on World map.

SCERT TELANGANA